శ్రీ కృష్ణపర బ్రహ్మణే నమః.

శ్రీమద్భగవద్గీత

(టీకా తాత్పర్య విశేషార్థ వివరణ సారాంశసహితము)



V.R NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D. P. R. I.
Acc. No.
10240

తృతీయ ము

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N10240

వ్యాఖ్యాత:
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు

T
294.5924
NAG

ముద్రకుడు:
ఆంధ్రపత్రికా ముద్రణాలయమున
ముద్రితము—౧౯౨౩.



శ్రీయుత కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారు

AOUH105B128

మనవిమాటలు

ఈ తృతీయ ముద్రణము బహుకాలము క్రిందటనే జరుగవలసి యుండెను. కాని కాగితపు కొఱత మొకటి గాఢముగా ఏర్పడినందువల్ల మాకృషి యెప్పటికప్పుడు వెనుకబడిపోవుచువచ్చెను. భగవదనుగ్రహమువల్ల ఇప్పుడు తలవని తలంపుగా ఆచిక్కు తొలగిపోయి, యీ ముద్రణమును కొనసాగించుటకు మా కవకాశ మేర్పడినది. ఈ ముద్రణమునకై అడేపనిగా ఆసించుచుండిన మాపాఠకుల కోరికను నేటికి మేము తీర్చగలిగితిమి. యథా సావకాశముగా ఈ ముద్రణమును వెనుకటి ముద్రణములకంటె అందముగా కొత్త కూర్పు తీర్పులతోను, ఆకార విశేషముతోను కంటికి ఇంపుగా తయారు చేయగలిగితిమి. పాఠకులు హర్షించినచో మా కదియే పదివేలు.

ఈ భగవద్గీత ఆంధ్రావనియంత ఇంటింటను వెలయవలెనని మా కోరిక. ఆంధ్రమహాజనులు వెనుకటియట్లె ఆదరాభిమానములు చూపి మా గీతాప్రచారమునకు తోడ్పడుదురని నమ్ముచున్నాము.

30-10-1942
మద్రాసు

ప్రకాశకులు
ఆంధ్రగ్రంథమాల

VI

VII

విజ్ఞప్తి

ఈ భగవద్గీతల కాంధ్ర వ్యాఖ్యానాది వివరణములను శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు చిరకాలము క్రిందటనే, వారు జెయిలులో నున్నపుడు రచించినారు. దీని ముద్రణముగూడ కొన్ని నెలలకు పూర్వమే, వా రారోగ్య దశయం దున్నప్పుడే పూర్తి యయినది. కాని వారు సంకల్పించుకొన్న ఉపోద్ఘాతమును దురదృష్టవశమున వారు వ్యాధిగ్రస్తు లగుట మూలమున అనుకొన్న విధముగా ముగించ లేకపోయినారు. చిత్తుప్రతియైనను పూర్తికాక ముండే వారు లింగైక్యమును పొందినారు. ఆ యేకదేశమునే యిందులో ప్రచురించినాము. ప్రకటితమైన యీభాగమును బట్టి చూచినచో ఈ ఉపోద్ఘాతమునే ఒక మహాగ్రంథముగా శ్రీ పంతులుగారు వ్రాయబూనినట్లు స్పష్టము కాగలదు. ఏమయిన నేమి? వారిసంకల్పము కొనసాగదయ్యెను.

"భగవద్భక్తులకు గీతాప్రచారముచేయుట ధర్మము" అని వేయివిధములుగా నమ్మిన శ్రీ పంతులుగారి ఆత్మకు తృప్తికరముగా, శ్రీవారి శాశ్వత మహత్తరకూపమగుని యీకృతిని ఆంధ్రమహాజనులకు ఆదరణపూర్వకముగా సమర్పించుచున్నాము.

ప్రకాశకులు:

ఆంధ్రగ్రంథమాల.

కృతజ్ఞత

(ద్వితీయ ముద్రణ విజ్ఞప్తి)

ఆంధ్రమహాజనుల ఆదరమువలన ఈభగద్గీతయొక్క ద్వితీయముద్రణమునకు అనతికాలములోనే అవకాశము కలిగినందుకు మేము మిక్కిలి ఆనందమును పొందుచున్నాము. మాశ్రమయు, కీ. శే. శ్రీనాగేశ్వరరావు పంతులుగారి శ్రమయు సఫలత నొందించినందుకు ఆంధ్ర మహాజనులకు ఇందుమూలముగా మాకృతజ్ఞతను తెలియ బరచుకొనుచున్నాము. ఆంధ్రదేశమున ఇంటింటను ఈ భగవద్గీత క్రమేణ వెలయుచున్నందులకు శ్రీవారి ఆత్మ తప్పక తృప్తి పొందగలదని మా దృఢవిశ్వాసము. మొదటి నుండియు అదియే శ్రీపంతులవారి కోరికకూడను.

31-1-1939
మద్రాసు

ప్రకాశకులు:
ఆంధ్రగ్రంథమాల

శ్రీ

ఉపోద్ఘాతము

శ్రీమద్భగవద్గీతలు భగవదీయ మైన గీతలు, భగవంతుడు చెప్పిన గీతలు భగవద్గీతలు. హిందువుల మత గ్రంథములయందు విశేషవ్యాపకమును, పండిత పామరాదరణమును గల ప్రమాణ గ్రంథము. ప్రస్థానత్రయము నందును గీతాశాస్త్రము త్రిమతస్థులకును సమాదరణీయ మయిన యోగశాస్త్రము. త్రిమతస్థాపకులును, వారి శిష్య ప్రశిష్యులును, దార్శనికులు, తత్త్వజ్ఞులు, యోగులు, భోగులు, నైతికులు, రాజనీతిజ్ఞులు మొదలగు మహానుభావు లును గీతాశాస్త్రమునకు వ్యాఖ్యానములను వ్రాసి గీతాపాఠ మును సుగమము చేసిరి. వర్తమానకాలమునందును స్వామి వివేకానందుడు, లోకమాన్యతిలకు, అరవిందఘోషు, గాంధి మహాత్ముడు మొదలగు నాయకులును, పండితులును గీతలకు వ్యాఖ్యానములను వ్రాసి గీతాపాఠమును జనరంజకము చేసిరి. పాశ్చాత్యపండితులును భగవద్గీతలకు వ్యాఖ్యానములను వ్రాసి గీతాశాస్త్రమహత్త్వమును వ్యాపకముచేసిరి.

కురుక్షేత్రమునందు గీతామందిరము నిర్మింపబడినది. లక్షలకొలదిగ గీతాశాస్త్రప్రతులు లోకమునం దంతటను వెదచల్లబడినవి, పడుచున్నవి. ఆంధ్రమునందును వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులుగారును, రాజమహేంద్రవరమునందు న్యాపతి సుబ్బారావుగారి యాజమాన్యమున హిందూసమా జమువారును, ఆనందముద్రాశాలాధిపతులును, ఇతరులును గీతను ప్రచురించి ప్రచారము చేయుచున్నారు. చదలవాడ సుందరరామశాస్త్రిగారు తొమ్మిది సుప్రసిద్ధవ్యాఖ్యానము లతో నాంధ్రమునందు పెద్ద గ్రంథమును ప్రచురించి ఆంధ్ర లకు మేలొనర్చిరి. భగవద్గీతల కాంధ్రపద్యానువాదములును చేయబడినవి.

సామాన్యముగను నీ వ్యాఖ్యానము లన్నియును ప్రాచీనసంప్రదాయానుసారముగను రచియింపబడినవి. లోక మాన్యతిలకు కర్మయోగపరముగను, గాంధిమహాత్ముడు అనాసక్తియోగపరముగను వ్యాఖ్యానములను వ్రాసిరి. వర్తమాన సంధిసమయమునందు గీతాతత్త్వగ్రహణము స్వధర్మనిర్వహణమునకు సాధనభూతము గాగలదు.

విశ్వకల్యాణయోగప్రదము లైన భగవద్గీతల కెన్నివిధ ముల నెందఱు వ్యాఖ్యానములను వ్రాసి ప్రచురించినను ఉపనిషత్తులయందు ప్రవచించినటులు భగవద్విషయములు "పూర్ణమదః..." పూర్ణమే శేషించియుండును. అనంతములైన వ్యాఖ్యానములును లోకసంగ్రహమునకు వినియోగపడ గలవు. గీతోపదేశాంతమునందు శ్రీకృష్ణపరమాత్ముడు చెప్పినటులు భగవద్భక్తులకు గీతాప్రచారము చేయుట ధర్మము. క్రైస్తవమతస్థులు చేయుచున్న బైబిలుప్రచారము హిందువులకు గీతాప్రచారమునకు పూనుకొనవలసిన మార్గావసరములను నిరూపించుచున్నది :

"య ఇదం పరమం గుహ్యం మద్భక్తే ష్వభిధాస్యతి,
భక్తిం మయి పరాం కృత్వా మామేవైష్యత్యసంశయః." అ.గీ. శ్లో.౬౮.

భగవద్భక్తులకు భక్తితత్పరు లై గీతాప్రదానము చేయుట మోక్షసాధనము.

విశ్వవికాసమునందు మానవాభ్యుదయ మొక యద్భుతాధ్యాయము. హిందూసిద్ధాంతులు సృష్ట్యాదినుండియును ౧౯౫, ౫౮౫, ౮౫, ౦౩౭ సౌరాబ్దములు గతించినటులు గుణించిరి. ఈ కాలపరిగణనము భూగోళోత్పత్తికి గాకను జీవోత్పత్తికి సంబంధించినటు లూహింప దగియున్నది. భూగోళమునందు మానవజన్మసంభవ మెపుడు జరిగినదియును నిర్ణయించుట దుష్కరము. జ్యోతిశ్శాస్త్రజ్ఞులును, భూగోళఖగోళ భౌతికాదిశాస్త్రజ్ఞులును భూగోళమున ౨౦౦ కోట్లు జీవ

ములు, 30 కోట్లు సంవత్సరములకు పూర్వము స్థాపింప బడినటులు నిర్ణయించియున్నారు. మానవుడు 3,00,000 సంవత్సరములనుండియును భూగోళమునందు నివసించుచున్నటులు శాస్త్రపరిశోధనలు నిర్ణయించుచున్నవి.

స్థలపరిమితియందు భూగోళము బ్రహ్మాండమునం దొక రేణువునకును సాటి రాకున్నది. సూర్యగోళము భూగోళ ముకంటె ౧౩,౫౦,౦౦౦ రెట్లు పెద్దది. బ్రహ్మాండమునం దెన్నియో సూర్యమండలములును, సూర్యగోళమునకన్న పెద్దవైన నక్షత్రగోళములును గలవు. దిక్కాలము లనంత ములై దురవగాహములుగ నున్నవి.

దురవగాహమైన విశ్వతత్త్వమును గ్రహించుటకు మానవు లాదినుండియును చేసిన ప్రయత్నములను ప్రపంచే తిహాసము లనంతముఖములను బోధించుచున్నవి. ఆ ప్రయ త్నములఫల మిదమిత్థ మని నిర్ణయించుట దుష్కర మని ప్రపంచపరిస్థితులు విస్పష్టము చేయుచున్నను విజ్ఞానసాగర ముననుండి అమృతమును గ్రోలుటకు మానవు లందఱును ప్రయత్నములను జేయుట ధర్మము. ఆ ప్రయత్నముల ఫలము గీతయం దిటులు వర్ణింపబడినది :

"ఆశ్చర్యవ త్పశ్యతి కశ్చిదేన మాశ్చర్యవ ద్వదతి తథైవ చాన్యః,
ఆశ్చర్యవచ్చైన మన్య శ్శృణోతి శ్రుత్వాఽప్యేనం వేద న చైవ కశ్చిత్."
అ. 2. శ్లో. 29.

ఒకానొక డాత్మయోగమును ఆశ్చర్యముగను చూచి నను, తెలిపినను, వినినను ఆత్మతత్త్వము నెవ్వడును ఎఱుగడు.

మానవాభ్యుదయమునకు వినియోగపడిన విజ్ఞానము లయందు వైదికవిజ్ఞాన మతిప్రాచీనమును, అతివిశాలమును. వేదకాలనిర్ణయమునందు భేదాభిప్రాయములు లేవు. జీవయా త్రకు మూలాధారమైన కర్మసంస్కారము జ్ఞానసంస్కారము గను పరిణమించిన విధమును వైదికవిజ్ఞానము విశదము చేయు

చున్నది. ఆదిని మానవులు ప్రకృతిపరిసరములను జయించి సుఖసంపాదనమున కాధిపత్యమును బడయుటకు చేసిన కర్మానుష్ఠానము జ్ఞానయోగమునందు విచిత్రమైన దుఃఖాధ్యాయము. శాస్త్రజ్ఞానవికాసము కర్మకాండకు ప్రాధాన్యమును తగ్గించి జ్ఞానయోగమునకు ప్రముఖతను గలుగజేసిన విధమును మతములు, శాస్త్రములు, సాంఘికవ్యవస్థలు, ప్రభుత్వములు, ప్రపంచేతిహాసాదులును విశదము చేయుచున్నవి. మానవాభ్యుదయమునం దనవరతమును కర్మసంస్కారమునకును, జ్ఞానసంస్కారమునకును ప్రవర్ధమానం బయ్యెడి నంరంభమునకు వైదికమత పరిణామము పరమప్రమాణముగ నున్నది. కర్మపరమైన పూర్వమీమాంసా జ్ఞానపరమైన ఉత్తరమీమాంసారూపమును దాల్చుటయందు మానవాభ్యుదయమునకు సహజములైన ఘటనాఘటనములు ప్రత్యక్షము లగుచున్నవి. వైదికమతపరిణామమునందు కర్మయోగమునకును, జ్ఞానయోగమునకును గలిగిన ఘటనాఘటనములు వివిధములైన మతములయందును, శాస్త్రములయందును, కళలయందును, కావ్యములయందును, లోకవ్యవహారములయందును, నిత్యజీవితమునందును ప్రత్యక్ష మగుచున్నవి. సనాతనమైన యీ ఘటనాఘటనములు వ్యక్తులయందును, కుటుంబములయందును, కులములయందును, సంఘముల యందును, జాతులయందును సుఖదుఃఖములకు మూలబీజములై, మహాసంక్షోభమునకు మూలముగ నున్నవి. మానవాభ్యుదయమునకును, విశ్వశ్రేయస్సునకును కర్మసంస్కారమును, జ్ఞానసంస్కారమును సమన్వయము చేయుట తత్త్వములకు, మతములకు, శాస్త్రములకు, కళలకు, పరిశ్రమలకు, వృత్తులకు, ధర్మములకు, రాజ్యాంగములకును పరమార్థము. ఆ పరమార్థమును ౭౦౦ శ్లోకములయందు భగవద్గీతలు సకల జనులకును సులభగ్రాహ్యము చేయుచున్నవి. పదుమూడవ అధ్యాయమునందలి మొదటిశ్లోకము ప్రక్షిప్త మని కొందఱు

మతము. ఆశ్లోకమును జేర్చినచో ౭౦౧ శ్లోకములు. కొందఱు హిందూసమాజము ప్రచురించిన ప్రతియందు ౧౧-వ అధ్యాయమునందలి ౮౫-వ శ్లోకము ప్రక్షిప్తము చేయుట యుక్తమని తెలిపియుండిరి. శ్రీకృష్ణుడు చతుర్భుజు డని కనుపట్టి విరోధ మీశ్లోకము ప్రక్షిప్తము చేయుటవలనను పోవు నని సూచించిరి. శ్రీకృష్ణుడు చతుర్భుజుడో, ద్విభుజుడో నిర్ణయించుట కాధారములు గనుపట్టవు. అర్జునుని సంబోధనము వలనను చతుర్భుజు డనియే నిర్ణయింపదగియున్నది.

విశ్వశ్రేయస్సునకు వినియోగపడిన సంస్కారముల యందు భారతీయార్యవైదికసంస్కార మొక దివ్యపర్వము. నాలుగు వేదములు, వైదికమతసారము లైన బ్రహ్మసూత్రములు, ఉపనిషత్తులు కర్మధర్మ బ్రహ్మజిజ్ఞాసాంబుధులు. కర్మధర్మ బ్రహ్మజిజ్ఞాసకు నాలుగువేదములు, శిక్ష, వ్యాకరణము, నిరుక్తి, ఛందస్సు, జ్యోతిషము, కల్పము, మీమాంసా శాస్త్రము, న్యాయవిస్తరము, పురాణము, ధర్మశాస్త్రములు ప్రఖ్యాతసాధనములు. జిజ్ఞాసాత్రయలాభమునకును వైదిక మత సంప్రదాయసిద్ధమైన విజ్ఞానము నంతయును చదివి,తరిచి, విజ్ఞానామృతము ననుభవించుట మహాపండితులకును అసాధ్యమైన విషయము.

సంస్కృతవిజ్ఞానము సజీవముగను, పూర్ణముగను వ్యాపకమునం దున్న కాలమునందే వేదవ్యాసునికి బ్రహ్మవిద్యాపరమైన యోగశాస్త్రమును భగవద్గీతారూపమునను సువ్యక్తము చేయవలసిన యవసరము గలిగినపుడు వర్తమాన కాలమునందు దాని యవసరమును సమర్థించుట యనవసరము. ముఖ్యముగను సంస్కృతభాషాపాండిత్యము దుర్లభమును, దురారాధ్యమును నైన వర్తమానకాలమునందు సంస్కృత భాషాధారమైన విజ్ఞానముయొక్క విమర్శన సమన్వయములు పండితులకు సాధ్యమైనను సామాన్యులకు దుర్లభము. నా

తనమును, అపారమును, అసాధ్యమును నైన వైదికమత సంస్కారత్వములను గీతాశాస్త్రము సకలజనులకును కరతలామలకము చేయుచున్నది. ఈ పరమార్థమునే భగవద్గీతల యందలి అధ్యాయాంతమునందలిగద్య మిటులు తెలుపుచున్నది: "ఇటులు శ్రీకృష్ణార్జున సంవాదమును, యోగశాస్త్రమును, బ్రహ్మవిద్యయును, ఉపనిషత్తులును నైన భగవద్గీతలయందు అర్జున విషాదయోగ మనుమొదటి యధ్యాయము."

భగవద్గీతలు ప్రత్యేకమతస్థుల కేర్పడిన మతగ్రంథముగాకను మానవాభ్యుదయమున కనుకూలమైన పూర్ణ యోగశాస్త్రము. వేదశాస్త్రము లనంతములు. అనంతమైన వేదశాస్త్రజ్ఞానసారమును గీతాశాస్త్ర ముపదేశించుచున్నది. మానవాభ్యుదయమునకు మానవవిజ్ఞానము మూలాధారము. సకలశాస్త్రముల విజ్ఞానమును మానవాభ్యుదయమునకును, విశ్వకల్యాణమునకును వినియోగించుట విజ్ఞానమునకు పరమార్థము. ఆ పరమార్థమును గీతాశాస్త్ర మనుగ్రహించుచున్నది:

"సర్వోపనిషదో గావో దోగ్ధా గోపాలనందనః,
పార్థో వత్స సుధీర్భోక్తా దుగ్ధం గీతామృతం మహత్."

గీతాశాస్త్రకథనమునకు భారతయుద్ధము, అర్జునుడును నిమిత్తకారణములు. గీతాశాస్త్రము సకలజనులకును గీతామృతమును ప్రసాదించుచున్నది. జీవపరిణామమునందు కర్మానుష్ఠానము ధర్మానుష్ఠానముగను, ధర్మానుష్ఠానము జ్ఞానానుష్ఠానముగను పరిపక్వముగాగల విధమును ప్రపంచేతిహాసమునందు కర్మశాస్త్రము, జీవశాస్త్రము, ధర్మశాస్త్రము, మనశ్శాస్త్రము మొదలగు శాస్త్రములు నిరూపించుచున్నవి. వైదికమత పరిణామ మీపరమార్థమును వేదాంతశాస్త్రపరమైన గీతాశాస్త్రరూపమునను నిరూపించుచున్నది. వైదికమతపరమార్థమును పురాణేతిహాసములు దృష్టాంతరూపము

నను పండిత పామరులకు మనోగతము చేయుచున్నవి. మహా భారతము, ప్రపంచేతిహాసములయందు మహోత్కృతిహాసము. గీతాశాస్త్రము హిందువులయందు జాతి మత కులభేదమును, పండిత పామరభేదమును లేకను సకలజనులకును పురుషార్థ సిద్ధికి సాధనభూతముగ నున్నది.

"త్రైగుణ్యవిషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున!,
నిర్ద్వన్ద్వో నిత్యసత్త్వస్థో నిర్యోగక్షేమ ఆత్మవాన్." అ. ౨. శ్లో. ౪౫.

ప్రపంచమునందు గల ౧౯౦ కోట్ల ప్రజలందును హిందువులు, బౌద్ధులు, క్రైస్తవులు, మహమ్మదీయులు, ఇతరమతస్థులును కలరు. ఈమతస్థు లందఱకును ఆత్మయందును, పరలోకమునందును, దైవమునందును విశ్వాసము గలదు. హిందూమతమును, బౌద్ధమతమును హిందూదేశజన్యములై కర్మధర్మసంస్కారములయందు సామ్యమును గలిగియున్నవి. ఆర్య సంస్కారఫలమైన ఈమతము లార్యేతరజాతులందును వ్యాపకమును గాంచినవి. సెమిటికు సంస్కారసంజాతములైన క్రైస్తవ మహమ్మదీయ మతసంస్కార మార్యులయందు వ్యాపకమును గాంచినది. మతము మానవాభ్యుదయమునకును, శాంతికిని వినియోగపడిన విషయములయందు ప్రధానముగ నున్నది.

మతములకు అర్థము కర్మపర మైన కామము, స్వార్థము, హింస, భయము, భిన్నత్వము, భోగము, పశుత్వము మూలాంకురము లైనను అభయము, అహింస, శాంతి, సత్యము, త్యాగము, నిత్యత్వము, బ్రహ్మత్వము పరిణామము లైనవి. ఆత్మపోషణము, ఆత్మరక్షణము, ఆత్మసౌఖ్యము ఇహమునను౦డి పరమునకును, దేహమునను౦డి ధర్మమునకును, ధర్మమునను౦డి దైవమునకును, దైవమునను౦డి ఆత్మకును, భోగమునను౦డి త్యాగమునకును పరిణమించిన విధమును మతముల పరిణామము విశదము చేయుచున్నది. జీవ

త్వము మానవత్వమును, మానవత్వము బ్రహ్మత్వమును పొందగల విధమును వేదాంతసారమైన భగవద్గీతలు సులభ గ్రాహ్యము చేయుచున్నవి. మానవతత్త్వపరిణామములను సులభముగను బోధించెడి గీతాశాస్త్రము హిందూమతస్థులకువలెను ఇతరమతస్థులకును, తత్త్వాన్వేషులకును సమాదరణీయము. సుకృతులైన భగవద్భక్తులు నాలుగువిధములుగనున్నారు: ౧. దాన ధర్మపరాయణులైన ఆర్తత్రాణపరాయణులు, ౨. మానవాభ్యుదయమును సమకూర్చెడి శాస్త్రజ్ఞులు, 3. యంత్రాద్యుపకరణనిర్మాతలు, ౪. తత్త్వజ్ఞులు. ఈ పరమార్థమే భగవద్గీతయం దిటులు తెలుపబడినది:

"చతుర్విధా భజంతే మాం జనా స్సుకృతినోఽర్జున!,
ఆర్తో జిజ్ఞాసు రర్థార్థీ జ్ఞానీ చ భరతర్షభ!" అ. ౭. శ్లో. ౧౬.

క్రైస్తవమతమునందును, మహమ్మదీయమతమునందును భగవదారాధనమునకు, మొదటి మూడువిధములును ప్రధానములు. హిందూమతపరిణామమునందు నాల్గవవిధమైన జ్ఞానము ప్రధానము. ఆర్తులు, జిజ్ఞాసులు, అర్థార్థులును భగవదారాధనను చేయుటకు యజ్ఞము, దానము, తపస్సు సాధనములు.

"బహూనాం జన్మనా మంతే జ్ఞానవా న్మాం ప్రపద్యతే,
వాసుదేవ స్సర్వ మితి స మహాత్మా సుదుర్లభః." అ. ౭. శ్లో. ౧౯.

సర్వమును బ్రహ్మమే యను పూర్ణయోగ జ్ఞానమును భగవద్గీత సుగమము చేయుచున్నది.

జీవయాత్రకు పరమార్థము సుఖప్రాప్తి, దుఃఖనివృత్తి. పిపీలికాది బ్రహ్మపర్యంతముగల జీవజాలము లీ పరమార్థసిద్ధి కనవరతమును కర్మమును చేయుచున్న విధమును విశ్వప్రవృత్తి విశదము చేయుచున్నది. భూతభావోద్భవకరమైన విసర్గము కర్మ మనబడుచున్నది. విశ్వమునందు చరాచరములు స్వధర్మారాధనమును చేయుచు, ధర్మారాధనమున

కనురూపమైన కర్మఫలము ననుభవించుచున్నవి. సుఖప్రాప్తి
కిని, దుఃఖనివృత్తికిని సామాన్యముగను కర్మసాధ్యము లైన
అర్థకామములు సాధనములుగ నున్నవి. అర్థకామములు
ధర్మాధీనములు. కర్మాధీనములైన ధర్మార్థకామములకు శరీరము
మూలాధారము. శరీరమున కన్న మాధారము. అన్నము
కర్మాధీనము. కర్మ బ్రహ్మోద్భవము. ఈ జగచ్చక్రమునందు
స్వప్రయోజనపరాయణత్వము సకలానర్థములకును మూల
ముగ నున్నది. జగచ్చక్రమునందు బ్రహ్మకర్మల సంబం
ధము నిత్యము. జగత్తునందు సర్వమును కర్మప్రవృత్తి
యందు ప్రవర్తించుచున్నది. సకలభూతములును స్వకర్మా
చరణమున కనురూపమైన ఫలము ననుభవించుచున్నవి. ఎవరి
కిని అకర్మస్థితిగాని, పూర్ణకర్మస్థితికాని సాధ్యము గాదు.
సంకల్పమనోవాక్కాయరూపమైన కర్మలను అవశముగను
సకలజనులును ఆచరించుచున్నారు.

అన్నమయ మైన జగచ్చక్రమునందు సకలభూత
ములును స్వీయప్రాణరక్షణమునకై నిరంతరముగ కర్మమును
చేయుచున్నవి. అన్ననిమిత్త మారంభమైన కర్మము బ్రహ్మ
త్వమునకు సాధనముగ నున్నది. ఆహార నిద్రా భయ సంగ
మాదికర్మలు సకల జంతువులకును సమానములు. మానవు
లకు ధర్మమోక్షములు విశేషములు. పురుషార్థమునందు
విషయారాధనసాధ్యములైన అర్థకామము లనిత్యములును,
దుఃఖదాయకములును. అర్థకామములు పురుషార్థసిద్ధికి విని
యోగించుటయే కర్మయోగమునకు సాధనము.

కర్మయోగసాధనమునకు యజ్ఞము ప్రథమసోపా
నము. యజ్ఞము కర్మసముద్భవము. యజ్ఞార్థమయిన కర్మలు
మోక్షమునకును, స్వోపయోగార్థమయిన కర్మలు బంధమున
కును మూలములు. ఒక్కక్షణమైనను కర్మ చేయకనుండుట
అసాధ్యము. జనకాదులు కర్మలచేతనే సంసిద్ధిని పొందిరి.

శోక మోహపరవశతను కర్మసన్న్యాసము చేయుటకన్నను కర్మయోగమును పూనుటయే శ్రేయస్కరము. కర్మలను యజ్ఞార్థము ఫలాపేక్ష లేకను చేయుటయే కర్మయోగము.

వైదికమత పరిణామమునందు యజ్ఞపరిణామము మానవాభ్యుదయమునకు ప్రమాణము. కర్మోద్భవ మైనయజ్ఞము బహువిధరూపములను జ్ఞానయోగమునకు సాధనమైనది. యజ్ఞమునకు బలిదానము బీజము. అనిష్టములు లేకుండుటకును, ఇష్టములు గలుగుటకును భూతబలిని చేయుట ప్రాచీనాచారము. మానవున కాత్మవిశ్వాసము గలుగుటకసంతమైన కర్మసంస్కారము సాధనము. జంతుసంస్కారము మానవసంస్కారముగను, మానవసంస్కారము దైవసంస్కారముగను పరిణమించుటకు కొన్నియుగములు పట్టిన విధమును యజ్ఞపరిణామము విశదము చేయుచున్నది. దేవయజ్ఞము, బ్రహ్మయజ్ఞము, ద్రవ్యయజ్ఞము, తపోయజ్ఞము, యోగయజ్ఞము, స్వాధ్యాయ జ్ఞానయజ్ఞములు, ఆత్మసంయమయజ్ఞము మొదలగు బహువిధము లైన యజ్ఞములు మానవాభ్యుదయము. భూతములకు సంతృప్తిచేయుటకును, సంకల్పము సఫల మగుటకును భూతబలి ప్రాచీనకాలమునందు సామాన్యవిషయము. భూతబలి నరబలిగను పరిణమించుట సామాన్యవిషయము. ప్రాచీనసమాధులు ఘోరమైన బలిస్వభావమును విస్పష్టము చేయుచున్నవి. హింసామూలము, కర్మపరము నైన భూతబలి అహింసామూలమును, జ్ఞానపరమునైన విధము విశ్వకల్యాణమునందు మహోధ్యాయము.....

ప్రజోత్పత్తి ౧౯౩౧ }

కా. నాగేశ్వరరావు.

భీష్ముడు శ్రీకృష్ణుని స్తుతించుట

సీ. శుచియును హంసుండు శుచిషత్తుఁ బరముండుఁ
బరమేష్ఠియును నగుభవ్యుఁ గొలుతుఁ;
మునులును సురలు నెవ్వనియున్నరూ పెఱుం
గరు సర్వవిదుని నప్పురుషుఁ గొలుతు;
శ్రుతులు సెప్పఁగ మహామతులు దుఃఖౌషధం
బుగ నెఱిఁగెడుపుణ్యమూర్తిఁ గొలుతుఁ;
లోకంబు లెల్లఁ గల్గుట నిల్చి టొడుఁగుట
తనయంద యగుమహోత్తరునిఁ గొలుతుఁ;

తే. బక్షి, రత్నచయంబుఁ, బుష్పవ్రజంబుఁ
బంజరము, క్రొడు, నార యుపాశ్రయముగ
నుండుచాడ్పున విశ్వంబునుండుటకు సు
ఖాస్పదం బగుపుండరీకాక్షుఁ గొలుతు.

ఆ. హరి సహస్రశీర్షుఁ బరము సహస్రాక్షు
వేదమయు సహస్రపాదు, నలఁతు
లైన హారికంటె నలఁతి, పెద్దలకును
జాలఁ బెద్ద యగు దయాళుఁ గొలుతు.

క. అమృతమయు, ఋగ్యజుస్సా
మముల యుపనిషద్వచస్సమాజములకు వా
చ్యమయిన పురుషోత్తము, ని
ష్కర్షము రూపగువాని, భక్తిగమ్యుఁ దలంతున్.

ఆ. అరణి నగ్ని యొడముకరణి, దేవకియందు
విప్రకర్ష యజ్ఞ వేదగుప్తి

కై జనించె నెవ్వఁ డవ్వసుదేవనం
దను భజింతు నేక తానిరూఢి.

తే. ఒకఁడు పండ్రెండుమూర్తు లై యుండునట్లు
గా హిరణ్యవర్ణం బగుగర్భ మదితి
దాల్చి యెవ్వానిఁ గనియె, దైత్యఘ్ను నట్టి
దేవు సూర్యాత్మకునిఁ బ్రణుతింతు విష్ణు.

క. సుర పిత్రకోట్లం బూర్వా
పరపక్షదినముల నమృతపానప్రీతిం
బొరయుం జేయుచు వెలిగెఁడు
హరి సోమాత్మకునిఁ గొల్తు నాత్రేశ్వరునిన్.

తే. విశ్వసృజు లనుమునులచే, వితత మగు స
హస్రవత్సరకలితమహాధ్వరమునఁ
గశ్యపబ్రహ్మ యెవ్వానిఁ గనియెఁ గనక
పక్షుఁ దార్క్ష్యాత్మఁ దలఁతు నప్పద్మనాభు.

క. సువ్యక్తక్షేత్రంబున
నవ్యక్తాకృతినిరూఢి నాసీనుండై
భవ్యత నుండెడు క్షేత్రా
త్మవ్యపదిష్టుఁ బ్రణుతింతు దామోదరునిన్.

క. ప్రకృతివికృతు లను షోడశ
వికారముల బెరసి ప్రకృతి వికృతిత్వము లొం
దకయుండఁ గాంతు రెవ్వని
సకలమునులుఁ, దలఁతు నట్టిసాంఖ్యాత్మ హరిన్.

క. అంతశ్చర మారుతములు
శాంతములుగఁ జేసి, యనలసత్వము శమముఁ
దాంతియుఁ గల జవములు గను
వంతర్హితుఁ గొలుతు జలశయును యోగాత్మున్.

క. ఉపరమముం బ్రాపించిన
యపుణ్య పుణ్యములు గలుగునతిశాంతులు భ
వ్యపుగతిఁ బొందెడు నానం
దపురూపుని విష్ణుఁ దలఁచెదను మోక్షార్థుఁడన్.

తే. చరణ నాభి శీర్షంబులు ధరయు నంత
రిక్షమును దివమును; జగచ్ఛ్రోత్రములై దీప్తి లెస్స
దిశలు - దృఙ్ముఖ శ్రోత్రముల్ దీప్తి లెస్స
హాంగునకు నట్టిహారిని లోకార్థుఁ దలఁతు.

క. భూతముల మ్రింగి, లోక
వ్రాతము జలమయముఁ జేసి వశ్యాత్మత ని
ద్రాతిశయంబున బాలుం
డై తేలెడువానిఁ దలఁతు హరి మాయార్థుఁడన్.

తే. అంబుదంబులు గేశంబులందు, నదులు
సర్వతనుసంధులందును, జలధు లుదర
దేశమునయందు నున్నట్టి దేవదేవుఁ
గొలుతుఁ దోయాత్మ, దేవకికొడుకుఁ గృష్ణు.

తే. వదన బా హూరు పదము లెవ్వాఁడు విప్ర
రాజ వైశ్య శూద్రులకు సంప్రభవదేశ
ములుగ వెలుఁ గొందు, నమ్మహామూర్తి విభవ
దీప్తి వర్ణాత్మకునిఁ బ్రణుతింతు విష్ణు.

క. మాసర్త్వయనాబ్దమయో
ద్భాసితరూపుఁ డయి సృష్టిఁ బ్రళయంబుఁ దగం
జేసి పొలుపారు శౌరి ను
పాసింతును యోగిభోగ్యబలుఁ గాలాత్మున్.

క. ముని దివిజాదికలోకము
లనంతుఁ డన జగతి కెల్ల నాధారం బై

పెను పొండెడు శేషాత్మున
వినుతింతును విష్ణు భక్తివిభవవిధాయిన్.

క. ఆదిత్య మరు ద్వసు రు
ద్రాది దివిజగణము లెల్ల నవయవతూపో
త్పాదకలితు లెవ్వానికి
నాదేవుని సంస్తుతింతు హరి దేవాత్మున్.

క. సర్వమునందును దానును
సర్వముఁ దనయందు నుండు, సంచారంబున్
సర్వమునకుఁ దనవలనన
సర్వాత్మకు నట్టి వృష్ణిసత్తముఁ దలఁతున్.

క. మీ నయి తా నతలగతం
బైననిగమచయముఁ దెచ్చి యజునకు నొసఁగం
గా నేర్చినసుమన స్న
స్మానితవిగ్రహు భజింతు మత్స్యాత్మ హరిన్.

క. అమృతమథనమున మంథ న
గము లీలోద్ధరణకేలిఁ గైకొని సురసం
ఘమునకుఁ బ్రియ మొనరించిన
యమేయుఁ గూర్మాత్మ నంబుజాక్షుం గొలుతున్.

క. వారాహరూపమునఁ బెం
పారిన తనదంష్ట్ర నొకట నవని సగిరికాం
తారంబుగ నెత్తినయా
శౌరిం గ్రోడాత్మఁ దలఁతు సమ్యగ్భక్తిన్.

ఆ. నారసింహవపురుదారభావము నొంది
ఘను హిరణ్యకశిపు ఖరనఖముల
వ్రచ్చి దీప్తమూర్తి వఱలు నృసింహాత్మ
నాత్మభవుని భక్తి నాశ్రయింతు.

క. వామనరూపంబున ను
ద్దామబలు బలి నడంచి త్రిలోక్యాధి
క్రామితఁ బేర్చిన యద్భుత
ధాము గ్రాంతాత్మఁ దలఁతు దామోదరునిన్.

ఆ. పరశురాముఁ డనఁగ భవ్యుండు జమదగ్ని
కుద్భవించి యిరువ దొక్కమాఱు
మనుజపతుల నెల్లఁ దునిమిన క్రోధాత్మ
నధికభక్తి శార్ఙ్గి నాశ్రయింతు.

క. ఋత్రాత్మఁ గొలుతు దశరథ
పుత్త్ర శ్రీరాముఁ డనఁగఁ బొలిచిన దేవున్
శత్రుభయదు రావణు నొక
మాత్రం దునుమాడినట్టి మధుసూదననిన్.

క. హాల ముసలధరునిఁ గరుణా
నిలయహృదయు రాము రౌహిణేయు సితాంగున్
జలదనిభాంబరుని శుచిం
దలఁతును గోవిందు శౌర్యధను భోగాత్మున్.

మ. యదువంశాబ్ధిబున వాసుదేవుఁ డనఁ గ్రీ
డార్థంబు జన్మించి, దు
ర్మదదైత్యావలిఁ గూల్చి, పార్థునకు సా
రథ్యంబు త్రిలోక్య స
మ్మద మారంగ నొనర్చి, దేవమునిస
మ్మానోద్ధృత భూభరం
బు దొలంగించిన చక్రి నంబురుహానా
భుం గొల్తుఁ గృష్ణాత్మునిన్.

క. కలికాల చలిత ధర్మము
నిలుపం గల యట్టి విష్ణునిం గలాక్యాత్మం

దలఁతుఁ దురగవాహను మ్మే
చ్చుల నెల్లను గీటడంచు శుభచారిత్రునే.

ఆ. తురము లైన భూతసంఘంబులం దెల్లఁ
నతురస్వరూపుఁ డై వెలుంగు
సకలబుద్ధివృత్తిసాక్షి సాక్ష్యాత్మ న
స్పందబోధఘను ముకుందుఁ దలఁతు.

సీ. పరమేశ పుణ్య సుబ్రహ్మణ్య భక్తవ
త్సల మహాదేవ విశ్వప్రకాశ
కరణ హృషీకేశ వరద నారాయణ
రాజీవనయన హిరణ్యనాభ
యఖిలలోకనమస్కృతాంఘ్రిసరోరుహ
యజ్ఞాంగ యచ్యుత యమృతరూప
నీకు మ్రొక్కెదఁ గరుణింపవే! యతసీకు
సుమవర్ణ పీతాంబరము ధరించి

ఆ. యున్న నిన్ను నెవ్వ రుల్లంబునందుఁ ద
లంతు రట్టివారలకు భయంబు
గలుగ దెందు నేమికార్యంబులం దెట్లు
వినుత మంగళాయతనమ వగుట.

క. మంగళము విష్ణుదేవుఁడు
మంగళ మెమ్మేఁ డలంప మధురిపుఁ డుద్యన్
మంగళ మంభోజాక్షుఁడు
మంగళ మఖిలము విహంగమధ్వజుఁ డరయన్.

క. నారాయణపరములు నిజ
మారయ, బ్రహ్మంబుఁ, బరము, నంచితసత్యో
దారతపంబులుఁ గావున
నారాయణపరత వీని నాల్గిటి నిచ్చున్.

తే. విష్ణుమయ మగ్ని, హావియును విష్ణుమయము
విష్ణుమయము సర్వంబును, విశదబుద్ధి
ని ట్లగుటఁ గందుఁ గావున నించుకేనిఁ
గల్మషము నాకు లే కున్కి- గానవచ్చు.

క. శరణాగతుండ భక్తుఁడఁ
బరమపదవి గోరెదను శుభంబుగ నన్నుం
బరికించి యేది మే ల
య్యెరవు దొరకొనంగఁ దలఁపవే కమలాక్షా!

తే. తపమునకు విద్యకును జనుస్థానమైన
జననరహితుని యజ్ఞాత్మ శౌరి వాఙ్మ
యాధ్వరార్చితుఁ జేసితి; నా జనార్ద
నుండు మద్భజనమునఁ బ్రీతుండు గాత.

క. అని యి ట్లతులస్తోత్రం
బున హరిఁ బూజించి గంగపుత్త్రుఁడు మదిలో
న 'నమఃకృష్ణాయ' యనుచు
వినతశిరస్కుఁ డయి మ్రొక్కె- విశ్రుతకీర్తిక.

క. స్తవరాజం బనఁగ ముని
స్తవనీయం బైన యీ వృషాకపిభవ్య
స్తవనామృతార్ణవము సం
స్తవనంబున నిచ్చు సుగతి జగతీనాథా!

శ్రీ భగవద్గీతా మాహాత్మ్యము

భరోవాచ :—

భగవన్ ! పరమేశాన ! భక్తి రవ్యభిచారిణీ,
ప్రారబ్ధం భుజ్యమానస్య కథం భవతి హే ప్రభో !

భూమి అడుగుచున్నది :—

పరమేశ్వరుడవును, నిగ్రహానుగ్రహసమర్థుడవును అగు ఓ భగవంతుడా ! ప్రారబ్ధకర్మమును అనుభవించుచున్న వానికి చలనము లేనిభక్తి యెట్లు గలుగును ?

విష్ణు రువాచ :—

ప్రారబ్ధం భుజ్యమానోఒపి గీతాభ్యాసరత స్సదా,
స ముక్త స్స సుఖీ లోకే కర్మణా నోపలిప్యతే.

విష్ణుమూర్తి చెప్పుచున్నాడు :—

ప్రారబ్ధకర్మమును అనుభవించుచున్నవా డైనను, ఎల్లప్పుడును భగవద్గీతలను పారాయణచేయుటయందు ఆసక్తిగల వాడు లోకములో ముక్తుడును, సుఖముగలవాడును అగును. వానికి కర్మములతో సంబంధము లేదు.

మహాపాపాదిపాపాని గీతాధ్యానం కరోతి చేత్,
క్వచిత్ స్పర్శం న కుర్వంతి నళినీదళ మంబువత్.

భగవద్గీతలను ధ్యానము చేసినచో తామరాకును నీరు అంటినట్లు మహాపాపము మొదలగు పాపములు ఒకప్పుడును అంటవు.

గీతాయాశ్చ పుస్తకం యత్ర యత్ర పాఠది ప్రవర్తతే,
తత్ర సర్వాణి తీర్థాని ప్రయాగాదీని తత్రవై.

శ్రీభగవద్గీతల పుస్తకము ఉండుచోటను, పారాయణ చేయుచోటను, ప్రయాగ మొదలగు తీర్థము లన్నియు తప్పక ఉండును.

సర్వే దేవా శ్చ ఋషయో యోగినశ్చ పన్నగా శ్చ యే,
గోపాలా గోపికా శ్చాపి నారదోద్ధవపార్షదైః,
సహాయో జాయతే శీఘ్రం యత్ర గీతా ప్రవర్తతే.

భగవద్గీతలు చదువువానికి దేవతలు, ఋషులు, యోగులు, పన్నగులు, గోపాలురు, గోపికలు, నారదుడు, ఉద్ధవుడు, విష్ణుద్వారపాలకులును సాయపడుదురు.

యత్ర గీతావిచార శ్చ పఠనం పాఠనం శ్రుతమ్,
తత్రాహం నిశ్చితం పృథ్వి ! నివసామి సదైవ హి.

ఓభూదేవీ! భగవద్గీతలయొక్క అర్థమును విచారించుచోటను, వానిని చదువుచోటను, చదివించుచోటను, వినుచోటను నేను ఎల్లప్పుడును ఉందును, నిశ్చయము.

గీతాశ్రయోఽహం తిష్ఠామి గీతా మే చోత్తమం గృహమ్,
గీతాజ్ఞాన ముపాశ్రిత్య త్రీ ల్లోకా న్పాలయా మ్యహమ్.

నేను గీతల నాశ్రయించి యుందును. గీతలే నాకు ఇల్లు. గీతలలో చెప్పబడిన జ్ఞానమును అవలంబించియే నేను మూడులోకములను పాలించుచున్నాడను.

గీతా మే పరమా విద్యా బ్రహ్మరూపా న సంశయః,
అర్ధమాత్రాక్షరా నిత్యా స్వనిర్వాచ్యపదాత్మికా.

అర్ధమాత్రారూపము, అక్షరము, బ్రహ్మస్వరూపము, నిత్యమును అగు గీతాశాస్త్రము ఉత్తమమయిన బ్రహ్మవిద్య యనుటకు సందేహము లేదు.

చిదానందేన కృష్ణేన ప్రోక్తా స్వముఖతోఽర్జునమ్,
వేదత్రయీ పరానందా తత్త్వార్థజ్ఞానసంయుతా.

ఇట్టి గీతాశాస్త్రమును సచ్చిదానందస్వరూడగు శ్రీ కృష్ణభగవాను డర్జునునకు ఉపదేశించెను. ఇది వేదత్రయ

స్వరూపము, పరమానందస్వరూపము, వేగముగా తత్త్వార్థ జ్ఞానమును బోధించునదియునై యున్నది.

యోఽష్టాదశజపే న్నిత్యం నరో నిశ్చలమానసః,
జ్ఞానసిద్ధిం స లభతే తతో యాతి పరం పదమ్.

నిశ్చలచిత్తముతో నిత్యమును పదునెనిమిది అధ్యాయములును పారాయణము చేయునతడు బ్రహ్మజ్ఞానసంపన్నుడై పిమ్మట పునరావృత్తి లేనిస్థానమునకు పోవును.

పాఠేఽసమర్థ స్సంపూర్ణే తదర్ధం పాఠ మాచరేత్,
తదా గోదానజం పుణ్యం లభతే నాత్ర సంశయః.

గీత లన్నియు పారాయణము చేయలేనివాడు సగము చదువవచ్చును. అట్లు చేసినను గోదానమిచ్చిన పుణ్యమును పొందును.

త్రిభాగం పఠమాన స్తు గంగాస్నానఫలం లభేత్,
షడంశం జపమాన స్తు సోమయాగఫలం లభేత్.

మూడవభాగమును చదువువాడు గంగాస్నానఫలమును, ఆఱవభాగమును చదువువాడు సోమయాగఫలమునుబొందును.

ఏకాధ్యాయం తు యో నిత్యం పఠతే భక్తిసంయుతః,
రుద్రలోక మవాప్నోతి గణో భూత్వా వసే చ్చిరమ్.

నిత్యమును ఒక్కఅధ్యాయమైనను భక్తితో చదువువాడు రుద్రలోకమునకు పోయి చిరకాలము ప్రమథగణములతో కూడియుండును.

అధ్యాయం శ్లోకపాదం వా నిత్యం యది పఠతే నరః,
స యాతి నరతాం యావన్మనుకాలం వసుంధరే!

ఓ భూదేవీ! నిత్యమును అధ్యాయమునుగాని, శ్లోకపాదమును గాని పారాయణము చేయువాడు మన్వంతరము వరకును మనుష్యుడై పుట్టును.

గీతాయా శ్లోకదశకం సప్త పంచ చతుష్టయమ్,
ద్వా త్రి నేకం తదర్ధం వా శ్లోకానాం యస్త పఠే న్నరః.
చంద్రలోక మవాప్నోతి వర్షాణా మయుతం ధ్రువమ్,
గీతాపాఠసమాయుక్తో మృతో మానుషతాం వ్రజేత్.

పదిశ్లోకములు గాని యేడుశ్లోకములుగాని అయిదు శ్లోకములుగాని నాలుగుశ్లోకములుగాని మూడుశ్లోకములుగాని రెండుశ్లోకములుగాని ఒక్కటిగాని నగముశ్లోకమునుగాని నిత్యమును పారాయణము చేయువాడు చంద్రలోకమునకు పోయి పదివేలయేండ్లు ఉండును. అట్లు పారాయణముచేయు దినములలో మృతిపొందినవాడు మనుష్యత్వమును పొందును.

గీతాభ్యానం పునఃకృత్వా లభతే ముక్తి ముత్తమామ్,
గీతే త్యుచ్చారసంయుక్తో మ్రియమాణో గతిం లభేత్.

మరల పలుమాఱు గీతాపారాయణము చేసి మోక్షము నొందును. ఇంతేలా? మరణకాలమునందు గీతను స్మరించినవాడు ఉత్తమగతిని పొందును.

గీతార్థశ్రవణాసక్తో మహాపాపయుతో ఒపి వా,
వైకుంఠం సమవాప్నోతి విష్ణునా సహ మోదతే.

మహాపాపాత్ముడైనను గీతలయొక్క అర్థమును వినుటయం దాసక్తిగలవాడు వైకుంఠమునకు పోయి విష్ణునితో గూడ ఆనందించుచుండును.

గీతార్థం ధ్యాయతే నిత్యం కృత్వా కర్మాణి భూరిశః,
జీవన్ముక్త స్స విజ్ఞేయో దేహాంతే పరమం పదమ్.

నిత్యమును నిత్యనైమిత్తిక కర్మములను చేసికొని గీతల అర్థమును ధ్యానించినవాడు జీవన్ముక్తుడు. అతడు దేహము పోయినపెనుక పునరావృత్తిలేని పదమునుగూర్చి పోవును.

గీతా మాశ్రిత్య బహవో భూభుజో జనకాదయః,
నిర్ధూతకల్మషా లోకే గీతా యాతాగి పరం పదమ్.

జనకుడు మొదలగు రాజులు పెక్కండ్రు గీతలను ఆశ్ర
యించియే లోకములో నిర్ధూతకల్మషు లని పేరుపడి తుదకు
మోక్షమును పొందిరి.

గీతాయాగి పఠనం కృత్వా మాహాత్మ్యం నైవ యగి పఠేత్,
వృథాపాఠో భవే త్తస్య శ్రమ ఏవ హ్యుదాహృతః.

గీతలను పారాయణము చేసి మాహాత్మ్యమును చదు
వనివానికి పారాయణ వ్యర్థ మై శ్రమయే మిగులును.

ఏతన్మాహాత్మ్యసంయుక్తం గీతాభ్యాసం కరోతి యః,
స తత్ఫల మవాప్నోతి దుర్లభాం గతి మాప్నుయాత్.

ఈ మాహాత్మ్యముతో గీతలను చదివినవాడు చెప్పిన
ఫలమును పొందుటయే కాక మోక్షమునుగూడ పొందును.

సూత ఉవాచ :—

మాహాత్మ్య మేత ద్గీతాయా మయా ప్రోక్తం సనాతనమ్,
గీతాంతే చ పఠే ద్యస్తు యదుక్తం తత్ఫలం లభేత్.

సూతుడు చెప్పుచున్నాడు:—

ప్రాచీనమగు ఈ గీతామాహాత్మ్యమును నేను చెప్పి
తిని. గీతలు పారాయణ చేసి పిమ్మట చదివినచో చెప్పినఫల
మును తప్పకపొందును.

ఇతి శ్రీ వరాహపురాణే ధరాయై విష్ణుప్రోక్తం
శ్రీ గీతామాహాత్మ్యం సంపూర్ణమ్.

ఇట్లు వరాహపురాణమునందు భూదేవి యడుగగా
విష్ణుమూర్తిచేతను జెప్పబడిన
శ్రీగీతామాహాత్మ్యము సంపూర్ణము.

ఋష్యాదిన్యాసము

ఓమ్, అస్య శ్రీభగద్గీతాశాస్త్రమహామంత్రస్య, భగవాన్ వేదవ్యాస ఋషిః, అనుష్టుప్ ఛందః, శ్రీకృష్ణపరమాత్మా దేవతా.

'అశోచ్యానన్వశోచస్త్వం ప్రజ్ఞావాదాం శ్చ భాషసే' ఇతిబీజమ్.

'సర్వధర్మాన్ పరిత్యజ్య మా మేకం శరణం వ్రజ' ఇతి శక్తిః.

'అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః'ఇతికీలకమ్.

'నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావకః'ఇతి అంగుష్ఠాభ్యాంనమః.

'నచైనం క్లేదయం త్యాపో నశోషయతి మారుతః'ఇతి తర్జనీభ్యాంనమః.

'అచ్ఛేద్యోఽయ మదాహ్యోఽయ మక్లేద్యోఽశోష్య ఏవచ' ఇతి మధ్యమాభ్యాం నమః.

'నిత్య స్సర్వగతః స్థాణు రచలోఽయం సనాతనః' ఇతి అనామికాభ్యాం నమః.

'పశ్య మే పార్థ రూపాణి శతశోఽథ సహస్రశః'ఇతికనిష్ఠికాభ్యాంనమః.

'నానావిధాని దివ్యాని నానావర్ణాకృతీని చ' ఇతి కరతలకరపృష్ఠాభ్యాం నమః.

ఇతి కరన్యాసః—అథ హృదయాదిన్యాసః.

'నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావకః'ఇతి హృదయాయనమః.

'నచైనం క్లేదయం త్యాపో నశోషయతి మారుతః' ఇతి శిరసేస్వాహా.

'అచ్ఛేద్యోఽయ మదాహ్యోఽయ మక్లేద్యోఽశోష్య ఏవచ' ఇతి శిఖాయై వషట్.

'నిత్య స్సర్వగతః స్థాణు రచలోఽయం సనాతనః'ఇతి కవచాయహుమ్.

'పశ్య మే పార్థ రూపాణి శతశోఽథ సహస్రశః' ఇతి నేత్ర త్రయాయ వౌషట్.

'నానావిధాని దివ్యాని నానావర్ణాకృతీని చ' ఇతి అస్త్రాయ ఫట్.

భూర్భువస్సువరోమితి దిగ్బంధః.

ఓం శ్రీకృష్ణప్రీత్యర్థే గీతాపారాయణే జపే వా వినియోగః.

ధ్యానశ్లోకములు

ఓం, పార్థాయ ప్రతిబోధితాం భగవతా నారాయణేన స్వయం
వ్యాసేన గ్రథితాం పురాణమునినా మధ్యేమహాభారతమ్,
అద్వైతామృతవర్షిణీం భగవతి మష్టాదశాధ్యాయినీ
మంబ! త్వా మనుసందధామి భగవద్గీతే! భవద్వేషిణీమ్.

నమోఽస్తు తే వ్యాస! విశాలబుద్ధే! ఫుల్లారవిందాయతపత్రనేత్ర!,
యేన త్వయా భారతతైలపూర్ణః ప్రజ్వాలితో జ్ఞానమయః ప్రదీపః.

ప్రపన్నపారిజాతాయ తోత్రవేత్రైకపాణయే,
జ్ఞానముద్రాయ కృష్ణాయు గీతామృతదుహే నమః.

వాచకసి ప్రణవో యస్య క్రీడావస్త్వఖిలం జగత్,
శ్రుతి రాజ్ఞా వపుర్ జ్ఞానం తం వందే దేవకీసుతమ్.

సర్వోపనిషదో గావో దోగ్ధా గోపాలనందనః,
పార్థో వత్స స్సుధీ ర్భోక్తా దుగ్ధం గీతామృతం మహత్.

వసుదేవసుతం దేవం కంస చాణూరమర్దనమ్,
దేవకీపరమానందం కృష్ణం వందే జగద్గురుమ్.

భీష్మద్రోణతటా జయద్రథజలా గాంధారనీలోత్పలా
శల్యగ్రాహవతీ కృపేణ వహసి కర్ణేన వేలాకులా,
అశ్వత్థామవికర్ణ ఘోరమకరా దుర్యోధనావర్తినీ
సోత్తీర్ణా ఖలు పాండవై రణనదీ కైవర్తికే కేశవే.

పారాశర్యవచస్సరోజ మమలం గీతార్థగంధోత్కటం
నానాఖ్యానకకేసరం హరికథాసద్బోధనా బోధితమ్,
లోకే సజ్జనషట్పదైర హరహగ పేపీయమానం ముదా
భూయా ద్భారతపంకజం కలిమలప్రధ్వంసి న శ్శ్రేయసే.

మూకం కరోతి వాచాలం పంగుం లంఘయతే గిరిమ్,
యత్కృపా తమహం వందే పరమానందమాధవమ్.

యం బ్రహ్మావరుణేంద్రరుద్రమరుతః స్తున్వంతి దివ్యైస్తవై
ర్వేదై స్సాంగపదక్రమోపనిషదై ర్గాయంతి యం సామగాః,
ధ్యానావస్థితతద్గతేన మనసా పశ్యంతి యం యోగినో
యస్యాంతం న విదు స్సురాసురగణా దేవాయ తస్మై నమః.

అతఃపరం యథాస్థానం సంపూజ్య పారాయణాదికం కార్యమ్.

ఓం

శ్రీకృష్ణపరమాత్మనే నమః

శ్రీమద్భగవద్గీత

అర్జునవిషాదయోగ వివరణము

శ్రీమద్భగవద్గీతయందు అర్జునవిషాదయోగము ప్రథమాధ్యాయము. పుట్టంధుండైన ధృతరాష్ట్రుడు ప్రశ్నకుడు. దివ్యదృష్టిగల సంజయుడు బోధకుడు. ధృతరాష్ట్రుడు గ్రుడ్డి, అజ్ఞాని, మమకారాభిమానప్రేరితుడు, ప్రకృతిమయుడు, సంశయాత్ముడు. సంజయుడు దివ్యదృష్ట,ధర్మజ్ఞుడు, ఆత్మవంతుడు, యోగీశ్వరుడు. ధర్మక్షేత్రమైన కురుక్షేత్రమునందు యుద్ధముచేయుటకు గూడిన తనవారును పాండవులును ఏమి చేసి రని ధృతరాష్ట్రుడు సంజయు నడిగెను.

ధృతరాష్ట్రునిప్రశ్న స్వార్థప్రేరితుడైన సామాన్య సంశయాత్ముని ప్రశ్న యనియును, పరమార్థప్రేరితుడైన జిజ్ఞాసుని ప్రశ్న కా దనియును మహాభారతేతిహాసము తెలుపుచున్నది. మహాభారతసంగ్రామమునకు దుర్యోధనునివలెనే ధృతరాష్ట్రుడును కారకుడు. ధృతరాష్ట్రుని ప్రశ్నయును సంశయాత్మత్వమును వెల్లడిచేయుచున్నటులు ధర్మజిజ్ఞాసను వెల్లడిచేయుట లేదు.

అజ్ఞాను లాశాపూరితమైన అదృష్టమును, జిజ్ఞాసువులు ధర్మమును పురుషార్థముకొఱకు భజింతురు. పురుషార్థము పురుషునిశ్రద్ధానురూపముగను సఫలమగుచున్నది. ధర్మజిజ్ఞాస కర్తవ్యాకర్తవ్య నిర్ణయమునకును, నిర్వాహణమునకును సాధనము. ప్రవృత్తియంచు సుఖదుఃఖములకు దైవాసురసంపదలు నిమిత్తములు. కురుక్షేత్రమునందు

కౌరవ పాండవసైన్యములు యుద్ధము చేయుటకు గూడినపుడు దుర్యోధనార్జునులకు గలిగిన దంభ కార్పణ్యప్రవృత్తులు ప్రపంచమునందు సామాన్యముగను గలిగెడు ఆసుర దైవ ప్రవృత్తులకు లక్ష్యములు. రెండుపక్షములందునుగల ఇతర నాయకానుచరులు కర్తవ్యాకర్తవ్య విచారముతో నిమిత్తము లేకుండా సంగ్రామచిహ్నములైన శంఖాదులను స్వపక్షాభిమానులై ప్రయోగించినరీతిని సామాన్యులు వారి నాయకుల ననువర్తింతురు.

దుర్యోధనుడు కౌరవపాండవులకు గురువైన ద్రోణాచార్యులను సమీపించి, అపారమైన తనబలములను, భీష్మాచార్యునినాయకత్వమును ప్రశంసించుచు స్వాభిమానపరాయణుడై స్వపక్షబలమును, విజయమును కొనియాడుచున్నాడు. దుర్యోధనుని గుణములు ౧౬-వ అధ్యాయమునందు వర్ణింపబడిన ఆసురసంపదల కనుగుణములు దుర్యోధనుడు ద్రోణాచార్యులను శిష్యుడువలెను గాకను రాజువలెను సంభోధించెను. ద్రోణాచార్యులు, దుర్యోధనుడు తనశిష్యుడైనను దురభిమానముగల వానివాక్యములను విని యూరకుండెను.

అర్జునుడు రెండుసేనల నడుమను రథమును నిలుపుటకు శ్రీకృష్ణుని గోరెను. శ్రీకృష్ణుడు రథమును నిలుపగా యుద్ధము చేయుటకు సమాగతులైన ఆచార్య బంధు మిత్ర పుత్రాదులను జూచి అర్జునుడు పరమకృపాయత్తచిత్తుడై ధర్మజిజ్ఞాసాపరుడై పాపభీతి కలిగి శ్రీకృష్ణపరమాత్ముని శిష్యుడువలెను ధర్మోపదేశమును వేడెను. శ్రీకృష్ణుడు దైవసంపత్సంపన్నుడైన విజయున కభయము నొసంగి (మాశుచ స్సంపదం దైవీ మభిజాతోఽసి పాండవ!- అ. ౧౬. శ్లో. ౫) కర్తవ్యాకర్తవ్యముల నుపదేశించి కృతార్థుని జేసెను. అర్జునుడు మనోవాక్కాయములద్వారా సాత్త్వికములైన యజ్ఞ దాన తపఃకర్మాదుల

సాధనమునను యోగశాస్త్రోక్తమైన బ్రహ్మవిద్యయం దధికారమును బడసెను.

ధీరుడు, ధీమంతుడు, దైవసంపత్సంపన్నుడు, సాత్వికుడును అయిన అర్జునునకే స్వధర్మనిర్వాహణమునందు విషాదయోగము సంభవించినపుడు విషాదావస్థయందు సామాన్యులవిషయమై యోచించుట నిరర్థకము.

ధర్మక్షేత్రమైన కురుక్షేత్రమున యుద్ధసమయమునందు దుర్యోధనార్జునులకు గలిగిన యభిమాన ధర్మసందేహములు మానవులకు సందిగ్ధసమయములందు సహజముగను గలిగెడి విషాదయోగమునకు ప్రమాణములు. ధర్మజిజ్ఞాస పురుషార్థమునకు సాధనమైన ఆత్మజ్ఞాన ప్రాప్యమైన చతుర్విధపురుషార్థములకును మూలాధారము. ఆత్మజ్ఞానమునకు సాధనమయిన పూర్ణయోగమును అష్టాదశయోగముల సాధనమునను గీతాశాస్త్రము బోధించుచున్నది.

మహాభారతేతిహాసము, ధర్మక్షేత్రమైన కురుక్షేత్రమునం దాసురబలసంపన్నులయిన కౌరవులు పరాజయమును, దైవబలసంపన్నులయిన పాండవులు ధర్మవిజయమును పొందిన విధమును వ్యక్తము చేయుచున్నది. ఘోరమైన మహాభారతయుద్ధపు దృష్టాంతమునను సర్వమునందును, ప్రత్యక్షముగను, ధర్మక్షేత్రమైన దేహక్షేత్రము నందును దైవాసురసంపదలకును, ఆత్మానాత్మలకును, పుణ్యపాపములకును, కర్మాకర్మలకును, ధర్మాధర్మములకును జరిగెడి సమరమును భగవద్గీత బోధించుచున్నది. మహాభారతమునకు హృదయమైన గీతాశాస్త్రమువలెను సకలమయిన గీతలు, సాహిత్యములు, కళలు, శాస్త్రములు, సంగ్రామయాగములు, పురాణేతిహాసములు, సాంఖ్యయోగ

ములు ధర్మజిజ్ఞాసకు ఫలమైన బ్రహ్మవిద్యకు సాధనములు. బ్రహ్మవిద్య మోక్షమునకువలెను ధర్మార్థకామములకును మూలాధారము.

భగవద్గీతకు బీజమైన "అశోచ్యా నన్వశోచ స్త్వం ప్రజ్ఞా వాదాంశ్చ భాషసే"యనెడి ధర్మజిజ్ఞాసార్థము సకలసంసారప్రవృత్తికిని బీజము. ఈ ధర్మజిజ్ఞాసార్థమును పూర్ణయోగశాస్త్రసాధనను సుగమముచేయుట శ్రీమద్భగవద్గీతకు పరమార్థము.

అంధుడయిన ధృతరాష్ట్రుడు ధర్మసంస్మరణమును చేయుచు "కిమకుర్వత-ఏమిచేసిరి?" అని సంజయునిచేసిన ప్రశ్నకు సమాధానము,

"యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః,
తత్ర శ్రీ ర్విజయో భూతి ర్ధ్రువా నీతి ర్మతి ర్మమ." అ. ౧౮, శ్లో. ౭౮

అనుశ్లోకమునందు కలదు. మొదటి చివరశ్లోకములందుగల "అకుర్వత, యోగేశ్వరః, ధనుర్ధరః" అను పదములు గీతాశాస్త్రమునకు కర్మయోగహృదయమును ప్రతిపాదించుచున్నవి. ధర్మసంస్మరణము, ధర్మసంకీర్తనము, ధర్మజిజ్ఞాసయు ఆత్మసంయమనయోగమునకు సాధనములు. నిరుపేక్షమైన సర్వాత్మత్వమునందు సాపేక్షమ్ములైన సర్వధర్మములు, కర్మములు శరణమును పొందుటవలన పూర్ణయోగము సిద్ధించుచున్నది. ఆత్మయందు సర్వభూతములను, సర్వభూతములందు ఆత్మను, సర్వత్ర భగవంతుని, భగవంతునియందు సర్వమును చూచునపుడు పూర్ణయోగసిద్ధి గలుగుచున్నది. పూర్ణయోగాభ్యాసమునకు గీతార్థమునకు శక్తియైన "సర్వధర్మాన్ పరిత్యజ్య మా మేకం శరణం వ్రజ", కీలకమైన "అహం త్వా సర్వ పాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః" - అను నీ రెండింటియొక్క పరమార్థము స్వాత్మానుభవలబ్ధమైన పురుషార్థమును సులభము చేయుచున్నది.

సర్వగతమైన బ్రహ్మము నిత్యముగా యజ్ఞమునందు గలదు. బ్రహ్మోద్భవ బ్రహ్మ ప్రతిష్ఠితములైన యజ్ఞకర్మలు బ్రహ్మవిద్యకు నియతసాధనములు. బ్రహ్మవిద్య కేవలము మోక్షమునకే కాకను ధర్మార్థకామములకును సాధనము, సాధ్యము.

బ్రహ్మవిద్యయందు విషాదయోగము పోయి ఆత్మయోగస్థితి గలుగుటకు, కర్మసన్న్యాస కర్మయోగములందు, కర్మయోగ విశేషమును, గీతాశాస్త్రము బోధించుచున్నది.

ఆత్మయోగస్థితికి బాహ్యాభ్యంతరములం దాత్మసందర్శనము సాధనము. ప్రకృతియందు జననము సంతోషమును, మరణము విషాద దుఃఖములను గలుగజేయును. నిత్యమైన ఆత్మయోగమున కనిత్యములైన దేహేంద్రియాదుల సంరక్షణమువలెను నాశనమును విఘ్నకసాధనము. జీవపరిణామమునకును దేహేంద్రియాదుల లయనిర్మాణములవలెను, ఆత్మపరిణామమునకును స్వాజనమైన దేహేంద్రియాదుల రక్షణమువలెను వినాశమును ననసరము. ప్రకృతిసిద్ధమైన ధర్మమునకు విషాదమును బొందుట యవివేకము. అర్జునుడు స్వధర్మనిర్వహణమునకు బుద్ధియోగపరమును గనుగొనజాలకను చిత్తవైకల్యమును, నిశ్చేష్టతను, వైరాగ్యమును బూనుట హృదయదౌర్బల్యమును విశదము చేయుచున్నది; జ్ఞానయోగము విశదముచేయుట లేదు.

ఓమ్

శ్రీమద్భగవద్గీత

ఒకటవ అధ్యాయము — అర్జునవిషాదయోగము

శ్లోక వివరణము:— ౧ ధృతరాష్ట్రుని ప్రశ్నరూపమునను పురుషార్థ సాధనమైన యోగశాస్త్రస్వీకరణము; ౨ సంజయుని సమాధానారంభము; ౩-౧౧ దుర్యోధనుని పాండవ కౌరవ బలనిరూపణము; ౧౨-౧౯ ఉభయసేనల సంరంభవర్ణనము; ౨౦-౪౭ అర్జునవిషాదము.

ధృతరాష్ట్ర ఉవాచ: ధృతరాష్ట్రుడు పలికెను:—

ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః,
మామకాః పాండవాశ్చైవ కిమకుర్వత? సంజయ! ౧

టీ. సంజయ = ఓ సంజయా!, ధర్మక్షేత్రే = ధర్మక్షేత్రమైన, కురుక్షేత్రే = కురుక్షేత్రమునందు, యుయుత్సవః = యుద్ధము చేయదలచినవారై, సమవేతాః = కూడినవారైన, మామకాః = నావారును, పాండవాః + చ + ఏవ = పాండవులును, కిం = ఏమి, అకుర్వత = చేసిరి?

తా. ఓ సంజయా! ధర్మక్షేత్రమైన కురుక్షేత్రమునందు యుద్ధముచేయుటకై కూడిన నావారైన దుర్యోధనాదులును, ధర్మరాజాదులైన పాండవులును ఏమిచేసిరి?

మానవశరీరము ధర్మక్షేత్రము:—

"ఇదం శరీరం కౌంతేయ! క్షేత్ర మిత్యభిధీయతే,
ఏత ద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతి తద్విదః". అ. ౧౩, శ్లో. ౨

వి. చతుర్విధపురుషార్థములకును సాధనభూతమైన ధర్మక్షేత్రమునందు దైవాసురప్రవృత్తులకు నిరంతరము ఘోరసంగ్రామము సంప్రాప్తమగుచున్నది. ఈఘోరసంగ్రామమునకు మమకారాహంకారాభిమానములు మూలములు. ధృతరాష్ట్రుడు 'మావారును పాండవులును ఏమి

చేసి'రని ప్రశ్నించెను. ధృతరాష్ట్రునిప్రశ్నకు, ప్రత్యుత్తరముగ సంజయుడు గీతాంతమునందు "యత్రయోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః" అను శ్లోకమునందు కర్మ, ధర్మ, బ్రహ్మజ్ఞాన రూపమైన ఆత్మయోగము పురుషార్థసిద్ధికి సాధన మని తెలిపెను.

ఈశ్లోకము మొదలు "ఏవ ముక్త్వార్జునస్సంఖ్యే రథోపస్థ ఉపావిశత్" వఱకునుగల గ్రంథము ప్రవృత్తియందు ధర్మాధర్మములకు సంరంభము కలుగుటయును, సంరంభమునం దాత్మవిషాదయోగా వృత మగుటయును బీజరూపమునను సూచించుచున్నది.

మామకాః—దుర్యోధన దుశ్శాసన శకుని కర్ణాదులు; మనోబుద్ధి చిత్తాహం కారాదులు; ఆసుర ప్రవృత్తులు; దేహేంద్రియాదులు.

పాండవాః—శ్రీకృష్ణ ధర్మరాజాదులు; ధర్మార్థములైన పురుషార్థములు; దైవప్రవృత్తులు.

కురుక్షేత్రము:—ప్రఖ్యాత రణరంగము; సస్యక్షేత్రము; యజ్ఞక్షేత్రము; కర్మక్షేత్రము.

యుయుత్సుః:—యుద్ధము భయంకరమైన కర్మ; మానవుల ధర్మప్రవృత్తిని పరిశీలించుటకు తగినకర్మ.

సంజయుడు:— దివ్యదృష్టి గల యోగీశ్వరుడు.

ధృతరాష్ట్రుడు:—ధరించిన రాష్ట్రము కలవాడు; ప్రకృతిస్వరూపుడు; దేహేంద్రియాభిమాని.

ధర్మక్షేత్రము:—ధర్మమునకు, ధర్మార్థము, ధర్మసాధనమునకు క్షేత్రము.

సంజయ ఉవాచ: సంజయుడు పలికెను:—

దృష్ట్వా తు పాండవానీకం వ్యూఢం దుర్యోధన స్తదా,
ఆచార్య ముపసంగమ్య రాజా వచన మబ్రవీత్. ౨

టీ. తదా = అప్పుడు, రాజా = రాజైన, దుర్యోధనః = దుర్యోధనుడు, వ్యూఢం = వ్యూహాకారముగ నమర్పబడిన, పాండవానీకం = పాండవసైన్యమును,

దృష్ట్వా = చూచి, ఆచార్యం = ద్రోణాచార్యులను, ఉపసంగమ్య = సమీపించి, వచనం = ఈ క్రిందివాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. అప్పుడు దుర్యోధనరాజు వ్యూహముగా పన్నియున్న పాండవసైన్యమును జూచి ద్రోణాచార్యులను సమీపించి యిటులు చెప్పెను.

వి. ఆచార్యం:—దుర్యోధను డాచార్యుని రాజువలెను సమీపించెను; అర్జునుడు శ్రీ కృష్ణునివలెను శరణు వేడలేదు.

శ్లోకములు 3-౧౧ వఱకును దుర్యోధనుని వచనములు.

పశ్యైతాం పాండుపుత్రాణా మాచార్య! మహతీంచమూమ్,
వ్యూఢాం ద్రుపదపుత్రేణ తవ శిష్యేణ ధీమతా. 3

టీ. ఆచార్య = ఓద్రోణాచార్యా! తవ = నీయొక్క, శిష్యేణ - శిష్యుడును, ధీమతా - బుద్ధిమంతుడునైన, ద్రుపదపుత్రేణ = ద్రుపదరాజు కుమారుడైన ధృష్టద్యుమ్ననిచేత, వ్యూఢాం = వ్యూహాకారముగ నిలుపబడిన, పాండుపుత్రాణాం = పాండవులయొక్క, ఏతాం = ఈ, మహతీం = గొప్పదైన, చమూం = సేనను, పశ్య = చూడుము.

ద్రోణాచార్యా! నీ శిష్యుడును, బుద్ధిమంతుడును నగు ధృష్టద్యుమ్ననిచేతను వ్యూహముగాను పన్నబడియున్న పాండవుల గొప్పసేనను చూడుము.

ద్రుపదపుత్రేణ:— ధృష్టద్యుమ్నుడు ద్రోణాచార్యునకు శత్రువగుటంజేసి ద్రోణాచార్యునకు పాండవులపట్ల కోపమును ధ్వనింపజేయుచున్నది.

అత్ర శూరా మహేష్వాసా భీమార్జునసమా యుధి,
యుయుధానో విరాటశ్చ ద్రుపదశ్చ మహారథః. ౪
ధృష్టకేతు శ్చేకితానః కాశిరాజశ్చ వీర్యవాన్,
పురుజి త్కుంతిభోజశ్చ శైబ్యశ్చ నరపుంగవః. ౫
యుధామన్యుశ్చ విక్రాంత ఉత్తమౌజాశ్చ వీర్యవాన్,
సౌభద్రో ద్రౌపదేయా శ్చ సర్వ ఏవ మహారథాః. ౬

టీ. అత్ర = ఈ పాండవసేనయందు, యుధి = యుద్ధమునందు, భీమార్జున సమాః = భీమార్జునులతో సమానులును, మహేష్వాసాః = గొప్పవిలుకాండ్రును,

శూరాః = వీరులు, (సంతి = కలరు). యుయుధానః = సాత్యకియు, విరాటశ్చ = విరటుడును, మహారథః = మహారథుడైన, ద్రుపదశ్చ = ద్రుపదుడును, ధృష్టకేతుః = ధృష్టకేతుడును (శిశుపాలపుత్రుడు), చేకితానః = చేకితానుడును, వీర్యవాన్ = వీర్యవంతుడైన, కాశిరాజశ్చ = కాశిరాజును, కుంతిభోజః = కుంతిభోజవంశజుడైన, పురుజిత్ + చ = పురుజిత్తును, నరపుంగవః = నరవరుడైన, శైబ్యశ్చ = శైబ్యుడును, విక్రాంతః = పరాక్రమవంతుడైన, యుధామన్యుశ్చ = యుధామన్యుడును, వీర్యవాన్ = వీర్యవంతుడగు, ఉత్తమౌజాశ్చ = ఉత్తమౌజుడును, సౌభద్రః = అభిమన్యుడును, ద్రౌపదేయాశ్చ = ద్రౌపదేయులు (ప్రతివింధ్య, శ్రుతసోమ, శ్రుతకీర్తి, శతానీక, శ్రుతసేనులు) ను, సర్వే = పీ రందఱును, మహారథాః + ఏవ = మహారథులే.

తా. ఈ పాండవసేనయందు భీమార్జునులతో సములైన ధనుర్ధరులును, రణ విశారదులును గలరు. మఱియును మహారథులైన యుయుధానుడు—సాత్యకి, విరటుడు, ద్రుపదుడు, దృష్టకేతుడు, చేకితానుడు, కాశిరాజు, పురుజిత్తు, శైబ్యుడు, యుధామన్యుడు, ఉత్తమౌజుడు, అభిమన్యుడు, ద్రౌపదీపుత్రులును గలరు.

అర్జునః – పురుషార్థసాధకుడు, అంతఃకరణశుద్ధి గలవాడు. మహారథుడు :–

సూ. "ఏకో దశసహస్రాణి యోధయే ద్యస్తు ధన్వినామ్,
శస్త్రశాస్త్రప్రవీణ శ్చ మహారథ ఇతి స్మృతః."

(ధనుర్విద్యాప్రవీణుడును, పదివేల విలుకాండ్రతో పోరగలవాడును, మహారథుడు.)

సూ. "ఆత్మానం సారథిం చాశ్వాన్ రక్షన్నమిత మాయుధైః,
యో యుధ్యత్యయుతై ర్వీరై స్స మహారథ ఉచ్యతే."

(తన్ను, సారథిని, అశ్వములను శత్రువుల ఆయుధములనుండి రక్షించుకొనుచు, అయుత సంఖ్యాకులగు వీరులతో పోరగలవాడు మహారథుడు).

అస్మాకం తు విశిష్టా యే తాన్ నిబోధ ద్విజోత్తమ!
నాయకా మమ సైన్యస్య సంజ్ఞార్థం తాన్ బ్రవీమి తే. 7

టీ. ద్విజోత్తమ = ఓ విప్రవర్యా!, అస్మాకం తు = మనలోనైతే, యే = ఎవరు, విశిష్టాః = శ్రేష్ఠులో, మమ = నాయొక్క, సైన్యస్య = సైన్యమునకు, నాయకాః = నాయకులో, తాన్ = వారిని, తే = నీకు, సంజ్ఞార్థం = జ్ఞాపకము నిమిత్తము, బ్రవీమి = చెప్పుచున్నాను, తాన్ = వారిని, నిబోధ = తెలిసికొనుము.

తా. ఓవిప్రవర్యా! ఇక మనవారిలో శ్రేష్ఠు లెవ్వరో, సేనానాయకు లెవ్వరో మీకు జ్ఞాపకముచేయుచున్నాను, అవధరింపుడు.

భవాన్ భీష్మ శ్చ కర్ణ శ్చ కృప శ్చ సమితింజయః,
అశ్వత్థామా వికర్ణ శ్చ సౌమదత్తి ర్జయద్రథః ౬
అన్యే చ బహవ శ్శూరా మదర్థే త్యక్తజీవితాః,
నానాశస్త్ర ప్రహరణా స్సర్వే యుద్ధవిశారదాః. ౭

టీ. భవాన్ = తామును, భీష్మశ్చ = భీష్ముడును, కర్ణశ్చ = కర్ణుడును, కృపశ్చ = కృపాచార్యుడును, సమితింజయః = యుద్ధమునందు జయశాలియైన, అశ్వత్థామా = అశ్వత్థామయును, వికర్ణ శ్చ = వికర్ణుడును, సౌమదత్తిః = సోమదత్తుని పుత్రుడు భూరిశ్రవుడును, జయద్రథః = జయద్రథుడును, అన్యే = ఇతరులును, బహవః = పలువురు, శూరాః+చ = శూరులును, మదర్థే = నా నిమిత్తము, త్యక్త జీవితాః = ప్రాణములను విడువ నిశ్చయించినవారును, సర్వే = వీ రందఱును, నానాశస్త్రప్రహరణాః వివిధములైన శస్త్రాస్త్రములు గలవారు, యుద్ధవిశారదాః = యుద్ధప్రవీణులును (సంతి = కలరు).

తా. తాము, భీష్ముడు, కర్ణుడు, కృపుడు, అశ్వత్థామ, వికర్ణుడు, భూరిశ్రవుడు మొదలగు యుద్ధవిశారదులు, శస్త్రాస్త్రప్రవీణులును మనపక్షమునందు గలరు. వీరందఱును నా నిమిత్తము ప్రాణములను విడువ నున్నారు.

సూ. సమితింజయః :—ఈ పదమును కొందఱు వ్యాఖ్యాతలు కృపునకును, కొందఱు అశ్వత్థామకును విశేషణముసు జేసిరి. అశ్వత్థామకే యుక్తము.

వి. రెండుసేనలయందును గల శూరులను ద్రోణాచార్యు డెఱిగి యున్నను జ్ఞాపకముచేసెడి మిషతో దుర్యోధనుడు తన సైన్యాధిక్యమును తెలిపెను.

అపర్యాప్తం త దస్మాకం బలం భీష్మాభిరక్షితమ్,
పర్యాప్తం త్విద మేతేషాం బలం భీమాభిరక్షితమ్. ౧౦

టీ. తత్ = అట్టి, అస్మాకం = మనయొక్క, భీష్మాభిరక్షితం = భీష్మరక్షిత మైన, బలం = బలము, అపర్యాప్తం = అపారము. భీమాభిరక్షితం = భీమరక్షిత

మైన, ఏతేషాం = ఈ పాండవులయొక్క, ఇదం = ఈ, బలం = బలము, పర్యా
ప్తంతు = పరిమితముగ నున్నది.

తా. మనబల మపారమై భీష్మునిచేతను గాపాడబడుచున్నది. ఈ పాండవుల బలము పరిమితమై భీమునిచేతను రక్షింపబడుచున్నది.

నూ. సుప్రసిద్ధ వ్యాఖ్యాత లందఱును అపర్యాప్తమునకు చాలియుండదనియు, పర్యాప్తమునకు చాలియున్నది, అనియుమ వ్యాఖ్యానము చేసియున్నారు. శంకరానందుల టీకయందు వేఱొక అన్వయముచేత రెండర్థములును ధ్వనించునటులు వ్రాయబడినది. మధుసూధనుడు, గాంధి—అపర్యాప్తము = అపారము, పర్యాప్తము = పరిమితము అని వ్రాసియున్నారు. కౌరవసేన ౧౧ అక్షౌహిణులు, పాండవసేన ౭ అక్షౌహిణులు. దుర్యోధనుడు తన విజయమునందు విశ్వాసము గలిగియుండెను. దుర్యోధను డాజ్ఞాపించిన భీష్మరక్షణమును, తదనంతరము భీష్ముడు చేసిన సింహనాదమును విజయలక్షణములు గాని పరాజయచిహ్నములు గావు. శ్లోకము ౧౫ ఈ యర్థమును బలపఱచుచున్నది.

భీమాభిరక్షితము:— పాండవసేనకు నాయకుడు ధృష్టద్యుమ్నుడు కాని భీముడు కాడు. భీముని భీషణప్రతిజ్ఞయును, ఉపసేనానాయకత్వమును దుర్యోధనుని నిర్దేశమునకు కారణములై యుండును.

అయనేషు చ సర్వేషు యథాభాగ మవస్థితాః,
భీష్మ మేవాభిరక్షంతు భవంత స్సర్వ ఏవ హి. ౧౧

టీ. భవంతః = మీరు, సర్వ + ఏవ = అందఱును, సర్వేషు = సకలములైన, అయనేషు = వ్యూహస్థానములయందు, యథాభాగం = మీ నియతస్థానములయందు, అవస్థితాః = ఉండినవారై, భీష్మమేవ = భీష్మునే, అభిరక్షంతు హి = బాగుగా కాపాడుదురుగాక.

తా. మీ రందరును వ్యూహస్థానములందు మీ మీ నియతస్థానములయందు నిలిచి భీష్మునిమాత్రము జాగ్రత్తగా కాపాడవలయును.

నూ. భీష్మమేవాభిరక్షంతు:— సేనానాయకుడైన భీష్ముని రక్షణమువలన నపారమైన సైన్యము గల కౌరవులకు విజయము సాధ్యము. శిఖండినుండియును కాపాడవలయు నని సూచన.

తస్య సంజనయన్ హర్షం కురువృద్ధః పితామహః,
సింహనాదం వినద్యోచ్చైః శంఖం దధ్మౌ ప్రతాపవాన్. ౧౨

టీ. ప్రతాపవాన్ = ప్రతాపశాలియును, కురువృద్ధః = కౌరవులలో పెద్దయును, పితామహః = తాత (యును అగుభీష్ముడు), తస్య = ఆ దుర్యోధనమనకు, హర్షం = సంతోషమును, సంజనయన్ = పుట్టించుచు, ఉచ్చైః = బిగ్గరగా, సింహనాదం=సింహనాదమును, వినద్య = చేసి, శంఖం = శంఖమును, దధ్మౌ = పూరించెను.

తా. భీష్ముడు తన సంరక్షణవిషయమై సేనలను హెచ్చరించుచున్న దుర్యోధనునకు సంతోషమును గలుగజేయ నెంచి, బిగ్గరగ సింహనాదమును జేసి, శంఖమును పూరించెను.

వి. భీష్ముడు సర్వసేనాధ్యక్షుండు. దుర్యోధనుడు తన సైన్యములకు భీష్మరక్షణావసరమును విశదముచేసి భీష్మున కుత్సాహమును గలుగజేసెను.

తతః శంఖాశ్చ భేర్యశ్చ పణవానకగోముఖాః,
సహసైవాభ్యహన్యంత స శబ్దస్తుములోఽభవత్. ౧౩

టీ. తతః = పిమ్మట, శంఖాశ్చ = శంఖములును, భేర్యశ్చ = భేరులును, పణవానకగోముఖాః = (పణవ, ఆనక, గోముఖాః) పణవములు, తప్పెటలు, రణభేరులును, సహసా + ఏవ = వెంటనే. అభ్యహన్యంత = ప్రయోగింపబడెను. సః = ఆ, శబ్దః = ధ్వని, తుములః = గొప్పది, అభవత్ = ఆయెను.

తా. పిమ్మటను శంఖములను, భేరులను, తప్పెటలను, రణభేరులను కౌరవసైనికులు వెంటనే ప్రయోగించిరి. ఆ వాద్యములు గొప్ప ధ్వనిని పుట్టించినవి.

తతః శ్వేతైర్హయైర్యుక్తే మహతి స్యందనే స్థితౌ,
మాధవః పాండవశ్చైవ దివ్యౌ శంఖౌ ప్రదధ్మతుః. ౧౪

టీ. తతః = పిమ్మటను, శ్వేతైః = తెల్లని, హయైః = గుఱ్ఱములతో, యుక్తే = కూడిన, మహతి = గొప్పదైన, స్యందనే = రథమునందు, స్థితౌ = ఉన్నట్టి, మాధవః = శ్రీకృష్ణుడు, పాండవః + చ + ఏవ = అర్జునుడును, దివ్యౌ = దివ్యములగు, శంఖౌ = శంఖములను, ప్రదధ్మతుః = లెస్సగాను పూరించిరి.

తా. అంతటను శ్రీ కృష్ణుడును, అర్జునుడును తెల్లగుఱ్ఱములు గట్టిన గొప్పరథమునం దున్నవారలై దివ్యములగు తమశంఖములను పూరించిరి.

మాధవుఁ:—౧. మధువిద్య యను వేదభాగముచేతను పొగడబడువాడు. ౨. మానము, ధ్యానము, యోగము గలవాడు. 3. మా (లక్ష్మీ) ధవుడు.

పాంచజన్యం హృషీకేశో దేవదత్తం ధనంజయః,
పౌండ్రం దధ్మౌ మహాశంఖం భీమకర్మా వృకోదరః. ౧౫

టీ. హృషీకేశః = శ్రీ కృష్ణుడు, పాంచజన్యం = పాంచజన్యమును, ధనంజయః = ధనంజయుడు, దేవదత్తం = దేవదత్తమును, భీమకర్మా = భయంకరకార్యములను చేయు, వృకోదరః = భీముడు, పౌండ్రం = పౌండ్ర మను శంఖమును, దధ్మౌ = పూరించెను.

తా. శ్రీకృష్ణుడు పాంచజన్యమును, అర్జునుడు దేవదత్తమును, భయంకర వృత్తి గల భీమసేనుడు పౌండ్రమను శంఖమును పూరించిరి.

హృషీక + ఈశః = విషయేంద్రియాదుల కీశుడు. (ఆత్మ).

అనంతవిజయం రాజా కుంతీపుత్రో యుధిష్ఠిరః,
నకుల స్సహదేవ శ్చ సుఘోష మణిపుష్పకౌ. ౧౬
కాశ్య శ్చ పరమేష్వాస శ్శిఖండీ చ మహారథః,
ధృష్టద్యుమ్నో విరాట శ్చ సాత్యకి శ్చాపరాజితః. ౧౭
ద్రుపదో ద్రౌపదేయా శ్చ సర్వశః పృథివీపతే!
సౌభద్రశ్చ మహాబాహు శ్శంఖాన్ దధ్ముః పృథక్పృథక్. ౧౮

టీ. పృథివీపతే = ఓ ధృతరాష్ట్ర!, కుంతీపుత్రః = కుంతీపుత్రుడును, రాజా = రాజును (అగు), యుధిష్ఠిరః = ధర్మరాజు, అనంతవిజయం = అనంతవిజయమును, నకులః = నకులుడు, సహదేవః=+చ = సహదేవుడును, సుఘోష మణిపుష్పకా = సుఘోష మణిపుష్పకములను, పరమేష్వాసః = గొప్పవిల్లు గల, కాశ్యశ్చ = కాశిరాజును, మహారథః = మహారథుడైన, శిఖండీచ = శిఖండియు, ధృష్టద్యుమ్నశ్చ = ధృష్టద్యుమ్నుడును, విరాటశ్చ = విరాటుడును, అపరాజితః =

పరాజయమును పొందని, సాత్యకిశ్చ = సాత్యకియును, ద్రుపదః = ద్రుపదరాజును, ద్రౌపదేయాశ్చ = ఉపపాండవులును, మహాబాహుః = గొప్పబాహువులు గల, సౌభద్రశ్చ = అభిమన్యుడును, సర్వశః = సైన్యమునం దంతటను, పృథక్ పృథక్ = వేఱువేఱుగాను, శంఖాన్ = శంఖములను, దధ్ముః = ఊదిరి.

తా. ఓ ధృతరాష్ట్ర! మరియును ధర్మరాజు అనంతవిజయమును, నకులుడు సుఘోషమును, సహదేవుడు మణిపుష్పకమును, కాశిరాజు, శిఖండి, ధృష్టద్యుమ్నుడు, విరాటుడు, సాత్యకి, ద్రుపదుడు, ఉపపాండవులు, అభిమన్యుడును సైన్యమువం దంతటను వారివారిశంఖములను వేర్వేరుగను పూరించిరి.

స ఘోషో ధార్తరాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్,
నభశ్చ పృథివీం చైవ తుములో వ్యనునాదయన్. ౧౯

టీ. తుములః = సంకులమైన, సః = ఆ, ఘోషః = ధ్వని, నభశ్చ = ఆకాశము, పృథివీం + చ + ఏవ = భూమినిని, వ్యనునాదయత్ = మారుమ్రోగించుచు, ధార్తరాష్ట్రాణాం = దుర్యోధనాదుల, హృదయాని = గుండెలను, వ్యదారయత్ = భేదించెను.

తా. ఆ మహాధ్వని భూమ్యాకాశములయందు ప్రతిధ్వనిల్లుచు దుర్యోధనాదుల గుండెలను తల్లడిల్లజేసెను.

వి. ధర్మవిజయము నీ శ్లోకార్థము సూచించుచున్నది. ఆత్మశక్తి లేని ధార్తరాష్ట్రుల హృదయములను ఆత్మశక్తి (శ్రీకృష్ణుడు) గల పాండవుల శంఖారావము భేదించుట సహజము.

అథ వ్యవస్థితాన్ దృష్ట్వా ధార్తరాష్ట్రాన్ కపిధ్వజః,
ప్రవృత్తే శస్త్రసంపాతే ధనురుద్యమ్య పాండవః. ౨౦
హృషీకేశం తదా వాక్యమిదమాహ మహీపతే!

టీ. అథ = తరువాత, మహీపతే = ఓ మహారాజా! శస్త్రసంపాతే = ఆయుధప్రయోగము, ప్రవృత్తే = జరుగబోవుచుండగా, కపిధ్వజః = వానరచిహ్నము తోడి జెండాగల, పాండవః = అర్జునుడు, వ్యవస్థితాన్ = యుద్ధసన్నద్ధులైయున్న, ధార్తరాష్ట్రాన్ = కారవులను, దృష్ట్వా = చూచి, ధనుః = వింటిని, ఉద్యమ్య =

సంధించి, తదా = అప్పుడు, హృషీకేశం = శ్రీకృష్ణుని, ఇదం = ఈ, వాక్యం = (ముందు చెప్పబోయెడి) వాక్యమును, ఆహ = పలికెను.

తా. ఓ ధృతరాష్ట్ర మహారాజా! అనంతరము విజయుడు యుద్ధమునకు సన్నద్ధులై యున్న దుర్యోధనాదుల నవలోకించి బాణముల ప్రయోగ మారంభము కా మున్నపుడు విల్లు సంధించి శ్రీకృష్ణునితో నిట్లు పలికెను.

హృషీకేశం = అంతరాత్మను, (అంతరార్థ స్మరణము) "ఈశ్వర స్సర్వ భూతానాం హృద్దేశేఽర్జున! తిష్ఠతి" అ. గీ. శ్లో. ౬౧

వి. సత్పురుషులకు కార్యకరణములయం దంతఃకరణప్రవృత్తులు ప్రమాణములు. అర్జును డంతవరకును యుద్ధము చేయుటకు కృత నిశ్చయుడైనను యుద్ధారంభమునందు గలిగిన సహజమైన ధర్మసందేహ నివృత్తికి శ్రీకృష్ణోపదేశమును స్వధర్మనిర్వహణమునకు వినగోరెను. ధీమంతులు లెస్సగా యోచించి కార్యములను చేయవలసిన విధమును అర్జునుని సంవాదము, సందేహనివృత్తియును బోధించుచున్నవి.

సేనయో రుభయో ర్మధ్యే రథం స్థాపయ మేఽచ్యుత! ౨౧
యావ దేతా న్నిరీక్షేఽహం యోద్ధుకామా నవస్థితాన్,
కైర్మయా సహ యోద్ధవ్య మస్మిన్ రణసముద్యమే. ౨౨
యోత్స్యమానా నవేక్షేఽహం య ఏతేఽత్ర సమాగతాః,
ధార్తరాష్ట్రస్య దుర్బుద్ధే ర్యుద్ధే ప్రియచికీర్షవః. ౨౩

టీ. అచ్యుత = ఓకృష్ణా! దుర్బుద్ధేః = కుమతియైన, ధార్తరాష్ట్రస్య = దుర్యోధనునకు, యుద్ధే=యుద్ధమునందు, ప్రియచికీర్షవః=మేలుచేయ దలచినవారై, యే=ఏయే, ఏతే=ఈశూరులు, అత్ర = ఈ రణరంగమునందు, సమాగతాః = వచ్చి యున్నారో, యోత్స్యమానాన్=యుద్ధము చేయబోవునట్టివారిని, అహం = నేను, అవేక్షే = చూచెదను. అస్మిన్ = ఈ, రణసముద్యమే = యుద్ధసందర్భమునందు, మయా = నాచేత, కైఃసహ = ఎవరితో, యోద్ధవ్యం=యుద్ధము చేయవలయునో, యోద్ధుకామాన్ = యుద్ధమును గోరినవారై, అవస్థితాన్ = ఉన్నట్టి, ఏతాన్ = ఈ శూరులను, అహం = నేను, నిరీక్షే + యావత్ = చూచునంతవరకును, ఉభయోః=

రెండయిన, సేనయోః = సేనలయొక్క, మధ్యే = నడుమను, మే = నాయొక్క, రథం = రథమును, స్థాపయ = నిలుపుము.

తా. దుర్మార్గుడైన దుర్యోధనునకు యుద్ధమునందు ప్రియమును చేయుటకు వచ్చియున్న శూరులను జూచి నే నెవరితో యుద్ధము చేయవలయునో నిర్ణయిం చుటకు, ఓ శ్రీకృష్ణా! రెండు సేనలనడుమను రథమును నిలుపుము.

అచ్యుతః :–సర్వకాలసర్వావస్థలయందును చ్యుతము లేని పరమాత్మ.

వి. ప్రవృత్తియందు ఆత్మబుద్ధి యోగబుద్ధికిని, ఆత్మజ్ఞానమున కును, సుఖమునకును, దేహబుద్ధి అజ్ఞానమునకును దుఃఖమునకును మూలము.

సంజయ ఉవాచ: సంజయుడు పలికెను.

ఏవ ముక్తో హృషీకేశో గుడాకేశేన భారత!
సేనయో రుభయో ర్మధ్యే స్థాపయిత్వా రథోత్తమమ్. ౨౪
భీష్మద్రోణ ప్రముఖత స్సర్వేషాం చ మహీక్షితామ్,
ఉవాచ పార్థ! పశ్యైతాన్ సమవేతాన్ కురూ నితి. ౨౫

టీ. భారత = ఓ ధృతరాష్ట్రుడా! ఏవం = ఈరీతిగ, గుడాకేశేన = అర్జు నునిచేత, ఉక్తః = చెప్పబడిన, హృషీకేశః = శ్రీకృష్ణుడు, ఉభయోః = రెండైన, సేనయోః = సైన్యములయొక్క, మధ్యే = నడుమను, భీష్మద్రోణ ప్రముఖతః = భీష్మద్రోణులయెదుటను, సర్వేషాం = సకలమైన, మహీక్షితాం+చ = రాజుల యొక్కయు (ఎదుటను), రథోత్తమం = ఉత్తమమైన రథమును, స్థాపయిత్వా = నిలిపి, పార్థ = ఓ అర్జునా! సమవేతాన్ = (కురుక్షేత్రమునందు) చేరియున్న, ఏతాన్ = ఈ, కురూన్ = కౌరవులను, పశ్య = చూడుము, ఇతి = అని, ఉవాచ = పలికెను.

తా. అర్జునుడిటు లడుగగా, శ్రీకృష్ణుడు రెండు సేనలనడుమను, భీష్మద్రోణు లకును, ఎల్ల రాజులకును ఎదుటను రథమును నిలిపి "ఓ యర్జునా! యుద్ధరంగము నందు చేరియున్న యీ కౌరవులను చూడు" మనెను.

గుడాకేశః :—గుడపరిమాణము గల ముంగురులు గలవాడు; శివభక్తుడు; నిద్రను జయించినవాడు.

తత్రాపశ్యత్ స్థితాన్ పార్థః పిత్రూ నథ పితామహాన్,
ఆచార్యాన్ మాతులాన్ భ్రాత్రూన్ పుత్రాన్ పౌత్రాన్సఖీం స్తథా. ౨౬
శ్వశురాన్ సుహృద శ్చైవ సేనయో రుభయో రపి,

టీ. అథ = అనంతరము, పార్థః = అర్జునుడు, తత్ర = అక్కడ, ఉభయోః= రెండైన, సేనయోః+అపి = సేనలయందును, స్థితాన్ = ఉన్నట్టి, పిత్రూన్ = తండ్రులను, పితామహాన్ = తాతలను, ఆచార్యాన్ = గురువులను, మాతులాన్= మేనమామలను, భ్రాత్రూన్ = అన్నదమ్ములను, పుత్రాన్ = కొడుకులను, పౌత్రాన్= మనుమలను, సఖీన్ = చెలికాండ్రను, తథా = ఆ రీతినే, శ్వశురాన్ = మామలను, సుహృదః+చ+ఏవ = మిత్రులను (ప్రత్యుపకారము నపేక్షింపనివారు), అపశ్యత్ = చూచెను.

తా. ఆ రెండుసేనల నడుమనుండియును అర్జునుడు రెండుసేనలయందు ఉన్న భీష్మాచార్యులవంటి తాతలను, ద్రోణాచార్యాది గురువులను, శల్యునివంటి మేనమామలను, అభిమన్యు లక్ష్మణాది పుత్రులను, ద్రుపదరాజాగులగు మామలను, కృతవర్మాది స్నేహితులను జూచెను.

తాన్సమీక్ష్య స కౌన్తేయ స్సర్వా న్బన్ధూ నవస్థితాన్. ౨౭
కృపయా పరయావిష్టో విషీద న్నిద మబ్రవీత్,

టీ. సః = ఆ, కౌంతేయః = అర్జునుడు, అవస్థితాన్ = (యుద్ధమునిమిత్తము) నిల్చియున్న, తాన్ = ఆ, సర్వాన్ = సమస్తమైన, బంధూన్ = బంధువులను, సమీక్ష్య = కనుగొని, పరయా = అపారమైన, కృపయా = దయతో, ఆవిష్టః = కూడినవాడై, విషీదన్ = దుఃఖపడుచు, ఇదం = ఈవిధముగను, అబ్రవీత్ =పలికెను.

తా. యుద్ధము చేయదలచివచ్చియున్న సమస్తబంధువులను జూచి అర్జునుడు జాలిపడి దుఃఖించుచు నిటులు పలికెను.

కృపయా పరయావిష్టః :– అత్యంతకృపావిష్టుడు.

అర్జున ఉవాచ: అర్జునుడు పలికెను :—

దృష్ట్వేమం స్వజనం కృష్ణ! యుయుత్సుం సమువస్థితమ్. ౨౮

సీదంతి మమ గాత్రాణి ముఖం చ పరిశుష్యతి,
వేపథు శ్చ శరీరే మే రోమహర్షశ్చ జాయతే. ౨౯

టీ. కృష్ణ = ఓ కృష్ణా!, యుయుత్సుం = యుద్ధముచేయగోరి, సముప స్థితం = కూడియున్న, ఇమం = ఈ, స్వజనం = బంధువులను, దృష్ట్వా = చూచి, మమ = నాయొక్క, గాత్రాణి = అవయవములు, సీదంతి = పట్టులు పడలుచున్నవి, ముఖం చ = నోరును, పరిశుష్యతి = ఎండిపోవుచున్నది, మే = నాయొక్క, శరీరే = దేహమునందు, వేపథుశ్చ = వడకును, రోమహర్షశ్చ = గగుర్పాటును, జాయతే = పుట్టుచున్నది.

తా. ఓ కృష్ణా! యుద్ధముచేయగోరి యిచ్చట కూడియున్న యీనాబంధువులను చూడగా నాయవయవములు పట్టు దప్పుచున్నవి. నో రెండిపోవుచున్నది. శరీరము వడకుచున్నది. ఒడలు పులకరించుచున్నది.

కృష్ణుఁ—సకలమును స్వాభిముఖముగ నాకర్షించువాడు (పరమాత్మ). విషయములనుండి ఇంద్రియముల నాకర్షించువాడు (ఆత్మ). భక్తపాలకుడైన గురువు; శిష్యదోషనాశకుడు.

గాండీవం స్రంసతే హస్తాత్ త్వక్చైవ పరిదహ్యతే,
నచ శక్నోమ్యవస్థాతుం భ్రమతీవ చ మే మనః. ౩౦

టీ. హస్తాత్ = చేతినుండి, గాండీవం = గాండీవము, స్రంసతే = జాటిపోవుచున్నది. త్వక్చైవ = చర్మమును, పరిదహ్యతే = మండిపోవుచున్నది. అవస్థాతుం = నిలుచుటకు, నచ శక్నోమి = శక్తిలేకయున్నాను. మే = నాయొక్క, మనః = మనస్సు, భ్రమతీవచ = చలించుచున్నటు లున్నది.

తా. గాండీవము చేతినుండి జాటిపోవుచున్నది. ఒడలు మండుచున్నది. రథమునందు నిలువజాలకున్నాను. మనస్సు భ్రమించుచున్నటు లున్నది.

గాండీవము :— దేవేంద్రు డర్జునున కిచ్చిన విల్లు; అర్జునునకు విజయమును సమకూర్చెడి విల్లు.

వి. విజయుడు, ధనంజయుడు నైన అర్జునునకే రణరంగమునందు యుద్ధముచేయబోవునపుడు సంభ్రమము, భయకంపములు గలిగి

నిశ్చేష్టత గలిగినది. సంసారప్రవృత్తియందు సకలజనులకును సందిగ్ధ స్థితియం దిది సహజమైన విషాదావస్థ. ఈ విషాదయోగమును విడిచి ఆత్మపరమైన స్వధర్మనిర్వహణమును జేయుటయె ఆత్మయోగము.

నిమిత్తాని చ పశ్యామి విపరీతాని కేశవ!
న చ శ్రేయోఽనుపశ్యామి హత్వా స్వజన మాహవే. 30

టీ. హేకేశవ = శ్రీ కృష్ణా!, విపరీతాని = ప్రతికూలములైన, నిమిత్తానిచ = శకునములను, పశ్యామి = చూచుచున్నాను. ఆహవే = యుద్ధమునందు, స్వజనం = స్వజనులను, హత్వా = చంపి, అను = పిమ్మటను, శ్రేయః = శుభమును, నచపశ్యామి = కనుగొనజాలకున్నాను.

తా. ఓ కృష్ణా! దుశ్శకునములను జూచుచున్నాను. యుద్ధమునందు స్వజనులను జంపి నేను పొందగలదియును గనుపట్టదు.

కేశవః:– బ్రహ్మరుద్రాదులను ప్రవర్తింపజేయువాడు; క + ఈ + ఇ + ఈశ + వ = బ్రహ్మను, లక్ష్మిని, కామును, రుద్రుని ప్రవర్తింపజేయువాడు; కేశ + వ = సుఖమును, శ్రేష్ఠతను వహించువాడు; ప్రళయసముద్రమునగాని, క్షీరసముద్రమున గాని యుండువాడు; కేశములు, లేకను కేశనామములు గలవాడు. (మధ్వ) క + ఈశ + వ = బ్రహ్మను, రుద్రుని రక్షించువాడు; కేశుని చంపినవాడు.

న కాంక్షే విజయం కృష్ణ! నచ రాజ్యం సుఖాని చ,
కిం నో రాజ్యేన గోవింద! కిం భోగై ర్జీవితేన వా. 31

టీ. హేకృష్ణ = ఓ శ్రీకృష్ణ!, విజయం = విజయమును, నకాంక్షే = కోరను, రాజ్యంచ = రాజ్యమును, నకాంక్షే = కోరను, సుఖానిచ = సౌఖ్యములను, న కాంక్షే = కోరను. గోవింద = ఓగోవిందా!, నః = మాకు, రాజ్యేన = రాజ్యముతోను, కిమ్ = ఏమి ప్రయోజనము?, భోగైః = భోగములచేతగాని, జీవితేన వా = బ్రతుకుటచేతగాని, కిమ్ = ఏమి ప్రయోజనము? (ముందరిశ్లోకములతో సమన్వయము.)

తా. ఓ కృష్ణా! నేను జయమును కోరను, రాజ్యమును కోరను, సుఖములను కోరను. ఓ గోవిందా! మాకు రాజ్యముతోగాని, భోగములతోగాని, బ్రతుకుతోనైననుగాని ఏమిలాభము?

గోవిందః—గౌః = ధేను భూ స్వర్గములు, రూపావతారములు, జ్ఞానకిరణములు, గంధర్వవిద్యలు, విందతి=పొందించువాడు. వేదములచేత తెలియబడువాడు. వాక్కులకు జ్ఞానము నిచ్చువాడు. (మధు) గో = ఇంద్రియములను, + విందతి = పొందువాడు.

యేషా మర్థే కాంక్షితం నో రాజ్యం భోగా స్సుఖానిచ,
త ఇమేఽవస్థితా యుద్ధే ప్రాణాం స్త్యక్త్వా ధనాని చ. 33

టీ. యేషాం = ఎవరియొక్క, అర్థే = నిమిత్తము, నః = మావలన, రాజ్యం= రాజ్యము, భోగాః = భోగములు, సుఖానిచ = సుఖములును, కాంక్షితం = కోరబడినదో (కోరబడినవో), తే = అట్టి, ఇమే = వీరు, యుద్ధే = యుద్ధమునందు, ప్రాణాన్ = ప్రాణములను, ధనానిచ = ధనములను, త్యక్త్వా = విడిచి, అవస్థితాః= (ఇచట) కూడియున్నారు.

తా. ఎవరికొఱకు మేము రాజ్యమును, భోగములను, సుఖములను కోరుచున్నామో వా రీ యుద్ధరంగమునందు ప్రాణధనములమీదను ఆశను విడిచి నిలిచియున్నారు.

వి. ప్రాణరక్షణము, ధనార్జనము, కామము ధర్మావిరుద్ధము లైనపుడు నియతకార్యములును, ధర్మవిరుద్ధము లైనపుడు నిషిద్ధకార్యములును అగుచున్నవి.

ఆచార్యాః పితరః పుత్రా స్తథైవ చ పితామహాః,
మాతులా శ్శ్వశురాః పౌత్రా శ్శ్యాలా స్సంబన్ధిన స్తథా.
ఏతా న్న హంతు మిచ్ఛామి ఘ్నతోఽపి మధుసూదన!
అపి త్రైలోక్యరాజ్యస్య హేతోఃకిన్ను మహీకృతే. 34

టీ. ఆచార్యాః = గురువులు, పితరః = తండ్రులు, పుత్రాః = పుత్రులు, తథా +ఏవ +చ = అటులే, పితామహాః = తాతలు, మాతులాః = మేనమామలు, శ్వశురాః = మామలు, పౌత్రాః = మనుమలు, శ్యాలాః = బావలు, తథా = అవిధమునసే, సంబంధినః = చుట్టములును (అయిన), ఏతాన్ = వీరిని, ఘ్నతః + అపి = (నన్ను) కొట్టుచున్నవారలనైనను, హంతుం = చంపుటకు, త్రైలోక్య రాజ్యస్య = ముల్లోకపు రాజ్యముయొక్క, హేతోః + అపి= కారణమువలననైనను,

న + ఇచ్ఛామి = కోరను, హే మధుసూదన = ఓ మధుసూదన!, మహీకృతే = భూమికొఱకు, కిం + ను = కోర నని యేమి చెప్పవలెను?

తా. ఓ మధుసూదన! ఆచార్యులు, తండ్రులు, కొడుకులు, తాతలు, మేన మామలు, మామలు, మనుమలు, బావమఱదులు, ఇతరబంధువులు నైనవీరిని నన్ను చంపవచ్చినను, త్రైలోక్యరాజ్యమునకైనను నేను చంపజాలను; ఇకను భూలోక రాజ్యనిమయమున చంపజాల నని చెప్పవలయునా?

నిహత్య ధార్తరాష్ట్రాన్నః కా ప్రీతిస్స్యాజ్జనార్దన!
పాపమేవాశ్రయేదస్మాన్ హత్వైతానాతతాయినః. 36

టీ. హే జనార్దన = ఓ జగద్రక్షకా!, ధార్తరాష్ట్రాన్ = దుర్యోధనాదులను, నిహత్య = చంపి, నః = మాకు, కా = ఏమి, ప్రీతిః = సంతోషము, స్యాత్ = కలుగును?, ఆతతాయినః = పాపాత్ములైన, ఏతాన్ = వీరిని, హత్వా = చంపి, అస్మాన్ = మమ్మును, పాపమేవ = పాపమే, ఆశ్రయేత్ = ఆశ్రయించును.

తా. ఓ జనార్దన! దుర్యోధనాదులను జంపుటవలనను మా కేమి సంతోషము గలుగును? వీరు పాపాత్ములైనను వీరిని జంపుటవలనను మాకును పాపమే ఫలించును.

జనార్దనః–జననము లేనివాడు; శిష్టరక్షకుడు; దుష్టసంహారకుడు; జన్మకర్మలను నాశనము చేయువాడు.

ఆతతాయినః :–"అగ్నిదో గరద శ్చైవ శస్త్రపాణి ర్ధనాపహః,
క్షేత్ర దార హర శ్చైవ షడేతే హ్యాతతాయినః."

(ఇండ్లను తగులబెట్టువాడు, విషముపెట్టువాడు, ఆయుధమును చేత నిడికొని చంపవచ్చువాడు, ధనమును హరించువాడు, పరునిపొలమును అపహరించువాడు, పరదారను చెఱచువాడు – వీరు ఆఱుగురును ఆతతాయులు.)

వి. ఆత్మరక్షణము కర్తవ్యమైనను, ఆతతాయులైన దుర్యోధనాదులను చంపుట ధర్మమైనను "అహింసా పరమో ధర్మః" అహింస పరమ ధర్మము గావున చంపకుండుటయే ఉత్తమధర్మ మని పార్థుడు తెలిపెను.

తస్మా న్నార్హా వయం హంతుం ధార్తరాష్ట్రాన్ సబాన్ధవాన్,
స్వజనం హి కథం హత్వా సుఖిన స్స్యామ మాధవ! 37

టీ. హే మాధవ = ఓ కృష్ణా!, తస్మాత్ = అందువలన, వయం = మేము సబాంధవాన్ = బంధువులతో గూడిన, ధార్తరాష్ట్రాన్ = కౌరవులను, హంతుం = చంపుటకు, న + అర్హాః = తగినవారము కాము. స్వజనం = స్వజనులను, హత్వా = చంపి, కథం = ఎటులు, సుఖినః = సుఖవంతులము, స్యామ + హి = కాగలము?

తా. ఓ కృష్ణా! కావున మాకు దుర్యోధనాదులను బంధువులతోగూడ చంపుట తగదు. మేము మా స్వజనులను జంపి సుఖపడు టెట్లు?

యద్య ప్యేతే న పశ్యంతి లోభోపహతచేతసః,
కులక్షయకృతం దోషం మిత్రద్రోహే చ పాతకమ్. ౩౭
కథం న జ్ఞేయ మస్మాభిః పాపా దస్మా న్నివర్తితుమ్,
కులక్షయకృతం దోషం ప్రపశ్యద్భి ర్జనార్దన! ౩౮

టీ. హే జనార్దన = ఓ శ్రీకృష్ణా!, లోభోపహతచేతసః = రాజ్యలోభమూచేత చెడగొట్టబడిన మనస్సుగల, ఏతే = వీరు, కులక్షయకృతం = కులనాశనమువలన గలుగు, దోషం = దోషమును, మిత్రద్రోహే = మిత్రద్రోహమువలనను గలుగు, పాతకం చ = పాపమును, యది + అపి + న + పశ్యంతి = తెలిసికొనకపోయినను, కులక్షయకృతం = కులనాశనమువలన గలుగు, దోషం = దోషమును, ప్రపశ్యద్భిః = లెస్సగా తెలిసికొన్న, అస్మాభిః = మాచేతను, అస్మాత్ = ఈ, పాపాత్ = పాపమువలననుండి, నివర్తితుం = తొలగుటకు, కథం = ఎటులు, న + జ్ఞేయం = తెలియదగినది గాదు?

తా. ఓ జనార్దనా! అజ్ఞానులైన దుర్యోధనాదులు రాజ్యలోభముచేత వంశనాశనమువలనను గలుగు దోషమును, మిత్రద్రోహమువలనను గలుగుపాపమును తెలిసికొనలేకున్నను, కులక్షయమువలన గలుగుదోషము నెఱిగిన మే మిట్టిపాపమువలన నుండి యేల మరలగూడదు?

వి. పాపకర్మానుభవము సహజమైనను పాపము తెలియుక చేసినను తెలిసి చేయరాదు.

కులక్షయే ప్రణశ్యంతి కులధర్మా స్సనాతనాః,
ధర్మే నష్టే కులం కృత్స్న మధర్మోఽభిభవ త్యుత. ౪౦

టీ. కులక్షయే (సతి) = కులక్షయము గలుగునపుడు, సనాతనాః = చిరకాలాగతములైన, కులధర్మాః = కులాచారములు, ప్రణశ్యంతి = పూర్ణముగ నశించుచున్నవి. ధర్మే + నష్టే (సతి) = సదాచారము నశించుటవలనను, కృత్స్నం = సమస్తమైన, కులం = కులమును, అధర్మః = అనాచారము, అభిభవత్యుత = వ్యాపించునుగదా!

తా. కులనాశనమువలనను పరంపరాగతములైన సదాచారములు నశించుచున్నవి. సదాచారములు పోవుటవలనను కులమంతయును అనాచారమునకు పాల్పడునుగదా!

అధర్మాభిభవా త్కృష్ణ! ప్రదుష్యంతి కులస్త్రియః,
స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ! జాయతే వర్ణసంకరః. ౪౧

టీ. హేవార్ష్ణేయ = ఓ కృష్ణా! అధర్మాభిభవాత్ = అధర్మము వ్యాపించుటవలన, కులస్త్రియః = కులాంగనలు, ప్రదుష్యంతి = చెడిపోవుదురు. స్త్రీషు + దుష్టాసు (సతీషు) = స్త్రీలు చెడిపోవుటవలనను, వర్ణసంకరః = వర్ణసంకరము, జాయతే = కలుగుచున్నది.

తా. కులధర్మము పాడగుటవలన కులస్త్రీలు చెడిపోవుదురు. కులస్త్రీలు చెడిపోవుటవలన వర్ణసంకరము గలుగును.

సంకరో నరకాయైవ కులఘ్నానాం కులస్య చ,
పతంతి పితరో హ్యేషాం లుప్తపిండోదక క్రియాః. ౪౨

టీ. సంకరః = వర్ణసంకరము, కులఘ్నానాం = కులమును చెడిపినవారలకును, కులస్య చ = కులమునకును, నరకాయ + ఏవ = నరకముకొఱకే, (భవతి = అగుచున్నది.) ఏషాం = వీరియొక్క, పితరః = పితరులు, లుప్తపిండోదక క్రియాః = శ్రాద్ధతర్పణక్రియలు లోపించినవారలై, పతంతి = అధోగతిపాలగుచున్నారు.

తా. సంకరము చేసినవారికిని, సంకరమును పొందిన కులమునకును నరకమే గతి యగును. వారి పితృదేవతలు శ్రాద్ధములు, తర్పణములు లేక అధోగతిపాలగుదురు.

దోషైరేతైఃకులఘ్నానాం వర్ణసంకరకారకైః,
ఉత్సాద్యంతే జాతిధర్మాః కులధర్మాశ్చ శాశ్వతాః. ౪౩

టీ. కులఘ్నానాం = కులమును చెడగొట్టినవారియొక్క, వర్ణసంకరకారకైః = వర్ణసంకరమునకు కారణమైన, ఏతైః = ఈ, దోషైః = దోషములచేతను, శాశ్వతాః = శాశ్వతములైన, జాతిధర్మాః = వర్ణాచారధర్మములును, కులధర్మాః = వంశాచారములును, ఉత్సాద్యంతే = నశింపజేయబడుచున్నవి.

తా: కులనాశకులు చేయు నీసంకరమునకు కారణములైన దోషములచేను కులాచారములును, వంశాచారములును నాశనము లగుచున్నవి.

ఉత్సన్న కులధర్మాణాం మనుష్యాణాం జనార్దన !,
నరకే నియతం వాసో భవతీ త్యనుశుశ్రుమ. ౪౪

టీ. హే జనార్దన = ఓ కృష్ణా ! ఉత్సన్నకులధర్మాణాం = నశించిన వంశాచారములు గల, మనుష్యాణాం = మనుజులకు, నరకే = నరకమునందు, నియతం = నిత్యమైన, వాసః = నివాసము, భవతి = కలుగుచున్నది, ఇతి = అని, అనుశుశ్రుమ = వినుచున్నాము.

తా. కులధర్మములు నశించిన మనుజులకు శాశ్వతమైన నరకవాసము గలుగునని మనము పెద్దలవలన వినుచున్నాము.

అహో బత మహత్పాపం కర్తుం వ్యవసితా వయమ్,
య ద్రాజ్యసుఖలోభేన హంతుం స్వజన ముద్యతాః. ౪౫

టీ. యత్ = ఏకారణమువలన, రాజ్యసుఖలోభేన = రాజ్యమువలన గలిగెడి సుఖమునందలి లోభముచేతను, స్వజనం = స్వజనమును, హంతుం = చంపుటకు, ఉద్యతాః = ఉద్యమించితిమో, (అందువలనను), మహత్ = అధికమైన, పాపం = పాపమును, కర్తుం = చేయుటకు, వయం = మేము, వ్యవసితాః = సమకట్టితిమి, అహో + బత = అయ్యో ! ఎంత కష్టము !

తా. అయ్యో ! రాజ్యసుఖమందలి లోభముచేత బంధువులను జంపుటకు పూనుకొనుట గొప్పపాపకార్యమునకై పూనుకొనుటగదా ! అక్కటా !

యది మామప్రతీకార మశస్త్రం శస్త్రపాణయః,
ధార్తరాష్ట్రా రణే హన్యు స్తన్మే క్షేమతరం భవేత్. ౪౬

టీ. అప్రతీకారం = ప్రతిక్రియ చేయనట్టియు, అశస్త్రం = శస్త్రము లేనట్టియు, మాం = నన్ను, శస్త్రపాణయః = ఆయుధధారులైన, ధార్తరాష్ట్రాః =

దుర్యోధనాదులు, రణే = యుద్ధమునందు, హన్యుః + యది = చంపుదురేని, తత్ = అది, మే = నాకు, క్షేమతరం = మిక్కిలి శ్రేయస్కర మైనది, భవేత్ = కాగలదు.

తా. ప్రతీకారము చేయనట్టియును, ఆయుధములు పట్టనట్టియు నన్ను దుర్యోధనాదులు సాయుధులై యుద్ధమునందు చంపుదురేని అది వాకు మిక్కిలి శ్రేయస్కరము.

వి. క్షేమతరం:—చంపి క్రొత్తగా పాపమును సంపాదించుటకంటెను పూర్వపుణ్యమున్నైనను కాపాడుకొనుట క్షేమతరము.

సంజయ ఉవాచ: సంజయుడు పలికెను:–

ఏవ ముక్త్వాఽర్జున స్సంఖ్యే రథోపస్థ ఉపావిశత్,
విసృజ్య సశరం చాపం శోకసంవిగ్నమానసః. ౪౭

టీ. అర్జునః = అర్జునుడు, ఏవం = ఈరీతిని, ఉక్త్వా = పలికి, శోకసంవిగ్న మానసః = దుఃఖముచేతను చలించిన మనస్సు కలవాడై, సశరం = బాణయుక్తమైన, చాపం = ధనుస్సును, విసృజ్య = విడిచిపెట్టి, సంఖ్యే = రణరంగమునందు, రథోపస్థే = రథముమీదను, ఉపావిశత్ = కూర్చుండెను.

తా. అర్జును డీరీతిని శ్రీకృష్ణునితో జెప్పి దుఃఖముచేత మనోవ్యాకులమును పొందినవాడై బాణముతో గూడిన ధనుస్సును విడిచి రణరంగమునందు రథముమీదను కూర్చుండెను.

టీ. ఆ. సంఖ్యే = (యుద్ధభూమియందు) – బ్రహ్మవిద్యోపాధియోగమునందు, శోకసంవిగ్నమానసః = (శోకపరవశుడై) – బ్రహ్మజిజ్ఞాసాపరుడై, ఏవం = (ఈరీతిని), అర్జునః = (అర్జునుడు) – శుద్ధాంతఃకరణముగల జీవుడు, ఉక్త్వా = (చెప్పి,) సశరమ్= (బాణసహితమైన) – జీవేంద్రియవిలసితమైన, బాణం = (బాణమును) –ప్రవృత్తిని, విసృజ్య = (విడిచిపెట్టి), రథోపస్థే=(రథముమీదను) – శరీరమునందు, ఉపావిశత్ = (కూర్చుండెను) – ఆత్మాభిముఖు డయ్యెను.

తా. బ్రహ్మజిజ్ఞాసాపరుడైన శుద్ధాంతఃకరణముగల క్షేత్రజ్ఞుడు బుద్ధియోగపర మైన బ్రహ్మవిద్యోపాధియందు క్షేత్రవిలసితమైన బాహ్యప్రవృత్తులను విడిచి దేహక్షేత్రమునం దాత్మాభిముఖు డయ్యెను.

సంఖ్యే = ఏయోగస్థితియందు బ్రహ్మము బాగుగా తెలియునో ఆ బ్రహ్మనిష్ఠా విషయమైన యోగనిష్ఠయందు; యుద్ధనిష్ఠయందు.

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జునసంవాదే అర్జునవిషాదయోగో నామ
ప్రథమోఽధ్యాయః.

టీ. ఇతి = ఇటులు; భగవద్గీతాసు - భగవంతునిచేతను - భగవంతునిగురించి, తెలిపెడి గీతలందు; ఉత్తరగీత, రామగీత, శివగీత, హంసగీత, భ్రమరగీత, శ్రీదేవీగీత మొదలగు ప్రత్యేకగీతలును భగవద్గీతల అధ్యాయాంతములయందు గద్యయందు ప్రతిపాదితమైన పూర్ణయోగలక్షణములను గలిగియున్నవి.

ఉపనిషత్సు :-ఉపనిషత్తులందు; ఉపనిషత్తులు సకలార్థములను తెలిపెడి వేదములందు జ్ఞానభాగములు; ఉపనిషత్తులందు గంభీర ప్రధానములు కలవు. భగవద్గీతలయందు ఉపనిషత్తులసారము కలదు. సర్వోపనిషత్తులును గోవులు; గోపాలనందనుడు దోగ్ధ; పార్థుడు వత్సము; ధీమంతులు భోక్తలు; ధర్మార్థకామమోక్ష రూపములైన పురుషార్థములు పరమార్థములు.

బ్రహ్మవిద్యాయాం :-బ్రహ్మవిద్యయందు; ఉపనిషత్సార మైన భగవద్గీతలకు బ్రహ్మవిద్య ప్రయోజనము; చతుర్విధపురుషార్థములకును బ్రహ్మవిద్య ప్రయోజనము; బ్రహ్మవిద్య సాధనము, సాధ్యము.

యోగశాస్త్రే :-యోగశాస్త్రమునందు; ఉపనిషత్తులు బ్రహ్మవిద్యకు జ్ఞానయోగ కర్మయోగాది సాధనములను నిరూపించుచున్నవి; భగవద్గీతలు ఉపనిషత్తుల సారమైన బ్రహ్మవిద్యాపరమైన యోగశాస్త్రము.

శ్రీకృష్ణార్జునసంవాదే:-శ్రీకృష్ణార్జునసంవాదమునందు; గీత బోధించెడి యోగశాస్త్రము, శ్రీకృష్ణు డర్జునున కుపదేశించిన పూర్ణయోగశాస్త్రము, పతంజలి-కపిల ప్రతిపాదితములైన ప్రత్యేకయోగశాస్త్రములు కావు.

అర్జునవిషాదయోగః :-అర్జునవిషాదయోగము. ధర్మక్షేత్రమునందు యుద్ధసమయమునందు ధీరునకు గలిగిన విషాదము. సకలజనులకును సందిగ్ధసమయములందు విషాదము గలుగుచుండును. సకలపురుషార్థములకువలెను బ్రహ్మవిద్యకును, విషాదపరమైన జిజ్ఞాస సాధనము.

తా. ఇటులు ఉపనిషత్తులును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జునసంవాదమును నను భగవద్గీతలయందు అర్జునవిషాదయోగ మనెడి మొదటి యధ్యాయము.

సంస్కృతభాషయందు వేదాంతాంతరార్థమును ప్రతిపదమునందును, పాదమునందును, శ్లోకమునందును సమర్థించుట సాధ్యము. సహజానందోపాధ్యాయులు మొదలగు పండితులిట్టి గూఢాంతరార్థములను యుద్ధమునందు చేరిన వీరుల పేరులకును, భావములకును వ్రాసిరి. "ఆచార్యుఃడు = కామము, భీష్ముఃడు = క్రోధము, కర్ణుఃడు = లోభము, కృపుఃడు = మోహము, సమితింజయుఃడు = మదము, అశ్వత్థామా=మాత్సర్యము, వికర్ణుఃడు = దంభము, శౌమదత్తిఃడు = హింస, సంజయుఃడు = బుద్ధిఃడు, భీముఃడు = దమము, యుధిష్ఠిరుఃడు = వివేకము, కృష్ణుఃడు = గురుడు; ఈశ్వరుడు, సఖాయుఃడు=ప్రియవృత్తులు," ఇత్యాదులు. గూఢార్థప్రదీపికలు పండితులకు ప్రయోజనకరము లైనను సామాన్యులకు సందేహములకు కారణము లగుచుండును. అంతరాత్మార్థమును ప్రతిపదమునకుగాక తత్త్వార్థగ్రహణమువకు గనుగొనుట గీతాశాస్త్రప్రయోజనమును గ్రహించుటకు సరళమైన సాధనము.

ప్రథమాధ్యాయమైన అర్జున విషాదయోగాధ్యాయము సమాప్తమైనను అర్జునవిషాద మంత మొందలేదు. అర్జునుడు యుద్ధమును జేయుటకు కృతనిశ్చయుడై పార్థసారథితో కురుక్షేత్రమునందు ప్రవేశించెను. తదనంతరము యుద్ధము చేయుటకు కూడినవారలను చూడగోరెను. చూచిన తరువాతను యుద్ధమువిషయమై ధర్మసందేహములు గలిగి శ్రీకృష్ణునితో విజయుడిటులు వితర్కించెను:—

"యుద్ధసన్నద్ధులైన బంధుమిత్రాదులను జూచినపుడు స్వధర్మమును విడిచి పరధర్మానుష్ఠానము చేయుట శ్రేయస్కర మని తోచుచున్నది. రాజ్య ధన సుఖముల నర్థించెడి స్వజనులను యుద్ధమునందు చంపినపుడు వీనిని కోరెడివారు పోయినంగువలన యుద్ధపు ప్రయోజనమే పోవుచున్నది. యుద్ధమువలనను ప్రయోజనము లేకపోగా పాపముగూడ గలుగుచున్నది. మఱియును అధర్మము పెరిగి జాతికుల ధర్మములు చెడిపోయి వర్ణసంకరమును, తన్మూలమున నరకమును, తన్మూలమున పాపమును గలుగుచున్నవి. లోభోపహత చేతస్కులైన వీరల కీపాతకము తెలియక పోయినను తెలిసి నే నీ పాపమునుండి యేల తప్పించుకొనగూడదో తెలియకున్నది.

శస్త్రమును విడిచి, యుద్ధమును మానిన నన్ను దుర్యోధనాదులు రణమునందు చంపినను నాకు మిక్కిలి మంచిది."

అర్జును డీరీతిని వితర్కించుచు చేతినుండి జారిపోవుచున్న గాండీవమును విడిచిపెట్టి శోక మోహాపరవశుడై రథముమీదను కూర్చుండెను. శ్రీకృష్ణు డర్జునుని విషాదమును బోగొట్టుటకు "క్లైబ్యమును, హృదయదౌర్బల్యమును విడిచి లెమ్ము"ని పరంతపుని సామాన్యముగను హెచ్చరించినను ప్రయోజనము గలుగలేదు. విషాదము పెరిగి తుద కర్జునుడు "యుద్ధము చేయను" అని యూరకుండెను. అర్జునుని విషాదము పోవుటకు గీతాశాస్త్ర మంతయును నిమిత్తమైనది. అర్జునుడు ౧౮-వ అధ్యాయాంతమునందు గీతాయోగశాస్త్రమును గ్రహించిన తరువాతను తిరిగి ఇటులు ప్రతిజ్ఞను జేయగలిగెను:—

'నష్టో మోహ స్స్మృతి ర్లబ్ధా త్వత్ప్రసాదా న్మయాచ్యుత!,
స్థితోస్మి గతసందేహ స్కరిష్యే వచనం తవ.'

చిరకాలము, ప్రవృత్తియందు యుద్ధము చేయుటకు సంకల్పించి యుద్ధసంస్కారమును పొందిన కర్మేంద్రియములు, జ్ఞానేంద్రియములు, మనోబుద్ధి చిత్తాహంకారములు క్షేత్రాభిమానమును వహించి యుద్ధము చేయుటకు నిరాకరించినపుడు క్షేత్రమునకు నిశ్చేష్టత గలిగినది. బుద్ధియోగము క్షేత్రమునుండి క్షేత్రజ్ఞపరమై నపుడాత్మయోగపూర్వకమైన బ్రహ్మవిద్యయును, తన్మూలమునను శత్రుసంహారమును సంభవము లయినవి. గీతాయోగశాస్త్ర మీ పరమార్థమునే ప్రతిపాదించుచున్నది. బాహ్యశత్రువులవలెను, అంతశ్శత్రువులను జయించుట ఆత్మయోగమునకు మూలము.

'ఏవం బుద్ధేః పరం బుధ్వా సంస్తభ్యాత్మాన మాత్మనా,
జహి శత్రుం మహాబాహో! కామరూపం దురాసదమ్.'

యుద్ధప్రవృత్తియందు సమితింజయునకు గలిగిన విషాదపరమైన సంశయాత్మత్వము వివిధప్రవృత్తులందును సకల జనులకును

గలుగుచున్నది. సంశయాత్మత్వము ఇహమును, పరమును, సుఖమును, జీవితమును దుర్లభము చేసి ఆత్మనాశనమును జేయుచున్నది. అర్జునుడు విషాదయోగమునందు చాపమును విడిచినను యోగేశ్వరుని ప్రసాదమునను ధనుర్ధరుడై విజయమును బడసిన విధమునను సకల జనులును విషాదయోగపరవశులైనను ఆత్మయోగపరాయణత్వరూప ధనుర్ధరులై పురుషార్థమును బడయగలవిధమును బోధించుచున్నది.

బాహ్యశత్రువులను జయించలేని అర్జును డంతశ్శత్రువులను జయింపజాలడు. లోభోపహతచేతస్కులైన దుర్యోధనాదులవలెను అర్జునుడును జ్ఞానవిజ్ఞాన నాశనకారక కామక్రోధోపహతచేతస్కుడై ఆత్మవిజయమునకు విషాదమును పొందెను. ఆత్మవిజయము గీతా శాస్త్రమునకు పరమార్థమైన బ్రహ్మవిద్యాప్రాప్తికి మూలాధారము. బ్రహ్మవిద్య రాజవిద్య గుహ్యావిద్య. బ్రహ్మవిద్య ఇహమునందు (శ్రీ) లను, విజయమును, భూతులను, నీతిని పరమునందు మోక్షమును ప్రసాదించుచున్నది.

ధర్మసాధనమైన దేహక్షేత్రమునందు యోగేశ్వరుడు ధనుర్ధరుడు ప్రత్యక్షమైనపు డాత్మవిజయము సాధ్యమై సకలార్థములును సిద్ధించుచున్నవి. బ్రహ్మవిద్యకు ధర్మార్థకామములు ప్రతిబంధకములు కావనియును, సాధకము లనియును సంజయుడు గీతాంతమునందు ప్రతిపాదించిన మాటలు తెలుపుచున్నవి. శ్రీకృష్ణపరమాత్ముని చరమోపదేశమైన "సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణంవ్రజ" భావమును ఆత్మయోగపరమార్థమునే ప్రతిపాదించుచున్నది. ధృతరాష్ట్రుని ప్రశ్నయును సంజయుని సమాధానమును శ్రీకృష్ణుని పరమార్థోపదేశమును సంసార ప్రవృత్తియందు సకలజనులకును విషాదమును విడిచి స్వధర్మనిర్వహణమును జేయుటకు సాధనములను దెలుపుచున్నవి.

'యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః
తత్ర శ్రీర్విజయో భూతిర్ధ్రువా నీతిర్మతిర్మమ.'

శ్రీమద్భగవద్గీత

సాంఖ్యయోగవివరణము

భగవద్గీతయందు ద్వితీయాధ్యాయము బ్రహ్మవిద్యాపరమైన యోగశాస్త్రమునకు హృదయము. అర్జునునకు గలిగిన విషాదయోగమును శ్రీకృష్ణపరమాత్ముడు తత్త్వమును, కర్తవ్యాకర్తవ్యములను, సంసారధర్మమును, మానవధర్మమును, కులధర్మమును, క్షాత్రధర్మమును, స్వధర్మమును బోధించి పోగొట్టుచున్నాడు. సుఖదుఃఖపరమైన విషయభ్రాంతి పోయి స్వధర్మనిర్వహణమును జేయుటకు జిజ్ఞాసువులు కర్మస్వభావమును, ధర్మస్వభావమును, బ్రహ్మస్వభావమును, ఆత్మస్వరూపమును తెలుసుకొనవలయును. నిత్యానిత్య వస్తువివేకము శోకమోహాములను బోగొట్టి తత్త్వజ్ఞానమును గలుగజేయుచున్నది. వేదములు, ఉపనిషత్తులు, దర్శనములు, శాస్త్రములు, పురాణములు, తత్పదార్థత్వంపదార్థపరమైన తత్త్వనిరూపణమును చేయుచున్నవి. ప్రవృత్తిని వృత్తిమార్గములయందు కర్మయోగ సాంఖ్యయోగముల కవినాభావసంబంధము గలదు. గీతాశాస్త్రమునందలి సాంఖ్యయోగము, రసయోగమునకును, జ్ఞానయోగమునకును గల అవినాభావసంబంధమును యోగశాస్త్రరూపమునను నిరూపించుచున్నది.

సాంఖ్యము, యోగము, న్యాయము, వైశేషికము, మీమాంస, వేదాంతము తత్త్వసందర్శనయోగములు. ఈ యోగములు ప్రకృతి పురుషుడు భగవంతుడు, జ్ఞానము జ్ఞాత జ్ఞేయము, కర్మ కర్త కార్యము మూలములైన త్రిపుటిని భిన్నవిధములను నిరూపించుచు పురుషార్థసిద్ధికి సాధన, సాధక, సాధ్యములయందు బహువిధయోగములను ఉపదేశించుచున్నవి. అనంతములైన యుపదేశములను నిర్దేశములను సాధనములను పూర్ణశాస్త్రమునను గీతాశాస్త్రము సమన్వ

యము చేయుచున్నది. పూర్ణయోగము పూర్ణమైన ఆత్మయోగము నందు సాధ్యమగుచున్నది.

సాంఖ్యయోగనామము కపిలకృతమైన సాంఖ్యసూత్రములవలన నేర్పడినది. సాంఖ్యము 24 తత్త్వములను నిరూపించుచున్నది. పూర్ణయోగ మీతత్త్వముల కతీతమైన పరమాత్మను నిరూపించుచున్నది. కాని భగవద్గీతయందు సాంఖ్యయోగము జ్ఞానయోగమునకు పర్యాయపదముగ వాడబడినది.

రెండవ అధ్యాయములో తొమ్మిదవ శ్లోకముతో నర్జునవిషాదయోగ మంతము నొందుచున్నది. పదునొకండవ శ్లోకము గీతాశాస్త్రమునకు పూర్ణయోగజ్ఞానమునకు బీజము. "అశోచ్యానన్వశోచస్త్వం ప్రజ్ఞావాదాంశ్చ భాషసే"యని శ్రీకృష్ణుడు విషాదావస్థయందున్న యర్జునునకు విని యోగించిన సంభావనయె సంసారప్రవృత్తియందు జీవకోటి కంతకును వినియోగపడుచున్నది. నిరర్థకములైన స్వాభిమాన మమకారాహంకార సంజాతములైన శోకమోహాములు వానివెంటనే ప్రజ్ఞావాదమును మానవులను సంసారవ్యవృత్తియందు స్వధర్మస్వకర్మ విముఖులను విమూఢులను జేయుచున్నవి. శోకమోహాములు పోవుటకు నిత్యానిత్యవస్తువివేకసాధ్యమైన బ్రహ్మజ్ఞానము, ఆత్మజ్ఞానము, కర్మజ్ఞానము, ధర్మజ్ఞానము సాధనములు. ఆధ్యాత్మికపరమైన కర్మయోగము (నిష్కామకర్మయోగము) బ్రాహ్మీస్థితికిని బ్రహ్మనిర్వాణమునకును సాధనము గాగల విధానమును రెండవ అధ్యాయము తెలుపుచున్నది. పురుషార్థసాధనములైన సకల కర్మలును అనంతమైన ఆత్మయోగపరము లైనపుడు శాంతిని, అంతవంతములైన విషయోపభోగపరమైనపుడు విషాదశోకములను గలుగ జేయగలవు.

శ్రీమద్భగవద్గీత

రెండవ అధ్యాయము—సాంఖ్యయోగము

శ్లోక వివరణము:—౧-౩ కృష్ణుని సామాన్యబోధ; ౪-౮ అర్జునవిషాదము; ౯-౧౦ సంజయవాక్యములు; ౧౧-౩౦ సాంఖ్యయోగోపదేశము; ౩౧-౩౩ స్వకులధర్మము; ౩౪-౩౮ లౌకికధర్మము; ౩౯-౫౩ కర్మయోగము; ౫౪-౭౨ స్థితప్రజ్ఞ లక్షణము:

సంజయ ఉవాచ: సంజయుడు పలికెను:—

తం తథా కృపయాఽవిష్ట మశ్రుపూర్ణాకు లేక్షణమ్,
విషీదంత మిదం వాక్య మువాచ మధుసూదనః. ౧

టీ. తథా = అటులు, కృపయా = జాలితో, ఆవిష్టం = కూడుకొని యున్న వాడును, అశ్రు + పూర్ణ + ఆకుల + ఈక్షణం = కన్నీటితో నిండి వ్యాకుల మైన నేత్రములు గలవాడును, విషీదంతం = దుఃఖించుచున్న వాడును (మనోవ్యాకుల మును పొందినవాడు) అను, తం = ఆ యర్జునునిగూర్చి, మధుసూదనః=శ్రీకృష్ణుడు, ఇదం = ఈ, వాక్యం = వాక్యమును, ఉవాచ = పలికెను.

తా. ఈరీతిగా జాలిపడుచున్నట్టియు, కన్నీరు కార్చుచు వ్యాకులమైన దృష్టిని గలిగినట్టియును, దుఃఖించుచున్నట్టియును అర్జునునిగూర్చి మధుసూదను డిటులు పలికెను.

మధుసూదనః – మధువను రాక్షసుని చంపినవాడు; అహంకారమును బోగొట్టు వాడు; ఆత్మానందమును గలుగజేయువాడు; దుష్టనిగ్రహము చేయువాడు.

వి. బ్రహ్మవిద్యాధికారికి కృప సహజముగ నుండును. కృప ధృతి యుక్తముగ నుండునపుడు విషాదమును శోకమును గలిగియుండవు.

ధృతి మనఃప్రాణేంద్రియక్రియలను స్వధర్మమైన ఆత్మబద్ధము చేయును. ఆత్మధర్మమునందు హింసాహింసలు, యోగసన్న్యాసములు విషాదరహితమైన కృపాపరిణామమును పొందుచున్నవి.

అధ్యాయము ౧౬ నందు ౧-౩ శ్లోకములందు దైవగుణ సంపత్సంపన్నుల గుణవర్ణనమునందు అభయము సత్త్వసంశుద్ధి, అహింస, అక్రోధము, భూతములయందు దయ, క్షమ, ధృతి మొదలగునవి దైవ గుణములు. గౌతమసూత్రమునం దాత్మగుణము లిటులు వర్ణింపబడినవి.

"దయా సర్వభూతేషు క్షాన్తి రనసూయా శౌచ మనాయాసో మంగళ మకార్పణ్య మస్పృహా చేత్యేష్టా వాత్మగుణాః."

శ్రీభగవా నువాచ: భగవంతుడైన శ్రీకృష్ణుడు పలికెను:—

కుత స్త్వా కశ్మల మిదం విషమే సముపస్థితమ్,
అనార్యజుష్ట మస్వర్గ్య మకీర్తికర మర్జున! 2

టీ. హే అర్జున = ఓ యర్జునా !, అనార్యజుష్టం=అజ్ఞానులకు దగినట్టియును, అస్వర్గ్యం = స్వర్గమున కనర్హమైనట్టియును, అకీర్తి + కరం = అపకీర్తికరమైనట్టియును, ఇదం = ఈ, కశ్మలం = మనోవ్యాకులము (దుఃఖము, మోహము), విషమే= సందిగ్ధసమయమునందు, త్వా=నిన్ను, కుతః=ఎక్కడనుండి, సముపస్థితం= పొందినది ?

తా. ఓ యర్జునా! ఈవ్యాకుల మజ్ఞానులకు దగినది, అపకీర్తికరమైనది, స్వర్గమునకు ప్రతికూలమైనది విషమసమయమునందు నీ కెటులు వచ్చినది ?

వి. కశ్మలం:– ఆత్మజ్ఞానమునకు భంగమును గలుగజేయునది, పురుషార్థమునకు ప్రతికూలమైనది, క్షత్రియగుణశీలములకు విరుద్ధమైనది.

భగవాన్:–శ్లో. "ఐశ్వర్యస్య సమగ్రస్య వీర్యస్య యశసః శ్రియః, జ్ఞానవైరాగ్యయోశ్చైవ షణ్ణాం భగ ఇతీరితః."

శ్లో. "ఉత్పత్తించ వినాశం చ భూతానా మాగతిం గతిమ్,
వేత్తి విద్యా మవిద్యాం చ స వాచ్యో భగవా నితి"

విషమే:–రణరంగమునందు; శత్రువులయెదుటను; ధర్మ సంకటమునందు; ఆత్మపరీక్షయందు; స్థితప్రజ్ఞసమయమునందు.

క్లైబ్యం మాస్మగమః పార్థ! నైత త్త్వ య్యుపపద్యతే,
క్షుద్రం హృదయదౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరంతప! 3

టీ. హే పార్థ = అర్జునా!, క్లైబ్యం = నిశ్చేష్టతను, మాస్మగమః = పొంద
కుము. ఏతత్ = ఇది, త్వయి = నీయందు, న + ఉపపద్యతే = తగదు. పరంతప = ఓ
పరంతపా!, క్షుద్రం = నీచమైన, హృదయ + దౌర్బల్యం = మనోవ్యాకులమును,
త్యక్త్వా = విడిచి, ఉత్తిష్ఠ = లెమ్ము.

తా. ఓ యర్జునా ! క్లీబత్వమును పొందకుము, ఇది నీకు తగదు; నీచమైనమనో
వ్యాకులమును విడిచి లెమ్ము.

క్లైబ్యం = నపుంసకత్వము, భయము, నిశ్చేష్టత, పురుషార్థహీనత.
హృదయదౌర్బల్యం = ఆత్మస్థానమునందు దుర్బలత్వమును.
"ఈశ్వర స్సర్వభూతానాం హృద్దేశేఽర్జున! తిష్ఠతి" అ. 18-61.

అర్జున ఉవాచ: అర్జునుడు పలికెను:—

కథం భీష్మ మహం సంఖ్యే ద్రోణం చ మధుసూదన!,
ఇషుభిః ప్రతియోత్స్యామి పూజార్హా వరిసూదన!. 4

టీ. హే మధుసూదన = ఓ కృష్ణా!, పూజార్హా = పూజింపనర్హులైన భీష్మం =
భీష్ముని, ద్రోణం చ = ద్రోణుని, సంఖ్యే = యుద్ధమునందు, అరిసూదన = శ్రీకృష్ణా.!
ఇషుభిః = బాణములతో, కథం = ఎటులు, ప్రతియోత్స్యామి = ఎదిరించి పోర
గలను ?

తా. ఓ శ్రీ కృష్ణా ! పూజ్యులైన భీష్మద్రోణులమీదను యుద్ధమునందు నే
నెటులు బాణములను ప్రయోగింపగలను ?

గురూ నహత్వా హి మహానుభావాన్ శ్రేయో భోక్తుం భైక్ష మపీహలోకే, హత్వార్థకామాం స్తు గురూ నిహైవ భుంజీయ భోగాన్ రుధిరప్రదిగ్ధాన్. 5

టీ. మహానుభావాన్ = మహానుభావులైన, గురూన్ = గురువులను, అహత్వా =
చంపకను, ఇహ = ఈ, లోకే = లోకమునందు, భైక్ష మపి = భిక్షాన్నమైనను,
భోక్తుం = భుజించుట, శ్రేయః + హి = మంచిదిగదా!, గురూన్ = గురువులను
హత్వా + తు = చంపియన్నచో, ఇహ + ఏవ = ఈ లోకమందే, రుధిరప్రదిగ్ధాన్ =
నెత్తురుతో పూయబడిన, అర్థకామాన్ = అర్థకామపరములైన, భోగాన్ = భోగ
ములను, భుంజీయ = అనుభవింతును.

తా. ఓ శ్రీకృష్ణా! మహాసుభావులైన గురువులను జంపి నెత్తురుకూటిని తినుట కన్నను వారిని జంపకుండ బిచ్చమెత్తికొని జీవించుట మేలుగాదా!

వి. అర్థకామాఁ = కొన్ని వ్యాఖ్యానములం.దీపదము గురువులకు విశేషణవఁగ వాడబడినది. అర్థకాములైన గురువులు. గురువు లర్థకాము లైనను పూజనీయులే.

న చైత ద్విద్మః కతర న్నో గరీయో
యద్వా జయేమ యది వా నో జయేయుఃr,
యా నేవ హత్వా న జిజీవిషామ స్తేఽవస్థితాఃr ప్రముఖే ధార్తరాష్ట్రాఃr.

టీ. యాఁ = ఎవరిని, హత్వా = చంపి, న + జిజీవిషామఃr= జీవింపగోరమో, తే = ఆ, ధార్తరాష్ట్రాఃr = ధృతరాష్ట్ర సంబంధులు, ప్రముఖే = ఎదుటను, అవస్థితాఃr + ఏవ = ఉన్నారుగదా!. వయం=మేము, జయేమ + యద్వా = జయింతుమో, నఃr = మమ్మును, జయేయుఃr + యదివా = వారే గెలుతురో, ఏతత్ + చ= ఈ సంగతిగూడ, న + విద్మఃr = మే మెరుగము, నఃr = మాకు, కతరత్ = ఏది, గరీయఃr = శ్లాఘ్యమైనది. ?

తా. ఏ ధృతరాష్ట్ర సంబంధులను జంపి మేము జీవింపజాలమో వారుమనయెదుట యుద్ధమునకై నిలిచియున్నారు. కారవులను మేము గెలుతుమో, మమ్మును కారవులు గెలుతురో అదియును తెలియదు. ఈ సందర్భములందు మా కేది శ్లాఘ్యమో తెలియ కున్నది.

మధుఃr—యుద్ధమునందు ధార్తరాష్ట్రులను గెలిచి రాజ్యభోగములను బొందుట, భిక్షాటనముచేయుట ఈ రెంటిలో నేది శ్రేమమో ?

మధ్వఃr—యుద్ధముచేయుట, మానుట ఏది శ్రేయస్కరమొ.

కార్పణ్యదోషోపహతస్వభావఃr పృచ్ఛామి త్వాం ధర్మసమ్మూఢచేతాఃr,
యచ్ఛ్రేయ స్స్యా న్నిశ్చితం బ్రూహి తన్మే
శిష్యస్తేఽహం శాధి మాం త్వాం ప్రపన్నమ్. ౭

టీ. కార్పణ్యదోషోపహత స్వభావఃr, కార్పణ్య = కృపణత్వమనెడి, దోష = దోషముచేత, ఉపహత = కొట్టబడిన, స్వభావఃr = ప్రకృతిగలవాడనై, ధర్మసమ్మూఢ చేతాఃr = ధర్మనిర్ణయమునందు బుద్ధిలేనివాడనై, త్వాం = నిన్ను; పృచ్ఛామి= అడుగుచున్నాను; యత్ = ఏది, నిశ్చితం = నిర్ణయింపబడినదై, మే=నాకు, శ్రేయఃr=

శ్రేయస్సు, స్యాత్ = కాగలదో, తత్ = దానిని, బ్రూహి = చెప్పుము. అహం= నేను, తే = నీకు, శిష్యః = శిష్యుడను; త్వాం = నిన్ను, ప్రపన్నం = శరణు పొందిన, మాం = నన్ను, శాధి = శాసింపుము. (కర్తవ్యాకర్తవ్యములను తెలుపుము.)

తా. ఓ కృష్ణా ! మనో వ్యాకులతవలనను నా స్వభావము చెడినది. నాకు ధర్మము తెలియకున్నది. నా కేది శ్రేయస్కరమో చెప్పుము. నేను నీశిష్యుడను.నిన్ను శరణుపొందుచున్న నన్ను శాసింపుము.

వి. సకలజనులకును సామాన్యముగను మంచిస్థితియందుసందియములు కార్యములందు కలుగవు. విషాదస్థితియందు గలిగెడి సందియముల సిశ్లోకము తెలుపుచున్నది. యుద్ధముచేయుట మంచిదో కాదో? మంచిదైనను మేము గెలిచెదమో ఓడెదమో ? ఒకవేళ గెలిచినను ధార్తరాష్ట్రులను జంపి మేము జీవింపజాలము. ఇది కేవలము ప్రజ్ఞావాదమునకు, హృదయదౌర్బల్యమునకును ప్రమాణము.

కార్పణ్యము:—మధు:—లోభము; లోభము ధైర్యమును బోగొట్టి ఆత్మజ్ఞానమును నాశనముచేయును. రామా:— మనోదీనత్వము. అక్షరతత్త్వము నెరుంగకను నశించువాడు కృపణుడు; అజ్ఞానము; అజితేంద్రియత్వము.

స్వభావము:—పౌరుషము, ధైర్యము, ప్రకృతి.

"యో వా ఏతదక్షరం గార్గ్యవిదిత్వాఽస్మాల్లోకాత్ ప్రైతి స కృపణః"బృహదారణ్యకము. అక్షరమును తెలిసికొనక ఈలోకమునుండి పోయెడివాడు కృపణుడు. కృపణునిభావము కార్పణ్యము. ఇంతవరకును ప్రజ్ఞావాదమును జేసిన యర్జునుడు శ్రీకృష్ణుని కర్తవ్యమును తెలుపుటకును, శాసించుటకును వేడుచున్నాడు. ప్రజ్ఞావాదమును విడిచి ఆత్మార్పణము చేయనంతవరకును బ్రహ్మవిద్యాధికారము గలుగదు.

విశ్వరూపసందర్శనానంతరము "తస్మాత్ ప్రణమ్య ప్రణిధాయ కాయం," ౧౧-౪౪ శ్లోకమునం దర్జునుడు తెలిపిన భావమును దీనిని బలపరచుచున్నది. బ్రహ్మవిద్యకువలె నితరవిద్యలకును, కళలకును, వ్యవహారములకును నీ ధర్మ మనువర్తించుచున్నది. బుద్ధిని ఆత్మార్పణము (పరమేశ్వరార్పణము) చేయుటవలనను సంశయము పోయి ప్రబోధము గలుగుచున్నది. ఆత్మవ్యవసాయపరమైన యోగమునందు సమాధి, స్థితప్రజ్ఞత్వము, కర్మకౌశలము, సమత్వము గలుగుచున్నవి. కార్పణ్యము దైవప్రవృత్తి నాచ్ఛాదించుచు నాసుర ప్రవృత్తిని వ్యక్తముచేయుచున్నది. కార్పణ్యము ఆత్మ

స్వభావమును, ఆత్మధర్మమును దుర్లభము చేయుచున్నది. కృపణత్వము నిష్కామ కర్మయోగమునకు పరమశత్రువు. బుద్బుదప్రాయమైన ధనలోభమును విడువజాలని కృపణుడు సకలకర్మల ఫలపరిత్యాగమును చేయజాలడు. కార్పణ్యదోషము పోవుటకు "ఆత్మస్వరూపస్వభావములను" "ధర్మస్వరూప స్వభావములను" "కర్మస్వరూప స్వభావములను" "బ్రహ్మస్వరూప స్వభావములను" తెలిసికొనుటయే ఉత్తమమైన యోగసాధనము. ఆ పూర్ణయోగసాధనమును హృషీకేశుడు విషాదయోగపరవశుడైన గుడాకేశునకు సాంఖ్యయోగమునందలి ౧౦ వ శ్లోకముతో నారంభించి మోక్ష సన్న్యాసయోగమునందలి ౬౬ వ శ్లోకమువరకును "సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ"గల గ్రంథమునందు వివరించెను. సకలధర్మములును ధర్మాధారమైన పరమాత్మతత్త్వమునందు పూర్ణత్వమును బొందుచున్నవి. ఆ పూర్ణయోగము యొక్క స్వరూపస్వభావముల నీ గీతాశాస్త్రము శ్రీ కృష్ణార్జునుల సంవాదరూపమునను వివరించుచున్నది.

ఆత్మయోగము ఆముష్మికమైన మోక్షమునకువలెను ఐహికములైన ధర్మార్థకామములకును సాధనము.

నహి ప్రపశ్యామి మమాపనుద్యా ద్య చ్ఛోక ముచ్ఛోషణ మింద్రియాణాం, అవాప్య భూమా వసపత్న మృద్ధం రాజ్యం సురాణా మపి చాధిపత్యమ్. ౮

టీ. భూమా = భూమియందు, అసపత్నం = ఎదిరిలేని, ఋద్ధం = సమృద్ధమైన, రాజ్యం = రాజ్యమును, సురాణాం = దేవతలయొక్క, ఆధిపత్యం + చ + అపి = దేవేంద్రపదవినిన్ని, అవాప్య = పొందియును, ఇంద్రియాణాం = ఇంద్రియములను, ఉచ్ఛోషణం = పరితపింపజేయు, మమ = నాయొక్క, శోకం = శోకమును, యత్ = ఏది, అపనుద్యాత్ = పోగొట్టునో, (తత్ = దానిని) న + ప్రపశ్యామి హి = తెలిసికొనజాలకున్నానుగదా!

తా. భూలోకసామ్రాజ్యము, స్వర్గలోకాధిపత్యమును లభించినను, నన్ను దహింపజేయుచున్న శోకమును పోగొట్టెడి సాధనమును తెలిసికొనజాలకున్నాను.

సంజయ ఉవాచ: సంజయుడు పలికెను :—

ఏవ ముక్త్వా హృషీకేశం గుడాకేశ పరంతపః,
న యోత్స్య ఇతి గోవింద ముక్త్వా తూష్ణీంబభూవ హ. ౯

టీ. పరంతపః = శత్రువులను తపింపజేసెడి, గుడాకేశః = అర్జునుడు, హృషీకేశం=హృషీకేశుడైన, గోవిందం = గోవిందునిగూర్చి, ఏవం = ఇటులు, ఉక్త్వా = చెప్పి, న+యోత్స్యే = యుద్ధముచేయను, ఇతి = అని, ఉక్త్వా = చెప్పి, తూష్ణీం+బభూవ+హ = ఊరకుండెను.

తా. అర్జునుడు శ్రీకృష్ణునితో నిటులు చెప్పి యుద్ధము చేయ నని చెప్పి యూరకుండెను.

వి. ఆత్మధర్మమును తెలిసికొనగోరియు దేహాభిమానమునను తెలిసికొనజాలక ఊరకుండుట విషాదఫలము. హృషీకేశ గోవిందపదము లాత్మధర్మప్రతిపాదకముల. పరంతపుడు యుద్ధమును నిరాకరించుట విషాదప్రభావము. ప్రథమాధ్యాయాంతమునందు ౨౫-౨౯ పుటలం దీ విషయము వివరింపబడినది.

తమువాచ హృషీకేశః ప్రహసన్నివ భారత!,
సేనయోరుభయోర్మధ్యే విషీదంత మిదం వచః. ౧౦

టీ. హేభారత=ఓ ధృతరాష్ట్ర మహారాజా!, ఉభయోః=రెండైన, సేనయోః=సేనలయొక్క, మధ్యే = నడుమను, విషీదంతం = దుఃఖించుచున్న, తం = అ యర్జునునిగూర్చి, హృషీకేశః = శ్రీకృష్ణుడు, ప్రహసన్ + ఇవ = పరిహాసము చేయువానివలెను, ఇదం = ముందుచెప్పబోయెడి వాక్యమును, ఉవాచ = పలికెను.

తా. ఓ ధృతరాష్ట్ర! రెండుసైన్యములనడుమను శోకించుచున్న అర్జునుని జూచి శ్రీకృష్ణుడు పరిహాసముచేయుచున్నవానివలె నిటులు పలికెను.

ఈ శ్లోకమువఱకును అర్జునవిషాదయోగము. ఇకను భగవంతుడు బ్రహ్మవిద్యా పరమైన యోగశాస్త్రమును తనను శరణుపొందిన అర్జునునకుపదేశించి శిష్యుని సందేహమునునివృత్తిచేసి, యోగారూఢుని చేయుచున్నాడు. బుద్ధిమంతులీ గీతామృతమును గ్రోలి తరింపగలరు. అర్జునుడు మహావీరుడు, ధీరుడు, సత్యసంధుడు, ధర్మధరాయణుడు; విజయు డను సార్థకనామధేయుడు. బ్రహ్మచర్యవ్రతమును బూని తపస్సు చేసి దేవతలవలన వరములను బడసినవాడు. కురుక్షేత్రమునందు ధర్మసంగ్రామమును జేయుటకు కృతనిశ్చయుడై ఉభయసైన్యములనడుమను స్వజనులచావునకు శోకమోహపరవశుడై యుద్ధమును జేయుటకు నిరాకరించెను. అర్జునుని యుద్ధనిరాకరణ

మనకు మూలము స్వజనులహింసగాని పరమార్థమైన అహింసాధర్మము గాదు. అర్జును డీసంకుచితధర్మమును ప్రజ్ఞావాదముతో సమర్థించెను. అర్జునుడు తనప్రవర్తనమును ధర్మనామపరమైన ప్రజ్ఞావాదముతో సమర్థించి, కర్మసన్న్యాసము చేయదల పెట్టెను. అంతవరకును కర్మయోగియైన అర్జునుడు బంధువులను జూచి కర్మసన్న్యసి కాజాలడు. మహానుభావుడైన అర్జునుడు విషమావస్థయందు సంశయాత్ముడై కశ్మలమును బొందినపుడు సామాన్యులవిషయము చెప్పనవసరము లేదు. సంసారప్రవృత్తియందు "అనవసరమైన శోకమోహాములు ప్రజ్ఞావాదము" సుఖదుఃఖములకు బీజములు. అజ్ఞానసంజాతమైన శోకమోహాము లాత్మజ్ఞానమూలమునను నశించుచున్నవి. భగవద్గీతలు బ్రహ్మవిద్యాత్మకమైన ఆత్మజ్ఞానమును యోగశాస్త్రరూపమున నుపదేశించు చున్నవి. గీతాశాస్త్రమం దుద్దిష్టమైన యోగము పూర్ణయోగము. అర్జునునివలెను సకలజనులును గీతాయోగామృతమును సాధించి కర్మయోగులై "నష్టో మోహ: స్మృతి ర్లబ్ధా" అని ప్రతిజ్ఞ చేయుట స్వకర్మ స్వధర్మపరాయణమైన గీతార్థమునకు కీలకము.

శ్రీ భగవా నువాచ: శ్రీ భగవానుడు పలికెను:—

అశోచ్యా నన్వశోచ స్త్వం ప్రజ్ఞావాదాం శ్చ భాషసే,
గతాసూ నగతాసూం శ్చ నానుశోచంతి పండితాః. ౧౧

టీ. ఓ అర్జునా !, త్వం = నీవు, అశోచ్యాన్ = దుఃఖింపదగనివారినిగూర్చి, అను + అశోచః = దుఃఖించితివి. ప్రజ్ఞావాదాన్ + చ = పండితులు తెలిపెడి ధర్మప్రమాణములను, భాషసే = తెలుపుచున్నావు. గత + అసూన్ = ప్రాణములు పోయినవారినిగూర్చియును, అగత + అసూన్ + చ = ప్రాణములు పోనివారిని గూర్చియును, పండితాః = యోగులు (జ్ఞానులు), న + అనుశోచంతి = శోకింపరు.

తా. అర్జునా ! నీవు శోకింపనవసరము లేనివారినిగూర్చి శోకించుచున్నావు. నీవు నీ శోకమునకు పండితునివలె కారణములనుసయితము తెలుపుచున్నావు. కాని పండితులు బ్రతికియున్నవారినిగూర్చియు, చనిపోయినవారినిగూర్చియు శోకింపరు.

వి. అర్జునుడు ధార్తరాష్ట్రులు స్వజను లనియును, తాను వారి వాడ ననియును సంసారప్రవృత్తివలన గలిగిన స్నేహము యుద్ధమునకు భంగమును గలుగజేసినది. ఈ శోకమోహాములు విజయుని వివేకజ్ఞాన శూన్యుని జేసి స్వధర్మవిముఖుని జేసినవి. అర్జునుడు స్వధర్మమును విడిచి

సన్న్యాసమును స్వీకరించుటకునైనను నంగీకరించెను. అర్జునుని స్వధర్మ విముఖత్వమునకు మమకారాహంకారములు మూలములు గాని పర మార్థధర్మము మూలము గాదు.

ఈ రీతిని సంసారప్రవృత్తియందు ప్రాణికోటి యంతయును విషమదశ యందు స్వధర్మమును విడిచి పరధర్మము నపేక్షించును. స్వధర్మాచరణముసయితము సామాన్యముగ ఫలాపేక్షతో గూడినదై యహంకార మమకార సమన్వితమైయుం డును. ఈ స్థితి సంసారప్రవృత్తియందు సుఖదుఃఖమయ మైన పరంపరకు గారణం బగుచుండును. సర్వకర్మఫలసన్న్యాసము ద్వంద్వవిరహితమై శోకమోహములను బోగొట్టుచున్నది. సర్వకర్మఫలసన్న్యాసపూర్వకమైన ఆత్మజ్ఞానమువలనను శోక మోహములు నశించుచున్నవి. భగవంతుడు సర్వలోకానుగ్రహముకొఱకు అర్జునుని నిమిత్తమాత్రునిగను జేసి అధ్యాత్మవిద్య నుపదేశించెను.

ప్రజ్ఞావాదాన్ = బుద్ధిమంతులు పలుకుమాటలు ; పండితాః = ఆత్మజ్ఞానులు. అర్జునుడు ప్రసక్తిలేని విషయములందు స్వజనులందు కారుణ్యమును బూని స్వధర్మ మైన క్షాత్రధర్మము నధర్మముగా దలంచెను. ధర్మమును బోధించి యనుగ్రహించు టకు శ్రీ కృష్ణపరమాత్ముని శరణుచొచ్చెను. శ్రీ కృష్ణుడు ఫలరహితమైన క్షాత్ర ధర్మమును, తద్ద్వారా జ్ఞానమును, ఆత్మజ్ఞానమును అర్జునునకు బోధించి, అతని యజ్ఞా మును బాపుటకు యోగశాస్త్రము నుపదేశించెను. ఉభయసేనలమధ్యను స్వజనమోహ పరవశు డై విషాదమును బొందుచున్న యర్జునునకు శ్రీకృష్ణు డధ్యాత్మవిద్య నుపదే శించెను.

ప్రజ్ఞావాదాన్ = అర్జునుని బుద్ధికల్పితము లైనమాటలు ; జీవేశ్వర స్వభావ ములను దెలుపుమాటలు; గతాసూన్ = శరీరములు, అగతాసూన్ = జీవులు (మధ్వ).

వి. శ్రీమద్భగవద్గీతయందలి యీ శ్లోకము ప్రవృత్తియందు యోగ సాధ్యమైన ఆత్మజ్ఞానమునకు బీజము. శ్రీ శంకర రామానుజ మధ్వనీల కంఠాచార్యాదులును, ఇతరపండితులు నీశ్లోకముమీద వ్రాసినఅమూల్య వ్యాఖ్యానములను జిజ్ఞాసువులును శ్రద్ధావంతులును అగు గీతాపాఠకులు చదువుట ప్రయోజనకరము.

న త్వేవాహం జాతు నాసం న త్వం నేమే జనాధిపా,
న చైవ న భవిష్యామ స్సర్వే వయ మతః పరమ్. ౧౨

టీ. అహం = నేను, జాతు = ఒకప్పుడును, న + ఆసం = లేననునది, న + తు + ఏవ = లేనేలేదు. త్వం = నీవు, (న + ఆసీః + ఇతి = లే వనునది) న = లేదు. ఇమే=ఈ, జనాధిపాః= రాజులును, (న + ఆసన్ ఇతి = లే రనునది) న = లేదు. అతః పరం = ఇకమీదటను, వయం సర్వే = మన మందరమును, న + భవిష్యామః (ఇతి) + చ = లేకపోవుదు మనునదియును, న + ఏవ = లేనేలేదు.

తా. ఓ అర్జునా! నేనును, నీవును, ఈరాజులును ఎప్పుడును ఉండువారము కాని ఒకప్పుడును లేనివారము కాము. ఇకముందును ఉండువారమే.

వి. శం. బ్రహ్మమువలెను ఆత్మలును త్రికాలావచ్ఛిన్నములు, నిత్యములు. దేహాభిమానముచేతను భేదము లేర్పడుచున్న వి. నశించునవి అనిత్యములైన దేహములు కాని ఆత్మలు కావు. సర్వేశ్వరునివలెను జీవాత్మలును నిత్యములు. నేను, నీవు, ఈ రాజులును నిత్యమైన ఆత్మస్వరూపులము.

వి. నేను (అహం), నీవు (త్వం), వీరు (ఇమే), మనము (వయం) అందరు (సర్వే) వెనుక నున్నవారము, ముందుండువారము, నిత్యులము. క్షేత్రములు వేరైనను నశించినను ఆత్మ భిన్నావస్థలందును భిన్నక్షేత్రములందును ఏకమును, అద్వితీయమును నిత్యమును. ఈ తత్త్వజ్ఞానము గీతయందు కర్మయోగమూలమున నుపదేశింపబడినది.

దేహినోఽస్మిన్ యథా దేహే కౌమారం యౌవనం జరా,
తథా దేహాంతరప్రాప్తి ర్ధీర స్తత్ర న ముహ్యతి. ౧3

టీ. దేహినః = జీవునకు, అస్మిన్ = ఈ, దేహే = దేహమునందు, కౌమారం = బాల్యమును, యౌవనం = యౌవనమును, జరా = ముదిమియును, యథా = ఏవిధముగా వచ్చునో, తథా = ఆరీతినే, దేహాంతరప్రాప్తిః = దేహాంతరము కలుగుటయును (కలుగుచున్నది). తత్ర = ఆ విషయమునందు, ధీరః = జ్ఞాని (ఆత్మానాత్మ) వివేకము గలవాడు, న + ముహ్యతి = మోహము నొందడు.

తా. దేహికి ఈ దేహమునందు బాల్యము, యౌవనము, ముసలితనము గలుగుచున్న విధమునసే దేహాంతరమును స్వతస్సిద్ధముగ గలుగుచున్నది. జీవుడు తన శరీరమును విడిచి వేరొకశరీరమును బొందుచున్నాడని తెలిసినజ్ఞాని మోహావిష్టుడై శోకింపడు.

ఆత్మ నిత్యమైన దగుటవలన నశింపదు. కౌమార యౌవన వార్ధక్యములవలెనే దేహాంతరప్రాప్తియును ధీరునకు మోహమును గలుగజేయజాలదు.

మాత్రాస్పర్శాస్తు కౌంతేయ! శీతోష్ణ సుఖ దుఃఖదాః,
ఆగమాపాయినోఽనిత్యా స్తాం స్తితిక్షస్వ భారత! ౧౪

టీ. కౌంతేయ=ఓ అర్జునా!, మాత్రాస్పర్శాః+తు, మాత్ర = పంచతన్మాత్రల వలనబుట్టిన శ్రోత్రాదీంద్రియములయొక్క, స్పర్శాస్తు = శబ్దాదివిషయసంయోగములన్ననో, శీతోష్ణ సుఖ దుఃఖదాః = చలి తాపము మొదలగు సుఖదుఃఖములను గలుగ జేయునవియును, ఆగమాపాయినః = సంయోగ వియోగములు గలిగినవియూ, అనిత్యాః = అస్థిరము లైనవియును (అయియున్నవి). హే భారత = ఓ అర్జునా!, తాన్ = ఆ శీతోష్ణాదులను, తితీక్షస్వ = ఓర్చుకొనుము.

తా. శరీర మున్నంతకాలమును ఇంద్రియములకు విషయముల సంబంధము కలుగుచునే యుండును. ఆ సంబంధము లొకప్పుడు చలిని, ఒకప్పుడు వేడిని, అటులే సుఖదుఃఖములను గలుగజేయు చుండును. ఇవి అనిత్యములు, వచ్చి పోవు చుండును. కావున నీవు వానిని సహింపుము.

వి. పంచభూతములయొక్క సూక్ష్మావస్థలు తన్మాత్రలు; మాత్ర లనగా నింద్రియములు. ఇంద్రియములకు విషయములతో సంబంధము లును, వాని విషయములును మాత్రాస్పర్శలు. రామా: శబ్దస్పర్శరూపరస గంధములనెడి విషయములును, విషయముల కాశ్రయమైలైన పంచ భూతములును తన్మాత్రలచే గలుగుటవలనను మాత్రలనబడును. మాత్ర లకు పంచేంద్రియములతోడి సంబంధములు మాత్రాస్పర్శములు. రామా: మాత్ర లనగా విషయములు; విషయములతోడి సంబంధములు మాత్రా స్పర్శములు. ఇంద్రియములు విషయములందు ప్రవర్తించునపుడు విషయభేదమువలనను సుఖదుఃఖములు కలుగుచుండును. అనిత్యము లైన సుఖదుఃఖములు దేహమునకుగాని నిత్యమైన ఆత్మకుగావు. వాని నన్నిటిని తటస్థుడవై యోర్చుకొనవలయును.

ఇష్టానిష్టరూప మైన యభిమానము సుఖదుఃఖములకు మూలము. విషయేం ద్రియ సంయోగమువలనను గలిగెడి యీ సుఖదుఃఖము లనిత్యములును వచ్చి పోయె

డివియునై యున్నవి. మరియును సమాధియందును నిద్రావస్థయందును లేకున్నవి. ఆత్మజ్ఞానముచే దేహభ్రాంతి పోయి సుఖదుఃఖములను సహించుట సాధ్యమగుచున్నది.

యం హి న వ్యథయం త్యేతే పురుషం పురుషర్షభ!,
సమదుఃఖసుఖం ధీరం సోఽమృతత్వాయ కల్పతే. ౧౫

టీ. హేపురుషర్షభ = ఓ పురుషశ్రేష్ఠా!, ఏతే = ఈ మాత్రాస్పర్శములు, సమదుఃఖసుఖం = సుఖదుఃఖములందు సమబుద్ధి గలిగిన, ధీరం = ధీరుడైన, యం + పురుషం = ఏ పురుషుని, నవ్యథయంతి = బాధింపవో, సః + హి = ఆ పురుషుడు గదా, అమృతత్వాయ = మోక్షముకొఱకు, కల్పతే = అర్హుడగుచున్నాడు.

తా. ఓ యర్జునా! ఏ పురుషు డీమాత్రాస్పర్శలవలన బాధింపబడక సుఖ దుఃఖములను సమబుద్ధితో ననుభవించునో ఆ ధీరుడు మోక్షార్హుడు.

సుఖదుఃఖములను సమముగ జూచెడివాడు మృత్యువును జయించి, ఆత్మ స్వరూపమును బొందును.

నాఽసతో విద్యతే భావో నాఽభావో విద్యతే సతః,
ఉభయో రపి దృష్టోఽంత స్త్వనయో స్తత్త్వదర్శిభిః. ౧౬

టీ. అసతః = అసత్యమైనదానికి, భావః = ఉండుట, న విద్యతే = లేదు. సతః = సత్యమైనదానికి, అభావః = లేకపోవుట, న విద్యతే = లేదు. అనయోః = ఈ, ఉభయోః + అపి = రెంటియొక్కయును, అంతః + తు = నిశ్చయము, తత్త్వదర్శిభిః = బ్రహ్మజ్ఞులచేతను, దృష్టః = చూడబడినది.

తా. లేనిదానికి ఉనికి లేదు; ఉన్నదానికి లేకుండుట లేదు. సదసత్తుల యొక్క పరమార్థము బ్రహ్మజ్ఞులచేత తెలుసుకొనబడినది.

శం : పదవిభాగము:–న, అసతః, విద్యతే, భావః, న, అభావః, విద్యతే, సతః.

అసత్తైన ఈ దేహమునకు లేకుండుట గలదు గాని ఉండుట గలుగదు. సత్తైనయాత్మకు ఉండుట గలదుగాని లేకుండుట గలుగదు. కార్యకారణములు లేని ఆత్మ నిత్యము. కారణసహితములైన శీతోష్ణాదులు కల్పితములు కావున లేనివి. తత్త్వజ్ఞులు = ఆత్మానాత్మవివేకులు.

మధు:—దేహ మసత్తు, ఆత్మ సత్తు. సదసత్తు లను ఆత్మానాత్మల యాథార్థ్యము (భావాభావములు) తత్త్వదర్శులకే తెలియును. తత్త్వదర్శులు అనగా బ్రహ్మవిద్యా పంపన్నులు.

రామానుజుల పదవిభాగము శంకరునివలెనే దేహములు అనిత్యములు, చైతన్య రహితములు, ఆత్మ నిత్యము, చిన్మయము, ఆత్మదేహములనిత్యానిత్యవివేకము తత్త్వ జ్ఞులకే తెలియును.

మధ్వ. పదవిభాగము-న, అసతః, విద్యతే, అభావః, అసతః, అభావః, న విద్యతే = కారణంబునకును లేమి లేదు, సత్తునకును లేమి లేదు; ప్రకృతియును ఆత్మవలెనే నశించునది కాదు. జీవుడును, ప్రకృతియును నిత్యములు (ద్వైతము).

తత్త్వదర్శిభిః :—బ్రహ్మవిదులు, ఆత్మజ్ఞులు, యోగీశ్వరులు.

అవినాశి తు తద్విద్ధి యేన సర్వ మిదం తతమ్,
వినాశ మవ్యయ స్యాస్య న కశ్చిత్ కర్తు మర్హతి. ౧౭

టీ. యేన = ఏపదార్థముచేతను, ఇదం = ఈ, సర్వం = సర్వమును, తతం = వ్యాప్తమైనదో, తత్ + తు = ఆపదార్థ మన్నచో, అవినాశి = నాశనరహితమైన దానినిగ, విద్ధి = తెలిసికొనుము. కశ్చిత్ = ఎవడును, అవ్యయస్య = నశింపని, అస్య = ఈ సత్పదార్థమునకు, వినాశం = నాశమును, కర్తుం = చేయుటకు, న + అర్హతి = తగడు.

తా. ఈ సర్వమును దేనిచేతను వ్యాపింపబడియున్నదో ఆ పదార్థము నాశనము లేనిదిగ తెలిసికొనుము. ఈ అవ్యయపదార్థమును ఎవరును నాశనము చేయ జాలరు.

శం: దేనిచేత నీ సమస్తప్రపంచమును వ్యాపింపజేయబడినదో అట్టి బ్రహ్మమునకు (ఆత్మకు) నాశనము లేదు. నాశనము లేని బ్రహ్మమునకు నాశనమును కలిగించుట ఎవరికిని శక్యముగాదు. (ఈ శ్లోకము బ్రహ్మతత్త్వమును తెలుపుచున్నది.)

రా: అచేతనములైన దేహము లన్నియును చేతనములైన ఆత్మలచే వ్యాప్తములై యున్నవి. అందువలనను వీనికి నాశనమును గలుగజేయుట ఎవరికిని సాధ్యము గాదు. (ఇది ఆత్మతత్త్వమును దెలుపుచున్నది.)

మధ్వ: వేదాకాశాదులుకూడ జీవము, ప్రకృతి, బ్రహ్మములవలెనే నిత్యములు. ఆత్మకు శాపాదులచేతను నాశనము లేదు.

వి. ఆత్మతత్త్వము:—విశ్వమంతయును నాశనములేని బ్రహ్మముచే వ్యాప్తమైయున్నవిధమునను, దేహమంతయుతు అవ్యయమైన ఆత్మ పదార్థముచేత వ్యాప్తమైయున్నది. అవ్యయమైన యాత్మకు నాశనమెవరును చేయుదగరు.

అంతవంత ఇమే దేహా నిత్యస్యోక్తా శ్శరీరిణః,
అనాశినోఽప్రమేయస్య తస్మా ద్యుధ్యస్వ భారత! ౧౮

టీ. నిత్యస్య = ఎల్లప్పుడు నేకరూపమైనట్టియు, అనాశినః = నాశనము లేనట్టియు, అప్రమేయస్య = ప్రత్యక్షాదిప్రమాణముల కగోచరమైనట్టియు, శరీరిణః = ఆత్మయొక్క, ఇమే = ఈ, దేహాః = శరీరములు, అంతవంతః = నాశము కలవని, ఉక్తాః = (తత్త్వజ్ఞులచే) చెప్పబడినవి. తస్మాత్ = ఆకారణమువలన, హే భారత = ఓ యర్జునా!, యుధ్యస్వ = యుద్ధము చేయుము.

తా. ఓ అర్జునా! దేహి (ఆత్మ) నిత్యుడు, నాశరహితుడు, అప్రమేయుడు. దేహములు నశించుచున్నవి. అందువలన మోహమును విడిచి యుద్ధము చేయుము.

మధు: అద్దమునందు ప్రతిబింబమువలెను ఈశ్వరుడుపాధులద్వారా జీవరూపమున గోచరించుచున్నాడు. అద్దము లేనపు డసలు బింబము నశింపనటు లుపాధులు నశించినను ఆత్మకు నాశనము గలుగదు.

య ఏనం వేత్తి హంతారం య శ్చైనం మన్యతే హతమ్,
ఉభౌ తౌ న విజానీతో నాయం హంతి న హన్యతే. ౧౯

టీ. యః = ఏపురుషుడు, ఏనం = ఈయాత్మను, హంతారం = చంపుదానిని గాను, వేత్తి = తెలుసుకొనునో, యః+చ = మఱి ఎవ్వడు, ఏనం=ఈ యాత్మను, హతం = చంపబడినదానినిగాను, మన్యతే = తలంచునో, తౌ = ఆ, ఉభౌ = ఇద్దఱును, న+విజానీతః = తెలిసినవారు కారు. అయం = ఈ యాత్మ, న హంతి = చంపదు, న హన్యతే = చంపబడదు.

తా. ఎవరీయాత్మను చంపుదానినిగాని చంపబడినదానినిగాని తలంచుచున్నారో అట్టి వారజ్ఞానులు. ఆత్మ చంపునదియును కాదు, చంపబడునదియునుకాదు.

అవ: నిత్యమయిన ఆత్మకు జననమరణాదులు లే వని చెప్పబడుచున్నది:—

నజాయతే మ్రియతే వాకదాచి న్నాయంభూత్వా భవితావానభూయః,
అజో నిత్య శ్శాశ్వతోఽయం పురాణోనహన్యతే హన్యమానే శరీరే.

టీ. అయం = ఇట్టియాత్మ, కదాచిత్ = ఎప్పుడును, న+జాయతే = పుట్టదు, న+మ్రియతే వా = మృతినొందదు, న+భూత్వా = ఉండకయు, భూయః = మరల, భవితా+న = కలుగునదియును కాదు; అయం = ఈ యాత్మ, అజః = పుట్టుకలేనిది, నిత్యః = నాశనములేనిది, శాశ్వతః = స్థిరమైనది, పురాణః = అనాది యైనది; శరీరే = దేహము, హన్యమానే (సతి) = చంపబడుచుండగాను, న+హన్యతే = చంపబడదు.

తా. ఆత్మకు చావుపుట్టుకలు లేవు; ఉండి యుండకపోవుటయును లేదు; తల్లి గర్భమునుండి దేహమువలె పుట్టునదియును ప్రాణములు పోవునపుడు నశించునదియును గాదు. కావున ఆత్మ జననము లేనిది, నిత్యమైనది, అనాదియైనది. జననమరణములు లేనట్టియాత్మ జననమరణములకు లోనగు శరీరమువలె నశింపదు.

వి. (శం. రా.) పురాణః = పురా అపి నవ ఏవ = పూర్వమును నవీనుడే. మధ్వ: పురం+అణతి = నవద్వారమును (దేహమును) పొందుచున్నాడు.

1. జాయతే, 2. అస్తి, 3. వర్ధతే, 4. విపరిణమతే, 5. అపక్షీయతే, 6. నశ్యతి అనెడి షడ్వికారములును దేహమునకు గలవుకాని ఆత్మకు లేవు.

వేదాఽవినాశినం నిత్యం య ఏన మజ మవ్యయమ్,
కథం స పురుషః పార్థ! కం ఘాతయతి హంతి కమ్? ౨౧

టీ. హే పార్థ = ఓ అర్జునా!, యః = ఎవడు, ఏనం = ఈ యాత్మను, నిత్యం = వికారములేనిదానినిగను, అవినాశినం = నాశనములేనిదానినిగను, అజం = పుట్టుక లేనిదానినిగను, అవ్యయం = క్షయము లేనిదానినిగను, వేద = తెలిసికొనుచున్నాడో, సః = ఆ, పురుషః = పురుషుడు, కం = ఎవనిని, కథం = ఎటులు, ఘాతయతి = చంపించును? కం = ఎవనిని, హంతి = చంపును?

తా. ఎవ డీ నాశనములేని నిత్యమైన పుట్టుకలేని అవ్యయమైన ఆత్మను తెలిసి కొనునో ఆపురుషు డెవరి నెటులు చంపించును, ఎటులు చంపును?

వాసాంసి జీర్ణాని యథా విహాయ నవాని గృహ్ణాతి నరోఽపరాణి,
తథా శరీరాణి విహాయ జీర్ణా న్యన్యాని సంయాతి నవాని దేహీ. ౨౨

టీ. యథా = ఏప్రకారము, నరః = మనుష్యుడు, జీర్ణాని = చినిగిన, వాసాంసి = బట్టలను, విహాయ = విడిచి, అపరాణి = ఇతరములైన, నవాని = క్రొత్తవైన, వస్త్రాణి = బట్టలను, గృహ్ణాతి = ధరించుచున్నాడో, తథా = ఆప్రకారము, దేహీ = ఆత్మ, జీర్ణాని = శిథిలములైన, శరీరాణి = దేహములను, విహాయ = విడిచి, నవాని, = క్రొత్తవైన, అన్యాని = ఇతరములైన, (శరీరాణి = శరీరములను) సంయాతి = పొందుచున్నాడు.

తా. మనుజులు చినిగిన బట్టలను విడిచి అన్యములయిన క్రొత్తబట్టలను ధరించు విధమునసే ఆత్మయును ప్రాతశరీరములను విడిచి ఇతరములైన క్రొత్తశరీరములను ధరించుచున్నది. వికారములు దేహమునకుగాని ఆత్మకు గలుగవు.

రా: ధర్మయుద్ధమునందు మానుషశరీరములను విడిచినవారికి దివ్యశరీరములు గలుగును. స్వర్గమును బొందెడివారివిషయమై సంతసింపవలయును గాని దుఃఖింప నవసరము లేదు.

మధ్వ: యుద్ధమునందు మృతినొందెడివారలకు దివ్యదేహములు లభించును. కావున దుఃఖింపవలసిన పని లేదు.

నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావకః,
న చైనం క్లేదయం త్యాపో న శోషయతి మారుతః ౨౩
అచ్ఛేద్యోఽయ మదాహ్యోఽయ మక్లేద్యోఽశోష్య ఏవ చ,
నిత్య స్సర్వగతస్థా ణు రచలోఽయం సనాతనః. ౨౪
అవ్యక్తోఽయ మచింత్యోఽయ మవికార్యోఽయ ముచ్యతే,
తస్మా దేవం విదిత్వైనం నానుశోచితు మర్హసి. ౨౫

టీ. ఏనం = ఈ యాత్మను, శస్త్రాణి = ఆయుధములు, న+ఛిందంతి = ; నఱుకవు; ఏనం = ఈ యాత్మను, పావకః = అగ్ని, న+దహతి = కాల్పదు, ఏనం = ఈ యాత్మను, ఆపః = నీళ్లు, న+క్లేదయంతి = తడుపవు, మారుతః = గాలి, న+శోషయతి = శోషింపజేయదు (ఎండింపజేయదు) అయం = ఈ ఆత్మ,

అచ్ఛేద్యః = ఛేదింపరానిది, అయం = ఈ యాత్మ, అదాహ్యః = తగులపెట్టరానిది, అక్లేద్యః = తడుపరానిది, అశోష్యః + ఏవ + చ = శోషింపజేయరానిదియును; అయం = ఇది, నిత్యః = మార్పులేనిది, సర్వగతః = అంతటను వ్యాపించినది, స్థాణుః = స్థిరమైనది, అచలః = చలనములేనిది, సనాతనః = ఆదిలేనిది, అయం = ఇది, అవ్యక్తః = గోచరముకానిది. అయం = ఇది, అచింత్యః = మనస్సుచే ఊహింపరానిది. అయం = ఇది, అవికార్యః = వికారము లేనిది, (ఇతి = అని,) ఉచ్యతే = చెప్పబడుచున్నది. తస్మాత్ = అందువలన, ఏనం = ఈ యాత్మను, ఏవం = ఈ రీతిగాను, విదిత్వా = తెలిసికొని, అనుశోచితుం = శోకించుటకు, న + అర్హసి = తగవు.

తా. ఈ యాత్మను శస్త్రములు ఛేదింపజాలవు; నిప్పు కాల్చజాలదు; నీరు తడుపజాలదు; గాలి ఎండింపజాలదు. ఈ ఆత్మను ఛేదించుటకును, కాల్చుటకును, తడుపుటకును, ఎండించుటకును వీలు లేదు. ఇది సర్వవ్యాపకము, నాశనము లేనిది, మఱియును స్థిరమైనది, చలనములేనిది, అనాది యైనది. ఈ ఆత్మ ఇంద్రియములకగపడనిది, మనస్సుచేత నూహింపబడనిది, వికారములులేనిది. తత్త్వజ్ఞులచేత నీవిధముగ నిరూపింపబడిన ఆత్మజ్ఞానమును బడసి నీవు దుఃఖింపదగవు.

అవ: ఆత్మకు జననమరణము లున్నను దుఃఖింప బని లేదు.

అథ చైనం నిత్యజాతం నిత్యం వా మన్యసే మృతమ్,
తథాపి త్వం మహాబాహో! నైవం శోచితు మర్హసి. 26

టీ. హే మహాబాహో = ఓ అర్జునా!, త్వం = నీవు, ఏనం = ఈయాత్మను, నిత్యజాతం = నిత్యమును పుట్టుచున్నదానినిగను, నిత్యం = నిత్యమును, మృతం + వా = నశించుచున్నదానినిగను, అథ + మన్యసే + చ = తలంచెదవేని, తథాపి = అట్లయినను, ఏవం = ఈ రీతిని, శోచితుం = శోకించుటకు, న + అర్హసి = తగవు.

తా. అట్లుగాక, ఈ యాత్మకే చావుపుట్టుకలు కలుగుచున్నవని నీవు తలంచినను గూడ నో అర్జునా! నీకు దుఃఖింపవలసినపని లేదు.

రామా: ఆత్మపుట్టుచు నశించుచునుండు శరీర మని తలంచినను నీకు దుఃఖింప బని లేదు.

మధ్వ: నిత్యుడైన ఆత్మకు దేహసంయోగ వియోగరూపములగు జనన మరణములు మోక్షమువరకును నియతము లని తలంచినను ఆత్మవిషయమై నీకు దుఃఖింప ప్రసక్తి లేదు.

జాతస్య హి ధ్రువో మృత్యు ర్ధ్రువం జన్మ మృతస్య చ,
తస్మా దపరిహార్యేఽర్థే న త్వం శోచితు మర్హసి. ౨౭

టీ. జాతస్య = పుట్టినవానికి, మృత్యుః = చావు, ధ్రువః హి = నిశ్చయము గదా!, మృతస్య = చచ్చినవానికి, జన్మ చ = పుట్టుకయును, ధ్రువం = నిశ్చయము. తస్మాత్ = అందువలన, అపరిహార్యే = తప్పించుకొనరాని, అర్థే = విషయమునందు, త్వం = నీవు, శోచితుం = దుఃఖించుటకు, న + అర్హసి = తగవు.

తా. పుట్టినవానికి చావు తప్పదు. చచ్చినవానికి పుట్టుకయును తప్పదు. అట్టి అనివార్యమైన విషయమునందు నీకు శోకించుట తగదు.

జాతస్య = పుట్టినదానికి (ఆత్మకు) అని, శంకరానందుడు, పుట్టినదానికి (దేహమునకు) అని, రామానుజులు.

అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని భారత!,
అవ్యక్తనిధనా న్యేవ తత్ర కా పరిదేవనా? ౨౮

టీ. హే భారత = ఓ అర్జునా!, భూతాని = ప్రాణులు, అవ్యక్తాదీని = మొదటను కనబడనివియు, వ్యక్తమధ్యాని = మధ్యకనబడునవియును, అవ్యక్తనిధనాని + ఏవ = తెలియనియంతము గలవియు నైయున్నవి. తత్ర = అట్టివిషయమునందు, పరిదేవనా = శోకము, కా = ఏల?

తా. ఓ అర్జునా! ప్రాణులవిషయమై పుట్టుకకు పూర్వమెట్టిదో తెలియదు; మరణానంతర మేమగునో తెలియదు; మధ్యనుమాత్రము కొంత తెలియుచున్నది. అందువిషయమై శోకింప నేల?

ఆశ్చర్యవ త్పశ్యతి కశ్చిదేన మాశ్చర్యవ ద్వదతి తథైవ చాన్యః,
ఆశ్చర్యవ చ్చైన మన్యః శృణోతి శ్రుత్వాఽప్యేనం వేద నచైవకశ్చిత్.

టీ. కశ్చిత్ = ఒకానొకడు, ఏనం = ఈ యాత్మను, ఆశ్చర్యవత్ = అద్భుతమైనదానివలెను, పశ్యతి = చూచుచున్నాడు. తథైవ = అటులే, అన్యశ్చ = మఱి

యొకడు, ఏనం = ఈ యాత్మను, ఆశ్చర్యవత్ = అద్భుతమైనదానివలెను, వదతి = చెప్పుచున్నాడు; అన్యః = వేరొకడు, ఏనం = ఈ యాత్మను, ఆశ్చర్యవత్ = అద్భుతమైన దానివలెను, శృణోతి = వినుచున్నాడు. శ్రుత్వా+చ = విని చూచి పల్కియును, కశ్చిదపి = ఎవ్వడును, ఏనం = ఈ యాత్మను, న వేద+ఏవ = తెలిసి కొననేలేడు.

తా. ఈ యాత్మను ఒకొనొకడు ఆశ్చర్యవిషయమువలెను జూచును. వేరొకడు ఆశ్చర్యవిషయమువలెను మాటలాడును. మరొకడు ఆశ్చర్యవిషయమువలెను వినును. ఆట్లు చూచియు, చెప్పియు, వినియును ఆత్మతత్త్వము నెవ్వడును తెలిసికొనలేడు.

ఆశ్చర్యవత్:— ఆశ్చర్యమువలె (శం); ఆశ్చర్యవంతుడు (మధ్వ).

మధ్వ:— ఆత్మతత్త్వమును తెలిసినవా డాశ్చర్యరూపుడు. ఈశ్వరప్రతిబింబమైన యాత్మను తెలిసికొనుట దుర్లభమైనపు డీశ్వరమహత్త్వమును గురించి చెప్పవలసినదే లేదు.

దేహీ నిత్య మవధ్యోఽయం దేహే సర్వస్య భారత!,
తస్మా త్సర్వాణి భూతాని న త్వం శోచితు మర్హసి. 30

టీ. హే భారత = ఓ అర్జునా!, సర్వస్య = సమస్తప్రాణుల యొక్కయు, దేహే = దేహమునందు (ఉన్న), అయం = ఈ, దేహీ = ఆత్మ, నిత్యం = ఎల్లప్పుడును, అవధ్యః = చంపబడనిది. తస్మాత్ = అందువలన, సర్వాణి = సమస్తమైన, భూతాని = ప్రాణులనిమిత్తము, త్వం = నీవు, శోచితుం = శోకించుటకు, న+అర్హసి = తగవు.

తా. ఓ అర్జునా! సమస్తప్రాణులయందు నున్న ఆత్మ ఎప్పుడును చంపబడదు, కాబట్టి ప్రాణులచావువిషయమై నీకు శోకింపజనదు.

స్వధర్మ మపి చావేక్ష్య న వికంపితు మర్హసి,
ధర్మ్యాద్ధి యుద్ధా చ్ఛ్రేయోఽన్యత్ క్షత్రియస్య న విద్యతే. 31

టీ. స్వధర్మమపి = నీ క్షత్రియధర్మము నైనను, అవేక్ష్య+చ = చూచియును, వికంపితుం = చలించుటకు, నార్హసి = తగవు. క్షత్రియస్య = క్షత్రియునకు, ధర్మ్యాత్ = ధర్మయుతమైన, యుద్ధాత్ = యుద్ధముకంటె, అన్యత్ = ఇతరమైనది, శ్రేయః = మేలుగూర్చునది, న+విద్యతే+హి = లేదుగదా!

తా. నీకు నీ క్షత్రియధర్మమునుబట్టియైనను యుద్ధమువిషయమున నింతగా సందేహించుట తగదు. క్షత్రియునకు ధర్మ్యమైన యుద్ధమునకన్నను శ్రేయస్కరమైన అన్యవిషయము లేదుగదా!

యదృచ్ఛయా చోపపన్నం స్వర్గద్వార మపావృతమ్,
సుఖినస్తి క్షత్రియాస్తి పార్థ! లభంతే యుద్ధ మీదృశమ్. 32

టీ. పార్థ = ఓ యర్జునా!, యదృచ్ఛయా = అప్రయత్నముగ, ఉపపన్నం = ప్రాప్తమైనదియును, అపావృతం = తెఱవబడిన, స్వర్గద్వారం = స్వర్గద్వారముగలదియును, ఈదృశం + చ = ఇటువంటిదియునైన, యుద్ధం = యుద్ధమును, సుఖినః = సుఖవంతులైన, క్షత్రియాః = క్షత్రియులు, లభంతే = పొందుచున్నారు (ఏ క్షత్రియులు పొందుదురో వారు సుఖవంతులు).

తా. అప్రయత్నముగ స్వర్గము లభించెడి యిట్టియుద్ధము అసామాన్యపుణ్యాత్ములైన క్షత్రియులకే ఇట్టి యుద్ధము లభించుచున్నది.

అథ చేత్త్వ మిమం ధర్మ్యం సంగ్రామం న కరిష్యసి,
తతస్స్వధర్మం కీర్తించ హిత్వా పాప మవాప్స్యసి. 33

టీ. అథ = ధర్మాధర్మముల నెటిగియును, త్వం = నీవు, ధర్మ్యం = ధర్మవిహితమైన, ఇమం = ఈ, సంగ్రామం = యుద్ధమును, న + కరిష్యసి చేత్ = చేయవేని, తతః = అందువలనను, స్వధర్మం = స్వధర్మమును, కీర్తించ = యశస్సును, హిత్వా = పోగొట్టుకొని, పాపం = పాపమును, అవాప్స్యసి = పొందగలవు.

తా. ఇకను నీవు నీధర్మమునుసరించి చేయవలసిన యుద్ధమును మానితివేని విహితధర్మమును విడిచినవాడ వగుదువు. మఱియును నీవు నీకీర్తిని బోగొట్టుకొనియెదవు; పాపమునుగూడ బొందుదువు.

అకీర్తిం చాపి భూతాని కథయిష్యంతి తేఽవ్యయామ్,
సంభావితస్య చాకీర్తి ర్మరణా దతిరిచ్యతే. 34

టీ. అపిచ = మఱియును, భూతాని = లోకులు, తే = నీయొక్క, అవ్యయాం = శాశ్వతమగు, అపకీర్తిం = అపకీర్తిని, కథయిష్యంతి = చెప్పుకొనగలరు. సంభావితస్య = గౌరవింపబడినవానికి, అపకీర్తిః = అపకీర్తి, మరణాత్ + చ = చావుకంటెను, అతిరిచ్యతే = దుర్భర మగుచున్నది.

తా. లోకులు నీ యపకీర్తిని శాశ్వతముగను చెప్పుకొనగలరు. గౌరవముగ బ్రతికినవానికి అపకీర్తికన్నను చావే మేలు.

భయా ద్రణా దుపరతం మంస్యంతే త్వాం మహారథాః,
యేషాం చ త్వం బహుమతో భూత్వా యాస్యసి లాఘవమ్. 35

టీ. యేషాం = ఎవరికి, త్వం = నీవు, బహుమతః = మాన్యుడవు, భూత్వా = అయ్యిను, లాఘవం = చులకదనమును, యాస్యసి + చ = పొందగలవో, (తే = ఆ,) మహారథాః = మహారథులు, త్వాం = నిన్ను, భయాత్ = భయమువలనను, రణాత్ = యుద్ధమునుండి, ఉపరతమ్ = మరలినవానినిగను, మంస్యంతే = తలంతురు.

తా. ఇంతవరకును నిన్ను విశేషముగ గౌరవించిన మహారథులకు నీవు చులకనగుదువు. నీవు భయమువలన యుద్ధమును మానినటులు వారు తలంతురు.

అవాచ్యవాదాం శ్చ బహూ న్వదిష్యంతి తవాహితాః,
నిందంత స్తవ సామర్థ్యం తతో దుఃఖితరం ను కిమ్ ? 36

టీ. తవ = నీయొక్క, అహితాః = శత్రువులు, తవ = నీయొక్క, సామర్థ్యం = సామర్థ్యమును, నిందంతః = నిందించుచు, బహూన్ = అనేకములైన, అవాచ్యవాదాన్ + చ = అనరానిమాటలనుగూడ, వదిష్యంతి = చెప్పగలరు. తతః = అంతకంటెను, దుఃఖితరం = మించిన దుఃఖమును గలుగజేయునది, కిం + ను = ఏమి యున్నది?

తా. నీ శత్రువులు నీసామర్థ్యమును నిందించుచు నిన్ను గుఱించి ఎన్నో అనరానిమాటల నాడుదురు. దానికి మించిన దుఃఖ మేమి గలదు?

హతో వా ప్రాప్స్యసి స్వర్గం జిత్వా వా భోక్ష్యసే మహీమ్,
తస్మా దుత్తిష్ఠ కౌంతేయ ! యుద్ధాయ కృతనిశ్చయః. 37

టీ. హే కౌంతేయ=ఓ అర్జునా !, హతోవా = (యుద్ధమునందు) చంపబడినవాడవైతివేని, స్వర్గం = స్వర్గమును, ప్రాప్స్యసి = పొందగలవు; జిత్వావా = గెలిచితివేని, మహీం = రాజ్యభోగమును, భోక్ష్యసే = అనుభవింపగలవు.

తస్మాత్ = ఆ కారణమువలనను, కృతనిశ్చయః = దృఢసంకల్పము గలవాడవై, యుద్ధాయ = యుద్ధముకొఱకు, ఉత్తిష్ఠ = లెమ్ము.

తా. ఓ అర్జునా! నీవు యుద్ధమునందు చనిపోయెదవేని స్వర్గమును, గెలుపొందెదవేని రాజ్యభోగమును పొందగలవు. అందువలనను లెమ్ము, యుద్ధమునకు పూనుకొనుము.

సుఖదుఃఖే సమే కృత్వా లాభాలాభౌ జయాజయౌ,
తతో యుద్ధాయ యుజ్యస్వ నైవం పాపమవాప్స్యసి. 3౮

టీ. సుఖదుఃఖే = సుఖదుఃఖములను, సమే = సమానములుగాను, కృత్వా = తలంచి, లాభాలాభౌ = లాభనష్టములను, జయాజయౌ = జయాపజయములను, సమా = సమములుగాను, కృత్వా = తలంచి, తతః = పిమ్మటను, యుద్ధాయ = యుద్ధముకొఱకు, యుజ్యస్వ = తలపడుము. ఏవం (చేత్) = ఇటులు సమబుద్ధితో యుద్ధముచేసితివేని, పాపం = పాపమును, న+ఆవాప్స్యసి = పొందవు.

తా. సుఖదుఃఖములందును, లాభనష్టములందును, జయాపజయములయందును సమబుద్ధిగలిగి యుద్ధము సలుపుము. అటులు చేయుటవలన నీకు పాపము రాదు.

రెండవ అధ్యాయములోని ౧౨ వ శ్లోకమునుండి 3౦ వ శ్లోకమువరకును ఆత్మతత్త్వాత్మకమైన సాంఖ్యయోగము తెలుపబడినది. 3౧ నుండి 3౮ శ్లోకములవరకును లౌకికన్యాయము తెలుపబడినది. 3౮, ౪౧ వ శ్లోకములందు గీతాశాస్త్రమునకు శక్తియైన నిష్కామకర్మయోగసారము తెలుపబడినది. ఇయ్యాది గీతాశాస్త్రమునకు హృదయమైన ఆత్మయోగసారము. ౧౮ వ అధ్యాయము ౬౬ వ శ్లోకమునందుగల పరమార్థమే దీనియందును గలదు.

ఏషా తేఽభిహితా సాంఖ్యే బుద్ధిర్యోగే త్విమాం శృణు,
బుద్ధ్యా యుక్తో యయా పార్థ! కర్మబంధం ప్రహాస్యసి. 3౯

టీ. పార్థ = ఓ అర్జునా!, సాంఖ్యే = సాంఖ్యమునందు గల (ఆత్మతత్త్వవిచారణవిషయమై), ఏషా = ఇంతవఱకు చెప్పిన, బుద్ధిః = వివేకము, తే = నీకొఱకు, అభిహితా = చెప్పబడినది. యోగే తు = ఇక యోగశాస్త్రమునందయిన, యయా = ఎట్టి, బుద్ధ్యా = బుద్ధిచేత, యుక్తః = కూడినవాడవై, కర్మబంధం = కర్మబంధ

మును, ప్రహాస్యసి = విడువగలవో, ఇమాం = అట్టి, బుద్ధిం = ఈయోగశాస్త్రజ్ఞాన మును, శృణు = వినుము.

తా. ఓ అర్జునా! నీ కింతవఱకును సాంఖ్యశాస్త్రమునందు గల ఆత్మతత్త్వమును గుఱించిన ఆత్మానాత్మవివేకమును తెలిపియుంటిని. ఇకను ఏ యోగశాస్త్ర జ్ఞానముచేత నీవు కర్మబంధమునుండి విడిపించుకొనగలవో ఆ యోగశాస్త్రజ్ఞానమును తెలుపుదును వినుము.

వి. సాంఖ్యయోగము:—శాస్త్రకర్త కపిలమహర్షి. ఆత్మతత్త్వవిజ్ఞానము సాంఖ్యము.

శం: సాంఖ్యబుద్ధి యనగా ఆత్మతత్త్వజ్ఞానము. ఇదియే పరమార్థము. ఆత్మజ్ఞానము సంసారహేతువు లగు దుఃఖమును, అజ్ఞానమును నివర్తింపజేయును. యోగ మనగా జ్ఞానమును గలుగజేసెడి కర్మయోగము. అది ఫలరహితమై ఈశ్వరారాధనమునకైన కర్మాచరణము. ఇందువలనను సిద్ధిచెంది జ్ఞానముగలిగి పుణ్యపాప బంధము పోవును. కర్మయోగము సాంఖ్యయోగసాధన మని శంకరాచార్యులమతము.

రా: సాంఖ్యయోగము:—బుద్ధిగ్రాహ్యమైన యాత్మతత్త్వము. అట్టి నిత్యమైన యాత్మతత్త్వమును తెలుపుయోగము సాంఖ్యము. ఇది 11వ మొదలు 30వ వరకును గల శ్లోకములందు చెప్పబడినది. మోక్షసాధనములగు కర్మలనాచరించుటయును, అందుకొఱకు కాత్మజ్ఞానంబును యోగము. మోక్షసాధనకర్మానుష్ఠానమున కుపాయము సాంఖ్యము.

మధ్వ: పరిశుద్ధాత్మతత్త్వజ్ఞానము సాంఖ్యము. బుద్ధి యనగా వాక్కు. ఆత్మజ్ఞానమునకు ఉపాయము యోగము.

తిలకు:—జ్ఞానియైనపిదపనుగూడ కర్మచేయుట విధి యనియును, గీతలు కర్మయోగమునే ప్రతిపాదించుచున్నవనియును తిలకుగారు తమ సిద్ధాంతము నీ శ్లోకము నుండియును విశేషార్థమును సమర్థించియున్నారు.

వి. భగవద్గీతలు బ్రహ్మవిద్యాపరమైన యోగశాస్త్రము నుపదేశించుచున్నటు లధ్యాయాంతమునందలి గద్యము ప్రతిపాదించుచున్నది. రెండవ అధ్యాయము సాంఖ్యయోగనామమును గలిగియున్నను ఆత్మతత్త్వనిరూపణానంతరము కర్మయోగమునకు ప్రధానస్థాన మొసంగుచున్నది. ద్వితీయా

ధ్యాయమునందలి ౪౮,౫౦,౫౩ శ్లోకములు కర్మయోగమున కర్థమును దెలుపుచున్నవి. సమత్వము, కర్మకౌశలము, సమాధియందు నిశ్చలబుద్ధి బుద్ధియోగము. సాంఖ్యము, యోగము యోగశాస్త్రమునకు భిన్నభావములు. గీతాశాస్త్ర మాత్మయోగపరమైన పూర్ణయోగమును ప్రతిపాదించుచున్నది. అష్టాదశయోగములును పూర్ణయోగమున కుపాంగములు. పూర్ణయోగము పూర్ణమైన యాత్మయోగమునందు సిద్ధించుచున్నది.

నేహాభిక్రమనాశోఽస్తి ప్రత్యవాయో న విద్యతే,
స్వల్ప మప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్. ౪౦

టీ. ఇహ = ఈ యోగమునందు (కర్మయోగమునందు), అభిక్రమనాశః = ప్రారంభనాశనము, న + అస్తి = లేదు. అస్య = ఈ, ధర్మస్య = యోగధర్మము యొక్క, స్వల్పమపి = కొంచెమైనను, మహతః = గొప్పదైన, భయాత్ = సంసార భయమువలననుండి, త్రాయతే = రక్షించుచున్నది.

తా. ఈ (మోక్షమార్గమగు) కర్మయోగము ప్రారంభించుటకు కాలపరిమితి లేదు. ప్రారంభించినతరువాత విడుచుటవలనను దోషము లేదు. ఈ ధర్మము స్వల్పమైనను మహత్తరమైన సంసారభయమునుండి కాపాడును.

వి. ఇహ:—మోక్షసాధనమగు కర్మయోగమునందు, (శం) ఈశ్వరారాధనపరమగు కర్మయోగమునందు ఆధ్యాత్మికమైన కర్మయోగము స్వల్పమైనను ఫలత్యాగమువలనను అభయము నొసంగుచున్నది. అ. ౧౭ శ్లో. ౧౭ దీనికి వివరణము "శ్రేయో హి జ్ఞాన మభ్యాసాత్ జ్ఞానాద్ధ్యానం విశిష్యతే, ధ్యానా త్కర్మఫలత్యాగ స్త్యాగా చ్ఛాంతి రనంతరమ్."

వ్యవసాయాత్మికా బుద్ధి రేకేహ కురునందన !,
బహుశాఖా హ్యనంతా శ్చ బుద్ధయోఽవ్యవసాయినామ్. ౪౧

టీ. హే కురునందన = ఓ అర్జునా !, ఇహ = దీనియందు (నిష్కామకర్మయోగమునందు), వ్యవసాయాత్మికా = నిశ్చయాత్మకమైన, బుద్ధిః = బుద్ధి, ఏకా = ఒక్కటే. అవ్యవసాయినాం = అట్టినిశ్చయము లేనట్టి వారియొక్క, బుద్ధయః = బుద్ధులు, బహుశాఖాః = అనేకభేదములు గలవియు, అనంతాః + చ + హి = అంతము లేనివియునుగదా !

తా. అర్జునా! ఈ యోగమునందు బుద్ధి ఏకమై, ఆత్మవ్యవసాయపరాయణమై యుండును. కర్మయోగపరాయణులు గానివారి బుద్ధులు బహుశాఖలు గలవియును, బహువిధములునునై యుండును.

వి. వ్యవసాయాత్మికా బుద్ధి రేకా:—సాంఖ్యమునందును, యోగమునందును చెప్పబడిన నిశ్చయాత్మకమైన బుద్ధి ఒక్కటే (శం). కామ్యకర్మవిషయకబుద్ధులు బహుశాఖలు గలవి. మోక్షసాధన కర్మవిషయకబుద్ధి ఒకటేయగు నిశ్చయబుద్ధి (రా). కార్యాకార్యవివేచన గలదియును, ఏకాగ్రమైనదియును (తిలకు).

ఇహ = ఈ శ్రేయోమార్గమునందు (శం). శాస్త్రీయమైన సర్వకర్మలయందును (రా). ఈ కర్మయోగమునందు (తిలకు).

వి. ఇహ = ఈ ఆధ్యాత్మయోగమునందు, బుద్ధిః = బుద్ధి, ఏకా = ఒకటేయైన, వ్యవసాయాత్మికా = ఆత్మవ్యవసాయపరాయణమైనది. అవ్యవసాయినాం = ఆత్మవ్యవసాయులు కానివారియొక్క బుద్ధులు బహుశాఖలు గలవి, అనంతములును.

యా మిమాం పుష్పితాం వాచం ప్రవదం త్యవిపశ్చితః,
వేదవాదరతాః పార్థ! నాన్య దస్తీతి వాదినః. ౪౨

కామాత్మాన స్స్వర్గపరా జన్మ కర్మ ఫలప్రదామ్,
క్రియావిశేషబహులాం భోగైశ్వర్యగతిం ప్రతి. ౪౩

భోగైశ్వర్యప్రసక్తానాం తయాఽపహృతచేతసామ్,
వ్యవసాయాత్మికా బుద్ధి స్సమాధౌ న విధీయతే. ౪౪

టీ. హేపార్థ =ఓ అర్జునా!, వేదవాదరతాః = వేదములందలి అర్థవాదములందు ప్రీతిగలవారును, నాన్య దస్తీతి వాదినః = కర్మకన్నను వేరుపురుషార్థము లేదని వాదించువారును, కామాత్మానః = విషయవాంఛలతో గూడుకొనినవారును, స్వర్గ పరాః = స్వర్గమే పురుషార్థ మనువారును అగు, అవిపశ్చితః = అవివేకులు, జన్మకర్మ ఫలప్రదాం = జన్మమును, కర్మఫలమును నిచ్చునట్టిదియును, భోగైశ్వర్యగతిం ప్రతి= భోగములయొక్కయు, ఐశ్వర్యముయొక్కయు ప్రాప్తినిగురించి, క్రియావిశేష బహులాం = క్రియావిశేషములు బహుళములుగా గలదియు నై, పుష్పితాం =

పుష్పించిన లతవలె నాపాతరమణీయమైన, ఇమాం=ఇట్టి, యాం + వాచం=ఏమాటను, ప్రవదంతి = చెప్పుచున్నారో, తయా = అట్టిమాటచేతను, అపహృతచేతసాం = అపహరింపబడినమనస్సు కలవారై, భోగైశ్వర్య ప్రసక్తానాం = భాగ్యభోగముల యందు ప్రసక్తి కలవారికి, వ్యవసాయాత్మికా = నిశ్చయముతో గూడిన, బుద్ధిః = బుద్ధి, సమాధౌ = సమత్వసిద్ధియందు (చిత్తైకాగ్రతయందు), న + విధీయతే = విధింపబడదు.

తా. ఓ అర్జునా ! వేదములయందు ఫలమును తెలిపెడి అర్థవాదములందు ప్రీతిగలవారును, కామములయందు మనసుగలవారును, స్వర్గమునకు మించినఫలము లేదను వారును నను అవివేకులు భోగైశ్వర్యములను బొందుటకై యనేకకర్మభేదములను జెప్పునవియు, జన్మకర్మఫలముల నిచ్చునవియు, ఫలింపని పుష్పములవంటి మాటలచే నపహరింపబడిన హృదయము గలవారును, భోగైశ్వర్యములం దాశ గలవారుగ నుండు వారికి నిశ్చయాత్మికయగుబుద్ధి సమాధియందు ప్రవేశింపదు.

వి. సమాధి = జీవాత్మపరమాత్మ సమానావస్థలకు ; పురుషోపభోగమునకు దీనియందు సర్వమును నిలుపబడును (శం); ఆత్మజ్ఞానము గలిగించెడి స్థితి (రా.); ఏకాగ్రచిత్తత (తిలకు).

పై మూడుశ్లోకములందును యోగవాదమునకు విరుద్ధమైన కర్మకాండము, దాని ఫలములును గలవు. ఈ క్రియలు వేదరహస్యమునకును వేదాంతమునకును విభిన్నములును, క్షుద్రములును, నిరర్థకములును-(గాంధీజీ).

వి. కామ్యకర్మ బాహ్యకర్మ పరాయణులై ఆత్మవ్యవసాయపరాయణులైన సమాధియందు నిలువదు.

త్రైగుణ్యవిషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున !
నిర్ద్వంద్వో నిత్యసత్త్వస్థో నిర్యోగక్షేమ ఆత్మవాన్. ౪౫

టీ. హే అర్జున = ఓ అర్జునా!, వేదాః = వేదములు, త్రైగుణ్యవిషయాః = సత్త్వాదిగుణములు విషయముగా గలవి. త్వం = నీవు, నిస్త్రైగుణ్యః = త్రిగుణరహితుడవును, నిర్ద్వంద్వః = ద్వంద్వ రహితుడవును, నిత్యసత్త్వస్థః = శుద్ధసత్త్వ స్వరూపుడవును, నిర్యోగక్షేమః = యోగక్షేమాతీతుడవును, ఆత్మవాన్ = ఆత్మవంతుడవు (ఆత్మవు)ను, భవ = అగుము.

తా. ఓ అర్జునా! వేదములు త్రైగుణ్యమే విషయముగా గలవి. నీవు త్రిగుణా తీతుడవును, ద్వంద్వరహితుడవును, సత్త్వాశ్రయుడవును, యోగక్షేమాతీతుడవును, ఆత్మజ్ఞానివియును అగుము.

త్రైగుణ్యము:—సంసారము (శం). సత్త్వ రజ స్తమోగుణములతో గూడిన పురుషుడు (రా). త్రిగుణములతో గూడిన స్వర్గాదికము (మధ్వ).

ఆత్మవాన్ = ఆత్మయోగివి; ఆత్మవు.

వేదాః—శ్రౌత స్మార్త కర్మలను తెలిపెడి వేదభాగము లయిన కర్మకాండము.

యావా నర్థ ఉదపానే సర్వత స్సంప్లుతోదకే,
తావాన్ సర్వేషు వేదేషు బ్రాహ్మణస్య విజానతః. ౪౬

టీ. సర్వత స్సంప్లుతోదకే = అంతటను నిండినజల ముండగాను, ఉదపానే = బావియందు, యావాన్ + అర్థః = ఎంత ప్రయోజనము కలదో, విజానతః = జ్ఞాని యైన, బ్రాహ్మణస్య = బ్రాహ్మణునకు, సర్వేషు = అన్ని, వేదేషు = వేదములయందును, తావాన్ (+అర్థః) = అంత (ప్రయోజనమే) కలదు.

తా. అంతటను నిండియున్న నీరుండగా బావియం దెంత ప్రయోజనము నీటివిషయమై కలదో బ్రహ్మజ్ఞాని యైన బ్రాహ్మణునకు వేదములయం దంతమాత్రమే ప్రయోజనము గలదు.

రా. నీరు కావలసినవారు బావియందైనను నిండిన చెఱువునందైనను కావల సిననీటిని తీసికొనునటులు, తెలిసినబ్రాహ్మణుడు వేదములనుండి తన కవసరమైన వేద భాగములనే సంగ్రహించును.

శం. నీరు కావలసినవారికి నిండిన చెఱు వుండగా నూతివలన నెంత ప్రయో జనమో, బ్రహ్మజ్ఞానికిని సకలవేదములయందును అంతయే ప్రయోజనము. సర్వమును బ్రహ్మముగను గనుగొనెడి బ్రహ్మజ్ఞానికి సర్వవేదములయందును ప్రయోజన మతి స్వల్పము.

కర్మణ్యేవాధికార స్తే మా ఫలేషు కదాచన,
మా కర్మఫలహేతు ర్భూ ర్మా తే సంగోఽస్త్వకర్మణి. ౪౭

టీ. తే = నీకు, కర్మణి + ఏవ = కర్మలయందే, అధికారః = అధికారము, ఫలేషు = కర్మఫలమునందు, కదాచన = ఒకప్పుడును, (అధికారః = అధికారము,

మాభూత్ = ఉండగూడదు; కర్మఫలహేతుః = కర్మఫలములకు కారణభూతుడవు, మా + భూః = కాకుము; అకర్మణి = కర్మల ననుష్ఠింప కుండుటయందు, సంగః = ఆసక్తి, మా + అస్తు = కలుగగూడదు.

తా. నీవు కర్మలయందే అధికార ముండవలయునుగాని వానిఫలములయం దొకప్పుడును అధికార ముండరాదు. నీవు కర్మఫలములకు కారణము కావలదు. నీవు కర్మలను చేయకుండుటయందును ఆసక్తి కలవాడవు గాకుండుము.

వి. కర్మణ్యేవ:– కర్మనిష్ఠయందే అధికారము గలవాడవు (శం). మా ఫలేషు:– ఫలములను భగవదర్పితములు చేయవలెనేకాని ముముక్షువు కోరగూడదు (రా). నీవు కర్మకు కర్తవు కావు, ఫలమునకు హేతువును గావు.

కర్మలను చేయకున్న ప్రత్యవాయము గలదు. ఫలము కోరకున్న ప్రత్యవాయము లేదు. భగవంతుని యనుగ్రహముకొఱకు కర్మలను చేయుము (మధ్వ).

యోగస్థఃకురు కర్మాణి సంగం త్యక్త్వా ధనంజయ !,
సిద్ధ్యసిద్ధ్యో స్సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే. ౪౮

టీ. హే ధనంజయ = ఓ అర్జునా!, సంగం = సంగమును, త్యక్త్వా = విడిచి, సిద్ధ్యసిద్ధ్యోః = సిద్ధిని పొందుటయందును పొందకపోవుటయందును, సమః = సమానుడవు, భూత్వా = అయి, యోగస్థః = యోగమునందున్నవాడవై, కర్మాణి = కర్మలను, కురు = చేయుము. సమత్వం = సమబుద్ధి గలిగియుండుట, యోగః = యోగము (అని), ఉచ్యతే = చెప్పబడుచున్నది.

తా. అర్జునా! నీవు యోగమునందున్నవాడవై సంగమును విడిచి, సిద్ధి కలుగుట యందును, కలుగకుండుటయందును సముడవై కర్మలను చేయుము. సమబుద్ధి గలిగి యుండుటయే యోగ మనబడుచున్నది.

సిద్ధి:– సత్త్వశుద్ధిద్వారకమైన జ్ఞానప్రాప్తి (శం). యుద్ధమునందు విజయము (రా). యోగస్థుడు జ్ఞానోపాయమునందున్నవాడు; సంగము=ఫలస్నేహము (మధ్వ). యోగస్థుడు = ఆత్మయోగమునందున్నవాడవై; సమత్వం = సర్వాత్మత్వము.

దూరేణ హ్యవరం కర్మ బుద్ధియోగా ద్ధనంజయ !,
బుద్ధౌ శరణ మన్విచ్ఛ కృపణాఃఫలహేతవః. ౪౯

టీ. హే ధనంజయ=ఓ అర్జునా!, బుద్ధియోగాత్ = నిష్కామ బుద్ధియుక్త కర్మకంటెను, కర్మ = కామ్యకర్మ, దూరేణ = మిక్కిలి, అవరం హి = నికృష్టమై వదిగదా!, ఫలహేతవః = ఫలమును గోరువారు, కృపణాః = కృపణులు (కావున), బుద్ధౌ = జ్ఞానమునందు, శరణం = ఆశ్రయమును, అన్విచ్ఛ=కోరుము.

తా. ఓ ధనంజయా! ఆత్మయోగకర్మకన్నను భిన్నమైన కర్మ నీచమైనది సుమీ; ఆత్మీయకర్మ (నిష్కామకర్మ)యందే శరణు పొందుము. ఫలహేతువు లయినవారు కృపణులు.

బుద్ధౌ = జ్ఞానయోగమునందు (శం,రా); జ్ఞానమునందు (మధ్వ).

వి. ఆత్మయోగమునందు.

బుద్ధియుక్తో జహా తీహ ఉభే సుకృత దుష్కృతే,
తస్మా ద్యోగాయ యుజ్యస్వ యోగఃకర్మసు కౌశలమ్. ౫౦

టీ. బుద్ధియుక్తః = బుద్ధియోగముతో గూడినవాడు, సుకృత దుష్కృతే + ఉభే = పుణ్యపాపములను రెంటిని, ఇహ = ఈలోకమునందు, జహాతి = విడుచు చున్నాడు. తస్మాత్ =ఆకారణమువలనను, యోగాయ= యోగముకొఱకు, యుజ్యస్వ = సిద్ధపడుము. కర్మసు = కర్మలయందు, కౌశలం = కౌశలము, యోగః = యోగము.

తా. బుద్ధియోగముతో గూడినవా డీలోకములోనే పుణ్యపాపములను రెంటిని విడుచుచున్నాడు. అందువలన నీవట్టియోగమునకై సిద్ధపడుము. కర్మలయందు కుశలత్వము యోగము.

యోగము:—ప్రాప్యప్రాప్తులయందు సమత్వబుద్ధి(శం). జ్ఞానోపాయము(మధ్వ).

కౌశలం:—నేర్పు, కుశలత్వము.

వి. బుద్ధి ఆత్మయోగపరమైనపుడు పాపపుణ్యములు పోయి ఆత్మ సాక్షాత్కారము గలుగుచున్నది. ఆత్మయోగమునందు నిష్కామకర్మ యోగము కర్మలకు కుశలత్వమును గలుగజేయుచున్నది. కర్మకౌశలము ఆత్మయోగమూలము.

కర్మజం బుద్ధియుక్తా హి ఫలం త్యక్త్వా మనీషిణః,
జన్మబంధవినిర్ముక్తాః పదం గచ్ఛం త్యనామయమ్. ౫౧

టీ. బుద్ధియుక్తాః = బుద్ధియోగముతో గూడిన, మనీషిణః = బుద్ధిమంతులు, కర్మజం = కర్మవలన బుట్టిన, ఫలం=ఫలమును, త్యక్త్వా=విడిచి, జన్మబంధ వినిర్ముక్తాః= జన్మమనెడి బంధమునుండి విడువబడినవారై, అనామయం = దుఃఖరహితమైన, పదం = స్థితిని, గచ్ఛంతి = పొందుచున్నారు. హి = (ఇది) ప్రసిద్ధము.

తా. సమత్వబుద్ధియోగముతో గూడిన బుద్ధిమంతులు కర్మములను జేయుచున్నను ఫలాపేక్ష యుండదు గావునను జన్మబంధము పోయినవారై దుఃఖరహిత మైన మోక్షపదమును పొందుదురు.

మనీషిణః = జ్ఞానులు–కర్మయోగమువలన సత్త్వశుద్ధియును, దానివలనను మోక్షమును (శం). బుద్ధియోగముతో గూడి ఫలాసక్తిలేని కర్మలు చేయువారు (రా). ఫలాసక్తిలేక యీశ్వరార్పితమైన కర్మలు జ్ఞానసాధనములు, జ్ఞానము మోక్ష సాధనము (మధ్వ).

వి. ఆత్మయందే బుద్ధిగల యోగులను కర్మఫలము విడిచిపోవుచున్నది. ఆత్మయోగులు జన్మబంధమును వదలి నిరతిశయసుఖపదమునధిష్ఠింతురు.

యదా తే మోహకలిలం బుద్ధి ర్వ్యతితరిష్యతి,
తదా గంతాఽసి నిర్వేదం శ్రోతవ్యస్య శ్రుతస్య చ. ౫౨

టీ. యదా = ఎప్పుడు, తే = నీయొక్క, బుద్ధిః = బుద్ధి, మోహకలిలం = మోహకలుషమును, వ్యతితరిష్యతి = దాటగలదో, తదా = అప్పుడు, శ్రోతవ్యస్య= వినదగినదానికిని, శ్రుతస్యచ = వినినదానికిని, నిర్వేదం = నిర్వేదమును, గంతాసి = పొందగలవు.

తా. ఓ అర్జునా! ఎప్పుడు నీ బుద్ధి మోహమువలనను గలిగిన అవివేకమును విడిచి పరిశుద్ధ మగునో అప్పుడు నీవు వినవలసినదానినిగూర్చియును, వినినదానిని గూర్చియును నిర్వేదమును పొందుదువు.

నిర్వేదం:–వైరాగ్యమును (శం,రా). నిరతిశయలాభమును (మధ్వ).

వి. నిశ్చలత్వమును. అ. 3 శ్లో. ౧౭.

శ్రుతివిప్రతిపన్నా తే యదా స్థాస్యతి నిశ్చలా,
సమాధా వచలా బుద్ధి స్తదా యోగ మవాప్స్యసి. ౫3

టీ. శ్రుతివిప్రతిపన్నా = శ్రుతిచేతను కలత పెట్టబడినదైన, తే=నీయొక్క, బుద్ధిః = బుద్ధి, నిశ్చలా = చలింపనిదై, సమాధౌ = సమాధియందు, యదా = ఎప్పుడు, స్థాస్యతి = నిలిచియుండునో, తదా = అప్పుడు, యోగం = యోగమును, అవాప్స్యసి= పొందగలవు.

తా. శ్రుతిచేత కలతపెట్టబడిన నీ బుద్ధి సమాధియం దెప్పుడు నిలుకడగ నుండునో అప్పుడు యోగమును పొందగలవు.

శ్రుతిః—వేదము (శం, మధ్వ). నేను నీకు చేసిన శ్రవణము (రా).

సమాధిః—జీవాత్మపరమాత్మలయొక్క సమతావస్థ.

వి. సమాధి-ఆత్మబుద్ధుల సమతావస్థ. సమాధియందు నిశ్చలమైన బుద్ధియోగము. బుద్ధి నిశ్చలముగను కలసియుండవలసిన వేరొక పదార్థము ఆత్మ. ఆత్మయందు బుద్ధియోగము సమాధి. ఆత్మయోగము.

యోగి కర్మప్రవర్తకుడు గాగలవిధమును, స్థితప్రజ్ఞుని లక్షణరూపమును తెలుపబడుచున్నది.

అర్జున ఉవాచ: అర్జునుడు పలికెను:—

స్థితప్రజ్ఞస్య కా భాషా? సమాధిస్థస్య కేశవ!,
స్థితధీః కిం ప్రభాషేత? కి మాసీత వ్రజేత కిమ్?. ౫౪

టీ. హే కేశవ=శ్రీకృష్ణా!, సమాధిస్థస్య = సమాధియందున్న, స్థితప్రజ్ఞస్య= నిశ్చలబుద్ధి గల పురుషునికి, భాషా = భాష (వాచకలక్షణము), కా = ఏది?, స్థితధీః = బ్రహ్మమునందు నిశ్చలబుద్ధిగల పురుషుడు, కిం = ఏమి, ప్రభాషేత = పలుకును?, కిం = ఎటులు, ఆసీత = ఉండును?, కిం = ఎటులు, వ్రజేత = సంచరించును?

తా. సమాధియందున్న స్థితప్రజ్ఞునకు లక్షణ మేమి? అత డేమి మాటలాడును? ఎటులు కూర్చుండును? ఎటులు ప్రవర్తించును?

వి. స్థితప్రజ్ఞుడు = ఆత్మజ్ఞాని, బ్రహ్మజ్ఞాని, ఆత్మయోగి.

అవ: శ్లో. ౫౫ నుండి ౭౨ వరకును ఆత్మయోగము.

శ్రీ భగవా నువాచ: భగవంతుడు పలికెను:—

ప్రజహాతి యదా కామా న్సర్వాన్ పార్థ! మనోగతాన్,
ఆత్మన్యే వాత్మనా తుష్టఃస్థితప్రజ్ఞ స్తదోచ్యతే. ౫౫

టీ. హే పార్థ = ఓ అర్జునా!, యదా = ఎప్పుడు, మనోగతాన్ = మనస్సు నందలి, సర్వాన్ = సమస్తమైన, కామాన్ = కోర్కలను, ప్రజహాతి = వదలునో, ఆత్మనా = బుద్ధ్యాదులచేతను, ఆత్మని ఏవ = ప్రత్యగాత్మయందే, తుష్టః = సంతోషించినవాడగునో, తదా = అప్పుడు, స్థితప్రజ్ఞః = నిశ్చలమైనబుద్ధిగలవాడని, ఉచ్యతే = చెప్పబడుచున్నాడు.

తా. ఎప్పుడు పురుషుడు తన మనస్సునందు గలిగెడి కోరికల నన్నిటిని విడిచి తాను తన ఆత్మయందే ఆనందించుచుండునో అప్పుడు స్థితప్రజ్ఞు డనబడును.

వి. ప్రత్యగాత్మయందే తనచేత (శం); ఆత్మయందే మనస్సుచేత (రా); పరమాత్మయందే పరమాత్మప్రసాదమువలనను (మధ్వ.)

వి. బుద్ధిదేహేంద్రియాదులు విషయములందు గాక ఆత్మయందే అ. ౫ శ్లో. ౧౭.

ఆత్మచేతను ఆత్మయందు తుష్టు డగువిధము క్రిందిశ్లోకములందు వివరింపబడినది.

దుఃఖేష్వనుద్విగ్నమనాఃసుఖేషు విగతస్పృహః,
వీత రాగ భయ క్రోధఃస్థితధీ ర్మునిరుచ్యతే. ౫౬

టీ. దుఃఖేషు=ఆధ్యాత్మికాది దుఃఖములందు, అనుద్విగ్నమనాః = కలతపొందని మనస్సు కలవాడును, సుఖేషు = సుఖములయందు, విగతస్పృహాః = ఆశలేనివాడును, వీతరాగభయక్రోధః = అనురాగ భయక్రోధములు లేనివాడును అగు, మునిః = ముని, (మౌనముద్రగలవాడు), స్థితధీః = నిశ్చయబుద్ధిగలవాడు (ఆత్మయం దుంచబడిన బుద్ధిగలవాడు) (అని), ఉచ్యతే = చెప్పబడుచున్నాడు.

తా. దుఃఖములు వచ్చినపుడు శోకింపనివాడును, సుఖములు గలిగినపుడు సమ్మోహమును పొందనివాడును, స్వజనపరజనులపట్ల ననురాగక్రోధములను, భయమును గలిగియుండక సమత్వము గలిగియుండువాడును, మఱియును మునివలె నుదాసీనుడై యుండువాడును స్థితప్రజ్ఞు డనబడుచున్నాడు.

వి. మునిః :—సన్న్యాసి = ఆత్మమననశీలుడు (శం) లేటస్థుడు.

యస్సర్వత్రానభిస్నేహస్తత్తత్ ప్రాప్య శుభాశుభమ్,
నాభినందతి న ద్వేష్టి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా. ౫౭

టీ. యః = ఎవడు, సర్వత్ర = అంతటను, అనభిస్నేహః = అభిమాననూ లేనివాడై, తత్తత్ = అయా, శుభాశుభం = మంచిచెడ్డలను, ప్రాప్య = పొంది, నాభినందతి = సంతోషింపడో, న ద్వేష్టి = ద్వేషింపడో, తస్య = వానియొక్క, ప్రజ్ఞా = బుద్ధి, ప్రతిష్ఠితా = స్థిరముగ నుంచబడినది.

తా. ఎవడు సర్వత్ర సమబుద్ధిగలవాడై, మంచి వచ్చినపుడు సంతోషమును, చెడుగు వచ్చినపుడు శోకమును చూపడో వానిబుద్ధి స్థిరమైనది.

యదా సంహరతే చాయం కూర్మోఽంగానీవ సర్వశః,
ఇంద్రియాణీంద్రియార్థేభ్యస్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా. ౫౮

టీ. యదా = ఎప్పుడు, అయం = ఇతడు, కూర్మః = తాబేలు, సర్వశః = అంతటనుండియు, అంగానీవ = అంగములనువలెను, ఇంద్రియార్థేభ్యః = శబ్దాది విషయములనుండి, ఇంద్రియాణి = ఇంద్రియములను, సంహరతే = మరల్చుచున్నాడో (అప్పుడు), తస్య = వానియొక్క, ప్రజ్ఞా = బుద్ధి, ప్రతిష్ఠితా = స్థిరపడినది.

తా. పురుషు డెపుడు తన ఇంద్రియములను సమస్తమయిన యింద్రియవిషయములనుండియు, కూర్మము తన సకలాంగములనువలెను మరల్చునో అట్టివానికి బుద్ధి ప్రతిష్ఠిత మగును.

విషయా వినివర్తంతే నిరాహారస్య దేహినః,
రసవర్జం రసోఽప్యస్య పరం దృష్ట్వా నివర్తతే. ౫౯

టీ. నిరాహారస్య = విషయములను గ్రహింపని, దేహినః = దేహాభిమానికి (జీవునకు), రసవర్జం = రాగము విడువకుండ, విషయాః = విషయములు, వినివర్తంతే = మరలుచున్నవి. అస్య = ఈతనికి, పరం = పరమును, దృష్ట్వా = చూచి, రసః + అపి = రాగమును (విషయవాసనయును), నివర్తతే = మరలిపోవుచున్నది.

తా. శబ్దాదివిషయములను మానినంతమాత్రమున విషయగ్రహణము వినివర్తించును గాని విషయవాంఛ నివర్తించదు. పరమాత్మను సందర్శించుటవలనను రాగము సయితము నివర్తింపగలదు. రాగమును విడిచినవాడే స్థితప్రజ్ఞుడు.

వి. పరం = పరమాత్మను (శం); గొప్పసుఖమును (రా); అపరోక్షజ్ఞానమును (మధ్వ).

వి. అన్నాదివిషయములను మానుటవలనను ఇంద్రియములకు విషయగ్రహణ సామర్థ్యమువమాత్రము తగ్గును కాని విషయవాసనలు, విషయధ్యాస పోవు. ఆత్మసాక్షాత్కారమువలననే విషయవాసనలు నశింపగలవు.

గాంధీజీ: ఈ శ్లోకము ఉపవాసాదులను నిషేధించుటలేదు; వాని గౌరవమును కాపాడుచున్నది. విషయముల నుపశమింపజేయుట కుపవాసాదు లావశ్యకములు, కాని వానిమీది ప్రీతి ఈశ్వరదర్శన మయినపిమ్మటనే యంతరించును. ఈశ్వరసాక్షాత్కారరసమును గ్రోలినవా డితరరసములను మఱచిపోవును.

వి. ఉపవాసములు విషయగ్రహణశక్తిని బోగొట్టును గాని విషయేచ్ఛను బోగొట్టవు. విషయవాసనలు ఆత్మయోగమువలననే పోగలవు. హఠయోగమువలెను నిరాహారయోగమును నిగ్రహమునకు సాధనమైనను తినుటకాని తినకుండుటకాని యోగము గాదు.

యతతో హ్యపి కౌంతేయ! పురుషస్య విపశ్చితః,
ఇంద్రియాణి ప్రమాథీని హరంతి ప్రసభం మనః. ౬౦

టీ. హే కౌంతేయ = ఓ అర్జునా!, యతతః + అపి = ప్రయత్నించుచున్న వాడైనను, విపశ్చితః = వివేకియైన, పురుషస్య = పురుషునియొక్క, మనః = మనస్సును, ప్రమాథీని = మిక్కిలి మథనముచేసెడి, ఇంద్రియాణి = ఇంద్రియములు, ప్రసభం = బలాత్కారముగను, హరంతి హి = ఆకర్షించుచున్నవిగదా!

తా. ఓ అర్జునా! పురుషుడు పండితుడై ప్రయత్నించుచున్నను, మథనము చేసెడి ఇంద్రియములు, బలాత్కారముగను మనస్సును హరించుచున్నవి.

తాని సర్వాణి సంయమ్య యుక్త ఆసీత మత్పరః,
వశే హి యస్యేంద్రియాణి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా. 61

టీ. తాని = ఆ, సర్వాణి ఇంద్రియాణి = సకలేంద్రియములను, సంయమ్య= వశపఱచుకొని, యుక్తః = సమాధిస్థితిని బొందినవాడు (యోగస్థితిని బొందినవాడు), మత్పరః = నాయం దాసక్తి కలవాడై, ఆసీత = ఉండవలెను. యస్య = ఎవని యొక్క, ఇంద్రియాణి = ఇంద్రియములు, వశే = స్వాధీనమునందు (ఆత్మవశమునందు), వర్తంతే = ఉన్నవో, తస్య = వానియొక్క, ప్రజ్ఞా = బుద్ధి, ప్రతిష్ఠితా + హి = స్థిరపడినది గదా!

తా. ఆయింద్రియముల నన్నిటిని వశపరచుకొని మత్పరుడై ఆత్మయోగియై యుండవలెను. ఇంద్రియములు స్వాధీనమునం దున్నవానికి ప్రజ్ఞ ప్రతిష్ఠను బడయును.

వి. ఇంద్రియములనుండి విషయములను మరలించి ఆత్మపరము చేసినవాడు ప్రజ్ఞావంతుడై ఆత్మయోగము నధిష్ఠించును.

అవ:—ఇంద్రియములు మనస్సును హరించెడి విధము.

ధ్యాయతో విషయాన్ పుంస స్సంగ స్తేషూపజాయతే,
సంగాత్సంజాయతే కామ: కామాత్ క్రోధోఽభిజాయతే. 62
క్రోధాద్భవతి సంమోహ స్సంమోహాత్ స్మృతివిభ్రమ:,
స్మృతిభ్రంశా ద్బుద్ధినాశో బుద్ధినాశాత్ ప్రణశ్యతి. 63

టీ. విషయాన్ = విషయములను, (ఇంద్రియ భోగ్యములను), ధ్యాయతః= చింతించుచున్న, పుంసః = పురుషునకు, తేషు = ఆవిషయములందు, సంగః = ఆసక్తి, ఉపజాయతే = కలుగుచున్నది; సంగాత్ = విషయాసక్తివలనను, కామః = కోరిక, సంజాయతే = పుట్టుచున్నది; కామాత్ = కోరికవలనను, క్రోధః= కోపము, అభిజాయతే = కలుగుచున్నది; క్రోధాత్ = కోపమువలనను, సమ్మోహ:=అవివేకము, భవతి = కలుగుచున్నది; సమ్మోహాత్ = అవివేకమువలనను, స్మృతివిభ్రమ:=విస్మృతి, భవతి = కలుగుచున్నది; స్మృతిభ్రంశాత్ = విస్మృతివలనను, బుద్ధినాశ:=అంతఃకరణ నాశము, భవతి = కలుగుచున్నది; బుద్ధినాశాత్ = బుద్ధినాశమువలనను, ప్రణశ్యతి= సర్వనాశమును పొందుచున్నాడు. (ఆత్మయోగశూన్యు డగుచున్నాడు.)

తా. పురుషు లేయే విషయములయందు తమ మనోలక్ష్యమును నిలుపుదురో ఆయా విషయములయందు వారి యింద్రియములు సంగమును బొందును; మనస్సం గమువలనను కోరిక పుట్టుచున్నది. కోరిక సఫలము కాదేని కోపము పుట్టుచున్నది. కోపము వివశత్వమును, వివశత్వము మఱపును, మఱపు బుద్ధినాశమును, బుద్ధినాశము సర్వనాశమును గలుగజేయుచున్నది.

స్మృతిభ్రంశః:–యుక్తాయుక్త వివేక శూన్యత, ఆత్మానాత్మ జ్ఞానశూన్యత.

రాగద్వేష వియుక్తైస్తు విషయా నింద్రియై శ్చరన్,
ఆత్మవశ్యై ర్విధేయాత్మా ప్రసాద మధిగచ్ఛతి. ౬౪

టీ. రాగద్వేషవియుక్తైః; రాగ = అనురాగముచేతను, ద్వేష = అప్రియము చేతను, వియుక్తైః = విడువబడినట్టియు, ఆత్మవశ్యైఃఆత్మయోగపర మైనట్టియును, ఇంద్రియైః = ఇంద్రియములచేతను, విషయాన్ = విషయములను, చరన్ + తు= అనుభవించు చున్నవాడైనను, ప్రసాదం = నిర్మలభావమును, అధిగచ్ఛతి = పొందు చున్నాడు.

తా. రాగద్వేషములు లేకను తన వశమునందున్న ఇంద్రియములచేతను విష యములయందు ప్రవర్తించుచున్నను నిష్కామకర్మయోగిప్రసాదమును బొందుచున్నాడు.

విషయా చరన్ : శరీరము నిలుచుటకై విడువశక్యముకానివిషయముల ననుభవించుచు (శం); విషయములను తిరస్కరించుచు (రా); విషయముల ననుభవించు చున్నను జయించిన మనస్సుకలిగి (మధ్వ).

వి. నిష్కామకర్మములను జేయుచు, ఆత్మకర్మయోగపరాయణు డగుచు.

ప్రసాదే సర్వదుఃఖానాం హాని రస్యోపజాయతే,
ప్రసన్నచేతసో హ్యాశు బుద్ధిః పర్యవతిష్ఠతి. ౬౫

టీ. అస్య = ఈకర్మయోగికి, ప్రసాదే = ప్రసాదము గలుగగా, సర్వదుఃఖా నాం = సమస్తదుఃఖములయొక్కయు, హానిః = వినాశము, ఉపజాయతే = కలుగు చున్నది. ప్రసన్నచేతసః = ప్రసన్నమైన మనస్సుగలవానికి, ఆశు = అవ్యవహితము గను, బుద్ధిః = బుద్ధి, పర్యవతిష్ఠతి = కుదురుపడుచున్నది. సర్వగతిని పొందుచున్నది.

శా. ఆత్మప్రసాదమును పొందిన యీయోగికి దుఃఖము లన్నియును పోవును. ప్రసాదము గలయోగికి బుద్ధి శీఘ్రముగను సర్వగత మగుచున్నది.

బుద్ధిః పర్యవతిష్ఠతి:—గాలి ఆకాశమునం దంతటనువలె బుద్ధి అంతట నుండునదై స్థిరపడుచున్నది (శం); ఆత్మజ్ఞానము నులభముగ గలుగుచున్నది (రా); లెస్సగా జ్ఞానము స్థిరపడుచున్నది (మధ్వ).

వి. ఆత్మప్రసాదముగల యీయోగి, సర్వగతిని బొందిన బుద్ధి గలిగి, స్థితప్రజ్ఞు డగును.

నాస్తి బుద్ధి రయుక్తస్య న చాయుక్తస్య భావనా,
న చాభావయత శ్శాంతి రశాంతస్య కుత స్సుఖమ్. ౬౬

టీ. అయుక్తస్య = యోగయుక్తుడుగానివానికి, బుద్ధిః = బుద్ధి (ఆత్మవిషయక బుద్ధి), నాస్తి =లేదు; అయుక్తస్య = యోగయుక్తుడుగానివానికి, భావనా + చ = ఆత్మభావనయును, న = లేదు; అభావయతః = ఆత్మ భావన లేనివానికి, శాంతిః = శాంతి, న+చ = లేదు; అశాంతస్య = శాంతి లేనివానికి, సుఖం = ఆనందము, కుతః = ఎక్కడిది?

తా. నిష్కామకర్మయోగయుక్తుడు గానివానికి నిశ్చయాత్మజ్ఞానము గలుగదు; ఆత్మభావన లేనివానికి చిత్తశాంతి గలుగదు. శాంతి లేనివానికి సుఖము గలుగదు.

వి. బుద్ధిః = ఆత్మవిషయకబుద్ధి (శం); విశిష్టాత్మకబుద్ధి (రా); లెస్సయగు జ్ఞానము (మధ్వ); దృఢబుద్ధి (తిలకు).

వి. బుద్ధిః = నిష్కామకర్మయోగపర మైన ఆత్మబుద్ధి.

శాంతి:—ఉపశమము (శం); విషయములయం దనాసక్తి (రా); మోక్షము (మధ్వ); యోగము (తి).

ఇంద్రియాణాం హి చరతాం యన్మనోఽనువిధీయతే,
తదస్య హరతి ప్రజ్ఞాం వాయు ర్నావ మివాంభసి. ౬౭

టీ. చరతాం =విషయములందు చరించుచున్న, ఇంద్రియాణాం = ఇంద్రియములకు, యత్ మనః = ఏమనస్సు, అనువిధీయతే = అనుసరించి ప్రవర్తించుచున్నదో, తత్ = అట్టి మనస్సు, అస్య = ఈ పురుషునియొక్క, ప్రజ్ఞాం = బుద్ధిని,

అంభసి= నీటియందు, నావం = ఓడను, వాయుః + ఇవ = గాలివలె, హరతి × హి = హరించుచున్నదిగదా!

తా. నీటియందు గాలి ఓడను పెడదారిని బట్టించునటులు, విషయాసక్తములైన యింద్రియముల ననుసరించెడి మనస్సు పురుషుని వివేకమును హరించుచున్నది.

వి. ఇంద్రియాణాం + చరతాం = ఇంద్రియములు విషయములందు సంచరించు చుండగా (శం).

యత్ = ఏ ఇంద్రియమును, మనస్సు, తత్ = ఆ ఇంద్రియమును (తిలకు).

తస్మా ద్యస్య మహాబాహో! నిగృహీతాని సర్వశః,
ఇంద్రియా ణీంద్రియా ర్థేభ్య స్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా. ౬౮

టీ. హేమహాబాహో = ఓ అర్జునా!, తస్మాత్ = అందువలనను, ఇంద్రియార్థేభ్యః = శబ్దాదులయిన విషయములనుండి, సర్వశః = సకల విధములచేతను, యస్య= ఎవనియొక్క, ఇంద్రియాణి = ఇంద్రియములు, నిగృహీతాని = అరికట్టబడినవో, తస్య = వానియొక్క, ప్రజ్ఞా= బుద్ధి, ప్రతిష్ఠితా= యోగమునందు నిలుకడ గలదియై యుండును.

తా. ఓ అర్జునా! ఈరీతి నెవడు తన ఇంద్రియములను శబ్దాది విషయముల నుండి మరలించునో వానిబుద్ధి యోగస్థమై యుండును.

యా నిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ,
యస్యాం జాగ్రతి భూతాని సా నిశా పశ్యతో మునేః. ౬౯

టీ. సర్వభూతానాం = సమస్తభూతములకును, యా = ఏది, నిశా = రాత్రియో, తస్యాం = దానియందు, సంయమీ = యోగి, జాగర్తి= మేలుకొనియుండును. యస్యాం = దేనియంగు, భూతాని = భూతములు, జాగ్రతి = మేలుకొనియుండునో, సా = అది, పశ్యతః = ఆత్మదర్శన మొనర్చుచున్న, మునేః = మునికి, నిశా=రాత్రి.

తా. సకలభూతములకును నిద్రావస్థ యోగికి జాగ్రదవస్థయు, భూతములకు జాగ్రదవస్థ తత్త్వదర్శియైనమునికి నిద్రావస్థయు నగును.

వి. నిశా:— రాత్రి, అవిద్య (శం); కామ్యకర్మాసక్తి (తిలకు), వృత్తిరహిత కాలము. భూతానాం = ప్రాణులకు, ఇంద్రియములకు.

జాగ్రత్తా:—వివేకము, ప్రబోధము, యోగము.

శం:—సకల ప్రాణులకును నిశ్చలై నుండు పరమార్థమును యోగి మేలుకొని చూచుచుండును. సకలప్రాణులకును జాగ్రత్కాలమువలెనుండు లౌకిక వైదిక విషయములందు యోగి నిద్రించునటులు ప్రవర్తించును.

గాంధి:—యోగులు అర్ధరాత్రము గతించిన తరువాతను మేల్కొని జగదీశ్వరుని ధ్యానించుచుందురు. ఇంద్రియ విషయములైన భోగవిలాసములు ప్రవర్తించునపుడు యోగులు ప్రపంచమును నిరసించుచుందురు.

తిలకు. అజ్ఞానులకు ఏది అక్కరలే దని తోచునో అనగా వారికి ఏది అంధకారమో అది జ్ఞానికి కావలసినది; మరియు వారు దేనియం దనురక్తులై యుందురో అది జ్ఞానులకు నిరాదరణీయము.

వి. యోగులు సకలేంద్రియములను విషయములనుండి మరల్చి అత్మయోగ పరాయణులై ప్రబోధమును బడయుచున్నారు. భూతభావోద్భవకరములైన ఇంద్రియము లాత్మయోగమున కాత్మయోగాసక్తమయినపుడు యోగి ప్రబోధమును, విషయాసక్తములైనపుడు మౌనమును పొందుచున్నాడు.

ఆపూర్యమాణ మచలప్రతిష్ఠం సముద్ర మాపగి ప్రవిశంతి యద్వత్,
తద్వత్కామా యం ప్రవిశంతి సర్వేసశాంతిమాప్నోతి నకామకామీ.

టీ. ఆపూర్యమాణం=అంతటను నిండింపబడుచున్నదియును, అచలప్రతిష్ఠం=చలింపక నిలిచియున్నదియును అగు, సముద్రం = సముద్రమును, ఆపః = జలములు, యద్వత్ = ఏరీతిని, ప్రవిశంతి = ప్రవేశించుచున్నవో, తద్వత్ = ఆరీతినే, కామాః = విషయములు, సర్వే = అన్నియును, యం = ఎవనిని, ప్రవిశంతి = చేరుచున్నవో, సః = అట్టియోగి, శాంతిం = శాంతిని, ఆప్నోతి = పొందుచున్నాడు, కామకామీ = విషయాసక్తుడు, న + ఆప్నోతి = పొందడు.

తా. సముద్రము నిండియును, ఎల్లపుడును పాఱు నదులనీటిచే నెల్లపుడును నింపబడుచున్నను, చలింపక ఒకవిధమునసే యున్నరీతిని, యోగియందు సకలవిషయవాసనలును ప్రవేశించినను అతడు శాంతిని పొందుచున్నాడు. విషయములను కామించెడివాడుమాత్రము శాంతిని పొందజాలడు.

తిలకు. స్థితప్రజ్ఞుడు కర్మపరంపరలను చేసినను వానిమనస్సునందలి శాంతికి భంగము కలుగదు.

వి. సముద్రమునందు చేరినజలము సముద్రుని శాంతికి భంగము కలుగజేయునట్లు స్థితప్రజ్ఞుని కర్మము లన్నియు వాని శాంతికి భంగవు కలుగజేయకను శాంతిని కలుగజేయును.

విహాయ కామా న్యస్సర్వాన్ పుమాం శ్చరతి నిస్స్పృహాః,
నిర్మమో నిరహంకార స్స శాంతి మధిగచ్ఛతి. ౭౧

టీ. యః = ఏ, పుమాన్ = పురుషుడు, సర్వాన్ = సమస్తములైన, కామాన్ = కోరికలను, విహాయ = విడిచి, నిస్స్పృహాః = విషయాసక్తుడు గాని వాడును, నిర్మమః = మమకారము లేనివాడును, నిరహంకారః = అహంకారము లేనివాడును (అయి), చరతి = విహరించుచున్నాడో, సః = అట్టివాడు, శాంతిం = శాంతిని, అధిగచ్ఛతి = పొందుచున్నాడు.

తా. ఏ పురుషుడు సకలమైన కోరికలను విడిచి విషయాసక్తి, మమకారాహంకారములును లేనివాడై సంచరించుచున్నాడో ఆ పురుషుడు శాంతిని పొందుచున్నాడు.

తిలకు. చరతి = "జగత్తుయొక్క వ్యవహారములను చేయుచున్నాడు." అను వర్థము సరియైనది. "భిక్ష నెత్తుకొని తిరుగుచున్నాడు" అనునర్థము సరియైనది కాదు.

ఏషా బ్రాహ్మీ స్థితిః పార్థ! నైనాం ప్రాప్య విముహ్యతి,
స్థిత్వాఽస్యా మంతకాలేఽపి బ్రహ్మనిర్వాణ మృచ్ఛతి. ౭౨

టీ. హే పార్థ = ఓ అర్జునా!, ఏషా = ఇది బ్రాహ్మీసంబంధమైన, స్థితిః = స్థితి (బ్రహ్మవిద్యాయోగము). ఏనాం = దీనిని, ప్రాప్య = పొంది, న + విముహ్యతి = విమోహమును పొందడు. అంతకాలే + అపి = అంతకాలమునం దైనను, అస్యాం = ఈ యోగమునందు, స్థిత్వా = నిలిచి, బ్రహ్మనిర్వాణం = మోక్షమును, ఋచ్ఛతి = పొందుచున్నాడు.

తా. ఓ అర్జునా! ఇది బ్రహ్మవిద్యాయోగము. ఈయోగమును పొందినవాడు మరల విమోహమును బొందడు. అంతకాలమునం దైనను నీయోగమును పొందినవాడు మోక్షమును (బ్రహ్మత్వమును) పొందుచున్నాడు.

బ్రాహ్మీస్థితి = బ్రహ్మమునందలి యుునికి, బ్రహ్మప్రాప్తిపర మైన అసంగకర్మనిష్ఠ (శం, రా); బ్రహ్మవిషయకమగుస్థితి (మధ్వ; కర్మయోగమునందలి తుదకు గలుగు నుత్తమోత్తమస్థితి (తి).

వి. అంతకాలేఒపి:—ముసలితనమం దైనను (శం, రా); మృత్యుకాలమునం దైనను (మధ్వ).

తిలకు. అంతకాలేఒపి:— మరణకాలమునందు మనసులో నున్న వాసనాను సారముగ పునర్జన్మ కలుగుచున్నది. ఈస్థితి సామాన్యులకే వర్తించునపుడు బ్రాహ్మీ స్థితుడైన స్థితప్రజ్ఞునివిషయమై వేగుగ చెప్పనక్కరలేదు. మరణసమయమునందు వాసన శూన్య మగుటకు మొదటినుండియు నట్టి అభ్యాసము కావలెను.

అంతకాలే:—సమ్మోహము పోయి ఆరూఢజ్ఞానము కలిగినపుడు.

వి. భగవద్గీతయందలి చరమశ్లోకమునందు "సకలధర్మములను పరిత్యజించి శ్రీ కృష్ణపరమాత్మని శరణు పొందినవాడు ముక్తు డగు చున్నా" డని చెప్పబడినది. సర్వధర్మపరిత్యాగమును చేసి భగవద్భక్తు డగుటకు దేశ కాల నియమములను విధించలేదు. అటులే బ్రాహ్మీస్థితికిని దేశకాల ప్రమాణములను విధించుట అసంగతము. మరణసమయము నందైనను సమ్మోహమును పరిత్యజించి బ్రాహ్మీస్థితిని పొందినవారికి బ్రహ్మనిర్వాణము కలుగుట యోగశాస్త్రార్థమునకు తగియున్నది. శంక రాచార్యాదు లీ యర్థమును ప్రతిపాదించిరి. తిలకుగారు భిన్నార్థమును ప్రతిపాదించిరి.

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జునసంవాదే సాంఖ్యయోగోనామ
ద్వితీయోఒధ్యాయః.

ఇటులు ఉపనిషత్తులును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును,
శ్రీకృష్ణార్జున సంవాదమును నగు భగవద్గీతలందు
సాంఖ్యయోగమనెడి రెండవ యధ్యాయము.

రెండవ అధ్యాయమునందు భగవద్గీతాశాస్త్రమునకు పర మార్థమైన బ్రహ్మవిద్యాప్రాప్తికి ఆత్మయోగతత్త్వసాధనము సంక్షేప ముగ నుపదేశింపబడినది. అహం, త్వంపదార్థములు నాశరహిత ములు. దేహము లంతవంతములు. నిత్యానిత్యవస్తువివేకము గల స్థిత ప్రజ్ఞులు సత్యమైన ఆత్మవిషయమునను, అనిత్యమైన దేహవిషయము నను శోకమోహాములను పొందరు. స్వధర్మారాధనమువలనను నర్థ కామములు లభించుచున్నవి. మోహామును బూని స్వధర్మపరిత్యాగ మును జేయుటవలన నపకీర్తియును, నపకీర్తివలనను దుఃఖమును గలుగుచున్నవి. శోకమోహాములవలనను స్వధర్మ పరిత్యాగమును జేయుట యవివేకము. ఈ యవివేకము పోవుటకు జ్ఞాననిష్ఠను, కర్మ నిష్ఠను, యోగనిష్ఠను సంక్షేపముగను ద్వితీయాధ్యాయము సాంఖ్య బుద్ధి, కర్మబుద్ధి, యోగబుద్ధిరూపమునను దెలుపుచున్నది.

కర్మనిష్ఠయందును జ్ఞాననిష్ఠయందును సమత్వబుద్ధి గలయోగి బ్రాహ్మీస్థితిని పొందగల విధము వివరింపబడినది. బుద్ధియోగముకన్నను నితరకర్మములు మిగుల హేయములు. సాంఖ్యయోగాధ్యాయము నందలి ౫౫-వ శ్లోకమునం దీ పరమార్థము విస్పష్టము చేయబడినది. ఈ పరమార్థమునకు సాధనము స్థితప్రజ్ఞుని లక్షణమునం దింద్రియ నిగ్రహపరమైన ఆత్మయోగరూపమున వివరింపబడినది. ప్రవృత్తియందు విషయము లింద్రియముల నాకర్షించుచున్నవి. విషయాసక్తములైన ఇంద్రియములు సమ్మోహామును పొంది బుద్ధియోగమును తత్పరమైన ఆత్మయోగమును పొందజాలకున్నవి. బుద్ధియోగపరాయణములైన ఇంద్రియములు విషయములందు చరించుచున్నను ఆత్మయోగా రూఢమైన శాంతి బ్రాహ్మీస్థితిని గలుగజేయుచున్నది. యోగసంసిద్ధికి కర్మయోగము రాజయోగము. సకలకర్మలును జ్ఞానమునందు పరి సమాప్తిని పొందునటులు సకలవిజ్ఞానమును కర్మయోగమునందు పరి సమాప్తిని పొందుచున్నది. సాధకునియందు యోగము స్థిరపడుటకు మూడవ అధ్యాయము కర్మయోగముతో నారంభ మగుచున్నది.

శ్రీమద్భగవద్గీత

కర్మయోగ వివరణము

పురుషార్థమునకు జ్ఞానకర్మలలో నేది యుత్తమ మని, సంశయ నివారణార్థ మర్జునుడు మరల శ్రీకృష్ణుని అడుగుచున్నాడు. కర్మ యోగమును తెలిపెడి మూడవ అధ్యాయమునందు గల జ్ఞానయోగ ప్రశంస, కర్మయోగమునకును జ్ఞానయోగమునకును గల యవ్యవహితసంబంధమును తెలుపుచున్నది. ఈ యధ్యాయ హృదయమును గ్రహించుటకు మూడునాలు గధ్యాయములయందలి కర్మయజ్ఞపదముల యర్థగ్రహణ మత్యవసరము. జగచ్చక్రమునందు కర్మను బ్రహ్మోద్భవముగ నిరూపింపబడినది. అక్షరపరబ్రహ్మయోగాధ్యాయమునందు 'భూతభావోద్భవకరో విసర్గః కర్మసంజ్ఞితః' (౮-3) అని చెప్పబడినది. నిర్వికల్ప పరబ్రహ్మమునకు సవికల్పము కర్మమునకు మూలము. సకలభూతములయొక్క భావమును ఉద్భవమును నైన విసర్గము కర్మపరిణామమును బొందుచున్నది. కర్మము బ్రహ్మోద్భవము. ఆత్మ బుద్ధియోగమువలన కర్మచక్రమునందు ప్రవేశించుచున్నది.

బ్రహ్మమయ మైన జగత్తు కర్మమయము. కర్మమయమైన జగత్తునందు బ్రాహ్మీస్థితిని బడయుటకు కర్మస్వభావమును సమగ్రముగను తెలిసికొనవలయును. కర్మసంబంధమైన సందేహమును నివృత్తిచేసికొనుటకు కర్మయోగబుద్ధియోగములయం దేయోగము శ్రేయస్కరమో నిశ్చయించి చెప్పవలయు నని పార్థుడు పార్థసారథిని ప్రశ్నించుచున్నాడు. సాంఖ్యయోగాధ్యాయమునందు శ్రీకృష్ణుడు బుద్ధియోగమును సూచించినపుడు నిష్కామ కర్మయోగమును సూచించిన ను అర్జునుడు భేదము లేని విషయమునందు భేదబుద్ధిని బూని మరల ప్రశ్నను జేయుచున్నాడు. శ్రీకృష్ణుడు గహనమైన కర్మగతిని బోధించి విజయుని కర్మప్రవర్తకునిగా జేయుచున్నాడు.

గీతాశాస్త్రమునందలి ౧౮ అధ్యాయములందును జగచ్చక్రమునకు సహజమైన కర్మప్రసంగము గలదు. కర్మ, అకర్మ, వికర్మ, యజ్ఞకర్మ, బ్రహ్మకర్మ, నిత్యకర్మాదివిభాగములు కర్మస్వరూపస్వభావములను దెలుపుచున్నవి. దేహము కర్మక్షేత్రము, ధర్మక్షేత్రము, బ్రహ్మక్షేత్రము. కర్మ విసర్గముతో నారంభ మగుచున్నది. దేశకాలములు కర్మసంభవములు. ప్రకృతి గుణసంజాతము లైన కర్మప్రవాహములను ధర్మసాధనమునను బ్రహ్మత్వమునందు (ఆత్మత్వమునందె) లయము చేయుట కర్మయోగము.

బ్రహ్మజ్ఞానమువలెను బ్రహ్మోద్భవమైన కర్మజ్ఞానమును గహనము. సర్వగతమైన బ్రహ్మము సర్వగతమైన కర్మయందు ప్రతిష్ఠితము. కర్మజీవజాలములకు సకలార్థసాధనము. విశ్వప్రవృత్తి యంతయును కర్మబద్ధము. సనాతన వైదికధర్మ మీ పరమార్థమునకు దివ్యవ్యాఖ్యానము. విశాలమైన, నిరపేక్షమైన కర్మయోగము కాలాంతరమునను సాపేక్షమై సంకుచిత మైనది. షోడశకర్మలు కర్మపదము నధిష్ఠించినవి. సన్న్యాసము నిష్కామకర్మయోగమునకు లక్ష్యమైనది. సన్న్యాసమునకు నంతర్లక్ష్యము క్షీణించి బాహ్యలక్ష్యము ప్రమాణ మైనది. ఆత్మయోగసాధ్యమైన కర్మయోగస్థానమును కాషాయాంబరములును బాహ్యచిహ్నములును నాక్రమించి విశ్వవ్యాప్తమైనకర్మ సంకుచిత మైనది. గీతాశాస్త్రము నష్టమైన కర్మయోగశాస్త్రమును శ్రీకృష్ణార్జున సంవాదరూపమున పునరుద్ధరణమును జేయుచున్నది. రెండవ అధ్యాయమునందు సాంఖ్యయోగవిషయమునను చేసిన యుపదేశమునే మూడవ యధ్యాయము వివరించుచున్నది.

'తస్మాద్యోగాయ యుజ్యస్వ యోగఃకర్మసు కౌశలం' కర్మకౌశలమే యోగ మనియును, యోగము నారాధించుట బ్రహ్మవిద్యకు సాధన మనియును గీతాశాస్త్రము ప్రతిపాదించుచున్నది. ప్రపంచపరిణామమునందు అక్షరముననుండి బ్రహ్మమును, బ్రహ్మముననుండి కర్మ

యును నుద్భవించినవిధమును సకల ప్రవృత్తియును విస్పష్టముచేయు చున్నది. సర్వగతమైనకర్మ యోగమునకువలెను సర్వగతమైన బ్రహ్మ విద్యకు సాధనముగ నున్నది. కర్మయోగాభావమైన జ్ఞానయోగమును, జ్ఞానయోగాభావమైన కర్మయోగమును నసంభవములు. పండితపామర జనులకు సులభగ్రాహ్యమైన కర్మయోగము కర్మసన్న్యాసముకన్నను విశేషమైనను కర్మసన్న్యాసము ప్రతిష్ఠను బడసినది. కర్మయోగము వకు మానవస్వాతంత్ర్యాధర్మ పరిణామమునందుగల ప్రతిష్ఠను నుద్ధ రించగలవిధమును కర్మయోగశాస్త్రము, ముఖ్యముగను కర్మయోగా ధ్యాయము సువ్యక్తముచేయుచున్నది. గీతాశాస్త్రపాఠకులు మూడవ యధ్యాయమునందుగల గహనమైన కర్మయోగరహస్యమును గ్రహిం చుట బ్రహ్మవిద్యాప్రాప్తికి సాధనము గాగలదు.

ప్రవృత్తియందు కర్తవ్యాచరణము పండితులకును సమ్మోహమును గలుగజేయుచున్నది. ఒక కర్మయే దేశకాల పాత్రావరణములయందు బాహ్యలక్ష్యానుసారముగ విషాదానందములను గలుగజేయుచున్నది. పురుషార్థసిద్ధికి సకలకర్మలును సమానప్రయోజనములు. స్వభావ సిద్ధమైన కర్తవ్యాచరణము నిఃశ్రేయసకరము. యుద్ధకర్మవలెను కర్షక కర్మయును శ్రేయోదాయకము. యజ్ఞదాన తపములు, నిత్యకర్మలు, నైమిత్తికకర్మలు, వృత్తికర్మలు, శారీరకకర్మలు, ప్రకృతిసిద్ధములు. ప్రకృతిసిద్ధమైన కర్తవ్యాచరణమునందు సమ్మోహము నిరర్థకము.

కర్తవ్యాచరణమునందు విజయునకు గలిగిన సమ్మోహము సకల జనులకును గలుగుచున్నది. అట్టి సమ్మోహమును పోగొట్టి సకలజను లను కర్మయోగపరాయణులను జేయుట గీతాశాస్త్రమునకు పర మార్థము. అర్జునుడు యోగశాస్త్రమును వినిన తరువాతను కర్మ యోగియైన విధమునను సకలజనులును కర్మయోగులగుట కర్మయో గాధ్యాయమునకు పరమార్థము.

శ్లో. నష్టో మోహ: స్మృతి ర్లబ్ధా త్వత్ ప్రసాదాన్మయాచ్యుత !
స్థితోస్మి గతసందేహ: కరిష్యే వచనం తవ.— అ. ౧౮. శ్లో. ౭౩.

శ్రీమద్భగవద్గీత

మూడవ అధ్యాయము — కర్మయోగము

శ్లోకవివరణము:—౧-౨ కర్మయోగ - బుద్ధియోగములం దేది శ్రేయస్కర మని అర్జునప్రశ్న; ౩-౮ శ్రీకృష్ణుని కర్మయోగబోధము; ౯-౧౬ యజ్ఞకర్తావబోధము; ౧౭-౧౯ ఆత్మ యోగము; ౨౦-౨౬ కర్మ లోకసంగ్రహార్థము నియతము; ౨౭-౩౩ కర్మ ప్రకృతిగుణసంభవము; ౩౪ రాగద్వేషముల బలము; ౩౫ స్వధర్మ పరధర్మములు; ౩౬ పురుషుడు పాపమును జేయు విషయమై అర్జునప్రశ్న; ౩౭-౪౧ కామ క్రోధ శత్రుసంహారమునకు సాధన మింద్రియనిగ్రహము; ౪౨-౪౩ ఆత్మయోగపరమైన పూర్ణయోగము.

జ్యాయసీ చే త్కర్మణ స్తే మతా బుద్ధి ర్జనార్దన!,
త త్కిం కర్మణి ఘోరే మాం నియోజయసి కేశవ!. ౧

టీ. హేజనార్దన = ఓ కృష్ణా!, బుద్ధిః = జ్ఞానము, కర్మణాః = కర్మకంటెను, జ్యాయసీ = శ్రేష్ఠమైనది (అని), తే = నీయొక్క, మతా + చేత్ = అభిప్రాయమగునేని, హేకేశవ = ఓ కృష్ణా!, తత్ = అప్పుడు, ఘోరే=భయంకరమైన,కర్మణి= కర్మయందు, మాం= నన్ను, కిం + నియోజయసి = ఏల నియోగించుచున్నావు?

తా. ఓ శ్రీకృష్ణా! కర్మకంటెను జ్ఞానము శ్రేయస్కరమైన దని నీ యభిప్రాయ మైనయెడలను న న్నీభయంకరమైన యుద్ధకర్మయం దేల నియోగించెదవు?

వి. ఘోరే కర్మణి=భయంకరమైన యుద్ధకర్మమందు. (శం, మధ్వ;)ఇంద్రియ వ్యాపారకర్మమందు (రా).

బుద్ధిః=సాంఖ్యము, జ్ఞానము.

తిలకు. రెండవ అధ్యాయమునందు కర్మకంటె సమబుద్ధియే శ్రేష్ఠ మని తెలుపబడినది. కాని సకలజీవములును, కర్మలను జేయవలయునను నర్థము స్థిరపడలేదు. మూడవ అధ్యాయమునందును, నాల్గవ అధ్యాయమునందును జీవములకు కర్మయోగము ప్రకృతిసిద్ధ మని ప్రతిపాదింపబడుచున్నది.

వ్యామిశ్రేణేవ వాక్యేన బుద్ధిం మోహయసీవ మే,
తదేకం వద నిశ్చిత్య యేన శ్రేయోఽహ మాప్నుయామ్. 2

టీ. వ్యామిశ్రేణ + ఇవ = కలసిపోయినదానివలె నున్న, వాక్యేన = మాటల చేత, మే = నాయొక్క, బుద్ధిం = బుద్ధిని, మోహయసి + ఇవ = మోహింప జేయుచున్నవానివలె నున్నావు. తత్ = అందువలనను, అహం = నేను, యేన = దేని చేతను, శ్రేయః = శ్రేయస్సును, ఆప్నుయాం = పొందుదునో, ఏకం = ఒక్కదానిని, నిశ్చిత్య = నిశ్చయించి, వద = చెప్పుము.

తా. నీవు రెండువిధములుగ జెప్పుచున్నావు. కర్మ గొప్పదని యొకమాటు, జ్ఞానము గొప్పదని ఇంకొకమాటును చెప్పుటవలన నా బుద్ధి మోహమును బొందుచున్నది. అందువలన రెండుమార్గములలోను ఏ మార్గము నాకు శ్రేయోదాయకమో నిశ్చయించి తెలుపుము.

శ్రీ భగవానువాచ : భగవంతుడు పలికెను :—

లోకేఽస్మిన్ద్వివిధా నిష్ఠా పురా ప్రోక్తా మయాఽనఘ!,
జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్. 3

టీ. హే అనఘ=పాపరహితుడ వయిన ఓ అర్జునా!, అస్మిన్ = ఈ, లోకే= లోకమునందు, పురా = వెనుకటి అధ్యాయమునందు, మయా=నాచేతను, సాంఖ్యానాం = సాంఖ్యులకు, జ్ఞానయోగేన = జ్ఞానయోగముచేతను, యోగినాం = యోగులకు, కర్మయోగేన = కర్మయోగముచేతను, ద్వివిధా = రెండువిధములను, నిష్ఠా = నిష్ఠ, ప్రోక్తా = చెప్పబడినది.

తా. ఈలోకమునందు సాంఖ్యులకు జ్ఞానయోగము, యోగులకు కర్మయోగము అను రెండువిధములను నిష్ఠను నేను పూర్వము చెప్పియుంటిని.

వి. పురా = పూర్వము, సృష్ట్యాదియందు (శం;) రెండవ అధ్యాయమునందు (తిలకు). సాంఖ్యానాం = ఆత్మానాత్మవివేకజ్ఞానవంతులకు, యోగినాం = నిష్కామ కర్మయోగులకు.

తిలకు. వేదవేదాంగములయందు బ్రహ్మవిద్యకు సాంఖ్యము (నివృత్తిమార్గము), యోగము (ప్రవృత్తిమార్గము) రెండును సాధనములుగ నిరూపింపబడినవి. రెండు నిష్ఠలును స్వతంత్రసాధనములు. ఆ స్వతంత్రసాధనములందు ప్రవృత్తిసాధనమును మూడవ అధ్యాయము విశ్రుతము చేయుచున్నది.

న కర్మణా మనారంభా న్నైష్కర్మ్యం పురుషోఽశ్నుతే,
నచ సన్న్యసనా దేవ సిద్ధిం సమధిగచ్ఛతి. ౪

టీ. పురుషః = పురుషుడు, కర్మణాం = కర్మలయొక్క, అనారంభాత్ = ఆచరింపకపోవుటవలనను, నైష్కర్మ్యం = కర్మశూన్యతను, న + అశ్నుతే = పొందడు; సన్న్యసనాత్ + ఏవ = సన్న్యాసమువాత్రమునను, సిద్ధిం = సిద్ధిని, న + సమధిగచ్ఛతి + చ = పొందుటయును లేదు.

తా. పురుషుడు కర్మలను చేయకపోవుటవలనను ఫలరహితకర్మయోగమును పొందడు; కర్మలను విడిచినంతమాత్రమునను నిష్కామకర్మసిద్ధిని పొందడు.

సిద్ధిం:–జ్ఞానయోగనిష్ఠను (శం); సిద్ధిని (రా); మోక్షమును (మధ్వ).

తిలకు. నైష్కర్మ్యం = సన్న్యాసమార్గీయులను టీకాకారులు నైష్కర్మ్య మనగా జ్ఞానమార్గ మని అర్థము చెప్పిరి. కర్మలు నిత్యములు, నైమిత్తికములు, కామ్యములు, నిషిద్ధములు మొదలగునవి వేదాంత మీమాంసాశాస్త్రమునందును, ధర్మశాస్త్రములందును బహువిధములుగ చర్చింపబడినవి. నైష్కర్మ్యము కర్మశూన్యత యును, కర్మసన్న్యాసమును కాజాలదు. కర్మశూన్యస్థితి జీవజాలమునకు అసాధ్యము. నైష్కర్మ్యసిద్ధి కర్మఫలమునం దనాసక్తిచే కలుగును, సన్న్యాసముచే కలుగదు.

నైష్కర్మ్యము కర్మలను జేయుచు కర్మఫలమునం దాసక్తి లేకుండుటవలన గలుగును. ఇదియే గీతాశాస్త్రమునందలి కర్మయోగము.

న హి కశ్చిత్ క్షణ మపి జాతు తిష్ఠ త్యకర్మకృత్,
కార్యతే హ్యవశః కర్మ సర్వః ప్రకృతిజై ర్గుణైః. ౫

టీ. కశ్చిత్ = ఎవడును, జాతు = ఒకప్పుడును, క్షణమపి = క్షణమైనను, అకర్మకృత్ = కర్మము చేయనివాడై, న + తిష్ఠతి + హి = ఉండడుగదా!, ప్రకృతిజైః = ప్రకృతివల్లను బుట్టిన, గుణైః = గుణములచేతను, సర్వః = ప్రతివాడును, అవశః = అస్వాధీనుడై, కర్మ = కర్మమును, కార్యతే హి = చేయింపబడుచున్నాడుగదా!

తా. ప్రతివాడును ప్రకృతివలన బుట్టిన గుణములచేతను అవశముగాను కర్మము చేయింపబడుచున్నాడు. కావున నెవడును ఒక్కక్షణమైనను కర్మమును చేయకుండ నుండడు.

వి. ప్రకృతి = స్వభావము:– సాత్త్వికము, రాజసము, తామసము.
గుణములు :—సత్త్వము, రజస్సు, తమస్సు.

కర్మేంద్రియాణి సంయమ్య య ఆస్తే మనసా స్మరన్,
ఇంద్రియార్థా న్విమూఢాత్మా మిథ్యాచార స్స ఉచ్యతే. ౬

టీ. యః=ఎవడు, కర్మేంద్రియాణి = కర్మేంద్రియములను, సంయమ్య = బిగ బట్టి, మనసా = మనస్సుచేతను, ఇంద్రియార్థాన్ = శబ్దాది విషయములను, స్మరన్ = చింతించుచు, ఆస్తే = ఉండునో, సః = వాడు, విమూఢాత్మా = వివేకము లేనివాడు, మిథ్యాచారః = కపటమైన యాచారము గలవాడు (అని), ఉచ్యతే = చెప్పబడు చున్నాడు.

తా. ఎవడు కర్మేంద్రియవ్యాపారముల నరికట్టి మనస్సునందు విషయము లను కోరుచుండునో, అట్టివాడు, ఆత్మజ్ఞానము లేక కేవలము మిథ్యాచారు డని పించుకొనుచున్నాడు. అ. ౩. ౬౫, ౬౬ శ్లోకము లీ యర్థమును తెలుపుచున్నవి.

ఇంద్రియములు, ఇంద్రియార్థములు, విషయములు.

జ్ఞానేంద్రియములు	కర్మేంద్రియములు	భూతములు	గుణములు.
శ్రోత్రము	వాక్కు	ఆకాశము	శబ్దము
త్వక్కు	పాణి	వాయువు	స్పర్శము
చక్షువు	పాదము	తేజస్సు	రూపము
జిహ్వ	పాయువు	అప్పు	రసము
ఘ్రాణము	ఉపస్థము	పృథివి	గంధము

ఇంద్రియములు మనస్సుతో చేరి ౧౧. పంచభూతములు ౫, పంచతన్మాత్రలు (విషయములు) ౫, జ్ఞానేంద్రియములు ౫, కర్మేంద్రియములు ౫, బుద్ధిచిత్తాహం కారములు ౩, ప్రకృతి ౧ చేరి ౨౫ తత్త్వములు. ఆత్మ, పరమేశ్వరుడు ౨౬-వ తత్త్వము.

యస్త్వింద్రియాణి మనసా నియమ్యారభ తేఽర్జున!
కర్మేంద్రియైః కర్మయోగ మసక్త స్స విశిష్యతే. ౭

టీ. హే అర్జున = ఓ అర్జునా!, యః+తు = ఎవడైతే, ఇంద్రియాణి = జ్ఞానేంద్రియములను, మనసా = మనస్సుచేతను, నియమ్య = నియమించి, కర్మేంద్రి

యోగః = కర్మేంద్రియములచేతను, కర్మయోగం = కర్మయోగమును, అసక్తః = సంగ రహితుడై, ఆరభతే = చేయుచున్నాడో, సః = వాడు, విశిష్యతే=అధికుడగు చున్నాడు.

తా. ఎవడైతే జ్ఞానేంద్రియములను మనస్సుచేత నరికట్టి కర్మేంద్రియముల చేతను ఫలాసక్తి లేక కర్మయోగమును చేయుచున్నాడో వాడు, విశేషమును బొందుచున్నాడు.

వి. విశిష్యతే :—మిథ్యాచారునికంటె (శం); జ్ఞాననిష్ఠాపరునికంటె (రా); (తిలకు).

నియతం కురు కర్మ త్వం కర్మ జ్యాయో హ్యకర్మణః,
శరీరయాత్రాఽపి చ తే న ప్రసిద్ధ్యే దకర్మణః. ౮

టీ. త్వం = నీవు, నియతం = నియతమైన, కర్మ = కర్మను, కురు = చేయుము. అకర్మణః = కర్మ చేయకుండుటకంటె, కర్మ = కర్మ, జ్యాయః + హి = శ్రేష్ఠమైనది కదా! అకర్మణః = కర్మ చేయని, తే = నీకు, శరీరయాత్రా + అపి = శరీరయాత్ర యును, న + ప్రసిద్ధ్యేత్ = సిద్ధింపదు.

తా. నీవు నియతకర్మను జేయుము. కర్మ చేయకుండుటకంటె చేయుట మేలు గదా! కర్మ చేయనివానికి శరీరయాత్రయును బాగుగ సిద్ధింపదు.

వి. అకర్మణః = కర్మ లేకుండుటకంటెను (శం); జ్ఞాననిష్ఠకంటెను (రా); నియతం = శాస్త్రము విధించిన (శం); వ్యాప్తమైన (రా); వర్ణాశ్రమోచితమైన (మధ్వ); నియమింపబడిన (తిలకు).

యజ్ఞార్థా త్కర్మణోఽన్యత్ర లోకోఽయం కర్మబంధనః,
తదర్థం కర్మ కౌంతేయ ! ముక్తసంగ స్సమాచర. ౯

టీ. హే కౌంతేయ = ఓ అర్జునా!, యజ్ఞార్థాత్ = యజ్ఞార్థమైన, కర్మణః= కర్మకంటె, అన్యత్ర = అన్యమగు కర్మవలనను, అయం = ఈ, లోకః = లోకము, కర్మబంధనః = కర్మమే బంధముగ గలది. తదర్థం = యజ్ఞముకొఱకు, ముక్తసంగః = సంగమును విడిచినవాడవై, కర్మ = కర్మను, సమాచర = బాగుగ జేయుము.

తా. అర్జునా! యజ్ఞముకొరకు గానియితరకర్మము లీలోకసంబంధమైన బంధ హేతువు లగుచున్నవి. కావున ఫలాపేక్షలేక యజ్ఞముకొరకు కర్మమును జేయుము.

వి. గీతార్థమును గ్రహించుటకు యజ్ఞపదార్థమును గ్రహించుట యవసరము. యజ్ఞవిషయమై 3, 4, 17 ఆధ్యాయములందు వివరములు గలవు. యజ్ఞము లన్నియును కర్మపరములు. ద్రవ్యసాధ్యములగు యజ్ఞములకంటె జ్ఞానయజ్ఞము మేలు. అ. 4, 33, 33. యజ్ఞఃశ్రీ "యజ్ఞోవై విష్ణుఃశ్రీ" అను శ్రుతివలనను, యజ్ఞమనగా విష్ణువు-ఈశ్వరార్పణముగ జేసెడి కర్మలు యజ్ఞము లని శంకర, మధ్వ, రామానుజులు వ్యాఖ్యానములు చేసియున్నారు. పూర్వమీమాంసా శాస్త్రమునందు యజ్ఞము శ్రౌతకర్మపరముగనే అర్థము చేయబడినది. ఉత్తరమీమాంసాశాస్త్రమునందు గీతయందువలెనే యజ్ఞము బహువిధములైన యజ్ఞములను తెలుపుమన్నది. ఆరంభమునందు కామ్యముల కేర్పడిన యజ్ఞములు క్రమముగా జ్ఞానపరములై మోక్షసాధనములై బ్రహ్మయజ్ఞముగను, ఆత్మయజ్ఞముగను పరిణమించినవి. ఫలాపేక్ష లేక చేయబడెడి సర్వకర్మలును స్మార్తములైనను లౌకికములైనను యజ్ఞకర్మలేయని తిలకుగారు వ్యాఖ్యానము చేసియున్నారు. పరోపకారముకొరకును, ఈశ్వరుని నిమిత్తమును చేసెడి కర్మములు యజ్ఞము లని గాంధిగారు వ్రాసియున్నారు. సకల కర్మములును బ్రహ్మవిద్యాయోగమున కేర్పడినందున సకల యజ్ఞములును ఆత్మసాక్షాత్కారమున కేర్పడిన విధమును గీతాపాఠకులు గ్రహింపవలయును.

యజ్ఞఃశ్రీ:—యజతీతి యజ్ఞఃశ్రీ. యజ ధాతువునకు పూజ, సంగము, దానము అని అర్థములు గలవు.

సహయజ్ఞాఃశ్రీ ప్రజాఃశ్రీ సృష్ట్వాశ్రీ పురోవాచ ప్రజాపతిఃశ్రీ,
అనేనశ్రీ ప్రసవిష్యధ్వమేషశ్రీ వోఽస్త్విష్టకామధుక్. ౧౦

టీ. ప్రజాపతిఃశ్రీ = బ్రహ్మ, పురా = పూర్వము, సహయజ్ఞాఃశ్రీ = యజ్ఞములతో గూడిన, ప్రజాఃశ్రీ = ప్రజలను, సృష్ట్వాశ్రీ = సృజించి, ఉవాచ = పలికెను. అనేనశ్రీ = దీనిచేతను, ప్రసవిష్యధ్వంశ్రీ = వృద్ధిపొందుడు. ఏషఃశ్రీ = ఇది, వఃశ్రీ = మీకు, ఇష్టకామధుక్శ్రీ = ఇష్టములను పితుకునది, అస్తుశ్రీ = అగుగాక !

తా. ప్రజాపతి పూర్వము ప్రజలను యజ్ఞములతోగూడను సృజించి వారికిటులు చెప్పెను; "మీరు యజ్ఞమువలనను వృద్ధిని పొందుడు. మీ కిది కోరికల నిచ్చును." అని.

వి. ప్రజాపతిః :–బ్రహ్మ (శం); సర్వేశ్వరుడు (రా).

ప్రసవిష్యధ్వం-పుట్టింపుడు, వృద్ధి పొందుడు.

దేవాన్ భావయతానేన తే దేవా భావయంతు వః,
పరస్పరం భావయంతః శ్రేయఃి పర మవాప్స్యథ. ౧౧

టీ. అనేన = దీనిచేత (యజ్ఞముచేత), దేవాన్ = దేవతలను, భావయత = భావింపుడు; తే దేవాః = ఆ దేవతలు, వః = మిమ్ము, భావయంతు = భావింతురు గాక!, పరస్పరం = ఒండొరులను, భావయంతః = భావించుచున్నవారలై, పరం= ఉత్కృష్టమైన, శ్రేయః = శ్రేయస్సును, అవాప్స్యథ = పొందగలరు.

తా. యజ్ఞములు ఇంద్రియములను సంభావించునపుడు కామ్యములు సిద్ధించుచు బంధన మేర్పడును; ఇంద్రియాధిదేవతలను సంభావించునపుడు ఆత్మపరములై మోక్షము గలుగును.

వి. భావించుట—వృద్ధిపొందుట, పోషించుట, పూజించుట, సంతోషపెట్టుట, సంభావించుట

పరం శ్రేయః = మోక్షము.

దేవతలు = వేదశాస్త్ర గురుప్రతిపాదితు లయిన యా దేవతలు; ఇంద్రియాధిష్ఠితములైన అధిదేవతలు.

ఇష్టాన్భోగాన్హి వో దేవా దాస్యంతే యజ్ఞభావితాః,
తైర్దత్తా నప్రదాయైభ్యో యో భుంక్తే స్తేన ఏవ సః. ౧౨

టీ. యజ్ఞభావితాః = యజ్ఞములచేత సంభావింపబడినట్టి, దేవాః = దేవతలు (ఇంద్రియాధిదేవతలు), వః = మీకొఱకు, ఇష్టాన్ = ఇష్టములగు, భోగాన్ = భోగములను, దాస్యంతే + హి = ఇయ్యగలరు. తైః = వారిచేతను, దత్తాన్ = ఇయ్యబడినవానిని, ఏభ్యః = వీరికొరకు, అప్రదాయ = ఇయ్యక, యః = ఎవడు, భుంక్తే = భుజించునో, సః = వాడు, స్తేన + ఏవ = దొంగయే.

తా. యజ్ఞములచేతను సంభావింపబడిన దేవతలు కామఫలముల నిచ్చుచున్నారు. దేవదత్తములైన సంపదలను దేవతలకు గాక స్వోపభోగమునకు వినియోగించెడివాడు దొంగ గాని హోత గాడు.

యజ్ఞలబ్ధములైన సంపదలను దైవప్రవృత్తుల నారాధించుటకు వినియోగింపక ఆసుర ప్రవృత్తులకు వినియోగించెడివా డాత్మహరణమును చేయుచున్నాడు.

యజ్ఞశిష్టాశిన స్సంతో ముచ్యంతే సర్వకిల్బిషైః,
భుంజతే తే త్వఘం పాపా యే పచం త్యాత్మకారణాత్. ౧౩


టీ. యే తు = ఎవరైతే, ఆత్మకారణాత్ = విషయోపభోగార్థము (ఆసుర భోగార్థము, కామ్యనిమిత్తార్థము), పచంతి = పచనముచేయుచున్నారో, పాపాః = పాపులైన, తే = వారు, అఘం = పాపమును, భుంజతే = అనుభవించుచున్నారు. సంతః = సత్పురుషులు, యజ్ఞశిష్టాశినః = యజ్ఞ శేషమును (దైవప్రసాదమును, మోక్షమును) అనుభవించుచు, సర్వకిల్బిషైః = సమస్తపాపములచేతను, ముచ్యంతే= విడువబడుచున్నారు.

తా. ఎవరు విషయోపభోగార్థము పచనముచేయుచున్నారో పాపులైనవారు, పాపము ననుభవించుచున్నారు. సత్పురుషులు యజ్ఞ శేషమును భుజించుచు సకలపాపములనుండియును విముక్తు లగుచున్నారు.

శ్రౌతకర్మ పంచయజ్ఞములను విధించుచున్నది. ౧. దేవయజ్ఞము (హోమము), ౨. పితృయజ్ఞము (తర్పణము), ౩. నృయజ్ఞము (అతిథిపూజ), ౪. బ్రహ్మయజ్ఞము (వేదాధ్యయనము), ౫. భూతయజ్ఞము (బలి), పంచయజ్ఞ శేషమును భుజించుట ధర్మము.

మానవు డనుదినమును ౧. కోయుట, ౨. నూఱుట, ౩. విఱుచుట, ౪. వండుట, ౫. తుడుచుట మొదలగు కృత్యములయందు చేసెడి భూతహింసకు పంచయజ్ఞములు పరిహారములు.

యజ్ఞ మాత్రార్థ మైనపుడు మోక్షమును, ఇంద్రియార్థ మైనపుడు పాపమును గలుగుచున్నది.



"అగ్నౌ ప్రాస్తాహుతి స్సమ్యగాదిత్య ముపతిష్ఠతే,
ఆదిత్యాజ్జాయతే వృష్టిః వృష్టేరన్నం తతః ప్రజాః."

అన్నాద్భవంతి భూతాని పర్జన్యా దన్నసంభవః,
యజ్ఞాద్భవతి పర్జన్యో యజ్ఞస్తు కర్మసముద్భవః. ౧౪
కర్మ బ్రహ్మోద్భవం విద్ధి బ్రహ్మాక్షరసముద్భవమ్,
తస్మాత్సర్వగతం బ్రహ్మ నిత్యం యజ్ఞే ప్రతిష్ఠితమ్. ౧౫

టీ. అన్నాత్ = అన్నమువలనను, భూతాని = భూతములు (ప్రాణులు), భవంతి = కలుగుచున్నవి; పర్జన్యాత్ = పర్జన్యునివలనను, అన్న సంభవః = అన్నము కలుగుచున్నది; యజ్ఞాత్ = యజ్ఞమువలనను, పర్జన్యః = పర్జన్యుడు, భవతి = కలుగుచున్నాడు; యజ్ఞః = యజ్ఞము, కర్మసముద్భవః = కర్మమువలనను గలుగుచున్నది; కర్మ = కర్మము, బ్రహ్మోద్భవం = బ్రహ్మమువలనను బుట్టినదానినిగాను, బ్రహ్మ = బ్రహ్మము, అక్షరసముద్భవం = అక్షరునివలనను బుట్టినదిగను, విద్ధి = తెలిసికొనుము, తస్మాత్ =అందువలనను, సర్వగతం = అంతటను వ్యాపించిన, బ్రహ్మ = బ్రహ్మము, నిత్యం = ఎల్లప్పుడును, యజ్ఞే = యజ్ఞమునందు, ప్రతిష్ఠితం = ప్రతిష్ఠింపబడినదానిగను, విద్ధి = తెలిసికొనుము.

తా. ప్రవృత్తియం దన్నమువలనను భూతములును, పర్జన్యునివలన నన్నమును, యజ్ఞమువలనను పర్జన్యుడును, కర్మమువలనను యజ్ఞమును, బ్రహ్మమువలన కర్మయును,

అక్షరమువలన బ్రహ్మమును గలుగుచున్నవి. అందువలనను సర్వగతమైన బ్రహ్మము నిత్యమైన యజ్ఞమునందు ప్రతిష్ఠిత మైయున్నది.

వి. బ్రహ్మ = వేదము (శం); ప్రకృతి పరిణామ రూపమగు శరీరము (రా); పరమాత్మ (మధ్వ); తిలకుగారిది రామానుజమతము.

అక్షరః = పరమాత్మ (శం); (తిలకు); జీవాత్మ (రా); అక్షరములతో గూడిన వేదము (మధ్వ).

ఏవం ప్రవర్తితం చక్రం నానువర్తయ తీహ యః,
అఘాయు రింద్రియారామో మోఘం పార్థ! స జీవతి. 16

టీ. హే పార్థ = ఓ అర్జునా!, ఏవం = ఈరీతిని, ప్రవర్తితం = ప్రవర్తింపజేసిన, చక్రం = జగచ్చక్రమును, ఇహ = ఈ లోకమునందు, యః = ఎవడు, న + అనువర్తయతి = అనుసరించి ప్రవర్తింపడో, సః = వాడు, అఘాయుః = పాపమే ఆయువుగ గలవాడును, ఇంద్రియారామః = ఇంద్రియ క్రీడాసక్తుడును (విషయాసక్తుడు) కావున, మోఘం = వ్యర్థముగా, జీవతి = బ్రతుకుచున్నాడు.

తా. ఈ రీతిని ప్రవర్తించుచున్న జగచ్చక్రము నీ లోకమునం దెవరనుసరించి ప్రవర్తింపరో వారు విషయాసక్తు లై పాపములను జేయుచు వ్యర్థముగ జీవనమును గడపుచున్నారు.

వి. చక్రం = జగచ్చక్రము (శం); చక్రమువలె తిరుగుచున్న దానిని (రా); నిత్యములైన అక్షరములు భూతములచే స్ఫుటపఱుపబడినవి (మధ్వ).

ఇంద్రియారామః = ఇంద్రియములచేత విషయాసక్తుడు (శం); ఆత్మారాముడు గాక ఇంద్రియారాముడు (రా).

అక్షరము జగచ్చక్రమునకు మూలమై భూతరూపమునను పరిణమించుచున్నది. భూతములు తిరిగియు అక్షరమును చేరుచున్న వి. ప్రవృత్తికిని, నివృత్తికిని యజ్ఞము సామాన్యసాధనము.

కర్మసాధన లోకద్వైపునను మోక్షమునకును, సుఖమునకును, ఆత్మయోగమునకును, వేఱొకద్వైపునను బంధమునకును, దుఃఖమునకును, దేహాభిమానమునకును సాధనములు. యజ్ఞకర్మములు నిష్కామకర్మలు ఆత్మయోగమునకును, కామ్యకర్మములు, ఇంద్రియకర్మలు జననమరణములకును సాధనములు.

య స్త్వాత్మరతి రేవ స్యా దాత్మతృప్త శ్చ మానవః,
ఆత్మన్యేవ చ సంతుష్ట స్తస్య కార్యం న విద్యతే. ౧౭

టీ. యః + తు = ఏమానవుడైతే, ఆత్మరతిః = ఆత్మయందే ప్రీతిగలవాడును, ఆత్మతృప్తః = ఆత్మచేతనే తృప్తిని పొందువాడును, ఆత్మని + ఏవ = ఆత్మయందే, సంతుష్టః + చ = సంతోషపడువాడును, స్యాత్ = అగునో, తస్య = వానికి, కార్యం = కావలసినపని, న విద్యతే = లేదు.

తా. ఆత్మయందే ఆనందమును, సంతృప్తిని, సంతోషమును అనుభవింపగల వానికి, (విషయేంద్రియ ప్రాప్యము లేక ఇంద్రియము లాత్మలగ్నము లగుటంజేసి) పొందవలసిన కర్మఫలము లేదు.

వి. ఆత్మ—కూటస్థుడు (శం, రా); పరమాత్మ (మధ్వ).

కార్యం—స్వీయము లని చెప్పదగిన కార్యములు (తిలకు).

తస్య—ఆత్మరతికి (శం;) అతనికి (రా); అసంప్రజ్ఞాత సమాధియం దున్న వానికి (మధ్వ). ఆత్మయోగికి.

నైవ తస్య కృతేనార్థో నాకృతే నేహ కశ్చన,
న చాస్య సర్వభూతేషు కశ్చి దర్థవ్యపాశ్రయః. ౧౮

టీ. తస్య = అట్టివానికి, ఇహ = ఈలోకమునందు, కృతేన = కర్మము చేయుటచేతను, అర్థః = ప్రయోజనము, న + ఏవ = లేనేలేదు. అకృతేన = కర్మముచేయకపోవుటచేతను, కశ్చన = ఏమియును (ప్రత్యవాయమును), న = లేదు. అస్య = ఇతనికి, సర్వభూతేషు = సర్వభూతములయందును, అర్థవ్యపాశ్రయః = ప్రయోజనమును గోరిన ఆశ్రయము, కశ్చిత్ = ఒకటియు, న = లేదు.

తా. ఆత్మనిష్ఠగలవానికి లోకమునం దేకార్యమును జేయుటవలనను ప్రయోజనము లేదు; చేయకపోవుటవలనను హాని లేదు. వానికి సకలభూతములనుండియును ఎట్టి ప్రయోజనమును పొందుటకు ఆశ్రయింపవలసినపని లేదు.

తస్మా దసక్త స్సతతం కార్యం కర్మ సమాచర,
అసక్తో హ్యాచరన్ కర్మ పర మాప్నోతి పూరుషః. ౧౯

టీ. తస్మాత్ = అందువలనను, త్వం = నీవు + అసక్తః = ఫలాసక్తిలేని వాడవై, సతతం = ఎల్లప్పుడును, కార్యం = చేయదగిన, కర్మ = కర్మమును, సమాచర = లెస్సగా జేయుము. అసక్తః = సంగము లేనివాడై, కర్మ = కర్మమును, ఆచరన్ = చేయుచున్న, పూరుషః = పురుషుడు, పరం = మోక్షమును, ఆప్నోతి హి = పొందుచున్నాడుగదా!

తా. ఫలాసక్తిలేకను కర్మచేసెడి పురుషుడు మోక్షమును పొందుచున్నాడు. కావున నీ వెల్లపుడును ఫలాపేక్ష లేకుండ నియత మగు కర్మను చేయుము.

వి. పరం = మోక్షము (శం); ఆత్మ (రా). పరమాప్నోతి = సత్త్వశుద్ధివలనను కర్మయోగి మోక్షమును పొందుచున్నాడు (శం); కర్మయోగమే ఆత్మదర్శనసాధనమునకు శ్రేయస్కరము (రా); అసంప్రజ్ఞాతస్థితికి కర్మయోగమే సాధనము (మధ్వ).

జీవన్ముక్తునకును ఫలాపేక్ష లేక కర్మలను చేయుట తప్పదు. భగవంతుడే కర్మములను చేయునప్పుడు మనుజులవిషయమై చెప్ప నవసరమే లేదు (తిలకు).

కర్మణైవ హి సంసిద్ధి మాస్థితా జనకాదయః,
లోకసంగ్రహ మేవాపి సంపశ్యన్ కర్తు మర్హసి. ౨౦

టీ. జనకాదయః = జనకుడు మొదలగువారు, కర్మణైవ = నిష్కామకర్మ చేతనే, సంసిద్ధిం = సంసిద్ధిని, ఆస్థితాః + హి = పొందిరిగదా!, త్వం = నీవు, లోకసంగ్రహం + ఏవ = లోకక్షేమమునే, అపి = అయినను, సంపశ్యన్ = లెస్సగా విచారించువాడవై, కర్మ = కర్మమును, కర్తుం = చేయుటకు, అర్హసి = తగియున్నావు.

తా. జనకుడు మొదలగు రాజఋషులు నిష్కామకర్మను జేసి జీవన్ముక్తులైరి. నీవు ప్రజలక్షేమమునుబట్టియైనను కర్మలను చేయవలయును.

వి. సంసిద్ధిః = మోక్షము (సత్త్వశుద్ధిద్వారమునను కర్మయోగికి గలుగును) (శం); జ్ఞానయోగికిని కర్మయోగాచరణ మాత్మదర్శనవిషయమున శ్రేష్ఠము (రా); కర్మ అపరోక్షజ్ఞానముద్వారా మోక్షమునకు సాధనము (మధ్వ); తిలకుగారు రామానుజులతో నేకీభవించిరి.

రామానుజులును తిలకుగారును దీనిని రెండుభాగములుగను విభజించినారు.

య ద్య దా చరతి శ్రేష్ఠ స్తత్త దే వేతరో జనః,
స యత్ ప్రమాణం కురుతే లోక స్తద నువర్తతే. ౨౧

టీ. యత్ యత్ = ఎద్దానిని, శ్రేష్ఠః = శ్రేష్ఠుడు, ఆచరతి = చేయుచున్నాడో, తత్తదేవ = అద్దానినే, ఇతరః = ఇతరమైన, జనః = జనము, ఆచరతి = చేయుచున్నది. సః = అతడు, యత్ ప్రమాణం = ఏది ప్రమాణముగను, కురుతే = చేయుచున్నాడో, లోకః = లోకము, తత్ = దానిని, అనువర్తతే = అనువర్తించుచున్నది.

తా. శ్రేష్ఠు లెటులు ప్రవర్తింతురో సామాన్యులును అటులు ప్రవర్తించు చుందురు. అత డేది ప్రమాణముగను జేయునో ప్రజలును అటులు ప్రవర్తింతురు.

వి. శ్రేష్ఠః = ప్రధానుడు (శం); శాస్త్రానుభవజ్ఞానములయందు ప్రసిద్ధుడు (రా); ఆత్మజ్ఞానిష్ఠుడైన కర్మయోగి (తిలకు).

న మే పార్థా ఽస్తి కర్తవ్యం త్రిషు లోకేషు కించన,
నా ఽనవాప్త మవాప్తవ్యం వర్త ఏవ చ కర్మణి. ౨౨

టీ. హేపార్థ = ఓ అర్జునా! మే=నాకు, త్రిషు లోకేషు = మూల్లోకముల యందును, కర్తవ్యం = విధ్యుక్తమగు కర్మము, కించన = కొంచెమైనను, న + అస్తి = లేదు; అనవాప్తవ్యం = పొందబడనిదియును, అవాప్తవ్యం = పొందవలసినదియును, న=లేదు; (అయినను), కర్మణి + ఏవ = కర్మమందే, వర్త + ఏవ = ఉన్నానుగదా!

తా. అర్జునా! నాకు మూల్లోకములందును విధాయకమైన పని ఏదియును లేదు. నాకు లేని విశేషముగాని కావలసిన విశేషముగాని లేదు. అయినను నేను కర్మములను చేయుచునేయున్నాను.

యది హ్యహం న వర్తేయం జాతు కర్మ ణ్యతంద్రితః,
మమ వర్త్మా ఽనువర్తంతే మనుష్యాః పార్థ ! సర్వశః. ౨౩

టీ. హేపార్థ = ఓ అర్జునా!, అహం = నేను, అతంద్రితః = అప్రమత్తుడనై, కర్మణి = కర్మమందు, న వర్తేయం + యది = ప్రవర్తింప కుండునేని, మనుష్యాః = మనుష్యులు, సర్వశః = సర్వవిధములను, మమ = నాయొక్క, వర్త్మ = మార్గమును, అనువర్తంతే హి = అనుసరించి ప్రవర్తింతురుగదా!

తా. ఓ అర్జునా! నే నెప్పుడును అప్రమత్తుడనై కర్మములను చేయనేని ప్రజలు సర్వవిధములను నేను చేయునట్లే చేయుచుందురు.

ఉత్సీదేయు రిమే లోకా న కుర్యాం కర్మచే దహమ్,
సంకరస్య చ కర్తా స్యా ముపహన్యా మిమాస్సి ప్రజాః. 24

టీ. అహం = నేను, కర్మ = కర్మమును, న + కుర్యాం + చేత్ = చేయని యెడలను, ఇమే = ఈ, లోకాః = లోకములు, ఉత్సీదేయుః = నశించును; సంకరస్య + చ = సంకరమునకును, కర్తా = కర్తను, స్యాం = అగుదును. ఇమాః = ఈ ప్రజాః = ప్రజలను, ఉపహన్యాం = చెఱచినవాడ నగుదును.

తా. నేను కర్మములను చేయనియెడల నీ లోకము లన్నియును నశించును. ఈ ప్రజలకు ధర్మసంకరమున చేసినవాడనై వారిని చెఱచినవాడ నగుదును.

వి. వేదశాస్త్ర ప్రమాణముల ననుసరించి కులోచితధర్మములయందు ప్రవర్తింప జేయనిచో (తా).

వి. ఆత్మయోగ పరమైన కర్మమును జేయనియెడల నాశనము గలుగును.

సక్తాః కర్మ ణ్యవిద్వాంసో యథా కుర్వంతి భారత!,
కుర్యా ద్విద్వాం స్తథాఽసక్త శ్చికీర్ష్ లోకసంగ్రహమ్. 25

టీ. హే భారత = ఓ అర్జునా!, అవిద్వాంసః = పామరులు (అనాత్మజ్ఞులు), కర్మణి = కర్మమందు, సక్తాః = ఫలాపేక్షగలిగి, యథా = ఎటులు, కుర్వంతి = చేయుచున్నారో, తథా = అట్లే, విద్వాన్ = జ్ఞాని (ఆత్మయోగి), లోకసంగ్రహం = లోకసంగ్రహమును, చికీర్షుః = చేయగోరినవాడై, అసక్తః = ఫలాపేక్ష లేకను, కుర్యాత్ = (కర్మములను) చేయవలెను.

తా. అర్జునా! దేహాభిమానులు ఫలాపేక్ష గలిగి కర్మములను చేసెడివిధమునసే ఆత్మయోగులు ఫలాపేక్షలేకను లోకసంగ్రహార్థము కర్మములను చేయుదురు.

న బుద్ధిభేదం జనయే దజ్ఞానాం కర్మసంగినామ్,
జోషయే త్సర్వకర్మాణి విద్వాన్ యుక్త స్సమాచరన్. 26

టీ. కర్మసంగినాం = కర్మఫలాసక్తులైన, అజ్ఞానాం = అజ్ఞానులకు, బుద్ధిభేదం = బుద్ధిసంశయమును, న + జనయేత్ = పుట్టింపగూడదు. యుక్తః = యోగ పరాయణుడై, సర్వ కర్మాణి = సమస్తకర్మములను, సమాచరన్ = లెస్సగా చేయుచున్నవాడై, సర్వ కర్మాణి = సకల కర్మలను, జోషయేత్ = చేయింపవలయును.

తా. ఆత్మయోగపరాయణుడైవజ్ఞాని సకలకర్మములను తాను బాగుగా చేయుచు, కర్మాసక్తులైన అజ్ఞానులకు సంశయబుద్ధి గలుగజేయకుండుటకుగాను వారిచేతనుగూడ చేయించవలయును.

వి. యుక్తః = అభియుక్తుడు (శం); యోగముతో గూడినవాడై (రా); (తిలకు).

ప్రకృతేర్గి క్రియమాణాని గుణైర్గి కర్మాణి సర్వశః,
అహంకారవిమూఢాత్మా కర్తాఽహ మితి మన్యతే. ౨౭

టీ. ప్రకృతేః = ప్రకృతియొక్క, గుణైః = గుణములచేత, సర్వశః = నానావిధములుగను, క్రియమాణాని = చేయబడుచున్న, కర్మాణి = కర్మలను, అహం = నేను, కర్తా + ఇతి = చేయువాడ నని, అహంకారవిమూఢాత్మా = అహంకారముచేత నాత్మజ్ఞానము లేనివాడు, మన్యతే = తలచుచున్నాడు.

తా. ప్రకృతియొక్క గుణములచేతను నానావిధములుగాను చేయబడుచున్న కర్మలకు తానే కర్త యని అహంకారముచేత నాత్మజ్ఞానము లేనివాడు తలచుచున్నాడు.

వి. ప్రకృతి-ప్రధానము, (మాయ) (శ); దేహము (రా).

తత్త్వవి త్తు మహాబాహో! గుణకర్మవిభాగయోః,
గుణా గుణేషు వర్తంత ఇతి మత్వా న సజ్జతే. ౨౮

టీ. హే మహాబాహో = ఓ అర్జునా!, గుణకర్మవిభాగయోః = గుణముల యొక్కయు, కర్మముల యొక్కయు విభజనయొక్క, తత్త్వవిత్ + తు = యథార్థస్థితిని దెలిసినవాడు, గుణాః = త్రిగుణసంజాతములైన ఇంద్రియవ్యాపారములు, గుణేషు = శబ్దాదివిషయములయందు, వర్తంతే + ఇతి = ప్రవర్తించుచున్నవని, న + సజ్జతే = ఆసక్తుడు గాడు.

వి. గుణాః గుణేషు = ఇంద్రియములు విషయములందు (శం); (మధ్వ); (తిలకు); సత్త్వాదిగుణములు తమ కార్యములయందు (రా).

ప్రకృతేర్గుణసంమూఢాః సజ్జంతే గుణకర్మసు,
తానకృత్స్నవిదో మందాన్ కృత్స్నవిన్న విచాలయేత్. 29

టీ. ప్రకృతేః = ప్రకృతియొక్క, గుణసమ్మూఢాః = గుణములచేత మోహమును బొందినవార లయి, గుణకర్మసు = గుణములయొక్క కర్మములయందు, సజ్జంతే = ఆసక్తు లగుచున్నారు. అకృత్స్నవిదః = సర్వజ్ఞులుకానట్టి, మందాన్ = మందమతులైన, తాన్ = వారిని, కృత్స్నవిత్ = ఆత్మజ్ఞుడు, న + విచాలయేత్ = చలింపజేయగూడదు.

తా. ప్రకృతివలన గలిగిన సత్త్వాదిగుణములచేతను మోహమును పొందినవారు ఫలాపేక్షచే కర్మములను చేయుదురు. మందమతులును, కించిద్జ్ఞులును ఐనవారలను ఆత్మజ్ఞులు చలింపజేయగూడదు.

వి. కృత్స్నవిత్ =ఆత్మజ్ఞుడు (శం); జ్ఞానయోగాధికారి (రా); అకృత్స్నవిత్ = అనాత్మజ్ఞుడు (శం); కర్మయోగాధికారి (రా); మందాన్-మందప్రజ్ఞులను (శం); శ్రేష్ఠజనాచారానువర్తులను (రా).

మయి సర్వాణి కర్మాణి సన్న్యస్యాధ్యాత్మచేతసా,
నిరాశీర్నిర్మమో భూత్వా యుధ్యస్వ విగతజ్వరః. 30

టీ. సర్వాణి = సమస్తమైన, కర్మాణి = కర్మములను, మయి = నాయందు (ఆత్మయందు), అధ్యాత్మచేతసా = ఆత్మవిషయకబుద్ధితో, సన్న్యస్య = ఉంచి, నిరాశీః = ఆశలేనివాడవును, నిర్మమః = మమకారము లేనివాడవును, విగతజ్వరః = సంతాపమును వదలినవాడవును, భూత్వా = అయి, యుధ్యస్వ = యుద్ధముచేయుము.

తా. ఆత్మయోగబుద్ధితోను సమస్తకర్మలను నాకు (పరమేశ్వరునకు) సమర్పించి, ఆశను, మమకారమును, దుఃఖమును వదలి యుద్ధము చేయుము.

వి. అధ్యాత్మచేతసా = వివేకబుద్ధిచేతను (శం); ఆత్మస్వరూపజ్ఞానముచేతను (రా; తిలకు).

యే మే మత మిదం నిత్య మనుతిష్ఠంతి మానవాః,
శ్రద్ధావంతోఽనసూయంతో ముచ్యంతే తేఽపి కర్మభిః. 31

టీ. శ్రద్ధావంతః = శ్రద్ధగలవారును, అనసూయంతః = అసూయలేనివారును (అగు), యే మానవాః = ఏమనుష్యులు, మే=నాయొక్క, ఇదం మతం = ఈ యభిప్రాయమును, నిత్యం = ఎల్లప్పుడును, అనుతిష్ఠంతి= అనుసరించుచున్నారో, తే + అపి = వారుగూడ, కర్మభిః = కర్మములచేతనుఁ, ముచ్యంతే = విడువబడుచున్నారు.

తా. శ్రద్ధగలవారును, అసూయలేనివారును ఐన ఏ మానవులు నైని వివరించిన నాయొక్కమతము నెల్లప్పుడును అనుసరింతురో వారును కర్మబంధమునుండి విడదలించుకొనుచున్నారు.

యే త్వేత దభ్యసూయంతో నానుతిష్ఠంతి మే మతమ్,
సర్వజ్ఞానవిమూఢాం స్తాన్ విద్ధి నష్టా నచేతసః. 32

టీ. యే + తు = ఎవరైతే, మే = నాయొక్క, ఏతత్ + మతం = ఈ యభిప్రాయమును, అభ్యసూయంతః = అసూయగలవారై, న + అనుతిష్ఠంతి = అనుసరింపరో, అచేతసః = అజ్ఞానులును, సర్వజ్ఞానవిమూఢాన్ = సకలజ్ఞాన శూన్యులును ఐన, తాన్ = వారిని, నష్టాన్ = చెడినవారిగను, విద్ధి=తెలిసికొనుము.

తా. ఎవరు నాయం దసూయగలవారై నాయుపదేశము ననుసరింపరో వారు బుద్ధిహీనులును, జ్ఞానశూన్యులును, చెడిపోయెడివారును వని గ్రహింపుము.

సదృశం చేష్టతే స్వస్యాఃప్రకృతేర్ జ్ఞానవా నపి,
ప్రకృతిం యాంతి భూతాని నిగ్రహఃకిం కరిష్యతి ?. 33

టీ. జ్ఞానవాన్ + అపి = జ్ఞానవంతుడు సయితము, స్వస్యాః = తనయొక్క ప్రకృతేః = ప్రకృతికి, సదృశం = సమాన మగునటులు, చేష్టతే = నడుచుకొనుచున్నాడు. భూతాని = భూతములు, ప్రకృతిం = ప్రకృతిని, యాంతి = అనుసరించి నడుచుకొనుచున్నవి; నిగ్రహః = నిగ్రహము, కిం = ఏమి, కరిష్యతి = చేయగలదు?

తా. జ్ఞానవంతుడైనను ఈ జన్మమునందు పూర్వజన్మసంస్కారమువకు తగిన రీతిని కర్మములందు ప్రవర్తించుచున్నాడు. భూతములు స్వీయసంస్కారము ననుసరించుచు కర్మములను చేయునపుడు నిగ్రహ మేమి చేయగలదు ?

వి. ప్రకృతి-వర్తమానజన్మమునందు ప్రకటిత మగు పూర్వజన్మసంస్కారము ప్రకృతి (శం, రా, మధ్వ); నిగ్రహః = నిషేధము (శం); శాస్త్రముచే చేయబడిన నిగ్రహము (రా).

ఇంద్రియ స్యేంద్రియస్యార్థే రాగద్వేషౌ వ్యవస్థితౌ,
తయో ర్న వశ మాగచ్ఛే త్తౌ హ్యస్య పరిపంథినౌ. 3౪

టీ. ఇంద్రియస్య = ఇంద్రియమునకు, ఇంద్రియస్య + అర్థే = ఇంద్రియ విషయమునందు, రాగద్వేషౌ = ప్రియాప్రియములు, వ్యవస్థితౌ = ఏర్పడియున్నవి. తయోః = ఆ రాగద్వేషములకు, వశం = వశమును, న + ఆగచ్ఛేత్ = పొందగూడదు. తౌ = ఆ రాగద్వేషములు, అస్య = ఈజ్ఞానికి, పరిపంథినౌ హి = శత్రువులు గదా!

తా. ప్రతి ఇంద్రియమునకును ఆయా యింద్రియ విషయమునందు ప్రియాప్రియములు సంస్కారమువలన నేర్పడియున్నవి, వానికి వశము గాగూడదు. రాగద్వేషములే జ్ఞానికి పరమశత్రువులు గదా!

వి. రాగము = కామితార్థమునందు ప్రీతి; ద్వేషము = అనిష్ట విషయమునం దప్రీతి

శ్రేయాన్ స్వధర్మో విగుణ: పరధర్మా త్స్వనుష్ఠితాత్,
స్వధర్మే నిధనం శ్రేయ: పరధర్మో భయావహ:. 3౫

టీ. సు + అనుష్ఠితాత్ = బాగుగా నాచరింపబడిన, పరధర్మాత్ = పరధర్మము కంటెను, విగుణః = గుణములేని, స్వధర్మః = తనధర్మము, శ్రేయాన్ = మేలైనది. స్వధర్మే = స్వధర్మమునందు, నిధనం = చావు, శ్రేయః = మంచిది; పరధర్మః = అన్యధర్మము, భయావహః = భయంకరమైనది.

తా. పరధర్మమును బాగుగా చేయుటకంటెను గుణములేని స్వధర్మాచరణము శ్రేయస్కరము. స్వధర్మమునందు చావు మేలు. పరధర్మము భయంకర మైనది.

వి. అ. రం. శ్లోకమునం దీవిషయమే తెలుపబడినది. ఈ ధర్మము స్వల్పమై నను మహాభయమునుండి కాపాడును.

వి. ధర్మశబ్దవిషయార్థమును పీఠికయందు చూడనగును. స్వధర్మము:- ఆత్మయోగధర్మము; ప్రజలు సల్పముగ నైనను ఆత్మయోగమున్నచో కర్మములను జేయునపుడు, శ్రేయస్సు గలుగును. దీనికి ప్రత్యవాయాభిక్రమ నాశములు లేవు. దేహేంద్రియధర్మము పరధర్మము. పరధర్మ మెంత

లెస్సగ జేసినను దుఃఖమునకు హేతుభూత మగుచున్నది; కాని శ్రేయస్సు నకు సాధనము గాదు.

వి. స్వధర్మము:–స్వధర్మము ప్రజలను ధరించెడి వర్ణాశ్రమాది ధర్మములును, శ్రౌతస్మార్తధర్మములును అని మతాచార్యులు వ్రాసియున్నారు. తిలకుగారు శంకరాదులతో నేకీభవించుచు మానవు లవలంబించెడి లౌకికాది వృత్తిధర్మమును స్వధర్మమే యని నిర్వచనము చేసియున్నారు.

అర్జున ఉవాచ: అర్జునుడు పలికెను:—

అథ కేన ప్రయుక్తోఽయం పాపం చరతి పూరుషః,
అనిచ్ఛన్నపి వార్ష్ణేయ! బలా దివ నియోజితః. 3౬

టీ. హే వార్ష్ణేయ = ఓ శ్రీకృష్ణ!, అథ = ఐతే, అయం = ఈ, పూరుషః = పురుషుడు, అనిచ్ఛన్ + అపి = ఇష్టము లేనివాడైనను, బలాత్ = బలవంతము గను, నియోజితః + ఇవ = నియమింపబడినవానివలెను, కేన = దేనిచేతను, ప్రయుక్తః = ప్రేరేపింపబడినవా డగుచు, పాపం = పాపమును, చరతి = చేయుచున్నాడు?

తా. ఓ శ్రీ కృష్ణా! తన కిష్టము లేకున్నను బలవంతముగను ప్రేరేపింపబడిన వానివలెనే పాపము చేయుట కెవరు పురుషుని ప్రేరేపించుచున్నారు?

శ్రీ భగవా నువాచ: భగవంతుడు పలికెను:—

కామ ఏష క్రోధ ఏష రజోగుణసముద్భవః,
మహాశనో మహాపాప్మా విద్ధ్యేన మిహ వైరిణమ్. 3౭

టీ. ఏషః = ఇది, రజోగుణసముద్భవః = రజోగుణమువలన గలిగిన, కామః = కామము, ఏషః = ఇది, క్రోధః = క్రోధము, మహాశనః = గొప్పతిండి కలది; మహాపాప్మా = మిక్కిలి పాపము గలది; ఏనం = దీనిని, ఇహ = ఈ యోగమునందు, వైరిణం = శత్రువునుగాను, విద్ధి = తెలిసికొనుము.

తా. రజోగుణమువలనను పుట్టిన యీ కామము సఫలము గానపుడు క్రోధ రూపమును పొందుచున్నది. కామము తనివి తీరనిది; పాపభూయిష్ఠమైనది. ఈ యాత్మయోగమునకు దీనిని శత్రువుగను దెలిసికొనుము.

వి. ఇహ – సంసారమునందు (శం); జ్ఞానయోగమునకు (రా); మోక్షమునకు (మధ్వ). ఈ విషయమునందు (తిలకు). ఈ యోగశాస్త్రమునందు.

ధూమేనావ్రియతే వహ్నిర్యథాఽదర్శో మలేన చ,
యథోల్బేనావృతో గర్భస్తథా తేనేదమావృతమ్. 38

టీ. యథా = ఏవిధముగా, ధూమేన = పొగచేతను, వహ్నిః = అగ్ని, ఆవ్రియతే = కప్పబడుచున్నదో, యథా = ఏప్రకారముగా, ఆదర్శః = అద్దమును, మలేన = మాలిన్యముచేత, ఆవ్రియతే = ఆవరింపబడుచున్నదో, యథా = ఏరీతిని, ఉల్బేన = మావిచేతను, గర్భః = శిశువు, ఆవృతః = కప్పబడుచున్నదో, తథా = ఆరీతిగానే, తేన = దానిచేతను, ఇదం = ఇది, ఆవృతం = కప్పబడినది.

తా. పొగచేత నిప్పు, మాలిన్యముచేతను అద్దము, మావిచేతను గర్భమునందలి శిశువును ఆవరింపబడిన విధమునను ఆ కామముచేతను జ్ఞాన మావరింపబడియున్నది.

వి. ఇదం = జ్ఞానము (శం); ప్రాణిజాలము (రా); పరమాత్మ, అంతఃకరణము, జీవుడు అను వస్తుత్రయము (మధ్వ).

ఆవృతం జ్ఞానమేతేన జ్ఞానినో నిత్యవైరిణా,
కామరూపేణ కౌంతేయ! దుష్పూరేణానలేన చ. 39

టీ. కౌంతేయ = ఓ అర్జునా!, దుష్పూరేణ = నింప శక్యముకానిదియును, అనలేన + చ = తృప్తి చెందనిదియును, కామరూపేణ = కామరూపము గలదియును, జ్ఞానినః = ఆత్మజ్ఞానకు, నిత్యవైరిణా = నిత్య శత్రువును అగు, ఏతేన = దీనిచేతను, జ్ఞానం = జ్ఞానము, ఆవృతం = కప్పబడియున్నది.

తా. ఓ అర్జునా! జ్ఞానులకు నిత్యశత్రువును, ఎన్నటికిని తీరనిదియును, ఎంత పొందినను చాలనిదియును, కామమే రూపముగా గలదియును అగు నీ కామముచేతను జ్ఞానము కప్పబడియున్నది.

వి. అనలః - న + - అలం - అనలం = అది లేనిది - అగ్ని.

ఇంద్రియాణి మనో బుద్ధి రస్యాధిష్ఠాన ముచ్యతే,
ఏతైర్విమోహయ త్యేష జ్ఞాన మావృత్య దేహినమ్. 40

టీ. అస్య = ఈకామమునకు, ఇంద్రియాణి = జ్ఞానేంద్రియ కర్మేంద్రియములును, మనః = మనస్సు, బుద్ధిః = బుద్ధియును, అధిష్ఠానం = ఆశ్రయము (అని), ఉచ్యతే = చెప్పబడుచున్నది. ఏమః = ఇది, ఏతైః = వీనిచేతను, జ్ఞానం = జ్ఞాన

మును, ఆవృత్య = కప్పి, దేహినం = పురుషుని (ఆత్మను), విమోహయతి = మోహ పెట్టుచున్నది.

తా. ఈకామమునకు ఇంద్రియములు, మనస్సు, బుద్ధియును ఆశ్రయములు. కామము (కామ్యపరములైన) ఇంద్రియాదులచేతను జ్ఞానము కావరించి పురుషునకు మోహమును గలుగజేయుచున్నది.

తస్మా త్త్వ మింద్రియా ణ్యాదౌ నియమ్య భరతర్షభ!
పాప్మానం ప్రజహి హ్యేనం జ్ఞానవిజ్ఞాననాశనమ్. ౪౧

టీ. హే భరతర్షభ = ఓ అర్జునా, తస్మాత్ = అందువలనను, త్వం = నీవు, ఆదౌ = మొదటను, ఇంద్రియాణి = ఇంద్రియములను, నియమ్య = నియమించి, జ్ఞానవిజ్ఞాననాశనం = జ్ఞానవిజ్ఞానములను నాశనము చేయునట్టిదియు, పాప్మానం = పాప వంతమునైన, ఏనం = దీనిని, ప్రజహి = పూర్తిగాను విడువుము.

తా. అందువలనను నీవు మొదట నింద్రియములను నిగ్రహించి శాస్త్రానుభవ జ్ఞానములను నాశనముచేయునట్టిదియును, పాపకరమునునైన యీకామమును పూర్తిగా విడువుము.

ఇంద్రియాణి పరా ణ్యాహు రింద్రియేభ్యః పరం మనః,
మనస స్తు పరా బుద్ధి ర్యో బుద్ధేః పరత స్తు సః. ౪౨

టీ. ఇంద్రియాణి = ఇంద్రియములు, పరాణి = గొప్పవి (దేహాముకంటెను), ఆహుః = (అని) చెప్పుదురు; ఇంద్రియేభ్యః = ఇంద్రియములకంటెను, మనః = మనస్సు, పరం = గొప్పది, మనసః + తు = మనస్సుకంటెను, బుద్ధిః = బుద్ధి, పరా = గొప్పది; యః + తు = ఎవడైతే, బుద్ధేః = బుద్ధికంటెను, పరతః = గొప్పవాడో, సః = వాడే.

తా. ఈను లింద్రియములు దేహాముకంటెను గొప్ప వనియును, వానికంటెను మనస్సు గొప్పదనియును, మనస్సుకంటెను బుద్ధి గొప్పదనియును, బుద్ధికంటెను ఆత్మ గొప్పదనియును చెప్పుదురు.

వి. సః–పరమాత్మ (ళం); కామః (రా); ఈశ్వరుడు (మధ్వ); ఆత్మ (తిలకు); ఈశ్వరః.

ఏవం బుద్ధేః పరం బుద్ధ్వా సంస్తభ్యాత్మాన మాత్మనా,
జహి శత్రుం మహాబాహో! కామరూపం దురాసదమ్. ౪౩

టీ. హే మహాబాహో=ఓ యర్జునా!, ఏవం=ఇటులు, బుద్ధేః=బుద్ధికంటెను, పరం=పరమైనదానిని (గొప్ప దైనదానిని), బుద్ధ్వా=తెలిసికొని, ఆత్మానం=తన్ను (మనోబుద్ధీంద్రియాదులను), ఆత్మనా=ఆత్మచేతను, సంస్తభ్య=బాగుగ నియమించి, కామరూపం = కామమే స్వభావముగా గల, దురాసదం = జయింప శక్యముగాని, శత్రుం = శత్రువును, జహి = సంహరింపుము.

తా. అర్జునా! ఇట్లు బుద్ధికంటెను పరమై పరమాత్మస్వరూపమైన యాత్మను తెలిసికొని, ఆత్మచేతను (అనాత్మను) దేహేంద్రియాదులను లెస్సగాను నిగ్రహించి, కామరూపమును, జయింప శక్యముగానిదియు నైన యీ శత్రువును సంహరింపుము.

వి. బుద్ధేః పరం – ఆత్మను (శం); కామమును (రా); హరిని (మధ్వ). ఈశ్వరుని, ఆత్మను, ఆత్మాన మాత్మనా = సంస్కరింపబడినమనస్సుచేత తనయాత్మను (శం); బుద్ధిచేత మనస్సును (రా); (మధ్వ); నీయంతట నీవే (తిలకు); శుద్ధస్వరూపమైన ఆత్మచేతను పాపస్వరూపము లైన దేహేంద్రియాదులను (గాంధి).

ఆత్మయోగపరమైన కర్మయోగమునం దారూఢుడవై ఆత్మవిజయమును బడయుము. మనోబుద్ధీంద్రియాదు లాత్మాభిముఖము లైనప్పుడు సకలకర్మలును ధర్మావిరుద్ధమైన యోగాసక్తములై నిష్కామ కర్మరూపమైన పూర్ణయోగము సంభవ మగుచున్నది.

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే కర్మయోగో నామ
తృతీయోఽధ్యాయః.

ఇటులు ఉపనిషత్తులును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును,
శ్రీకృష్ణార్జున సంవాదమును నగు భగవద్గీతలయందు
కర్మయోగ మనెడి మూడవ యధ్యాయము.

కర్మయోగాభ్యాసమే జ్ఞానయోగసాధనము. ఎవ రెట్టి కర్మలను చేయుదురో వారి కట్టిఫలము గలుగుచున్నది. బ్రహ్మ యజ్ఞములను ప్రజలను సృజించి సర్వమునకును పురుషార్థసాధనమును నిరూపించెను. ఎవ రేరీతిని పురుషార్థములను సేవించెదరో వారల కావిధమైన పురుషార్థము గలుగుచున్నది. ఇంద్రియవిషయారాధనము కామమును దైవారాధనము పరమశ్రేయస్సును గలుగజేయుచున్నవి. కర్మలను విడుచుట జీవికసాధ్యము. శరీరయాత్రకును కర్మనియతము. నియతకర్మానుష్ఠానము యజ్ఞార్థముచేయుటయే కర్మయోగము. కర్మమూలమునసే జనకాదులు సిద్ధిని పొందిరి. స్వధర్మ నిర్వహణార్థము, యజ్ఞార్థము, లోకసంగ్రహణార్థము, ఆత్మార్థము నియతకర్మారాధనమును చేయుట కర్మయోగము. కర్మప్రవర్తకులై ఇంద్రియములను, మనస్సును, బుద్ధిని నిగ్రహించి, ఆత్మయోగపరాయణు లగుట కర్మయోగము. కర్మలను విడుచుట యోగము గాదు. బుద్ధియోగమునకు పరమైన ఆత్మయోగ మాత్మవిజయమునకు మూలమైన విధమును జ్ఞానయోగము విశదము చేయుచున్నది.

జ్ఞానయోగ రహస్యమును తెలుసుకొనుటకు సామాన్యమైన యోగసాధనముల నభ్యసించుటయును ప్రయోజనకరము. ప్రకృతి సిద్ధములైన కర్మల నధ్యాత్మబుద్ధితో చేయుట యోగసాధనము. ఆత్మానాత్మవివేకము జ్ఞానకర్మయోగములకు పరమార్థము. అనిత్యమైన దేహేంద్రియ మనోబుద్ధి వ్యాపారములు నిత్యమైన ఆత్మయోగమునందు పరిసమాప్తి పొందినపుడు జ్ఞానయోగము సాధ్యమగుచున్నది. ఆత్మనిరతుడు, ఆత్మసంతృప్తుడు, ఆత్మసంతుష్టుడు బాహ్యవిషయములయందు ప్రవర్తించినను, అనాసక్తుడై పరమును పొందుచున్నాడు. అజ్ఞానులు ఫలాపేక్షతో కర్మలను జేయునటులు జ్ఞానులు ఫలాపేక్ష లేకను లోకసంగ్రహార్థము కర్మలను జేయుచురు.

పంచభూతమయమైన విశ్వమునందు శబ్ద స్పర్శ రూప రస గంధములు కర్మేంద్రియములైన వాక్పాణి పాద పాయూపస్థముల ద్వారాను, జ్ఞానేంద్రియము లైన శ్రోత్ర త్వక్చక్షు ర్జిహ్వా ఘ్రాణేంద్రియముల ద్వారాను ఆత్మవికాసమునకు వినియోగపడుచున్నవి. ఇంద్రియవ్యాపారమును విసర్జించుట జీవులకు సంభవము కాదు. జీవయాత్రయందు నియతకర్మానుష్ఠానమును చేయుచు కర్మేంద్రియములను జ్ఞానేంద్రియములచేతను, జ్ఞానేంద్రియములను మనస్సు చేతను, మనస్సును బుద్ధిచేతను, బుద్ధిని ఆత్మచేతను నియమించి చేసిన నిష్కామకర్మాచరణము యథార్థమైన కర్మయోగము.

శ్రీమద్భగవద్గీత

జ్ఞానయోగ వివరణము

"న హి జ్ఞానేన సదృశం పవిత్ర మిహ విద్యతే,
తత్స్వయం యోగసంసిద్ధః కాలేనాత్మని విందతి." అ. ర. శ్లో. 38.

ఈ యధ్యాయమునకు జ్ఞానయోగము నామకరణమైనను మూడవ యధ్యాయమునందలి కర్మయోగప్రశంస ఈ యధ్యాయమునందును విశేషముగ గలదు. జ్ఞానయోగమునకును కర్మయోగమునకును గల యవ్యవహిత సంబంధమున కీయధ్యాయమును నిదర్శనము. ఈ యధ్యాయము కొన్ని ప్రతులందు జ్ఞాన కర్మసన్న్యాసయోగ మని పిలువబడుచున్నది.

పిపీలికాది బ్రహ్మపర్యంతము వ్యాప్తమయిన జీవజాలములకు ధర్మసాధనమునకు శరీర మాద్యసాధనము. అకర్మలకు శరీరయాత్ర యును ప్రసిద్ధముగాదు. ప్రసిద్ధమైన దేహయాత్ర ప్రసిద్ధమయిన కర్మేం ద్రియ జ్ఞానేంద్రియయాత్రకును, ప్రసిద్ధమైన శరీరధర్మయాత్ర మానవధర్మయాత్రకును, మానవధర్మయాత్ర బుద్ధియోగము నకును, బుద్ధియోగము పరమాత్మయోగమునకును సాధనములు. సకల ప్రవృత్తియును సాపేక్షములైన గుణకర్మపరములైనను సకల కర్మలకును నిరపేక్షమైన జ్ఞానము ప్రయోజనము. జ్ఞానము యోగ సంసిద్ధమై నిరపేక్షమైన ఆత్మయోగపరిణామమును పొందుచున్నది. ఆత్మేతరములైన దేహేంద్రియాది కర్మ లాత్మయోగములను జేయు గల యోగసాధనములు జ్ఞానయోగమునందు వివరింపబడినవి.

నిరపేక్షమైన ఆత్మయోగసిద్ధికి సాపేక్షములైన కర్మలు యోగ ములు యజ్ఞములు సాధనములు గాగలవిధమును జ్ఞానయోగము వివరించుచున్నది.

చతుర్విధ పురుషార్థములకును యోగసంసిద్ధి సాధనము. బహువిధకర్మలు యజ్ఞార్థము లైనపుడు యోగపరిణామమును పొందు చున్నవి. బహువిధయజ్ఞములు ఫలాపేక్షాపరములై విషయాసక్తము లైనపుడు దుఃఖభాజనములును, ఫలాపేక్షారహితములై ఆత్మపరము లైనపుడు సుఖసాధనములును నగుచున్నవి. మానవధర్మపరిణామము నందు ధర్మార్థకామములు బాహ్యవిషయారాధనమునుండి ఆత్మ యోగపరము లైనపుడు గీతాశాస్త్ర ప్రతిపాదిత మైన యోగసంసిద్ధి సాధ్య మగుచున్నది. సంశయాత్మల కిహపరములు దుర్లభములు. ఇంద్రియనిగ్రహము గల శ్రద్ధావంతులు బ్రహ్మవిద్యాధికారు లగు చున్నారు. బ్రహ్మవిద్యాధికారులు కర్మయోగులు, జ్ఞానయోగులు, ఆత్మయోగులు.

సాపేక్షములైన కర్మయోగములు నిరపేక్షమైన జ్ఞానయోగ ఫరిణామమును యజ్ఞరూపమునను పొందుచున్నవి. బ్రహ్మోద్భవము లైన యజ్ఞము లన్నియును కర్మజములు. కర్మజములైన ద్రవ్య యజ్ఞములకన్నను జ్ఞానయజ్ఞము శ్రేయోదాయకము. సకలకర్మము లును యజ్ఞపరిణామమును బ్రహ్మవిద్యాసాధనమునను పొందుచు న్నవి. సకలకర్మములను ఆత్మయందును భగవంతునియందును ప్రణి పాతరూపమునను, జిజ్ఞాసారూపమునను, సేవారూపమునను సమర్ప ణము చేయు సుకృతము యోగము.

శ్రీమద్భగవద్గీత

నాల్గవ అధ్యాయము—జ్ఞానయోగము

శ్లోకవివరణము:—౧-౩ గీతాయోగ ముత్తమ మైన రాజయోగము; ౪-౮ ఆత్మావతారము, ధర్మసంస్థాపనము; ౯-౧౭ పునర్జన్మము, కర్మ; ౧౩-౧౮ గుణకర్మ విభాగములైన వర్ణములు, కర్మనిర్వచనము; ౧౯-౩౭ యజ్ఞకర్మ - నిష్కామకర్మ, బహువిధ యజ్ఞములు; ౩౮ సర్వకర్మలకు ఫలము జ్ఞానము; ౩౪-౩౮ పవిత్రమైన జ్ఞానమును యోగ సంసిద్ధు లాత్మయందు పొందుదురు; ౪౧-౪౨ సంశయమును విడిచి ఆత్మయోగమును పూనవలయును.

శ్రీ భగవా నువాచ: భగవంతుడు పలికెను:—

ఇమం వివస్వతే యోగం ప్రోక్తవా నహ మవ్యయమ్,
వివస్వాన్ మనవే ప్రాహ మను రిక్ష్వాకవేఽబ్రవీత్. ౧

టీ. అవ్యయం = నాశములేని, ఇమం = ఈయోగమును, వివస్వతే = సూర్యునికొఱకు, అహం = నేను, ప్రోక్తవాన్ = చెప్పినవాడను; వివస్వాన్ = సూర్యుడు, మనవే = మనువుకొఱకు, ప్రాహ = చెప్పెను; మనుః = మనువు, ఇక్ష్వాకవే = ఇక్ష్వాకునికొఱకు, అబ్రవీత్ = చెప్పెను.

తా. ఈ నిత్యమైనయోగమును నేను సూర్యునకు చెప్పియుంటిని. సూర్యుడు మనువునకును, మనువు ఇక్ష్వాకునకును చెప్పియుండిరి.

ఏవం పరంపరాప్రాప్త మిమం రాజర్షయో విదుః,
స కాలేనేహ మహతా యోగో నష్టః పరంతప !. ౨

టీ. ఏవం = ఈరీతిగాను, పరంపరాప్రాప్తం = పరంపరగా వచ్చిన, ఇమం = ఈయోగమును, రాజర్షయః = రాజర్షులు, విదుః = ఎరిగియుండిరి. పరంతప = ఓ అర్జునా!, సః = ఆ, యోగః = యోగము, మహతా = విశేషమైన, కాలేన = కాలమునకు, ఇహ = ఇప్పుడు, నష్టః = నశించినది.

తా. ఇటులు పరంపరగా వచ్చిన యీయోగమును రాజర్షు లెరుగుదురు. చిర కాల మగుటచేత నాయోగ మిపుడు నశించినది.

స ఏవాయం మయా తేఽద్య యోగః ప్రోక్తః పురాతనః,
భక్తోఽసి మే సఖా చేతి రహస్యం హ్యేత దుత్తమమ్. 3

టీ. పురాతనః = ప్రాచీనమైన, సః = ఆ, యోగః + ఏవ = యోగమే, మే = నాయొక్క, భక్తః = భక్తుడవును, సఖా = చెలికాడవును, అసి + ఇతి = అయియున్నావని, తే = నీకు, అద్య = ఇప్పుడు, మయా = నాచేతను, అయం = ఇది, ప్రోక్తః = చెప్పబడినది. ఏతత్ = ఇది, ఉత్తమం = శ్రేష్ఠమైనది, రహస్యం + హి = రహస్యమయినది గదా !

తా. ఆ నష్టమైన పురాతనమైన యోగమునే నే నిపుడు నీకు చెప్పుచున్నాను. నీవు నాభక్తుడవు, చెలికాడవు. శ్రేష్ఠమును రహస్యమును ఐన యీయోగమును తెలిసికొనుము.

అర్జున ఉవాచ: అర్జునుడు పలికెను :—

అపరం భవతో జన్మ పరం జన్మ వివస్వతః,
కథ మేత ద్విజానీయాం త్వ మాదౌ ప్రోక్తవా నితి. 4

టీ. వివస్వతః = సూర్యునియొక్క, జన్మ = జన్మము, పరం = మొదటిది; భవతః = నీయొక్క, జన్మ = జన్మము, అపరం = తరువాతిది. ఆదౌ = ఆదియందు, త్వం = నీవు, ప్రోక్తవాన్ = చెప్పినవాడవు, ఇతి = అని, కథం = ఎటులు, ఏతత్ = దీనిని, విజానీయాం = నమ్మగలను ?

తా. నీవు సూర్యునితరువాతను పుట్టినావు. తరువాతను పుట్టిన నీవు సూర్యునకు మొదటను ఈ యోగవిద్యను చెప్పు టెటులు సంభవించును ?

శ్రీ భగవా నువాచ: శ్రీ భగవంతుడు వలికెను:—

బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున !
తా న్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరంతప ! 5

టీ. హే పరంతప = ఓ అర్జునా!, మే = నాయొక్కయు, తవ = నీయొక్కయును, బహూని అనేకములైన, జన్మాని = జన్మములు, వ్యతీతాని = కడచినవి. తాని

=ఆ, సర్వాణి = అన్నిటిని, అహం = నేను, వేద = ఎఱుగుదును, త్వం = నీవు, న + వేత్థ = ఎఱుగవు.

తా. ఓ అర్జునా!, నీకును, నాకును అనేకజన్మములు గతించినవి. ఆ జన్మముల సంగతిని నే నెఱుగుదును, నీ వెఱుంగవు.

వి. అర్జునుని జ్ఞానశక్తి మాయచేత నావరింపబడినది. నిత్యశుద్ధ బుద్ధ స్వరూపుడైన భగవంతుని జ్ఞానశక్తి మాయావరణము లేకను త్రికాలములయందును ప్రకాశించుచున్నది.

అజోఽపి సన్నవ్యయాత్మా భూతానా మీశ్వరోఽపి సన్,
ప్రకృతిం స్వా మధిష్ఠాయ సంభవా మ్యాత్మమాయయా. 6

టీ. అహం = నేను, అజః + అపి + సన్ = పుట్టుక లేనివాడనైనను, అవ్యయాత్మా + అపి + సన్ = అవినాశుడనైనను, భూతానాం = బ్రహ్మాదిభూతములకును, ఈశ్వరః + అపి + సన్ = నియామకుడ నయ్యీను, స్వాం = స్వకీయమైన, ప్రకృతిం = స్వభావమును, అధిష్ఠాయ = ఆశ్రయించి, ఆత్మమాయయా = నామాయాశక్తి చేతను, సంభవామి = పుట్టుచున్నాను.

తా. నేను జననమరణములు లేనివాడను, భూతములకు నియామకుడను అయినను నా స్వభావము నాశ్రయించి మాయచేతను జనన మరణములను బడయుచున్నాను.

వి. ప్రకృతి = మాయ (శం); స్వభావము (రా); (తిలకు); ప్రకృతివలన సంభవించిన వసుదేవాదులయందు నా ప్రకృతి ననుసరించినది (మధ్వ).

యదా యదా హి ధర్మస్య గ్లాని ర్భవతి భారత!,
అభ్యుత్థాన మధర్మస్య తదాఽఽత్మానం సృజా మ్యహమ్. 7

టీ. హే భారత = అర్జునా!, యదా యదా = ఎప్పుడెప్పుడు, ధర్మస్య = ధర్మమునకు, గ్లానిః = హాని, భవతి = కలుగుచున్నదో, అధర్మస్య = అధర్మమునకు, అభ్యుత్థానం = అభివృద్ధి, భవతి = కలుగుచున్నదో, తదా = అప్పుడు, ఆత్మానం = ఈశ్వరుడనైన నన్ను, అహం = నేను, సృజామి + హి = సృజించుచున్నాను.

ఎప్పుడెప్పుడు ధర్మమునకు హానియును, అధర్మమున కభివృద్ధియును గలుగుచున్నదో ఆయా సమయములయందు నే నవతరించుచుందును.

వి. ధర్మక్షేత్ర మైన దేహమునం దెప్పు డెప్పుడు నిత్యమైన యాత్మ ధర్మమునకు హానియును, అనిత్యమైన దేహధర్మమున కభివృద్ధియును గలుగుచున్నదో అప్పుడు ఆత్మధర్మ మవతరించుచున్నది.

పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్,
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే. ౮

టీ. సాధూనాం = సాధువులయొక్క, పరిత్రాణాయ = సంరక్షణకొఱకును, దుష్కృతాం = దుర్మార్గులయొక్క, వినాశాయ చ = సంహారముకొఱకును, ధర్మ సంస్థాపనార్థాయ = ధర్మమును స్థాపించుటకొఱకును, యుగేయుగే = ప్రతియుగము నందును, సంభవామి = అవతరించుచున్నాను.

తా. శిష్టరక్షణార్థమును, దుష్టసంహారమునిమిత్తమును, ధర్మము నుద్ధరించుట కును ప్రతియుగమునందును (అవసర మైనపుడెల్లను) అవతరించుచున్నాను.

వి. ధర్మసంస్థాపనము—వర్ణాశ్రమధర్మములను (శం); (రా); లోకసంగ్రహార్థ మగు న్యాయము నీతి పెంపొందగు విషయము లెల్లను ధర్మములు (తిలకు).

సన్మార్గములను రక్షించుటకును, దుర్మార్గములను సంహరించుటకును సందర్భ మనుయములయం దాత్మధర్మ మవతరించుచున్నది.

జన్మ కర్మ చ మే దివ్య మేవం యో వేత్తి తత్త్వతః,
త్యక్త్వా దేహం పునర్జన్మ నైతి మా మేతి సోఽర్జున!. ౯

టీ. హే అర్జున = ఓ యర్జునా!, యః = ఎవడు, దివ్యం = దివ్యమైన, మే = నాయొక్క, జన్మ = జన్మమును, కర్మచ = కర్మమును, ఏవం = ఈ చెప్పబడిన ప్రకారముగా, తత్త్వతః = యథార్థముగా, వేత్తి = తెలిసికొనుచున్నాడో, సః = ఆ పురుషుడు, దేహం = ఈ శరీరమును, త్యక్త్వా = విడిచి, పునః = తిరిగి, జన్మ = జన్మమును, న + ఏతి = పొందడు; మాం = నన్నే, ఏతి పొందును.

తా. ఓ యర్జునా! ఎవడు నాదివ్యమైన జన్మమును కర్మమును యథార్థముగా తెలిసికొనుచున్నాడో, వా డీశరీరమును విడిచినపిదప మరల జన్మమును బొందడు; నన్నే పొందుచున్నాడు.

రా. భగవంతుని నాశ్రయించుటవలనను మరణానంతరము పునర్జన్మ లేకను భగవంతుని జేరును.

మ. ఇట్టి యథార్థజ్ఞానము ముక్తిసాధనము.

వీత రాగ భయ క్రోధా మన్మయా మా ముపాశ్రితాః,
బహవో జ్ఞానతపసా పూతా మద్భావ మాగతాః. ౧౦

టీ. వీతరాగభయక్రోధాః–వీత = విడిచిన, రాగ = అనురాగమును, భయ = భయమును, క్రోధాః = క్రోధమును గలవారును, మన్మయాః = నాయందే భావన గలవారును, మాం = నన్ను, ఉపాశ్రితాః = ఆశ్రయించినవారు నగు, బహవః = అనేకులు, జ్ఞానతపసా = జ్ఞానమనెడి తపస్సుచేత, పూతాస్సంతః = పరిశుద్ధులైనవారై, మద్భావం = నా స్వరూపమును, ఆగతాః = (సాక్షాత్తుగా) పొందిరి.

తా. అనురాగమును, భయ క్రోధములను విడిచి మన్మయులై నన్నే శరణు పొందిన యనేకులు జ్ఞానతపస్సుచేత పవిత్రులై నాభావమును పొందిరి.

శం. మన్మయాః–ఆత్మ పరమాత్మల జ్ఞానము గలవారు; రా. నాయందు చిత్తముగలవారు.

మ. మన్మయు లనగా మత్పరిచరులు. అంతటను నన్ను చూచెడివారు.

తి. నిష్కామకర్మానుష్ఠానము కర్మయోగము;కర్మయోగమే జ్ఞానయోగసాధనము.

వి. నిష్కామ కర్మయోగులు సర్వత్ర బ్రహ్మసందర్శనమును చేయుచు బ్రహ్మత్వమును పొందుదురు.

రా. నాతో సమానమైన ధర్మములు కలవారైరి.

యే యథా మాం ప్రపద్యంతే తాం స్తథైవ భజా మ్యహం,
మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ! సర్వశః. ౧౧

టీ. హే పార్థ = ఓ యర్జునా!, యే = ఎవరు, యథా = ఎట్లు, మాం = నన్ను, ప్రపద్యంతే = భజింతురో, అహం = నేను, తాన్ = వారలను, తథైవ = అలాగుననే, భజామి = అనుగ్రహించుచున్నాను. మనుష్యాః = మనుజులు, సర్వశః = సర్వప్రకారములచేత, మమ = నాయొక్క, వర్త్మ = మార్గమును, అనువర్తంతే = అనుసరించుచున్నారు.

తా. ఎవరు నన్నే రీతిని సేవింతురో వారల నారీతినే అనుగ్రహింతును. ఓ అర్జునా ! మనుష్యు లందరును సకలవిధములను నా మార్గమునే యవలంబించుచు నన్ను చేరుదురు.

శం. రాగద్వేషములు లేక నన్ను సేవించినరీతిని నేను ప్రసన్నుడ నగుచున్నాను.

రా. నన్నాశ్రయింప గోరువారు వారివారి యభీష్టానుసారముగా నామ రూపముల నెట్లూహించుకొందురో వారి కట్లే నా స్వరూపమును చూపుదును.

మ. నేను సర్వకర్మములకును కర్తను భోక్తను గాన, అన్యదేవతలను గూర్చి యజ్ఞములు చేయువారైనను నా మార్గమునే యనుసరించుచున్నారు.

కాంక్షంతః కర్మణాం సిద్ధిం యజంత ఇహ దేవతాః,
క్షిప్రం హి మానుషే లోకే సిద్ధి ర్భవతి కర్మజా. ౧౨

టీ. ఇహ = ఈ లోకమందు, కర్మణాం = కర్మములయొక్క, సిద్ధిం = ఫల సిద్ధిని, కాంక్షంతః=గోరుచుండెడి జనులు, దేవతాః=ఇంద్రాది దేవతలను, యజంతే = సేవించుచున్నారు. మానుషే = మనుష్యసంబంధమైన, లోకే = లోకమందు, కర్మజా = కర్మమువలన పుట్టిన, ఫలసిద్ధిః = ఫలప్రాప్తి, క్షిప్రం = శీఘ్రముగా, భవతి హి = కలుగుచున్నదిగదా.

తా. ఈ లోకమునందు కర్మఫలసిద్ధిని గోరువా రాయా దేవతల నారాధించుచున్నారు. మనుష్యలోకమునందు కర్మఫలము శీఘ్రముగా గలుగుచున్నది.

వి. ఫలసహితమైన కర్మయోగానుష్ఠానము సులభము; ఫలరహితమైన కర్మయోగానుష్ఠానము దుర్లభము.

తి. ఫలసహితమైన కర్మానుష్ఠానమును, ఫలరహితమైన కర్మానుష్ఠానమునకును యోగమునకును సాధన మగుచున్నది.

శం. మనుష్యలోకమున వర్ణాశ్రమాదికర్మములు విశేషము.

చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మవిభాగశః,
తస్య కర్తారమపి మాం విద్ధ్యకర్తారమవ్యయమ్. ౧౩

టీ. మయా = నాచేత, చాతుర్వర్ణ్యం = బ్రహ్మక్షత్రియాది వర్ణ చతుష్టయము, గుణకర్మ విభాగశః – గుణ = సత్త్వాది గుణములయొక్కయు, కర్మ=తపస్సు మాది కర్మములయొక్కయు, విభాగశః = విభజనచొప్పున, సృష్టం = సృజింపబడెను. తస్య = ఆ సృష్టికర్మమునకు, కర్తార మపి = కర్తనైనను, మాం = నన్ను, అకర్తారం = కర్త గానివానినిగాను, అవ్యయం = నాశరహితునిగాను, విద్ధి = తెలియుము.

తా. సత్త్వ రజస్తమోగుణముల భేదముల ననుసరించియును వారివారికర్మల భేదముల ననుసరించియును బ్రాహ్మణాదులను నాలుగువర్ణములును నాచేత సృష్టింపబడినవి. నేను వానికి కర్తనైనను అవ్యయమైన అకర్తనుగా తెలిసికొనుము.

శం. 'గుణకర్మవిభాగశః':— సత్త్వగుణ ప్రధానుడగు బ్రాహ్మణునికి శమము (ఇంద్రియనిగ్రహము), దమము (అంతఃకరణనిగ్రహము), తపస్సు మొదలగునవి కర్మములు. సత్త్వముతోగూడిన రజోగుణము ప్రధానముగాగల క్షత్రియునకు శౌర్యము (శూరత్వము), తేజస్సు (ప్రతాపము) మొదలగునవి కర్మములు. తమస్సుతోగూడిన రజోగుణము ప్రధానముగాగల వైశ్యునకు కృషి (వ్యవసాయము)కర్మము. రజస్సుతో గూడిన తమోగుణము ప్రధానముగాగల శూద్రునకు శుశ్రూష (పరిచర్య) యే కర్మము.

అధ్యాయము ౧౮ యం దీగుణ కర్మవిభాగములు తెలుపబడినవి.

న మాం కర్మాణి లింపంతి న మే కర్మఫలే స్పృహా,
ఇతి మాం యోఽభిజానాతి కర్మభి ర్న స బధ్యతే. ౧౪

టీ. కర్మాణి = సృష్ట్యాది కర్మములు, మాం = నన్ను, న లింపంతి = అంటవు. మే = నాకు, కర్మఫలే = కర్మఫలమందు, స్పృహా= ఇచ్ఛ, న = లేదు. ఇతి= ఈ ప్రకారముగా, మాం = నన్ను, యః = ఎవడు, అభిజానాతి = ఎఱుగుచున్నాడో, సః = వాడు, కర్మభిః = కర్మములచేత, న బధ్యతే = కట్టువడడు.

తా. కర్మలు నన్నంటవు. కర్మసిద్ధియందు నాకాసక్తియును లేదు. ఈ విధముగా నన్ను తెలిసికొన్న జ్ఞానిని కర్మఫలములు బంధించవు.

రా. సృష్ట్యాదికర్మఫలప్రసంగము లేనివానిగాను నన్నెవ్వడెఱుంగునో, వాడు కర్మయోగారంభమునకు విరోధులగు ప్రాచీన కర్మములతో సంబంధింపడు.

మ. వాకు కర్మఫలమందు (పరులకొరకు) ఇచ్ఛామాత్రము కలదు గాని అభినివేశము లేదు.

వి. కర్మములు, కర్మఫలమునం దిచ్ఛలేని భగవంతుని బాధింప నటుల, కర్మఫలేచ్ఛ లేని కర్మయోగులను బాధింపవు.

ఏవం జ్ఞాత్వా కృతం కర్మ పూర్వైరపి ముముక్షుభిః,
కురు కర్మైవ తస్మాత్వం పూర్వైఃపూర్వతరం కృతమ్. ౧౫

టీ. ఏవం = ఈ ప్రకారముగ, జ్ఞాత్వా = తెలిసికొని, పూర్వైః = పూర్వికులైన, ముముక్షుభిః+అపి = మోక్షాపేక్ష గలవారలచేతసయితము, కర్మ = కర్మము, కృతం = చేయబడెను. తస్మాత్ = ఆకారణమువలన, త్వం = నీవు, పూర్వైః = ప్రాచీనులైన జనకాదులచేత, కృతం = చేయబడిన, పూర్వతరం = పురాతనమైన, కర్మైవ = కర్మమునే, కురు = చేయుము.

తా. మోక్షాసక్తులగువారు పూర్వకాలమువందును కర్తృత్వాభిమానమును, ఫలాసక్తియును తమకు లేదని యెఱిగి కర్మము చేసిరి. పూర్వులును, వారి పూర్వులును చేసినరీతిని నీవును కర్మమునే చేయుము.

శం. ఆత్మజ్ఞానము లేనివాడ వైనచో అంతఃకరణ శుద్ధికొరకును, ఆత్మజ్ఞానము కలవాడ వైనయెడల లోకసంగ్రహముకొఱకును జనకాదులచే జేయబడిన కర్మములను చేయుము.

మ. జ్ఞానికి మోక్షము కలుగుట నిశ్చితమైనను అంతకంటె ఎక్కుడుమోక్షము కలుగుటకు కర్మముల నాచరించుట యాచారసిద్ధము.

కిం కర్మ కిమకర్మేతి కవయోఽప్యత్ర మోహితాః,
తత్తే కర్మ ప్రవక్ష్యామి యజ్జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్. ౧౬

టీ. కర్మ = కర్మము, కిం = ఎట్టిది, అకర్మ = అకర్మము, కిం = ఎట్టిది, ఇతి = ఇట్లని, అత్ర = ఈకర్మజ్ఞానవిషయమై, కవయః+అపి = బుద్ధిమంతులును,

మోహితాః= మోహమును బొందిరి. (అకారణమువలన), యత్ = దేనిని, జ్ఞాత్వా = తెలిసికొని, అశుభాత్ = అశుభమునుండి, మోక్ష్యసే = ముక్తుడవు కాగలవో, తత్ = అట్టి, కర్మ = కర్మమును, అకర్మ = అకర్మమును, తే=నీకొఱకు, ప్రవక్ష్యామి = చెప్పుదును.

తా. కర్మ యెట్టిది? అకర్మ యెట్టిది? అనువిషయమునందు బుద్ధిమంతులును సమ్మోహమును జెందిరి. నీవు దేనిని దెలిసికొని అశుభమునుండి ముక్తుడ వగుదువో అకర్మతత్త్వమును నీకు జెప్పుచున్నాను.

రా. అకర్మ మనగా ఆత్మతత్త్వజ్ఞానము; కర్మ మనగా జ్ఞానసాధన మయిన కర్మము.

తి. అకర్మము:–సన్న్యాసమార్గీయులు "కర్మలయొక్క స్వరూప త్యాగము" దీనివలనను సూచించిరి కాని గీతాశాస్త్రమత మది కాదని ౧౪-వ శ్లోకము తెలుపు చున్నది.

వి. అకర్మము:—౧. శ్రౌత స్మార్తకర్మత్యాగము ౨. శ్రౌత స్మార్త నిషిద్ధకర్మ త్యాగము. ౩. నిశ్చలనత్వము. ఈ మూడుస్థితులును అకర్మ స్థితులు గావు.

కర్మణో హ్యపి బోద్ధవ్యం బోద్ధవ్యం చ వికర్మణః,
అకర్మణ శ్చ బోద్ధవ్యం గహనా కర్మణో గతిః. ౧౭

టీ. కర్మణః = కర్మముయొక్క, గతిః = తత్త్వము, బోద్ధవ్యం = తెలిసికొన దగినది. వికర్మణః+చ = వికర్మయొక్కయును, గతిః = తత్త్వము, బోద్ధవ్యం = తెలిసికొన దగినది. అకర్మణః+చ = అకర్మముయొక్కయు, గతిః = తత్త్వము, బోద్ధవ్యం = తెలికొనదగినది. కర్మణ = కర్మముయొక్క; గతిః = తత్త్వము, గహనా+హి = తెలియశక్యము గానిదికదా!

తా. కర్మతత్త్వము, వికర్మతత్త్వము, అకర్మతత్త్వము తెలిసికొనదగినవి. కర్మతత్త్వమును గ్రహించుట దుర్ఘటము.

శం. శాస్త్రోక్తకర్మ, శాస్త్రనిషిద్ధకర్మ, కర్మాభావము — ఈమూడు స్థితులను చక్కగా తెలియవలయును; ఈ కర్మాకర్మ వికర్మల యథార్థస్థితి తెలియుట యవశ్యకము.

రా. కర్మ మనగా మోక్షసాధనకర్మ. వికర్మ మనగా నిత్యనైమిత్తిక కామ్య రూపముచేతను, దానికి సాధనములగు ద్రవ్యసంపాదనాదుల రూపములచేతను, అనేక విధములైన కర్మము. అకర్మ మనగా జ్ఞానము. వికర్మ మనగా నానావిధకర్మత్వమును విడిచి మోక్షమే ఫలమగునట్లు ఏకశాస్త్రార్థత్వము ననుసంధానము చేయుట.

మ. కర్మవికర్మములు విహితనిషిద్ధకర్మములు. అకర్మమనగా కర్మమును చేయక పోవుట.

కర్మ ణ్యకర్మ యది పశ్యే దకర్మణి చ కర్మ యః,
స బుద్ధిమాన్మనుష్యేషు స యుక్తది కృత్స్నకర్మకృత్. ౧౮

టీ. యః = ఎవడు, కర్మణి = కర్మమందు, అకర్మ = అకర్మమును, పశ్యేత్ = చూచునో, యః = ఎవడు, అకర్మణి చ = అకర్మమునందును, కర్మ = కర్మమును, పశ్యేత్ = చూచునో, సః = వాడు, మనుష్యేషు = మనుష్యులయందు, బుద్ధిమాన్ = నిశ్చయాత్మక బుద్ధిగలవాడు. సః = వాడే, కృత్స్నకర్మకృత్ = సమస్త కర్మములను జేసినవాడును, యుక్తః = యోగియును.

తా. ఎవడు కర్మమందు అకర్మమును, అకర్మమందు కర్మయును చూచునో వాడు మనుష్యులలో బుద్ధిమంతుడును, యోగియును, సకలకర్మములను చేసిన వాడును.

శం. బ్రహ్మవిచారమందు నిశ్చలమనస్కుడగువాడు, సకలకర్మముల నాచరించినవాడగును. భగవత్ప్రీతిగా జేయబడిన నిత్యకర్మములకు బంధహేతుత్వము లేదు గావున నవి యకర్మములని చెప్పబడుచున్నవి.

రా. అకర్మ మనగా కర్మకాని దగు నజ్ఞానము. కర్మయుండగనే యాత్మస్వరూపజ్ఞానమును, జ్ఞానము ఉండగనే కర్మమును ఎవ్వడెఱుంగునో వాడు బుద్ధిమంతుడు; వాడే యన్ని కర్మములను జేసినవాడు; కర్మజ్ఞానములు రెండును ఒకదానితో నొకటి చేరియుండవలయు ననుట.

మ. కర్మము చేయబడిన దగుచుండగా, అది భగవంతునికర్మము అని యెవ్వడు తలంచునో వాడెల్లకర్మములను చేసినవాడగును. అకర్మణి యనుదానికి జీవుని పనులు లేని నిద్ర మొదలగు కాలమందు అని అర్థము.

వి. గీతాశాస్త్రార్థమును గ్రహించుటకు కర్మతత్త్వమును గ్రహించుట సాధనము. వ్యాఖ్యాతలు వైదికమత సంప్రదాయానుసారము సామాన్యముగను "కర్మకు" వర్ణాశ్రమాచార కర్మగను "అకర్మకు" సన్న్యాసముగను వ్యాఖ్యానములను జేసిరి. గీతావ్యాఖ్యాతలు చాలమంది సన్న్యాసులగుటవలన సన్న్యాసార్థము ప్రాబల్యమును గాంచినది. ఈ ప్రవచనము బ్రహ్మోద్భవమైన "కర్మకు" విశ్వవ్యాప్తిని గలుగజేయుచున్నది. బౌద్ధమతము కర్మకు విశ్వవ్యాప్తిని గలుగజేసినను బ్రహ్మోధారము లేకన. నిర్వీర్యమైనది. గీతాశాస్త్రము కర్మకు బ్రహ్మోధారమైన విశ్వవ్యాప్తిని ప్రతిపాదించినది.

తిలకు:— ఈశ్లోకమునందును, దీనితర్వాతనున్న యయిదుశ్లోకములయందును కర్మయు, అకర్మయు, వికర్మయు స్పష్టపరుపబడినవి. వీనిని గుఱించియు జెప్పదగినవానిలో మిగిలినవిషయములు ముందు పదునెనిమిదవ యధ్యాయమున, కర్మత్యాగము, కర్మ, కర్మ యను త్రివిధ మగుభేదమును జెప్పునప్పుడు పూర్తిగ జెప్పబడినవి. (గీ. ౧౮. ౪–౭; ౧౮. ౨౩–౨౫; ౧౮. ౨౬–౨౮). ఈ రెండుస్థలములయందును నున్న యీకర్మవివేచననుబట్టి కర్మాకర్మవికర్మల విషయమున గీతలలోఁ జెప్పఁబడిన సిద్ధాంత మిచ్చట సంక్షేపముగ స్పష్టపఱచుట యావశ్యకము. కారణ మేమన: ఈవిషయమై టీకాకారులు మిక్కిలి గందరగోళమును జేసియున్నారు. సన్న్యాసమార్గీయులకు సర్వకర్మలను స్వరూపముతో త్యజించుట యిష్టము. కావ వారు

గీతలయం దున్నయకర్మపదమున కెట్టెట్టులనో తమ కనుగుణ మగు నర్థమును చెప్ప వలయునని ప్రయత్నించుచున్నారు. మతియు మీమాంసకులకు యజ్ఞయాగాది కామ్యకర్మ లిష్టము లైనందున నవి దప్ప నితరము లగుకర్మలన్నియు వికర్మలని తోఁచును. ఇంతియకాక మీమాంసకులయొక్క నిత్యనైమిత్తికాదిభేదములును కర్మ యందె యంతర్భూతము లగును. ధర్మశాస్త్రజ్ఞులు మీమాంసకుల మతమునసే తమ మతమును బొప్పింపఁ జూచుచుందురు. నలుప్రక్కలనుండియు నలువురును బలవంత ముగఁ దమమతమతముల కనుగుణ మగునర్థమును జెప్పటచే గీత నిజముగ దేని నకర్మ యని చెప్పచున్నదో, దేనిని కర్మ యనుచున్నదో, తుదకు తేలుటలేదని సారాం శము. కాన గీతలయందు నిష్పక్షపాతబుద్ధితో నీకర్మాకర్మవికర్మలవిషయమును విచా రించువాఁడు, కర్మలను జేయు కర్మయోగియే యనియు, కామ్యకర్మమాత్రమే చేయు మీమాంసకుఁడుగాని కర్మలను వదలు సన్న్యాసమార్గీయుఁడుకాని కాఁ డనియు మొదట గుర్తు నుంచుకొనవలయును. గీతయందలి యీయభిప్రాయముంబట్టి విచారించితిమేని 'కర్మశూన్యత' యనునర్థమున 'అకర్మ'శబ్ద మీజగత్తునం దెక్కడను నుండుటకు వీలులేదని, అనఁగా: ఏమనుజుఁడైనను ఎప్పుడును కర్మశూన్యుఁడగుట శక్యము కాదని మొదటనే సిద్ధమగును (గీ. 3. ౫; ౮౧ ౧౯); కారణ మేమన: శయనించుటగాని, కూర్చుండుటగాని, వేయేల? జీవించియుండుట యయినను సెవ్వనిని వదలిపెట్టదు. కాన కర్మశూన్యత యగుటకు వీలులేనియెడల నకర్మయన నేమియో నిశ్చయించవలసివచ్చును. కావున కర్మ యన, నేదియో యొకపని కాద నియుఁ, ఆ కర్మవలనఁ గలుగఁ బోవు శుభాశుభపరిణామమునుబట్టి కర్మత్వమును, అకర్మ త్వమును, నిశ్చయింపవలయు ననియు, సృష్టి యనునదియే కర్మగాన, మనుష్యుఁడు సృష్టియం దున్నంతవఱకును నతనిని కర్మ వదలిపెట్టనేరదనియు, కాన కర్మాకర్మలను విచారించువాఁ డాకర్మ యెంతవఱకు బాధించు ననువిషయమునుసైతము విచారించి చేయవలయు ననియు, ఏకర్మచేసినను తన్ను బాధింపదో దానికి కర్మత్వము, అనఁగా: బంధకత్వము పోయిన దనియే చెప్పవలయు ననియు గీత సమాధానము చెప్పచున్నది. మతియు నేకర్మయొక్క కర్మత్వము, అనగా: బంధకత్వము ఈవిధమున నశించెనేని యాకర్మ యకర్మయే యగును. అకర్మ యనఁగా కర్మశూన్యత యని లౌకికార్థ మను మాట సత్యమే; కాని శాస్త్రీయదృష్టిచే విచారించిన నది యిచ్చో పనికిరాదు. కారణ మేమన: స్వస్థముగఁ గూర్చుండుట, అనఁగా కర్మను జేయకుండుటయు నసేకసమయ ముల కర్మయనుచుండునట్లు కాన్పించుచున్నది. ఉదాహరణము—తనతల్లిదండ్రుల సెవ

నైనను చంపుచుండునపుడు నివారింపక స్వస్థముగఁ గూర్చుండుట తలకాలమందు లౌకికదృష్టిచే నకర్మ యన కర్మశూన్యత్వ మయిసను నది కర్మయే,—వేయేల? అది వికర్మయు — అనును గాన, కర్మవిపాకశాస్త్రమునుబట్టి దానియొక్క యశుభ మగు పరిణామము తనచే భోగింపఁబడక తప్పదు. కావున నీ గీతాశ్లోకమందు విరోధాభాసముచే మిక్కిలి సుందరముగఁ జెప్పిన దేమన: అకర్మసయిశము (అప్పుడప్పుడు భయంకరమైన) కర్మ యగును. మతీయు కర్మఁ జేసినను కర్మవిపాకశాస్త్ర దృష్టిచే నాకర్మ చచ్చినదానివలె (అనఁగ: అకర్మ) అగును. దీనిని తెలిసికొనిన వాఁడు జ్ఞాని. ఈవిషయమే ముందుశ్లోకములందు వేర్వేఱువిధములఁ జెప్పఁబడినది. కర్మఫలములయొక్క బంధనము కలుగకపోవుట కా కర్మను నిస్సంగబుద్ధితో, అనఁగా: ఫలాశను వదలి నిష్కామబుద్ధితో, చేయుట యనునదియే గీతాశాస్త్రమున సారముగ నొక నిజమగు ముఖ్యసాధనము (గీ. ర. ప్ర. ౫. పు. ౧౮౮–౧౫౮; ప్ర. ౧౦. పు. ౩౯౩ చూడు). కావున నీ సాధనము నుపయోగించి (అనఁగా: నిస్సంగబుద్ధితో) చేయఁబడినకర్మయే గీతానుసారముగ ప్రశస్తము, అనఁగా: సాత్త్వికమగు కర్మ యగును (గీ. ౧౮. ౯.); గీతానుసారముగ నదియే సత్యమైన 'అకర్మ'. కారణ మేమన: దానియొక్క కర్మత్వము, అనఁగా: కర్మవిపాకశాస్త్రానుసారముగ బంధకత్వము నశించును. మనుష్యులు చేయునట్టి ('చేయునట్టి' యను పదమునందు స్వస్థముగఁ గూర్చుండుటయును జేరును) కర్మనుండి పైనఁ జెప్పినవిధమున 'సాత్త్వికమగు కర్మను', లేక, గీతానుసారముగ 'అకర్మ' యగు దానిని దీసివైచినచో మిగిలినట్టి కర్మలను రెండు వర్గములుగఁ జేయవచ్చును. ఒకటి రాజసము, రెండవది తామసము. వీనిలో తామసకర్మలు మోహముచేతను, అజ్ఞానము చేతను జేయుట సంభవించును. కావున నాకర్మలు వికర్మ లగును. మతీయు మోహముచే కర్మలను వదలినను అది వికర్మయే యగును. అకర్మ కాదు (గీ. ౧౮. ౭). ఇఁక మిగిలినవి రాజసకర్మలు. ఈకర్మలు మొదటివర్గములోనివి కావు. అనఁగా: సాత్త్వికములు కావు. లేక గీత వీనిని నిజమగు 'అకర్మ' యని చెప్పుచున్నదో యవి కావు. గీత వీనిని రాజసకర్మ లని చెప్పుచున్నది. కాని యిట్టిదైనచో నిట్టి రాజసకర్మలను కేవల 'కర్మ' లని చెప్పవచ్చును. ఇది కర్మయో, యకర్మయో యాకర్మయొక్క బంధకత్వమునుబట్టి నిర్ణయింపవలయును గాని, క్రియాత్మక మగు స్వరూపమునుబట్టి కాని, కేవలధర్మశాస్త్రమునుబట్టి కాని నిర్ణయించుటకు వీలులేదని యిందలి తాత్పర్యము. అష్టావక్రగీత సన్న్యాసమార్గమును బోధించునది యయినను దానియందుసైతము,—

'నివృత్తి రపి మూఢస్య ప్రవృత్తి రుపజాయతే,
ప్రవృత్తి రపి ధీరస్య నివృత్తిఫలభాగినీ.'

అనఁగా, మూఢులయొక్క నివృత్తియు, లేక, హఠముచేఁ గాని, మోహముచేఁగాని కర్మలకు పరాఙ్ముఖు లగుటయు నిజముగఁ జూచిన ప్రవృత్తియే యగును. అనఁగా : కర్మ యగును. బుద్ధిమంతులయొక్క ప్రవృత్తియు, అనఁగా: నిష్కామ కర్మయు నివృత్తియే. అనఁగా: కర్మత్యాగమువలన కలుగుఫలము నిచ్చునదియే యగు నని చెప్పఁబడినది. (గీత ౧౪. ౬౧ గీతారహస్యము.)

యస్య సర్వే సమారంభాః కామసంకల్పవర్జితాః,
జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం తమాహుఃపండితం బుధాః. ౧౯

టీ. యస్య = ఎవనియొక్క, సర్వే - సమస్తములైన, సమారంభాః = కర్మలు, కామసంకల్పవర్జితాః = కోరిక సంకల్పములు లేక యుండునో, జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం = జ్ఞానాగ్నిచేతను దహింపబడిన కర్మలు గల, తం = వానిని, పండితం = పండితునిగను, బుధాః = జ్ఞానులు, ఆహుః = చెప్పుదురు.

తా. ఎవని సకలకర్మలును కామసంకల్పములు లేకుండునో మరియును జ్ఞానాగ్నిచేతను దహింపబడినవో అట్టివాఁడు జ్ఞాని యని బుధులు చెప్పుదురు.

త్యక్త్వా కర్మఫలాసంగం నిత్యతృప్తోనిరాశ్రయః,
కర్మణ్యభిప్రవృత్తోఽపి నైవ కించిత్కరోతి సః. ౨౦

టీ. నిత్యతృప్తః = నిత్యతృప్తుడును, నిరాశ్రయః = ఆశ్రయము లేనివాఁడును, కర్మఫలాసంగం = కర్మఫలమునందలి ఆసక్తిని, త్యక్త్వా = విడిచి, కర్మణి = కర్మయంను, అభిప్రవృత్తః + అపి = సంచరించుచున్నవాఁడైనను, సః=వాఁడు, కించిత్ = కొంచెమైనను, న + కరోతి + ఏవ = చేయుటయే లేదు.

తా. పురుషుడు నిత్యతృప్తుడును నిరాశ్రయుఁడును నయి, కర్మఫలాసక్తిని విడిచి, కర్మలను చేసినను కర్మను చేయుట లే దనియే చెప్పదగియున్నది.

వి. నిత్యతృప్తుఁ, నిరాశ్రయుఁ—విషయకాంక్ష లేనివాఁడును ఇష్టానిష్టఫలము లకు సాధనమైన ఆశ్రయమును విడిచినవాఁడును (శం); నిత్యుఁడగు తన ఆత్మయందే

తృప్తుడును, అనిత్యమైన ప్రకృతియం దాశ్రయములేనివాడు (రా); నిత్యతృప్తుడును నిరాశ్రయుడును నైన ఈశ్వరునితో సమానమైనరూపము గలవాడనైతి నని తెలిసి కొన్నవాడై (మధ్వ); కర్మయొక్క భోగము ననుభవింప బనిలే దని తెలిసికొనిన వాడు (గాంధి).

నిరాశీ ర్యతచిత్తాత్మా త్యక్తసర్వపరిగ్రహః,
శారీరం కేవలం కర్మ కుర్వ న్నాప్నోతి కిల్బిషమ్. ౨౧

టీ. నిరాశీ = ఆశలేనివాడును, యతచిత్తాత్మా = చిత్తదేహములను జయించిన వాడును, త్యక్తసర్వపరిగ్రహః = సకలపరిగ్రహములను విడిచినవాడును, శారీరం = శరీరమునకు సంబంధించిన, కర్మ = కర్మను, కేవలం = కేవలము, కుర్వన్ = చేయుచు, కిల్బిషం = పాపమును, న + ఆప్నోతి = పొందడు.

తా. ఆశ లేనివాడును, దేహేంద్రియాదులను స్వాధీనము చేసికొనినవాడును, సకలసంగ్రహములను విడిచినవాడును కేవలము దేహయాత్రనిమిత్తమై కర్మలను జేసి నను పాపమును పొందడు.

వి. ఆత్మ — శరీరం (శం); మనస్సు (రా); (మధ్వ); శారీరం కర్మ — సన్న్యాసికి శరీరరక్షణమునకు కావలసిన భిక్షాటనాదికర్మ (శం); ఫలాభిసంధి లేక శరీరముచే చేయబడుకర్మ (రా).

అభిమానముతో గూడినకర్మ ఎంత సాత్త్వికమైనను బంధహేతువగును. ఎవనికి 'నేను' లేకుండ నశించిపోయినదో వానిశరీరమాత్రమే కర్మల నాచరించు చుండును. స్వేచ్ఛతో నెవ డీశ్వరునకు బంధితుడు అగునో వానివిషయమునను కేవ లము శరీరమె కర్మ చేయుచుండును. అతడు శూన్యుడును, ఈశ్వర ప్రేరితుడును నై కర్మను జేయుచుండును (గాంధి).

యదృచ్ఛాలాభసంతుష్టో ద్వంద్వాతీతో విమత్సరః,
సమ స్సిద్ధా వసిద్ధౌ చ కృత్వాఽపి న నిబధ్యతే. ౨౨

టీ. యదృచ్ఛాలాభసంతుష్టః = అప్రయత్నముగను లభించినదానితో సంతసిం చెడివాడును, ద్వంద్వాతీతః = సుఖదుఃఖములు, లాభనష్టములు మొదలగు ద్వంద్వముల నతిక్రమించినవాడును, విమత్సర, = వైరబుద్ధి లేనివాడును, సిద్ధౌ = కార్యసిద్ధియం

దును, అసిద్ధౌ = కార్యము సిద్ధింపకుండుటయందును, సమః = సమబుద్ధి గలవాడును, కృత్వాపి = కర్మలను జేసినను, న నిబధ్యతే = బంధింపబడడు.

తా. అయాచితముగాను లభించినదానితో సంతృప్తిని జెందినవాడును, ద్వంద్వముల నతిక్రమించినవాడును, వైరమును విడిచినవాడును, కార్యముల ఫలా ఫలములయందు సమబుద్ధి గలవాడును కర్మలను జేసినను బంధింపబడడు.

గతసంగస్య ముక్తస్య జ్ఞానావస్థితచేతసః,
యజ్ఞా యాచరతః కర్మ సమగ్రం ప్రవిలీయతే. 23

టీ. గత సంగస్య = ఆశ లేనివాడును, ముక్తస్య = జీవన్ముక్తుడును, జ్ఞానావస్థిత చేతసః = జ్ఞానమునందు నిలిచినబుద్ధి గలవాడునై, యజ్ఞాయ = యజ్ఞముకొఱకు, ఆచరతః = ఆచరించుచున్నవానియొక్క, కర్మ = కర్మము, సమగ్రం = సంపూర్ణముగను, ప్రవిలీయతే = నశించిపోవుచున్నది.

తా. సంగరహితుడును, ముక్తుడును, మనస్సును ఆత్మజ్ఞానపరమును జేసినవాడునై, యజ్ఞముకొఱకు, ఆచరించుచున్నవాడు చేసెడి కర్మ పూర్ణముగ వశించుచున్నది.

వి. గతసంగస్య = అన్నిటియందును పోయిన ఆశ గలవానియొక్క (శం); ఆత్మయందు గాక ఇతరమునం దాశ లేనివానియొక్క (రా); ఫలస్నేహము లేనివానియొక్క (మధ్వ).

ముక్తస్య = ధర్మాధర్మాది సంబంధమును విడిచినవానికి (శం); సర్వపరిగ్రహములను విడిచినవానికి (రా); శరీరాదులయం దభిమానము లేనివానికి (మధ్వ); రాగద్వేషములను విడిచినవానికి (తిలకు); కర్మబంధమును విడిచినవానికి (గాంధి).

బ్రహ్మార్పణం బ్రహ్మ హవి ర్బ్రహ్మాగ్నౌ బ్రహ్మణా హుతమ్,
బ్రహ్మైవ తేన గంతవ్యం బ్రహ్మకర్మసమాధినా. 24

టీ. అర్పణం = హోమసాధనములు, బ్రహ్మ = బ్రహ్మమే, హవిః = హవిస్సును, బ్రహ్మ = బ్రహ్మమే; బ్రహ్మాగ్నౌ = బ్రహ్మమనెడి అగ్నియందు, బ్రహ్మణా = బ్రహ్మస్వరూపునిచేతను, హుతం = హోమము చేయబడినదియును, బ్రహ్మకర్మసమాధినా = బ్రహ్మకర్మసమాధినిష్ఠుడయిన, తేన = ఆ బ్రహ్మజ్ఞానిచేత, గంతవ్యం = పొందదగిన ఫలము, బ్రహ్మైవ = బ్రహ్మమే.

తా. అర్పణము, హవిస్సు, హోమాగ్నియును, హోమము చేయువాడును బ్రహ్మమే యని తెలియువాడును, బ్రహ్మకర్మయను సమాధియందు నిలిచినవాడై, దానిచేతను బ్రహ్మమునే పొందగలడు.

వి. అర్పణం–స్రుక్కు, స్రువము మొదలగు హోమసాధనములు (శం); అర్పించబడినది (రా); బ్రహ్మసాధనమైన పత్తయు, ప్రవృత్తియును గలవని యర్థముగాని నిజముగా బ్రహ్మస్వరూపములు గావు (మధ్వ). అకర్మమును జూచెడివిధము.

ఈక్రింది శ్లోకములందు వైదికకర్మపరములైన ద్వాదశ యజ్ఞములను సూచింపబడినవి. కర్మకాండయందు సూచితములైన యజ్ఞములు జ్ఞానకాండయం దాత్మయజ్ఞమునందు పరిసమాప్తిని పొందుచున్నవి.

దైవమే వాపరే యజ్ఞం యోగినఃి పర్యుపాసతే,
బ్రహ్మాగ్నా వపరే యజ్ఞం యజ్ఞేనై వోపజుహ్వతి. 24

టీ. అపరే = కొందఱు, యోగినః = యోగులు, దైవం = దేవతలతో సంబంధముగల, యజ్ఞం + ఏవ = యజ్ఞమునే, పర్యుపాసతే = సేవించుచున్నారు. అపరే = మఱికొందఱు, బ్రహ్మాగ్నౌ = బ్రహ్మమనునగ్నియందు, యజ్ఞం = యజ్ఞమును, యజ్ఞేన + ఏవ = యజ్ఞముచేతనే, ఉపజుహ్వతి = హోమము చేయుచున్నారు.

తా. కర్మయోగులైనవారు కొందఱు దేవతలనుపాసించునట్టియజ్ఞము చేయుచున్నారు. మఱికొందఱు జ్ఞానయోగులు ఆత్మయజ్ఞరూపమైన ఆత్మచేతనే బ్రహ్మమనెడి అగ్నియందు లయమును బొందుచున్నారు.

ఈయెనిమిది శ్లోకములును యజ్ఞభేదములను దెలుపుచున్నవి.

శ్రోత్రాదీ నీంద్రియా ణ్యన్యే సంయమాగ్నిషు జుహ్వతి,
శబ్దాదీ న్విషయా నన్యే ఇంద్రియాగ్నిషు జుహ్వతి. 25

టీ. అన్యే = కొందఱు, శ్రోత్రాదీని = శ్రోత్రము మొదలైన, ఇంద్రియాణి = ఇంద్రియములను, సంయమాగ్నిషు = నిగ్రహమనెడి యగ్నియందు, జుహ్వతి = హోమము చేయుచున్నారు. అన్యే = మఱికొందఱు, శబ్దాదీన్ = శబ్దము మొదలైన, విషయాన్ = విషయములను, ఇంద్రియాగ్నిషు = ఇంద్రియములనెడి అగ్నియందు, జుహ్వతి = హోమము చేయుచున్నారు.

తా. మఱికొందఱు నిగ్రహరూపమైన అగ్నియందు శ్రోత్రాది జ్ఞానేంద్రియములనెడి హవిస్సును హోమము చేయుచున్నారు. ఇక కొందఱు శబ్దాదివిషయరూపమైన హవిస్సును ఇంద్రియములనెడి అగ్నియందు హోమము చేయుచున్నారు. అనగా నింద్రియములను విషయములను ఆత్మయందు లయము చేయుచున్నారు.

సర్వా ణీంద్రియకర్మాణి ప్రాణకర్మాణి చాపరే,
ఆత్మసంయమయోగాగ్నౌ జుహ్వతి జ్ఞానదీపితే. ౨౭

టీ. అపరే = మఱికొందఱు, సర్వాణి = సమస్తములైన, ఇంద్రియకర్మాణి = ఇంద్రియచేష్టలను, ప్రాణకర్మాణి + చ = పంచవాయువులచేష్టలను, జ్ఞానదీపితే = జ్ఞానముచేతను వెలిగింపబడిన, ఆత్మసంయమయోగాగ్నౌ = ఆత్మసమాధియోగ మనెడి అగ్నియందు, జుహ్వతి = హోమము చేయుచున్నారు.

తా. మఱికొందఱు దశేంద్రియముల వ్యాపారములను ప్రాణాది వాయువుల చేష్టలను జ్ఞానముచేతను దీపించునట్టి ఆత్మసమాధి యనెడి యోగాగ్నియందు హోమము చేయుచున్నారు.

ద్రవ్యయజ్ఞా స్తపోయజ్ఞా యోగయజ్ఞా స్తథాఽపరే,
స్వాధ్యాయజ్ఞానయజ్ఞాశ్చ యతయ స్సంశితవ్రతాః. ౨౮

టీ. అపరే = కొందఱు, ద్రవ్యయజ్ఞాః = ద్రవ్యరూపమైన యజ్ఞము గలవారును, తపోయజ్ఞాః = తపోనిష్ఠారూప మైన యజ్ఞముగలవారును, యోగయజ్ఞాః = యోగరూపమైన యజ్ఞముగలవారును, తథా = ఆరీతినే, స్వాధ్యాయ జ్ఞానయజ్ఞాః + చ = స్వాధ్యాయ జ్ఞానరూపము లైన యజ్ఞములు గలవారును, యతయః = ప్రయత్నము చేయువారై, సంశితవ్రతాః=తీక్ష్ణనియమరూపమగు యజ్ఞము గలవారునునై యున్నారు.

తా. కొందఱు దానపూర్వకమైన యజ్ఞమును, కొందఱు తపోరూపమైన యజ్ఞమును, కొందఱు యోగయజ్ఞమును, కొందఱు వేదపఠనయజ్ఞమును, కొందఱు శాస్త్రజ్ఞానయజ్ఞమును, కొందఱు కఠినవ్రత యజ్ఞమును నీవిధముగను జనులు బహువిధము లైన యజ్ఞములను జేయుచున్నారు.

అపానే జుహ్వతి ప్రాణం ప్రాణేఽపానం తథాఽపరే,
ప్రాణాపానగతీ రుద్ధ్వా ప్రాణాయామపరాయణాః. ౨౯

టీ. తథా = అటులే, అపరే = మఱికొందఱు, ప్రాణాయామపరాయణాః = ప్రాణాయామపరులైనవారు, ప్రాణాపానగతీ = ప్రాణవాయువుయొక్క అపాన వాయువుయొక్క గతులను, రుద్ధ్వా = అడ్డగించి, అపానే = అపానమునందు, ప్రాణం = ప్రాణవాయువును, ప్రాణే = ప్రాణవాయువునందు, అపానం = అపానవాయువును, జుహ్వతి = హోమముచేయుచున్నారు.

తా. మఱికొందఱు ప్రాణాయామమునం దాసక్తి గలవారై సూర్యచంద్రనాడుల ద్వారా రేచక పూరక కుంభకములను జేయుచు సుషుమ్నయందు ప్రాణాపానములను లయము చేయుచు, ప్రాణాయామయజ్ఞమును జేయుచున్నారు.

అపరే నియతాహారాః ప్రాణాన్ ప్రాణేషు జుహ్వతి,
సర్వే ఽప్యేతే యజ్ఞవిదో యజ్ఞక్షపిత కల్మషాః. ౩౦

టీ. అపరే = మఱికొందరు, నియతాహారాః = ఆహార నియమము గలవారై, ప్రాణాన్ = ప్రాణములను, ప్రాణేషు = ప్రాణములందు, జుహ్వతి = హోమము చేయుచున్నారు. ఏతే = ఈ, సర్వే + అపి = అందఱునుగూడ, యజ్ఞవిదః = యజ్ఞము నెఱిగినవారు, యజ్ఞక్షపితకల్మషాః = యజ్ఞముచేత నాశనము చేయబడిన దోషము గలవారును.

తా. ఇతరులు ఆహారనియమము గలవారై ప్రాణములను చైతన్యమునందు హోమము చేయుచున్నారు. ఈ చెప్పినవా రందఱును యజ్ఞధర్మము నెఱింగినవారును యజ్ఞమూలమునను పాపములను హరింపజేసినవారును సైయున్నారు.

పాపహరణమునకు సాధనములుగను ౨౬ నుండి ౩౦-వ శ్లోకమువఱకును విధములైన యజ్ఞములు తెలుపబడినవి.

యజ్ఞశిష్టామృతభుజో యాంతి బ్రహ్మ సనాతనమ్,
నాయం లోకోఽస్త్యయజ్ఞస్య కుతోఽన్యః కురుసత్తమ! ౩౧

టీ. హే కురుసత్తమ = ఓ అర్జునా!, యజ్ఞశిష్టామృతభుజః = యజ్ఞ శేష రూపమైన యమృతమును తినువారు, సనాతనం = అనాదియైన, బ్రహ్మ = బ్రహ్మమును, యాంతి = పొందుచున్నారు. అయజ్ఞస్య = యజ్ఞకర్మ చేయనివానికి, అయం = ఈ, లోకః = లోకము, నాస్తి = లేదు; అన్యః = ఇతరలోకము, కుతః = ఎక్కడిది!

తా. యజ్ఞశేషమైన అమృతమును భుజించెడివారు నిత్యమైన బ్రహ్మమును బడయుదురు. యజ్ఞకర్మను జేయనివారల కీ లోకమే లేనపుడు పరలోక మెక్కడిది?

ఏవం బహువిధా యజ్ఞా వితతా బ్రహ్మణో ముఖే,
కర్మజాన్విద్ధి తాన్ సర్వా నేవం జ్ఞాత్వా విమోక్ష్యసే. 32

టీ. ఏవం = ఈ ప్రకారముగాను, బహువిధాః = అనేకవిధములైన, యజ్ఞాః = యజ్ఞములు, బ్రహ్మణః = బ్రహ్మముయొక్క, ముఖే = ముఖమునందు, వితతాః = విస్తరింపబడినవి. తాన్ సర్వాన్ = వాని నన్నింటిని, కర్మజాన్ = కర్మమునుండి పుట్టినవానినిగను, విద్ధి = తెలిసికొనుము. ఏవం = ఇటులు, జ్ఞాత్వా = తెలిసికొని, విమోక్ష్యసే = విముక్తుడవు కాగలవు.

తా. ఈరీతిగాను బ్రహ్మముఖమునుండి బహువిధములైన యజ్ఞములు వెలువడినవి. ఆ యజ్ఞము లన్నియును ఏదో యొకవిధమైన కర్మసంబంధమును గలిగియున్నవి. కర్మస్వభావమును తెలిసికొని నీవు మోక్షమును పొందగలవు.

[అ. 3-10 శ్లోకమును జూడుము.]

ని. బ్రహ్మణః ముఖే = వేదద్వారమున (శం); ప్రాప్త్యుపాయమైన కర్మయోగమునందు (రా); పరమాత్మయొక్క ముఖమునను (మధ్వ); బ్రహ్మయొక్క ముఖమున (తిలకు).

ఇచటను కర్మార్థము వ్యాపకమును గలిగియున్నది. కర్మ దైహికము, మానసికము, ఆత్మీయము. ఇట్టి కర్మలే యజ్ఞములు. యజ్ఞములు మోక్షసాధనములు. మనుష్యుడు తన శరీరముయొక్కయు, బుద్ధియొక్కయు, ఆత్మయొక్కయు, నుపయోగము నీశ్వరప్రీతినిమిత్తమును, లోకసేవనిమిత్తమును చేయనిచో దొంగగా నిశ్చయింపబడుచున్నాడు. ఎవడు బుద్ధినే యుపయోగించుచు దేహాత్మలను దాచుచున్నాడో వాడు పూర్ణయజ్ఞుడు గాడు. ఆత్మశుద్ధిలేనిదే లోకసేవ పొసగదు. సేవకుడు దేహమును, బుద్ధిని, ఆత్మను — వీనిని మూడింటిని సమానస్థితియందు వికసింపజేయవలయును (గాంధి).

జగచ్చక్రమునందు బ్రహ్మోద్భవమైన యజ్ఞకర్మలు ఇహపరములకు సాధనములు. స్వోపభోగపరమైన కర్మలు దుఃఖహేతువులును, ఆత్మయోగపరములైన

కర్మలు ముక్తికి హేతువులు నగుచున్నవి. యోగము కర్మయోగమై, కర్మయోగము నిష్కామకర్మయోగమై ఆత్మయోగపర మైనపుడు పూర్ణయోగ మగుచున్నది.

శ్రేయాన్ ద్రవ్యమయా ద్యజ్ఞాత్ జ్ఞానయజ్ఞః పరంతప!
సర్వం కర్మాఖిలం పార్థ! జ్ఞానే పరిసమాప్యతే. 33

టీ. హే పరంతప = ఓ అర్జునా!, ద్రవ్యమయాత్ = ద్రవ్యసాధనసాధ్యమైన, యజ్ఞాత్ = యజ్ఞముకంటెను, జ్ఞానయజ్ఞః = జ్ఞానయజ్ఞము, శ్రేయాన్ = శ్రేష్ఠమైనది. సర్వం = సమస్తమైన, కర్మ = కర్మమును, అఖిలం = అఖిలముగాను, జ్ఞానే = జ్ఞానమునందు, పరిసమాప్యతే = ముగియుచున్నది.

తా. ఓ అర్జునా! ద్రవ్యసాధనములచేతను చేయబడెడి యజ్ఞముకంటెను జ్ఞానయజ్ఞము శ్రేష్ఠమైనది. అఖిలమగు నీసమస్తకర్మమునకును జ్ఞానము పరమార్థము.

వి. పరిసమాప్యతే—కర్మ జ్ఞానమునం దంతర్భవించుచున్నది (శం); జ్ఞానము కర్మాంతరముగ వ్యాఖ్యానింపబడుచున్నది (రా); సర్వకర్మలకు జ్ఞానమే ఫలము (మధ్వ); సదాశయముచే చేయబడిన కర్మలన్నియును జ్ఞానముతో గూడినపుడే రాణించుచున్నవి. సకలకర్మలయొక్క పూర్ణాహుతి జ్ఞానమునందే కలదు.

కర్మయోగమునకు పరమార్థము బ్రహ్మవిద్య. బ్రహ్మోద్భవమైనకర్మ బ్రహ్మమునందు (పూర్ణజ్ఞానమునందు) పరిసమాప్తిని బొందుచున్నది.

తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా,
ఉపదేక్ష్యంతి తే జ్ఞానం జ్ఞానినస్తత్త్వదర్శినః. 34

టీ. తత్ = ఆ జ్ఞానమును, ప్రణిపాతేన = సాష్టాంగ నమస్కారముచేతను, పరిప్రశ్నేన = తరిచితరిచి యడుగుటచేతను, సేవయా = సేవచేతను, తత్త్వదర్శినః = బ్రహ్మజ్ఞులైన, జ్ఞానినః = జ్ఞానులు, తే = నీకొఱకు, ఉపదేక్ష్యంతి = ఉపదేశింపగలరు (ఇతి = అని,) విద్ధి = తెలిసికొనుము.

తా. ఆ జ్ఞానమును బ్రహ్మజ్ఞులైన జ్ఞానులనుండి, వారికి నమస్కారము చేయుటయును, వారిని తరిచియడిగియును, సేవించియును నీవు తెలిసికొనుము.

శ్రద్ధ, వినయముతో గూడిన ప్రణిపాతము, పరిప్రశ్న, సేవ జిజ్ఞాసగల శిష్యునకు గురువుపట్ల నుండవలసిన గుణములు (గాంధి).

అభిమానాహంకారములను విడిచి శ్రద్ధావంతుడవై జ్ఞానులైన తత్త్వజ్ఞుల నమస్కరించి, యారాధించి ప్రశ్నించి జ్ఞానోపదేశమును బడయుము. ఆత్మపరత్వము, ఆత్మజిజ్ఞాస, ఆత్మార్పణము జ్ఞానయోగసాధనములు.

యద్ జ్ఞాత్వా న పున ర్మోహ మేవం యాస్యసి పాండవ!
యేన భూతా న్యశేషేణ ద్రక్ష్య స్యాత్మ న్యథో మయి. 3౫

టీ. హే పాండవ = ఓ అర్జునా!, యత్ = దేనిని, జ్ఞాత్వా = తెలిసికొని' పునః = తిరిగి, ఏవం = ఇట్లు, మోహం = మోహమును, న + యాస్యసి = పొందవో, యేన = దేనిచేతను, భూతాని = భూతములను, అశేషేణ = సాకల్యముగాను, ఆత్మని = నీయందును, అథో = పిమ్మటను, మయి = నాయందును, ద్రక్ష్యసి = చూడగలవో, తత్ జ్ఞానమ్ = అట్టిది జ్ఞానము.

తా. ఓ అర్జునా! ఏది తెలియుటవలనను తిరిగి ఇట్లు మోహము గలుగదో, సకలభూతములను నీయందును తదనంతరము నాయందును చూడగలవో అదియే జ్ఞానము.

అపి చే దసి పాపేభ్య స్సర్వేభ్యః పాపకృత్తమః,
సర్వం జ్ఞానప్లవేనై వ వృజినం సంతరిష్యసి. 3౬

టీ. పాపేభ్యః + సర్వేభ్యః = పాపాత్ములందఱికంటెను, త్వం = నీవు, పాపకృత్తమః = ఎక్కువపాపముచేసినవాడవు, అసి + చేత్ = అయినను, సర్వం వృజినం = సమస్తపాపములను, జ్ఞానప్లవేన + ఏవ = జ్ఞానమనెడి తెప్పచేతనే, సంతరిష్యసి = దాటగలవు (తరింపగలవు).

తా. నీవు పాపాత్ములం దెల్లను పరమపాపుడ వైనను పాపమునంతయును జ్ఞానమనెడి ఓడచేతను దాటగలవు.

యథైధాంసి సమిద్ధోఽగ్ని ర్భస్మసా త్కురుతేఽర్జున!
జ్ఞానాగ్ని స్సర్వకర్మాణి భస్మసా త్కురుతే తథా. 3౭

టీ. హే అర్జున = ఓ అర్జునా!, సమిద్ధః = మండుచున్న, అగ్నిః = నిప్పు, యథా = ఎటులు, ఏధాంసి = కట్టెలను, భస్మసాత్ + కురుతే = భస్మముగా జేయుచున్నదో, తథా = అటులు, జ్ఞానాగ్నిః = జ్ఞానమనెడి అగ్ని, సర్వకర్మాణి = సమస్త కర్మములను, భస్మసాత్ + కురుతే = భస్మముగా జేయుచున్నది.

తా. మండుచున్న నిప్ప, కట్టెల నేకీభవింపగా బూడిదగా జేయునో, అటులనే జ్ఞాన మనునగ్ని, సమస్తకర్మ లను సంచితములను భస్మము చేయును.

న హి జ్ఞానేన సదృశం పవిత్ర మిహ విద్యతే,
తత్స్వయం యోగసంసిద్ధి కాలే నాత్మని విందతి. 3౮

టీ. జ్ఞానేన = జ్ఞానముతో, సదృశం = తుల్యమైనదియును, పవిత్రం = పవిత్రమైనదియును, ఇహ = ఈ లోకమునందు, న + విద్యతే = లేదు. కాలేన = కాలక్రమమునను, యోగసంసిద్ధః = కర్మయోగముచేతను సిద్ధిని పొందినవాడై, తత్ = ఆత్మస్వరూపజ్ఞానమును, స్వయం = స్వయముగను, ఆత్మని = తనయందు, విందతి = పొందుచున్నాడు.

తా. జ్ఞానముతో సమానముగను పవిత్రమైనది వేఱొకటి ఈ లోకమునందు లేదు. ఆ జ్ఞానమును స్వయముగను నాత్మయోగమువలన సిద్ధిని పొందినవాడు కాలక్రమమున తనయందు పొందుచున్నాడు.

యోగము = కర్మయోగము, సమాధియోగము (శం); కర్మయోగము (తిలకు).

శ్రద్ధావాఁ ల్లభ తే జ్ఞానం తత్పర స్సంయతేం ద్రియః,
జ్ఞానం లబ్ధ్వా పరాం శాంతి మచిరేణాధిగచ్ఛతి. 3౯

టీ. శ్రద్ధావాన్ = శ్రద్ధాళువును, తత్పరః = ఆసక్తిగలవాడును, సంయతేం ద్రియః = ఇంద్రియనిగ్రహము గలవాడును, జ్ఞానం = ఆత్మజ్ఞానమును, లభతే = పొందుచున్నాడు. జ్ఞానం = జ్ఞానమును, లబ్ధ్వా = పొంది, పరాం = పరమైన, శాంతిం = శాంతిని, అచిరేణ = శీఘ్రముగాను, అధిగచ్ఛతి = పొందుచున్నాడు.

తా. శ్రద్ధగలవాడును, జ్ఞానమునం దాసక్తిగలవాడును, ఇంద్రియనిగ్రహము గలవాడును జ్ఞానమును బొందుచున్నాడు. జ్ఞానమును పొందిన తరువాతను శీఘ్రకాలమునసే మోక్షానందమును బొందుచున్నాడు.

అజ్ఞశ్చాశ్రద్దధాన శ్చ సంశయాత్మా వినశ్యతి,
నాఽయం లోకోఽస్తి న పరో న సుఖం సంశయాత్మనః. ౪౦

టీ. అజ్ఞశ్చ = జ్ఞానశూన్యుడును, అశ్రద్దధానశ్చ = శ్రద్ధారహితుడును, సంశయాత్మా = సంశయాత్ముడును, వినశ్యతి = చెడిపోవుచున్నాడు. సంశయాత్మనః =

సంశయాత్మనకు, అయం = ఈ, లోకః = లోకము, నాస్తి = లేదు, పరః = పర లోకమును, న = లేదు, సుఖం = సౌఖ్యమును, న = లేదు.

తా. ఎవడు జ్ఞానరహితుడును, శ్రద్ధలేనివాడును, సంశయాత్ముడు నై యున్నాడో వాడు నశించును. సంశయము గలవానికి ఇహపరములే కాక సౌఖ్యమును లేదు.

యోగసన్న్యస్తకర్మాణం జ్ఞానసంఛిన్నసంశయమ్,
ఆత్మవంతం న కర్మాణి నిబధ్నంతి ధనంజయ! ౪౧

టీ. హే ధనంజయ = ఓ అర్జునా!, యోగసన్న్యస్తకర్మాణం = యోగము చేతను విడువబడిన కర్మలుగలవానిని, జ్ఞానసంఛిన్నసంశయం = జ్ఞానముచేత బోగొట్ట బడిన సంశయములు గలవానిని, ఆత్మవంతం = ఆత్మవంతునిని, కర్మాణి = కర్మములు, న + నిబధ్నంతి = బంధింపవు.

తా. ఓ యర్జునా! యోగముచేతను విడువబడిన కర్మములును, జ్ఞానముచే విడువ బడిన సంశయములును గల ఆత్మయోగిని కర్మలు బంధింపవు.

యోగ సన్న్యస్త కర్మాణం – పరమార్థదర్శనరూప మైన యోగముచేత సన్న్యసింపబడిన కర్మలుగలవానిని (శం); యోగముచేత జ్ఞానాకారత నొందిన కర్మలుగల వానిని (రా); కర్మయోగాశ్రయమునను కర్మబంధనములు వదల్చుకొన్న వానిని (తిలకు). కర్మల నాత్మయోగార్పణము చేసినవానిని.

ఆత్మవంతం:— ఏమఱుపాటు లేనివానిని (శం); గొప్పమనస్సు గలవానిని (రా); ఆత్మజ్ఞానిని (తిలకు). ఆత్మస్వరూపుని.

తస్మా దజ్ఞానసంభూతం హృత్స్థం జ్ఞానాసినాఽఽత్మనః,
ఛిత్త్వైనం సంశయం యోగ మాతిష్ఠోత్తిష్ఠ భారత! ౪౨

టీ. హే భారత = ఓయర్జునా!, తస్మాత్ = అందువలనను, హృత్స్థం = హృదయమునం దున్నట్టిదియును, అజ్ఞానసంభూతం = అజ్ఞానమువలన పుట్టినట్టి యును నైన, ఆత్మనః = నీయొక్క, ఏనం = ఈ, సంశయం = సంశయమును, జ్ఞానాసినా = జ్ఞానమనెడి కత్తిచేతను, ఛిత్త్వా = నఱికి, యోగం = యోగమును, ఆతిష్ఠ = ఆచరింపుము, ఉత్తిష్ఠ = లెమ్ము.

తా. ఓ అర్జునా! కావున నీ హృదయమునం దజ్ఞానమువలన గలిగిన సంశయమును, జ్ఞానమనెడి కత్తితోను తెగగొట్టి యోగస్థుడవై స్వధర్మమును నిర్వహింపుము.

యోగము:—సమ్యగ్దర్శనమున కుపాయమైన కర్మానుష్ఠానము (శం); కర్మయోగము (రా); యోగము నాశ్రయించి యుద్ధమునకు నిలువబడి యుండవలసి యుండుటచే యోగశబ్దమున కిచట కర్మయోగ మను నర్థమే సరిపోవును (తిలకు).

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే జ్ఞానయోగో నామ
చతుర్థోఽధ్యాయః.

ఇటులు ఉపనిషత్తులును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదమును నగు భగవద్గీతలయందు జ్ఞానయోగమనెడి నాలుగవ యధ్యాయము.

వైదికవిజ్ఞాన పరిణామమునందు వేదాంతవిజ్ఞానము పూర్ణ విజ్ఞానము. కర్మపరమైన వైదికవిజ్ఞానము యజ్ఞరూపమునను బ్రహ్మపర మైన జ్ఞానయోగ పరిణామమును పొందినది. అనంతములైన కర్మ లనంతములైన యజ్ఞపరిణామమును బొందినవి. దేహక్షేత్రములు ధర్మక్షేత్ర పరిణామమును పొందుట కనంతములైన యజ్ఞములు విధింపబడినవి. ధర్మార్థకామమోక్షములకు మూలాధారమైన దేహ క్షేత్రరక్షణపోషణముల కనంతములైన బాహ్యయజ్ఞములు విధింప బడినవి. క్షేత్రాధారములైన పంచభూతములు, పంచతన్మాత్రలు, జ్ఞానేంద్రియములు, కర్మేంద్రియములు, మనో బుద్ధి చిత్తాహంకార ములు ప్రకృతియందు వినిమయవిన్యాసరూపమున వైదికమతమునం దనంతములైన యజ్ఞపరిణామమును పొందినవి. నిత్యమైన ఆత్మవ్య సిద్ధికి సకలకర్మలును యజ్ఞసంస్కారమును పొందినవి. కర్మపరమైన ప్రవృత్తిమార్గము, జ్ఞానపరమైన నివృత్తిమార్గమునందు యజ్ఞరూప మునను పరిసమాప్తిని పొందుచున్నది.

కర్మజములును, సాపేక్షములును, ప్రకృతిపరములునైన స్థూల సూక్ష్మభూతయజ్ఞములు, శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణ యజ్ఞములు, కర్మేంద్రియ యజ్ఞములు, ప్రాణాయామము, స్వాధ్యాయయజ్ఞము, దేవ యజ్ఞము, బ్రహ్మయజ్ఞము మొదలగు బహువిధయజ్ఞములు నిరపేక్షమైన ఆత్మజ్ఞానయజ్ఞమునందు పరిసమాప్తిని పొందుచున్నవి. సాపేక్షములైన యజ్ఞములు నిరపేక్షమైన ఆత్మయోగపరిణామమును పొందుచున్నవి. దేహధారులకు అకర్మస్థితి అశక్యము; అకర్మస్థితి శరీరయాత్రకును అప్రసిద్ధము; అయజ్ఞున కిహలోకమే ప్రసిద్ధము గానపుడు పరలోక మనలే లేదు. అజ్ఞానసంజాతమైన సంశయములుపోయి జ్ఞానయోగసిద్ధి గలుగుటకు యోగము కీలకము. యోగ మనగా కర్మయోగము. కర్మయోగ మాత్మజ్ఞానయోగమునందు పూర్ణయోగపరిణామమును పొందగల విధమును కర్మసన్న్యాసయోగము ప్రతిపాదించుచున్నది.

శ్లో. తస్మా దజ్ఞానసంభూతం హృత్స్థం జ్ఞానాసినాత్మన:,
ఛిత్త్వైనం సంశయం యోగ మాతిష్ఠోత్తిష్ఠ భారత!

శ్రీమద్భగవద్గీత

కర్మసన్న్యాసయోగ వివరణము

జ్ఞానయోగపర మైన నాల్గవయధ్యాయము "యోగ మాతిష్ఠ ఉత్తిష్ఠ"యను ఆదేశముతో నంతమును పొందుచున్నది. గీతా ప్రయోజనము బ్రహ్మవిద్యోపదేశము. ఈ యుపదేశము శ్రీకృష్ణార్జునసంవాద రూపమునను పరిపరివిధములను పరిస్ఫుటము చేయుటయే గీతాశాస్త్రమునకు ప్రయోజనము. జ్ఞానయోగాధ్యాయము నందు యోగిని కర్మలు బంధింప వని తెలుపబడినది. కర్మచేయుటయే జ్ఞానసాధనము, యోగసాధనము, పురుషార్థము, పరమార్థము.

జ్ఞానయోగాధ్యాయము "సన్న్యాసయోగమును" "కర్మయోగమును" మోక్షసాధనములుగను నుపదేశించుచున్నది. ఆత్మవంతుల కీ రెండుయోగములయందును భేదము కనబడకపోయినను సాధకులైన జిజ్ఞాసువులకు సంశయమును నివారించుటకై కర్మసన్న్యాసయోగాధ్యాయమునందు పూర్ణయోగతత్త్వము తిరిగి బోధింపబడుచున్నది. కర్మసన్న్యాసమునందు సామాన్యబుద్ధిగల పార్థునకు కర్మసన్న్యాసయోగమునకు పరమార్థమును దెలిసికొనక మోహము పోదు. కర్మయోగాధ్యాయమునందు సకలభూతములును నవశేముగను కర్మప్రవృత్తియందు లగ్నమయిన విధము తెలుపబడినది. ముముక్షువు కర్మబంధమునుండి విముక్తు డగుటకు, దేహధారులకు సాధ్యమైన ఫలత్యాగము సాధ్యముగాని, యసాధ్యమైన కర్మత్యాగము సాధ్యముగాదు. కామ్యకర్మలను విడుచుటయే సన్న్యాస మనియును, పావనకరము లయిన "యజ్ఞదానతపఃకర్మలను" విడువక చేయవలయు ననియును ౧౮-వ అధ్యాయమునందు తెలుపబడినది.

"ఆత్మసంయమయోగమునందు" ఫలాపేక్షను విడిచి నియతకర్మలను చేయుట "సన్న్యాసము"ను "యోగము" ననియును, అక్రియత్వమును, నిరగ్నిత్వమును యోగము గా దనియును తెలుపబడినది. దేహయాత్రకొఱకును, ఆత్మశుద్ధికొఱకును యజ్ఞార్థముగను సంగమును ఫలమును విడిచి, కర్మలను జేయుటయే కర్మసన్న్యాసము. నిస్సంగులయిన ఆత్మయోగులు దేహేంద్రియమనోబుద్ధులచేత నాత్మశుద్ధికొఱకు కర్మలను జేయుచున్నను బాధకము గాదు. కర్మయోగముచేతను ధర్మక్షేత్రమైన దేహక్షేత్రమునందు నిస్సంగకర్మలు జీవన్ముక్తులు గాగలవిధ మీ యధ్యాయమునందు సూచింపబడినది.

దేహక్షేత్రమునందు ఆజ్ఞాచక్రస్థానమైన భ్రూమధ్యస్థానము జ్ఞానస్థానము. జ్ఞానస్థానమునందు సూర్యచంద్రనాడులను, పురుషప్రకృతులను, భావరూపములను, జ్ఞానకర్మలను, సాంఖ్యయోగములను, పరమాత్మ ప్రత్యగాత్మలను సుషుమ్నాముఖమునను నియమించి, యోగి, ద్వంద్వాతీతుడై శాంతిని బొందుచున్నాడు. ఈ స్థితియె పూర్ణయోగము. అభ్యాసవైరాగ్యములచేతను సర్వసమత్వబుద్ధి గలిగి పూర్ణయోగమును పొందగలవిధ మాత్మసంయమయోగమునందు వివరింపబడినది.

కర్మయోగము సకలకర్మము బ్రహ్మోద్భవ మనియును, కర్మసన్న్యాసయోగము కర్మజములైన యజ్ఞములందు బ్రహ్మము ప్రతిష్ఠిత మనియును, జ్ఞానయోగము సకలకర్మలును జ్ఞానమునందు పరిసమాప్తిని పొందుచు జ్ఞానము స్వానుభవలబ్ధమైన ఆత్మయందు గలుగు ననియును ప్రతిపాదించినవి. ఆత్మసంయమయోగము అనేకములును, అనిత్యములును, సాపేక్షములు నైన యజ్ఞములు ఏకమును, నిత్యమును, నిరపేక్షమునైన ఆత్మయోగమునందు (బ్రహ్మమందు) పరిసమాప్తిని పొందుచున్న విధమును వివరించుచున్నవి.

శ్రీమద్భగవద్గీత

అయిదవ అధ్యాయము—కర్మసన్న్యాసయోగము

శ్లోక వివరణము :— ఈ యధ్యాయమునందు ౨౯ శ్లోకములు గలవు. ౧ సన్న్యాస కర్మయోగముల విషయమై అర్జునుని సంశయము; ౨-౪ సాంఖ్యయోగములందు కర్మయోగము విశేషము; ౬-౧౩ రెండు యోగములందును కర్మయోగము సులభసాధ్యము; ౧౪-౧౭ అజ్ఞాన నివృత్తి, ఆత్మజ్ఞానము అపునరావృత్తికి సాధనములు; ౧౮-౨౦ సర్వ సమభావము, జ్ఞానము, జీవన్ముక్తిత్వము; ౨౧-౨౬ బాహ్యవిషయముల యందు అసక్తాత్ముడును, ఆత్మయోగాసక్తుడును అగు బ్రహ్మజ్ఞుడు, ముక్తుడు. ౨౭-౨౮ జీవన్ముక్తికి బాహ్యాభ్యంతర సాధన వివరములు. ౨౯ యజ్ఞ తపస్సులకు భోక్త అయిన ఆత్మయోగి శాంతిని పొందుచున్నాడు.

అర్జున ఉవాచ: అర్జునుడు ప్రశ్నించెను:—

సన్న్యాసం కర్మణాం కృష్ణ! పున ర్యోగం చ శంససి,
యచ్ఛ్రేయ ఏతయో రేకం తన్మే బ్రూహి సునిశ్చితమ్. ౧

టీ. హే కృష్ణ = ఓ శ్రీకృష్ణా!, కర్మణాం = కర్మలయొక్క, సన్న్యాసం = పరిత్యాగమును, పునః = తిరిగి, యోగం + చ = కర్మయోగమును, శంససి = చెప్పుచున్నావు. ఏతయోః = ఈరెంటిలోను, యత్ = ఏది, శ్రేయః = మంచిదో, సునిశ్చితం = లెస్సగా నిశ్చయింపబడినదైన, ఏకం + తత్ = ఆ, ఒక్కదానినే, మే = నాకు, బ్రూహి = చెప్పుము.

తా. శ్రీకృష్ణా! నీవు కర్మసన్న్యాసము నొకసారియును, యోగము నొక సారియును చెప్పుచున్నావు. ఈరెంటియందును నేది శ్రేయోదాయకమో నిశ్చయించి నాకు తెలుపుము.

యోగము = కర్మయోగము.

శ్రీ భగవానువాచ: భగవంతుడు పలికెను:—

సన్న్యాసస్తు కర్మయోగ శ్చ నిఃశ్రేయసకరా వుభౌ,
తయో స్తు కర్మసన్న్యాసా త్కర్మయోగో విశిష్యతే. ౨

టీ. సన్న్యాసః = సన్న్యాసమును, కర్మయోగః + చ = కర్మయోగమును' ఉభౌ = రెండును, నిఃశ్రేయసకరౌ = మోక్షసాధనములు. తయోః + తు = అ రెంటిలోనును, కర్మసన్న్యాసాత్ = కర్మసన్న్యాసముకంటెను, కర్మయోగః = కర్మయోగమే, విశిష్యతే = ప్రశస్యతర మగుచున్నది.

తా. సన్న్యాసమును కర్మయోగమును నీరెండును మోక్షదాయకములే. కాని ఆరెంటిలోను కర్మసన్న్యాసముకంటెను కర్మయోగమే శ్రేష్ఠమైనది.

పైని చెప్పబడిన శంకాసమాధానములు రెండును నిస్సందేహములుగను స్పష్టములుగను నున్నవి. మొదటిశ్లోకమునందున్న శ్రేయశ్శబ్దమునకు వ్యాకరణానుసారముగ నధికప్రశస్తము, మిక్కిలి మంచిది అని యర్థము కాన, రెండుమార్గములయందును గల తారతమ్యమువిషయమై యర్జునుఁ డడిగినప్రశ్నకు 'కర్మయోగో విశిష్యతే'—కర్మయోగము గొప్పది—యని చెప్పఁబడినది. అయినను నీసిద్ధాంతము, జ్ఞానము కలిగినపిదప సర్వకర్మలను బొత్తిగ వదలివేయవలయు నను సాంఖ్యమార్గమున కిష్టము కానందున, స్పష్టముగఁ దెలియుచున్న యీ ప్రశ్నోత్తరములను నసేకులు వ్యర్థముగ గందరగోళము చేసిరి. అంత కలవరపఱచినను ప్రయోజనము లేకపోవుటవలన 'విశిష్యతే' (యోగ్యత, లేక, మహత్త్వము – విశేషము) అను పదముచే భగవంతుఁడు కర్మయోగమును స్తుతిచేసెను. కాన నది యర్థవాదము, అవఁగా: స్తోత్రము చేయుటకు మాత్రమే యట్లు చెప్పఁబడినది అనియు, భగవంతునియొక్క నిజమగునభిప్రాయ మది కాదనియు చెప్పుకొని, యేదియో యొకవిధముగ సమాధానపడిరి. జ్ఞానము కల్గినపిదప కర్మలక్కఅలే దని భగవంతుని యభిప్రాయ మైనచో, "ఈ రెంటిలోను సన్న్యాసము శ్రేష్ఠము" అని యర్జునునకు భగవంతుఁడు చెప్పలేఁడా? కాని యట్లు చేయక "కర్మలు చేయుటయు, కర్మలను వదలివేయుటయు నను నీ రెండుమార్గములును మోక్షప్రదములే" యని రెండవశ్లోకముయొక్క మొదటిచరణమునందు చెప్పి, పిదప 'తు' అనఁగా 'కాని' అనుపదమునుపయోగించి 'తయోః' అనఁగా నీ రెండుమార్గములలోను కర్మను వదలుమార్గము కంటె, కర్మచేయుట యను పట్టుమే మిక్కిలి ప్రశస్తము (శ్రేయము), అని భగవంతుఁడు నిస్సందేహముగ విధించియుండుటచే, సాధనావస్థయందు జ్ఞానప్రాప్త్యర్థమై చేయఁదగిన నిష్కామకర్మలే, పిదప సిద్ధావస్థయందు సైతము లోకసంగ్రహార్థమై జ్ఞాని యామరణాంతము కర్తవ్యము లనుతలంపున నాచరింపవలయు ననుమతమే భగవంతున కిష్ట మని పూర్ణముగ సిద్ధమగుచున్నది. గీతయందలి మూఁడవ యధ్యాయ

మున నీ విషయమే చెప్పఁబడియున్నది. (గీ. 3. 2). అచ్చోఁ జెప్పఁబోవు 'విద్వాంసో యను పదమే తర్వాతిశ్లోకమున, అనగా: గీత. 3. 7 యందు "అకర్మకంటె కర్మ శ్రేష్ఠ" మనియు మరల స్పష్టముగఁ జెప్పఁబడినది. ఉపనిషత్తులలో నసేకస్థలము లందు (బృ. ర. ర. 33) జ్ఞానులు లోకైషణ పుత్రైషణాదులను చెందక భిక్ష మెత్తుకొనుచు తిరుగుచున్నా రని చెప్పఁబడిన దనుమాట నిజమే; కాని జ్ఞానము కలిగినతర్వాత నీ యొక్కమార్గమే యనియు, మఱియొకమార్గము లే దనియు నుపనిషత్తులలోఁ జెప్పఁబడలేదు; కాన పైని చెప్పిన యుపనిషద్వాక్యములతో మాత్ర మే గీతలఁ జేకవాక్యతఁ జేయుట యుక్తము కాదు. ఉపనిషత్తులయందు చెప్పఁబడిన యీ సన్న్యాసమార్గము మోక్షప్రదము కా దని గీతలు చెప్పుటలేదు. కాన, కర్మ యోగము, సన్న్యాసము నను నీ రెండుమార్గములును మోక్షప్రదము లైనను, అనఁగా: మోక్షదృష్టిచే రెండింటియొక్క ఫల మొక్కటియే యైనను, జగత్తు యొక్క వ్యవహారమును విచారించుచు, జ్ఞానము కలిగినతర్వాత పైతము నిష్కామబుద్ధితో కర్మలు చేయుచుండవలయు ననుమార్గమే మిక్కిలి ప్రశస్తము, లేక, శ్రేష్ఠ మగు నని గీతలయొక్క సిద్ధాంతము. నేను చేసిన యీ యర్థమును గీతలకు టీకలు వ్రాసినవా రసేకు లొప్పుకొనరు. వారు కర్మయోగము గౌణ మని సిద్ధాంతీకరించిరి; కాని యీ యర్థము సరళమైనది కా దని నా మతము. గీతారహస్యము నందలి పదునొకండవ ప్రకరణమునందు (ముఖ్యముగ పు. రగా-రర్శ) దీనికి కారణము సవిస్తరముగ వివేచింపఁబడినది. గ్రంథవిస్తరభీతిచే నిచ్చో మరలఁ జెప్పలేదు. రెంటిలోను మిక్కిలి ప్రశస్తమగు మార్గ మెద్దియో చెప్పినపిదప వ్యవహారమునందు జనుల కీ రెండుమార్గములును భిన్నములుగఁ గాన్పించినను యథార్థముగ నివి వేఱైనవి కావని యిప్పుడు నిరూపించుచున్నాఁడు.—తిలకు గీతారహస్యము.

"ఆత్మవేత్తకు జ్ఞానయోగనిష్ఠ నుపదేశించు తలంపుతో శ్రీకృష్ణుడు సర్వ కర్మసన్న్యాసమును చెప్పినాడు. ఈ యుపదేశము అనాత్మజ్ఞానకు కాదు. కావున కర్మానుష్ఠాన కర్మసన్న్యాసములు భిన్నాధికారుల విషయములై యుండ నా రెంటిలో శ్రేష్ఠతర మేది యని అర్జునుడు చేసిన ప్రశ్న యసందర్భపు ప్రశ్న."—సన్న్యాసమార్గీయుల మతము.

ఇది సన్న్యాసమార్గీయుల మతము. ఆత్మజ్ఞానములేని అర్జునకు కర్మయోగమును, ఆత్మజ్ఞాను లైనవారికి సన్న్యాసమును సాధన మని సన్న్యాసమార్గీయుల మతము.

వైదికమత పరిణామమునందు వర్ణాశ్రమధర్మములు విచిత్ర ధర్మపరిణామములు. ఆశ్రమస్వీకారము త్యాగధర్మాధ్యాయమునందు మనోహరఘట్టము. జననమునుండియును దేహేంద్రియాదుల కభ్యాస మైన సంసారసౌఖ్యములను, భాగ్యభోగములను, విషయారాధన మును విసర్జించి సన్న్యాసమును స్వీకరించుట యసాధ్యవిషయము. సర్వసంగపరిత్యాగమును జేసిన వ్యాసుడు, శుకుడు, గౌతమబుద్ధుడు, శంకర రామానుజాదులు మొదలయిన మహానుభావులు పూజాపీఠ ములనధిష్ఠించి సన్న్యాసమునకు ప్రజాహృదయమునం దపారమైన గౌరవప్రతిష్ఠలను గలుగజేసిరి.సన్న్యాసము వర్తమానకాలమునందును సమ్మోహామును గలుగజేయుచున్నది. సన్న్యాసమునకు పరమార్థ మంతర్ధానమై, బాహ్యాచిహ్నములు మాత్రము శేషించియున్నవి. సన్న్యాసము కామ్యకర్మల న్యాసమున కేర్పడినను, సంసారత్యాగము, ముండన కాషాయాంబరములు, భిక్షాటనము మాత్రము శేషించి యున్నవి.భగవద్గీత "సన్న్యాసయోగముల"కు శ్రీకృష్ణార్జున సంవాద రూపమునను యథార్హమైన స్థానమును నిరూపించుటకు ప్రయత్నిం చినది.

యోగీశ్వరు డైన శ్రీకృష్ణుడు, ధనుర్ధరు డైన పార్థుని ఘోర మైన మహాభారతయుద్ధమునందు గీతోపదేశసాధనమునను ప్రవర్తింప జేయుచున్నాడు. హిందూసమాజమునందు సన్న్యాసాశ్రమమువల్ల గల గౌరవమపారము. సన్న్యాసమార్గీయులు ప్రస్థానత్రయమునూ దను, ముఖ్యముగను భగవద్గీతాశాస్త్రమునూదను వ్రాసిన వ్యాఖ్యా నములు సన్న్యాసగౌరవమును బలపరచుటయే గాకను, సన్న్యాస మునకు సంకుచితార్థమును ప్రతిపాదించినవి.భగవద్గీత "సన్న్యాసము" "కర్మయోగము"లం దెద్దానని శ్రేయస్కర మని ప్రతిపాదించునది యును నిర్ణయించుట కీ శ్లోకము ప్రమాణముగ నున్నది. సన్న్యాస మార్గీయుల వ్యాఖ్యానసారమును తెలుపుట కొకయుదాహరణమును, కర్మయోగపరముగను తిలకుమహాశయుని వ్యాఖ్యానమును నవిస్త

రముగను పైని ఉదాహరింపబడినవి. పాఠకులు కర్మయోగ, సాంఖ్య యోగ పరమార్థములను గ్రహించి గీతా ప్రయోజనమును, జీవిత పరమార్థమును సాధించెదరుగాత!

ప్రవృత్తి నివృత్తి మార్గములు, సాపేక్షములు, దేహధారులకు పూర్ణమైన ప్రవృత్తి స్థితి యును, పూర్ణమైన నివృత్తిస్థితియును దుర్లభములు. కర్మయోగసంసిద్ధి లేకను జ్ఞానయోగమును, జ్ఞానయోగసంసిద్ధి లేకను కర్మయోగమును అసాధ్యములు. సంసారమును పరిత్యజించి సన్న్యాసమును స్వీకరించినను జీవయాత్రకు కర్మ లవసరములు. పరిత్యజించిన మాత్రమునను కర్మసన్న్యాససిద్ధి గలుగదు. ప్రాణ మున్నంతవరకును అకర్మత్వ మసంభవము. కర్మఫలత్యాగమునందే సన్న్యాస సిద్ధి సాధ్యము. ఈ స్థితి సన్న్యాసమునకును, కర్మయోగమునకును సమానము. కాని రెండు యోగములందును కర్మయోగధర్మము సన్న్యాసులకును నవసరమును, విశేషవ్యాపకము గలదియును, ప్రత్యవాయము లేనిదియును గాన విశేషమైయున్నది. భిన్నాధికారులకు భిన్నము లయిన రెండు ధర్మములును నిరూపింపబడిన వనుటకు గీతాశాస్త్రమునం దాధారములు లేవు. సాపేక్షములైన, అన్యోన్యాధారములయిన రెండుయోగములును నిరపేక్షమైన ఆత్మజ్ఞానమునందు సంసిద్ధిని పొందుచున్నవి.

జ్ఞేయ స్స నిత్యసన్న్యాసీ యో న ద్వేష్టి న కాంక్షతి,
నిర్ద్వంద్వో హి మహాబాహో! సుఖం బంధాత్ ప్రముచ్యతే. 3

టీ. హేమహాబాహో = ఓ అర్జునా!, యఃఎవడు, నద్వేష్టి = ద్వేషింపడో, నకాంక్షతి=కోరడో, సః = వాడు, నిత్యసన్న్యాసీ = నిత్యమును సన్న్యసించి, (అని) జ్ఞేయఃతెలియదగినవాడు. నిర్ద్వంద్వః = ద్వంద్వములను విడిచినవాడు, సుఖం = సుఖముగాను, బంధాత్ = సంసారబంధమునుండి, విముచ్యతే + హి = విడువబడుచున్నాడుగదా!

తా. ఎవడు సుఖదుఃఖములను తత్కారణములను కోరడో, ద్వేషింపడో వాడు కర్మముల నాచరించుచున్నను నిత్యసన్న్యాసి యగును. రాగద్వేషాది ద్వంద్వములు లేనివాడు ద్వంద్వజన్యమగు సంసారబంధమునుండి సులభముగా విడువబడునుగదా!

కర్మలను చేయుచున్నను రాగద్వేషములు లేనివాడు సన్న్యాసి. కర్మలను చేయకున్నను మనస్సునందు తలంచెడివాడు సన్న్యాసి గాజాలడు.

సాంఖ్యయోగౌ పృథగ్బాలాః ప్రవదంతి న పండితాః,
ఏకమప్యాస్థిత స్సమ్యగుభయోర్విందతే ఫలమ్. ౪

టీ. సాంఖ్యయోగౌ = జ్ఞానకర్మయోగములను, పృథక్ = వేఱు వేఱని, బాలాః = అవివేకులు, ప్రవదంతి = చెప్పుచున్నారు. పండితాః = పండితులు, న = చెప్పరు. ఉభయోః = రెంటిలోను, ఏకమపి = ఒకదానినైనను, సమ్యక్ = లెస్సగాను, ఆస్థితః = అనుష్ఠించువాడు, ఉభయోః = రెండింటియొక్కయు, ఫలం = ప్రయోజనమును, విందతే = పొందుచున్నాడు.

తా. సాంఖ్యము వేఱు, యోగము వేఱు అని యవివేకులు తలంచెదరు గాని పండితులు తలంపరు. ఈ రెండింటిలోను దేనినైనను బాగుగ జేసిన రెండింటి ప్రయోజనమును గలుగుచున్నది.

వి. సాంఖ్యము, కర్మసన్న్యాసము, యోగము – కర్మయోగము (శం); జ్ఞానయోగము, కర్మయోగము (గి); జ్ఞానయోగి లోకసంగ్రహరూపమైన కర్మయోగఫలమును సంకల్పమాత్రమునను, కర్మయోగి కర్మలను జేయుచుండియును అనాసక్తిచేతను సమానఫలమును బడయుచున్నారు. (గాంధి).

యత్సాంఖ్యైః ప్రాప్యతే స్థానం తద్యోగైరపి గమ్యతే,
ఏకం సాంఖ్యం చ యోగం చ యః పశ్యతి స పశ్యతి. ౫

టీ. సాంఖ్యైః = జ్ఞాననిష్ఠులచేత, యత్ = ఏ, స్థానం = స్థానము, ప్రాప్యతే = పొందబడుచున్నదో, తత్ = అది, యోగైః + అపి = యోగులచేతనుగూడ, గమ్యతే = పొందబడుచున్నది. సాంఖ్యం + చ = జ్ఞానయోగమును, యోగం + చ = కర్మయోగమును, ఏకం = ఒక్కటిగను, యః = ఎవ్వడు, పశ్యతి = చూచుచున్నాడో, సః = వాడు, పశ్యతి = చూచుచున్నాడు.

తా. ఏస్థానము జ్ఞానయోగులచేతను పొందబడుచున్నదో ఆస్థానము కర్మయోగులచేతనుగూడ పొందబడుచున్నది. సాంఖ్యయోగకర్మయోగముల నొకటిగను దలిసికొనినవాడు యథార్థమును దెలిసినవాడు.

వి. నిష్కామకర్మ చేయుటవలన కర్మయోగియు, పరమార్థజ్ఞానమువలనను సన్న్యాసియు మోక్షమును పొందుదురు (శం); జ్ఞానయోగ కర్మయోగములు వైకల్పికములు. దేని నాచరించినను ముక్తిగలుగును (రా); కర్మయోగము జ్ఞానద్వారమునను జ్ఞానఫలము నిచ్చును (మధ్వ); కర్మచేయక జ్ఞానము లభింపదు. కావున రెండును నొకఫలమునే కలుగజేయుచున్నవి (తిలకు).

నన్న్యాస స్తు మహాబాహో! దుఃఖ మాప్తు మయోగతః,
యోగయుక్తో ముని ర్బ్రహ్మ నచిరేణా ధిగచ్ఛతి.　　౬

టీ. హే మహాబాహో = ఓ అర్జునా!, సన్న్యాసః + తు = సన్న్యాస మన్నను, అయోగతః = యోగములేకుండ, ఆప్తుం = పొందుటకు, దుఃఖం = దుఃఖముతోగూడినది. యోగయుక్తః = యోగముతోగూడిన, మునిః = ముని, బ్రహ్మ = బ్రహ్మమును, నచిరేణ = త్వరగాను, అధిగచ్ఛతి = పొందుచున్నాడు.

తా. యోగము లేకుండ సన్న్యాసమును బొందుట కష్టసహితము. యోగముతో గూడినముని త్వరలోనే బ్రహ్మమును పొందుచున్నాడు.

మననశీలుడగువాడు ముని యనబడును (శం); కర్మయోగముతోఁ గూడినవాడు జ్ఞానయోగికంటె స్వల్పకాలములో (బ్రహ్మమును) ఆత్మస్వరూపమును పొందుచున్నాడు (రా). యోగయుక్తుఁ—వైదికకర్మయోగయుక్తుడు (శం); జ్ఞానయోగికి, కర్మయోగము లేక మోక్షము కలుగదు (మధ్వ).

వి. కర్మయోగ సహాయమునఁ (బ్రహ్మమును) బరమార్థసన్న్యాసమును బొందుట సుకరము గావుననే 'కర్మయోగో విశిష్యతే' యని చెప్పఁబడెను (తిలకు).

యోగయుక్తో విశుద్ధాత్మా విజితాత్మా జితేంద్రియః,
సర్వభూతాత్మభూతాత్మా కుర్వ న్నపి న లిప్యతే.　　౭

టీ. యోగయుక్తః = యోగములోగూడినవాడును, విశుద్ధాత్మా = పరిశుద్ధమైన యంతరంగము గలవాడును, విజితాత్మా = తన్ను జయించినవాడును, జితేంద్రియః-

జితేంద్రియుడును, సర్వభూతాత్మ భూతాత్మా = సకలభూతములయందలి యాత్మయను తన యాత్మయను నొకటే యని తెలిసినవాడును, కుర్వన్ + అపి = కర్మలను జేసినను, న + లిప్యతే = నిర్లిప్తుడుగ నుండును.

తా. ఆత్మయోగియును, చిత్తశుద్ధిగలవాడును, దేహమును జయించినవాడును, జితేంద్రియుడును, సర్వభూతములయందును, తనయందును ఆత్మస్వరూపమును తెలిసినవాడును కర్మలను జేసినను వానిచేతను బంధింపబడడు.

ఆత్మ:—బ్రహ్మము, ఆత్మ, బుద్ధి, మనస్సు, దేహము.

నైవ కించి త్కరో మీతి యుక్తో మన్యేత తత్త్వవిత్,
పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్రన్నశ్నన్ గచ్ఛన్ స్వపన్ శ్వసన్. ౮
ప్రలపన్ విసృజన్ గృహ్ణ న్నున్మిష న్నిమిష న్నపి,
ఇంద్రియా ణీంద్రియా ర్థేషు వర్తంత ఇతి ధారయన్. ౯

టీ. తత్త్వవిత్ = ఆత్మతత్త్వము నెఱిగిన, యుక్తః = యోగస్థుడు, పశ్యన్ = చూచుచు, శృణ్వన్ = వినుచు, స్పృశన్ = తాకుచు, జిఘ్రన్ = వాసనచూచుచు, అశ్నన్ = తినుచు, గచ్ఛన్ = నడచుచు, స్వపన్ = నిద్రించుచు, శ్వసన్ = ఆశ్వాసించుచు ప్రలపన్ = పలుకుచు, విసృజన్ = విడుచుచు, గృహ్ణన్ = తీసికొనుచును, ఉన్మిష న్నిమిషన్నపి = కన్నులు తెఱచుచు మూయుచునున్నను, ఇంద్రియాణి = ఇంద్రియములు, ఇంద్రియార్థేషు = శబ్దాదివిషయములందు, వర్తంతే + ఇతి = ప్రవర్తించుచున్న వని, ధారయన్ = నిశ్చయించినవాడై, కించిత్ = కొంచెమును, న + కరోమి + ఏవ + ఇతి = నేను చేయుటయే లేదని, మన్యేత = తలంచును.

తా. యోగియైన తత్త్వజ్ఞుడు చూచుచు, వినుచు, తాకుచు, వాసన చూచుచు, తినుచు, నడచుచు, నిద్రించుచు, ఊపిరి విడుచుచు, మాటలాడుచు, మలమూత్రాదులను విడుచుచు, నాయావిషయములయం దాయా యింద్రియములైన కన్నులు, చెవులు, ముక్కు, నోరు మొదలగునవి ప్రవర్తించుచున్న వని తెలిసికొనినవాడై నిశ్చలుడై యుండును.

బ్రహ్మణ్యాధా యకర్మాణి సంగం త్యక్త్వా కరోతి యః
లిప్యతే న స పాపేన పద్మపత్ర మివాంభసా. ౧౦

టీ. యః = ఎవడు, కర్మాణి = కర్మలను, బ్రహ్మణి = పరబ్రహ్మమందు, ఆధాయ = ఉంచి, సంగం = ఆసక్తిని, త్యక్త్వా = విడిచి, కరోతి = చేయుచున్నాడో, సః = వాడు, అంభసా = ఉదకముచేతను, పద్మపత్రం + ఇవ = తామరాకువలెను, పాపేన = పాపముచేతను, న + లిప్యతే = అంటబడడు.

తా. తాను చేసెడి సకలకర్మలను అనాసక్తితో బ్రహ్మార్పణముగ నెవడు చేయుచున్నాడో, వాడు నీటిచేత తామరాకువలెను పాపముచేత నంటబడడు.

కాయేన మనసా బుద్ధ్యా కేవలై రింద్రియై రపి,
యోగినః కర్మ కుర్వంతి సంగం త్యక్త్వాఽఽత్మశుద్ధయే. ౧౧

టీ. కాయేన = దేహముచేతను, మనసా = మనస్సుచేతను, బుద్ధ్యా = బుద్ధిచేతను, కేవలైః = ఆసక్తి లేనట్టి, ఇంద్రియైరపి = ఇంద్రియములచేతను, ఆత్మశుద్ధయే = చిత్తశుద్ధికొరకు, యోగినః=యోగులు, కర్మ=కర్మమును, కుర్వంతి=చేయుచున్నారు.

తా. యోగులు ఫలాసక్తిని విడిచి దేహము, మనస్సు, బుద్ధి, ఇంద్రియములు మొదలగువానిద్వారా ఆత్మశుద్ధినిమిత్తమై కర్మలను జేయుచున్నారు.

యుక్తః కర్మఫలం త్యక్త్వా శాంతి మాప్నోతి నైష్ఠికీమ్,
అయుక్తః కామకారేణ ఫలే సక్తో నిబధ్యతే. ౧౨

టీ. యుక్తః = ఆత్మయోగారూఢుడు, కర్మఫలం = కర్మఫలమును, త్యక్త్వా = విడిచి, నైష్ఠికీం = ఆత్మనిష్ఠాపరమైన, శాంతిం = శాంతిని, ఆప్నోతి = పొందుచున్నాడు. అయుక్తః = ఆత్మయోగయుక్తుడు కానివాడు, కామకారేణ = కామప్రేరేపణచేతను, ఫలే = కర్మఫలమునందు, సక్తః = ఆసక్తుడై, నిబధ్యతే = బంధింపబడుచున్నాడు.

తా. ఆత్మయోగి కర్మలను చేయుచున్నను ఫలము నీశ్వరార్పణము చేయుచు నాత్మయోగప్రాప్యమైన శాంతిని బొందుచున్నాడు. యోగము లేనివాడు కామప్రేరితుడై కర్మఫలాసక్తుడై బంధము ననుభవించుచున్నాడు.

వి. యుక్తః—కర్మము లీశ్వరునికొఱకుగాని తన ఫలముకొఱకు గావను సమబుద్ధి గలవాడు (శం); ఆత్మవ్యతిరిక్తఫలమువం దాశ లేనివాడు (రా); యోగముతోగూడినవాడు (మధ్వ; తిలకు).

సర్వకర్మాణి మనసా సన్న్యస్యాస్తే సుఖం వశీ,
నవద్వారే పురే దేహీ నైవ కుర్వన్న కారయన్. ౧౩

టీ. వశీ = ఇంద్రియనిగ్రహము గలవాడు, మనసా = మనస్సుచేతను, సర్వ కర్మాణి = సమస్తకర్మలను, నవద్వారే = తొమ్మిదిద్వారములు గల, పురే = పురమైన, దేహే = దేహమునందు, సన్న్యస్య = విడిచిపెట్టి, న+ఏవ+కుర్వన్ = చేయని వాడై, న+కారయన్ = చేయింపనివాడై, సుఖం = సుఖముగను, ఆస్తే = ఉంటున్నాడు.

తా. స్వాధీనేంద్రియములు గల యోగి కన్నులు, చెవులు మొదలుగా గల నవద్వారములు గల తనదేహపురమునందు సమస్తకర్మలను మనస్సుచేతను విడిచినవాడై తాను చేయనివాడును చేయింపనివాడును నై సుఖముగ నివసించుచున్నాడు.

వి. సర్వకర్మాణి మనసా సన్న్యస్య — నిత్యనైమిత్తికకామ్య ప్రతిషిద్ధరూపములగు సర్వకర్మలయందు నసక్తబుద్ధియగు జ్ఞానబుద్ధిని గలిగి (శం); సర్వకర్మలను క్రియాపూర్వకముగ గాక మనస్సుచేతనుమాత్రము విడువవలెను (రా).

న కర్తృత్వం న కర్మాణి లోకస్య సృజతి ప్రభుః,
న కర్మఫలసంయోగం స్వభావ స్తు ప్రవర్తతే. ౧౪

టీ. ప్రభుః = ప్రభువు, లోకస్య = లోకమునకు, కర్తృత్వం = కర్తృత్వమును, కర్మాణి = కర్మలను, కర్మఫలసంయోగం = కర్మఫలసంబంధమును, న+సృజతి = సృజియింపడు. స్వభావః+తు = స్వభావమే (ప్రకృతియే), ప్రవర్తతే = ప్రవర్తించుచున్నది.

తా. ప్రభువు లోకమునకు కర్తను, కర్మలు చేయు బాధ్యతను, కర్మఫలముల యందలి సంబంధమును సృజియింపడు. సృష్టియందు ప్రకృతిస్వభావమే ప్రవర్తించుచున్నది.

వి. స్వభావః = అవిద్యాస్వరూపమగు మాయ (శం); ప్రకృతివాసన (రా); ప్రభుః = ఆత్మ (శం); (రా); జీవుడు (మధ్వ).

నాదత్తే కస్య చిత్పాపం నచైవ సుకృతం విభుః,
అజ్ఞానే నావృతం జ్ఞానం తేన ముహ్యంతి జంతవః. ౧౫

టీ. విభుః = ప్రభువు, కస్యచిత్ = ఎవనియొక్కయు, పాపం = పాపమును, సుకృతం + చ = పుణ్యమును, న + ఆదత్తే = గ్రహింపడు. అజ్ఞానేన = అజ్ఞానమా చేత, జ్ఞానం = జ్ఞానము, ఆవృతం = కప్పబడెను. తేన = ఆయజ్ఞానముచేతను, జంతవః= జంతువులు, ముహ్యంతి = మోహమును చెందుచున్నవి.

తా. విభుడు జనులయొక్క పుణ్యపాపములను గ్రహింపడు. ప్రవృతియం దజ్ఞానము జ్ఞానము నావరించుచున్నది. ఈయజ్ఞానావరణము జంతువులకు మోహమును గలుగజేయుచున్నది.

వి. పురుషులమోహమునకు కర్తృత్వాద్యభిమానము కారణము గాని విభుడు గాడు.

విభుః = సర్వభూతాంతరాత్మయును దేహస్థితమును నగు నాత్మ యని భాష్యకారుల యభిప్రాయము.

జ్ఞానేన తు తదజ్ఞానం యేషాం నాశిత మాత్మనః,
తేషా మాదిత్యవద్ జ్ఞానం ప్రకాశయతి తత్పరమ్. ౧౬

టీ. ఆత్మనః = ఆత్మయొక్క, జ్ఞానేన = జ్ఞానముచేతను, యేషాం = ఎవరయొక్క, తత్ + అజ్ఞానం = ఆయజ్ఞానము, నాశితం = నశింపజేయబడినదో, తేషాం = వారియొక్క, జ్ఞానం = జ్ఞానము, ఆదిత్యవత్ = సూర్యునివలెను, తత్పరం = ఆయజ్ఞానముకంటెను వేఱగువానిని (పరమాత్మను), ప్రకాశయతి = ప్రకాశింపజేయును.

తా. ఆత్మజ్ఞానముచేత నెవరియజ్ఞానము నశించునో యట్టివారి జ్ఞానము సూర్యప్రకాశమువలెను అజ్ఞానముకంటెను భిన్నమగు పరమాత్మను ప్రకాశింపజేయుచున్నది.

వి. తత్పరం = పరమాత్మ.

తద్బుద్ధయ స్తదాత్మాన స్తన్నిష్ఠా స్తత్పరాయణాః,
గచ్ఛం త్యపునరావృత్తిం జ్ఞాననిర్ధూతకల్మషాః. ౧౭

టీ. తద్బుద్ధయః = బ్రహ్మమునందే బుద్ధి గలవారును, తదాత్మానః = తామే బ్రహ్మమను నిశ్చయము గలవారును, తన్నిష్ఠాః = బ్రహ్మమునందే నిష్ఠగలవారును, తత్పరాయణాః = బ్రహ్మపరాయణులును, జ్ఞాననిర్ధూతకల్మషాః = జ్ఞానముచేత పోగొట్టబడిన

పాపముగలవారునై, అపునరావృత్తిం = జన్మరహితమైన మోక్షమును, గచ్ఛంతి = పొందుచున్నారు.

తా. పరబ్రహ్మమువిషయమై నిశ్చయబుద్ధి గలవారును, పరబ్రహ్మమే ఆత్మయని ఎఱిగినవారును, బ్రహ్మమునందే నిష్ఠగలవారును, బ్రహ్మమే ప్రాప్యమని యుండువారును, జ్ఞానముచేత నాశముచేయబడిన పాపము గలవారై జన్మరహితమైన మోక్షమును బొందుదురు.

విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని,
శుని చైవ శ్వపాకే చ పండితా స్సమదర్శినః. ౧౮

టీ. విద్యావినయసంపన్నే = విద్యయును వినయమును గల, బ్రాహ్మణే = బ్రాహ్మణునియందును, గవి = గోవునందును, హస్తిని = ఏనుగువంతును, శుని + చ = కుక్కయందును, శ్వపాకే + చ = చండాలునియందును, పండితాః = పండితులు, సమదర్శినః = సమభావము గలవారు.

తా. విద్యావినయసంస్కారములు గల బ్రాహ్మణునియందును, గోవునందును, ఏనుగునందును, కుక్కయందును, చండాలునియందును జ్ఞానులు సమత్వబుద్ధిని గలిగియుందురు.

ఇహైవ తైర్జితా స్సర్గో యేషాం సామ్యే స్థితం మనః,
నిర్దోషం హి సమం బ్రహ్మ తస్మాద్ బ్రహ్మణి తే స్థితాః. ౧౯

టీ. యేషాం = ఎవరియొక్క, మనః = మనస్సు, సామ్యే = సమభావమునందు (బ్రహ్మమొదలు స్తంబమువఱకును సమ మనుభావమునందు), స్థితం = స్థిరముగనుండునో, తైః = వారిచేతను, ఇహ + ఏవ = ఈలోకమునందే, సర్గః = జన్మము, జితః = జయింపబడెను. బ్రహ్మ = బ్రహ్మము, నిర్దోషం = దోషము లేనిది, సమం + హి = సమస్తమునందును సమముగ నున్నదిగదా!, తస్మాత్ = అందువలనను, తే = వారు, బ్రహ్మణి = బ్రహ్మమందు (ఆత్మయందు), స్థితాః = ఉన్నవారు.

తా. ఎవరిమనస్సు ప్రపంచమునం దంతటను సమభావముతో వర్తించునో వారి జన్మమునందే జీవన్ముక్తులు. దోషరహితమైన బ్రహ్మమును సమస్తమునందును సమముగాను జూచెడివారు బ్రహ్మనిష్ఠులు (ఆత్మయోగులు) గదా!

న ప్రహృష్యేత్ ప్రియం ప్రాప్య నోద్విజేత్ ప్రాప్య చాఽప్రియమ్,
స్థిరబుద్ధి రసంమూఢో బ్రహ్మవిత్ బ్రహ్మణి స్థితః. ౨౦

టీ. స్థిరబుద్ధిః = బ్రహ్మమందు (ఆత్మ) నిశ్చలమైన బుద్ధిగలవాడును, అసం మూఢః = మోహరహితుడును అగు, బ్రహ్మవిత్ = బ్రహ్మజ్ఞాని, బ్రహ్మణి + స్థితః= బ్రహ్మసమాధియం దున్నవాడై, ప్రియం = ఇష్టమును, ప్రాప్య = పొంది, న + ప్రహృష్యేత్ = సంతోషింపడు, అప్రియం = అనిష్టమును, ప్రాప్య + చ = పొందియును, న + ఉద్విజేత్ = శోకింపడు.

తా. ఆత్మయోగమునందు స్థిరముగా బుద్ధిని నిలిపినవాడు సమ్మోహమును విడిచినవాడై బ్రహ్మవేత్తయై బ్రహ్మమం దున్నవాడై సుఖము గలిగినపుడు సంతసింపడు, దుఃఖము గలిగినపుడు శోకింపడు.

వి. ఈ లక్షణములు గలవాడు సర్వసంకల్పసన్న్యాసి (శం); కర్మయోగి సమదర్శనుడై జ్ఞాని యగువిధ మిచట జెప్పబడినది (రా).

బాహ్యస్పర్శే ష్వసక్తాత్మా విందత్యాత్మని యత్సుఖమ్,
స బ్రహ్మయోగయుక్తాత్మా సుఖ మక్షయ మశ్నుతే. ౨౧

టీ. బాహ్యస్పర్శేషు = బాహ్యవిషయములందు, అసక్తాత్మా = ఆనాసక్తుడు, ఆత్మని = తనయందు, యత్ = ఎట్టి, సుఖం = సుఖమును, విందతి = పొందునో, సః = వాడు, బ్రహ్మయోగయుక్తాత్మా = బ్రహ్మయోగమునం దాత్మయోగమును పొందినవాడై, అక్షయం=నాశములేని, సుఖం=శాంతిని, అశ్నుతే=పొందుచున్నాడు.

తా. బాహ్యవిషయములం దాసక్తిని విడిచి ఆత్మయందు సుఖమును బొందెడి ఆత్మయోగి నాశరహితమైన బ్రహ్మానందసుఖము ననుభవించుచున్నాడు.

యే హి సంస్పర్శజా భోగా దుఃఖయోనయ ఏవ తే,
ఆద్యంతవంతఃకౌంతేయ! న తేషు రమతే బుధః. ౨౨

టీ. హే కౌంతేయ = ఓ అర్జునా!, సంస్పర్శజాః = విషయేంద్రియసంయోగమువలన గలుగు, భోగాః = భోగములు, యే = ఏవి కలవో, తే = అవి, దుఃఖయోనయః + ఏవ = దుఃఖహేతువులును, ఆద్యంతవంతః = ఆద్యంతములు గలవియును.

తేషు = వానియందు, బుధః = జ్ఞాని, న + రమతే + హి = ప్రీతిని జెందడు గదా!

తా. ఓ అర్జునా! విషయేంద్రియసంయోగమువలన బుట్టిన భోగము లాద్యంతములు గలిగి దుఃఖహేతువు లగుచున్నవి. జ్ఞాని విషయభోగములం దాసక్తుడు గాడు.

శక్నోతీహైవ యస్సోఢుం ప్రాక్ శ్శరీరవిమోక్షణాత్,
కామక్రోధోద్భవం వేగం స యుక్తస్స సుఖీ నరః. ౨౩

టీ. యః = ఏ, నరః = నరుడు, శరీరవిమోక్షణాత్ = శరీరమును విడుచుట కంటె, ప్రాక్ = పూర్వము, ఇహ + ఏవ = ఈలోకమునందే, కామక్రోధోద్భవం = కామక్రోధములవలన బుట్టిన, వేగం = సంక్షోభమును, సోఢుం = సహించుటకు, శక్నోతి = సమర్థు డగుచున్నాడో, సః = వాడు, యుక్తః = యోగియు, సుఖీ = ఆత్మానందము గలవాడును (అగుచున్నాడు).

తా. ఎవ డీ జన్మమునందే శరీరమును చాలించుటకు పూర్వమే కామక్రోధ ములవలన గలిగిన సంక్షోభమును విడుచుటకు సమర్థుడో వాడే యోగియును, ఆత్మానం దము గలవాడును.

యోఽన్తస్సుఖోఽన్తరారామ స్తథాఽన్తర్జ్యోతిరేవ యః,
స యోగీ బ్రహ్మనిర్వాణం బ్రహ్మభూతోఽధిగచ్ఛతి. ౨౪

టీ. యః = ఎవ్వడు, అంతస్సుఖః = అంతరంగిక సుఖముగలవాడును, అంతరా రామః = ఆత్మయందే క్రీడించువాడును, తథా = అట్లే, అంతర్జ్యోతిః + ఏవ = ఆత్మ ప్రకాశము గలవాడును నగునో, సః = ఆ, యోగీ = ఆత్మయోగి, బ్రహ్మభూతః = బ్రహ్మ భూతుడై, బ్రహ్మనిర్వాణం = మోక్షమును, అధిగచ్ఛతి = పొందుచున్నాడు.

తా. ఎవ డాత్మయందే సుఖము గలవాడో, ఆత్మయందే క్రీడించువాడో, ఆత్మయందే ప్రకాశము గలవాడో ఆ యోగి బ్రహ్మభూతుడై జీవన్ముక్తు డగు చున్నాడు.

లభంతే బ్రహ్మనిర్వాణ మృషయ క్షీణకల్మషాః,
ఛిన్నద్వైధా యతాత్మాన స్సర్వభూతహితే రతాః. ౨౫

టీ. క్షీణకల్మషాః = నశించినపాపములు గలవారును, ఛిన్న ద్వైధాః=ఛేదింపబడిన సంశయములు గలవారును, యతాత్మానః = నియమింపబడిన దేహేంద్రియాదులు గలవారును, సర్వభూతహితే = సమస్తప్రాణులహితమునందును, రతాః = ఆసక్తి గలవారును (అయిన), ఋషయః = జ్ఞానులు, బ్రహ్మనిర్వాణం = బ్రహ్మానందమును (మోక్షమును), లభంతే = పొందుచున్నారు.

తా. పాపదూరులును, సంశయరహితులును, ఆత్మయోగులును, సర్వభూత హితపరాయణులును సైన ఋషులు మోక్షమును బొందుచున్నారు.

కామక్రోధవియుక్తానాం యతీనాం యతచేతసామ్,
అభితో బ్రహ్మనిర్వాణం వర్తతే విదితాత్మనామ్. 26

టీ. కామక్రోధవియుక్తానాం = కామక్రోధములచేతను విడువబడినవారును, యతచేతసాం = నియమింపబడిన చిత్తముగలిగినవారును, విదితాత్మనాం = తెలియబడిన ఆత్మగలిగినవారును అగు, యతీనాం = యతులకు, బ్రహ్మనిర్వాణం = బ్రహ్మానందము, అభితః = అంతటను, వర్తతే = ఉన్నది.

తా. కామక్రోధ విరహితులును, నిశ్చలచిత్తులును, ఆత్మజ్ఞానులును సైన యోగులకు బ్రహ్మానందము సర్వత్ర గలదు.

వి. యతీనాం = సన్న్యాసులకు (శం); ప్రయత్నముచేయుయోగులకు (రా). అభితః = ఇహపరములయందు (శం); సర్వాత్మత్వసందర్శనమునందు.

స్పర్శాన్ కృత్వా బహిర్బాహ్యాంశ్చక్షుశ్చైవాంతరే భ్రువోః,
ప్రాణాపానౌ సమౌ కృత్వా నాసాభ్యంతరచారిణౌ. 27
యతేంద్రియమనోబుద్ధిర్మునిర్మోక్షపరాయణః,
విగతేచ్ఛాభయక్రోధో యస్సదా ముక్త ఏవ సః. 28

టీ. యః = ఎవ్వడు, బాహ్యాన్ = వెలుపలివైన, స్పర్శాన్ = శబ్దస్పర్శాది విషయములను, బహిః = వెలుపలను, కృత్వా = చేసి, చక్షుః = దృష్టిని, భ్రువోః= కనుబొమలయొక్క, అంతరే = నడుమను, కృత్వా = నిలిపి, ప్రాణాపానౌ = ప్రాణాపానవాయువులను, సమౌ = సమానముగ, నాసాభ్యంతరచారిణౌ = ముక్కులోపల సంచరించునట్లు, (కృత్వా = చేసి,) యతేంద్రియమనోబుద్ధిః = నియమింపబడిన

ఇంద్రియములును, మనస్సును, బుద్ధియుగలవాడై, విగత - ఇచ్ఛా, భయ, క్రోధః = కోరికను, భయమును, క్రోధమును విడిచినవాడై, మోక్షపరాయణః = మోక్షపరాయణుడై, మునిః = ముని అయి, వర్తతే = ఉంటున్నాడో, సః = అతడు, సదా = ఎల్లప్పుడును, ముక్తః + ఏవ = ముక్తుడే.

తా. ఎవడు బాహ్యవిషయోపభోగములను బాహ్యములను జేసి, దృష్టిని భ్రూమధ్యస్థానమునందుంచి, ప్రాణాపానవాయువులను ముక్కు పుటములలో సమముగ సంచరింపజేసి, ఇంద్రియములను మనస్సును బుద్ధిని నియమించి, కోరిక భయము క్రోధము విడిచి, మోక్షమునం దాసక్తిగలిగి, ధ్యానయోగపరాయణుడై యుండునో అత డెపుడును ముక్తుడే (జీవన్ముక్తుడు).

ఈ శ్లోకములందు ప్రాణాయామము యోగాభ్యాసమునకు సాధనమైనవిధము తెలుపబడినను కర్మయోగ ప్రయోజనమునకు దీనికి జతపఱచబడినది. ప్రాణాయామము, హఠయోగము కర్మయోగము గావు.

భోక్తారం యజ్ఞతపసాం సర్వలోకమహేశ్వరమ్,
సుహృదం సర్వభూతానాం జ్ఞాత్వా మాం శాంతి మృచ్ఛతి. 29

టీ. యజ్ఞతపసాం = యజ్ఞములకును, తపస్సులకును, భోక్తారం = భోక్తను గను, సర్వలోకమహేశ్వరం = సకలలోకములకును నియామకునిగను, సర్వభూతానాం = సకలభూతములకును, సుహృదం = మిత్రునిగను, మాం = నన్ను, జ్ఞాత్వా = తెలిసికొని, శాంతిం = శాంతిని, ఋచ్ఛతి = పొందుచున్నాడు.

తా. నేను యజ్ఞములను, తపస్సులను అనుభవించువాడ ననియును, సర్వలోక నియామకుడ ననియును, సర్వప్రాణులకు నాప్తుడ ననియును తెలిసికొని (యోగి) శాంతిని పొందుచున్నాడు.

నేను = పరమాత్మ, ఆత్మ

గీతాశాస్త్రము కర్మయోగమును, కర్మసన్న్యాసమును బోధించుచున్నను, యోగసంసిద్ధికి రెండుమార్గములును పరమార్థసాధనము లైనవిధమును కర్మసన్న్యాస యోగము విశదము చేయుచున్నది. యజ్ఞ, దాన, తపఃకర్మలు త్యాజ్యములు కావని యును, యజ్ఞదానతపఃకర్మలుగూడ సంగమును ఫలమును విడిచి చేయవలయు ననియును గీతాశాస్త్రము బోధించుచున్నది. ఆత్మయోగి పంచవింశతి తత్త్వములకును

మహేశ్వరుడును, సకలేంద్రియములకును హితుడును, యజ్ఞతపస్సులకు భోక్తయునై పూర్ణయోగారూఢుడై శాంతిని పొందుచున్నాడు.

గీతాశాస్త్రమునకు కీలకమైన కర్మసన్న్యాసయోగపు రహస్యమును గ్రహించుట దుర్లభము. పరస్పరాశ్రయముగల కర్మయోగమునకును, సన్న్యాసయోగమునకును ప్రవృత్తియందు సరిహద్దులను నిర్ణయించుట దుర్ఘటము. శ్రీకృష్ణపరమాత్మ డర్జునుని సందేహమును నివృత్తిచేయుటకు ౧౭ అధ్యాయములయందును విశ్వప్రయత్నమును చేసినను ౧౮-వ అధ్యాయారంభమునం దీ ప్రశ్ననే అర్జునుడడుగుచున్నాడు.

శ్లో. సన్న్యాసస్య మహాబాహో! తత్త్వమిచ్ఛామి వేదితుమ్,
త్యాగస్య చ హృషీకేశ! పృథక్కేశినిషూదన!

కర్మసన్న్యాసయోగమును గ్రహించుటకు ౧౮-వ అధ్యాయమునందు వివరింపబడిన త్యాగతత్త్వమును గ్రహించుట సాధనము.

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జునసంవాదే కర్మసన్న్యాసయోగో నామ
పంచమోఽధ్యాయః.

ఇటులు ఉపనిషత్తులును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదమును నగు భగవద్గీతలయందు కర్మసన్న్యాసయోగ మనెడి అయిదవ యధ్యాయము.

కర్మసన్న్యాసయోగాధ్యాయమును సాంఖ్యకర్మజ్ఞానయోగాధ్యాయములు వివరించిన విధమునను కర్మయోగ విశేషమును "తయోస్తు కర్మసన్న్యాసా త్కర్మయోగో విశిష్యతే" అని ప్రస్తుతించినది. కర్మయోగియైన అర్జునునకు కర్మయోగవిషయమున గలిగిన సంశయము పోవుట కాత్మజ్ఞాన మవసర మగుచున్నది. ఆత్మజ్ఞానమునకు యోగము పరమార్థసాధనము. రెండవ అధ్యాయము సాంఖ్యయోగాధ్యాయము దేహ మనిత్య మనియును, దేహి నిత్యుడనియును, అనిత్యమైన దేహాముయొక్క నాశనమునకు దుఃఖించుట నిరర్థక మనియును, నిత్యమైన ఆత్మజ్ఞానమునకు యోగము సాధన మనియును బోధించినది. మూడవయధ్యాయము కర్మయోగాధ్యాయము నిత్యమైన ఆత్మజ్ఞానమునకువలెను దేహధారణమునకును కర్మయోగావసరమును వివరించినది. నాల్గవ అధ్యాయము జ్ఞానయోగాధ్యాయము బ్రహ్మవిద్యకు హృదయమైన ఆత్మజ్ఞానమునకు స్వానుభవసిద్ధమైన యోగసంసిద్ధి సాధన మని ప్రతిపాదించినది. అయిదవ అధ్యాయము కర్మసన్న్యాసయోగము కర్మఫలమును, కామ్యకర్మలను విడుచుట కర్మసన్న్యాస మనియును, బ్రహ్మనిర్వాణమునకు సాధన మనియును, కర్మలను విడుచుట సాధనము గా దనియు ప్రస్తుతించినది.

ఆత్మను బాహ్యవిషయారాధనమునుండి అంతర్ముఖముచేయుట యోగము. ఆత్మయోగము, సకలపదార్థములయందును ఆత్మసందర్శనమునకు సాధనముగ నున్నది. సర్వత్ర ఆత్మను, సర్వమును ఆత్మయందును సందర్శించుట ఆత్మయోగము. ఆత్మయోగి యజ్ఞదాన తపఃఫలములకు భోక్తయై బ్రహ్మవిద్యాధికారియై శాంతిని పొందగల విధమును కర్మసన్న్యాసయోగాధ్యాయము వివరించుచున్నది.

వైదికవిజ్ఞానమునకు పరమార్థము బ్రహ్మవిద్య. బ్రహ్మవిద్యకు పరమార్థ మాత్మయోగము. ఆత్మయోగము "తత్త్వమసి" అను మహావాక్యమునందు పరిపూర్ణతను బొందుచున్నది. పూర్ణయోగము "సర్వంఖల్విదం బ్రహ్మ" "సోఽహం బ్రహ్మాస్మి" అను పరమార్థము నాత్మయోగసాధనమునను నిరూపించుచున్నది. మొదటి అయిదధ్యాయములును ప్రతిపాదించిన కర్మయోగము నాత్మసంయమయోగాధ్యాయము తిరిగి వివరించుచున్నది.

శ్రీమద్భగవద్గీత

ఆత్మసంయమయోగ వివరణము

ఆఱవయధ్యాయముతో నొకవిధముగ గీతావిషయ మంతము నొందుచున్నది. జ్ఞానయోగము, కర్మయోగము మోక్షసాధనములని గతించిన యధ్యాయములందు చెప్పబడినది. సన్న్యాసము జ్ఞాన యోగమునకు సాధన మని వైదికమతము ప్రతిపాదించుచున్నది. వర్ణాశ్రమధర్మప్రతిపాదితమైన సన్న్యాసము జ్ఞానయోగము నకు లక్ష్యముగను బరిణమించినది. ఈ సంకుచిత సన్న్యాస లక్ష్యమును విశాలము చేయుట గీతాశాస్త్రమునకు ప్రయోజనము. ఆత్మసంయమయోగ మీప్రయోజమును సమకూర్చుచున్న విధ మును మొదటిశ్లోకము విశదముచేయుచున్నది. కర్మఫలము నాశ్ర యింపకను నియతకర్మానుష్ఠానమును చేయువాడు యోగి, సన్న్యాసి; అగ్నిహోత్రమును, కర్మలను విడిచినవాడుమాత్రము గాడు. ఈ పరమార్థమునే ఆత్మసంయమయోగము విస్పష్టము చేయుచున్నది. ఆత్మపదార్థమును గ్రహించుట గీతాశాస్త్రార్థమును గ్రహించుటకు సాధనముగ నున్నది.

ఆత్మపదము దేహేంద్రియాదులకును, మనోబుద్ధి చిత్తాహం కారములకును, పరమాత్మకును నుపయోగింపబడుచున్నది. దేహ భ్రాంతిని పోగొట్టి ఆత్మజ్ఞానము నారూఢముచేయుట బ్రహ్మవిద్యా ప్రాప్తికిని, గీతాశాస్త్రమునకును ప్రయోజనము. బ్రహ్మవిద్యా ప్రాప్య మైన ఆత్మయోగమును గీతాశాస్త్రము పూర్ణయోగరూపమునను బోధించుచున్నది. ఆ పూర్ణయోగ స్వభావమునే ఆత్మసంయమ యోగరూపమున సాధకుల సంశయములను నివారించుటకై యోగ సాధనములను దెలుపుచున్నది. కొన్నిప్రతులయం దాఱవ యధ్యా

యము ధ్యానయోగ మనియును పేరొక్కొనబడినది. ఈ యధ్యాయము నం దాత్మధ్యానమును జేసెడివిధ ముపదేశింపబడినది.

అర్జునుడు రణరంగమునందు "నేను, నావారు" అను భ్రాంతి చేతను నియతకర్మానుష్ఠానమును విసర్జించి అకర్మత్వమును బూని కర్మసన్న్యాసమును జేసినటులు తలంచెను. మొదటి ఆఱధ్యాయ ములయందును సర్వాంతర్యామియైన "నేను" నిత్యమైన ఆత్మపదార్థ మనియును, నిత్యమైన ఆత్మకు జననమరణములు, సుఖదుఃఖములు, జయాపజయములు, చావుచంపులు లేని విధమును సాంఖ్య, కర్మ, జ్ఞాన, సన్న్యాసయోగములు విశదము చేసినవి. చతుర్విధ పురుషా ర్థములకును ఆత్మజ్ఞానము మూలము.

మొదటి ఆఱధ్యాయములును కర్మషట్కమనియును, రెండవ ఆఱధ్యాయములును జ్ఞానషట్క మనియును, శేషించిన ఆఱధ్యాయ ములును మోక్షషట్క మనియును సుప్రసిద్ధవ్యాఖ్యాతలు నిర్ధారణ చేసిరి. ఆత్మసంయమయోగముతో కర్మషట్కము ముగియుచున్నది. మొదటి ఆఱధ్యాయములును "త్వం" పదార్థమును తెలుపుచున్న వను భావమును నీవిషయమునె విశదముచేయుచున్నది. "నేను" పదార్థ మనిత్యములైన ఇంద్రియాదులును, కర్మములును కావని యును, నిత్యమైన ఆత్మ యనియును, ఆత్మయే బ్రహ్మ మనియును మొదటి ఆఱధ్యాయములందును వివరింపబడినది. ఆత్మసంయమ యోగాధ్యాయ మాత్మజ్ఞానసాధనమును తిరిగి ప్రతిపాదించుచున్నది.

శ్రీమద్భగవద్గీత

ఆఱవ అధ్యాయము—ఆత్మసంయమయోగము

శ్లోకవివరణము :—౧–౮ కర్మఫలత్యాగము, సంకల్పసన్న్యాసము, కర్మసన్న్యాసము; ౯–౨ ఆత్మవిజయసాధనము; ౧౦–౧౪ యోగాభ్యాస విధానము; ౧౬–౩౨ యుక్తాహారవిహారము, చిత్తనిరోధము, ఇంద్రియ నిగ్రహము, ఆత్మావలోకనము, సర్వత్ర ఆత్మసమదర్శనము పరమ యోగసాధనములు; ౩౩–౩౪ అర్జునుని సందేహము; ౩౫–౩౬ అభ్యాసవైరాగ్య సాధ్యమైన ఆత్మవశీకరణము యోగసాధన మని శ్రీకృష్ణుని సమాధానము; ౩౭–౩౯ యోగభ్రష్టునివిషయమై అర్జునుని ప్రశ్న; ౪౦–౪౫ యోగభ్రష్టునకును ఉత్తమ జన్మాధికారము, పరమ పదము; ౪౬–౪౭ యోగి సర్వోత్తముడు; యోగులయందు భాగవ తాత్త పరాయణుడు యుక్తతముడు.

శ్రీ భగవా నువాచ: భగవంతుడు పలికెను:—

అనాశ్రితఃి కర్మఫలం కార్యం కర్మ కరోతి యఃి,
స సన్న్యాసీ చ యోగీ చ న నిరగ్ని ర్నచాక్రియఃి. ౧

టీ. యఃి = ఎవ్వడు, కార్యం = చేయదగిన, కర్మ = కర్మమును, కర్మఫలం = కర్మఫలమును, అనాశ్రితఃి = అపేక్షింపనివాడై, కరోతి=చేయుచున్నాడో, సఃి = అతడే, సన్న్యాసీ చ = సన్న్యాసియును (జ్ఞానియును), యోగీ + చ = కర్మ యోగియును (అగుచున్నాడు). నిరగ్నిఃి = అగ్నిహోత్రాదులను వదలినవాడును, అక్రియఃి + చ = కర్మలను చేయనివాడును, న = కాడు.

తా. తాను చేయవలసిన కర్మలను ఫలాసక్తి లేక యెవడు చేయునో యాతడే సన్న్యాసియును, యోగియును నగుచున్నాడు. అగ్నిహోత్రాదులను విడిచినంత మాత్రమునను సన్న్యాసియును, కర్మలను చేయనంతమాత్రమునను యోగియునుగాడు.

వి. వైదికకర్మాంగములైన యగ్నులను, తపోదానాదికర్మలను విడుచువాడుమాత్రమే సన్న్యాసియు, యోగియు గాడు. కర్మఫలము

నపేక్షింపక నిత్యనైమిత్తికకర్మల నాచరించెడివాడును సన్న్యాసియును, యోగియును నగుచున్నాడు.

ఎవడు కర్మలను వానిఫల మను స్వార్థాదుల నపేక్షింపక, భగవదారాధనార్థము చేయుచున్నాడో అతడు జ్ఞానియును యోగియు నగుచున్నాడు. విహితములగు యజ్ఞదానాదికర్మలను విడిచి కేవలజ్ఞాననిష్ఠ గలవా డట్టివాడు కాజాలడు (రా); అగ్నియు క్రియయు లేనివాడు సన్న్యాసియు యోగియు కానేకాడు (మధ్వ); కర్మఫలము నాశ్రయింపక యెవడు కర్తవ్యకర్మలను చేయుచున్నాడో అతడే సన్న్యాసియును, కర్మయోగియు నగుచున్నాడు. అగ్నిహోత్రాదికర్మలను విడిచి పెట్టినవాడుకాని ఏమియు చేయకుండ హాయిగా కూర్చుండువాడుకాని సన్న్యాసి యును, కర్మయోగియును గాడు (తిలక).

అగ్నిద్వారమున హోమము జరుగుచుండినపుడు అగ్ని ఎల్లపుడు నుపయోగపడు చుండెడిది. ఈయుగమున రాట్నము సేవాసాధనము. దీనిని విసర్జించుటచే నెవడును సన్న్యాసి కాజాలడు (గాంధి).

యం సన్న్యాస మితి ప్రాహు ర్యోగం తం విద్ధి పాండవ!
న హ్యసన్న్యస్తసంకల్పో యోగీ భవతి కశ్చన. 2

టీ. హే పాండవ = ఓ అర్జునా!, యం = దేనిని, సన్న్యాసం + ఇతి = సన్న్యాస మని, ప్రాహుః = చెప్పుదురో, తం = దానిని, యోగం + ఇతి = యోగ మని, విద్ధి = తెలిసికొనుము. అసన్న్యస్తసంకల్పః = విడువబడనిసంకల్పము గలవాడు, కశ్చన = ఎవడును, యోగీ = యోగి, న + భవతి + హి = కాడుగదా!

తా. ఓ అర్జునా! దేనిని సన్న్యాస మనియెదరో దానినే యోగ మని గ్రహింపుము. సంకల్పమును విడువనివాడు యోగి గాజాలడుగదా!

వి. నిజమైనసన్న్యాసి కర్మలను వానిఫలమును విడుచుచున్నాడు. కర్త యోగి నిష్కామబుద్ధితో కర్మలను చేయుచున్నాడు. ఉభయయోగములకును ఆత్మ యందు సమబుద్ధియే లక్ష్యము గాన రెండును నొకటే యగుచున్నవి (శం); జ్ఞాన యోగి (సన్న్యాసి) ఆత్మానుసంధానమును జేయుచున్నాడు. కర్మయోగి దేహేంద్రి యాదులం దాత్మసంకల్పమును విడుచుచున్నాడు. అందువలనను జ్ఞానయోగమే కర్మ యోగము (రా); కామసంకల్పాదులను పరిత్యజించినవాడు యోగి. సన్న్యాసియును

కామ్యకర్మలను విడుచుచున్నాడు. అందువలనను సన్న్యాసము యోగమునం దంతర్భూతము (మధ్వ); కర్మయోగి కామ్యకర్మఫలమును విడుచుచున్నాడు. సన్న్యాసియును నీప్రయోజనమునే అపేక్షించుచున్నాడు గావున నీరెండును సమానము లగుచున్నవి. (తిలకు). కర్మయోగమునకు నిష్కామబుద్ధితో కర్మలను జేయుచుండుట లక్ష్యము. సన్న్యాసమునకు సంకల్పమును విడుచుట లక్ష్యము. సంకల్పత్యాగమును, ఫలత్యాగమును ఆత్మయోగమునందు సమత్వమును బొందుచున్నవి గాన సన్న్యాసము యోగమై యున్నది.

ఆరురుక్షోర్మునే ర్యోగం కర్మ కారణ ముచ్యతే,
యోగారూఢస్య త స్యైవ శమమి కారణ ముచ్యతే. 3

టీ. యోగం = యోగమును, ఆరురుక్షోః = పొందదలచిన, మునేః = మునికి, కర్మ = కర్మము, కారణం = సాధన మని, ఉచ్యతే = చెప్పబడుచున్నది. యోగారూఢస్య = యోగమును పొందిన, తస్య = వానికి, శమః + ఏవ = శమమే, కారణం = కారణ మని, ఉచ్యతే = చెప్పబడుచున్నది.

తా. యోగస్థుడు కాగోరెడిమునికి కర్మ సాధన మనియును, యోగస్థునకు శమము సాధన మనియును చెప్పబడుచున్నది.

వి. ఆరురుక్షువు - ఎక్కగోరెడివాడు, ధ్యానయోగమునందు నిలువజాలనివాడు (శం); ముముక్షువు (రా); ఉపాయపూర్తిని గోరువాడు (మధ్వ).

ఆరూఢః - యోగము నారోహించినవాడు (శం); ప్రతిష్ఠితమైనయోగము కలవాడు (రా); అపరోక్షజ్ఞాని (మధ్వ). శమః = కర్మనివృత్తి (శం); (రా); సర్వోపశమరూపమగు సమాధి (మధ్వ); చిత్తశాంతి (తిలకు); శాంతి (గాంధి).

ఆత్మయోగమును పొందగోరెడిజ్ఞానికి కర్మయోగము మోక్షసాధనముగ నున్నది. ఆయోగకర్మయం దకర్మను జూచుచు కర్మయోగమును బూనుచున్నాడు. ఆత్మయోగమును పొందినజ్ఞానికి శాంతి మోక్షసాధనముగ నున్నది. ఆయోగి అకర్మయందు కర్మను జూచుచు మోక్షము ననుభవించుచున్నాడు.

యదా హి చేంద్రియార్థేషు న కర్మ స్వనుషజ్జతే,
సర్వసంకల్పనన్న్యాసీ యోగారూఢ స్తదోచ్యతే. ౪

టీ. యదా హి = ఎప్పుడైతే, ఇంద్రియార్థేషు = శబ్దాదివిషయములయందును, కర్మసు + చ = కర్మలయందును, న + అనుషజ్జతే = అసక్తి నుంచడో, సర్వసంకల్పసన్న్యాసీ = సకలసంకల్పములను విడిచినవాడో, తదా = అప్పుడు, యోగారూఢః = యోగారూఢు డని, ఉచ్యతే = చెప్పబడుచున్నాడు.

తా. ఎప్పుడైతే పురుషుడు ఇంద్రియార్థము లైన విషయములయందును, కర్మములయందును నాసక్తి నుంచక సకలసంకల్పములను విడుచునో అప్పుడు యోగారూఢు డనబడును.

వి. యోగారూఢుడు:—సర్వకర్మఫలసన్న్యాసమును, సర్వకర్మసన్న్యాసమును చేసినవాడు (శం); కేవలము కర్మసన్న్యాసమును జేసినవాడు గాక కర్మఫలసన్న్యాసమును చేసినవాడు (తిలకు). ఇంద్రియార్థకర్మములను విడిచినవాడును, నియతకర్మాచరణమునందు సంకల్పసన్న్యాసమును జేసినవాడును.

ఉద్ధరే దాత్మనాత్మానం నాత్మాన మవసాదయేత్,
ఆత్మైవ హ్యాత్మనో బంధు రాత్మైవ రిపు రాత్మనః. ౫

టీ. ఆత్మానం = (ఆత్మేతరమైన) తన్ను, ఆత్మనా = ఆత్మచేతను, ఉద్ధరేత్ = ఉద్ధరింపవలయును. ఆత్మానం = ఆత్మను, న + అవ సాదయేత్ = పడిపోనీయగూడదు. ఆత్మనః = తనకు, ఆత్మా + ఏవ = ఆత్మయే, బంధుః + హి = బంధువుగదా!, ఆత్మనః = ఆత్మకు, ఆత్మా + ఏవ = ఆత్మయే = రిపుః = శత్రువుగదా!

తా. తన్ను ఆత్మచేత నుద్ధరించుకొనవలయును కాని అధోగతిపాలు చేసికొనగూడదు. ఆత్మయే తనకు బంధువును శత్రువును.

బంధు రాత్మాత్మన స్తస్య యేనాత్మై వాత్మనా జితః,
అనాత్మన స్తు శత్రుత్వే వర్తేతాత్మై వ శత్రువత్. ౬

టీ. యేన = ఎవనిచేతను, ఆత్మా = ఆత్మ, ఆత్మైవ = ఆత్మచేతనే, జితః = జయింపబడినదో, ఆత్మనః = ఆత్మయోగియైన, తస్య = వానికి, ఆత్మా = ఆత్మ, బంధుః = బంధువు. అనాత్మనస్తు = ఆత్మజ్ఞానములేనివానికి, ఆత్మా + ఏవ = ఆత్మయే, శత్రువత్ = శత్రువువలె, శత్రుత్వే = శత్రుభావమునందు, వర్తేత = ప్రవర్తించును.

తా. ఎవరు ఆత్మనిగ్రహము గలిగియుందురో వారికి వారియాత్మ బంధువు. ఆత్మనిగ్రహము లేనివారికి విషమదశయందు వారి ఆత్మయే శత్రువువలె నుండును.

ఈభావమును "పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్, ధర్మసంస్థాపనార్థాయ సంభవామి....."యను శ్లోకభావము స్పష్టము చేయుచున్నది.

నిత్యమైన ఆత్మ అనిత్యమైన అనాత్మను జయించుచున్నది. అనాత్మపట్లను మిత్రత్వశత్రుత్వములను బూనుచున్నది. ఆత్మశబ్దార్థమును వాఖ్యాతలు వారివారి మతానుసారము నిర్ణయించిరి. పాఠకులు ఆత్మానాత్మలను గ్రహించి ఆత్మశబ్దార్థమును సందర్భానుసారముగను నిర్ణయించుకొనవలయును.

జితాత్మనః ప్రశాంతస్య పరమాత్మా సమాహితః,
శీతోష్ణసుఖదుఃఖేషు తథా మానావమానయోః. ౭

టీ. శీతోష్ణ సుఖదుఃఖేషు = శీతోష్ణములయందును సుఖదుఃఖములయందును, తథా = అటులే, మానావమానయోః = గౌరవాగౌరవములయందును, ప్రశాంతస్య = మిక్కిలిశాంతస్వభావము గలవానికిని, జితాత్మనః = జయింపబడిన ఆత్మగలవానికిని, పరమాత్మా = పరమాత్మ, సమాహితః =సమాహితు డగుచున్నాడు.

తా. శీతోష్ణములు, సుఖదుఃఖములు, మానావమానములు మొదలగు ద్వంద్వము లను చలింపక తానియందు సమబుద్ధి గలిగినవాడును, పరమశాంతుడును, ఆత్మవిజయము గలవాడును పరమాత్మానుభవమును బడయుచున్నాడు.

వి. జితాత్మనః, ప్రశాంతస్య:—జయింపబడిన కార్యకరణసంఘాతము గలవాడై, ప్రసన్నమైన యంతఃకరణముగల సన్న్యాసికి (శం); జయింపబడినమనస్సు గలిగినవానికి; మిక్కిలి శాంతు డగువానికి, జితాత్ముడే ప్రశాంతుడు (మధ్వ). పరమాత్మా:—కూటస్థుడైన పరమాత్మ.

జ్ఞాన విజ్ఞాన తృప్తాత్మా కూటస్థో విజితేంద్రియః,
యుక్త ఇత్యుచ్యతే యోగీ సమలోష్టాశ్మకాంచనః. ౮

టీ. జ్ఞాన విజ్ఞాన తృప్తాత్మా = శాస్త్రజ్ఞానముచేతను, అనుభవజ్ఞానముచేతను తృప్తిని జెందినవాడును, కూటస్థః = కూటస్థుడును, విజితేంద్రియః = జయింపబడిన ఇంద్రియములు గలవాడును, యుక్తః + ఇతి = యుక్తు డని (యోగి యని), ఉచ్యతే = చెప్పబడుచున్నాడు. యోగీ = అట్టియోగి, సమలోష్టాశ్మకాంచనః = మంటిబెడ్డను రాతిని బంగారమును సమముగా జూచువాడు.

తా. శాస్త్రజ్ఞానముచేతను అనుభవజ్ఞానముచేతను తృప్తిని జెందినవాడును, కూటస్థుడును, జయింపబడిన ఇంద్రియములు గలవాడును యోగి యనబడును. అట్టి యోగి రాతియందును, మట్టిబెడ్డయందును, బంగారమునందును సమత్వమును గలిగి యుండును.

వి. కూటస్థః = చలింపజేయ నలవికానివాడు (శం); జ్ఞానవంతుడై ఆత్మయం దుండువాడు (రా); నిర్వికారుడు, ఆకాశమువలె నున్నవాడు (మధ్వ). యుక్తః = సమాహితుడు (శ)ం; ఆత్మావలోకనరూపయోగము నభ్యసించుటకు దగినవాడు (రా); యోగపూర్ణుడు (మధ్వ). యోగీ = యోగి, కర్మయోగి (రా); యోగముచేయువాడు (మధ్వ).

సుహృన్మిత్రార్యుదాసీన మధ్యస్థ ద్వేష్య బంధుషు,
సాధు ష్వపి చ పాపేషు సమబుద్ధి ర్విశిష్యతే. ౯

టీ. సుహృత్ = మంచిహృదయముగలవారియందును, మిత్ర = మిత్రుల యందును, అరి = శత్రువులయందును, ఉదాసీన = తటస్థులయందును, మధ్యస్థ = మధ్యవర్తులయందును, ద్వేష్య = అప్రియులయందును, బంధుషు = బంధువుల యందును, సాధుషు = సన్మార్గులయందును, పాపేషు + అపిచ = పాపులయందును, సమబుద్ధిః = సమభావము గలవాడు, విశిష్యతే = శ్రేష్ఠుడుగ నున్నాడు.

తా. సుహృదులు, మిత్రులు, శత్రువులు, ఉదాసీనులు, మధ్యస్థులు, ద్వేష్యులు, బంధువులు, సాధువులు, పాపులు మొదలగువారియందు సమబుద్ధిగలవాడు (యోగులందు) శ్రేష్ఠుడు.

యోగీ యుంజీత సతత మాత్మానం రహసి స్థితః,
ఏకాకీ యతచిత్తాత్మా నిరాశీ రపరిగ్రహః. ౧౦

టీ. యోగీ = యోగి, రహసి = రహస్యప్రదేశమునందు, స్థితః = ఉన్నవాడై, ఏకాకీ = ఒక్కడుగ నుండినవాడును, యతచిత్తాత్మా = స్వాధీన మొనర్పబడిన దేహేంద్రియాదులు గలవాడును, నిరాశీః = ఆశలేనివాడును, అపరిగ్రహః = ఇత రులనుండి యేమియును గ్రహింపనివాడును నయి, సతతం = నిరంతరము, ఆత్మానం = తన్ను (ఆత్మను), యుంజీత = ఆత్మయోగమునందు నిలుపవలయును.

తా. యోగి తా నొంటరిగా నుండి, ఆత్మనిగ్రహమును పూని, ఆశను విడిచి, అపరిగ్రహమును బూని ఎల్లప్పుడును ఆత్మయోగమును బూనవలయును.

వి. ఆత్మానం = అంతఃకరణమును (శం); ఆత్మను (రా); మనస్సును (మధ్వ). ఆత్మేతరమైన తన్ను. యోగి సతతమును బాహ్యావిషయములను విడిచి ఆత్మయందు నిలుకడగ నుండవలయును.

శుచౌ దేశే ప్రతిష్ఠాప్య స్థిర మాసన మాత్మనః,
నాత్యుచ్ఛ్రితం నాతినీచం చేలాజినకుశోత్తరమ్. ౧౧
తత్రైకాగ్రం మనఃకృత్వా యతచిత్తేంద్రియక్రియః,
ఉపవిశ్యాసనే యుంజ్యా ద్యోగ మాత్మవిశుద్ధయే. ౧౨

టీ. శుచౌ = శుచియైన, దేశే = ప్రదేశమునందు, న + అత్యుచ్ఛ్రితం=విశేష మెత్తగానిదియును, చేలాజినకుశోత్తరం= వస్త్రము చర్మము దర్భలును నొకదానిమీద నొకటి గలదియును, స్థిరం = కదలనిదియును (నగు), ఆత్మనః = తనయొక్క, ఆసనం= పీఠమును, ప్రతిష్ఠాప్య = నిలిపి, యతచిత్తేంద్రియక్రియః= స్వాధీనము చేసుకొనబడిన ఇంద్రియ మనోవ్యాపారములు గలవాడై, మనః = మనస్సును, ఏకాగ్రం = ఏకవిషయమునం దున్నదానినిగను, కృత్వా = చేసి, తత్ర = ఆ, ఆసనే = పీఠమునందు, ఉపవిశ్య = కూర్చుండి, ఆత్మవిశుద్ధయే = ఆత్మవిశుద్ధికొఱకు, యోగం = ఆత్మయోగమును, యుంజ్యాత్ = అభ్యాసము చేయవలెను.

తా. శుభ్రమైన స్థలమునందు మిక్కిలియెత్తును పల్లమును గాని చోటను తన ఆసనము నేర్పఱచుకొని, ఆ యాసనముమీదను దర్భలను, మృగచర్మమును, వస్త్రమును క్రమముగా నునిచి, మనస్సును ఇంద్రియములను స్వాధీనముచేసుకొని మనస్సు నేకాగ్రముచేసి దానిమీదను కూర్చుండి ఆత్మశుద్ధికొఱకు యోగాభ్యాసమును చేయవలయును.

వి. ఆత్మవిశుద్ధయే = అంతఃకరణశుద్ధికొఱకు (శం); బంధనివృత్తికొఱకు(రా). యోగం = యోగమును (శం); ఆత్మావలోకనమును(రా); సమాధియోగమును (మధ్వ). దేహేంద్రియాదివిశుద్ధికి సాధనమైన ఆత్మయోగము.

సమం కాయశిరోగ్రీవం ధారయ న్నచలం స్థిరః,
సంప్రేక్ష్య నాసికాగ్రం స్వం దిశ శ్చానవలోకయన్. ౧౩

ప్రశాంతాత్మా విగతభీ ర్బ్రహ్మచారి వ్రతే స్థితః,
మన స్సంయమ్య మచ్చిత్తో యుక్త ఆసీత మత్పరః. ౧౪

టీ. యుక్తః = (యోగి)ధ్యానాభ్యాసి, కాయశిరో గ్రీవం = దేహమును శిరస్సును కంఠమును, అచలం = కదలకుండను, సమం = సముగాను, ధారయన్ = ధరించుచు, స్థిరః = స్థిరుడై, దిశశ్చ = దిక్కులను, అనవలోకయన్ = చూడనివాడై, స్వం = తనదైన, నాసికాగ్రం = ముక్కుకొనను (లేక) భ్రూమధ్యస్థానమును, సంప్రేక్ష్య = చూచుచు, మనః = మనస్సును, సంయమ్య = నిగ్రహించి, ప్రశాంతాత్మా = విషయవ్యాపారములనుండి ఉపరతమైన యంతఃకరణము గలవాడై, విగతభీః = భయములేనివాడై, బ్రహ్మచారివ్రతే = బ్రహ్మచారి వ్రతమునందు, స్థితః = ఉన్నవాడై, మచ్చిత్తః = నాయందే చిత్తము గలవాడై, మత్పరః = నాభక్తుడై, ఆసీత = ఉండవలయును.

తా. యోగి (ధ్యానయోగపరాయణుడు) తనయొక్క దేహమును మెడను తలను కదలకుండ స్థిరముగా నిలుపుచు, దృష్టి నితరపదార్థములయందు ప్రసరింపజేయక భ్రూమధ్యభాగమునందు నిలుపుచు, భయరహితుడును, శాంతస్వభావుడును, బ్రహ్మచారివ్రతమునందున్నవాడును సై, స్వాధీనమునందున్న మనస్సుగలవాడును, నాయందు చిత్తము గలవాడును, నాభక్తుడునుసై యుండవలయును.

యుంజన్నేవం సదా ఽఽత్మానం యోగీ నియతమానసః,
శాంతిం నిర్వాణపరమాం మత్సంస్థా మధిగచ్ఛతి. ౧౫

టీ. యోగీ = యోగి (ధ్యానయోగపరుడు), నియతమానసః = నియమింపబడిన మనస్సు గలవాడై, సదా = ఎల్లప్పుడును, ఏవం - ఈరీతిగాను, ఆత్మానం = తన్ను, యుంజన్ = యోగమునందు నిలిపినవాడై, నిర్వాణపరమాం = ఉత్తమ మోక్షమును, మత్సంస్థాం = నాస్థితియు సైన, శాంతిం=శాంతిని (ఉపరతిని), అధిగచ్ఛతి= పొందుచున్నాడు.

తా. ఈవిధముగాను నిశ్చలచిత్తుడై తను నెల్లప్పుడును నియమించుకొనిన యోగి నాస్థితిరూపమును, ఉత్తమమోక్షమును సైన శాంతిని పొందుచున్నాడు.

వి. సదా.—ఈవిధముగా నెల్లప్పుడును ధ్యానయోగమునందుండవలయు ననిశంకరరామానుజాదులును, కర్మయోగము చేయుచు, దినమున కొక గడియయైనను ధ్యానయోగాభ్యాసమును జేయవలయు నని తిలకుగారును వ్రాసియున్నారు.

గీతయందు బాహ్యకర్మలకు యోగ మాత్మయోగమునందు నిలుపబడినది. ఆత్మయోగమును కర్మలను నెల్లప్పుడును చేయు చుండవలయును. బాహ్యసాధనలకన్నను కర్మయోగపరమైన ఆత్మ యోగమే ముఖ్యతమముగ నిర్ణయింపబడినది.

నాత్యశ్నతస్తు యోగోఽస్తి న చైకాంత మనశ్నతః,
న చాతిస్వప్నశీలస్య జాగ్రతో నైవ చార్జున ! ౧౬

టీ. హే అర్జున = ఓ అర్జునా !, యోగః = యోగము, అతి + అశ్నతః = విశేషముగాను తినెడివానికిని, న + అస్తి = లేదు. ఏకాంతం = మిక్కిలి, అనశ్నతః + చ = తిననివానికిని, న + అస్తి = లేదు. అతిస్వప్నశీలస్య + చ = ఎక్కువగాను నిద్రించు స్వభావము గలవానికిని, న = లేదు. జాగ్రతః + చ = మేలుకొని యుండువానికిని, న = లేదు.

తా. ఓ అర్జునా ! ఈ యోగము విశేషముగ తినువానికిని, బొత్తిగాను తినని వానికిని, విశేషముగ నిద్రించువానికిని, బొత్తిగా నిద్రించనివానికిని సిద్ధింపదు.

యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు,
యుక్తస్వప్నావబోధస్య యోగో భవతి దుఃఖహా. ౧౭

టీ. యుక్తాహారవిహారస్య = ఉచితమైన ఆహారవిహారములు గలవానికిని, కర్మసు = కర్మలయందు, యుక్తచేష్టస్య = ఉచితరీతిని మెలగువానికిని, యుక్తస్వప్నావబోధస్య = యుక్తమైన నిదుర మెలకువ గలవానికిని, యోగః = ఈయోగము, దుఃఖహా = దుఃఖమును బోగొట్టునది, భవతి = అగుచున్నది.

తా. మితమైన ఆహారవిహారములును, మితమైన నిద్రయు మెలకువయు గలవానికిని, యుక్తముగా కర్మలందు ప్రవర్తించువానికిని యోగము దుఃఖములను బోగొట్టుచు సిద్ధిని గలుగజేయుచున్నది.

యదా వినియతం చిత్త మాత్మన్యేవావతిష్ఠతే,
నిస్స్పృహ స్సర్వకామేభ్యో యుక్త ఇత్యుచ్యతే తదా. ౧౮

టీ. యదా = ఎప్పుడు, వినియతం = నియమింపబడిన, చిత్తం = మనస్సు, ఆత్మని + ఏవ = ఆత్మయందే, అవతిష్ఠతే = నిలిచియుండునో, తదా = అప్పుడు,

సర్వకామేభ్యః = సమస్తమైన విషయములనుండియును, నిస్స్పృహః = కోరికలేని వాడై, యుక్త + ఇతి = యుక్తుడని (యోగి అని), ఉచ్యతే = చెప్పబడుచున్నాడు.

తా. ఎప్పుడు స్వాధీనమైన చిత్త మాత్రయందు నిలిచియుండునో అప్పుడు సమస్తము లయిన కోరికలనుండియును విముక్తుడై యోగయుక్తు డగుచున్నాడు.

యథా దీపో నివాతస్థో నేంగతే సోపమా స్మృతా,
యోగినో యతచిత్తస్య యుంజతో యోగ మాత్మనః. ౧౯

టీ. నివాతస్థః = గాలిలేనిచోటనున్న, దీపః = దీపము, యథా = ఎటులు, న + ఇంగతే = కదలకుండునో, సా = అది, ఆత్మనః = ఆత్మయొక్క, యోగం = యోగమును, యుంజతః = అభ్యసించుచున్న, యోగినః = యోగియొక్క, యత చిత్తస్య = నియతమైన చిత్తమునకు, ఉపమా = దృష్టాంతముగా, స్మృతా = చెప్పబడుచున్నది.

తా. ఆత్మయోగము నభ్యసించుచు నియతచిత్తముగల యోగుల నిశ్చలస్థితికి గాలిలేనిచోటను దీపము కదలక నిశ్చలముగ నుండుట యుపమానముగను యోగజ్ఞులు తెలుపుచున్నారు.

యత్రోపరమతే చిత్తం నిరుద్ధం యోగసేవయా,
యత్ర చైవాత్మనాత్మానం పశ్యన్నాత్మని తుష్యతి. ౨౦
సుఖ మాత్యంతికం యత్త ద్బుద్ధిగ్రాహ్య మతీంద్రియమ్,
వేత్తి యత్ర న చైవాయం స్థిత శ్చలతి తత్త్వతః. ౨౧

టీ. యోగసేవయా = యోగముయొక్క సేవచేతను, నిరుద్ధం = నియమింపబడిన, చిత్తం = చిత్తము, యత్ర = ఎచ్చటను, ఉపరమతే = శాంతిని పొందుచున్నదో, ఆత్మని = ఆత్మయందు, ఆత్మానం = ఆత్మను, ఆత్మనా = తనచేతను, పశ్యన్ = దర్శించుచు, యత్ర + చ + ఏవ = ఏస్థితియం దుండుటవలనను, తుష్యతి = ఆనందమును బొందుచున్నదో, యత్ = ఏది, అతీంద్రియం = ఇంద్రియగ్రాహ్యము కానిదియును, బుద్ధిగ్రాహ్యం = బుద్ధిచేతనుమాత్రము గ్రహింపబడునదియునో, తత్ = అ-ఆత్యంతికం = పరమమైన, సుఖం = సుఖమును, యత్రచ = ఏస్థితియందు, వేత్తి =

తెలిసికొనుచున్నాడో, తత్ర = ఆస్థితియందు, స్థితః = ఉన్నవాడై, అయం = ఈయోగి, తత్త్వతః = తత్త్వమునుండి (ఆత్మయోగస్థితినుండి), న + చ + చలతి + ఏవ = చలింపకయేయుండును.

తా. యోగాభ్యాసముచేతను నియమితమైన చిత్త మెచట నుపరతిని పొందుచున్నదో, ఎచటను తా నాత్మను జూచుచు నాత్మయందు సంతోషమును బొందుచున్నాడో, ఇంద్రియాతీతమును బుద్ధిగ్రాహ్యమును నైన ఉత్తమసుఖ మేస్థితియందు గలుగుచున్నదో అట్టిస్థితిని బొందినయోగి తత్త్వమునుండి చలింపడు.

కును సందర్భానుసారముగ నన్వయించుచున్నది.

వి. ఆత్మశబ్దార్థము నిత్యమైన ఆత్మకును, అనిత్యమైన అనాత్మ

ఆత్మానం – పరమాత్మను (శం); ఆత్మను (రా); భగవంతుని (మధ్వ). ఆత్మని = తనయందే (శం); ఆత్మయందే (రా); దేహమునందు (మధ్వ). తత్త్వతః = ఆత్మయోగమునుండి.

యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాఽధికం తతః,
యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాపి విచాల్యతే. ౨౨
తం విద్యా ద్దుఃఖసంయోగవియోగం యోగసంజ్ఞితమ్,
స నిశ్చయేన యోక్తవ్యో యోగోఽనిర్విణ్ణచేతసా. ౨౩

టీ. యం + చ = దేనిని, లబ్ధ్వా = పొంది, తతః = అంతకంటె, అపరం = ఇతరమైన, లాభం = లాభమును, అధికం = విశేషముగాను, న మన్యతే = తలంపడో, యస్మిన్ = దేనియందు, స్థితః = ఉన్నవాడై, గురుణా = గొప్పదైన, దుఃఖేన + అపి = దుఃఖముచేతనుగూడ, న + విచాల్యతే = చలింపజేయబడడో, దుఃఖసంయోగ వియోగం = దుఃఖసంబంధమును బోగొట్టునట్టి, తం = దానిని, యోగసంజ్ఞితం = యోగ మనబడుదానినిగను, విద్యాత్ = తెలుసుకొనవలయును. అనిర్విణ్ణచేతసా = విసువు లేని మనస్సుగలవానిచేతను, సః = అటువంటి, యోగః = యోగము, నిశ్చయేన = నిశ్చయబుద్ధితోను, యోక్తవ్యః = అభ్యసింపదగినది.

తా. ఏది లభించిన తరువాత నంతకంటెను నితర మయిన లాభమును హెచ్చుగా తలంపడో, దేనియం దున్నవాడై యెంతటి గొప్పదుఃఖముచేతనుగూడ చలింపజేయబడడో, ఎల్లదుఃఖముల సంబంధమును పోగొట్టునట్టిదానిని యోగ మని

తెలుసుకొనవలయును. అట్టి యోగ మింకను కలుగలేదే యని మనస్సులో విసువు చెందక తప్పక కలిగితీరు నన్న నిశ్చయబుద్ధితోనే అభ్యాసము చేయవలయును.

సంకల్పప్రభవాన్ కామాం స్త్యక్త్వా సర్వా నశేషతః,
మనసై వేంద్రియగ్రామం వినియమ్య సమంతతః. ౨౪

శనైశ్శనై రుపరమే ద్బుద్ధ్యా ధృతిగృహీతయా,
ఆత్మసంస్థం మనః కృత్వా న కించి దపి చింతయేత్. ౨౫

టీ. సంకల్పప్రభవాన్ = సంకల్పమువలనను బుట్టెడి, సర్వాన్ = సమస్తమైన, కామాన్ = కోరికలను, అశేషతః = నిశ్శేషముగా, త్యక్త్వా = విడిచి, మనసైవ = మనస్సుచేతనే (వివేకముచేతనే), ఇంద్రియగ్రామం = ఇంద్రియ సమూహమును, సమంతతః = సమస్తవిషయములనుండియును, వినియమ్య = మరల్చి, ధృతిగృహీతయా = ధైర్యముచే గ్రహింపబడిన, బుద్ధ్యా = బుద్ధిచేతను, మనః = మనస్సును, ఆత్మసంస్థం = ఆత్మయం దుండుదానినిగను, కృత్వా = చేసి, శనైశ్శనైః = మెల్లమెల్లగాను, ఉపరమేత్ = బాహ్యవిషయములనుండి మరలింపవలయును, కించిదపి = ఆత్మేతరవిషయమును, న+చింతయేత్ = చింతింపగూడదు.

తా. సంకల్పమువలనను గలిగెడి కోరికల నన్నిటిని పూర్తిగాను విడిచి, ఇంద్రియసమూహమును సకల విషయములనుండియును మనస్సుచేతనే నియమించి, ధృతిచేతను గ్రహింపబడిన బుద్ధిచేతను మెల్లమెల్లగాను ఉపరమింపవలయును. మనస్సును ఆత్మయందు నిలిపి ఇతరము నేదానిని చింతింపగూడదు.

యతో యతో నిశ్చరతి మన శ్చంచల మస్థిరమ్,
తత స్తతో నియమ్యైత దాత్మన్యేవ వశం నయేత్. ౨౬

టీ. యతః యతః = ఏయే విషయములయందు, చంచలం = చంచలమైనదియును, అస్థిరం = నిలుకడలేనిదియును నగు, మనః = మనస్సు, నిశ్చరతి = నిరంతరమును సంచరించుచున్నదో, తతః తతః = ఆయావిషయములనుండి, ఏతత్ = ఈ మనస్సును, నియమ్య = మరల్చి, ఆత్మని = ఆత్మయం దే, వశం = వశమును, నయేత్ = పొందింపవలయును.

తా. నిలుకడ లేనట్టిదియు, చంచలమైనట్టిదియు నగు మనస్సు ఏయే విషయములయం దాసక్తమగుచుండునో ఆయావిషయములనుండి మరల్చి దాని నాత్మయందే నిలుపవలయును.

ప్రశాంతమనసం హ్యేనం యోగినం సుఖ ముత్తమమ్,
ఉపైతి శాంతరజసం బ్రహ్మభూత మకల్మషమ్. ౨౭

టీ. ప్రశాంతమనసం = శాంతమైన మనస్సుగలవాడును, శాంతరజసం = శాంతినిపొందిన రజోగుణము గలవాడును, బ్రహ్మభూతం = బ్రహ్మత్వమును బొందినవాడును, అకల్మషం = పాపరహితుడునునైన, ఏనం = ఈ, యోగినం = యోగిని, ఉత్తమం = శ్రేష్ఠమైన, సుఖం = సుఖము, ఉపైతి + హి = పొందుచున్నదిగదా.

తా. ప్రశాంత మైన మనస్సు గలవాడును, శాంతిని పొందిన రజోగుణము గలవాడును, పాపరహితుడును, బ్రహ్మత్వమును పొందినవాడును నయిన యీ యోగి పరమసౌఖ్యమును (ముక్తిని) పొందును.

వి. బ్రహ్మభూతం - బ్రహ్మ హే సర్వమును నను నిశ్చయముగల వానిని, జీవన్ముక్తుని (శం); సర్వస్వరూపమునం దున్నవానిని, ఆత్మయోగిని.

యుంజన్నేవం సదాఽఽత్మానం యోగీ విగతకల్మషః,
సుఖేన బ్రహ్మసంస్పర్శ మత్యంతం సుఖ మశ్నుతే. ౨౮

టీ. ఏవం = ఈ రీతిని, సదా = ఎల్లపుడును, ఆత్మానం = తన్ను, యుంజన్ = ఆత్మయోగమునందు నిలిపినవాడై, విగత కల్మషః = పాపరహితుడై, యోగీ = యోగి, సుఖేన = సులభముగాను, బ్రహ్మసంస్పర్శం = బ్రహ్మసాక్షాత్కారరూప మగు, అత్యంతం = సుఖం (నిరతిశయసుఖమును) మోక్షమును, అశ్నుతే = పొందుచున్నాడు.

తా. ఈ రీతిగా నెల్లప్పుడును తన్ను ఆత్మయోగమునం దుంచుచున్న యోగి పాపరహితుడై సులభముగాను బ్రహ్మత్వమును—నిరతిశయ బ్రహ్మానందమును బొందుచున్నాడు.

సర్వభూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని,
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః. ౨౯

టీ. యోగయుక్తాత్మా = ఆత్మయోగమునం దున్నవాడు, సర్వత్ర = సమస్తము వందును, సమదర్శనః = భేదభావము లేక సమబుద్ధి గలవాడై, ఆత్మానం = తన ఆత్మను, సర్వభూతస్థం = సకలభూతములయం దున్నదానినిగను, సర్వభూతాని = సకల భూతాత్మలను, ఆత్మని + చ = తనయందును, ఈక్షతే = చూచుచున్నాడు.

తా. ఆత్మయోగి అంతటను నాత్మదర్శనమును జేయుచున్నాడు. తాను సర్వభూతములయందును, సర్వభూతములును తనయందును ఆత్మస్వరూపమున నున్న విధమును గ్రహించుచున్నాడు.

యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి.
తస్యాహం న ప్రణశ్యామి న చ మే న ప్రణశ్యతి. 30

టీ. యః = ఎవడు, మాం = నన్ను, సర్వత్ర = సమస్తభూతములయందును, పశ్యతి = చూచుచున్నాడో, సర్వం చ = సమస్తభూతములను, మయి = నాయందును, పశ్యతి = చూచుచున్నాడో, తస్య = వానికి, అహం = నేను, న + ప్రణశ్యామి = నశింపను, సః + చ = అతడును, మే = నాకు, న + ప్రణశ్యతి = నశింపడు.

తా. ఎవడు నన్ను సర్వభూతములయందును, సర్వభూతములను నాయందును చూచుచున్నాడో వానికి నేను నిత్యుడను, వాడును నాకు నిత్యుడే.

వి. న ప్రణశ్యామి; న ప్రణశ్యతి — పరోక్షతను పొందను, పరోక్షతను పొందడు (శం); అదర్శనమును పొందను (రా); యోగక్షేమములను వహింతును. మాం = పరమాత్మస్వరూపుడైన ఆత్మను.

సర్వభూతస్థితం యో మాం భజ త్యేకత్వ మాస్థితః,
సర్వథా వర్తమానోఽపి స యోగీ మయి వర్తతే. 31

టీ. సర్వభూతస్థితం = సమస్తభూతములందు నున్న, మాం=నన్ను, ఏకత్వం = అభేదజ్ఞానమును, ఆస్థితః = పొందినవాడై, యః = ఎవ్వడు, భజతి = భజించుచున్నాడో, సః=ఆ, యోగీ=యోగి, సర్వథా = సకలవిధములను, వర్తమానః + అపి = (కర్మ) ప్రవర్తకుడైనను, మయి = నాయందు, వర్తతే = ప్రవర్తించుచున్నాడు.

తా. సర్వభూతములయందును సముగా నున్న నన్ను భేదము లేనివానినిగను, ఎవడు భజించుచున్నాడో అట్టి ఆత్మయోగి సర్వవిధములను ప్రవర్తించుచున్నను నాయందే ప్రవర్తించుచున్నాడు.

ఆత్మౌపమ్యేన సర్వత్ర సమం పశ్యతి యోఽర్జున !,
సుఖం వా యది వా దుఃఖం స యోగీ పరమో మతః. 32

టీ. హే అర్జున = ఓ అర్జునా !, సర్వత్ర = సర్వఘనందును, సుఖం + వా = సుఖమునుగాని, దుఃఖం + యది + వా = దుఃఖమునుగాని, ఆత్మౌపమ్యేన = ఆత్మ సామ్యముచేతను, సమం = సమానముగాను, యః=ఎవ్వడు, పశ్యతి=చూచుచున్నాడో, సః=యోగీ = ఆ యోగి, పరమః + మతః = శ్రేష్ఠు డని చెప్పబడుచున్నాడు.

తా. ఓ అర్జునా ! తనయందు నఖిలభూతములయందును సుఖదుఃఖముల నొక్క రీతిగనే సమాహితచిత్తముతో జూచువా డుత్తమయోగి యని చెప్పబడుచున్నాడు. ఆత్మౌపమ్యేన = ఆత్మసామ్యముగను.

అర్జున ఉవాచ: అర్జునుడు ప్రశ్నించెను:—

యోఽయం యోగ స్త్వయా ప్రోక్త స్సామ్యేన మధుసూదన !
ఏతస్యాహం న పశ్యామి చంచలత్వాత్ స్థితిం స్థిరామ్. 33

టీ. హే మధుసూధన = శ్రీకృష్ణా !, సామ్యేన = సమత్వముచేతను, యః + అయం + యోగః = ఏ యీ యోగము, త్వయా = నీచేతను, ప్రోక్తః=చెప్పబడినదో, ఏతస్య = ఈ యోగముయొక్క, స్థిరాం = చలింపని, స్థితిం=స్థితిని, చంచలత్వాత్ = చంచలస్వభావమువలనను, అహం = నేను, న పశ్యామి = కనుగొనకున్నాను.

తా. ఓకృష్ణా ! నీ వాత్మసామ్యపరమైన యే యోగమును బోధించితివో దానిని చంచలచిత్తము గలవాడ నగుటవలన నేను స్థిరముగను జూడజాలకున్నాను.

చంచలం హి మనః కృష్ణ! ప్రమాథి బలవ ద్ధృఢమ్,
తస్యాఽహం నిగ్రహం మన్యే వాయో రివ సుదుష్కరమ్. 34

టీ. హేకృష్ణ = శ్రీకృష్ణా !, మనః = మనస్సు, చంచలం = చలమైనది యును, ప్రమాథి = మోహమును గలుగజేయునదియును, బలవత్ =బలము గలదియును, దృఢం=దృఢమైనదియును, హి = కదా ; తస్య = అట్టి మనస్సుయొక్క, నిగ్రహం= నిరోధము, వాయోః = గాలియొక్క, (నిగ్రహం) ఇవ = నిగ్రహమువలెను, సుదు ష్కరం = దుస్సాధ్యముగాను, అహం = నేను, మన్యే = తలంచుచున్నాను.

తా. ఓ కృష్ణా! మనస్సు మిక్కిలి చంచలమైనదియును, క్షోభను బుట్టించునదియును, బలము గలదియును, దృఢమైనదియు నై యున్నది. అట్టి మనస్సును యొక్క నిగ్రహము వాయువునొక్క నిగ్రహముపలెనే దుస్సాధ్య మని తోచుచున్నది.

శ్రీభగవా నువాచ: శ్రీ భగవంతుడు చెప్పుచున్నాడు:—

అసంశయం మహాబాహో! మనో దుర్నిగ్రహం చలమ్,
అభ్యాసేన తు కౌంతేయ వైరాగ్యేణ చ గృహ్యతే. 35

టీ. హే మహాబాహో = ఓ అర్జునా!, మనః = మనస్సు, దుర్నిగ్రహం = నిగ్రహింపరానిదియును, చలం=చంచలమైనదియును, (అనుటయలదు) అసంశయం= సందేహము లేదు. హే కౌంతేయ = ఓ అర్జునా!, అభ్యాసేన+తు = అభ్యాసము చేతను, వైరాగ్యేణ+చ = వైరాగ్యముచేతను, గృహ్యతే = నిగ్రహింపబడుచున్నది.

తా. ఓ అర్జునా! మనస్సు చంచలమును, నిగ్రహించుటకు శక్యము కాని దియు ననుటలో సందేహము లేదు. కాని అభ్యాసమువలనను, వైరాగ్యమువలనను అది స్వాధీన మగుచున్నది.

అసంయతాత్మనా యోగో దుష్ప్రాప ఇతి మే మతిః,
వశ్యాత్మనా తు యతతా శక్యోఽవాప్తు ముపాయతః. 36

టీ. అసంయతాత్మనా = ఆత్మానుసంధానము లేనివానిచేతను, యోగః = యోగము, దుష్ప్రాపః+ఇతి = పొంద శక్యముకాని దని, మే = నాయొక్క, మతిః = నిశ్చయము. యతతా = యత్నముచేయునట్టి, వశ్యాత్మనా తు = స్వాధీనమైన ఆత్మ గలవానిచేతను, ఉపాయతః = ఉపాయమువలనను, అవాప్తుం = పొందుటకు, శక్యః = సాధ్యము.

తా. ఆత్మానుసంధానము లేనివానికి యోగసిద్ధి గలుగుట దుర్లభమే కాని ఆత్మ, వశీకరణము గలవాడై యత్నించువాని కుపాయమువలనను పొందుట సాధ్య మని నా మతము.

వి. ఉపాయతః = అభ్యాసవైరాగ్యముల చేతను (శం); ఆంతరంగికజ్ఞాన మైన యారాధనచేతను.

అర్జున ఉవాచ: అర్జునుడు ప్రశ్నించెను:—

అయతి శ్శ్రద్ధయోపేతో యోగా చ్చలితమానసః,
అప్రాప్య యోగసంసిద్ధిం కాం గతిం కృష్ణ! గచ్ఛతి? 37

టీ. హేకృష్ణ = ఓకృష్ణా!, అయతిః = ప్రయత్నము చేయలేనివాడును, శ్రద్ధయా + ఉపేతః = శ్రద్ధతో గూడినవాడును, యోగాత్ = యోగమునుండి, చలితమానసః = చలింపజేయబడిన మనస్సుగలవాడును, యోగసంసిద్ధిం = యోగ సిద్ధిని, అప్రాప్య = పొందక, కాం + గతిం = ఏమిగతిని, గచ్ఛతి = పొందు చున్నాడు?

తా. ప్రయత్నము చేయనివాడును, శ్రద్ధగలవాడును, యోగమునుండి చలించిన మనస్సు గలవాడును యోగసిద్ధిని పొందనపుడు వానిగతి ఏమి?

కచ్చి న్నోభయవిభ్రష్ట శ్ఛిన్నాభ్ర మివ నశ్యతి?,
అప్రతిష్ఠో మహాబాహో! విమూఢో బ్రహ్మణిపథి. 3౭

టీ. హే మహాబాహో = ఓకృష్ణా!, ఉభయవిభ్రష్టః = రెంటికిని చెడినవాడై, బ్రహ్మణః + పథి = బ్రహ్మజ్ఞానమార్గమునందు, విమూఢః = అజ్ఞానుడును, అప్రతిష్ఠః = నిరాధారుడు నగుచు, ఛిన్నాభ్రమివ = చెడరిన మబ్బువలెను, న + నశ్యతి + కచ్చిత్ = చెడిపోడుగదా?

తా. ఓ కృష్ణా! బ్రహ్మజ్ఞానమార్గమునందు స్థిర మగు చిత్తము లేనివాడు రెంటికిని చెడి చెదరిన మేఘమువలెను నశింపడుగదా?

వి. ఉభయవిభ్రష్టః – కర్మమునుండియును యోగమునుండియును జెడినవాడు (శం); స్వర్గమోక్షములకు రెంటికిని అనర్హుడు (రా); కామ్యనిషిద్ధ్యబుద్ధితో కర్మలను జేయనివాడు (మ).

ఏత న్మే సంశయం కృష్ణ! ఛేత్తు మర్హ స్యశేషతః,
త్వదన్య స్సంశయస్యా ఽస్య ఛేత్తా న హ్యుపపద్యతే. 3౮

టీ. హేకృష్ణ = శ్రీకృష్ణా!, మే=నాయొక్క, ఏతత్ = ఈ, సంశయం = సంశయమును, అశేషతః = నిశ్శేషముగాను, ఛేత్తుం = నివారించుటకు, అర్హసి = తగుదువు. అస్య = ఈ, సంశయస్య = సందేహమును, ఛేత్తా = తీర్చెడివాడు, త్వదన్యః = నిన్ను మించినవాడు, న + ఉపపద్యతే + హి = తటస్థింపడుగదా!

తా. శ్రీకృష్ణా! నా యీ సంశయమును పూర్తిగాను తొలగించుటకు నీవు తగియున్నావు. ఈ సంశయమును నివారించుటకు నిన్ను మించినవా రెవరును లేరు గదా!

శ్రీ భగవా నువాచ: భగవంతుడు పలికెను:—
పార్థ! నైవేహ నాముత్ర వినాశ స్తస్య విద్యతే,,
నహి కల్యాణకృ త్కశ్చి ద్దుర్గతిం తాత! గచ్ఛతి. ౪౦

టీ. హేపార్థ = ఓ అర్జునా!, తస్య = వానికి, ఇహ = ఈలోకమునందు, వినాశః = నాశము, న+విద్యతే+ఏవ = కలుగనే కలుగదు; అముత్ర చ = పరలోకమునందును, న = కలుగదు. హేతాత = ఓ వత్సా!, కల్యాణకృత్ = పుణ్యాత్ముడు, కశ్చిత్ = ఎవడును, దుర్గతిం = చెడుగతిని, న+గచ్ఛతి+హి=పొందడుగదా!

తా. ఓ అర్జునా! యోగభ్రష్టున కిహమునందు గాని పరమునందుగాని నాశము లేదు. పుణ్యాత్ము డెవడును దుర్గతిపాలు గాడుగదా!

ప్రాప్య పుణ్యకృతాం లోకా నుషిత్వా శాశ్వతీ స్సమాః,
శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టోఽభిజాయతే. ౪౧

టీ. యోగభ్రష్టః = యోగభ్రిష్టుడు, పుణ్యకృతాం=పుణ్యాత్ముల, లోకాన్ = లోకములను, ప్రాప్య = పొంది, శాశ్వతీః = అనేకములైన, సమాః = ఏండ్లు, ఉషిత్వా = ఉండి, శ్రీమతాం = సంపన్నులగు, శుచీనాం = సదాచారులయొక్క, గేహే = గృహమునందు, అభిజాయతే = పుట్టుచున్నాడు.

తా. యోగభ్రష్టుడు పుణ్యాత్ములు నివసించెడి స్వర్గలోకమునందు చిరకాలము నివసించి సదాచారసంపన్నులైన శ్రీమంతుల గృహమునందు పుట్టుచున్నాడు.

అథవా యోగినా మేవ కులే భవతి ధీమతామ్,
ఏత ద్ధి దుర్లభతరం లోకే జన్మ యదీదృశమ్. ౪౨

టీ. అథవా = లేకున్న, ధీమతాం = జ్ఞానవంతులైన, యోగినాం = యోగుల యొక్క, కులే+ఏవ = కులమందే, భవతి = పుట్టుచున్నాడు. లోకే = లోకమునందు, ఈదృశం = ఇట్టి, జన్మ = పుట్టుక, యత్ = ఏది గలదో, ఏతత్ = ఇట్టిది, దుర్లభతరం + హి = మిక్కిలి దుర్లభ మైనదిగదా!

తా. లేదేని, జ్ఞానులైన యోగులకులమునందే పుట్టుచున్నాడు. ఈ లోకమునం దిట్టిజన్మము గలుగుట మిగుల దుర్లభముకదా!

ఇట్లా

తత్ర తం బుద్ధిసంయోగం లభతే పౌర్వదైహికమ్,
యతతే చ తతో భూయ స్సంసిద్ధౌ కురునందన! ౪౩

టీ. కురునందన = ఓ అర్జునా!, తత్ర=ఆ యోగికులమునందు, పౌర్వదైహికం=పూర్వదేహసంబంధమైన, తం = ఆ, బుద్ధిసంయోగం = బుద్ధిసంయోగమును (జ్ఞానవాసనను), లభతే = పొందుచున్నాడు. తతః=ఆ సంస్కారమువలనను, భూయః=మరలను, సంసిద్ధౌ = ఆత్మయోగసిద్ధికొఱకు, యతతే+చ = ప్రయత్నించుచున్నాడు.

తా. ఓ అర్జునా! ఆ యోగికులమునందు పూర్వజన్మజ్ఞానమును పెంపొందించుకొనుచు తిరిగియు యోగసిద్ధికొఱకు ప్రయత్నము చేయుచున్నాడు.

పూర్వాభ్యాసేన తేనైవ హ్రియతే హ్యవశోఽపి సః,
జిజ్ఞాసు రపి యోగస్య శబ్దబ్రహ్మాతివర్తతే. ౪౪

టీ. సః = వాడు, అవశః+అపి ప్రయత్నము లేనివాడైనను, తేన = ఆ, పూర్వాభ్యాసేన+ఏవ = పూర్వజన్మమునందలి అభ్యాసముచేతనే, హ్రియతే = ఆకర్షింపబడుచున్నాడు. యోగస్య = యోగమును, జిజ్ఞాసుః+అపి = ఎఱుగ దలచినవాడు సయితమును, శబ్దబ్రహ్మ = శబ్దబ్రహ్మమును, అతివర్తతే+హి = అతిక్రమించుచున్నాడుగదా!

తా. పూర్వజన్మమునందలి యోగసంస్కారమువలన నీ జన్మమునందును యోగభ్యాసమును తప్పక చేయవలసినవా డగును. ఆత్మయోగసాధకుడుకూడ శబ్దబ్రహ్మము నతిక్రమించుచున్నాడు.

వి. శబ్దబ్రహ్మాతివర్తతే = వేదోక్త కర్మానుష్ఠానఫలము నతిక్రమించును (శం); ప్రకృతిబంధమునుండి విముక్తుడై శబ్దాభిధానమున కతీతుడైన జ్ఞానానందస్వరూపుడను ఆత్మను పొందుచున్నాడు (రా); పరబ్రహ్మమును పొందుచున్నాడు (మధ్వ); కర్మయోగనిరతుడు కర్మకాండఫలము నతిక్రమించును (తిలకు). కర్మయోగి ఆత్మయోగి.

ప్రయత్నా ద్యతమాన స్తు యోగీ సంశుద్ధకిల్బిషః,
అనేకజన్మసంసిద్ధ స్తతో యాతి పరాం గతిమ్. ౪౫

టీ. ప్రయత్నాత్ = ప్రయత్నపూర్వకముగను యతమానః+తు=యత్నించుచున్నవాడైన, యోగీ=యోగి, సంశుద్ధకిల్బిషః = పాపరహితుడై, అనేకజన్మసంసిద్ధః =

జ్ఞానపరంపరలసంస్కారమువలనను సిద్ధిని బొందినవా డై, తతః = తదనంతరము, పరాం = పారలౌకికమైన, సిద్ధిం = సిద్ధిని, యాతి = పొందుచున్నాడు.

తా. నిరంతరముగ ప్రయత్నముచేసెడి యోగి పాపవిముక్తుడై జ్ఞానపరంపరలందు సిద్ధిని బొందుచు నాత్మయోగారూఢుడై బ్రహ్మసాక్షాత్కారమును బడయుచున్నాడు.

తపస్విభ్యోఽధికో యోగీ జ్ఞానిభ్యోఽపి మతోఽధికః,
కర్మిభ్య శ్చాధికో యోగీ తస్మా ద్యోగీ భవార్జున! ౪౬

టీ. హే అర్జున = ఓయర్జునా !, యోగీ = యోగి, తపస్విభ్యః = తపస్సు చేయువారికంటెను, అధికః = ఎక్కువవాడు; జ్ఞానిభ్యః + అపి = జ్ఞానులకంటెనుగూడ, అధికః = అధికుడుగా, మతః = తలంపబడుచున్నాడు; యోగీ = యోగి, కర్మిభ్యః + చ = కర్మిష్ఠులకంటెను, అధికః = అధికుడు. తస్మాత్ = అందువలనను, యోగీ = యోగివి, భవ = అగుము.

తా. ఓ అర్జునా ! యోగి లోకమునందు తపస్సుచేయువారికంటెను, జ్ఞానులకంటెను, కర్మపరాయణులకంటెను, అధికుడని తలంపబడుచున్నాడు. అందువలనను నీవు యోగి వగుము.

వి. జ్ఞానిభ్యః = శాస్త్రజ్ఞానము గలవారికంటెను (శం); (రా); యోగజ్ఞానులకంటెను (మధ్వ); సాంఖ్యమార్గముచే కర్మలను వదలివేసి సిద్ధిని పొందదలచిన సాంఖ్యనిష్ఠులకంటెను (తిలకు).

యోగి :— యోగపదార్థగ్రహణము గీతారహస్యమును గ్రహించుటకు ముఖ్యసాధనము. యుక్తః, యోగీ, యోగయుక్తః మొదలగు పదములు యోగార్థప్రతిపాదకము లగునవి అనేకములు గీతయందు సర్వత్ర కనుపడుచున్నవి. ఈ పదార్థములను శంకరాచార్యాదులు జ్ఞానయోగపరముగను జేయుచున్నారు. రామానుజాచార్యులు జ్ఞానయోగపర మైన కర్మయోగార్థమును ప్రతిపాదించుచున్నారు. మధ్వాచార్యులు భగవదారాధనపరమైన కర్మజ్ఞాన సముచ్చయయోగమును ప్రతిపాదించుచున్నారు. తిలకుగారు జ్ఞానసహితమైన కర్మయోగము ననువదించుచున్నారు. గాంధిగారీశ్వరసేవాపరమైన ఆత్మార్పణమును ప్రతిపాదించుచున్నారు. గీతయందతి ప్రతి అధ్యాయాంతమునందును యోగశాస్త్ర మని వ్రాయబడినది. ముఖ్యముగాను ఆత్మసంయమయోగమునందీ యోగార్థము ఆత్మయోగముగను గ్రహింపవలయును. గీతా

పాఠకులు యోగార్థమును యథార్థముగను గ్రహించుటకు గీతయందు ప్రతిపాదిత మైన పూర్ణయోగార్థమును గ్రహింపవలయును. ఆత్మసంయమనమే పూర్ణయోగము. ఆత్మసంయమయోగాధ్యాయమునందు యోగ మిటులు నిర్వచింపబడినది.

శ్లో. యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః,
యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాపి విచాల్యతే. ౨౨

శ్లో. తం విద్యా ద్దుఃఖసంయోగవియోగం యోగసంజ్ఞితమ్,
స నిశ్చయేన యోక్తవ్యో యోగోఽనిర్విణ్ణచేతసా. ౨౩

శ్లో. యత్రోపరమతే చిత్తం నిరుద్ధం యోగసేవయా,
యత్ర చైవాఽత్మనాత్మానం పశ్య న్నాత్మని తుష్యతి. ౨౦

శ్లో. సుఖ మాత్యంతికం యత్త ద్బుద్ధిగ్రాహ్య మతీంద్రియమ్,
వేత్తి యత్ర న చైవాయం స్థిత శ్చలతి తత్త్వతః. ౨౧

అతీంద్రియమును, నిశ్చలమును, నిత్యమును, పరమార్థమును, దుఃఖాతీతమును, దుఃఖనాశనకరమును, ఆత్యంతిక సుఖప్రదమును, ఆత్మచేతను ఆత్మయం దాత్మధర్మ నము గల స్థితి యోగము. ఆ యోగస్థితి నిశ్చయముచేతను, అనిర్విణ్ణచిత్తముచేతను, కర్తవ్యము. శ్లోకము 3౫ నందు చెప్పినరీతిని అభ్యాసవైరాగ్యములచేతను పొంద దగినది. బాహ్యవిషయానాసక్తమైన చిత్తసంస్కారయుక్తమైన ఆత్మస్థితి యోగము.

క్షేత్రమును క్షేత్రజ్ఞుని పరమాత్మను యోజించుట యోగము. అనంతమైన కర్మోపాసనయు, అనంతమైన జ్ఞానోపాసనయును ఆత్మయోగమునందు సమత్వమును పొందుచున్నవి. కర్మయోగమునకును, జ్ఞానయోగమునకును పరమార్థమైన బ్రహ్మవిద్యానుభవము, గీతాయోగ ప్రతిపాదితమైన శాస్త్రార్థమునకు కీలకము.

యోగినా మపి సర్వేషాం మద్గతే నాంతరాత్మనా,
శ్రద్ధావాన్ భజతే యో మాం స మే యుక్తతమో మతః. ౪౭

టీ. సర్వేషాం = సమస్తమైన, యోగినాం + అపి = యోగులలోనుగూడ, యఃన్ = ఎవ్వడు, మద్గతేన = నన్నును పొందిన, అంతరాత్మనా = అంతఃకరణముతో, శ్రద్ధావాన్ = శ్రద్ధావంతుడై, మాం = నన్ను, భజతే = సేవించుచున్నాడో, సః = ఆతడు, మే = నాచేత, యుక్తతమః = యోగిశ్రేష్ఠుడని, మతః = తలంపబడు చున్నాడు.

తా. యోగులందును నాయం దంతఃకరణము గలవాడై నన్ను శ్రద్ధతో సేవిం చెడివాడు శ్రేష్ఠు డని నామతము.

వి. యోగినా మపి సర్వేషాం — నానాదేవతల నుపాసించెడి యోగులందరి లోను (శం); తపస్వి జ్ఞాని మొదలగు యోగులందరి కంటెను భక్తియోగి యధికు డని భావము (రా); కర్మయోగు లందఱలోను భక్తిసముచ్చయము గలకర్మయోగి యధి కుడు (తిలకు).

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే జ్ఞానయోగో నామ
షష్ఠోఽధ్యాయః.

ఇటులు ఉపనిషత్తులును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీ కృష్ణార్జున సంవాదమును నగు భగవద్గీతలయందు ఆత్మసంయమయోగ మనెడి ఆఱవ యధ్యాయము.

మొదటి ఆఱధ్యాయములయందును బ్రహ్మవిద్యాప్రాప్తికి త్వం పదార్థజ్ఞానమును, ఆ జ్ఞానమునకు కర్మయోగసాధనమును శ్రీకృష్ణు డుపదేశించెను. కర్మజ్ఞానములకు గల యవ్యవహిత సంబంధమును ఆఱధ్యాయములును విస్పష్టముచేసినవి. రెండవ షట్కమునందును పరమాత్మను భక్తి జ్ఞానమార్గములద్వారా ఉపాసన చేయగలవిధము తెలుపడినది. ప్రకృతి స్వరూపముల దృష్టాంతముల మూలమున నాత్మానాత్మల భేదమును ఆత్మయోగము నుపాసన చేయగలవిధము నీయధ్యాయములందు వివరింపబడుచున్నది. ఈయాఱధ్యాయములును పరతత్త్వషట్కమనియును భక్తిషట్కమనియును పిలువబడు చున్నవి. తత్పదార్థమునకును, త్వంపదార్థమునకును గల యవ్యవహితత్వము ద్వితీయషట్కమునందు వ్యక్తముచేయబడినది. క్షేత్రజ్ఞ పరమేశ్వరుల యభేదమును విజ్ఞానయోగము, విశ్వరూపసందర్శన యోగము మొదలగు యోగముల సాధనమునను ఈయధ్యాయము లందు తెలుపబడినది. త్వంపదార్థము తత్పదార్థజ్ఞానమును బడయు టకు ద్వితీయషట్కము విజ్ఞానయోగాధ్యాయముతో నారంభ మగు చున్నది. యోగసంసిద్ధమైన ఆత్మజ్ఞానము విజ్ఞానము.

శ్రీమద్భగవద్గీత

విజ్ఞానయోగ వివరణము

మొదటి ఆఱధ్యాయములయందును, కర్మయోగ స్వభావ, స్వరూపములు వివరింపబడినవి. కర్మయోగమునకు పరమార్థము బ్రహ్మజ్ఞానపర మైన ఆత్మజ్ఞానము. కర్మలు విషయారాధనపరాయణములు గాకను, యజ్ఞార్థము లైనపుడు, ఆత్మజ్ఞానమునకు సాధనములు. కర్మేంద్రియ, జ్ఞానేంద్రియ బుద్ధ్యతీత మైన జ్ఞానము విజ్ఞానము. ఆ విజ్ఞానము ప్రకృతిదృష్టాంతరూపమునను విజ్ఞానయోగము విశదము చేయుచున్నది. ఓంకారముతో నారంభమైన సృష్టిపరిణామమునందు సర్వమును బ్రహ్మము, బ్రహ్మాంతర్గతము. బ్రహ్మవిద్యాసాధ్య మైన పర్యాత్మతత్వప్రత్యభిజ్ఞానము విజ్ఞానయోగము

శ్రీమద్భగవద్గీత

ఏడవ అధ్యాయము — విజ్ఞానయోగము

శ్లోకవివరము:—౧–౭ పరాపర ప్రకృతులస్వరూపస్వభావములు; ౮–౧౧ భగవంతుడు సకలభూతములకును సత్త్వము; ౧౨–౧౪ త్రిగుణాత్మక మైన ప్రపంచము సమ్మోహకారణము; ౧౬–౧౯ బ్రహ్మజ్ఞాన పర మైన ఆత్మజ్ఞానము విజ్ఞానము; ౨౦–౨౩ ఇచ్ఛాద్వేషమూలమైన ద్వంద్వసమ్మోహము, అన్యదేవతారాధనమునకు మూలము; ౨౪–౩౦ ముముక్షువు లైన ఆత్మయోగులు అధ్యాత్మాధియజ్ఞాధిభూతజ్ఞానవంతు లైన బ్రహ్మజ్ఞులు.

శ్రీ భగవా నువాచ: శ్రీకృష్ణుడు చెప్పెను:—

మ య్యాసక్తమనాః పార్థ యోగం యుంజ న్మదాశ్రయః,
అసంశయం సమగ్రం మాం యథాజ్ఞాస్యసి త చ్ఛృణు. ౧

టీ. పార్థ = ఓ యర్జునుడా!, మయి=నాయందు, ఆసక్తమనాః = ఆసక్తి గలమనస్సు గలవాడవును, యోగం = యోగమును, యుంజన్ = ఆచరించుచున్న వాడవును, మదాశ్రయః సన్ = నన్నాశ్రయించినవాడవు నగుచు, అసంశయం = నిస్సంశయముగాను, సమగ్రం=పూర్తిగాను, మాం = నన్ను, యథా=ఎటులు, జ్ఞాస్యసి= తెలుసుకొనగలవో, తత్ = దానిని, శృణు = వినుము.

తా. ఓపార్థ! నాయం దాసక్తమైన ప్రవృత్తిగలవాడవును, యోగము నభ్యసించుచు నన్నాశ్రయించువాడవు నగుచు నిస్సంశయముగను పూర్తిగను నన్నెటులు తెలిసికొనగలవో దానిని వినుము.

జ్ఞానం తేఽహం సవిజ్ఞాన మిదం వక్ష్యా మ్యశేషతః,
యత్ జ్ఞాత్వా నేహ భూయోఽన్యత్ జ్ఞాతవ్య మవశిష్యతే. ౨

టీ. యత్ = దేనిని, జ్ఞాత్వా = తెలిసికొనినపిమ్మటను, ఇహ = ఈవిషయమునందు, జ్ఞాతవ్యం = తెలియదగినది, భూయః = తిరిగియు, అన్యత్ = వేఱొకటి, న + అవశిష్యతే = మిగిలియుండదో, సవిజ్ఞానం=విజ్ఞానముతో గూడిన, ఇదం = ఈ, జ్ఞానం=

జ్ఞానమును, అశేషతః = నిశ్శేషముగాను, అహం = నేను, తే = నీకొఱకు, వక్ష్యామి = చెప్పుచున్నాను.

తా. దేనిని తెలిసికొనిన పిమ్మటను ఈవిషయమై తెలిసికొనవలసిన దేదియు నుండదో ఆత్మానుభవముతో గూడిన యాజ్ఞానమును నీకొఱకు నేను చెప్పుచున్నాను.

వి. సవిజ్ఞానం—స్వానుభవయుక్తమైన జ్ఞానము. (శం); విభక్తాకార విషయమైన జ్ఞానము (రా); విశేషజ్ఞానము (మధ్వ); ఇదం జ్ఞానం = ఈనావిషయమైన జ్ఞానము (శం, రా, మధ్వ); వ్యష్టివిషయజ్ఞానము (తిలకు).

మనుష్యాణాం సహస్రేషు కశ్చి ద్యతతి సిద్ధయే,
యతతా మపి సిద్ధానాం కశ్చి న్మాం వేత్తి తత్త్వతః. 3

టీ. మనుష్యాణాం=మనుష్యులలో, సహస్రేషు=వేయిమందియందును, కశ్చిత్ = ఒకానొకడు, సిద్ధయే = యోగసిద్ధికొఱకు, యతతి = ప్రయత్నించుచున్నాడు. యతతాం + అపి = యత్నించెడివారిలోను, సహస్రేషు = వేలమందియందు, కశ్చిత్ = ఒకానొకడు, మాం = నన్ను, తత్త్వతః = యథార్థముగను, వేత్తి = తెలిసికొనుచున్నాడు.

తా. వేలమంది మనుష్యులలో నెవడో యొకడు మాత్రమే సిద్ధికొఱకు యత్నించును. యత్నించెడి వేలసిద్ధులందును నెవడో యొకడుమాత్రము నన్ను యథార్థముగను తెలిసికొనుచున్నాడు.

భూమి రాపోఽనలో వాయుఃి ఖం మనో బుద్ధి రేవచ,
అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతి రష్టధా. ర

టీ. భూమిః = పృథివి, ఆపః = జలము, అనలః = అగ్ని, వాయుః = గాలి, ఖం = ఆకాశము, మనః = మనస్సు, బుద్ధిరేవచ = బుద్ధియును, అహంకారః = అహంకారమును, ఇతి = ఇటులు, మే = నాయొక్క, ఇయం = ఈ, ప్రకృతిః = ప్రకృతి, అష్టధా = ఎనిమిదివిధములుగను, భిన్నా = భేదమును గలిగియున్నది.

తా. భూమి, నీరు, నిప్పు, గాలి, ఆకాశము, మనస్సు, బుద్ధి, అహంకారము అని నా ప్రకృతి ఎనిమిది విధములుగ నున్నది.

ప్రకృతి = ఈశ్వరమాయ — శక్తి (శం).

అపరేయ మిత స్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్,
జీవభూతాం మహాబాహో! యయేదం ధార్యతే జగత్. ౫

టీ. హేమహాబాహో = ఓ అర్జునా!, ఇయం = ఈ ప్రకృతి, అపరా = నికృష్టమైనది. ఇతః + తు = దీనికంటెను, అన్యాం = వేఱైనది, జీవభూతాం = ప్రాణధారణనిమిత్త మైనట్టిదియును, పరాం = ఉత్తమ మైనట్టిదియును, యయా = దేనిచేతను, ఇదం = ఈ, జగత్ = జగత్తు, ధార్యతే = ధరింపబడుచున్నదో, మే వాయొక్క, ప్రకృతిం = అట్టిపరా ప్రకృతిని, విద్ధి = తెలియుము.

తా. భూతస్వరూపమైన ఈ నాప్రకృతి నికృష్టమైనది. ఈ ప్రపంచము నంతటిని ధరించునది నాయుత్తమ మైన పరాప్రకృతి.

ఏతద్యోనీని భూతాని సర్వాణీ త్యుపధారయ,
అహం కృత్స్నస్య జగతఃి ప్రభవఃి ప్రలయ స్తథా. ౬

టీ. సర్వాణి = సమస్తములయిన, భూతాని = భూతములును, ఏతద్యోగిని + ఇతి = ఈయపరాపరా ప్రకృతి సంజాతము లని, ఉపధారయ = తెలిసికొనుము. తథా = అట్లే, కృత్స్నస్య = సమస్తమైన, జగతః = జగత్తుయొక్క, ప్రభవః = పుట్టుకకు కారకుడను, ప్రళయః=నాశనకరుడను, అహం + (ఏవ) = నేనే.

తా. ఈ ద్వివిధములైన పరాఽపరా ప్రకృతులు సకలభూతములకును మూల ములు. సమస్తమైన జగత్తుయొక్క సృష్టికిని సంహారమునకును కారణభూతుడను నేనే.

మత్తఃి పరతరం నాన్య త్కించి దస్తి ధనంజయ!,
మయి సర్వ మిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ. ౭

టీ. హేధనంజయ = ఓయర్జునుడా!, మత్తః = నాకంటె, పరతరం = శ్రేష్ఠ మగు, అన్యత్ = వేఱొకటి, కించిత్ = ఏదియును, న + అస్తి = లేదు. సూత్రే = సూత్రమునందు, మణిగణాః + ఇవ = రత్నసమూహములవలెను, మయి = నాయందు, ఇదం = ఈ, సర్వం=సమస్త జగత్తున్ను, ప్రోతం = గ్రుచ్చబడినది.

తా. ఓయర్జునా! నాకంటె ప్రధానమును నితరమును నేదియును ప్రకృతి యందు లేదు. మణిహారమునందు మణులు సూత్రమునందువలెను, ప్రపంచమునందలి సమస్తభూతములును నాయందు గూర్పబడియున్నవి.

వి. ఆత్మకంటె నన్యమైన దేదియును లేదు. ఆత్మసూత్రమునందు దేహేంద్రియాదిభూతములు సూత్రమునందు మణిగణమువలె నున్నవి.

రసోఽహ మప్సు కౌంతేయ! ప్రభాస్మి శశిసూర్యయోః,
ప్రణవ స్సర్వవేదేషు శబ్దః ఖే పౌరుషం నృషు. ౮

టీ. హే కౌంతేయ = ఓ అర్జునా!, అప్సు = నీళ్లయందు, రసః = ద్రవ పదార్థమును (సారము, రుచి), శశిసూర్యయోః = చంద్రసూర్యులయందు, ప్రభా = కాంతియును, సర్వవేదేషు = సమస్తవేదములయందును, ప్రణవః = ఓంకారమున, ఖే = ఆకాశమునందు, శబ్దః = శబ్దమును, నృషు = మనుష్యులయందు, పౌరుషం = పురుషలక్షణమును, అహం = నేను, అస్మి = అయియున్నాను.

తా. ఓ యర్జునా! నీటియందు (రుచి) సారమును, సూర్యచంద్రులయందు కాంతియును, వేదములయం దోంకారమును, ఆకాశమునందు శబ్దమును, మనుష్యుల యందు పురుషకారమును నేనే అయి యున్నాను.

వి. చరాచరముల కాధారభూతమైన ఆత్మ సర్వత్ర కలదు.

పుణ్యో గంధః పృథివ్యాం చ తేజశ్చాస్మి విభావసౌ,
జీవనం సర్వభూతేషు తపశ్చాస్మి తపస్విషు. ౯

టీ. పృథివ్యాం = భూమియందు, పుణ్యః = సువాసనగల, గంధః + చ = వాసనయు, విభావసౌ = అగ్నియందు, తేజః = తేజస్సును, అస్మి = నేనే అయి యున్నాను. సర్వభూతేషు = సమస్తభూతములయందును, జీవనం = ప్రాణమును, తపస్విషు = తపస్సుగలవారియందు, తపః + చ=తపస్సును, అస్మి = నేనే అయి యున్నాను.

తా. భూమియందలి సువాసనయును, అగ్నియందలి తేజస్సును, సకలభూత ములయందలి ప్రాణమును, తపశ్శాలులయందలి తపస్సును నేనే అయియున్నాను.

వి. పుణ్యము—పృథివియందలిసువాసన ఈశ్వరాంశ మని చెప్పుట చేతను సిశ్వరునకు గుణారోపణమును గ్రహింపజనదు. మానవులకు ప్రియమైన శుద్ధస్వరూపముద్వారా ఈశ్వరాంశ బోధింపబడుచున్నది.

బీజం మాం సర్వభూతానాం విద్ధి పార్థ! సనాతనమ్,
బుద్ధి ర్బుద్ధిమతా మస్మి తేజ స్తేజస్వినా మహమ్. ౧౦

టీ. హే పార్థ = ఓ అర్జునా!, సనాతనం = నిత్యుడ నగు, మాం = నన్ను, సర్వభూతానాం = సకలభూతములకును, బీజం = మూలకారణముగను, విద్ధి = తెలిసి కొనుము. అహం = నేను, బుద్ధిమతాం = బుద్ధిమంతులయొక్క, బుద్ధిః = నిశ్చయాత్మకమగు బుద్ధి, తేజస్వినాం = ధీరులయొక్క, తేజః = తేజస్సు, అస్మి = అయి యున్నాను.

తా. ఓ యర్జునా! సమస్తభూతములకును నిత్యమైన జనకారణము నేనేయని గ్రహింపుము. ధీమంతులయొక్క వివేకమును, తేజస్వులయొక్క తేజస్సును నేనే అయియున్నాను.

వి. తేజః = ప్రాగల్భ్యము, నేర్పు (శం).

బలం బలవతా మస్మి కామ రాగ వివర్జితమ్,
ధర్మావిరుద్ధో భూతేషు కామోఽస్మి భరతర్షభ! ౧౧

టీ. హే భరతర్షభ = ఓ అర్జునా!, బలవతాం = బలవంతులయొక్క, కామరాగవివర్జితం = ఆశను ప్రీతిని విడిచిన, బలం = బలమును, అస్మి = నేనే అయియున్నాను. భూతేషు = ప్రాణులయందు, ధర్మ + అవిరుద్ధః = ధర్మమునకు వ్యతిరేకము కానట్టి, కామః + చ = కామమును (ఇచ్ఛయును), అస్మి = నేనే అయియున్నాను.

తా. ఓ యర్జునా! బలవంతులయొక్క ఆశయును ప్రీతియును లేని బలమును, ప్రాణులయందు ధర్మవిరుద్ధముగాని కామమును నేనే అయియున్నాను.

వి. బలం:-దేహధారణ కవసర మయిన బలము. ధర్మావిరుద్ధః-ధర్మవిరుద్ధమగుకాని జీవయాత్రావసరమైన కామము.

బలవంతులయం దాత్మబలమును, ధర్మవంతులయం దాత్మధర్మమును నాత్మయై యున్నది.

యే చైవ సాత్త్వికా భావా రాజసా స్తామసా శ్చ యే,
మత్త ఏవేతి తా న్విద్ధి న త్వహం తేషు తే మయి. ౧౨

టీ. సాత్త్వికాః = సత్త్వగుణసంబంధములైన, భావాః = భావములు, యే + చ = ఏవియొ, రాజసాః + చ = రజోగుణసంబంధములైనవి, యే = ఏవియొ, తామసాశ్చ = తమోగుణసంబంధములైనవి, యే = ఏవియొ, తాన్ = వానిని, మత్తః + ఏవ + ఇతి = నావలనివే యని, విద్ధి = తెలిసికొనుము. తేషు = ఆ భావములయందు, అహం = నేను, న = లేను, తే = అవి, మయి = నాయందు (ఉన్నవి).

తా. సత్త్వగుణమువలనను, రజోగుణమువలనను, తమోగుణమువలనను గలుగు నేయేభావములు గలవో అవి నావలననే కలుగుచున్నవి. కాని అవి నా యందున్నవి. నేను వానియందు లేను.

వి. న త్వహం తేషు తే మయి=అవి నాయందును లేవు, నేను వాని యందును లేను.

త్రిగుణసంజాతములైన భావార్థము లన్నియును ఆత్తాధీనములు. ఆత్త గుణాధీనము కాదు. ఆత్త గుణసంజాతమైన భావములందును లేదు. గుణము లాత్తయందును లేవు.

త్రిభి ర్గుణమయై ర్భావై రేభి స్సర్వ మిదం జగత్,
మోహితం నాభిజానాతి మా మేభ్యః పర మవ్యయమ్. ౧౩

టీ. త్రిభిః = మూడువిధములైన, గుణమయైః = గుణవికారములైన, ఏభిః = ఈ, భావైః = భావములచేతను, సర్వం = సమస్తమైన, ఇదం = ఈ, జగత్ = ప్రపంచము, మోహితం = మోహింపజేయబడినదై, ఏభ్యః = ఈ త్రిగుణముల కంటెను, పరం = విలక్షణుడను, అవ్యయం = నాశరహితుడను అయిన, మాం = నన్ను, న + అభిజానాతి = తెలిసికొనలేకున్నది.

తా. ఈ త్రిగుణముల వికారమైన సమస్త ప్రపంచమును వీనిచేత సమ్మోహమును పొందుచున్నదై వీనికి పరుడను అవ్యయుడను అగు నన్ను కనుగొనజాలకున్నది.

వి. జగత్తు, పరమవ్యయము:— పరమేశ్వరస్వరూపమైన ఆత్త— నిత్య, శుద్ధ, బుద్ధ, ముక్తస్వభావము కలది. జగత్తు, అపక్షీయతే, నశ్యతే- ఇత్యాది షడ్వికారములు గలది. దేహము షడ్వికారములకు లోనగుచున్నది. దేహాభిమానమునందు మునిగి ప్రజలు ఆత్మస్వరూపమును గ్రహింప జాలకున్నారు.

దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా,
మామేవ యే ప్రపద్యంతే మాయామేతాం తరంతి తే. ౧౪

టీ. దైవీ = దైవసంబంధమును, గుణమయీ = త్రిగుణ స్వరూపము నను, ఏషా = ఈ, మమ = నాయొక్క, మాయా = ప్రకృతి, దురత్యయా = దాట శక్యముగానిది. యే = ఎవరు, మాం + ఏవ = నన్నే, ప్రపద్యంతే = శరణుపొందుచున్నారో, తే = వారు, ఏతాం = ఈ, మాయాం = మాయను, తరంతి = దాటుచున్నారు.

తా. దైవసంబంధమై త్రిగుణాత్మకమైన నామాయ విడిపించుకొన శక్యముగానిది. న న్నెవరు శరణుచొచ్చెదరో వా రీమాయనుండి తప్పించుకొనుచున్నారు.

త్రిగుణాత్మక మగు ఈ దైవమాయ నాత్మయోగులు తరింపజాలుదురు.

న మాం దుష్కృతినో మూఢాః ప్రపద్యంతే నరాధమాః,
మాయయాపహృతజ్ఞానా ఆసురం భావమాశ్రితాః. ౧౫

టీ. దుష్కృతినః = పాపాత్ములును, మూఢాః = బుద్ధిహీనులును, మాయయా = మాయచేతను, అపహృతజ్ఞానాః = పోయిన జ్ఞానము కలవారును, ఆసురం = ఆసుర సంబంధమైన, భావం = భావమును, ఆశ్రితాః = ఆశ్రయించినవారును అగు, నరాధమాః = నీచమానవులు, మాం = నన్ను, న + ప్రపద్యంతే = శరణు పొందరు.

తా. పాపాత్ములును, మూఢులును, అజ్ఞానులును, అసురభావము గలవారును నైన నరాధములు నన్ను శరణు పొందలేరు.

వి. ఆసురభావము:—ఈ విషయమును ౧౬-వ అధ్యాయము నందు జూడనగును.

చతుర్విధా భజంతే మాం జనాస్సుకృతినోఽర్జున!,
ఆర్తో జిజ్ఞాసురర్థార్థీ జ్ఞానీ చ భరతర్షభ! ౧౬

టీ. హే భరతర్షభ, అర్జున = ఓ అర్జునా!, ఆర్తః = దుఃఖాక్రాంతుడును, జిజ్ఞాసుః = తత్త్వజ్ఞానమును గోరువాడును, అర్థార్థీ = ధనమును గోరువాడును, జ్ఞానీచ = ఆత్మజ్ఞానియును (అగు), చతుర్విధాః = నాలుగువిధములైన, సుకృతినః = పుణ్యాత్ములగు, జనాః = జనులు, మాం = నన్ను, భజంతే = సేవించుచున్నారు.

తా. ఓ యర్జునా! నాలుగువిధములైన పుణ్యాత్ములు నన్ను భజించుచున్నారు. వారు ఆర్తుడు, జ్ఞానాపేక్ష గలవాడు, అర్థమును గోరువాడు, ఆత్మజ్ఞానము గలవాడును.

వి. భగవదారాధనమును సుకృతులు మాత్రమే చేయగలరు. స్వార్థపరమైన యారాధనము సుకృతము గాదు. ఆర్తహృదయుడును శాస్త్రము జ్ఞానమనుకొనుకును, అర్థము ధర్మము కొనుకును, జ్ఞానము మోక్షమనుకొనుకును పుణ్యాత్ములు భగవంతుని సేవించుచున్నారు. ఈ నాలుగు విధములైన సుకృతులును యోగము లగుటకు సాధకులు.

తేషాం జ్ఞానీ నిత్యయుక్త ఏకభక్తి ర్విశిష్యతే,
ప్రియో హి జ్ఞానినోఽత్యర్థ మహం స చ మమ ప్రియః. ౧౭

టీ. తేషాం = వారిలోను, నిత్యయుక్తః = నిత్యయోగియును, ఏకభక్తిః = ఏకాంతభక్తి గలిగినవాడును, జ్ఞానీ = బ్రహ్మజ్ఞానియు (ఆత్మజ్ఞాని), విశిష్యతే = శ్రేష్ఠుడుగ నున్నాడు. జ్ఞానినః = ఆత్మజ్ఞానకు, అత్యర్థం = మిక్కిలి, అహం = నేను, ప్రియః = ప్రియుడను, సః+చ = వాడును, మమ = నాకు, ప్రియః + హి = ప్రియు డైనవాడుగదా!

తా. ఈ నాలుగు విధములైన భక్తులలోను యోగియును, ఏకాంత భక్తిగల జ్ఞానియును శ్రేష్ఠము. జ్ఞానికి నే నత్యంతము ప్రియుడను, జ్ఞానియును నాకు ప్రియు డైనవాడు.

వి. నిత్యయోగియును ఏకాంతభక్తుడును నైన ఆత్మయోగి శ్రేష్ఠుడు.

ఉదారా స్సర్వ ఏవైతే జ్ఞానీ త్వాత్మైవ మే మతమ్,
ఆస్థిత స్స హి యుక్తాత్మా మా మేవానుత్తమాం గతిమ్. ౧౮

టీ. ఏతే = ఈ, సర్వే = అందఱును, ఉదారాః+ఏవ = గొప్పవారే. జ్ఞానీ + తు= జ్ఞాని యన్ననో, ఆత్మా +ఏవ = నేనే యని, మే = నాయొక్క, మతం = అభిప్రాయము. సః = వాడు, యుక్తాత్మా = ఆత్మయోగపరుడై, మాం +ఏవ = నన్నే, అనుత్తమాం = అత్యుత్తమమైన, గతిం = గమ్యస్థానముగను, ఆస్థితః +హి = పొందినవాడై యున్నాడుగదా.

తా. ఈభక్తులందును శ్రేష్ఠులే కాని జ్ఞానిమాత్రము ఆత్మ (నేనే) యని నా నిశ్చయము. అత డాత్మయోగపరుడై నన్నే ఉత్తమ ప్రాప్యమునుగా నమ్మి యున్నవాడుగదా!

బహూనాం జన్మనా మంతే జ్ఞానవా న్మాం ప్రపద్యతే,
వాసుదేవ స్సర్వ మితి స మహాత్మా సుదుర్లభః. ౧౯

టీ. బహూనాం = అనేకములైన, జన్మనాం = జన్మములయొక్క, అంతే = అంతమునందు, జ్ఞానవాన్ = జ్ఞానవంతుడు (అయి), సర్వం = అంతయును, వాసుదేవః + ఇతి = వాసుదేవుడే అని, మాం = నన్ను, ప్రపద్యతే = భజించుచున్నాడు. సః = అట్టి, మహాత్మా = మహాత్ముడు, సుదుర్లభః = మిక్కిలి అరుదు.

కా. అనేకములైన జన్మపరంపరలయందు జ్ఞానమును సంపాదించిన ఆత్మజ్ఞాని సర్వమును వాసుదేవు డని గ్రహించి నన్ను సేవించుచున్నాడు. అట్టి మహాత్ముడు మిక్కిలి అరుదుగ నుండును.

కామై స్తైస్తై ర్హృతజ్ఞానాః ప్రపద్యంతేఽన్యదేవతాః,
తంతం నియమ మాస్థాయ ప్రకృత్యా నియతా స్స్వయా. ౨౦

టీ. స్వయా = తమదయిన, ప్రకృత్యా = ప్రకృతిచేతను, నియతాః = నియమింపబడినవారు, తైః + తైః + కామైః = ఆయా విషయవాంఛలచేతను, హృతజ్ఞానాః = పోయిన వివేకము గలవారై, తం + తం + నియమం = ఆయా కోరికలకు తగిన నియమమును, ఆస్థాయ = ఆశ్రయించి, అన్యదేవతాః = ఇతర దేవతలను, ప్రపద్యంతే = సేవించుచున్నారు.

తా. మానవులు తమతమ స్వభావమునుబట్టి వాంఛను గోరుచు నజ్ఞానముచేత నావరింపబడినవారై కోరికలకు తగిన దేవతల నారాధించుచు నా దేవతలనే చేరుచున్నారు.

వి. ప్రకృతి—జన్మాంతరసంస్కారము (శం); పాపవాసన (రా); స్వభావము (మధ్వ).

యోయో యాంయాం తనుం భక్తః శ్రద్ధయార్చితు మిచ్ఛతి,
తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధా మ్యహమ్. ౨౧

టీ. యః + యః + = ఏయే, భక్తః = భక్తుడు, యాం + యాం + తనుం = ఏయే దేవతారూపమును, శ్రద్ధయా = శ్రద్ధతోను, అర్చితుం = ఆరాధించుటకు, ఇచ్ఛతి = కోరుచున్నాడో, తస్య + తస్య ఆ = వానివానికి, అహం = నేను, తాం = అచలాం = చలనము లేని, శ్రద్ధాం + ఏవ = శ్రద్ధాస్వరూపమునే, విదధామి = చేయుచున్నాను.

తా. ఏయేభక్తు డేయేకోరికను గలిగి ఏయే దేవతారూపమును శ్రద్ధతో వారాధింప గోరుచున్నాడో వానికి స్థిరమైన అట్టి శ్రద్ధనే నేను గలుగజేయు చున్నాను.

వి. తనుం — దేవతాతనువును (శం); నాకు శరీరమైన దేవతను (రా); బ్రహ్మాదిస్వరూప మగు దేహమును, (మధ్వ). సగుణస్వరూపమును.

స తయా శ్రద్ధయా యుక్త స్తస్యారాధన మీహతే,
లభతే చ తతః కామాన్ మయైవ విహితాన్ హి తాన్. 22

టీ. సః = వాడు, తయా = అట్టి, శ్రద్ధయా = శ్రద్ధతో, యుక్తః = కూడిన వాడై, తస్యాః = ఆదేవతయొక్క, ఆరాధనం = పూజను, ఈహతే = చేయుచున్నాడు. తతశ్చ = అనంతరము, మయా + ఏవ = నాచేతనే, విహితాన్ = నిర్ణయింపబడిన, హితాన్ = ప్రియమైన, కామాన్ = కోరికలను, లభతే = పొందుచున్నాడు.

తా. ఆయా దేవతాభక్తు డట్టిశ్రద్ధను బూనినవాడై ఆదేవత నారాధించు చున్నాడు. పిమ్మటను అట్టి యారాధనమునకు నాచేత నిర్ణీతములైనట్టియు హితములై నట్టియు కామములను బడయుచున్నాడు.

అంతవ త్తు ఫలం తేషాం త ద్భవ త్యల్పమేధసామ్,
దేవాన్ దేవయజో యాంతి మద్భక్తా యాంతి మామపి. 23

టీ. దేవయజాః = దేవతలను బూజించువారు, దేవాన్ = అట్టి దేవతలను, యాంతి = పొందుచున్నారు. అల్పమేధసాం = స్వల్ప బుద్ధిగల, తేషాం = వారి యొక్క, తత్ ఫలం = లభించెడి ఆఫలము, అంతవత్తు = అంతముగలది, భవతి = అగుచున్నది. మద్భక్తాః + అపి = నాభక్తు లన్నిలో, మాం = నన్ను, యాంతి = పొందుచున్నారు.

తా. అవివేకులు వారు పూజించెడి దేవతలనే పొందుచున్నారు. ఆదేవత లిచ్చెడిఫలము నాశమును బొందుచున్నది. నాభక్తులు నన్నే చేరుదురు.

బ్రహ్మవిద్యాఫల మైన మోక్షమును బొందుదురు.

అవ్యక్తం వ్యక్తి మాపన్నం మన్యంతే మా మబుద్ధయః,
పరం భావ మజానంతో మమావ్యయ మనుత్తమమ్. ౨౪

టీ. అవ్యయం = నాశరహితమైనట్టియును, అనుత్తమం = సర్వోత్తమ మైన దియును, పరం = పర మైనదియునగు, మమ = నాయొక్క, భావం = స్వభావ మును, అజానంతః = ఎఱుంగని, అబుద్ధయః = అవివేకులు, అవ్యక్తం = నామరూప ములులేని, మాం = నన్ను, వ్యక్తిం = నామరూపములు గలవానిగను, ఆపన్నం = ఆపదను బొందినవానినిగను, మన్యంతే = తలంచుచున్నారు.

తా. అవివేకులు నాశరహితమైనదియును పరమోత్తమమైనదియునగు నాపర స్వభావమును తెలిసికొనలేక వ్యక్తిరూపమును పొందినవానినిగ తలంచెదరు.

అవివేకులు నిత్యమైన ఆత్మస్వరూపమును మఱచి, అనిత్యమైన దేహమే నే నని నమ్ముచున్నారు.

నాహం ప్రకాశ స్సర్వస్య యోగమాయాసమావృతః,
మూఢోఽయం నాభిజానాతి లోకో మా మజ మవ్యయమ్. ౨౫

టీ. అహం = నేను, యోగమాయాసమావృతః = త్రిగుణాత్మక మగు మాయ చేత నావరింపబడినవాడనై, సర్వస్య = అందఱికిను, ప్రకాశః + న = కనబడు వాడను కాను. మూఢః = వివేకములేని, అయం = ఈ, లోకః = లోకము, మాం = నన్ను, అజం = పుట్టుక లేనివానినిగను, అవ్యయం = నాశరహితుడనుగను, న + అభిజానాతి = ఎఱుగదు.

తా. యోగమాయచేత నావరింపబడిన నేనందఱికిను గనుపట్టువాడను గాను అజ్ఞానావృతమైన లోకము నన్ను జననమరణములు లేనివానినిగను తెలిసికొన జాలకున్నది.

వేదాహం సమతీతాని వర్తమానాని చార్జున!,
భవిష్యాణి చ భూతాని మాం తు వేద న కశ్చన. ౨౬

టీ. హే అర్జున = ఓయర్జునా!, అహం = నేను, సమతీతాని = గతించినట్టివి యయిను, వర్తమానాని = జరుగుచున్నట్టివియయిను, భవిష్యాణిచ = రానున్నట్టివియయినను, భూతాని = భూతములను, వేద = ఎఱుగుదును. మాం + తు = నక్కో న్న, కశ్చన = ఒక్కడును, న + వేద = ఎఱుగడు.

తా. ఓ అర్జునా! నేను భూత వర్తమాన భవిష్యద్విషయముల నెల్ల నెఱుంగుదును. నన్నుమాత్ర మెవరును నెఱుగరు.

ఇచ్ఛాద్వేషసముత్థేన ద్వంద్వమోహేన భారత!,
సర్వభూతాని సంమోహం సర్గే యాంతి పరంతప! ౨౭

టీ. హేభారత, పరంతప = ఓ యర్జునా!, సర్గే = పుట్టుకయందు, ఇచ్ఛా ద్వేషసముత్థేన = ఇష్టానిష్టములవలన బుట్టిన, ద్వంద్వమోహేన = సుఖదుఃఖస్వరూప మైన ద్వంద్వరూప సమ్మోహముచేతను, సర్వభూతాని = సమస్తభూతములును, సమ్మోహం = సమ్మోహమును, యాంతి = పొందుచున్నవి.

తా. ఓ యర్జునా! పుట్టుకతోడనే ఇష్టానిష్టములు సుఖదుఃఖస్వరూప మైన ద్వంద్వమును గలుగజేయుచున్నవి. ఈ ద్వంద్వస్వభావము సకలభూతములకును సమ్మోహమును గలుగజేయుచున్నది.

యేషాం త్వంతగతం పాపం జనానాం పుణ్యకర్మణామ్,
తే ద్వంద్వమోహనిర్ముక్తా భజంతే మాం దృఢవ్రతాః. ౨౮

టీ. పుణ్యకర్మణాం = సత్కర్మలను జేయు, యేషాం = ఏ, జనానాం = జనులయొక్క, పాపం + తు = పాపము, అంతగతం = పరిహరింపబడినదో, తే = వారు, ద్వంద్వమోహ నిర్ముక్తాః = ద్వంద్వమోహముచేత విడువబడినవారై, దృఢ వ్రతాః = నిశ్చలవ్రతము గలవారై, మాం = నన్ను, భజంతే = సేవించుచున్నారు.

తా. ఏ పుణ్యాత్ములు పాపరహితు లగుచున్నారో వారు ద్వంద్వమోహము లేనివారై, నిశ్చలభక్తులై నన్ను సేవించుచున్నారు.

జరామరణమోక్షాయ మామాశ్రిత్య యతంతి యే,
తే బ్రహ్మ తద్విదుః కృత్స్నమధ్యాత్మం కర్మ చాఖిలమ్. ౨౯

టీ. యే = ఎవరు, మాం = నన్ను, ఆశ్రిత్య = ఆశ్రయించి, జరామరణ మోక్షాయ = ముదిమిచావులను పోగొట్టుకొనుటకు, యతంతి = యత్నించుచున్నారో,

తే = వారు, తత్ + బ్రహ్మ = అపరబ్రహ్మమును, కృత్స్నం = సమస్తమైన, అధ్యాత్మం = ప్రత్యగాత్మను, అఖిలం = సమస్తమైన, కర్మ + చ = కర్మమును విదుః = ఎఱుగుదురు.

తా. ఎవరు నన్నాశ్రయించి జరామరణములను పోగొట్టుకొనుటకు ప్రయత్నించు చున్నారో వారు బ్రహ్మస్వరూపమును సకలాత్మస్వరూపమును సకలకర్మ స్వభావమును నెఱుగుదురు.

సాధిభూతాధిదైవం మాం సాధియజ్ఞం చ యే విదుః,
ప్రయాణకాలేఽపి చ మాం తే విదుర్యుక్తచేతసః. 30

టీ. యే = ఎవ్వరు, మాం = నన్ను, సాధిభూతాధిదైవం = అధిభూత అధిదైవతములతో గూడినవానినిగను, సాధియజ్ఞం చ = అధియజ్ఞముతో గూడినవానినిగను, విదుః = తెలిసికొనుచున్నారో, తే = వారు, ప్రయాణకాలే + అపి + చ = మరణకాలమువందును, యుక్తచేతసః = యోగారూఢులై, మాం = నన్ను, విదుః = ఎఱుగుదురు.

తా. అధిభూతమును, అధిదైవమును, అధియజ్ఞమును నేనే యని యెవ రెఱుగుదురో వారు మరణకాలమునందును మనోనియమము గలవారై నన్నెఱుగుదురు.

వి. యుక్తచేతసః:— భగవద్గీత బ్రహ్మవిద్యాప్రాప్తికి సాధనమైన యోగశాస్త్రమును నుపదేశించుచున్నది. యోగికి వినాశ మెప్పుడును లేదు. నియతుడైనయోగి జీవయాత్ర నంతయును అధిభూతాధిదైవాధియజ్ఞ రూపమునను బ్రహ్మార్పణమును (ఆత్మార్పణమునఁ) జేయుచున్నాడు. మరణ కాలమునందును నీ జ్ఞానము గలయోగులు ముక్తులగుచున్నారు. ఆరంభమునందు యోగికాక అంతమునందు యోగియైనను యోగభ్రష్టుడైనను కాలక్రమమునను పరిపక్వమును బొంది ముక్తుడగుచున్నాడు.

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జునసంవాదే విజ్ఞానయోగో నామ
సప్తమోఽధ్యాయః.

ఇటులు ఉపనిషత్తులును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదమును వగు భగవద్గీతలయందు విజ్ఞానయోగ మనెడి ఏడవ యధ్యాయము.

శ్లో. చతుర్విధా భజంతే మాం జనా సుకృతినోఽర్జున!
ఆర్తో జిజ్ఞాసు రర్థార్థీ జ్ఞానీ చ భరతర్షభ!

అహంపదార్థజిజ్ఞాస జిజ్ఞాసకు బీజము. అష్టప్రకృతులు నేను, నాది యను సమ్మోహమును ప్రవృత్తియందు నిరంతరము కలుగజేయు చున్నవి. అష్టప్రకృతుల కతీతమైన పరాప్రకృతి, జిజ్ఞాసకు కీలకము. సర్వాధారమైన పరాప్రకృతి జగత్తునకు ఆధారము. పరాప్రకృతి జలములందు రసము, చంద్రసూర్యులయందు కాంతి, వేదములందు ప్రణవము, పురుషులందు పౌరుషము మొదలగు రూపములను ప్రత్యక్ష మొనర్చుచున్నది. అహంపదార్థము పరాపర ప్రకృతులను తెలుసుకొనుటకు మూలాధారము. సుకృతులైన ఆర్తులు, జిజ్ఞాసులు, అర్థార్థులు, జ్ఞానులు ఆత్మజ్ఞానపరాయణులు. ఆత్మజ్ఞానసాధకుల యందు జ్ఞాని ఉత్తమసాధకుడు. బ్రహ్మత్మలైన ఆత్మజ్ఞులు విజ్ఞానులు. జలపదార్థజిజ్ఞాస, ప్రకృతివిలసిత మైన జలమును, జలశీలమైన రసమును, జలరసాధారమైన పరాశక్తిని స్మరింపజేయుచున్నది. 'నేను పదార్థ'పర మైన ఆత్మానాత్మవివేకము విజ్ఞానము. ఈయధ్యాయమునం దీ విజ్ఞానము విశదీకృతము.

శ్రీమద్భగవద్గీత

అక్షరపరబ్రహ్మయోగ వివరణము

ఏడవ యధ్యాయమునందు యోగమునకు సాధనభూత మైన ఆత్మతత్త్వసాధన ముపదేశింపబడినది. ఆత్మయోగము బ్రహ్మవిద్యా మూలమునసే సాధ్య మగుచున్నది. విజ్ఞానయోగమునందు బ్రహ్మజ్ఞానము బ్రహ్మప్రాప్తికి సాధనముగ నుపయోగింపబడినది. ఏడవ యధ్యాయాంతమునందు దెలుపబడిన అధ్యాత్మము, అధిభూతము, అధిదైవము, అధియజ్ఞము, బ్రహ్మము, కర్మము మొదలగు బ్రహ్మ విద్యాసాధనము లీయధ్యాయమునందు తిరిగియు విశేషరూపమునను బోధింపబడుచున్నవి. అర్జునున కీ బ్రహ్మవిద్యాంగము లన్నియును నిశ్చ యాత్మకజ్ఞానమును గలుగజేయుటకును, సమ్మోహమును బోగొట్టు టకును వినియోగపడుచున్నవి. శ్రీ కృష్ణు డర్జునునకు నిశ్చయాత్మక మైన బ్రహ్మజ్ఞానమును అక్షరపరబ్రహ్మయోగరూపమున నీ యధ్యా యమునందు తెలుపుచున్నాడు.

హిందూమతసార మైన భగవద్గీతాసిద్ధాంతములకు పునర్జన్మము కీలకము. జననమరణమయమైన సంసారమున కాద్యంతములు కను పడవు. కర్మము జన్మమునకు మూలము. కర్మత్యాగము మోక్షము నకు సాధనము. నిరంతరమును కర్మనిమగ్నుడైన జీవునకు కర్మత్యాగ మెటులు సాధ్యమో గ్రహించుట దుష్కరము. సుప్రసిద్ధ వ్యాఖ్యాత లందరును ఏదోవిధముగ వారిసిద్ధాంతానుసారముగ నీ విషయమును సమన్వయము చేసిరి. ఏడవ అధ్యాయాంతమందు "ప్రయాణకాలే2

పిచ మాం తే విదు ర్యుక్తచేతసః" అని గీతాశాస్త్రము బోధించు చున్నది. ఆజన్మాంతము కర్మలంపటు డైనవాడు మరణకాలమందు ఆత్మయోగియై మోక్షమును పొందుట సాధ్యమా యనియెడి సందేహము పండితులనుసైతము బాధించుచుండును. కర్మబంధము నశించుటకు ఏదో కొంతకాలము కావలసియున్నది. ఎప్పుడు యోగి ఆత్మయోగి అగుచున్నాడో అప్పుడే కర్మబంధము నశించిపోవుచున్నది. ఈ అధ్యాయమునందు ఆత్మయోగలక్షణము తిరిగియు వివరింపబడినది.

శ్రీమద్భగవద్గీత

ఎనిమిదవ అధ్యాయము—అక్షరపరబ్రహ్మయోగము

శ్లోకవివరణము :—౧–౪ అధ్యాత్మాధిభౌతికాదిలక్షణము; ౫–౯ ఆత్మయోగము అభ్యాసయోగసాధనమున పొందగల విధము; ౧౦–౧౩ యోగధారణసాధనము; ౧౪–౧౬ మోక్షమార్గము; ౧౭–౨౨ వ్యక్తావ్యక్త పురుష లక్షణములు; ౨౩–౨౮ శుక్ల కృష్ణమార్గములు.

అర్జున ఉవాచ: అర్జును డడుగుచున్నాడు :—

కిం తద్ బ్రహ్మ కిమధ్యాత్మం కిం కర్మ పురుషోత్తమ!
అధిభూతం చ కిం ప్రోక్త మధిదైవం కిముచ్యతే? ౧

అధియజ్ఞ: కథం కోఽత్ర దేహేఽస్మి న్మధుసూదన!
ప్రయాణకాలే చ కథం జ్ఞేయోఽసి నియతాత్మభి:. ౨

టీ. హే పురుషోత్తమ = ఓ శ్రీ కృష్ణా!, తత్ = ఆ, బ్రహ్మ = బ్రహ్మము, కిమ్ = ఏది?, అధ్యాత్మం = అధ్యాత్మము, కిమ్ = ఎట్టిది?, కర్మ = కర్మము, కిమ్ = ఎట్టిది?, అధిభూతం = అధిభూతము, కిమ్ = ఏది, ప్రోక్తం = చెప్పబడుచున్నది, అధిదైవం + చ = అధిదైవముగ, కిమ్=ఏది, ఉచ్యతే = చెప్పబడుచున్నది? హే మధుసూదన = ఓ శ్రీకృష్ణా! అస్మిన్ = ఈ, దేహే = దేహమునందు, అధియజ్ఞ: = అధియజ్ఞుడు, క:=ఎవ్వడు?, అత్ర = ఈవిషయమునందు, కథం=ఎట్లు, (తెలియదగినవాడు)?, ప్రయాణకాలే + చ= మరణకాలమునందును, నియతాత్మభి: = నియమింపబడిన ఆత్మగలవారిచేతను, కథం = ఎటులు, జ్ఞేయ: = తెలియబడువాడవు, అసి = అగుచున్నావు.

తా. శ్రీకృష్ణా! బ్రహ్మము, అధ్యాత్మము, కర్మము, అధిభూతము, అధిదైవము అనగా నేవియో నాకు వివరముగా దెలుపుము. అధియజ్ఞు డనగా నెవడు? ఈ దేహమునం దధియజ్ఞుని నెటులు దెలిసికొనవలయును? ఆత్మనియమము గల యోగులు ప్రాణావసానసమయమునందు ని న్నెటులు తెలిసికొనగలరు? నా కీ విషయములను దెల్పుము.

భగవానువాచ: భగవంతుడు చెప్పెను:—

అక్షరం బ్రహ్మ పరమం స్వభావోఽధ్యాత్మ ముచ్యతే,
భూతభావోద్భవకరో విసర్గః కర్మసంజ్ఞితః. 3

టీ. బ్రహ్మ = బ్రహ్మము, పరమం = నిరతిశయమైనదియును, అక్షరం = నాశ రహితమైనదియును; స్వభావః = స్వభావము, అధ్యాత్మం=అధ్యాత్మము (అని), ఉచ్యతే = చెప్పబడుచున్నది. భూతభావోద్భవకరః = భూతముల స్వభావజననములను చేయునట్టి, విసర్గః = విడుచుట, కర్మసంజ్ఞితః=కర్మమను పేరు గలది.

తా. నిరతిశయమైనదియును, నాశరహితమగునదియును బ్రహ్మపదార్థము; స్వభావ మధ్యాత్మ మనబడును. భూతముల స్వభావ స్వరూపములను గలిగించు విసర్గము కర్మ మనబడుచున్నది.

వి. అక్షరం :— క్షరము లేనిది, = పరబ్రహ్మము (శం); క్షరము లేనిది, క్షేత్రజ్ఞ సమష్టిరూపము (రా). బ్రహ్మము; ప్రత్యగాత్మ; నాశరహిత మైనది; అక్షరము.

వి. బ్రహ్మ = పరమాత్మ (శం); ప్రకృతిసంపర్కములేని ఆత్మ స్వరూపము (రా); పరమమైన బ్రహ్మము (మధ్వ).

స్వభావము; అధ్యాత్మము — పరమాత్మయొక్క స్వభావము ప్రతిశరీరమునందును ప్రత్యగాత్మ యగుట (శం); ప్రకృతి, బంధము గలది, ఆత్మబంధము గలది (రా); జీవసంబంధము గలది (మధ్వ).

విసర్గః — భూతముల పుట్టుకకు కారణమగు చరు పురోడాశాది ద్రవ్యపరిత్యాగము (యజ్ఞము) (శం); మనుష్యాదుల పుట్టుకకు కారణమగు సంయోగమునందలి చేతోవిసర్జనము (రా); భూతముల నుత్పత్తిచేసెడి ఈశ్వరవ్యాపారము (మధ్వ). తిలకుగారిమతము మధ్వాచార్యుల మతము.

అధిభూతం క్షరో భావః పురుషశ్చాధిదైవతమ్,
అధియజ్ఞోఽహ మేవాత్ర దేహే దేహభృతాంవర! ౪

టీ. హేదేహభృతాంవర = ఓయర్జునా!, అధిభూతం=అధిభూతము, క్షరః = నశించునట్టి, భావః = భావముగలది; పురుషః + చ = పురుషుడును, అధిదైవతం = అధి

అధిదైవతము. అత్ర = ఈ, దేహే = దేహమునందు, అధియజ్ఞ = అధియజ్ఞుడను, అహం + ఏవ = నేనే.

తా. ఓ యర్జునా! ఈదేహమునందు నశించెడి స్వభావము గలది అధిభూతము, పురుషుడు అధిదైవము. అధియజ్ఞుడను నేనే.

అంతకాలే చ మా మేవ స్మర న్ముక్త్వా కళేబరమ్,
యః ప్రయాతి స మద్భావం యాతి నా స్త్యత్ర సంశయః. ౫

టీ. యః=ఎవడు, అంతకాలే + చ=దేహావసానసమయమునందును, మాం + ఏవ = నన్నే, స్మరన్=స్మరించుచున్నవాడై, కళేబరం=దేహమును, ముక్త్వా = విడిచి, ప్రయాతి = వెడలుచున్నాడో, సః = వాడు, మద్భావం = నా భావమును, యాతి = పొందుచున్నాడు; అత్ర = ఈవిషయమునందు, సంశయః = సందేహము న + అస్తి = లేదు.

తా. ఎవడు ప్రాణావసానకాలమునందును నన్నే స్మరించుచు దేహమును చాలించుచున్నాడో, అతడు నిస్సందేహముగా నాభావమునే పొందుచున్నాడు.

వి. మద్భావం = విష్ణుసంబంధ మగు తత్త్వము (శం); న న్నెట్టి స్వరూప మున దలచునో యా స్వరూపమునను (రా); నాయందలి యునికి (మధ్వ).

యం యం వాపి స్మరన్ భావం త్యజ త్యంతే కళేబరమ్,
తం త మే వైతి కౌంతేయ ! సదా తద్భావభావితః. ౬

టీ. హే కౌంతేయ = ఓ అర్జునా!. యః = ఎవడు, అంతే = అంతమునందున యం + యం + భావం = ఏయేభావమును, స్మరన్ = తలచుచున్నవాడై, కళేబరం= శరీరమును, త్యజతి = వదలుచున్నాడో, సః=వాడు, సదా=ఎల్లప్పుడును, తత్ భావ భావితః=ఆభావమునే తలంచినవాడై, తం + తం + ఏవ = ఆయా భావమునే, ఏతి = పొందుచున్నాడు.

తా. ఓ యర్జునా! ఎవడు దేహమును చాలించునప్పు డేయే భావములను స్మరించుచు చాలించుచున్నాడో సర్వదా తలంచిన ఆ భావమునే అతడు పొందుచున్నాడు.

వి. భావం-దేవతావిశేషము (శ); మనస్సు = మనసు (మధ్వ). భావితం = మిక్కిలి వాసన గలది (మధ్వ). జీవితమునందు మానవులు వారివారి కోరికలకు తగిన

రీతిని ప్రవర్తించుచుందురు. వారి కోరికలమీదను వారి మనోవృత్తి లగ్నమగుచు వాసనారూపమును దాల్చుచున్నది. అవసానకాలమునందును జీవితమున కభ్యస్తమై; వాసనాభావమే మానవులకు స్మరణకు వచ్చుట ప్రకృతిధర్మము. "తద్భావ భావితుడు" ఆభావమునే పొందుచున్నాడు. బ్రహ్మవిద్యోపాసనయును జీవితము నందు సదా చేసినవానికే అంతకాలమునందు బ్రహ్మసంస్మరణము సాధ్యమగుచున్నది.

తస్మా త్సర్వేషు కాలేషు మా మనుస్మర యుధ్య చ,
మ య్యర్పితమనోబుద్ధి ర్మా మే వైష్య స్యసంశయమ్. ౭

టీ=తస్మాత్ = అందువలనను, సర్వేషు=సమస్తమైన, కాలేషు = కాలములం దును, మాం=నన్ను, అనుస్మర = స్మరింపుము, యుధ్య+చ = యుద్ధమునుగూడ చేయుము. మయి=నాయందు, అర్పిత=ఉంచబడిన, మనోబుద్ధిః = మనస్సును బుద్ధి యును గలవాడవు (అయి), మాం+ఏవ=నన్నే, ఏష్యసి=పొందగలవు. అసంశయమ్ = ఈ విషయమున సందేహము లేదు.

తా. అందువలనను సర్వకాలములయందును నన్ను స్మరించుచు యుద్ధమును గూడ జేయుము. నీ మనోబుద్ధులను నాయం దుంచిన నీవు నిస్సంశయముగ నన్నే పొందగలవు.

అభ్యాసయోగయుక్తేన చేతసా నాన్యగామినా,
పరమం పురుషం దివ్యం యాతి పార్థానుచింతయన్. ౮

టీ. హే పార్థ = ఓ అర్జునా!, అభ్యాసయోగయుక్తేన = అభ్యాసమనెడి యోగముతో గూడినదియును, న+అన్యగామినా = ఇతరవిషయములందు ప్రవర్తిం పనిదియును నైన, చేతసా = మనస్సుచేతను, దివ్యం = దివ్యుడును, పరమం = ఉత్త ముడును (నైన), పురుషం = పురుషుని, అనుచింతయన్ = స్మరించుచున్నవాడు, (తం+ఏవ) అతనినే, యాతి = పొందుచున్నాడు.

తా. ఓ పార్థ! అభ్యాసయోగమును బూని మనస్సును నితరవిషయములనుండి మరలించి దివ్యుడును, ఉత్తముడును నైన పురుషునియందు లగ్నము చేసినపు డతనినే పొందుచున్నాడు.

కవిం పురాణ మనుశాసితార మణో రణీయాంస మనుస్మరే ద్యః,
సర్వస్య ధాతార మచింత్యరూప మాదిత్యవర్ణం తమసస్తు పరస్తాత్. ౯

టీ. కవిం = సర్వజ్ఞుడును, పురాణం = సనాతనుడును, అనుశాసితారం = నియంతయును, అణోఃఅణువుకంటెను, అణీయాంసం = సూక్ష్ముడును, సర్వస్య – సమస్తమునకును, ధాతారం = ధాతయును, అచింత్యరూపం = ఊహింప శక్యముగాని రూపము గలవాడును, ఆదిత్యవర్ణం = సూర్యప్రకాశము గలవాడును; తమసః = చీకటికంటెను, పరస్తాత్ = వేరైనవాడును, (అయినపురుషుని).

ప్రయాణకాలే మనసా ఽచలేన భక్త్యా యుక్తో యోగబలేన చైవ,
భ్రువోర్మధ్యే ప్రాణ మావేశ్యసమ్యక్స తం పరంపురుషముపైతిదివ్యమ్.

టీ. ప్రయాణకాలే = మరణకాలమునందు, అచలేన = చలనములేని, మనసా+చ = మనస్సుతోడను, భక్త్యా+చ = భక్తితోడను, యోగబలేన+చ = యోగబలముతోడను, యుక్తః = కూడినవాడై, భ్రువోః+మధ్యే = కనుబొమల నడుమను, ప్రాణం = ప్రాణమును, సమ్యక్ = నిలుకడగాను, ఆవేశ్య = నిలిపి, తం = ఆ పురుషుని, యః = ఎవడు, అనుస్మరేత్ = స్మరించునో, సః = అతడు, దివ్యం = దివ్యుడును, పరం = సర్వోత్తముడు నను, పురుషం = పురుషుని, ఉపైతి = పొందుచున్నాడు.

తా. మరణకాలమునందు నిశ్చలమైన భక్తిని, యోగబలమును, చలనములేని చిత్తమును గలవాడై భ్రూమధ్యమునందు ప్రాణమును నిలుకడగా నిలిపి సర్వజ్ఞుడును, సనాతనుడును, నియంతయును, సూక్ష్మాతిసూక్ష్మస్వరూపుడును, సకలమునకు ధాతయును, ఊహింప శక్యముగాని రూపముగలవాడును, సూర్యసన్నిభుడును, తమస్సు కంటెను భిన్నుడును అయినపురుషుని ఎవడు స్మరించుచున్నాడో అతడు అతనిని పొందుచున్నాడు.

యదక్షరం వేదవిదో వదంతి విశంతి యద్యతయో వీతరాగాః,
యదిచ్ఛంతో బ్రహ్మచర్యం చరంతి తత్తేపదం సంగ్రహేణ ప్రవక్ష్యే.

టీ. వేదవిదః = వేదవేత్తలు, యత్ = దేనిని, అక్షరం = అక్షరమని, వదంతి = చెప్పుచున్నారో, వీతరాగాః = రాగమును విడిచిన, యతయః = యతులు, యత్ = దేనిని, విశంతి = చేరుచున్నారో, యత్ = దేనిని, ఇచ్ఛంతః = కోరుచున్నవారై, బ్రహ్మచర్యం=బ్రహ్మచర్యమును, చరంతి = పూనుచున్నారో, తత్ = అట్టి, పదం = స్థానమును, తే = నీకొఱకు, సంగ్రహేణ = సంక్షేపముగాను, ప్రవక్ష్యే = విస్పి చెప్పుచున్నాను.

తా. వేదవేత్తలు దేనిని అక్షర మని చెప్పుచున్నారో, ద్వంద్వవిరహితులైన యతులు దేనిని చేరుచున్నారో, దేనిని గోరుచు బ్రహ్మచర్యమును చేయుచున్నారో ఆస్థానమును నీకు సంగ్రహముగా చెప్పుచున్నాను.

సర్వద్వారాణి సంయమ్య మనో హృది నిరుధ్య చ,
మూర్ధ్న్యాధాయాత్మనః ప్రాణ మాస్థితో యోగధారణామ్. ౧౨
ఓమిత్యేకాక్షరం బ్రహ్మ వ్యాహరన్మా మనుస్మరన్,
యః ప్రయాతి త్యజన్ దేహం స యాతి పరమాం గతిమ్. ౧౩

టీ. యః = ఎవడు, ఆత్మనః = తనయొక్క, సర్వద్వారాణి = సమస్తేంద్రియ ద్వారములను, సంయమ్య = నియమించి, మనః = మనస్సును, హృది = హృదయము నందు, నిరుధ్యచ = నిలిపి, మూర్ధ్ని = శిరస్సునందు, ప్రాణం= ప్రాణమును, ఆధాయ= ఉంచి, యోగధారణాం = యోగాభ్యాసమును, ఆస్థితః=ఉన్నవాడై, బ్రహ్మ=బ్రహ్మ ప్రతిపాదకమైన, ఓమ్ + ఇతి = ఓం అనెడి, ఏకాక్షరం = ఏకాక్షరమును, వ్యాహరన్ = ఉచ్చరించుచు, మాం = నన్ను, అనుస్మరన్ = స్మరించుచు, ప్రయాతి = పోవుచున్నాడో, సః = అతడు, పరమాం = ఉత్తమమైన, గతిం = గతిని, యాతి = పొందుచున్నాడు.

తా. ఎవడు సకలేంద్రియవ్యాపారములను నిగ్రహించి, మనస్సును హృదయమునందు చేర్చి, ప్రాణమును సహస్రారమునందును జేర్చి యోగయుక్తు డగుచును పరబ్రహ్మవాచకమైన ఓంకారము నుచ్చరించుచు నన్ను స్మరించుచు దేహమును విడిచి పోవుచున్నాడో వాడు సరోత్తమమైన మోక్షమును పొందుచున్నాడు.

మూర్ధ్ని = శిరస్సునందు —శిరస్సునందు ప్రాణమును నిలుపవలసిన స్థానము విషయమున, వ్యాఖ్యాతలు భిన్నాభిప్రాయములను సూచించియున్నారు. శంకరులు, ఆనందగిరి, శంకరానందులు మొదలగువారు సహస్రార మనియును, మధుసూదన సరస్వతి, శ్రీధరుడు మొదలగువారు భ్రూమధ్యస్థాన మనియును వ్రాసియున్నారు.

ఈ యధ్యాయమునందలి ౧౦-వ శ్లోకమునందు భ్రూమధ్యభాగమునం దని వ్రాయుటచేత నీ శ్లోకమునందును భ్రూమధ్యస్థానమే గ్రాహ్యమని కొందఱు వ్యాఖ్యాతలు తలంచుచున్నారు. పదవ శ్లోకమునందు భ్రూమధ్యస్థానమునందు ప్రాణమును నిల్పినయోగి పరమపురుషుని పొందుచున్నా డనియు తెలుపబడినది. పంద్రండవ

శ్లోకమునందు పరమగతిని పొందుచున్నా డని యున్నది. రెండు శ్లోకములయందును దెలుపబడిన ఫలభేదము స్థానభేదమును నిర్ణయించుచున్నది. ప్రాణమును సహస్రారమునందు లయము చేయుటవలనను పరమపదము లభించుచున్నది. సహస్రారమునకు జేర్పవలసినది ప్రాణము గాని ప్రాణవాయువు గాదు. ఈయోగ మాత్మయోగముకాని బుద్ధియోగము కాదు. దేహబద్ధమైన ప్రత్యగాత్మ పరమాత్మతో నైక్యమును బొందుటకు సహస్రారము ద్వారముగ నున్నది. ఈ దివ్యద్వారమును తెలిచుటకు ప్రణవము కీలకముగ నున్నది. తత్త్వసందర్శనమున కార్యమహర్షులు చిరకాలాభ్యాస మూలమున నవలంబించిన వేదాంతయోగమంత్రశాస్త్రఫల మైనసాధన మీశ్లోకమునందు వివరింపబడినది.

అనన్యచేతా స్సతతం యో మాం స్మరతి నిత్యశః,
తస్యాహం సులభః పార్థ! నిత్యయుక్తస్య యోగినః. ౧౪

టీ. హేపార్థ = ఓ యర్జునా!, యః = ఎవడు, అనన్యచేతాః = ఏకాంత చిత్తము గలవాడై, సతతం = ఎల్లప్పుడును, నిత్యశః = అనుదినమును, మాం = నన్ను, స్మరతి = తలంచుచున్నాడో, నిత్యయుక్తస్య = యోగారూఢుడైన, తస్య = అతనికి, అహం = నేను, సులభః = సుఖముగా లభ్యుడను.

తా. ఓ అర్జునా! ఎవడు ఇతరములపై చిత్తమును బోనీయక యావజ్జీవమును ననుదినము ను నన్ను స్మరించుచున్నాడో అట్టి నిశ్చలచిత్తము గల యోగికి నేను సులభముగా లభ్యుడను.

మా ముపేత్య పునర్జన్మ దుఃఖాలయ మశాశ్వతమ్,
నాప్నువంతి మహాత్మాన స్సంసిద్ధిం పరమాం గతాః. ౧౫

టీ. పరమాం = ఉత్తమమైన, సంసిద్ధిం = మోక్షమును, గతాః = పొందిన, మహాత్మానః = మహాత్ములు, మాం = నన్ను, ఉపేత్య = పొంది, పునః = తిరిగి, దుఃఖాలయం = దుఃఖమునకు స్థానమును, అశాశ్వతం = అనిత్యమును అగు, పునర్జన్మ = మరుజన్మను, నాప్నువంతి = పొందరు.

తా. ఉత్తమ మైన స్థానమును పొందిన మహాత్ములు నన్ను పొందినవారై దుఃఖాలయమును, అనిత్యమును నైన జన్మను తిరిగియు పొందరు.

ఆబ్రహ్మభువనా ల్లోకాః పునరావర్తినోఽర్జున !,
మా ముపేత్య తు కౌంతేయ ! పునర్జన్మ న విద్యతే. ౧౬

టీ. హే అర్జున = ఓ యర్జునా!, ఆ బ్రహ్మభువనాత్ = బ్రహ్మలోకము వఱ కును గల, లోకాః = లోకములు, పునరావర్తినః = తిరిగియును పుట్టుకను కలిగించు వని. హే కౌంతేయ = ఓయర్జునా!, మాం = నన్ను, ఉపేత్య తు = పొందినమాత్ర మునకో, పునర్జన్మ = మఱుజన్మము, న + విద్యతే = కలుగదు.

తా. బ్రహ్మలోకమువఱకును గల పుణ్యలోకములకు వెళ్లినవారందఱును మరల జన్మము నెత్తుచున్నారు. నన్ను పరమపదమును చేరినవారలకు మాత్రము పునర్జన్మము లేదు.

సహస్రయుగపర్యంత మహర్యద్ బ్రహ్మణో విదుః,
రాత్రిం యుగసహస్రాంతాం తేఽహోరాత్రవిదో జనాః. ౧౭

టీ. యే జనాః = ఏజనులు, అహోరాత్రవిదః = కేయుంబవళ్లు పరిణామ మును తెలిసినవారో, తే = వారు, బ్రహ్మణః = చతుర్ముఖబ్రహ్మకు, యత్ = ఏది, అహః = పగలో, తత్ = దానిని, సహస్రయుగపర్యంతం = వేయియుగముల పరి మితి గలదానినిగను, రాత్రిం = రాత్రిని, యుగసహస్రాంతాం = వేయియుగముల పరిమితి గలదానినిగను, విదుః = తెలిసికొనియున్నారు.

తా. బ్రహ్మదేవునియొక్క పగటి పరిణామము వేయియుగము లనియును, రాత్రిపరిణామమును వేయియుగము లనియును తెలిసినవారే దివారాత్రముల నెఱిగిన వారు. ౧౦౦౦ యుగములును కాలపరిమితిని తెలుపుచున్నది. కావున పునరావృత్తిని తెలుపుచున్నది.

అవ్యక్తాద్వ్యక్తయ స్సర్వాః ప్రభవం త్యహరాగమే,
రాత్ర్యాగమే ప్రలీయంతే తత్రైవావ్యక్తసంజ్ఞకే. ౧౮

టీ. అహరాగమే = పగటిప్రారంభమునందు, అవ్యక్తాత్ = అవ్యక్తమునుండి, సర్వాః + వ్యక్తయః = సమస్తభూతములును, ప్రభవంతి = కలుగుచున్నవి. రాత్ర్యా గమే = రాత్రిగలిగినప్పుడు, అవ్యక్త సంజ్ఞకే = అవ్యక్తమనబడెడి, తత్రైవ = దాని యందే, ప్రలీయంతే = సమసిపోవుచున్నవి.

తా. ప్రజాపతియొక్క పగటియం దవ్యక్తమునుండి సమస్తమును పుట్టుచున్నది; రాత్రియందు తిరిగియు అవ్యక్తమునందే లయమును బొందుచున్నది.

భూతగ్రామ స్స ఏవాయం భూత్వా భూత్వా ప్రలీయతే,
రాత్ర్యాగమేఽవశ: పార్థ! ప్రభవత్యహరాగమే. ౧౯

టీ. హేపార్థ = ఓ అర్జునా!, భూతగ్రామః = ఈ భూతసమూహమున్న, సఏవ + అయం = అదియేను, అవశః = వశములేక, రాత్ర్యాగమే = రాత్రివచ్చినపుడు, భూత్వాభూత్వా = మరల మరల, ప్రలీయతే = లీనమగుచున్నది; అహరాగమే = పగలు వచ్చినపుడు, ప్రభవతి = పుట్టుచున్నది.

తా. ఓ అర్జునా! సకలభూతములును ప్రజాపతికి పగలగుచున్నపుడు పుట్టుచు, రాత్రి యైనపుడు గిట్టుచున్నటులు జననమరణములకు మరలమరల పాలగుచున్నవి.

పర స్తస్మాత్తు భావోఽన్యోఽవ్యక్తోఽవ్యక్తా త్సనాతనః,
య స్స సర్వేషు భూతేషు నశ్యత్సు న వినశ్యతి. ౨౦

టీ. యః = ఏ, భావః = భావము, తస్మాత్ = ఆ, అవ్యక్తాత్ = అవ్యక్తము కంటెను, అన్యః=ఇతరమైనదియును, పరః = ఉత్తమమైనదియును, అవ్యక్తః = తెలియనిదియును, సనాతనః = అనాది యైనదియునో, సః = ఆ, భావః = భావము, సర్వేషు భూతేషు = సమస్తభూతములును, నశ్యత్సు సత్సు = నశించుచున్నను, న + వినశ్యతి = నశింపదు.

తా. ఏది పూర్వోక్తంబైన అవ్యక్తముకంటెను వేఱగులక్షణము గలదో ఆపర బ్రహ్మము సనాతనమును, అగోచరమును నైయున్నది. ఆపర బ్రహ్మము సర్వభూతములును నశించినను నశింపనిది.

అవ్యక్తోఽక్షర ఇత్యుక్త స్తమాహు: పరమాం గతిమ్,
యం ప్రాప్య న నివర్తంతే తద్ధామ పరమం మమ. ౨౧

టీ. యః = ఏ పరమాత్మ, అవ్యక్తః = అవ్యక్తుడు, అక్షరః = నాశరహితుడు, ఇతి = అని, ఉక్తః = చెప్పబడుచున్నాడో, తం = ఆ పరమాత్మను, పరమాం = ఉత్తమమైన, గతిం = స్థానమునుగాను, ఆహుః = చెప్పుచున్నారు. యం = దేనిని,

ప్రాప్య = పొంది, న + నివర్తంతే = తిరిగియు రారో, తత్ = అట్టి, మమ = నాయొక్క, ధామ = స్థానము, పరమం = ఉత్తమ మైనది.

తా. ఏది అక్షరమును, అవ్యక్తమును నని చెప్పబడినదో, అదియే ఉత్తమ స్థానము. దేనిని పొంది తిరిగియు జన్మమును పొందరో ఆ స్థానము నాయొక్క పరమపదము.

పురుష స్స పరః పార్థ! భక్త్యా లభ్య స్త్వనన్యయా,
యస్యాన్తఃస్థాని భూతాని యేన సర్వ మిదం తతమ్. ౨౨

టీ. హేపార్థ = ఓయర్జునా!, భూతాని = భూతములు, యస్య = ఎవని యొక్క, అంతఃస్థాని = లోపలనున్నవో, యేన = ఎవనిచేతను, సర్వం = సమస్త మైన, ఇదం = ఈజగత్తు, తత ం= వ్యాప్తమై యున్నదో, సః = ఆ, పరః = ఉత్తము డైన, పురుషః=పురుషుడు, అనన్యయా = ఏకాగ్రమైన, భక్త్యా +తు = భక్తిచేతనే, లభ్యః = పొందదగినవాడు.

తా. ఓ యర్జునా! ఈ చరాచరభూతము లన్నియును నెవని లోపల నున్నవో, ఎవనిచేత నీ సర్వమును నిండియున్నదో అట్టిపరమపురుషు డేకాంత మైన భక్తి చేతనే పొందదగినవాడు.

దేహేంద్రియాదు లన్నియు నేయాత్మయం దున్నవో, ఏయాత్మచేత నిండి యున్నవో ఆ యాత్మ ఏకాంత మైన యోగముచేతనే పొందదగినది. (భక్తియోగ మును పూర్ణయోగాంశ మని ౮౫ వ యధ్యాయ మగు యోగాధ్యాయము తెలుపు చున్నది.)

యత్ర కాలే త్వనావృత్తి మావృత్తిం చైవ యోగినః
ప్రయాతా యాంతి తం కాలం వక్ష్యామి భరతర్షభ! ౨౩

టీ. హే భరతర్షభ = ఓయర్జునా!, యత్ర = ఏ, కాలే +తు = కాలమునం దైతే, ప్రయాతాః = చనిపోయిన, యోగినః = యోగులు, అనావృత్తిం = జన్మ రాహిత్యమును, యత్ర = ఏ, కాలే = కాలమునందు, ప్రయాతాః = చనిపోయిన (యోగులు), ఆవృత్తిం = పునర్జన్మమును, యాంతి = పొందుచున్నారో, తం = ఆ, కాలం = కాలమును, వక్ష్యామి = చెప్పుచున్నాను.

తా. ఓ యర్జునా! యోగుల కేకాలమునందు చనిపోయిన జన్మరాహిత్యము గలుగునో, ఏకాలమునందు చనిపోయిన పునర్జన్మము గలుగునో ఆ కాలవిశేషమును చెప్పుచున్నాను.

వి. యోగినః = ధ్యానయోగులు (శం); కర్మయోగులు (తిలకు). పూర్ణ యోగులు.

కాలః = మార్గము.

అగ్నిర్జ్యోతి రహ శ్శుక్ల ష్షణ్మాసా ఉత్తరాయణమ్,
తత్ర ప్రయాతా గచ్ఛంతి బ్రహ్మ బ్రహ్మవిదో జనాః. ౨౪

టీ. అగ్నిః = అగ్నియును, జ్యోతిః = తేజస్సును, అహః = పగలును, శుక్లః = శుక్లపక్షమును, షణ్మాసాః = ఆఱుమాసములు గల, ఉత్తరాయణం = ఉత్తరాయణమును (గల), తత్ర = ఆ, కాలే = కాలమునందు, ప్రయాతాః = చనిపోయిన, బ్రహ్మవిదః = బ్రహ్మవేత్తలగు, జనాః = జనులు, బ్రహ్మ = బ్రహ్మమును, గచ్ఛంతి = పొందుచున్నారు.

తా. బ్రహ్మవేత్తలయిన జనులు అగ్నిదేవతయును, జ్యోతిర్దేవతయును, అహర్దేవతయును, శుక్లపక్షదేవతయును, ఉత్తరాయణదేవతయును నేమార్గమునందు గలరో ఆ మార్గమునందు మృతినొంది పోయినచో, వారు బ్రహ్మమును పొందుచున్నారు.

ఈ శ్లోకమునందు వేదములయందు కర్మపరముగా జెప్పబడిన మార్గములే మోక్షసాధన మైన యోగమార్గములుగను చెప్పబడినవి.

మోక్షమునకు సాత్త్వికమైన జ్ఞానమార్గము సాధనముగ నున్నది. ఆయా దేవతలనారాధించెడివా రాయా లోకములను, తదనురూపమైన ఫలమును బొందుచున్నారు. శుక్లగతి కేవలము దైవతోపాసనము గాక పూర్ణయోగోపాసన మనును.

ధూమో రాత్రి స్తథా కృష్ణ ష్షణ్మాసా దక్షిణాయనమ్,
తత్ర చాంద్రమసం జ్యోతి ర్యోగీ ప్రాప్య నివర్తతే. ౨౫

టీ. ధూమః = ధూమము, రాత్రిః = రాత్రి, తథా = ఆరీతిగనే, కృష్ణః = కృష్ణపక్షము, షణ్మాసాః = ఆఱుమాసములు గల, దక్షిణాయనం = దక్షిణాయనమును (గల కాలమునందు చనిపోయిన) యోగీ = యోగి, తత్ర = ఆమార్గమునందు, చాంద్ర

మసం = చంద్ర సంబంధమైన, జ్యోతిః= జ్యోతిని, ప్రాప్య = పొంది, నివర్తతే = పున
ర్జన్మము నెత్తుచున్నాడు.

తా. ధూమము, రాత్రి, కృష్ణపక్షము, దక్షిణాయనము గల మార్గమునందు
చనిపోయిన యోగులు చంద్రలోకాదులకు పోయి తిరిగియు జన్మము నెత్తుచున్నారు.

తామసభావముల నారాధించెడి యోగులు తదనుగుణమైన ఫలము ననుభవించి
తిరిగియు పుట్టుచున్నారు.

శుక్లకృష్ణే గతీ హ్యేతే జగత శ్శాశ్వతే మతే,
ఏకయా యా త్యనావృత్తి మన్యయాఽఽవర్తతే పునఃం. ౨౬

టీ. శుక్లకృష్ణే = శుక్లకృష్ణములైన, ఏతే = ఈ, గతీ+హి = గతులు,
జగతః = జగత్తునకు, శాశ్వతే = శాశ్వతము లని, మతే = తలంపబడుచున్నవి.
ఏకయా = శుక్లమార్గముచేత (యోగి), అనావృత్తిం=జన్మరాహిత్యమును, యాతి =
పొందుచున్నాడు, అన్యయా = రెండవమార్గముచేత, పునః = తిరిగియు, ఆవర్తతే=
జన్మించుచున్నాడు.

తా. ఈ శుక్లకృష్ణ మార్గములు జగత్తునందు నిత్యములుగ నున్నవి. ఒకమార్గము
వలన జన్మరాహిత్యమును, రెండవదానివలన పునర్జన్మమును గలుగుచున్నవి.

శుక్లమార్గము (ఆత్మయోగమార్గము), కృష్ణమార్గము (ఆత్మయోగేతరమార్గము)
జగత్తునకు పురుషార్థసిద్ధికి నిత్యమైన సాధనములుగ నున్నవి. ఆత్మయోగులకు మోక్ష
మును, ఆత్మేతరారాధకులకు జన్మాంతరసంస్కారఫలమును గలుగుచున్నవి.

నైతే సృతీ పార్థ! జానన్ యోగీ ముహ్యతి కశ్చన,
తస్మా త్సర్వేషు కాలేషు యోగయుక్తో భవార్జున! ౨౭

టీ. హేపార్థ = ఓ యుర్జునా!, ఏతే = ఈ రెండైన, సృతీ = మార్గములను,
జానన్ = తెలిసిన, యోగీ, = యోగి, కశ్చన = ఒకానొకడును, నముహ్యతి =
మోహమును బొందడు. తస్మాత్ = అందువలనను, సర్వేషు = సమస్తమైన, కాలేషు=
కాలములయందును, హే అర్జున = ఓయర్జునా!, యోగయుక్తః = యోగయుక్తు
డవు, భవ కుమ్ము.

తా. ఓ యర్జునా! ఈరెండుమార్గములను తెలిసినయోగి ఒకప్పుడును మోహమును
పొందడు. కావున నీవు సర్వకాలములయందును యోగముతో గూడిన వాడవుకమ్ము.

వి. ఆత్మయోగమార్గమును దెలిసిన యోగి అనాత్మమార్గమునందు మోహమును పొందజాలడు. ఆత్మయోగి సత్త్వసంపన్నుడై స్వచ్ఛంద ప్రవృత్తిని బడయుచున్నాడు. యోగయుక్తుడు కృష్ణమార్గమునందు గాక శుక్లమార్గమునందే సంచరించుచున్నాడు. బ్రహ్మవిద్యాప్రాప్తికి ఆత్మయోగమును పూనవలయు నని అర్జునుని శ్రీకృష్ణుడు గోరు చున్నాడు.

వేదేషు యజ్ఞేషు తపస్సు చైవ దానేషు యత్పుణ్యఫలం ప్రదిష్టమ్,
అత్యేతి తత్సర్వ మిదం విదిత్వా యోగీ పరం స్థాన ముపైతి చాద్యమ్.

టీ. యోగీ = యోగి, ఇదం = దీనిని, (అక్షరయోగమును), విదిత్వా = తెలిసి కొని, వేదేషు = వేదములయందును, యజ్ఞేషు=యజ్ఞములయందును, తపస్సు=తపముల యందును, దానేషు + చ + ఏవ = దానములయందును గూడ, యత్ = ఏ, పుణ్య ఫలం = పుణ్యఫలము, ప్రదిష్టం = చెప్పబడినదో, తత్ =ఆ, సర్వం = సర్వఫలమును, అత్యేతి = అతిక్రమించుచున్నాడు. ఆద్యం = మొదటిదైనదియును, పరం=ఉన్నత మైనదియు నగు, స్థానం = స్థానమును, ఉపైతి + చ = పొందుచున్నాడు.

తా. ఈ విషయమును తెలిసిన యోగి వేదములవలనను, యజ్ఞములవలనను, తప స్సులవలనను, దానములవలనను గలుగగల ఫలమున కతీతమైన ఫలమును బొందు చున్నాడు. మఱియును ప్రథమ మైనట్టిదియును, ఉత్తమ మైనట్టిదియునగు పద మును పొందుచున్నాడు.

ఇతి శ్రీ భగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీ కృష్ణార్జునసంవాదే అక్షరపర బ్రహ్మయోగో నామ
అష్టమోఽధ్యాయః.

ఇట్టులు ఉపనిషత్తులును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదమును నగు భగవద్గీతలయందు అక్షర పర బ్రహ్మయోగ మనెడి ఎనిమిదవ యధ్యాయము.

ఎనిమిదవ అధ్యాయమునం దుపాస్యమైన అక్షరపర బ్రహ్మ విషయము తెలుపబడినది. ఈ యధ్యాయమునందు సంశయరహిత ముగ మరల చెప్పబడుచున్నది. విద్యలయందు బ్రహ్మవిద్య ఉత్తమ విద్య. ఆ యుత్తమవిద్యయే భగవద్గీతకు ప్రాప్యవిషయమును యోగ శాస్త్రసాధనమునను పొందగలవిధ మీ యధ్యాయమునందు మరల తెలుపబడినది. బ్రహ్మవిద్యయే రాజవిద్య.

దేహమునందలి సహస్రారమునందు ప్రణవసాధనమునను అభ్యాసయోగ మభ్యసింపవలసిన విధము తెలుపబడినది. విషయాంగము లైన అధ్యాత్మము, కర్మ, అధిభూతము, అధియజ్ఞము, మోక్ష మార్గములును తెలుపబడినవి. ప్రధానవిషయ మైన బ్రహ్మవిద్యా విషయమున అక్షరపర బ్రహ్మయోగము వేదాంతవిజ్ఞానమునందుగుహ్యా మైన యోగము. అక్షరము శబ్దరూపమున సమస్తప్రపంచమును సువ్యక్తము చేయుచున్నది. పూర్వమీమాంసకులు శబ్దప్రమా ణులు; వేదవేదాంగములయందు గల ప్రమాణముల ననుసరించి సకల కర్మలను ఆచరించెడివారు. కాని కాలక్రమమున అనంతమైన శబ్దబ్రహ్మమును అతిక్రమించి అక్షరపర బ్రహ్మయోగాభ్యాసమును చేయుట కుపక్రమించిరి.

శ్రీమద్భగవద్గీత

రాజవిద్యా రాజగుహ్యయోగ వివరణము

రాజవిద్యా రాజగుహ్యయోగరూపమునను తిరిగియు నాత్మ జ్ఞానము ఉపదేశింపబడుచున్నది. రాజవిద్యారాజగుహ్య యోగా ధ్యాయమునందు ఆత్మజ్ఞానము సర్వత్ర ప్రత్యక్షముగ నున్న ప్రకృతి దృష్టాంతములచేత నాత్మజ్ఞాన ముపదేశింపబడుచున్నది.

సర్వవ్యాపకమైన వాయువు ఆకాశమునందు నిలిచియున్నట్లు విశ్వమంతయును భగవదాధారమునందు నిలిచియున్నది. సర్వభూత ములును కల్పాడిని పుట్టుచు, కల్పాంతమందు నశించుచున్నవి. భగ వంతుడుమాత్రమే నిత్యుడు. భగవద్జ్ఞానమునకు యజ్ఞయాగాది రూపమునను భక్తిజ్ఞాన వైరాగ్యమార్గమునను మానవులు భగవంతుని నారాధించుచున్నారు. ఆరాధకులకు సేవానురూపమైన ఫలము కలుగుచున్నది. భక్తులు జాతివివక్ష లేక మోక్షమును పొందు చున్నారు. ఆత్మజ్ఞాను లనిత్యములైన దేహేంద్రియాది విషయారాధన లను విసర్జించి నిత్యమైన ఆత్మయోగమునందు పరాయణులై ఆత్మ యోగు లగుచున్నారు.

శ్రీమద్భగవద్గీత

తొమ్మిదవ అధ్యాయము - రాజవిద్యారాజగుహ్యయోగము

శ్లోకవివరణము :— ౧-౩ యోగమాహాత్మ్యము. ౪-౧౩ మహాత్ములు సర్వభూతములకును నేనే ఆధారభూతుడ ననియును, ఆకాశము నందు సర్వమును ఉన్నటులు, నాయందు సకలమును ఉన్నట్లును తెలిసికొని నన్నే భజించెదరు. మూఢు లన్యదైవములను భజింతురు. ౧౪-౨౦ ప్రపంచమునందలి అమృతము, ప్రళయము, మృత్యువు, యజ్ఞము, పవిత్రమగు ఓంకారము, సకలమును నేనే. ౨౧-౨౫ నేను సర్వత్ర సముడనై యున్నాను. ౩౦-౩౪ నీవు మద్భక్తిపరాయణుడవైనచో ఆత్మయోగివి కాగలవు.

శ్రీభగవానువాచ: శ్రీకృష్ణుడు చెప్పెను:—

ఇదం తు తే గుహ్యతమం ప్రవక్ష్యామ్యనసూయవే,
జ్ఞానం విజ్ఞానసహితం యద్ జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్. ౧

టీ. యత్ = దేనిని, జ్ఞాత్వా = తెలిసికొని, అశుభాత్ = అశుభమునుండి, మోక్ష్యసే = విడువబడగలవో, (తత్ = అటువంటి), గుహ్యతమం = అతి రహస్యమైనదియును, విజ్ఞానసహితం = అనుభవజ్ఞానముతో గూడుకొని నదియును నగు, ఇదం = ఈ, జ్ఞానం + తు = జ్ఞానమును, అనసూయవే = అసూయ లేనటువంటి (సమాహితచిత్తముగల), తే = నీకొఱకు, వక్ష్యామి = చెప్పచున్నాను.

తా. ఏజ్ఞానమువలనను దుఃఖనివృత్తి గలుగునో, ఆ రహస్యమైన అనుభవసిద్ధమైన జ్ఞానమును అసూయలేని నీకు చెప్పచున్నాను.

వి. విజ్ఞానం = అనుభవజ్ఞానము (శం); విశేషజ్ఞానము (రా).

అశుభాత్ = సంసారబంధమునుండి (శం); మత్ప్రాప్తికి విరుద్ధమైన యశుభములనుండి (రా).

రాజవిద్యా రాజగుహ్యం పవిత్ర మిద ముత్తమమ్,
ప్రత్యక్షావగమం ధర్మ్యం సుసుఖం కర్తు మవ్యయమ్. ౨

టీ. ఇదం = ఈ బ్రహ్మజ్ఞానము, రాజవిద్యా = విద్యలలో శ్రేష్ఠ మైనదియును, రాజగుహ్యం = రహస్యములలో నతిరహస్యమైనదియును, ఉత్తమం = శ్రేష్ఠ మైనదియును, పవిత్రం = పవిత్ర మైనదియును, ప్రత్యక్షావగమం = ప్రత్యక్షానుభవము చేతను తెలియదగినదియును, ధర్మ్యం = ధర్మము తప్పనిదియును, కర్తుం = చేయుటకు, సుసుఖం = మిక్కిలి సులభమైనదియును, అవ్యయం = నాశనము లేనిదియును.

తా. ఈ బ్రహ్మజ్ఞానము సకలవిద్యలలోనుఁ నుత్తమమైనదియును, రహస్య మైనదియును, పవిత్రమైనదియును, శ్రేష్ఠ మైనదియును, స్వానుభవమువలన గలుగునదియును, ధర్మప్రయోజనము గలదియును, నాశరహిత మైనదియును, నంత సులభముగ నభ్యసింప దగినదియును నై యున్నది.

అశ్రద్ధ ధానాగి వురుషా ధర్మ స్యాస్య పరంతప!,
అప్రాప్య మాం నివర్తంతే మృత్యుసంసారవర్త్మని. 3

టీ. హేపరంతప = ఓ యర్జునా!, అస్య = ఈ, ధర్మస్య = ధర్మముయొక్క, అశ్రద్ధధానాః = శ్రద్ధలేని (సంశయాత్ములైన), పురుషాః = పురుషులు, మాం = నన్ను, అప్రాప్య = పొందకను, మృత్యుసంసారవర్త్మని = మృత్యురూప మైన సంసారమార్గమునందు, నివర్తంతే = మరలుచున్నారు.

తా. ఓ యర్జునా! ఈ ధర్మానుష్ఠానమునందు ప్రజలు సహజమైన అశ్రద్ధతో గూడినవారై నన్ను పొందక మరల జననమరణములకు మూలమైన సంసారమునందు జేరుచుందురు.

వి. ఆస్య ధర్మస్య = ఆత్మజ్ఞానరూపమైన యీ ధర్మముయొక్క (శం); ఉపాసనరూప మగు ధర్మముయొక్క, ఆత్మయోగ ధర్మముయొక్క.

మయా తత మిదం సర్వం జగ దవ్యక్తమూర్తినా,
మత్స్థాని సర్వభూతాని న చాహం తే ష్వవస్థితః. ౪
న చ మత్స్థాని భూతాని పశ్య మే యోగ మైశ్వరమ్,
భూతభృన్న చ భూతస్థో మమాత్మా భూతభావనః. ౫

టీ. అవ్యక్తమూర్తినా = ఇంద్రియగోచరముకాని, మయా=నాచేతను, ఇదం = ఈ, సర్వం = సమస్తమైన, జగత్ = జగత్తు, తతం = వ్యాప్త మయినది. సర్వభూ

తాని = సమస్తభూతములును, మత్స్థాని = నాయం దున్నవి. = వానియందు తేషు, అహం = నేను, న+చ+అవస్థితః = ఉన్నవాడను కాను. భూతాని = భూతములు, మత్స్థాని+న+చ = నాయం దుండునవి కావు. మే = నాయొక్క, ఐశ్వరం = ఈశ్వరసంబంధమైన, యోగం = యోగమును, పశ్య = చూడుము. మమ = నా యొక్క, ఆత్మా = ఆత్మ, భూతభృత్ = భూతములను భరించునట్టిదియును, భూత భావనః+అపి = భూతములను రక్షించునదియు నైనను, భూతస్థః+న+చ = భూతములయం దుండునది కాదు.

తా. నిర్గుణుడ నైన నాచేత నీజగత్తంతయును వ్యాప్తమైయున్నది. భూతము లన్నియును నాయాధారమున నున్నవి. నాకు భూతము లాధారములు కావు. భూతములు నాయందును లేవు. నా ఆత్మ భూతములను బుట్టించునట్టిదియును రక్షించునట్టిదియు నైనను భూతములయం దుండునది కాదు.

ఆత్మయే సకలభూతములకు నాధారభూత మనియును, భూతము లాత్మయం దున్నను ఆత్మ కాధారములు కావనియును తెలుపుచును ఆత్మనిత్యత్వమును తన్మూల మున ఆత్మయోగప్రాశస్త్యమును తెలుపబడినది.

యథాకాశస్థితో నిత్యం వాయు స్సర్వత్రగో మహాన్,
తథా సర్వాణి భూతాని మత్ స్థానీ త్యుపధారయ. ౬

టీ. సర్వత్రగః = సర్వసంచారియును, మహాన్ = గొప్పదియును నను, వాయుః = వాయువు, నిత్యం = నిత్యముగను, యథా = ఏరీతిని, ఆకాశస్థితః = ఆకాశమునం దున్నదో, తథా = ఆరీతిని, సర్వాణి = సమస్తములైన, భూతాని = భూతములును, మత్స్థాని+ఇతి = నాయం దున్న వని, ఉపధారయ = తెలిసికొనుము.

తా. సర్వసంచారియును, గొప్పదియును నైన వాయువు నిత్యముగనాకాశమునం దున్నవిధమునను సకలభూతములును నాయం దున్న వని తెలిసికొనుము.

వాయువు ఆకాశమునందు నిలిచి దానిమీద నాధారపడియున్నటులు దేహేంద్రియాదు లన్నియును ఆత్మయందు నిలిచి ఆత్మమీద నాధారపడియున్నవి.

సర్వభూతాని కౌంతేయ! ప్రకృతిం యాంతి మామికామ్,
కల్పక్షయే పున స్తాని కల్పాదౌ నిసృజా మ్యహామ్. ౭

టీ. హే కౌంతేయ = ఓ అర్జునా!, కల్పక్షయే = కల్పాంతమునందు, సర్వ భూతాని = సకలభూతములును, మామికాం = నాసంబంధమైన, ప్రకృతిం = మాయను, యాంతి = పొందుచున్నవి. కల్పాదౌ = కల్పారంభమునందు, తాని = ఆ సమస్తభూతములను, పునః = మరల, అహం నేను, విసృజామి = సృజించుచున్నాను.

తా. ఓయర్జునా! కల్పాంతమునందు జగత్తునందలి భూతము లన్నియును నా ప్రకృతిని పొందుచున్నవి. మరల కల్పారంభమునందు నేను వానిని సృజించుచున్నాను.

ప్రకృతిం స్వా మవష్టభ్య విసృజామి పునఃపునః,
భూతగ్రామ మిమం కృత్స్న మవశం ప్రకృతే ర్వశాత్. ౮

టీ. స్వాం = స్వకీయమైన, ప్రకృతిం = ప్రకృతిని, అవష్టభ్య = అవలంబించి, అవశం = అస్వతంత్రమైన, ఇమం = ఈ, కృత్స్నం = సమస్తమైన, భూతగ్రామం = భూతసముదాయమును, పునః పునః = మరల మరల, ప్రకృతేః = ప్రకృతియొక్క, వశాత్ = వశమువలనను, విసృజామి = సృజించుచున్నాను.

తా. స్వీయమైన ప్రకృతి ననుసరించి అస్వతంత్రమైన సమస్తభూతములను ప్రకృతివశమునను మరలమరల బుట్టించుచున్నాను.

న చ మాంతాని కర్మాణి నిబధ్నంతి ధనంజయ!
ఉదాసీనవ దాసీన మసక్తం తేషు కర్మసు. ౯

టీ. హే ధనంజయ = ఓ అర్జునా!, తేషు = ఆ, కర్మసు = కర్మలయందు, అసక్తం = సంగము లేనివాడను, ఉదాసీనవత్ = తటస్థునివలె, ఆసీనం + చ = ఉన్నవాడనునగు, మాం = నన్ను, తాని = ఆ, కర్మాణి = కర్మలు, న + నిబధ్నంతి = బంధింపవు.

తా. ఆకర్మలయందు సంగము లేక తటస్థునివలె నున్న నన్ను, ఆకర్మలు బంధింపవు.

మయాధ్యక్షేణ ప్రకృతి స్సూయతే సచరాచరమ్,
హేతునాఽనేన కౌంతేయ! జగ ద్విపరివర్తతే. ౧౦

టీ. హేకౌంతేయ = ఓఅర్జునా! అధ్యక్షేణ = అధ్యక్షుడనైన, మయా = నాచేతను, ప్రకృతిః = ప్రకృతి, సచరాచరం = చరాచరములను, సూయతే = కను చున్నది. అనేన = ఈ, హేతునా = కారణముచేతను, జగత్ = జగత్తు, విపరి వర్తతే = ప్రవర్తించుచున్నది.

తా. ఓ అర్జునా! నాయధ్యక్షతచేతనే చరాచరభూతములను ప్రకృతి కను చున్నది. ఆ కారణముచేతనే జగత్తు ప్రవర్తించుచున్నది.

వి. అధ్యక్షేణ = సాక్షీభూతత్వముచేత (శం); నియమముచేత (రా).

అవజానంతి మాం మూఢా మానుషీం తను మాశ్రితమ్,
పరం భావ మజానంతో మమ భూతమహేశ్వరమ్. ౧౧

టీ. మమ = నాయొక్క, పరం = ఉత్తమమైన, భావం = భావమును, భూతమహేశ్వరం = భూతములనియంతను, అజానంతః = తెలియని, మూఢాః = మూఢులు, మానుషీం = మనుష్యసంబంధమైన, తనుం = దేహమును, ఆశ్రితం = ఆశ్ర యించిన, మాం = నన్ను, అవజానంతి = అవమానించుచున్నారు.

తా. భూతమహేశ్వరుడ నగు నా యుత్తమభావము నెరుంగని యజ్ఞానులు, మనుష్యదేహము నాశ్రయించిన నన్నవమానించుచున్నారు.

వి. పరం భావం = ఉత్కృష్టమైన పరమాత్మ తత్వమును, (శం); అపార కారుణ్య వాత్సల్యాదులచే నవతరించినట్టి మనుష్యత్వ సమాశ్రయణరూప మైన యీ పరంభావమును-ఆత్మభావమును (రా).

భూతమహేశ్వరం = సర్వభూతములకు నాత్మ నగు వానిని (శం); సర్వజ్ఞుని, సత్యసంకల్పుని, జగదేకకారణభూతుని (రా); భూతంబును, మహత్తును, ఈశ్వరు డును నైనవానిని (మధ్వ). భూతాధిపతియైన ఆత్మను.

మోఘాశా మోఘకర్మాణో మోఘజ్ఞానా విచేతసః,
రాక్షసీ మాసురీం చైవ ప్రకృతిం మోహినీం శ్రితాః. ౧౨

టీ. మోఘాశాః = వ్యర్థములైన ఆశలు గలవారును, మోఘకర్మాణః = వ్యర్థము లైన కర్మలు గలవారును, మోఘజ్ఞానాః = వ్యర్థము లైన జ్ఞానము గలవారును, విచే తసః = అవివేకులును, మోహినీం = మోహజనకమైనట్టిదియును, రాక్షసీం = రాక్షస

సంబంధ మైనట్టిదియును, ఆసురీం = ఆసురస్వభావ మైనట్టిదియు నను, ప్రకృతిం + ఏవ = స్వభావమునే, శ్రితాః = ఆశ్రయించినవా రగుచున్నారు.

తా. వ్యర్థమైన కోరికలు గలవారును, వ్యర్థమైన కర్మలను జేసెడివారును, అజ్ఞానులును, అవివేకులును, రాక్షససంబంధమును ఆసురసంబంధమును సమ్మోహకర మును నైన ప్రకృతిని పొందుచున్నారు.

వి:— రాక్షసీం = క్రూరస్వభావము. ఆసురీం = దురాశాస్వభావము.

మహాత్మాన స్తు మాం పార్థ! దైవీం ప్రకృతి మాశ్రితాః,
భజం త్యనన్యమనసో జ్ఞాత్వా భూతాది మవ్యయమ్. ౧౩

టీ. హేపార్థ = ఓఅర్జునా !, మహాత్మానః + తు = మహాత్ములైతే, దైవీం = సాత్వికమైన, ప్రకృతిం = స్వభావమును, ఆశ్రితాః = ఆశ్రయించినవార లగుచు భూతాదిం = జగత్తునకు కారణమైన, మాం = నన్ను, జ్ఞాత్వా = తెలిసికొని, అనన్య మనసః = ఏకాగ్రచిత్తులై, భజంతి = భజించుచున్నారు.

తా. ఇక మహాత్ముల సంగతిని వినుము. వారు దైవప్రకృతిని ఆశ్రయించి, వారై నన్ను భూతములకు కారణముగను నాశరహితునిగను తెలిసికొని యోగయుక్తు లై భజించుచున్నారు.

ఆత్మయోగులు నిరర్థకము లైన కామాదుల నాశ్రయింపక దైవప్రకృతి నాశ్రయించుచు, ఆత్మను (బ్రహ్మవిద్యను) ఏకాగ్రచిత్తముతో సేవించుచున్నారు.

సతతం కీర్తయంతో మాం యతంత శ్చ దృఢవ్రతాః,
నమస్యంత శ్చ మాం భక్త్యా నిత్యయుక్తా ఉపాసతే. ౧౪

టీ. సతతం = ఎల్లప్పుడును, మాం = నన్ను, కీర్తయంతః + చ = సంకీర్తనము చేయువారును, యతంతః = ప్రయత్నించువారును, దృఢవ్రతాః = దృఢమైన వ్రత ములను చేయువారును, యతంతః = ప్రయత్నించువారును, దృఢవ్రతాః = దృఢమైన వ్రతములను చేయువారును, భక్త్యా = భక్తిచేతను, మాం = నన్ను, నమస్యంతః + చ = నమస్కరించెడివారును నైన, నిత్యయుక్తాః = నిత్యయోగులు, మాం = నన్ను, ఉపా సతే = సేవించుచున్నారు.

తా. ఎల్లప్పుడును నన్ను సంకీర్తనము చేసెడివారును, ప్రయత్నించువారును, దృఢవ్రతులును, నన్ను భక్తితో నమస్కరించెడివారును నైన నిత్యయోగులు నన్ను సేవించుచున్నారు.

జ్ఞానయజ్ఞేన చాప్యన్యే యజంతో మా ముపాసతే,
ఏకత్వేన పృథక్త్వేన బహుధా విశ్వతోముఖమ్. ౧౫

టీ. అన్యే + అపి = మఱి కొందఱు, విశ్వతోముఖం = సర్వాత్మకుడ నైన, మాం = నన్ను, జ్ఞానయజ్ఞేన = జ్ఞానయజ్ఞముచేతను, ఏకత్వేన = ఏకముగను, పృథక్త్వేన = భిన్నముగను, బహుధా = అనేకవిధములుగను, యజంతః = పూజించుచు, ఉపాసతే = ఉపాసించుచున్నారు.

తా. మఱి కొందరు జ్ఞానయజ్ఞముచేతను విశ్వాత్మకుడ నైన నన్ను ఏక స్వరూపునిగను, బహురూపునిగను, నానావిధములను పూజించుచు నుపాసన చేయుచున్నారు.

అహం క్రతురహం యజ్ఞస్స్వధాహ మహ మౌషధమ్,
మంత్రోఽహ మహ మేవాజ్య మహ మగ్ని రహం హుతమ్. ౧౬

టీ. అహం = నేను, క్రతుః = క్రతువును. అహం = నేను, యజ్ఞః = యజ్ఞమును. అహం = నేను, స్వధా = పిండమును. అహం = నేను, ఔషధం = ఔషధమును. అహం = నేను, మంత్రః = మంత్రమును. అహం = నేను, ఆజ్యం = హవిస్సును. అహం = నేను, అగ్నిః = అగ్నిహోత్రమును. అహం + ఏవ = నేనే, హుతం = హోమకర్మను.

తా. నేనే క్రతువును, యజ్ఞమును, పితృపిండమును, ఔషధమును, మంత్రమును, హవిస్సును, అగ్నిహోత్రమును, హోమకర్మమును నైయున్నాను.

యజ్ఞములు :— పంచమహాయజ్ఞములు, క్రతువులు – అగ్నిష్టోమాదులు.

పితాఽహ మస్య జగతో మాతా ధాతా పితామహాః,
వేద్యం పవిత్ర మోంకార ఋక్సామ యజు రేవచ. ౧౭

టీ. అస్య = ఈ, జగతః = జగత్తునకు, అహం = నేను, పితా = తండ్రిని, మాతా = తల్లిని, ధాతా = సృష్టికర్తను, పితామహాః = తాతను, వేద్యం = తెలిసి కొనదగిన, పవిత్రం = పవిత్రమైన, ఓంకారః = ప్రణవమును, ఋక్సామ యజురేవచ = ఋగ్వేద, సామవేద యజుర్వేదములును.

తా. ఈ జగత్తునకు తండ్రిని, తల్లిని నేనే. సృష్టికర్తను, బ్రహ్మ ప్రజాపతి కర్తను నేనే. పవిత్రమైన ప్రణవమును ఋగ్వేద యజుర్వేద సామవేదములును నేనే సుమా.

గతి ర్భర్తా ప్రభు స్సాక్షీ నివాస శ్శరణం సుహృత్,
ప్రభవ:ి ప్రళయ:ి స్థానం నిధానం బీజ మవ్యయమ్. ౧౮

టీ. గతిః = గతియును, భర్తా = భరించువాడను, ప్రభుః = ప్రభువను, సాక్షీ = సాక్షిని, నివాసః = నివాసమును, శరణం = ఆశ్రయమును, సుహృత్ = మిత్రుడను, ప్రభవః = సృష్టికర్తను, ప్రళయః = వినాశకరుడను, స్థానం = స్థితికర్తను, నిధానం = నిక్షేపమును, అవ్యయం = నాశనములేని, బీజం = మూలకారణమును (నేనే అయియున్నాను).

తా. ఈజగత్తునకు నేనే గతిని, భర్తను, ప్రభువును, సాక్షిని, నివాసస్థానమును, ఆశ్రయమును, మిత్రుడను, సృష్టిస్థితిలయకర్తను, నిధానమును, నాశము లేని బీజము నైయున్నాను.

తపా మ్యహ మహం వర్షం నిగృహ్ణో మ్యుత్సృజామి చ,
అమృతం చైవ మృత్యు శ్చ స దన చ్చాహ మర్జున! ౧౯

టీ. హే అర్జున = ఓయర్జునా!, అహం = నేను, తపామి = తపింపజేయుచున్నాను. అహం = నేను, వర్షం = వర్షమును, నిగృహ్ణామి = నిలుపుచున్నాను, ఉత్సృజామి + చ = కురియించుచున్నాను. అమృతం + చ + ఏవ = అమృతమును, మృత్యుశ్చ = మృత్యువును, సత్ = సత్తును, అసత్ + చ = అసత్తును, అహం + ఏవ = నేనేను.

తా. ఓ యర్జునా! నేను వేడిని గలుగజేయుచున్నాను; వానను నిలుపుచున్నాను, కురియించుచున్నాను; అమృతమును మృత్యువును నేనే; సదసత్తులును నేనేను.

ఆత్మరూపమునను అమృతము.

త్రైవిద్యా మాం సోమపా:ి పూతపాపా యజ్ఞై రిష్ట్వా స్వర్గతిం ప్రార్థయంతే
తే పుణ్యమా సాద్యసు రేంద్రలోక మశ్నంతి దివ్యాన్దివి దేవభోగాన్.

టీ. త్రైవిద్యాః = వేదాధ్యయనపరులు, యజ్ఞైః = యజ్ఞములచేతను, మాం = నన్ను, ఇష్ట్వా = పూజించి, సోమపాః = సోమపానము చేసినవారై, పూతపాపాః = పరిశుద్ధము చేయబడిన పాపములు గలవారై, స్వర్గతిం = స్వర్గలోకస్థితిని, ప్రార్థయంతే = ప్రార్థించుచున్నారు. తే = వారు, పుణ్యం = పుణ్యప్రదమయిన, సురేంద్రలోకం =

దేవేంద్రలోకమును, ఆసాద్య = పొంద, దివి=స్వర్గమునందు, దివ్యాన్ = దివ్యములైన, దేవభోగాన్ = దేవతాభోగములను, అశ్నంతి = అనుభవించుచున్నారు.

తా. వేదాధ్యయనపరులు యజ్ఞములచేతను నన్ను పూజించి సోమపానము చేసి పాపవిముక్తులై స్వర్గస్థితిని ప్రార్థించు చున్నారు. వారు పుణ్యప్రదమైన దేవేంద్ర లోకమునందు దివ్యభోగముల ననుభవించుచున్నారు.

తే తం భుక్త్వా స్వర్గలోకం విశాలం క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి,
ఏవం త్రయీధర్మ మనుప్రపన్నా గతాగతం కామకామా లభంతే.౨౧

టీ. తే = వారు, తం = ఆ, విశాలం = విస్తారమైన, స్వర్గలోకం = స్వర్గ లోక సౌఖ్యములను, భుక్త్వా = అనుభవించి, పుణ్యే = పుణ్యము, క్షీణే (సతి) = అంతము నొందగానే, మర్త్యలోకం = మానవలోకమును, విశంతి = ప్రవేశించుచు న్నారు. ఏవం = ఈరీతిగాను, త్రయీధర్మం = వైదికకర్మలను, అనుప్రపన్నాః = అనుష్ఠించెడివారలు, కామకామాః = కోరికలు గలవారలై, గతాగతం = జననమరణ ములను, లభంతే = పొందుచున్నారు.

తా. వైదిక కర్మానుష్ఠానపరులు స్వపుణ్యసదృశముగను స్వర్గమునందు దివ్య సౌఖ్యముల ననుభవించి పుణ్యము ముగియగానే తిరిగియు మానవజన్మము నెత్తుదురు. ఈరీతిగా వైదిక కర్మపరాయణులు వారి కోరికలను పొందుచు రాకపోకలను (జనన మరణములను) పొందుచున్నారు.

అనన్యా శ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే,
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహా మ్యహమ్. ౨౨

టీ. అనన్యాః = ఏకాగ్రచిత్తులై, మాం = నన్ను, యే = ఎట్టి, జనాః = జనులు, చింతయంతః = స్మరించుచున్నవారలై, పర్యుపాసతే = సేవించుచున్నారో, నిత్యాభియుక్తానాం = సర్వదా నాయం దభియుక్తులైన, తేషాం = వారలయొక్క, యోగక్షేమం = యోగక్షేమములను, అహం = నేను, వహామి = వహించుచున్నాను.

తా. ఎవ రేకాగ్రచిత్తముతో నన్ను చింతించుచు సేవించుచుందురో నా యం దభియుక్తులైనవారియొక్క యోగక్షేమములను నేను వహించుచున్నాను.

వి. అనన్యాః - భిన్నభావము లేకను పరమేశ్వరుని నాత్మనుగా నెఱింగినవారై (శం); నా ధ్యానము తప్ప నితర ప్రయోజనము లేనివారై (రా). ఇతరమును చింతింపనివారై.

యే జనాః - ఏసన్నాస్యములు (శం); ఏమహాత్ములు (రా). నిత్యాభియుక్తానాం :—నిత్యము నన్నే భక్తితో ధ్యానించువారలకు (శం); నాయందు నిత్యానుసంధానమును గోరువారికి (రా); నిత్యమును సర్వత్ర యుక్తులైనవారికి (మధ్వ), యోగక్షేమం - పొందనిది పొందుట పొందినది రక్షించుట (శం), మత్ప్రాప్తిరూపమును యోగమును, అపునరావృత్తిరూపమైన క్షేమమును (రా).

యేఽప్యన్యదేవతాభక్తా యజంతే శ్రద్ధయాన్వితాః,
తేఽపి మా మేవ కౌంతేయ! యజం త్యవిధిపూర్వకమ్. ౨౩

టీ. హే కౌంతేయ = ఓ యర్జునా!, యే + అపి = ఎవరైతే, అన్యదేవతా భక్తాః = ఇతర దేవతల భక్తులై, శ్రద్ధయా=వారిని శ్రద్ధతో, అన్వితాః=కూడినవారై, యజంతే= పూజించుచున్నారో, తే + అపి = వారును, మాం + ఏవ = నన్నే, అవిధిపూర్వకం = అవిధిపూర్వకముగను, యజంతి = పూజించుచున్నారు.

తా. ఓయర్జునా! ఎవరైతే ఇతరదేవతల భక్తులై వారిని శ్రద్ధతో పూజించుచున్నారో వారును నన్నే అవిధిపూర్వకముగ భజించుచున్నారు.

వి. అవిధిపూర్వకం = అజ్ఞానముతో (శం); ఇంద్రాది దేవతల కాత్త యను పరమపురుషు నారాధింపక కేవల మింద్రాదిదేవతల నారాధించెడి బుద్ధితో (రా).

అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభు రేవ చ,
న తు మా మభిజానంతి తత్త్వేనాత శ్చ్యవంతి తే. ౨౪

టీ. అహం + హి=నేను, సర్వయజ్ఞానాం=సమస్త యజ్ఞములకును, భోక్తా + చ=భోక్తను, ప్రభుః + ఏవ + చ = ప్రభువునుగూడ. తు = అయినను, తే = వారు, మాం = నన్ను, తత్త్వేన = యథార్థముగను, న + అభిజానంతి = ఎఱుగరు, అతః = అందువలనను, చ్యవంతి = పడిపోవుచున్నారు.

తా. సకల యజ్ఞములకును భోక్తను, అధిపతిని నేనే. కాని యజ్ఞముచేయు వారు నన్ను యథార్థముగను గ్రహింపక జననమరణములకు పాలగుచున్నారు.

యాంతి దేవవ్రతా దేవాన్ పిత్ర్యాన్ యాంతి పితృవ్రతాః,
భూతాని యాంతి భూతేజ్యా యాంతి మద్యాజినోఽపి మామ్. ౨౫

టీ. దేవవ్రతాః = దేవతల నారాధించువారు, దేవాన్ = దేవతలను, యాంతి= పొందుచున్నారు. పితృవ్రతాః = పితృపూజను జేయువారు, పిత్ర్యాన్ = పితరులను,

యాంతి = పొందుచున్నారు. భూతేజ్యాః = భూతములను బూజించువారు, భూతాని = భూతములను, యాంతి = పొందుచున్నారు. మద్యాజినః + అపి = నన్ను పూజించెడివారును, మాం = నన్ను, యాంతి = పొందుచున్నారు.

తా. దేవతలను పూజించెడివారు దేవతలను, పిత్రుదేవతలను బూజించెడివారు పిత్రుదేవతలను, భూతముల నారాధించెడివారు భూతములను పొందుచున్నారు. నన్ను సేవించెడివారు నన్నే పొందుచున్నారు.

జీవజాలము లేభావము నారాధించునో ఆ భావార్థరూపమైన ఫలము గలుగుచున్నది. ఆత్మయోగారాధనము నిత్యమైన బ్రహ్మవిద్యను, ఆత్మేతరారాధన మనిత్యమైన దేవభూతాదిఫలమును సమకూర్చుచున్నవి.

పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి
త దహం భక్త్యుపహృత మశ్నామి ప్రయతాత్మనః. ౨౬

టీ. యః = ఎవడు, భక్త్యా = భక్తితో, పత్రం = ఆకునో, పుష్పం = పువ్వునో, ఫలం = పండునో, తోయం = ఉదకమునో, మే = నాకు, ప్రయచ్ఛతి = సమర్పించునో, ప్రయతాత్మనః = ఆపరిశుద్ధాత్మునియొక్క, భక్త్యుపహృతం = భక్తిపూర్వకముగ సమర్పింపబడినటువంటి, తత్ = ఆపత్రాదికమును, అహం = నేను, అశ్నామి = తినుచున్నాను.

తా. ఎవడు భక్తిపూర్వకముగను పత్రమునైనను, పువ్వునైనను, పండునైనను, ఉదకమునైనను నాకు సమర్పించుచున్నాడో ఆట్టి పరిశుద్ధాత్ముడు భక్తిపూర్వకముగను సమర్పించిన ఆ పత్రఫలాదులను నే నారగింతును.

పరిశుద్ధాత్ములు సమర్పించెడి పత్రపుష్పాదులును యజ్ఞశిష్టములై ఆత్మార్పణము లగుచున్నవి.

యత్కరోషి యదశ్నాసి యజ్జుహోషి దదాసి యత్,
యత్తపస్యసి కౌంతేయ! తత్కురుష్వ మదర్పణమ్. ౨౭

టీ. కౌంతేయ = ఓయర్జునా!, యత్ = దేనిని, కరోషి = చేయుచున్నావో, యత్ = దేనిని, అశ్నాసి = తినుచున్నావో, యత్ = దేనిని, జుహోషి = హోమము చేయుచున్నావో, యత్ = దేనిని, దదాసి = దానము చేయుచున్నావో, యత్ = దేనిని, తపస్యసి = తపస్సుచేయుచున్నావో, తత్ = దాని నంతయును, మదర్పణం = నాకర్పింపబడినదానినిగను, కురుష్వ = చేయుము.

తగ

తా. నీవు చేయుకర్మములను, భుజించెడి ఆహారమును, చేసెడి హోమములను, ఇచ్చెడి దానములను, ఆచరించెడి తపస్సును ఇంత యేల? సకలమును నాకర్పణము చేయుము.

కేహేంద్రియాదికృతము లగు సమస్తకర్మములను ఆత్మార్పణము చేయుము.

శుభాశుభఫలై రేవం మోక్ష్యసే కర్మబంధనైః,
సన్న్యాసయోగయుక్తాత్మా విముక్తో మా ముపైష్యసి. ౨౮

టీ. ఏవం = ఈరీతిని, శుభాశుభఫలైః = శుభాశుభఫలములను గలుగజేసెడి, కర్మబంధనైః = కర్మబంధములచేతను, మోక్ష్యసే = విడువబడుదువు. సన్న్యాసయోగయుక్తాత్మా = సన్న్యాసయోగముతో గూడిన ఆత్మగలవాడవై, విముక్తః = బంధరహితుడవై, మాం = నన్ను, ఉపైష్యసి = పొందగలవు.

తా. ఈరీతిని కర్మలను నాకర్పణము చేయుటవలన పుణ్యపాప ఫలరూపము లైన కర్మబంధములనుండి విడువబడుదువు. సన్న్యాసయోగ యుక్తాత్ముడవై నన్ను పొందగలవు.

నిష్కామకర్మయోగి కర్మముల నాత్మార్పణముగ జేయుచు కర్మబంధనము లేకుండ విముక్తుడగుచున్నాడు.

సమోఽహం సర్వభూతేషు న మే ద్వేష్యోఽస్తి న ప్రియః,
యే భజంతి తు మాం భక్త్యా మయి తే తేషు చాఽప్యహమ్. ౨౯

టీ. అహం = నేను, సర్వభూతేషు = సమస్తభూతములయందును, సమః = సముడను, మే = నాకు, ద్వేష్యః = శత్రువు, న+అస్తి = లేడు, ప్రియః = ఇష్టుడును, న = లేడు. యేతు = ఎవరైతే, మాం= నన్ను, భక్త్యా = భక్తితోను, భజంతి= భజించుచున్నారో, తే = వారు, మయి = నాయందు (ఉందురు), తేషు + చ = వారియందును, అహం + అపి = నేనును (ఉందును).

తా. నేను సర్వభూతములయందును సముడ నయియున్నాను. నాకిష్టుడును అనిష్టుడును లేరు. ఎవరైతే నన్ను భక్తితో సేవించుచుందురో వారు నాయం దుందురు, నేనును వారియం దుందును.

ఆత్మ సకలభూతములయందును సమముగ నున్నది. ఆత్మ కిష్టానిష్టములు లేవు. ఏభూత మాత్మయం దనన్యమైన భక్తిని గలిగి యుండునో ఆభూతమునం దాత్మప్రకాశమును కలుగజేయును. వారు మహాత్ములు.

అపి చేత్సుదురాచారో భజతే మా మనన్యభాక్,
సాధు రేవ స మంతవ్య స్సమ్యగ్వ్యవసితో హి సః. 30

టీ. సుదురాచారః + అపి = మిక్కిలి దురాచారము గలవాడయినను, అనన్యభాక్ = ఇతరాశ్రయమును గోరనివాడై, మాం = నన్ను, భజతే + చేత్ = భజించు వెడల, సః = వాడు, సమ్యక్ = స్థిరమైన, వ్యవసితః + హి = చిత్తముగలవాడు గావున, సాధుః + ఏవ = సాధువే యని, మంతవ్యః = తలంపదగినవాడు.

తా. మిగుల దురాచారు డైనవాడును నితరమును సేవింపక నన్నే సేవించి వచ్చిన సమాహితచిత్తము గలవా డైనయతడు సాధువుగనె యెంచబడును.

ఆత్మయోగపరాయణులకు సామాన్యాచారములు ప్రతిబంధకములు గావు. ఉత్తమయోగాశ్రయమునందు సామాన్యధర్మము లన్నియును నుపరతిని పొందు చున్నవి.

క్షిప్రం భవతి ధర్మాత్మా శశ్వచ్ఛాంతిం నిగచ్ఛతి,
కౌంతేయ! ప్రతిజానీహి న మే భక్తః ప్రణశ్యతి. 31

టీ. (సః = అట్టివాడు), క్షిప్రం = శీఘ్రముగాను, ధర్మాత్మా = ధర్మాత్ముడు, భవతి = అగుచున్నాడు. శశ్వత్ = స్థిరమైన, శాంతిం = శాంతిని, నిగచ్ఛతి = పొందు చున్నాడు. హేకౌంతేయ = ఓయర్జునా!, మే = నాయొక్క, భక్తః = భక్తుడు, న + ప్రణశ్యతి + ఇతి = నాశమును బొంద డని, ప్రతిజానీహి = ప్రతిజ్ఞను ఒనర్చుము.

తా. ఆత్మధ్యానపరాయణుడు శీఘ్రముగను ఆత్మధర్మజ్ఞు డగుచున్నాడు; తద నంతరము స్థిరమైన శాంతిని బొందుచున్నాడు. ఓ యర్జునా! నాభక్తు డెన్నటికిని నాశనమును బొంద డని ప్రతిజ్ఞ చేయుము.

ఆత్మభక్తు డాత్మధర్మజ్ఞుడై శాంతిని బొందుచున్నాడు. ఆత్మధర్మజ్ఞునకు నాశనము లేదు.

మాం హి పార్థ! వ్యపాశ్రిత్య యేఽపి స్యుః పాపయోనయః,
స్త్రియో వైశ్యా స్తథా శూద్రా స్తేఽపి యాంతి పరాం గతిమ్. 32

టీ. హేపార్థ = ఓ యర్జునా!, మాం = నన్ను, వ్యపాశ్రిత్య = విశేషముగ నాశ్రయించి, పాపయోనయః = పాపాత్ములు, యే = ఎవరు, స్యుః + అపి =

అయినను, స్త్రియః = స్త్రీలును, వైశ్యాః = వైశ్యులును, తథా = ఆలాగే, శూద్రాః= శూద్రులును, తే + అపి = అట్టివారును, పరాం = ఉత్తమమైన, గతిం = గతిని, యాంతి = పొందుచున్నారు.

తా. పాపపుజన్మముల నెత్తినవా రైనను స్త్రీలును, వైశ్యులును, శూద్రులును అయినను నన్నే లెస్సగా నాశ్రయించినవా రైనచో ఉత్తమమైన పదమును (మోక్షమును) పొందుచున్నారు.

వి. పాపయోనయః = టీకాకారులు వేదబాహ్యులను, వైదిక కర్మ విదూరులను పూర్వమీమాంసాశాస్త్రానుసారముగను పాపయోనులందు జేర్చిరి.

ఆత్మయోగమే మహాపాపులకును జాతి మత కుల భేదము లేని తరణోపాయ మని తెలుపబడుచున్నది.

కిం పున ర్బ్రాహ్మణాః పుణ్యా భక్తా రాజర్షయ స్తథా,
అనిత్య మసుఖం లోక మిమం ప్రాప్య భజస్వ మామ్. 33

టీ. పుణ్యాః = పుణ్యాత్ములైనట్టియును, భక్తాః = భక్తులైనట్టియును, బ్రాహ్మణాః = బ్రాహ్మణులును, తథా = అటులే, రాజర్షయః = రాజర్షులును (విమ యమై), కింపునః = ఏమి చెప్పవలయును? అనిత్యం = నిత్యము కానిదియును, అసుఖం = సుఖము లేనిదియు నగు, ఇమం = ఈ, లోకం = లోకమును, ప్రాప్య = పొందినవాడవై, మాం = నన్ను, భజస్వ = భజింపుము.

నాభక్తులైన పాపాత్ములే మోక్షమును పొందునపుడు పుణ్యాత్ములును, భక్తులునునైన బ్రాహ్మణులను రాజర్షులనుగుఱించి ఏమి చెప్పవలయును? ఇహలోక మనిత్యమును సుఖరహితమును. నన్ను భజించి ముక్తుడ వగుము.

ఆత్మభక్తియే ముక్తిదాయక మగునపుడు ఆత్మానుభవము గల యోగులు ముక్తులగుదు రని వేఱె చెప్పనవసరము లేదు. ఆత్మానుభవముగల నీవాత్మయోగారూఢుడవై కృతార్థుడవు కమ్ము.

వి. పుణ్యాః – శంకరులు బ్రాహ్మణులకు మాత్రమ: విశేషణము చేసిరి. రామానుజులు 'పుణ్యాః, భక్తాః' బ్రాహ్మణులకు రాజర్షులకును విశేషణము చేసిరి.

*లోకం = ఇహలోకము, అనిత్యం = అనిత్యమును, అసుఖం = సుఖరహిత మును, ఇమం = ఈ యోగమును, ప్రాప్య = పొంది, మాం = నన్ను, భజస్వ = భజింపుము.

మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు,
మా మే వైష్యసి యుక్త్వైవ మాత్మానం మత్పరాయణః. 34

టీ. మన్మనాః = నాయందే మనస్సుగలవాడవును, మద్భక్తః = నాభక్తుడవును, మద్యాజీ = నన్నే పూజించువాడవును, భవ = కమ్ము. మాం = నన్నే, నమస్కురు = నమస్కరింపుము. ఏవం = ఇటులు, ఆత్మానం = ఆత్మను, యుక్త్వా = నియోగించి, మత్పరాయణః, = నాయందు మనస్సు గలవాడవై, మాం + ఏవ = నన్నే, ఏష్యసి = పొందగలవు.

తా. మనస్సును నాయందు నిలుపుము; నాభక్తుడవు కమ్ము; నన్నే పూజింపుము; నన్నే నమస్కరింపుము. ఈరీతిగను నన్ను (ఆత్మను) నియోగించి నాయెడ తత్పరుడవై నన్నే పొందుదువు.

మనస్సును బుద్ధిని చిత్తమును దశేంద్రియములను నియమించి ఆత్మయందు నిలిపి ఆత్మపరాయణుడవైనయెడల ఆత్మయోగివి కాగలవు.

ఆత్మసంయమయోగమునందలి ౪౭-వ శ్లోక మిభావమును పరిస్ఫుటము చేయుచున్నది.

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే రాజవిద్యారాజగుహ్యయోగో నామ నవమోఽధ్యాయః.

ఇటులు ఉపనిషత్తులును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదమును నగు భగవద్గీతలయందు రాజవిద్యా రాజగుహ్య యోగమనెడి తొమ్మిదవ యధ్యాయము.

ఈ యధ్యాయారంభమునం దీ విషయము కొంతవఱకు వివరింపబడినది. సుదురాచారు డైనను యోగయుక్తాత్ముడు ధర్మాత్ముడై అత్మయోగపరాయణుడై బ్రహ్మత్వమును బొందుచున్నాడు.

ప్రవృత్తియందు నిరంతరము నిమగ్నులైన మనుజులకు ప్రవృత్తి స్వరూపము సర్వకాలసర్వావస్థలయందును సమ్మోహమును గలుగ జేయుట సహజము. విషయారాధనమునందు గల భ్రాంతి ఆత్మారాధనమునందు గలుగకున్నది. భగవంతుడు సర్వత్ర ప్రత్యక్షముగ ప్రకృతి కాధారభూతుడుగ నున్నను సంకుచితమైన ప్రకృతిస్వరూపములు చిత్తము నాకర్షించుచున్నవి. చిత్తాకర్షణకరము లైన ప్రకృతి స్వరూపముల నారాధించుచుం ఆత్మారాధనమును చేయగల విధము నీ యోగము తెలుపుచున్నది. యజ్ఞ దాన ధర్మములను చేయుచున్నను, ఆత్మార్పణము చేసినచో కర్మప్రతిబంధకము కలుగదు. సకలజనులును జాతి, లింగ, మత, కులభేదములు లేక మోక్షార్హులు. ఈవిధముగ ఏభక్తుడు భగవంతుని ఏ విధముగ నారాధించునో తదనురూపమైన ఫలమును పొందుచున్నాడు. పాపపుణ్యభేదము లేక భక్తునకు భగవదనుగ్రహము గలుగుచున్నది. భగవదనుగ్రహము గల భక్తులకు అతిజ్ఞానము గలుగుచున్నది.

శ్రీమద్భగవద్గీత

విభూతియోగ వివరణము

జగత్తునం దనంతము లైన విభూతులు జనుల నాకర్షించు చున్నవి. జగత్తు వ్యష్టిసమష్టిరూపముల ననంతముగ గనుపట్టు చున్నను అనిత్య మని తెలుపబడినది. సర్వభూతములయందును సమ మైయున్న ఆత్మ నిత్య మనియును తెలుపబడినది. ఆత్మయోగలక్షణ ములు, ఆత్మయోగవిధానము, ఆత్మయోగఫలము వివరింపబడినవి. ఆత్మయోగులు, బ్రహ్మనిర్వాణమును బ్రహ్మత్వమును పొందగల విధము తెలుపబడినది. ఈశ్వరవిభూతులు, ౭, ౯-అధ్యాయములందు దెలుపబడినను, విజయునకు నిశ్చలయోగప్రవృత్తి గలుగుటకు విభూతియోగాధ్యాయముద్వారా ఆత్మయోగమహత్త్వము - అష్ట సిద్ధులు, మహావిభూతులు-వీనిద్వారా భగవద్యోగమును గ్రహించగల విధ మీ యధ్యాయమునందు వివరింపబడినది. ఆత్మయోగానుభవము నందే విభూతియోగానుభవమును సాధ్యము, అని పరిస్ఫుటము చేయ బడుచున్నది.

భగవద్విభూతులను శ్రీ వేదవ్యాసభగవానుడు వేదవేదాం గములందును, అష్టాదశపురాణములందును, అనంతనామరూప ఇతి హాసరూపములను వివరించెను. అయినను తృప్తిని జెందక సంశ యాత్ముడై భాగవతమును భగవద్విభూతులను వర్ణించుటకు వ్రాసినా డని ఇతిహాసము గలదు. శ్రీకృష్ణుడు ప్రత్యక్షముగ దగ్గరనుండి తన విభూతులను చెప్పుచున్నను అర్జునునకు తృప్తి గలుగకను ఆత్మ విభూతులను తిరిగియు చెప్పమని కోరుచున్నాడు. భగవద్విభూతులు స్వానుభవమువలన జ్ఞేయములు. అయినను బాహ్యములును, సగుణ ములు సైన మహావిభూతుల సాధనమునను పరమాత్మను గ్రహింప గలవిధమును అర్జునునకు విభూతియోగరూపమునను శ్రీ కృష్ణు డుప దేశించుచున్నాడు.

శ్రీమద్భగవద్గీత

పదియవ అధ్యాయము—విభూతియోగము

శ్లోకవివరణము:—౧-౧౪ విభూతియోగ మాహాత్మ్యము విషయమై శ్రీ కృష్ణార్జున సంవాదము. ౧౫-౪౧ నేను సర్వభూతముల యందును ఆత్మను, విద్యలయం దధ్యాత్మవిద్యను, రుద్రులయందు శంకరుడను, వృష్ణులయందు వాసుదేవుడను, పాండవులయందు ధనంజయుడను. విశ్వమునందు విభూతిగలదంతయును మత్తేజోంశ సంభవము. ఈ సమస్తజగత్తును నా యేకాంశము చేతనే వ్యాప్తమై యున్నది.

శ్రీ భగవానువాచ: భగవంతుడు చెప్పెను:—

భూయ ఏవ మహాబాహో! శృణు మే పరమం వచః,
యత్తేఽహం ప్రీయమాణాయ వక్ష్యామి హితకామ్యయా. ౧

టీ. హేమహాబాహో = ఓ యర్జునా!, ప్రీయమాణాయ = ప్రీతిని బొందుచున్న, తే = నీకొఱకు, హితకామ్యయా = హితమును గోరుటచేతను, అహం = నేను, యత్ = ఏ, వచః = వాక్యమును, వక్ష్యామి = చెప్పదునో, (తత్ = ఆ), పరమం = ఉత్తమమైన (వచః = మాటను), భూయః + ఏవ = మరలను, శృణు = వినుము.

తా. ఓ యర్జునా! ఈ యుపదేశమును నీవు సంప్రీతుడవై వినుచున్నావు గనుక నీ హితమును గోరి నేను చెప్పబోయెడి పరమోపదేశమును మరలను వినుము.

న మే విదుస్సురగణాః ప్రభవం న మహర్షయః,
అహమాదిర్హి దేవానాం మహర్షీణాం చ సర్వశః. ౨

టీ. మే = నాయొక్క, ప్రభవం = పుట్టుకను (ప్రభావమును), సురగణాః = దేవతాసమూహములు, న + విదుః = ఎఱుగరు. మహర్షయః = మహర్షులును, న + (విదుః) = ఎఱుగరు. అహం = నేను, దేవానాం = దేవతలకును, మహర్షీణాం చ = మహర్షులకును, సర్వశః = సమస్తవిధములను, ఆదిర్హి = మూలకారణమను గదా!

తా. నాయొక్క ప్రభావము దేవతలకును మహర్షులకును సైతము తెలియదు. నేనే దేవతలకును మహర్షులకును పుట్టుకకు సకలవిధములను కారణభూతుడను గదా!

ఇంద్రియములును మనోబుద్ధిచిత్తాహంకారములును నా ప్రభావము నెఱుగవు. నేనే వీనికి మూలకారణము.

వి. ప్రభవం—పుట్టుక; ప్రభావము.

యో మా మజ మనాదిం చ వేత్తి లోకమహేశ్వరమ్,
అసమ్మూఢ స మర్త్యేషు సర్వపాపైః ప్రముచ్యతే. 3

టీ. యః = ఎవడు, అజం = పుట్టుక లేనివాడను, అనాదిం = మొదలులేని వాడను, లోకమహేశ్వరం + చ = లోకనియంతను అగు, మాం = నన్ను, వేత్తి = తెలిసికొనుచున్నాడో, సః = వాడు, మర్త్యేషు = మానవులయందు, అసమ్మూఢః = అజ్ఞానము లేనివాడై, సర్వపాపైః = సమస్తపాపములచేతను, ప్రముచ్యతే = విడువబడు చున్నాడు.

తా. పుట్టుకయును మొదలును లేనివాడను, సర్వలోక నియంతను నైన నన్ను తెలిసికొనినవారు మానవులయందు జ్ఞానవంతులై సకలపాపములనుండియును విముక్తులగుచున్నారు.

వి. అనాదిం – ఆదిలేనివానిని (శం); హేయసంబంధప్రత్యనీకుడు (రా) చేష్టలు చేయించువాడును ఆదియును నగువాడును (మధ్వ).

వి. లోకమహేశ్వరం – లోకమునకు గొప్ప ఈశ్వరునిగా (శం); లోకేశ్వరుల కీశ్వరునిగాను (రా).

జననమును పుట్టుకయును లేనట్టియును సకల భూతనియంత యగునట్టియును అత్తను దెలిసినవాడు జ్ఞానవంతుడై పాపములనుండి విముక్తు డగుచున్నాడు.

బుద్ధిర్జ్ఞాన మసమ్మోహః క్షమా సత్యం దమశ్శమః,
సుఖం దుఃఖం భవో భావో భయం చాభయమేవ చ.
అహింసా సమతా తుష్టి స్తపో దానం యశోఽయశః,
భవంతి భావా భూతానాం మత్త ఏవ పృథగ్విధాః. 4

టీ. బుద్ధిః = నిశ్చయజ్ఞానము, జ్ఞానం = వస్తుజ్ఞానము, అసమ్మోహః = అప్రమత్తతయు, క్షమా = ఓరిమియు, సత్యం = సత్యము, దమః = బాహ్యేంద్రియనిగ్రహము, శమః = ఆంతరింద్రియనిగ్రహము, సుఖం = సుఖము, దుఃఖం = దుఃఖము, భవః =

ఉండుట, అభావః = లయము, భయం + చ = భయమును, అభయం + ఏవ + చ = అభయమునుకూడను, అహింసా = అహింసయు, సమతా = సర్వసమత్వము, తుష్టిః = తృప్తి, తపః = తపస్సు, దానం = దానము, యశః = కీర్తి, అయశః = అపకీర్తి, భూతానాం = భూతములయొక్క, పృథగ్విధాః = వివిధములైన, భావాః = భావములును, మత్తః + ఏవ = నావలననే, భవంతి = కలుగుచున్నవి.

తా. లోకమునందు సకలభూతములకును వివిధములైన భావములు నావలననే కలుగుచున్నవి. భూతములకు యుక్తాయుక్తవివేకము, విషయజ్ఞానము, ఓరిమి, సత్యము, నిగ్రహము, సుఖదుఃఖములు, జననమరణములు, భయాభయములు, భూతదయ, సర్వసమత్వము, సంతుష్టి, తపస్సు, దానము, కీర్త్య పకీర్తులు మొదలగు వివిధ భావములును నావలననే కలుగుచున్నవి.

మహర్షయ స్సప్త పూర్వే చత్వారో మనవ స్తథా,
మద్భావా మానసాజాతా యేషాంలోక ఇమాగి ప్రజాః. 6

టీ. లోకే = లోకమునందలి, ఇమాః = ఈ, ప్రజాః = ప్రజలు, యేషాం = ఎవరికి, జాతాః = పుట్టినారో, తే = ఆ, పూర్వే = పూర్వులైన, సప్త = ఏడుగురైన, మహర్షయః = మహర్షులును, తథా = అటులే, చత్వారః = నలుగురైన, మనవః = మనువులును, మద్భావాః = నా భావము గలవారును, మానసాః = మనస్సునందు పుట్టినవారునునై, జాతాః = పుట్టిరి.

తా. లోకమునందు పూర్వులైన సప్తమహర్షులును నలుగురైన సావర్ణమనువులును నాభావము గలవారై నా మానసపుత్రులై జన్మించిరి. వారివలన నీ ప్రజలందును గలిగిరి.

ఏతాం విభూతిం యోగం చ మమ యో వేత్తి తత్త్వతః,
సోఽవికంపేన యోగేన యుజ్యతే నాత్ర సంశయః. 7

టీ. మమ = నాయొక్క, ఏతాం = ఈ, విభూతిం = మహిమను, యోగం + చ = యోగమును, తత్త్వతః = యథార్థముగాను, యః = ఎవడు, వేత్తి = తెలిసికొనునో, సః = వాడు, అవికంపేన = చలింపని, యోగేన = యోగముచేతను, యుజ్యతే = కూడినవాడగుచున్నాడు. అత్ర = ఈ విషయమునందు, సంశయః = సంశయము, న = లేదు.

తా. నాయొక్క యీ మహిమను, యోగమును యథార్థముగ నెటీగినవాడు నిశ్చలమైన యోగముతో గూడినవాడగుచున్నాడు. ఈ విషయమునం దేమాత్రమును సంశయము లేదు.

వి. యోగము—ఘటనము లేకయే యోగాభ్యాసమువలనను గలిగినశక్తి (శ); కల్యాణగుణరూపకమైన యోగము (రా); విస్తరింపజేయు సామర్థ్యము (తిలకు). యోగేన—సమ్యగ్దర్శన స్థైర్యముతో (శం); భక్తియోగముతో (రా); కర్మయోగముతో (తిలకు).

ఆత్మయోగముతో.

అహం సర్వస్య ప్రభవో మత్తస్సర్వం ప్రవర్తతే,
ఇతి మత్వా భజంతే మాం బుధా భావసమన్వితాః. ౮

టీ. అహం = నేను, సర్వస్య = సమస్తమైన జగత్తునకును, ప్రభవః = ఉత్పత్తికరుడను, మత్తః = నావలనను, సర్వం = సకలమును, ప్రవర్తతే = ప్రవర్తించుచున్నది. ఇతి = ఇటులు, మత్వా = తలచి, భావసమన్వితాః = పరమార్థ భావముగల, బుధాః = జ్ఞానులు, మాం = నన్ను, భజంతే = సేవించుచున్నారు.

తా. జగత్తంతయును నావలనను కలిగిన దనియును నడుచుచున్న దనియును పరమార్థము నెటీగినజ్ఞానులు తెలిసికొని నన్ను సేవించుచున్నారు.

వి. పరమార్థచింతగల జ్ఞానులు దేహేంద్రియాదులాత్మాధార మునను ప్రవర్తించుచున్నవని తెలిసికొని ఆత్మను భజించుచుందురు.

మచ్చిత్తా మద్గతప్రాణా బోధయంతఃి పరస్పరమ్,
కథయంత శ్చ మాం నిత్యం తుష్యంతి చ రమంతి చ. ౯

టీ. మచ్చిత్తాః = నాయందే మనస్సుగలవారును, మద్గతప్రాణాః = నన్ను పొందిన ప్రాణము గలవారును, పరస్పరం = అన్యోన్యమును, మాం = నన్ను, బోధయంతః = బోధించుకొనుచున్నవారును, కథయంతః + చ = చెప్పుకొనువారునునై, నిత్యం = ఎల్లపుడును, తుష్యంతి + చ = సంతసించుచున్నారు, రమంతి + చ = సుఖించుచున్నారు.

తా. నాయందే మనస్సును ప్రాణములను లగ్నముచేసి నన్నుగుఱించి ఒకరితో నొకరు బోధించుకొనువారు ముచ్చటించువారునునై నిత్యమైన ఆనందమును సుఖమును అనుభవించుచున్నారు.

వి. ఆత్మపరమైన చిత్తము, ప్రాణము, ఆత్మ, ఇంద్రియములు నిత్యమైన ఆనందసౌఖ్యముల ననుభవించుచున్నవి.

తేషా మేవానుకంపార్థ మహ మజ్ఞానజం తమః,
నాశయా మ్యాత్మ భావస్థో జ్ఞానదీపేన భాస్వతా. ౧౦

టీ. సతతయుక్తానాం = ఎల్లప్పుడును నాయందు చిత్తము గలవారును, ప్రీతిపూర్వకం = ప్రీతితో, భజతాం = సేవించెడివారునునైన, తేషాం = వారికి, యేన = ఏయోగముచేత్తను, తే = వారు, మాం = నన్ను, ఉపయాంతి = పొంద గలుగుదురో, తం=ఆ, బుద్ధియోగం = బుద్ధియోగమును, దదామి = ఇచ్చుచున్నాను.

తా. నిరంతరము యోగయుక్తులై నన్ను భక్తితో భజించెడివారలకు నన్ను పొందగలబుద్ధియోగము నిచ్చుచున్నాను.

వి. బుద్ధియోగం = సమ్యగ్దర్శనముతోడి సంబంధము (శం); బుద్ధియోగమునే పరిపాకదశను పొందినదానినిగ (రా).

ఆత్మయందే మనఃప్రాణేంద్రియములు యుక్తమైన వాని కాత్మప్రాప్తికి బుద్ధి యోగము లబ్ధ మగుచున్నది.

మూడవయధ్యాయ మైన కర్మయోగాధ్యాయాంతమునందు 'ఏవం బుద్ధేః పరం బుద్ధ్వా...యోగసిద్ధికి పరమైనదానిని తెలిసికొనుట' మూల మని తెలుపబడినది. ఆ భావమే ప్రకృతిరూపమున నిచట పరిస్ఫుటము చేయబడినది.

తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్,
దదామి బుద్ధియోగం తం యేన మా ముపయాంతి తే. ౧౧

టీ. అహం = నేను, తేషాం = ఆ బుద్ధియోగులయొక్క, అనుకంపార్థం + ఏవ = సానుభూతికొఱకే, ఆత్మభావస్థః = ఆత్మభావమునం దున్నవాడనై (ఆత్మస్వరూపుడనై), భాస్వతా = స్వయంప్రకాశము గల, జ్ఞానదీపేన = జ్ఞానప్రకాశముచేతను, అజ్ఞానజం = అవివేకమువలన గలిగిన, తమః = చీకటిని, నాశయామి = నశింపజేయుచున్నాను.

తా. నేను వారల నుద్ధరించుటకే వారియాత్మలయందు నిలిచి స్వయంప్రకాశమానమైన జ్ఞానదీపముచేతను అజ్ఞానజనిత మైన చీకటిని నశింపజేయుచున్నాను.

వి. బుద్ధియోగ మాత్మయోగముగను పరిణమించి అజ్ఞానము నశించుచున్నది.

"అహం"పదార్థము ఆత్మయోగభావస్థ మైనపుడు శుద్ధజ్ఞానమును, అనాత్మ భావస్థ మైనపుడు తమస్సును గలుగుచున్నవి. విభూతియోగము, ఆత్మభావస్థమైన యాత్మయోగమునందును, అనంత మైన విశ్వమునందువలెనే గోచరం బగుచున్నది.

అర్జునుడు విభూతియోగమునకును, ఆత్మయోగమునకును సంబంధమును గనుగొనబాలక, సంశయవిచ్ఛేదముకొఱకు శ్రీ కృష్ణుని విస్తరముగను చెప్పుటకు ప్రార్థించుచున్నాడు. అవ్యక్తమైన విషయమును సువ్యక్తము చేసికొనుట బుద్ధియోగమునకు లక్షణము. తెలియని విషయమును తెలిసినటులు భ్రమపడుట ఆసురప్రవృత్తి. దైవసంపన్నుడైన యర్జునుడు మరలమరల నడుగుట యధికారిలక్షణము గాని పామరలక్షణము గాదు.

అర్జున ఉవాచ: అర్జునుడు ప్రశ్నించెను:—

పరం బ్రహ్మ పరం ధామ పవిత్రం పరమం భవాన్,
పురుషం శాశ్వతం దివ్య మాదిదేవ మజం విభుమ్. ౧౨

ఆహు స్త్వా మృషయ స్సర్వే దేవర్షి ర్నారద స్తథా,
అసితో దేవలో వ్యాస స్స్వయం చైవ బ్రవీషి మే. ౧౩

టీ. భవాన్ = నీవు, పరం + బ్రహ్మ = పరబ్రహ్మమవు, పరం + ధామ = పరమతేజస్స్వరూపుడవు, పరమం + పవిత్రం = పరమపవిత్రుడవు. త్వాం = నిన్ను, శాశ్వతం = నిత్యునిగను, దివ్యం = స్వప్రకాశునిగను, ఆదిదేవం = ఆదిదేవునిగను, అజం = పుట్టుకలేనివానిగను, విభుం = ప్రభువుగను, సర్వే = సమస్తమైన, ఋషయః = మహర్షులును, దేవర్షిః = దేవర్షియైన, నారదః = నారదుడును, తథా = ఆలాగే, అసితః = అసితుడను ఋషియును, దేవలః = దేవలుడను ఋషియును, వ్యాసః = వ్యాసుడును, ఆహుః = తెలిపియుండిరి. స్వయం + చ + ఏవ = నీవును స్వయముగా నాకీతివే, మే = నాకొఱకు, బ్రవీషి = చెప్పుచున్నావు.

తా. నీవు పర బ్రహ్మ వని, పరమ తేజస్స్వ్వరూపుడ వని, పరమపవిత్రుడ వని, శాశ్వతుడ వని, స్వప్రకాశుడ వని, ఆదిదేవుడ వని, పుట్టుక లేనివాడ వని, ప్రభువ వని యెల్లరు ఋషులును, దేవర్షియగు నారదుడు, అసితుడు, దేవలుడు, వ్యాసుడు మొదలగువారును చెప్పియున్నారు. నీవు నట్లే నాకు చెప్పితివి.

సర్వ మేత దృతం మన్యే య న్మాం వదసి కేశవ!
న హి తే భగవన్! వ్యక్తిం విదు ర్దేవా న దానవాః.　　౧౪

టీ. హే కేశవ = ఓ శ్రీకృష్ణా!, యత్ = ఏ విషయమును, మాం = నన్ను గుఱించి, వదసి = చెప్పుచున్నావో, ఏతత్ = ఈ, సర్వం = సమస్తమును, ఋతం = సత్యము (అని), మన్యే = తలంచుచున్నాను. హే భగవన్ = ఓ భగవంతుడా! తే = నీయొక్క, వ్యక్తిం = స్వరూపస్వభావములను, దేవాః = దేవతలు, న + విదుః = ఎఱుగరు, దానవాః = దానవులును, న + హి + విదుః = ఎఱుగరుగదా!

తా. ఓ శ్రీకృష్ణా! నీవు చెప్పిన దంతయును సత్యమేను. ఓ భగవంతుడా! నీ స్వరూపస్వభావములను దేవతలుగాని దానవులుగాని ఎఱుంగరుగదా!

వి. ఆత్మభావము జ్ఞానేంద్రియములకును కర్మేంద్రియములకును గోచరము గాకున్నది.

స్వయ మేవాత్మ నాత్మానం వేత్థ త్వం పురుషోత్తమ!,
భూతభావన! భూతేశ! దేవదేవ! జగత్పతే!　　౧౫

టీ. పురుషోత్తమ = పురుషశ్రేష్ఠుడా!, భూతభావన = భూతములను గలుగ జేసినవాడా!, భూతేశ = భూతములకు నియంతయైనవాడా!, దేవదేవ = దేవతలకు దేవతయైనవాడా!, జగత్పతే = జగత్తును పాలించెడివాడా!, త్వమ్=నీవు, ఆత్మానం = నిన్ను, స్వయం + ఏవ = స్వయముగానే, ఆత్మనా = నీచేతనే, వేత్థ = తెలిసికొనుచున్నావు.

తా. సకలభూతముల యుత్పత్తికిని స్థితికిని కారణమవును, దేవతలకు దేవుడవును, జగత్తునకు పాలకుడవును నగు ఓ పురుషోత్తమా! నీవిషయమును నీవే యెఱుగుదువు; ఇతరులు తెలిసికొనజాలరు.

వి. సకల భూతములకును నధిపతియైన యాత్మను దెలిసికొనుటకు ఆత్మానుభవమే సాధనముగ నున్నది.

వక్తు మర్హా స్యశేషేణ దివ్యా హ్యాత్మ విభూతయః,
యాభి ర్విభూతిభి ర్లోకా నిమాం స్త్వం వ్యాప్య తిష్ఠసి. ౧౬

టీ. త్వం = నీవు, యాభిః = ఏ, విభూతిభిః = విభూతులచేతను, ఇమాన్ = ఈ, లోకాన్ = లోకములను, వ్యాప్య = వ్యాపించి, తిష్ఠసి = ఉన్నావో, (తాః=ఆ) ఆత్మవిభూతయః = ఆత్మవిభూతులు, దివ్యాః + హి = దివ్యములు గదా!, అశేషేణ = నిశ్శేషముగాను, వక్తుం = చెప్పుటకు, అర్హసి = తగుదువు.

తా. సకలలోకములకు నాశ్రయమైయున్న నీదివ్యవిభూతులను సమగ్రముగాను చెప్పుటకు నీవే తగియున్నావు.

వి. ధర్మక్షేత్ర మైనదేహము దివ్యవిభూతుల కాశ్రయ మైయున్నది. ఆత్మానుభవమువలననే ఆత్మజ్ఞానము గలుగుచున్నది.

కథం విద్యా మహం యోగిన్ ! త్వాం సదా పరిచింతయన్,
కేషు కేషు చ భావేషు చింత్యోఽసి భగవ ! న్మయా. ౧౭

టీ. హే యోగిన్ = యోగేశ్వరా!, అహం = నేను, త్వాం = నిన్ను, సదా = ఎల్లప్పుడును, పరిచింతయన్ = ధ్యానముచేయుచు, కథం = ఎటులు, విద్యాం = తెలిసికొందును? హే భగవన్ = ఓ భగవంతుడా!, కేషు + కేషు = ఏయే, భావేషు = భావములయందు, మయా = నాచేత, చింత్యః = ధ్యేయుడవు, అసి = అగుచువు?

తా. ఓ యోగేశ్వరా! నిన్ను తెలిసికొనుటకు ని న్నేరీతిని ధ్యానముచేయువలయును? ఓ భగవంతుడా! ఏయే భావములందు నాచేతను ధ్యానింపదగినవాడవు?

విస్తరే ణాత్మనో యోగం విభూతిం చ జనార్దన !,
భూయఃి కథయ తృప్తి ర్హి శృణ్వతో నాస్తి మేఽమృతమ్. ౧౮

టీ. హే జనార్దన = ఓ లోకరక్షకా!, ఆత్మనః = నీయొక్క, యోగం = యోగమును, విభూతిం + చ = విభూతిని, విస్తరేణ = విస్తారముగాను, భూయః = మరలను, కథయ = చెప్పుము. అమృతం = జ్ఞానామృతమును, శృణ్వతః = వినుచున్న, మే = నాకు, తృప్తిః = సంతృప్తి, న + అస్తి + హి = లేదుగదా!

తా. ఓ లోకరక్షణపరాయణా! నీయోగమును మహిమామృతమును గ్రోలు చున్న నాకు తనివితీరకున్నది. వానిని వివరముగను మరల జెప్పి యనుగ్రహింపుము.

శ్రీభగవానువాచ: శ్రీకృష్ణుడు చెప్పెను:—

హంత తే కథయిష్యామి దివ్యా హ్యాత్మవిభూతయః,
ప్రాధాన్యతః కురుశ్రేష్ఠ! నాస్త్యంతో విస్తరస్య మే. ౧౯

టీ. హంత! = అట్లయిన, తే = నీకొఱకు, దివ్యాః = దివ్యమైనట్టి వగు, ఆత్మ విభూతయః = నావిభూతులను, ప్రాధాన్యతః = ముఖ్యమునుబట్టి, కథయిష్యామి = చెప్పుచున్నాను. హే కురుశ్రేష్ఠ = ఓ యర్జునా!, మే = నాయొక్క, విస్తరస్య = విభూతివిస్తారమునకు, అంతః = అంతము, న + అస్తి + హి = లేదుగదా.

తా. ఓ యర్జునా! నా విభూతుల కంతము లేదు. అయినను నా దివ్యమైన విభూతులయందు ప్రధానము లైనవానిని నీకు చెప్పెదను.

వి. ఆత్మవిభూతు లనంతములు. ఆ దివ్యవిభూతులందు ప్రధానము లైనవానిని తెలుపుచున్నాను.

అహ మాత్మా గుడాకేశ! సర్వభూతాశయస్థితః,
అహ మాది శ్చ మధ్యం చ భూతానా మంత ఏవచ. ౨౦

టీ. హే గుడాకేశ = ఓ యర్జునా!, సర్వభూతాశయస్థితః = సమస్తభూతముల యొక్క అంతర్హృదయమునందున్న, ఆత్మా = ఆత్మను, అహం = నేను. భూతానాం= భూతములకు, ఆదిః + చ=ఆదియును, మధ్యం + చ = స్థితియును, అంతః + చ = లయమును, అహం + ఏవ = నేనేను.

తా. సకలభూతములయొక్క హృదయములం దున్నటువంటి ఆత్మను నేనేను. భూతములయొక్క ఉత్పత్తిస్థితిలయములకు కారకుడను నేనేను.

వి. సకలభూతములయందును అహంపదార్థ మాత్మ యయ్యు భూతములయొక్క ఆద్యంతస్థితుల కాత్మ యాధారముగ నున్నది.

ఆదిత్యానా మహం విష్ణు ర్జ్యోతిషాం రవి రంశుమాన్,
మరీచి ర్మరుతా మస్మి నక్షత్రాణా మహం శశీ. ౨౧

టీ. అహం=నేను, ఆదిత్యానాం=ద్వాదశాదిత్యులలోపలను, విష్ణుః=విష్ణువను, జ్యోతిషాం = జ్యోతులలో, అంశుమాన్ = కిరణములుగల, రవిః = సూర్యుడను,

మరుతాం = మరుత్తులలో, మరీచిః = మరీచిని, నక్షత్రాణాం = నక్షత్రములలో, శశీ = చంద్రుడను, అహం = నేను, అస్మి = అయియున్నాను.

తా. నేను ఆదిత్యులయందు విష్ణువను, జ్యోతులయందు సూర్యుడను, మరుత్తులందు మరీచిని, తారలయందు చంద్రుడను అయియున్నాను.

వేదానాం సామవేదోఽస్మి దేవానా మస్మి వాసవః,
ఇంద్రియాణాం మన శ్చాస్మి భూతానా మస్మి చేతనా. ౨౨

టీ. వేదానాం=వేదములలో, సామవేదః=సామవేదము, అస్మి=అయి యున్నాను, దేవానాం = దేవతలలో, వాసవః = ఇంద్రుడను, అస్మి = అయి యున్నాను. ఇంద్రియాణాం = ఇంద్రియములలో, మనః + = మనస్సును, అస్మి = అయి యున్నాను. భూతానాం = భూతములలో, చేతనా + చ = చైతన్యమును, అస్మి = అయియున్నాను.

తా. వేదములయందు సామవేదము, దేవతలయందు ఇంద్రుడును, ఇంద్రియముల యందు మనస్సును, భూతములయందు చేతనాశక్తియును నేనే అయియున్నాను.

రుద్రాణాం శంకర శ్చాస్మి విత్తేశో యక్షరక్షసామ్,
వసూనాం పావక శ్చాస్మి మేరు శ్శిఖరిణా మహమ్. ౨౩

టీ. రుద్రాణాం = ఏకాదశరుద్రులలోను, శంకరః + చ = శంకరుడను, అస్మి = అగుచున్నాను. యక్షరక్షసాం = యక్షులలోను రాక్షసులలోను, విత్తేశః = కుబేరుడను, వసూనాం = అష్టవసువులలోను, పావకః + చ = అగ్నిహోత్రుడను, శిఖరిణాం = శిఖరములుగల కొండలలో, మేరుః = మేరుపర్వతమును, అహం = నేను, అస్మి = అగుచున్నాను.

తా. నేను రుద్రులందు శంకరుడను, యక్షులందును రాక్షసులందును కుబేరుడను, వసువులయందు అగ్నిహోత్రుడను, పర్వతములయందు మేరుపర్వతమును అయియున్నాను.

పురోధసాం చ ముఖ్యం మాం విద్ధి పార్థ ! బృహస్పతిమ్,
సేనానీనా మహం స్కంద స్సరసా మస్మి సాగరః. ౨౪

టీ. హేపార్థ = ఓయర్జునా !, పురోధసాం=రాజపురోహితులలో, ముఖ్యం = ముఖ్యుడైన, బృహస్పతిం = బృహస్పతినిగను, = మాం = నన్ను, విద్ధి = తెలిసికొనుము;

సేనానీనాం = సైన్యాధిపతులలో, స్కందః = కుమారస్వామి, సరసాం = సరస్సుల లో, సాగరః = సాగరుడు, అహం = నేను, అస్మి = అయియున్నాను.

తా. ఓయర్జునా! నేను రాజపురోహితులలో ప్రముఖు డయిన బృహస్పతిని, సేనాధిపతులలో కుమారస్వామిని, సరస్సులలో సాగరుడను అయియున్నాను.

మహర్షీణాం భృగు రహం గిరా మస్మ్యేక మక్షరమ్,
యజ్ఞానాం జపయజ్ఞో ఒస్మి స్థావరాణాం హిమాలయః. ౨౫

టీ. అహం = నేను, మహర్షీణాం = సప్తమహర్షులలో, భృగుః = భృగుమ హర్షిని, గిరాం = మాటలలో, ఏకం = ఒకటేయను, అక్షరం = అక్షరమును (ఓంకారము), అస్మి = అయియున్నాను; యజ్ఞానాం = యజ్ఞములలో, జపయజ్ఞః= జపయజ్ఞమును, స్థావరాణాం = స్థావరములలో, హిమాలయః = హిమవత్పర్వతమును, అస్మి = అయియున్నాను.

తా. మహర్షులలో భృగుమహర్షిని, మాటలలో ఒకటే అక్షరమగు ఓంకార మును, యజ్ఞములలో జపయజ్ఞమును, స్థావరములలో హిమాలయమును నేనేసుమీ.

అశ్వత్థ స్సర్వవృక్షాణాం దేవర్షీణాం చ నారదః,
గంధర్వాణాం చిత్రరథ స్సిద్ధానాం కపిలో మునిః. ౨౬

టీ. సర్వవృక్షాణాం = సకల వృక్షములలోను, అశ్వత్థః = రావిచెట్టును, దేవర్షీణాం + చ = దేవర్షులలోను, నారదః = నారదుడను, గంధర్వాణాం = గంధ ర్వులలోపలను, చిత్రరథః=చిత్రరథుడను,సిద్ధానాం = సిద్ధులలో, కపిలః + మునిః = కపిలమునిని, (అహం = నేనే).

తా. వృక్షములలోపలను రావిచెట్టును, దేవర్షులలో నారదుడను, గంధర్వ లలో చిత్రరథుడను, సిద్ధులలో కపిలమునిని నేనేను.

ఉచ్చైఃశ్రవస మశ్వానాం విద్ధి మా మమృతోద్భవమ్,
ఐరావతం గజేంద్రాణాం నరాణాం చ నరాధిపమ్. ౨౭

టీ. అశ్వానాం = గుఱ్ఱములలోను, అమృతోద్భవం = అమృతముతో పుట్టిన, ఉచ్చైఃశ్రవసం = ఉచ్చైఃశ్రవసమునుగాను, గజేంద్రాణాం = ఏనుగుల లోపలను, ఐరావతం = ఐరావతమునుగాను, నరాణాం + చ = నరుల లోపలను, నరాధిపం = రాజునుగాను, మాం = నన్ను, విద్ధి = తెలిసికొనుము.

తా. గుఱ్ఱములలోను అమృతముతో బుట్టినట్టి ఉచ్చైఃశ్రవసమునుగాను, ఏనుగులలోను ఐరావతమునుగాను, నరులలోను రాజునుగాను నన్ను తెలిసికొనుము.

ఆయుధానా మహం వజ్రం ధేనూనా మస్మి కామధుక్,
ప్రజన శ్చాస్మి కందర్ప స్సర్పాణా మస్మి వాసుకిః. ౨౮

టీ. అహం = నేను, ఆయుధానాం = ఆయుధములలోపలను, వజ్రం = వజ్రాయుధమును, ధేనూనాం = ఆవులలోపలను, కామధుక్ = కామధేనువను, అస్మి = అయియున్నాను. ప్రజనః+చ = పుట్టించునట్టి, కందర్పః = మన్మథుడను, అస్మి = అయియున్నాను. సర్పాణాం = సర్పములలోపలను, వాసుకిః = వాసుకిని, అస్మి = అయియున్నాను.

తా. ఆయుధములలోపలను వజ్రాయుధమును, గోవులలోపలను కామధేనువను, సంతానకరుడగు కందర్పుడను, సర్పములలోపలను వాసుకియును నేనేను.

అనంత శ్చాస్మి నాగానాం వరుణో యాదసా మహమ్,
పిత్ర్యాణా మర్యమా చాస్మి యమ స్సంయమతా మహమ్. ౨౯

టీ. అహం = నేను, నాగానాం = నాగులలో, అనంతః+చ = అనంతుడను, యాదసాం = జలదేవతలలో, వరుణః = వరుణుడను, అస్మి = అయియున్నాను. అహం = నేను, పిత్ర్యాణాం = పితృదేవతలలో, అర్యమా+చ = అర్యముడను, సంయమతాం = సంయమనము చేయువారిలో, యమః = యముడను, అస్మి = అయియున్నాను.

తా. నేను నాగులలోపలను అనంతుడను, జలదేవతలలోపలను వరుణుడను, పితృదేవతలలోపలను అర్యముడను, సంయమము చేయువారిలోపలను యముడనునైయున్నాను.

ప్రహ్లాద శ్చాస్మి దైత్యానాం కాలః కలయతా మహమ్,
మృగాణాం చ మృగేంద్రో2హం వైనతేయ శ్చ పక్షిణామ్. ౩౦

టీ. అహం = నేను, దైత్యానాం = దైత్యులలోపలను, ప్రహ్లాదః+చ = ప్రహ్లాదుడను, కలయతాం = గణితశాస్త్రజ్ఞుల లోపలను, కాలః = కాలమును, మృగాణాం+చ = మృగములలోపలను, మృగేంద్రః = సింహమును, పక్షిణాం = పక్షుల లోపలను, వైనతేయః+చ = గరుత్మంతుడను, అస్మి = అయియున్నాను.

తా. నేను దైత్యులలో ప్రహ్లాదుడను, గణితశాస్త్రజ్ఞులలో కాలమును, మృగములలో సింహమును, పక్షులలో గరుత్మంతుడను అయియున్నాను.

పవనః పవతా మస్మి రామ శ్శస్త్రభృతా మహమ్,
ఝషాణాం మకర శ్చాస్మి స్రోతసా మస్మి జాహ్నవీ. 31

టీ. అహం = నేను, పవతాం = పవిత్రము చేసెడివానిలోను, పవనః = వాయువును, శస్త్రభృతాం = ఆయుధధారులలోను, రామః = శ్రీరాముడను, అస్మి = అయియున్నాను. ఝషాణాం = చేపలలోపలను, మకరః = మొసలియు, స్రోతసాం = నదులలోపలను, జాహ్నవీ = గంగానదియు, అస్మి = అయియున్నాను.

తా. నేను పరిశుద్ధము చేయువానిలోను వాయువును, ఆయుధధారులలోప, శ్రీరాముడను, చేపలలోపలను మొసలిని, నదులలోపలను గంగానది అయి యున్నాను.

సర్గాణా మాది రంత శ్చ మధ్యం చైవాహ మర్జున !,
అధ్యాత్మవిద్యా విద్యానాం వాదః ప్రవదతా మహమ్. 32

టీ. హే అర్జున = ఓ యర్జునా !, సర్గాణాం = సృష్టులయొక్క, ఆదిః = పుట్టుకయును, అంతః = అంతమును, మధ్యం + చ = స్థితియును, అహం + ఏవ = నేనేను. విద్యానాం = విద్యలలోపల, అధ్యాత్మవిద్యా = ఆత్మవిద్యయు, ప్రవదతాం = వాదించువారియొక్క, వాదః = వాదమును, అహం = నేనే.

తా. ఓ యర్జునా ! సకలసృష్టులకును నేనే ఆదిమధ్యాంతములు ; విద్యల లోపలను ఆత్మవిద్యయు, వాదించువారి వాదమును నేనే.

అక్షరాణా మకారో ఽస్మి ద్వంద్వ స్సామాసికస్య చ,
అహమేవాక్షయ: కాలో ధాతా ఽహం విశ్వతోముఖః. 33

టీ. అక్షరాణాం = అక్షరములలోపలను, అకారః = అకారమును, అస్మి = అగుచున్నాను. సామాసికస్య = సమాసములలోపలను, ద్వంద్వః + చ = ద్వంద్వ సమాసమును, అస్మి = అయియున్నాను. అక్షయః = నాశములేని, కాలః = కాలము, అహం + ఏవ = నేనేను. విశ్వతోముఖః = ఎల్లెడలను ముఖములుగల, ధాతా = ధాతను, అహం = నేనే.

తా. నేను అక్షరములలోపలను ఆకారమును, సమాసములలో ద్వంద్వసమాసమును, అనంతమైనకాలమును, అనంతముఖములు గల ధాతను అయియున్నాను.

మృత్యు స్సర్వహర శ్చాహ ముద్భవ శ్చ భవిష్యతామ్,
కీర్తిః శ్రీర్వాక్చ నారీణాం స్మృతిర్మే ధా ధృతిః క్షమా. ౩౪

టీ. అహం = నేను, సర్వహరః = సమస్త సంహారకరుడైన, మృత్యుః + చ = మృత్యువును, భవిష్యతాం = పుట్టగలవారియొక్క, ఉద్భవః + చ = పుట్టుకయు, స్త్రీణాం = స్త్రీలలోపలను, కీర్తిః = కీర్తి, శ్రీః = లక్ష్మియు, వాక్ + చ = వాక్కును, స్మృతిః = జ్ఞాపకశక్తి, మేధా = బుద్ధియు, ధృతిః = ధైర్యమును, క్షమా = ఓర్పు, (అస్మి = అయియున్నాను).

తా. నేను సర్వసంహారకుడనైన మృత్యువును, ముందు పుట్టబోవువారలకు పుట్టుకయును అయియున్నాను. మఱియును స్త్రీలలోపలను కీర్తి, సంపద, వాక్కు, స్మృతి, బుద్ధి, ధైర్యము, ఓర్పును నేనేను.

వి. కీర్తి మొదలగునవి గుణములుగ నుండవచ్చును లేక యివి గుణాధిదేవతలు కావచ్చును. ఈ పేరులు గల దేవతాస్త్రీలు కావచ్చును. పురుషులందువలెనే స్త్రీలయందును ప్రత్యేక వ్యక్తులనుగను గ్రహించుట సమంజసము.

బృహత్సామ తథా సామ్నాం గాయత్రీ ఛందసా మహమ్,
మాసానాం మార్గశీర్షో ఽహ మృతూనాం కుసుమాకరః. ౩౫

టీ. తథా = ఆకీర్తినే, అహం = నేను, సామ్నాం = సామబుక్కులలోపలను, బృహత్సామ = బృహత్సామమును, ఛందసాం = ఛందస్సులలోపలను, గాయత్రీ = గాయత్రీఛందస్సును, మాసానాం = మాసములలో, మార్గశీర్షః = మార్గశీర్షమాసమును, ఋతూనాం = ఋతువులలోపలను, కుసుమాకరః = వసంతమును, (అస్మి = అయియున్నాను).

తా. మఱియును నేను సామములలోపల బృహత్సామమును, ఛందస్సులలో గాయత్రీఛందస్సును, మాసములలో మార్గశీర్షమాసమును, ఋతువులలో వసంతఋతువును (అయియున్నాను).

द्यूतं छलयतां अस्मि तेज स्तेजस्विनां अहम्,
जयोऽस्मि व्यवसायोऽस्मि सत्त्वं सत्त्ववतां अहम्. 3౮

టీ. అహం = నేను, ఛలయతాం = మోసగాండ్రయొక్క, ద్యూతం=జూదమును, తేజస్వినాం = తేజశ్శాలులయొక్క, తేజః = తేజస్సును, జయః = (జయశీలుర) జయమును, అస్మి = అయియున్నాను. వ్యవసాయః = (ఉద్యమించువారి) వ్యవసాయమును, అస్మి = అయియున్నాను. అహం = నేను, సత్త్వవతాం = సత్త్వవంతులయొక్క, సత్త్వం = సత్త్వమును, అస్మి = అయియున్నాను.

తా. నేను మోసగాండ్రయొక్క జూదమును, తేజోవంతులయొక్క తేజస్సును అయియున్నాను. నేను జయశీలుర జయమును, ఉద్యమించువారి వ్యవసాయమును, సత్త్వవంతులయొక్క సత్త్వమును నయియున్నాను.

वृष्णीनां वासुदेवोऽस्मि पाण्डवानां धनंजयः,
मुनीनां अप्यहं व्यासः कवीनां उशना कविः. 3౯

టీ. అహం = నేను, వృష్ణీనాం = యాదవులలోపలను, వాసుదేవః = వాసుదేవుడను, పాండవానాం = పాండవులలోపలను, ధనంజయః = ధనంజయుడను, మునీనాం = మునులలోపలను, వ్యాసః = వ్యాసుడను, కవీనాం = కవులలోపలను, ఉశనా కవిః + అపి = శుక్రాచార్యుడనును, అస్మి = అయియున్నాను.

తా. నేను యాదవులలోపల శ్రీకృష్ణుడను, పాండవులలోపల అర్జునుడను, మునులలోపలను వ్యాసుడను, కవులలోపలను శుక్రాచార్యుడనున్న అయియున్నాను.

दण्डो दमयतां अस्मि नीति रस्मि जिगीषतां,
मौनं चैवास्मि गुह्यानां ज्ञानं ज्ञानवतां अहम्. 3౯

టీ. అహం = నేను, దమయతాం = దండించెడివారలయొక్క, దండః = దండమును, జిగీషతాం = జయింపగోరుహారియొక్క, నీతిః = నీతిని, అస్మి = అయియున్నాను. గుహ్యానాం = రహస్యములలోపలను, మౌనం + చ = మౌనమును, జ్ఞానవతాం = జ్ఞానము గలవారియొక్క, జ్ఞానం = జ్ఞానమును, అస్మి = అయియున్నాను.

తా. నేను దండించెడివారియొక్క దండమును, జయింపగోరువారియొక్క నీతియు నైయున్నాను; రహస్యములలోపల మౌనమును, జ్ఞానులయొక్క జ్ఞానమును నేనే.

యచ్చాపి సర్వభూతానాం బీజం తదహ మర్జున, !
న తదస్తి వినా యత్స్యా న్మయా భూతం చరాచరమ్. ౩౯

టీ. హే అర్జున = ఓయర్జునా!, సర్వభూతానాం = సకలభూతములకును, యత్ = ఏది, బీజమ్ = ప్రరోహణకారణమో, తత్ + అపి + చ = అదియును, అహం = నేనే. యత్ = ఏ, చరాచరం = చరాచరరూపమైన, భూతం = భూత సమూహము, మయా వినా = నేను లేకుండ, స్యాత్ = అగునో, తత్ = అట్టిది, న + అస్తి = లేదు.

తా. ఓయర్జునా! సకల భూతములకును నేనే బీజము. ఈ చరాచర స్వరూపమైన భూతసమూహమునందు నేను లేకుండ ఏదియును లేదు.

నాంతోఽస్తి మమ దివ్యానాం విభూతీనాం పరంతప !,
ఏష తూద్దేశతః ప్రోక్తో విభూతే ర్విస్తరో మయా. ౪౦

టీ. హే పరంతప = ఓయర్జునా!, మమ = నాయొక్క, దివ్యానాం = దివ్యములైన, విభూతీనాం = విభూతులకు, అంతః = అంతము, న + అస్తి = లేదు. ఏవ + తు = ఇది, మయా = నాచేతను, విభూతేః = విభూతియొక్క, విస్తరః = వివరణము, ఉద్దేశతః = సంక్షేపముగాను, ప్రోక్తః = చెప్పబడినది.

తా. ఓయర్జునా! నాయొక్క దివ్యవిభూతుల కంతము లేదు. నావిభూతుల యొక్క ఈవివరణము సంక్షేపముగా జెప్పబడినది.

యద్య ద్విభూతిమ త్సత్త్వం శ్రీమ దూర్జిత మేవ వా,
తత్త దేవావగచ్ఛ త్వం మమ తేజోఽంశసంభవమ్. ౪౧

టీ. విభూతిమత్ = విభూతియుక్త మైనదియును, శ్రీమత్ = శ్రీమంతమును, ఊర్జితం + ఏవ + వా = ఉత్సాహముతో గూడినదియునగు, యత్ + యత్ = ఏయే, సత్త్వం = సత్త్వము (ప్రాణిసమూహము), (కలదో), తత్ + తత్ = అదంతయును,

మమ = నాయొక్క, తేజోఽంశసంభవం + ఏవ = తేజస్సునొక్క అంశమువలనను గలిగినదానినిగనే, త్వం = నీవు, అవగచ్ఛ = తెలిసికొనుము.

తా. విభూతిమంతమును, శ్రీమంతమును, ఉత్సాహవంతమును నగు ప్రాణి సమూహ మంతయును నా తేజస్సునొక్క యంశమువలనను గలిగినదనియే నీవు తెలిసికొనుము.

అథవా బహు నైతేన కిం జ్ఞాతేన తవార్జున!,
విష్టభ్యాహ మిదం కృత్స్న మేకాంశేన స్థితో జగత్. ౪౨

టీ. హే అర్జున = ఓ యర్జునా!, అథవా = ఇంతేకాక, బహునా = విశేషమైన, ఏతేన = ఈ, జ్ఞాతేన = తెలిసికొనుటచేతను, తవ = నీకు, కిం = ఏమిలాభము? అహం = నేను, ఇదం = ఈ, కృత్స్నం = సమస్తమైన, జగత్ = జగత్తును, ఏకాంశేన = ఏకభాగముచేతను, విష్టభ్య = వ్యాపించి, స్థితః = ఉన్నాను.

తా. ఓ యర్జునా! నావిభూతివివరముల నే నెంతని చెప్పగలను, నీ వెంతని వినగలవు? నే నీజగత్తునంతయు నేకాంశముచేతను వ్యాపించియున్నాను.

ఇతి శ్రీ భగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీ కృష్ణార్జున సంవాదే విభూతియోగో నామ
దశమోఽధ్యాయః.

ఇటులు ఉపనిషత్తులును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును,
శ్రీ కృష్ణార్జున సంవాదమును నగు భగవద్గీతలందు విభూతియోగ మనెడి
పదియవ యధ్యాయము.

భౌతికపదార్థమయ మైన ప్రకృతియందు, భౌతిక పదార్థములు యోగసాధనములు. భౌతికపదార్థములు విభూతియోగరూపమునను, భగవదంశమునను పరిణమించుచున్నవి. దేహమునందు ఆత్మవిభూతి, విభూతియోగ పరిణామమును, భౌతికవిభూతి భౌతికపరిణామమును పొందుచున్నవి.

పురుషార్థమునకు సాధన మైన దేహమునందు దైవవిభూతిని సందర్శించుటకు నిత్యమైన ఆత్మయోగము సాధనము. సకలవిభూతులకును భగవంతుడు ఆధారభూతు డైనను, ఆవిభూతులు భగవంతునకాధారములు కావు. ఈరీతిగ విభూతులను, భగవంతుని యథార్థముగ తెలిసికొనినవాడు యోగి యగుచున్నాడు. విభూతియోగరహస్యమును తెలిసికొనిన కర్మయోగులు ప్రకృతియందు ప్రవర్తించుచున్నను, ఆత్మయోగపరాయణు లగుచున్నారు.

శ్రీమద్భగవద్గీత

విశ్వరూపసందర్శనయోగ వివరణము

బ్రహ్మవిద్యోపదేశము పదవయధ్యాయమునందు విభూతియోగ రూపమునను జేయబడినది. అధ్యాయాంతమునందు "విష్టభ్యాహ మిదం కృత్స్న మేకాంశేన స్థితో జగత్" అని వివరింపబడెను. సకల భూతములకును "అహమాత్మా" యనియును, విద్యలలో "అధ్యాత్మ విద్యా" యనియును, సకల విభూతులయందును ఆత్మయోగస్థితి సువ్యక్తము చేయబడినది. ఈ యుపదేశాంతమునందు "మోహోఽయం విగతో మమ" యని అర్జునుడు చెప్పచును "ద్రష్టు మిచ్ఛామి తే రూప మైశ్వరం పురుషోత్తమ!" యని మరల నడుగుచున్నాడు. పరమేశ్వర విభూతులందు ఆత్మ విభూతులను జూడగల ఆత్మయోగజ్ఞాన మర్జునునకు గలుగలేదని అర్జునునిప్రశ్న తెలుపుచున్నది. వ్యష్టిరూపమునను జూడగలిగినవియు, శ్రీ కృష్ణుడు తెలిపినవియు నగు భగవద్విభూతులను (ఆత్మవిభూతులను) అర్జునుడు సమష్టిరూపమునను జూచి సంశయనివారణమును నిశ్శేషముగను బడయగోరుచున్నాడు. అర్జునునకు ఆత్మేతరములైనవిభూతులయందు గలలక్ష్య మాత్మయోగమునందు గలుగుటకు విశ్వరూప సందర్శనయోగసాధనమునను సమష్టిరూపమునను ఆత్మయోగరహస్యము సువ్యక్తము చేయబడుచున్నది. విశ్వరూపమున ఏకత్వమునందు నానాత్వమును, నానాత్వమునం దేకత్వమును ప్రత్యక్షమగుచున్నది.

విశ్వమునం దనుక్షణమునను జనన మరణరూపము లైన సర్గ ప్రళయములు సంప్రాప్తము లగుచున్నవి. ఒక్కక్షణమునందు విశ్వము

నందు గలుగుచున్న విషయములు వర్ణనాతీతములు. విశ్వరూప సందర్శనము జనన మరణజాతము లైన శోకమోహాము లంతరించుట కును, నిశ్చలత త్త్వజ్ఞానము గలుగుటకును సాధనము.

విశ్వరూపమును చూడగోరిన అర్జునునకు విశ్వరూపసందర్శ నము భయసంభ్రమములను గలుగజేసినది. తిరిగియు సౌమ్యరూప సందర్శనమే మనశ్శాంతిని గలుగజేసినది. విశ్వరూపసందర్శన యోగము సామాన్య కర్మయోగములును ఆత్మయోగసాధనము లని విశదము చేయుచున్నది.

శ్రీమద్భగవద్గీత

పదునొకండవ అధ్యాయము—విశ్వరూపసందర్శనయోగము

శ్లోకవివరణము :—౧-౭ శ్రీ కృష్ణార్జునసంవాదము. ౮ శ్రీకృష్ణుడర్జునునకు దివ్యదృష్టి నిచ్చుట. ౯-౩౧ విశ్వరూపమునందు రౌద్ర సౌమ్యమయమైన, జగద్వ్యాపక మైన మహాతేజస్సును, బ్రహ్మాదులను, మహర్షులను, మృత్యుముఖమున ప్రవేశించుచున్న మహావీరులను చూచి, భయంకరుడైన భగవానుని నిజప్రవృత్తిని తెలుపుటకు అర్జునుడు వేడుచున్నాడు. ౩౨-౩౪ నేను ప్రళయస్వరూపమును ధరించినాను. కర్ణ, భీష్మాదులు నాచేతనే చంపబడినారు. నీవు భయపడక యుద్ధము చేసి, శత్రువులను చంపుము – అని శ్రీ కృష్ణుడు చెప్పను. ౩౫-౪౬ అర్జునుడు భయకంపితుడై శ్రీ కృష్ణునకు నమస్కారము చేయుచు ప్రార్థన చేసి శ్రీ కృష్ణుని సౌమ్యరూపమునే తిరిగియు చూపుటకు కోరెను. ౪౭-౫౦ ఓ అర్జునా! ఇతరులకు చూడ శక్యము కాని నా తేజోరూపమును, నా ఆత్మయోగమువలనను నీకు చూపితిని. ఈ ఘోరరూపమును చూచి నీవు భయపడకుము. నా సౌమ్యరూపమును ధరించినాను. ౫౧ అర్జునుడు శ్రీకృష్ణునిశాంత స్వరూపమును చూచి మనశ్శాంతిని పొందుచున్నాడు. ౫౨-౫౫ ఓ అర్జునా! నీవు అనన్యమైన భక్తి గలవాడవై, నిష్కామ కర్మలను చేయుచు నన్ను తెలిసికొనగలవు, చూడగలవు, ప్రవేశించగలవు.

అర్జున ఉవాచ : అర్జును డడుగుచున్నాడు :—

మదనుగ్రహాయ పరమం గుహ్యా మధ్యాత్మసంజ్ఞితమ్,
యత్త్వయోక్తం వచ స్తేన మోహోఽయం విగతో మమ. ౧

టీ. మదనుగ్రహాయ = నన్ననుగ్రహించుటకొఱకు, త్వయా = నీచేతను, పరమం = ఉత్తమ మైనటువంటిదియును, గుహ్యం = రహస్య మైనటువంటిదియు, అధ్యాత్మసంజ్ఞితం = అధ్యాత్మ మను పేరుగలదియును అగు, యత్ =ఏ, వచః= వాక్యము

ఉక్తం = చెప్పబడినదో, తేన = దానిచేతను మమ = నాయొక్క, అయం = ఈ, మోహః = మోహము, విగతః = పోయినది.

తా. శ్రీకృష్ణా! నీవు నన్ననుగ్రహించి చేసిన ఉత్తమమును, రహస్యమును, ఆత్మవిద్యారూపమును నగు నుపదేశము నాయవివేకమును బోగొట్టినది.

శ్రీ కృష్ణుడు విభూతియోగాధ్యాయమునందు చేసిన యుపదేశ మాత్మయోగ సంబంధ మైనదని అర్జునుడు గ్రహించి దానిస్వభావమును సంశయరహితముగా దెలియగోరి విశ్వరూపసందర్శనమునకై పరమాత్మని వేడుచు తద్ద్వారా ఆత్మసాక్షాత్కారమును గోరుచున్నాడు.

భవాప్యయౌ హి భూతానాం శ్రుతౌ విస్తరశో మయా,
త్వత్తః కమలపత్రాక్ష! మాహాత్మ్య మపి చావ్యయమ్. ౨

టీ. హే కమలపత్రాక్ష = శ్రీకృష్ణా!, త్వత్తః = నీవలనను, భూతానాం = భూతములయొక్క, భవాప్యయౌ = ఉత్పత్తినాశనములు, విస్తరశః = విస్తారముగాను, మయా = నాచేతను, శ్రుతౌ = వినబడినవి, తే = నీయొక్క, అవ్యయం = నాశరహితమైన, మాహాత్మ్యమపి + చ = మాహాత్మ్యముగూడ, శ్రుతం + హి = వినబడినదిగదా!

తా. ఓ శ్రీకృష్ణా! నేను నీవలనను విస్తారముగాను భూతములయొక్క ఉత్పత్తివిలయములను, నీనిత్యమైన మాహాత్మ్యమును వినియున్నాను.

ఏవ మేత ద్యథాత్థ త్వ మాత్మానం పరమేశ్వర!,
ద్రష్టు మిచ్ఛామి తే రూప మైశ్వరం పురుషోత్తమ! 3

టీ. హే పరమేశ్వర = శ్రీకృష్ణా!, ఆత్మానం = నిన్నుగుఱించి, యథా = ఏప్రకారముగ, త్వం = నీవు, ఆత్థ = చెప్పితివో, ఏవం + ఏతత్ = ఇదంతయును సరియే; హే పురుషోత్తమ = ఓపురుషోత్తమా!, తే = నీయొక్క, ఐశ్వరం = ఈశ్వర సంబంధమైన, రూపం = రూపమును, ద్రష్టుం = చూచుటకు, ఇచ్ఛామి = కోరుచున్నాను.

తా. ఓ పరమేశ్వరా! నిన్నుగుఱించి నీవేప్రకారముగా చెప్పితివో అదియంతయు సరియే; ఓపురుషోత్తమా! నీయొక్క ఈశ్వర స్వరూపమును జూడగోరుచున్నాను.

ఆత్మానం = ఆత్మస్వరూపమును.

మన్యసే యది తచ్ఛక్యం మయా ద్రష్టు మితి ప్రభో!,
యోగేశ్వర! తతో మే త్వం దర్శయాత్మాన మవ్యయమ్. ౪

టీ. హే ప్రభో = ఓస్వామీ!, మయా = నాచేతను, తత్ = ఆ స్వరూపము, ద్రష్టుం = చూచుటకు, శక్యం+ఇతి = సాధ్య మని, మన్యసే+యది = తలంతువేని, హే యోగేశ్వర = ఓ యోగేశ్వరా!, తతః = అటుపిమ్మటను, త్వం = నీవు, మే = నాకొఱకు, అవ్యయం = నిత్యమైన, ఆత్మానం = ఆత్మస్వరూపమును, దర్శయ = చూపుము.

తా. ఓస్వామీ! నాచేత నాస్వరూపము చూచుటకు శక్య మని తలంతువేని ఓయోగేశ్వరా! నాకు నిత్యమైన ఆత్మస్వరూపమును చూపుము.

వి. తత్ = అనిర్వాచ్యమైన తత్పదార్థము

ఆత్మానం = నిత్యమైన ఆత్మను.

శ్రీ భగవానువాచ: భగవంతుడు చెప్పెను:—

పశ్య మే పార్థ! రూపాణి శతశోఽథ సహస్రశః,
నానావిధాని దివ్యాని నానావర్ణాకృతీని చ. ౫

టీ. హే పార్థ = ఓయర్జునా!, మే = నాయొక్క, నానావిధాని = అనేకవిధము లైనవియు, నానావర్ణాకృతీని = అనేకవిధములైన రంగులు రూపములు గలిగినవియును, దివ్యాని + చ = దివ్యములైనట్టివియును, శతశః = వందలకొలదియును, అథ = ఇంకను, సహస్రశః = వేలకొలదియును అను, రూపాణి = రూపములను, పశ్య = చూడుము.

తా. ఓయర్జునా! అనేకవిధములైన రంగులును ఆకారములును గలవియును, దివ్యము లైనవియును, వందలు వేలతరబడిగ గలవియునగు నారూపములను జూడుము.

పశ్యాదిత్యాన్ వసూన్ రుద్రా నశ్వినౌ మరుత స్తథా,
బహూన్యదృష్టపూర్వాణి పశ్యాశ్చర్యాణి భారత!. ౬

టీ. హే భారత = ఓయర్జునా!, ఆదిత్యాన్ = ఆదిత్యులను, వసూన్ = వసువులను, రుద్రాన్ = రుద్రులను, అశ్వినౌ = అశ్వినీదేవతలను, మరుతః = మరుత్తులను,

తథా = అటులే, అదృష్టపూర్వాణి = ఇంతవఱకును చూడబడనట్టివియును, బహూని= అనేకములైనవియు నగు, ఆశ్చర్యాణి = ఆశ్చర్యములను, పశ్య = చూడుము.

తా. ఓ యర్జునా! ఆదిత్యులను, వసువులను, రుద్రులను, అశ్వినులను, మరుత్తులను, ఇంకను నీవు చూచియుండని అనేకములైన అద్భుతములను చూడుము.

ఇహైకస్థం జగత్కృత్స్నం పశ్యాద్య సచరాచరమ్,
మమ దేహే గుడాకేశ! యచ్చాన్యద్ద్రష్టు మిచ్ఛసి. ౭

టీ. హే గుడాకేశ = ఓ యర్జునా!, యత్ = ఏ, అన్యత్ = ఇతరమైనదానిని, ద్రష్టుం = చూచుటకు, ఇచ్ఛసి + చ = కోరుచున్నావో, సచరాచరం = చరాచరస్వరూపమైన, కృత్స్నం = సమస్తమైన, జగత్ = జగత్తును, అద్య = ఇప్పుడు, మమ = నాయొక్క, ఇహ = ఈ, దేహే = దేహమునందు, ఏకస్థం = ఏకప్రదేశమునందున్నదానిని, పశ్య = చూడుము.

తా. ఓయర్జునా! నీవు చూడగోరిన యన్యమైన చరాచరరూపమైన సమస్త జగత్తును నాశరీరమునం దేకప్రదేశమునం దిపుడు చూడుము.

నతు మాం శక్యసే ద్రష్టు మనేనైవ స్వచక్షుషా,
దివ్యం దదామి తే చక్షుః పశ్య మే యోగ మైశ్వరమ్. ౮

టీ. మాం = నన్ను, అనేన = ఈ, స్వచక్షుషా + ఏవ = కన్నులచేతనే, ద్రష్టుం = చూచుటకు, న + శక్యసే + తు = శక్తిమంతుడవు కావు. తే = నీకొఱకు, దివ్యం = దివ్యమైన, చక్షుః = దృష్టిని, దదామి = ఇచ్చుచున్నాను. మే = నాయొక్క, ఐశ్వరం = దివ్యమైన, యోగం = యోగమును, పశ్య = చూడుము.

తా. ఓయర్జునా! నీవు నన్ను సామాన్యమైన కన్నులతో జూడజాలవు. నాయైశ్వరయోగమును జూచుటకు నీకు దివ్యదృష్టి నిచ్చుచున్నాను, చూడుము.

సంజయ ఉవాచ: సంజయుడు చెప్పెను :—
ఏవ ముక్త్వా తతో రాజన్! మహాయోగేశ్వరో హరిః,
దర్శయామాస పార్థాయ పరమం రూప మైశ్వరమ్. ౯

టీ. హే రాజన్ = ఓ ధృతరాష్ట్ర మహారాజా! ఏవం = ఇటులు, ఉక్త్వా= చెప్పి, తతః = అటుపిమ్మటను, మహాయోగేశ్వరః = పూర్ణ యోగేశ్వరుడైన, హరిః =

శ్రీహరి, పరమం = ఉత్తమమైన, ఐశ్వరం = ఈశ్వరసంబంధమైన, రూపం = విశ్వరూపమును, పార్థాయ = అర్జునునికొరకు, దర్శయామాస = చూపెను.

తా. ఓ ధృతరాష్ట్ర మహారాజా! పూర్ణయోగేశ్వరుడైన శ్రీ కృష్ణుడీరీతిగను చెప్పి, అనంతరము తన పరమేశ్వర సంబంధమైన విశ్వరూపమును పార్థునకు కనబరచెను.

అనేకవక్త్రనయన మనేకాద్భుతదర్శనమ్,
అనేకదివ్యాభరణం దివ్యానేకోద్యతాయుధమ్. ౧౦
దివ్యమాల్యాంబరధరం దివ్యగంధానులేపనమ్,
సర్వాశ్చర్యమయం దేవ మనంతం విశ్వతోముఖమ్. ౧౧

టీ. అనేక వక్త్రనయనం = అనేకములైన ముఖములు కన్నులు గలదియును, అనేకాద్భుతదర్శనం=అనేకములైన విచిత్రములు గలదియును, అనేకదివ్యాభరణం = అనేకములైన దివ్యములైన నగలు గలదియును, దివ్యానేకోద్యతాయుధం = దివ్యములును, అనేకములు నైన ఎత్తబడిన ఆయుధములు గలదియును, దివ్యమాల్యాంబరధరం = దివ్యములైన హారములు వస్త్రములు ధరించినదియును, దివ్యగంధానులేపనం= దివ్యమైనగంధపుబూత గలదియును, సర్వాశ్చర్యమయం = సమస్తమైన ఆశ్చర్యములతో నిండినదియును, అనంతం = అంతము లేనిదియును, విశ్వతః+ముఖమ్ = అంతటను ముఖములు గలదియును, దేవం = స్వయంప్రకాశమానము నయిన (విశ్వరూపమును చూపెను.)

తా. అనేకము ముఖములు కన్నులు గలదియు, అనేకవిచిత్రములు గలదియు, అనేక దివ్యాభరణములు గలదియు, ఎత్తబడినపెక్కు దివ్యాయుధములు గలదియు, దివ్యములైన పుష్పమాలలను వస్త్రములను ధరించినదియు, దివ్యమయిన గంధ పూత గలదియు, సర్వాశ్చర్యమయమును, అంతము లేనిదియును, అంతటను ముఖములు గలదియును, స్వయంప్రకాశము నయిన విశ్వరూపమును చూపెను.

దివి సూర్యసహస్రస్య భవే ద్యుగపదుత్థితా,
యది భాస్సదృశీ సా స్యా ద్భాస స్తస్య మహాత్మనః. ౧౨

టీ. దివి = ఆకాశమునందు, సూర్యసహస్రస్య = (ఏకకాలమునం దుదయించిన) వేలకొలది సూర్యులయొక్క, యుగపదుత్థితా = ఏకకాలమునందు బయలుదేఱిన,

భాః = కాంతి, భవేత్ + యది = సంభవించెనేని, సా = ఆకాంతి, తస్య = ఆ, మహాత్మనః = మహాత్మునియొక్క, భాసః = కాంతికి, సదృశీ = సమానమైనది, స్యాత్ = అగును.

తా. ఆకాశమునం దేకకాలమునం దుదయించిన వేలకొలది సూర్యులయొక్కయేకకాలమునందు బయలుదేటినకాంతి యుండిన పక్షమున, ఆకాంతి యావిశ్వరూపునికాంతికి సమ మగును.

తత్రైకస్థం జగ త్కృత్స్నం ప్రవిభక్త మనేకధా,
అపశ్యద్దేవదేవస్య శరీరే పాండవ స్తదా. ౧౩

టీ. తదా = అప్పుడు, పాండవః = అర్జునుడు, అనేకధా = అనేకవిధములు గాను, ప్రవిభక్తం = విభజింపబడియున్న, జగత్ = జగత్తును, కృత్స్నం = సమస్తమును, దేవదేవస్య = దేవదేవునియొక్క, తత్ర = ఆ, శరీరే = దేహమునందు, ఏకస్థం = ఒక్కచోట నున్నదానినిగను, అపశ్యత్ = చూచెను.

తా. అప్పుడు, బహువిధములుగా విభజింపబడియున్న జగత్తు నంతయును దేవదేవునియొక్క ఆశరీరమునం దొక్కచోట నున్నదానినిగను అర్జునుడు చూచెను.

తతః స విస్మయావిష్టో హృష్టరోమా ధనంజయః,
ప్రణమ్య శిరసా దేవం కృతాంజలి రభాషత. ౧౪

టీ. తతః = అనంతరము, సః = ఆ, ధనంజయః = అర్జునుడు, విస్మయావిష్టః = ఆశ్చర్యముతో గూడినవాడును, హృష్టరోమా = పులకితాంగుడును నై, దేవం = దేవునిగూర్చి, శిరసా = శిరస్సుచేతను, ప్రణమ్య = నమస్కరించి, కృతాంజలిః = అంజలిబద్ధుడై, అభాషత = పలికెను.

తా. అప్పు డర్జునుడు ఆశ్చర్యవంతుడును, పులకితాంగుడునునై దేవదేవునకు చేతులు ముకుళించి సాష్టాంగనమస్కారము చేయుచు నిట్లు లనెను.

అర్జున ఉవాచ: అర్జును డనెను:—

పశ్యామి దేవాంస్తవ దేవ! దేహే సర్వాంస్తథా భూతవిశేషసంఘాన్,
బ్రహ్మాణ మీశం కమలాసనస్థ మృషీంశ్చ సర్వా నురగాంశ్చ దివ్యాన్.

టీ. హే దేవ = ఓ దేవా!, తవ = నీయొక్క, దేహే = దేహమునందు, సర్వాన్ = సమస్తమైన, దేవాన్ = దేవతలను, తథా = అటులే, భూతవిశేషసం

భూన్ = చరాచర భూతసమూహములను, ఈశం = ఈశుడును, కమలాసనస్థం = పద్మాసనమం దున్నవాడునైన, బ్రహ్మాణం = బ్రహ్మను, సర్వాన్ = సమస్తమైన, ఋషీన్ = ఋషులను, దివ్యాన్ = దివ్యులైన, ఉరగాన్ = ఉరగములను, పశ్యామి = చూచుచున్నాను.

తా. ఓ దేవా! నీ దేహమునందు సకలదేవతలను, చరాచర భూతసమూహమును లను, సృష్టికర్తయును, కమలాసనుడునైన బ్రహ్మను, సకలఋషులను, సమస్తమైన ఉరగములను చూచుచున్నాను.

అనేకబాహూదరవక్త్రనేత్రం పశ్యామి త్వాం సర్వతోఽనంతరూపమ్,
నాంతం న మధ్యం న పునస్తవాదిం పశ్యామి విశ్వేశ్వర! విశ్వరూప!. ౧౬

టీ. హే విశ్వేశ్వర = ఓవిశ్వనియంతా!, హే విశ్వరూప = విశ్వస్వరూపుడవైన స్వామీ!, అనేకబాహూదరవక్త్రినేత్రం=అనేకములైన బాహువులు, కడుపులు, ముఖములు, కన్నులును కలిగి యున్నవానినిగను, సర్వతః = సకలప్రదేశముల యందును, అనంతరూపం = అనంతము లైన రూపములు గలిగి యున్నవానినిగను, త్వాం = నిన్ను, పశ్యామి = చూచుచున్నాను; పునః = మఱియును, తవ = నీయొక్క, ఆది = మొదలును, న + పశ్యామి = కనుగొనజాలకున్నాను, అంతం = అంతమును, న = చూడజాలకున్నాను, మధ్యం = మధ్యమును, న + (పశ్యామి) = చూడజాలకున్నాను.

తా. ఓ విశ్వేశ్వరా! ఓవిశ్వరూపా! సకలప్రదేశములయందును అనేకములైన బాహువులును, కడుపులును, ముఖములును, కన్నులును గలిగిన అనంతరూపుని గాను నిన్ను చూచుచున్నాను. నీరూపమునకు మొదలుగాని, మధ్యముగాని, తుదిగాని నాకు గనిపింపకున్నవి.

కిరీటినం గదినం చక్రిణం చ తేజోరాశిం సర్వతో దీప్తిమంతమ్, పశ్యామి త్వాం దుర్నిరీక్ష్యం సమంతా ద్దీప్తానలార్కద్యుతిమప్రమేయమ్.

టీ. కిరీటినం = కిరీటము గలవానినిగను, గదినం = గదాధరునిగను, చక్రిణం + చ = చక్రధరునిగను, సర్వతః = ఎల్లెడలను, దీప్తిమంతం = ప్రకాశించుచున్నవానినిగను, తేజోరాశిం = తేజోరాశినిగను, దుర్నిరీక్ష్యం = చూడ శక్యముకానివానినిగను, దీప్తానలార్కద్యుతిం = ప్రజ్వలించెడి అగ్నిసూర్యుల కాంతివంటి కాంతిగలవానిని

గను, అప్రమేయం=అప్రమేయునిగను, సమంతాత్ = సకల ప్రదేశములయందును, త్వాం = నిన్ను, పశ్యామి = చూచుచున్నాను.

తా. కిరీటము గద చక్రము గలవానినిగను, తేజోరాశివిగను, సకల ప్రదేశములయందును ప్రకాశించుచున్నవానినిగను, చూడశక్యముకానివానినిగను, ప్రజ్వలించెడి అగ్నిసూర్యులప్రకాశము గలవానినిగను, అప్రమేయునిగను, నిన్ను సకల ప్రదేశములయందును కనుగొనుచున్నాను.

త్వ మక్షరం పరమం వేదితవ్యం త్వ మస్య విశ్వస్య పరం నిధానమ్,
త్వ మవ్యయ శ్శాశ్వతధర్మగోప్తాసనాతనస్త్వం పురుషో మతోమే.౧౮

టీ. త్వం = నీవు, అక్షరం = నాశరహితమును, వేదితవ్యం = తెలియదగినదియు నగు, పరమం = పరబ్రహ్మమవు. త్వం = నీవు, అస్య = ఈ, విశ్వస్య = విశ్వమునకు, పరం = ఉత్కృష్టమైన, నిధానం = ఆశ్రయుడవు. త్వం = నీవు, శాశ్వతధర్మగోప్తా= నిత్యమైన ధర్మమును రక్షించెడి, అవ్యయః = నిత్యుడవు. త్వం = నీవు, సనాతనః = సనాతనుడవైన, పురుషః = పురుషుడవు (అని), మే = నాయొక్క, మతః = అభిప్రాయము.

తా. నీవే తెలియదగినదియు, నిత్యమైనదియు, పరమమైనదియు నగు బ్రహ్మము. నీవే ఈవిశ్వమునకు పరమాశ్రయుడవు, నీవే ధర్మరక్షకుడవైన నిత్యుడవు, నీవే పురాణ పురుషుడవు నని నామతము.

వి. త్వంపదార్థము తత్పదార్థమే యని ఈ యధ్యాయమునందు సర్వత్ర పరిస్ఫుటము చేయబడుచున్నది. త్వంపదార్థము ఆత్మపదార్థము గాని ఆత్మేతరపదార్థము గాదని విశ్వరూపసందర్శనము స్ఫుటముచేయుచున్నది. ఆత్మానాత్మల ప్రస్థానజ్ఞానము బ్రహ్మవిద్యాయోగ శాస్త్ర జ్ఞానము.

అనాదిమధ్యాంత మనంతవీర్య మనంతబాహుం శశిసూర్యనేత్రమ్,
పశ్యామి త్వాం దీప్తహుతాశవక్త్రం స్వతేజసా విశ్వ మిదం తపంతమ్.

టీ. త్వాం = నిన్ను, అనాదిమధ్యాంతం = ఆది మధ్యాంత రహితుడవుగను, అనంతవీర్యం = అఖండవీర్యవంతుడవుగను, అనంతబాహుం = అంతము లేని బాహువులుగలవాడవుగను, శశిసూర్యనేత్రం = చంద్రసూర్యులు కన్నులుగ గలవాడవుగను,

దీప్తహుతాశవక్త్రం = ప్రజ్వలించుచున్న అగ్ని ముఖములయందు గలవాడవుగను, స్వతేజసా = స్వీయమైన తేజస్సుచేతను, ఇదం=ఈ, విశ్వం = విశ్వమును, తపంతం = తపింపజేయువాడవుగను, పశ్యామి = చూచుచున్నాను.

తా. నిన్ను ఆదిమధ్యాంతరహితుడవుగను, అనంతములైన బాహువులు గల వాడవుగను, చంద్రసూర్యులు నేత్రములుగ గలవాడవుగను, ప్రజ్వలించెడి అగ్ని ముఖములందు గలవాడవుగను, స్వీయతేజస్సుచేత నీవిశ్వము నంతయును తపింపజేయు వాడవుగను చూచుచున్నాను.

द्यावापृथिव्योरिद मन्तरं हि व्याप्तं त्वयैक केन दिशश्च सर्वाः,
दृष्ट्वाऽद्भुतंरूपमिदंतवोग्रंलोकत्रयंप्रव्यथितंमहात्मन्

టీ. హే మహాత్మన్ = ఓ మహాత్మా!, द्यावापृथिव्योः = భూమ్యాకాశముల యొక్క, ఇదం = ఈ, అంతరం = మధ్యప్రదేశమున్న, సర్వాః = సమస్తమైనది దిశః+చ = దిక్కులున్న, ఏకేన = ఒక్కడవైన, త్వయా = నీచేతను, వ్యాప్తం + హి = వ్యాపింపబడి యున్నవిగదా!, తవ = నీయొక్క, అద్భుతం = ఆశ్చర్యక, మైనదియును, ఉగ్రం = భయంకరమైనదియు నగు, ఇదం = ఈ, రూపం = రూపమును, దృష్ట్వా = చూచి, లోకత్రయం = ముల్లోకమును, ప్రవ్యథితం = భయపడినవి.

తా. ఓ మహాత్మా! భూమ్యంతరిక్షముల నడిమిప్రదేశమును, సకల దిశలును, నీచేతనే నిండియున్నవి. ఆశ్చర్యకర మైనట్టిదియును, భయంకర మైనట్టిదియు నగు, నీరూపమును జూచి ముల్లోకములును భయమును పొందినవి.

మహాత్మస్వరూపము విశ్వస్వరూపము.

अमी हि त्वा सुरसंघा विशंति केचि द्भीताःप्रांजलयो गृणंति,
स्वस्तीत्युक्त्वा महर्षि सिद्धसंघास्तुवंति त्वांस्तुतिभिःपुष्कलाभिः.

టీ. అమీ = ఈ, సురసంఘాః = దేవతాసంఘములు, త్వా = నిన్ను, విశంతి = ప్రవేశించుచున్నవి; కేచిత్ = కొందఱు, భీతాః = భయపడినవారై, ప్రాంజలయః = దోసి లొగ్గినవారై, గృణంతి = స్తోత్రముచేయుచున్నారు. మహర్షి సిద్ధసంఘాః = మహర్షులయొక్కయు సిద్ధులయొక్కయు సమూహములు, స్వస్తి+ఇతి = క్షేమము కలుగుగాకయని, ఉక్త్వా = చెప్పుచు, పుష్కలాభిః = అనేకములైన, స్తుతిభిః = స్తోత్రములచేతను, త్వాం = నిన్ను, స్తువంతి = స్తోత్రము చేయుచున్నారు.

తా. ఈ సురసంఘము లన్నియును నిన్ను చేరుచున్నవి. కొందఱు భయపడి దోసి లొగ్గుచున్నారు. మహర్షి సిద్ధసమూహములు 'స్వస్తి' అని చెప్పుచు, అనేకము లైన స్తోత్రములచేత నిన్ను స్తుతించుచున్నారు.

రుద్రాదిత్యా వసవోయే చ సాధ్యావిశ్వేఽశ్వినౌ మరుతశ్చోష్మపాశ్చ,
గంధర్వయక్షాసురసిద్ధసంఘా వీక్షంతే త్వాంవిస్మితాశ్చైవసర్వే. ౨౨

టీ. రుద్రాదిత్యాః = రుద్రులును ఆదిత్యులును, వసవః = వసువులు, యే = ఎవరు, సాధ్యాః + చ = సాధ్యులో వారును, విశ్వే = విశ్వేదేవతలును, అశ్వినౌ = అశ్వినీదేవతలును, మరుతః + చ = వాయుదేవతలును, ఊష్మపాః + చ = పితృదేవత లును, గంధర్వయక్షాసురసిద్ధసంఘాః = గంధర్వులు యక్షులు అసురులు సిద్ధులు మొద లగువారి సమూహములు, సర్వే = అందఱును, విస్మితాః + చ + ఏవ = విస్మయమును బొందినవారలై, త్వాం = నిన్ను, వీక్షంతే = చూచుచున్నారు.

తా. రుద్రులు, ఆదిత్యులు, వసువులు, సాధ్యులు, విశ్వేదేవతలు, అశ్వినీదేవ తలు, మరుత్తులు, పితృదేవతలు, యక్షులు, గంధర్వులు, అసురులు, సిద్ధులు మొదలగు వా రందఱును ఆశ్చర్యమును బొందినవారై నిన్ను చూచుచున్నారు.

రూపంమహత్తేబహువక్త్రనేత్రంమహాబాహో!బహుబాహూరుపాదమ్
బహూదరంబహుదంష్ట్రాకరాళందృష్ట్వాలోకాఃప్రవ్యథితాస్తథాహమ్.

టీ. హే మహాబాహో = శ్రీకృష్ణా!, బహువక్త్రనేత్రం = అనేకములైన ముఖములు కన్నులు గలదియు, బహుబాహూరుపాదం = అనేకములైన బాహు వులు ఊరువులు పాదములు గలదియును, బహూదరం = అనేకములైన పొట్టలు గలదియును, బహుదంష్ట్రాకరాళం = అనేకములైన కోఱలచేతను భీకరమైనదియును, మహత్ = గొప్పదియునైన, తే = నీయొక్క, రూపం = రూపమును, దృష్ట్వా = చూచి, లోకాః = లోకములు, ప్రవ్యథితాః = భయమును పొందినవి. తథా=అటులే, అహం = నేను (భయపడుచున్నాను.)

తా. ఓ కృష్ణా! అనేకములు ముఖములు, కన్నులు, బాహువులు, తొడలు, పాదములు గలదియును, అనేకములగు కడుపులతోను, కోఱలతోను భయంకరమైనది యును, గొప్పదియునైన నీరూపమును జూచి లోకములును నేనును భయమును పొందినాము.

నభఃస్పృశం దీప్తమనేకవర్ణం వ్యాత్తాననం దీప్త విశాలనేత్రమ్,
దృష్ట్వాహితాంప్రవ్యథితాంతరాత్మా ధృతిం నవిందామి శమంచ విష్ణో!

టీ. హే విష్ణో = ఓ శ్రీకృష్ణా!, నభఃస్పృశం = ఆకాశమును స్పృశించువాడవును, దీప్తం = ప్రకాశమానుడవును, అనేకవర్ణం = అనేకములైన రంగులు గలవాడవును, వ్యాత్తాననం = తెఱచిన నోరులు గలవాడవును, దీప్త విశాలనేత్రం = ప్రజ్వలించు విశాలమైన కన్నులు గలవాడవును అగు, త్వాం = నిన్ను, దృష్ట్వా = చూచి, ప్రవ్యథితాంతరాత్మా = భయపడిన యంతరాత్మ గలవాడనై, ధృతిం = ధైర్యమును, శమం = శాంతిని, న +విందామి +హి = పొందజాలకున్నానుగదా!

తా. ఓకృష్ణా! ఆకాశము నంటుచున్నవాడవును, ప్రకాశించు అనేకవర్ణములు గలవాడవును, తెఱచిన నోళ్లుగలవాడవును, ప్రజ్వలించెడి విశాలమైన నేత్రములు గలవాడవును అగు నిన్ను చూచి నాయంతరాత్మ భయమును పొందినది. నాకు ధైర్యము లేకున్నది, శాంతి గలుగకున్నది.

దంష్ట్రాకరాళాని చ తే ముఖాని దృష్ట్వైవ కాలానలసన్నిభాని,
దిశో న జానే న లభే చ శర్మ ప్రసీద దేవేశ! జగన్నివాస! ౨౫

టీ. దంష్ట్రాకరాళాని = కోఱలచేతను భయంకరమైనవియును, కాలానలసన్నిభాని = కాలాగ్నిసదృశము లైనవియును అగు, తే = నీయొక్క, ముఖాని = ముఖములను, దృష్ట్వా +ఏవ = చూచియే, దిశః = దిక్కులను, న +జానే = తెలిసికొనజాలకున్నాను. శర్మ = సుఖమును, న +లభే +చ = పొందజాలకున్నాను. హే దేవేశ = దేవదేవా!, జగన్నివాస = జగదాశ్రయా!, ప్రసీద = ప్రసన్నుడవగుము.

తా. కోఱలచేతను భయంకరమైనవియును, కాలాగ్నిసదృశము లైనవియునయిన నీముఖములను చూచి నేను దిక్కులను తెలిసికొనజాలకున్నాను, సుఖమును పొందజాలకున్నాను. ఓ దేవదేవా! జగదాశ్రయా! ప్రసన్నుడవగుము.

అమీచ త్వాం ధృతరాష్ట్రస్య పుత్రాస్సర్వే సహైవావనిపాలసంఘైః,
భీష్మో ద్రోణ సూతపుత్ర స్తథాఽసౌ సహాస్మదీయైరపి యోధముఖ్యైః.
వక్త్రాణి తే త్వరమాణా విశంతి దంష్ట్రాకరాళాని భయానకాని,
కేచి ద్విలగ్నా దశనాంతరేషు సందృశ్యంతే చూర్ణితై రుత్తమాంగైః.

టీ. అమీ = ఈ, ధృతరాష్ట్రస్య = ధృతరాష్ట్రుని యొక్క, పుత్రాః = పుత్రులను, అవనిపాలసంఘైః + సహ + ఏవ = రాజసమూహాముతో గూడను, తథా = అటులే, భీష్మః = భీష్ముడు, ద్రోణః = ద్రోణుడు, అసౌ = ఈ, సూతపుత్రః = సూతపుత్రుడు, ఆస్మదీయైః = మనవారైన, యోధముఖ్యైః + సహ + అపి = యోధాగ్రేసరులతోగూడను, త్వరమాణాః = తొందరపడుచున్నవారై, దంష్ట్రాకరాళాని = కోఱలతో వికారమైనవియును, భయానకాని = భయంకర మైనవియునను, తే = నీయొక్క, వక్త్రాణి = ముఖములను, విశంతి = ప్రవేశించుచున్నారు. కేచిత్ = కొందఱు, దశనాంతరేషు = పండ్లసందులయందు, విలగ్నాః = చిక్కుకొన్నవారై, చూర్ణితైః = పొడుముగా చేయబడిన, ఉత్తమాంగైః = శిరస్సులతోడను, సందృశ్యంతే = కనబడుచున్నారు.

తా. ఈకురుక్షేత్రమునందు జేరిన ధృతరాష్ట్రపుత్రులందఱును, ఆపక్షపు రాజసమూహమును, భీష్ముడు, ద్రోణుడు, కర్ణుడును, మనపక్షపుయోధాగ్రేసరులును కోఱలతో భయంకరమైన నీముఖములయందు వేగముగాను ప్రవేశించుచున్నారు. కొందఱితలలు ముక్కలు ముక్కలై నీకోఱలసందులయందు చిక్కుకొని కనిపించుచున్నవి.

యథా నదీనాం బహవోఽంబువేగాస్సముద్రమేవాభిముఖా ద్రవంతి,
తథా తవామీ నరలోకవీరా విశంతి వక్త్రాణ్యభివిజ్వలంతి. ౨౮

టీ. నదీనాం = నదులయొక్క, బహవః = అనేకములైన, అంబువేగాః = నీటి ప్రవాహములు, యథా = ఏరీతిని, సముద్రం + ఏవ = సముద్రమునే, అభిముఖాః = ఎదురొక్కని, ద్రవంతి = పాటుచున్నవో, అమీ = ఈ, నరలోకవీరాః = రాజశ్రేష్ఠులు, తవ = నీయొక్క, అభివిజ్వలంతి = ప్రజ్వలించుచున్న, వక్త్రాణి = ముఖములను, విశంతి = ప్రవేశించుచున్నారు.

తా. నదులప్రవాహములు సముద్రమున కభిముఖముగను ప్రవహించెడి విధమునను ఈరాజవీరు లందఱును ప్రజ్వలించుచున్న నీముఖముల కభిముఖులై ప్రవేశించుచున్నారు.

యథా ప్రదీప్తం జ్వలనం పతంగా విశంతి నాశాయ సమృద్ధవేగాః,
తథైవ నాశాయ విశంతి లోకాస్తవాపి వక్త్రాణి సమృద్ధవేగాః. ౨౯

టీ. పతంగాః = మిడుతలు, ప్రదీప్తం = మండుచున్న, జ్వలనం = అగ్నిని, సమృద్ధవేగాః = అతివేగము గలవై, యథా = ఏరీతిని, నాశాయ = నాశముకొఱకు, విశంతి = ప్రవేశించుచున్నవో, తథైవ = ఆరీతినే, లోకాః + అపి = జనసమూహములును, సమృద్ధవేగాః = అతివేగముగలవియై, తవ = నీయొక్క, వక్త్రాణి = ముఖములను, నాశాయ = నాశముకొఱకు, విశంతి = ప్రవేశించుచున్నవి.

తా. పతంగము లతివేగముతో మండుచున్న నిప్పునందు నాశనముకొఱకు పడునటు లీ ప్రాణిసమూహములును అతిరయమున నీముఖములయందు నాశనముకొఱకు ప్రవేశించుచున్నవి.

లేలిహ్యసే గ్రసమానస్సమంతా ల్లోకాన్ సమగ్రాన్ వదనైర్జ్వలద్భిః
తేజోభి రాపూర్య జగ త్సమగ్రం భాసస్తవోగ్రాః ప్రతపంతి విష్ణో!౩౦

టీ. హే విష్ణో = విష్ణుమూర్తీ!, జ్వలద్భిః = మండుచున్నటువంటి, వదనైః = నోరులచేతను, సమంతాత్ = అన్నివైపులను, సమగ్రాన్ = సమస్తమైనట్టి, లోకాన్ = లోకములను, గ్రసమానః = మ్రింగుచు, లేలిహ్యసే = ఆస్వాదించుచున్నావు. తవ = నీయొక్క, ఉగ్రాః = ప్రచండమైన, భాసః = కాంతులు, సమగ్రం = సమస్తమైన, జగత్ = జగత్తును, తేజోభిః = కాంతులచేతను, ఆపూర్య = నింపి, ప్రతపంతి = తపింపజేయుచున్నవి.

తా. ఓ విష్ణుమూర్తీ! నీవు మండెడి నోరులతో అన్నివైపులనుండియు సమస్తలోకములను నమలి మ్రింగుచున్నావు. నీ ప్రచండమైన కాంతులు లోకము సంతయు నావరించి దహింపజేయుచున్నవి.

వి. లేలిహ్యసే:—నాకుచున్నావనియును, నాలుకను కదలించుచున్నావనియును వ్యాఖ్యాతలు వ్రాసిరి. మ్రింగుటకు పూర్వము నములుటయును, నాలుకతో లోనికి పిల్చుటయును దీనివలన తెలుపబడుచున్నది.

**ఆఖ్యాహి మే కో భవా నుగ్రరూపో నమోఽస్తు తే దేవవర! ప్రసీద
విజ్ఞాతు మిచ్ఛామి భవంత మాద్యం న హి ప్రజానామి తవ ప్రవృత్తిమ్.**

టీ. హే దేవవర = దేవదేవా!, ఉగ్రరూపం = భయంకరాకారుడవైన, భవాన్ = నీవు, కః = ఎవరో, మే = నాకు, ఆఖ్యాహి = చెప్పుము. తే = నీ

కొఱకు, నమః + అస్తు = నమస్కార మగుగాక !, ప్రసీద = ప్రసన్నుడ వగుము. ఆద్యం = ఆదిపురుషుడ వైన, భవంతం = నిన్ను, విజ్ఞాతుం = తెలిసికొనుటకు, ఇచ్ఛామి = కోరుచున్నాను. తవ = నీయొక్క, ప్రవృత్తిం = ప్రవర్తనమును, న + ప్రజానామి + హి = తెలిసికొనజాలకున్నాను గదా.

తా. ఓ దేవదేవా ! ఇట్టి భయంకరరూపధారివైన నీ వెవరవో దయచేసి తెలుపుము. నీ ప్రవర్తనము నాకు తెలియకున్నది. నీ ఆదిస్వరూపమునుగూర్చి వినగోరుచున్నాను.

శ్రీ భగవా నువాచ : శ్రీ కృష్ణుడు చెప్పెను:—

కాలోఽస్మిలోకక్షయకృత్ ప్రవృద్ధో లోకాన్సమాహర్తుమిహ ప్రవృత్తః
ఋతేఽపి త్వానభవిష్యంతి సర్వేయేఽవస్థితాః ప్రత్యనీకేషుయోధాః.

టీ. లోకక్షయ కృత్ = లోకసంహారకుడ నై, ప్రవృద్ధః = విజృంభించిన, కాలః = కాలుడను, అస్మి = అయియున్నాను. ఇహ = ఇప్పుడు, లోకాన్ = లోకములను, సమాహర్తుం = సంహరించుటకు, ప్రవృత్తః = ప్రవర్తించినవాడను. యే = ఏ, యోధాః = యోధులు, ప్రత్యనీకేషు = ప్రతిపక్ష సైన్యములందు, అవస్థితాః = ఉన్నారో, సర్వే = వా రందఱును, త్వా + ఋతే + అపి = నీవు లేకపోయినను, న + భవిష్యంతి = ఉండరు.

తా. లోకసంహారమును జేయుటకై సంహారకరుడనై కాలస్వరూపము నిపుడు దాల్చినాను. కారవసైన్యమునందు గలయోధులు నీవు యుద్ధము చేయకపోయినను జీవించియుండజాలరు.

తస్మాత్త్వముత్తిష్ఠయశోలభస్వజిత్వాశత్రూన్ భుంక్ష్వ రాజ్యంసమృద్ధం,
మయైవైతే నిహతాఃపూర్వమేవ నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్!.

టీ. తస్మాత్ = అందువలనను, త్వం = నీవు, ఉత్తిష్ఠ = లెమ్ము; శత్రూన్ = శత్రువులను, జిత్వా = జయించి, యశః = కీర్తిని, లభస్వ = పొందుము. సమృద్ధం = సంపూర్ణ మగు, రాజ్యం = రాజ్యమును, భుంక్ష్వ = అనుభవింపుము. ఏతే = ఈ శత్రువు లందఱును, మయైవ = నాచేతనే, పూర్వమేవ = మునుపే, నిహతాః = చంపబడిరి. హే సవ్యసాచిన్ = ఓయర్జునా!, నిమిత్తమాత్రం = నిమిత్తమాత్రుడవు, భవ = కమ్ము.

తా. ఆత్మస్వరూపమును దెలిసిన నీవు లెమ్ము; శత్రువులను గెలిచి కీర్తిని పొందుము. మటియును పూర్ణమైన రాజ్యము ననుభవింపుము. వీ రందరును నిదివఱకే నాచేతనే చంపబడియున్నారు. నీవు నిమిత్తమాత్రుడవుమాత్ర మగుము.

द्रोणंच भीष्मंच जयद्रथंच कर्णं तथाऽन्यानपि योधवीरान्,
मयाहतांस्त्वंजहिमाव्यथिष्ठायुध्यस्व जेतासिरणेसपत्नान्

టీ. మయా = నాచేతను, హతాన్ = చంపబడినటువంటి, ద్రోణం + చ = ద్రోణుని, భీష్మం + చ=భీష్ముని, జయద్రథం + చ = సైంధవునిని, కర్ణం = కర్ణుని, తథా = అటులే, అన్యాన్ = ఇతరులైన, యోధవీరాన్ + అపి = యోధవీరులను సైతము, త్వం = నీవు, జహి = చంపుము. మావ్యథిష్ఠాః = విచారపడకుము, యుధ్యస్వ = యుద్ధముచేయుము. రణే = యుద్ధమునందు, సపత్నాన్ = శత్రువులను, జేతాసి = జయింపగలవు.

తా. నే నిదివఱకే ద్రోణ భీష్మ కర్ణ సైంధవాదు లైన యోధవీరులను చంపి యున్నాను. నీవు జంకక యుద్ధముచేయుము. యుద్ధమునందు శత్రువులను గెలువగలవు.

సంజయ ఉవాచ: సంజయుడు చెప్పుచున్నాడు:—

ఏత చ్ఛ్రుత్వా వచనం కేశవస్య కృతాంజలి ర్వేపమానఃి కిరీటీ,
నమస్కృత్వా భూయ ఏవాహ కృష్ణంసగద్గదం భీతభీతఃి ప్రణమ్య.3౫

టీ. కిరిటీ = అర్జునుడు, కేశవస్య = శ్రీకృష్ణునియొక్క, ఏతత్ = ఈ, వచనం= వాక్యమును, శ్రుత్వా = విని, కృతాంజలిః = దోసి లొగ్గినవాడును, వేపమానః = వణకుచున్నవాడునై, నమస్కృత్వా = నమస్కరించి, ప్రణమ్య = వినమ్రుడై, భీత భీతః = మిగులభయపడుచు, సగద్గదం = గద్గదస్వరముతో, భూయఃి + ఏవ = మరల, ఆహ = పలికెను.

తా. అర్జునుడు శ్రీకృష్ణుడు చెప్పినమాటలను విని దోసిలొగ్గి వడకుచు భయ పడుచు నమస్కరించి వినమ్రుడై గద్గదస్వరముతో మరల నిటు లనియెను.

అర్జున ఉవాచ: అర్జునుడు చెప్పెను:—

స్థానే హృషీకేశ! తవ ప్రకీర్త్యా జగత్ ప్రహృష్యత్యనురజ్యతే చ,
రక్షాంసి భీతాని దిశో ద్రవంతి సర్వే నమస్యంతి చ సిద్ధసంఘాఃి. 3౬

టీ. హే హృషీకేశ = ఓ శ్రీకృష్ణా!, తవ = నీయొక్క, ప్రకీర్త్యా = మాహాత్మ్యముచేతను, జగత్ = జగత్తు, ప్రహృష్యతి = సంతసించుచున్నది, అనురజ్యతే + చ = అనురాగమునున్న పొందుచున్నది. రక్షాంసి = రాక్షసులు, భీతాని = భయపడినవార లై, దిశః = దిక్కులనుగూర్చి, ద్రవంతి = పరువిడుచున్నారు. సర్వే = సమస్తమైన, సిద్ధసంఘాః = సిద్ధసంఘములు, నమస్యంతి చ = నమస్కారము చేయుచున్నవి. స్థానే = ఇదంతయు తగియున్నది.

తా. ఓ శ్రీకృష్ణా! నీ మాహాత్మ్యమునకు జగత్తు సంతసించుచు ననురాగమును బొందుచున్నది. రాక్షసులు భయపడి నలుదిక్కులకును పారిపోవుచున్నారు. సమస్తమైన సిద్ధసంఘములును నమస్కరించుచున్నవి. ఇది యంతయును తగియున్నది.

కస్మాచ్చ తే న నమేరన్ మహాత్మన్! గరీయసే బ్రహ్మణోఽప్యాదికర్త్రే,
అనంత! దేవేశ! జగన్నివాస! త్వ మక్షరం సదసత్తత్పరం యత్.౩౭

టీ. హే మహాత్మన్ = ఓ మహాత్మా!, హే అనంత = ఓ యనంతా!, హే దేవేశ = దేవదేవా!, హే జగన్నివాస = జగదంతర్యామీ!, సత్ = సత్తు, అసత్ + చ = అసత్తును, యత్ = ఏదో, తత్పరం = దానికి పరమైన, అక్షరం = అక్షర బ్రహ్మము, త్వం = నీవు, అసి = అయియున్నావు. బ్రహ్మణః + అపి = బ్రహ్మకును, ఆదికర్త్రే = మూలకర్తవును, గరీయసే = గొప్పవాడవును నైన, తే = నీ కొఱకు, కస్మాత్ = ఏల, న + నమేరన్ = నమస్కరింపకుందురు?

తా. ఓ అనంతా! దేవదేవా! జగదాశ్రయా! నీవు సత్తునకును, అసత్తునకును పరమైన అక్షరుడవు, సృష్టికి కారణ మయిన బ్రహ్మ కతీతుడవైన పరమేశ్వరుడవు, ఓ మహాత్మా! ఇట్టి ని న్నెవరు నమస్కరింపకుందురు?

త్వ మాదిదేవః పురుషః పురాణస్త్వ మస్య విశ్వస్య పరం నిధానమ్.
వేత్తాసి వేద్యం చ పరం చ ధామ త్వయా తతం విశ్వ మనంతరూప!.

టీ. హే అనంతరూప = ఓ అనంతరూపా!, త్వం = నీవు, ఆదిదేవః = ఆదిదేవుడవు, పురాణః = సనాతనుడవైన, పురుషః = పురుషుడవు. త్వం = నీవు, అస్య = ఈ, విశ్వస్య = విశ్వమునకు, పరం = ఉత్తమమైన, నిధానం = ఆశ్రయమవు, వేత్తా = సర్వజ్ఞుడవు, వేద్యం + చ = తెలియదగిన విషయమును, పరం + చ =

పొందదగినదైన, ధామ = స్థానమును, అసి = అయియున్నావు. విశ్వం = విశ్వము, త్వయా = నీచేతను, తతం = వ్యాప్త మైయున్నది.

తా. ఓ యనంతరూపా! నీ వాదిదేవుడవు, పురాణపురుషుడవు, సమస్త జగత్తునకును ఆశ్రయుడవు, సర్వజ్ఞుడవు, వేద్యవిషయమువు, ఉత్తమస్థానమవు. నీచేత నీ చరాచరప్రపంచ మంతయును నావరింపబడియున్నది.

వాయుర్యమోఽగ్నిర్వరుణశ్శశాంకస్ప్రజాపతిస్త్వం ప్రపితామహశ్చ,
నమో నమస్తేఽస్తు సహస్రకృత్వస్పునశ్చ భూయోఽపి నమో నమస్తే.

టీ. త్వం = నీవు, వాయుః = వాయువవు, యమః = యముడవు, అగ్నిః = అగ్నివి, వరుణః = వరుణుడవు, శశాంకః = చంద్రుడవు, ప్రజాపతిః = ప్రజాపతివి, ప్రపితామహః+చ = ప్రపితామహుడవును, (అసి = అయియున్నావు). తే = నీకొఱకు, సహస్రకృత్వః = వేయిసారులు, నమోనమః = నమస్కారములు, అస్తు = అగుగాక. పునః+చ = మరలను, భూయః+అపి = తిరిగియు, తే = నీకొఱకు నమోనమః = నమస్కారములు.

తా. వాయువవు, యముడవు, అగ్నివి, వరుణుడవు, చంద్రుడవు, ప్రజాపతివి, ముత్తాతవును నీవే అయియున్నావు. వేయిసారులు నమస్కరించుచున్నాను. మరల మరల నీకు నమస్కారములు.

నమస్పురస్తా దథ పృష్ఠతస్తే నమోఽస్తు తే సర్వత ఏవ సర్వ!,
అనంతవీర్యామితవిక్రమ స్త్వం సర్వం సమాప్నోషి తతోఽసి సర్వః.

టీ. హే సర్వ = ఓ సమస్తస్వరూపా!, పురస్తాత్ = ముందటను, పృష్ఠతః = వెనుకను, తే = నీకొఱకు, నమః = నమస్కారము. అథ = ఇంకను, సర్వతః+ఏవ = అన్నివైపులను, తే = నీకొఱకు, నమః = నమస్కారము, అస్తు = అగుగాక. త్వం = నీవు, అనంతవీర్యామిత విక్రమః = అంతములేని బలపరాక్రమములు గలవాడవు, సర్వం = సమస్తమును, సమాప్నోషి = వ్యాపించియున్నావు. తతః = అందువలనను, సర్వః = సర్వస్వరూపుడవు, అసి = అయియున్నావు.

తా. ఓ సర్వస్వరూపా! నీకు ముందటను వెనుకను సకలదిక్కులయందును నమస్కారము చేయుచున్నాను. నీ బలపరాక్రమముల కంతములేకను నీవు సర్వవ్యాపకుడ వై యుండుటచేతనే సర్వుడ వనబడుచున్నావు.

సఖేతి మత్వా ప్రసభం యదుక్తం హేకృష్ణ! హే యాదవ! హేసఖేతి,
అజానతా మహిమానం తవేదం మయా ప్రమాదాత్ ప్రణయేన వాపి.
య చ్చావహాసార్థ మసత్కృతోఽసి విహారశయ్యాసనభోజనేషు,
ఏకోఽథవా ప్యచ్యుత తత్సమక్షం తత్క్షామయే త్వామహమప్రమేయమ్.

టీ. తవ = నీయొక్క, ఇదం = ఈ, మహిమానం = మాహాత్మ్యమును, అజానతా = తెలియనివాడనైన, మయా = నాచేత, ప్రమాదాత్ = ప్రమాదము వలననుగాని, ప్రణయేన + వా + అపి = మిత్రభావముచేతనుగాని, సఖా + ఇతి + మత్వా = సఖుడ వని తలచి, ప్రసభం = నిర్లక్ష్యముగను, హే కృష్ణ = ఓకృష్ణా!, హేయాదవ = ఓ యాదవుడా!, హే సఖే = ఓ మిత్రుడా!, ఇతి = అని, యత్ = నీది, ఉక్తం = చెప్పబడినదో, హే అచ్యుత = ఓ కృష్ణా!, విహారశయ్యాసన భోజనేషు = విహారములయందును, పడకలయందును, కూర్చుండుటయందును, భోజనములందును, అవహాసార్థం = పరిహాసార్థము, ఏకః = ఒక్కడవైయున్నపుడు, అథవా + అపి = వెనుకను, తత్సమక్షం = ఇతరులయెదుటనుగాని, అసత్కృతః + అసి = అవమానింపబడితివి. యచ్చ = ఏదో, తత్ = దానినంతయును, అప్రమేయం = అప్రమేయుడవైన, త్వాం = నిన్ను, అహం = నేను, క్షామయే = క్షమింపగోరుచున్నాను.

తా. ఓ దేవా! నీ మహిమను తెలియకను నిన్ను సామాన్యస్నేహితునిగాను దలచి చనువునను పొరపాటునను నేను నిర్లక్ష్యముగను సామాన్యునివలెను పిలుచు చుంటిని. మటియును విహారాహారశయనాదులయందును, నిన్నొంటరిగగాని ఇతరుల యెదుటగాని పరిహసించి అపరాధములను జేసితిని. నా యపరాధములను మన్నించు టకు నిన్ను వేడుచున్నాను.

పితాసి లోకస్య చరాచరస్య త్వ మస్య పూజ్య శ్చ గురు ర్గరీయాన్,
నత్వత్సమోఽస్త్యభ్యధికఃకుతోఽన్యోలోకత్రయేఽప్యప్రతిమప్రభావ

టీ. త్వం = నీవు, అస్య = ఈ, చరాచరస్య = చరాచర స్వరూపమైన, లోకస్య = లోకమునకు, పితా = తండ్రివి, పూజ్యః = పూజ్యుడవు, గురుః = గురువవు, గరీయాన్ + చ = గొప్పవాడవును, అసి = అయియున్నావు. హే అప్రతిమ ప్రభావ = ఓ మహాత్మా!, లోకత్రయే + అపి = ముల్లోకములయందును, త్వత్సమః = నీకు సముడు, న + అస్తి = లేడు, అభ్యధికః = అధికుడైన, అన్యః = ఇతరుడు, కుతః = ఎక్కడనున్నాడు?

తా. సాటిలేని ప్రభావముగల ఓ కృష్ణా! నీవీ చరాచర ప్రపంచమునకును తండ్రివి, పూజ్యుడవు, గురుడవు, గొప్పవాడవు నయియున్నావు. ఈ మూడులోక ములయందును నీతో సమానుడే లేనప్పు డింక నీకంటె నధికు డెక్కడ నుండును?

తస్మాత్ ప్రణమ్యప్రణిధాయకాయంప్రసాదయే త్వామహమీశ మీడ్యమ్,
పితేవ పుత్రస్య సఖేవ సఖ్యుఃప్రియఃప్రియాయార్హసిదేవ! సోఢుమ్.

టీ. తస్మాత్ = అందువలనను, ఈశం = ఈశుడవును, ఈడ్యం = స్తుతింపదగిన వాడవు నగు, త్వాం = నిన్నుగూర్చి, అహం = నేను, కాయం = దేహమును, ప్రణిధాయ = వంచి, ప్రణమ్య = నమస్కరించి, ప్రసాదయే = అనుగ్రహింపవేడు చున్నాను. హే దేవ = ఓ శ్రీకృష్ణా!, పుత్రస్య = పుత్రునితప్పును, పితా + ఇవ = తండ్రివలెను, సఖ్యుః = సఖునితప్పును, సఖా + ఇవ = సఖునివలెను, ప్రియాయాః = ప్రియురాలితప్పును, ప్రియ + ఇవ = ప్రియునివలెను, సోఢుమ్ = సహించుటకు, అర్హసి = తగియున్నావు.

తా. అందువలనను ఓ శ్రీకృష్ణా! స్తోత్రార్హుడవును, సర్వేశ్వరుడవును నైన నీకు సాష్టాంగనమస్కారము చేయుచు నన్ను కరుణింప వేడుకొనుచున్నాను. తండ్రి బిడ్డలయొక్కయు, స్నేహితుడు స్నేహితునియొక్కయు, ప్రియుడు ప్రియురాలియొక్కయు లోపములను సహించునట్లు, నీవు నాలోపములను సహించుట కర్హుడవు.

అదృష్టపూర్వంహృషితోఽస్మి దృష్ట్వాభయేనచ ప్రవ్యథితంమనోమే
తదేవ మే దర్శయ దేవ! రూపం ప్రసీద దేవేశ! జగన్నివాస!. ౪౫

టీ. హే దేవ=స్వామీ!, అదృష్టపూర్వం = పూర్వ మెప్పుడును చూడని విశ్వ రూపమును, దృష్ట్వా = చూచి, హృషితః = సంతసించినవాడను, అస్మి = అగుచున్నాను. మే = నాయొక్క, మనః = మనస్సు, భయేన = భయముచేతను, ప్రవ్యథితం + చ= బాధింపబడుచున్నది. హే దేవేశ = దేవదేవా!, హే జగన్నివాస = జగదాధారా!, మే = నాకు, తత్ = ఆ పూర్వపు, రూపం + ఏవ = రూపమునే, దర్శయ= చూపుము, ప్రసీద = అనుగ్రహింపుము.

తా. ఓదేవదేవ! జగన్నాథ! నీయపూర్వరూపమును జూచి నేను సంతస మును బొందితిని; కాని నామనస్సునందు భయము గలుగుచున్నది. అందువలనను ఓదేవా! నీసౌమ్యస్వరూపమునే చూపించి నన్ననుగ్రహింపుము.

కిరీటినం గదినం చక్రహస్తమిచ్ఛామి త్వాం ద్రష్టు మహం తథైవ,
తేనైవ రూపేణ చతుర్భుజేన సహస్రబాహో! భవ విశ్వమూర్తే! ౪౬

టీ. హే విశ్వమూర్తే = ఓవిశ్వస్వరూపా!, అహం = నేను, కిరీటినం = కిరీటము గలవాడవును, గదినం = గద గలవాడవును, చక్రహస్తం = చక్రము చేతగలవాడవును నగు, త్వాం = నిన్ను, ద్రష్టుం = చూచుటకు, ఇచ్ఛామి = కోరుచున్నాను; తథైవ = అటులే, హేసహస్రబాహో = వేయిచేతులు గల విశ్వేశ్వరా!, చతుర్భుజేన = నాలుగుచేతులు గలదైన, తేన = ఆ, రూపేణ + ఏవ = రూపముతోనే, భవ = ఉండుము.

తా. ఓ విశ్వమూర్తీ! సహస్రబాహూ! కిరీటము, గదాచక్రములు, నాలుగు భుజములును గల నీ సౌమ్యరూపమును నేను చూడగోరుచున్నాను; ఆ రూపముతోనుండ నవధరింపుము.

శ్రీ భగవానువాచ: శ్రీకృష్ణుడనెను:—

మయా ప్రసన్నేన తవార్జునేదం రూపం పరం దర్శిత మాత్మయోగాత్,
తేజోమయం విశ్వ మనంత మాద్యం యన్మే త్వదన్యేన నదృష్టపూర్వమ్.

టీ. హే అర్జున = ఓయర్జునా!, మే = నాయొక్క, యత్ = ఏ, తేజోమయం = తేజోమయమును, విశ్వం = సంపూర్ణమును, అనంతం = అంతము లేనిదియును, ఆద్యం = మొదటిదియును, త్వత్ = నీకంటె, అన్యేన = ఇతరునిచేతను, నదృష్టపూర్వం = ఇంతవరకును చూడబడనిదియును, పరం = ఉత్తమమైనదియును నగు (ఆత్మపరమైన), ఇదం = ఈ, రూపం = రూపము, తవ = నీకు, ప్రసన్నేన = ప్రసన్నుడనైన, మయా = నాచేతను, ఆత్మయోగాత్ = ఆత్మయోగమువలనను, దర్శితం = చూపబడినది.

తా. ఓయర్జునా! నేను నీకు ప్రసన్నుడనై ఇతరులింతవఱకును చూడనటువంటి కాంతిమయమైన, పరమైన నావిశ్వరూపమును ఆత్మయోగమును బూని నీకు చూపించితిని.

శ్రీకృష్ణుడు విశ్వరూపమును ఆత్మయోగమువలన దాల్చినట్లుఁ దెలుపబడినది. పురుషార్థమునకు ఫలము బ్రహ్మజ్ఞానసాధ్యమైన మోక్షము. మోక్షము యోగమువలనను సాధ్య మని భగవద్గీత పూర్ణయోగరూపమునను విశదము చేయుచున్నది. ఆత్మ

యోగము శ్రీ కృష్ణునకు విశ్వరూపసందర్శనమునకువలెను, ఆత్మయోగము బ్రహ్మ విద్యాసాధనముగ నున్నది.

న వేదయజ్ఞాధ్యయనై ర్న దానై ర్న చ క్రియాభి ర్న తపోభి రుగ్రైః,
ఏవంరూప శ్శక్య అహం నృలోకే ద్రష్టుం త్వదన్యేన కురుప్రవీర!.౪౮

టీ. హే కురుప్రవీర = ఓ యర్జునా !, ఏవంరూపః = ఇటువంటిరూపము గల, అహం = నేను, నృలోకే = మనుష్యలోకమునందు, త్వదన్యేన = నీవుగాక యితరునిచేతను, వేదయజ్ఞాధ్యయనైః = వేదాధ్యయనముచేతను యజ్ఞములచేతను, ద్రష్టుం = చూచుటకు, నశక్యః = సాధ్యమైనవాడను గాను, దానైః = దానము లచేతను, న = కాను, క్రియాభిఃకర్మలచేతను, న = కాను, ఉగ్రైః = తీవ్రమైన, తపోభిః + చ = తపస్సులచేతను, ద్రష్టుం (న + శక్యః) = చూచుటకు సాధ్యమైన వాడను గాను.

తా. ఓ అర్జునా ! నీవుదక్క నితరులు వేదాధ్యయనము, యజ్ఞములు, దాన ములు, వైదికకర్మలు, ఉగ్రతపస్సు మొదలగువానిచేతను విశ్వరూపుడ నైన నన్ను చూడజాలరు.

మా తే వ్యథా మా చ విమూఢభావో
దృష్ట్వా రూపం ఘోర మీదృ ఙ్మమేదమ్,
వ్యపేతభీ ఃప్రీతమనాః పున స్త్వం
త దేవ మే రూప మిదం ప్రపశ్య. ౪౯

టీ. ఈదృక్ = ఇట్టి, ఘోరం = భీకరమైన, మమ = నాయొక్క, ఇదం = ఈ, రూపం = విశ్వరూపమును, దృష్ట్వా = చూచి, తే = నీకు, వ్యథా = భయము, మా = వలదు. విమూఢభావః + చ = చిత్త సంక్షోభమున్న, మా = వలదు, త్వం = నీవు, వ్యపేతభీఃభయముపోయినవాడవును, ప్రీతమనాఃసంతుష్టమనస్కుడవునునై, మే = నాయొక్క, తదేవ = ఆ పూర్వపు, ఇదం = ఈ, రూపం = రూపమును, పునః = మరల, ప్రపశ్య = చూడుము.

తా. భయంకరమైన నా యీ విశ్వరూపమును జూచి నీవు భయమును, మనోవైకల్యమును పొందవలదు. నీవు భయమును విడిచి సంతుష్టాంతరంగుడవై నా యీపూర్వపురూపమును మరల చూడుము.

సంజయ ఉవాచ: సంజయుడు పలికెను:—

ఇత్యర్జునం వాసుదేవస్తథోక్త్వా స్వకం రూపం దర్శయామాస భూయః,
ఆశ్వాసయామాస చ భీత మేనం భూత్వా పున స్సౌమ్యవపుర్మహాత్మా.

టీ. మహాత్మా = మహాత్ముడయిన, వాసుదేవః = శ్రీ కృష్ణుడు, ఇతి = ఇటులు, అర్జునం = అర్జునునిగూర్చి, ఉక్త్వా = చెప్పి, తథా = వెనుకటియటులే, స్వకం=తన దైన, రూపం = రూపమును, భూయః = మరల, దర్శయామాస = చూపెను. సౌమ్యవపుః = సౌమ్యస్వరూపుడు, భూత్వా = అయి, భీతం = భయపడిన, ఏనం = ఈయర్జునుని, ఆశ్వాసయామాస + చ = ఓదార్చెను.

తా. సర్వాత్మస్వరూపుడైన శ్రీకృష్ణుడు ఇటులు చెప్పి తన సౌమ్యమైన ప్రత్యగాత్మస్వరూపమును మరలను దాల్చి భీతిని జెందిన యర్జునుని ఓదార్చెను.

శ్రీకృష్ణుడు సర్వాత్మస్వరూపమునందును ప్రత్యగాత్మస్వరూపమునందును సమత్వమును ప్రదర్శించుచు పూర్ణయోగమును పార్థునకనుభవసిద్ధము చేసెను.

అర్జున ఉవాచ: అర్జునుడు చెప్పెను:—

దృష్ట్వేదం మానుషం రూపం తవ సౌమ్యం జనార్దన!,
ఇదానీ మస్మి సంవృత్త స్సచేతాః ప్రకృతిం గతః. ౫౧

టీ. హే జనార్దన = ఓ శ్రీకృష్ణా!, తవ = నీయొక్క, ఇదం = ఈ, మానుషం = మనుష్యసహజమైన, సౌమ్యం = శాంతమైన, రూపం = రూపమును, దృష్ట్వా = చూచి, ఇదానీం = ఇప్పుడు, సచేతాః = ప్రసన్నమయిన చిత్తము గల వాడను, ప్రకృతిం = స్వభావమును, గతః = పొందినవాడను, సంవృత్తః + అస్మి = అయితిని.

తా. ఓ శ్రీకృష్ణా! సౌమ్యమైన నీ మానవరూపమును జూచి నేను నిర్భయుడను, స్వస్థచిత్తుడను, సహజస్వభావుడను అయితిని.

శ్రీభగవా నువాచ: శ్రీకృష్ణు డనెను:—

సుదుర్దర్శ మిదం రూపం దృష్టవా నసి యన్మమ,
దేవా అ ప్యస్య రూపస్య నిత్యం దర్శనకాంక్షిణః. ౫౨

టీ. మమ = నాయొక్క, యత్ = ఏ, రూపం = రూపమును, దృష్టవాన్ = చూచినవాడవు, అసి = అయితివో, ఇదం = ఈ, రూపం = రూపము, సుదుర్దర్శం= చూడదుర్లభమైనది. దేవాః + అపి = దేవతలును, నిత్యం = ఎల్లపుడును, అస్య = ఈ, రూపస్య = రూపముయొక్క, దర్శనకాంక్షిణః = దర్శనమును కోరువారు.

తా. నీవు చూచిన యీ విశ్వరూపము చూడ శక్యముగానిది. దేవతలుసయితము నెల్లప్పుడును దీనిని జూడగోరుచుందురు.

నాహం వేదై ర్న తపసా న దానేన న చేజ్యయా,
శక్య ఏవంవిధో ద్రష్టుం దృష్టవా నసి మాం యథా. ౫౩

టీ. మాం = నన్ను, యథా = వీవిధముగా, దృష్టవాన్ = చూచినవాడవు, అసి = అయితివో, ఏవంవిధః = ఇట్టి స్వరూపముగల, అహం = నేను, వేదైః = వేదములచేతను, ద్రష్టుం = చూచుటకు, న=శక్యః = శక్యుడను కాను, తపసా=తపస్సు చేతను, నశక్యః = శక్యుడను కాను, దానేన = దానముచేతను, నశక్యః = శక్యుడను కాను, ఇజ్యయా + చ = యజ్ఞముచేతను, నశక్యః = శక్యుడను కాను.

తా. నీవు చూచిన నావిశ్వరూపము వేదములచేతనుగాని, యజ్ఞదాన తపస్సుల చేతమగాని సందర్శనసాధ్యము గాదు.

భక్త్యా త్వనన్యయా శక్య అహ మేవంవిధోఽర్జున!,
జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప!. ౫౪

టీ. హే పరంతప, అర్జున = ఓ అర్జునా!, ఏవంవిధః = ఇట్టి విశ్వస్వరూపుడనైన, అహం = నేను, అనన్యయా = అనన్యమైన, భక్త్యా + తు = భక్తిచేతనే, తత్త్వేన = యథార్థముగను, జ్ఞాతుం = తెలిసికొనుటకును, ద్రష్టుం + చ = చూచుటకును, ప్రవేష్టుం + చ = ప్రవేశించుటకును, శక్యః = శక్యుడను.

తా. ఓ యర్జునా! విశ్వరూపుడనైన నన్ను యథార్థముగను, తెలిసికొనుటకును, చూచుటకును, ప్రవేశించుటకును అనన్యమైన భక్తియే సాధనము.

ఆత్మభక్తియే పూర్ణయోగమునకు సాధనము.

మత్కర్మకృన్మత్పరమో మద్భక్త స్సంగవర్జితః,
నిర్వైర స్సర్వభూతేషు య స్స మా మేతి పాండవ! ౫౫

టీ. హే పాండవ = ఓ యర్జునా!, మత్కర్మకృత్ = నాకొఱకు కర్మలను చేయువాడును, మత్పరమః = నాయం దాసక్తుడును, మద్భక్తః = నాయందే భక్తి గలవాడును, సంగవర్జితః = సంగమును విడిచినవాడును, సర్వభూతేషు = సమస్త భూతములయందును, నిర్వైరః = వైరములేనివాడును, య = ఎవడో, సః = వాడు, మాం = నన్ను, ఏతి = పొందుచున్నాడు.

తా. ఓ అర్జునా! ఎవడు నాకొఱకై కర్మలను చేయునో, నాయందు సక్తచిత్తుడో, నాభక్తుడో, సంగరహితుడో, సకలభూతములయందును సమబుద్ధిగల వాడో వాడు నన్నే పొందుచున్నాడు.

సకలమును ఆత్మార్థము చేయుట, ఆత్మేతరమును విడుచుట పూర్ణయోగము.

ఇతి శ్రీ భగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీ కృష్ణార్జునసంవాదే విశ్వరూపసందర్శనయోగో నామ
ఏకాదశోఽధ్యాయః.

ఇటులు ఉపనిషత్తులును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదమును నగు భగవద్గీతలయందు విశ్వరూపసందర్శనయోగ మనెడి పదకొండవ యధ్యాయము.

అర్జునునకు విరాట్‌స్వరూప సందర్శనము విశ్వరూపసందర్శనమువలనను కలిగినది. విరాట్‌స్వరూప సందర్శనము భయభ్రాంతులను కలుగజేసినది. మహాతేజోంధకారములు, సర్గప్రళయములు, కర్ణార్జునులు, సౌమ్యభయంకరరూపములు, దైవరాక్షసరూపములు, పంచభూతములు, త్రిమూర్తులు మొదలగు సమస్తవిశ్వమును విరాట్‌స్వరూపమునం దేకస్థానమునందు గోచర మైనది. అర్జునునకు దివ్యదృష్టి యున్నను, వీనిని చూచుటకు సాధ్యము కాలేదు. అర్జునుడు శ్రీకృష్ణపరమాత్మ తన కలవాడైన సౌమ్యరూపమును తిరిగియు చూపింప ప్రార్థించి చూచి శాంతిని పొందెను. ప్రవృత్తియందు భగవద్విభూతులను పరమాణువునుండి పరబ్రహ్మమువఅకును వ్యాప్తమైన విశ్వమంతయును ప్రత్యక్షము చేయుచున్నది. మహాయోగులు సకలమునందును, భగవద్విభూతులను సందర్శించుచున్నారు. విశ్వరూపసందర్శనముద్వారమున జిజ్ఞాసువులు ఆత్మయోగులు గాగల విధము తిరిగియు భక్తియోగాధ్యాయమునందు వివరింపబడినది.

ప్రకృతియందు భక్తి పురుషార్థమునకు సాధనము. భక్తిశ్రద్ధలు లేని కార్యములు నిరర్థకములు. అనంతమైన విశ్వరూపసందర్శనమున కనన్యమైన భక్తి సాధనము. అనన్యమైన భక్తియోగమున కాత్మయోగము మూలము.

శ్రీ భగవద్గీత

భక్తియోగ వివరణము

భక్తియోగాధ్యాయము చిన్న అధ్యాయము. విశ్వరూపసందర్శన యోగాధ్యాయమునందలి చివరశ్లోకమునం దీ భక్తిమార్గము చక్కగ దెలుపబడినది. దానికి వివరణ మీ యధ్యాయము తెలుపుచున్నది.

శ్లో. మత్కర్మ కృన్మత్పరమో మద్భక్త స్సంగవర్జితః,
నిర్వైర స్సర్వభూతేషు య స్సమా మేతి పాండవ.

భగవద్భక్తులు, భగవత్ కైంకర్యమును చేయగల విధమును, భగవద్భక్తిపరాయణులకు భక్తి సాధనము, నిష్కామకర్మ యోగ సాధనమును, సర్వభూతములందు సమత్వబుద్ధి మొదలగు మార్గము లన్నియు తిరిగియు నిరూపింపబడినవి. అనన్యమైన భక్తిస్వరూప స్వభావములను యథార్థముగ భక్తులు పొందగల విధములు ఈ అధ్యాయమునందు తిరిగియు తెలుపబడినవి. భక్తులు జ్ఞానేంద్రియ, కర్మేంద్రియములను, మనో బుద్ధి చిత్తాహంకారములను కర్మజ్ఞాన యోగసాధనమునను, ఆత్మయోగమునందు సంయోగము చేయగల యోగమార్గమును భక్తియోగము వివరించుచున్నది.

అర్జునుడు పరమేశ్వరుని సాక్షాత్తుగా చూచినను సంశయనివారణము గాలేదు. అనన్యమైన భక్తియే "పరమాత్మని తెలిసికొనుటకును, చూచుటకును, చేరుటకును" సాధన మని ౧౧ వ అధ్యాయాంతమునందు వివరింపబడినది.

అర్జునుడు నిర్గుణోపాసకులయందును, సగుణోపాసకులయందును, భక్తులందును శ్రేష్ఠు లెవరని శ్రీ కృష్ణుని ప్రశ్నించుచున్నాడు. శ్రీకృష్ణుడు కర్మయోగముద్వారా అవ్యక్తమైన పరమాత్మని సందర్శించెడివారును శ్రేష్ఠులేయని సమాధానము చెప్పుచున్నాడు. అయినను కర్మేంద్రియ, జ్ఞానేంద్రియములకు సులభసాధ్యమైన నిష్కామ కర్మ ద్వారా భగవంతుని సేవించుట సులభసాధ్య మని తెలుపుచున్నాడు.

శ్రీమద్భగవద్గీత

పండ్రెండవ అధ్యాయము—భక్తియోగము

శ్లోకవివరణము:— ౧ సగుణ నిర్గుణోపాసకులలో శ్రేష్ఠులను గురించి అర్జునుని ప్రశ్న. ౨–౪ ఉభయులును శ్రేష్ఠులే; కాని అవ్యక్తోపాసకులకు క్లేశ మధికతరము. ౬–౭ భగవదర్పితముగ కర్మలను చేయువారును, భగవద్ధ్యాన పరాయణులును, భగవంతునియందు బుద్ధిని నిలిపినవారును భగవంతుని జేరుదురు. ౮–౧౧ అభ్యాసయోగముచేతను, కర్మలు భగవదర్పితముగ చేయుటచేతను, కర్మఫల త్యాగముచేతను, సిద్ధి గలుగుచున్నది. ౧౨ అభ్యాసముకంటెను జ్ఞానమును, జ్ఞానముకంటెను ధ్యానమును, ధ్యానముకంటెను కర్మఫలత్యాగమును విశేషములు. ౧౩–౨౦ మమకారాహంకారవర్జితులును, సమత్వబుద్ధి గలవారును, సంగవివర్జితులును, స్థిరబుద్ధి గలవారును నాకు ప్రియులు; ఈధర్మ్యామృతమును సేవించెడి భక్తులు ప్రియతములు.

అర్జున ఉవాచ: అర్జునుడు ప్రశ్నించెను:—

ఏవం సతతయుక్తా యే భక్తా స్త్వాం పర్యుపాసతే,
యే చాప్యక్షర మవ్యక్తం తేషాం కే యోగవిత్తమాఃు. ౧

టీ. ఏవం = ఇటులు, సతతయుక్తాఃు = ఎల్లప్పుడును నీయందు నిష్ఠగలవారగుచు, యే = ఏ, భక్తాఃు = భక్తులు, త్వాం నిన్ను, పర్యుపాసతే = ఉపాసించుచున్నారో, యే + చ = ఎవరైతే, అవ్యక్తం = వ్యక్తముగాని, అక్షరం + అపి = అక్షరబ్రహ్మమును, పర్యుపాసతే = ఉపాసించుచున్నారో, తేషాం = వారలలో, కే = ఎవరు, యోగవిత్తమాఃు = యోగవిత్తములు?

తా. కొందఱు భక్తులెల్లపుడును నీయందు చిత్తమును నిలిపి నిన్ను ఉపాసించుచున్నారు. మఱికొంద అవ్యక్తమైన పరబ్రహ్మమునుపాసించుచున్నారు. వారలలో యోగవిత్తము లెవరు?

బ్రహ్మవేత్తలైన యోగులయందు బుద్ధియోగారూఢులైన కర్మయోగులు, సగుణోపాసకులైన భక్తులు శ్రేష్ఠులా, ఆత్మయోగారూఢులైన నిర్గుణోపాసకులు శ్రేష్ఠులా?

శ్రీభగవానువాచ: భగవంతుడు చెప్పుచున్నాడు:-

మయ్యావేశ్య మనో యే మాం నిత్యయుక్తా ఉపాసతే,
శ్రద్ధయా పరయోపేతా స్తే మే యుక్తతమా మతాః. ౨

టీ. మయి = నాయందు, మనః = మనస్సును, ఆవేశ్య = నిలిపి, నిత్యయుక్తాః= నిత్యయుక్తులై, పరయా = ఉత్తమమైన, శ్రద్ధయా = శ్రద్ధతో, ఉపేతాః = కూడిన వారై, యే = ఎవరు, మాం = నన్ను, ఉపాసతే = ఉపాసించుచున్నారో, తే=వారు, మే = నాకు, యుక్తతమాః = యోగిశ్రేష్ఠు లని, మతాః = సమ్మతులు.

తా. శ్రద్ధగలవారై నాయందు మనస్సును నిలిపి నిత్యయుక్తులై నన్నే ఉపాసించెడివారు యోగిశ్రేష్ఠు లని నామతము.

విశ్వస్వరూపములయందు సమత్వబుద్ధి గలిగి శ్రద్ధావంతు లైన ఆత్మయోగులు యోగిశ్రేష్ఠులు.

యే త్వక్షర మనిర్దేశ్య మవ్యక్తం పర్యుపాసతే,
సర్వత్రగ మచింత్యంచ కూటస్థ మచలం ధ్రువమ్. 3

సన్నియ మ్యేంద్రియగ్రామం సర్వత్ర సమబుద్ధయః,
తేప్రాప్నువంతి మామేవ సర్వభూతహితే రతాః ౪

టీ. యే + తు = ఎవరైతే, ఇంద్రియగ్రామం = ఇంద్రియ సముదాయమును, సన్నియమ్య = నిగ్రహించి, సర్వత్ర = సకలమునందును, సమబుద్ధయః = సమబుద్ధి గలవారై, సర్వభూతహితే = సకలభూతముల శ్రేమమునందును, రతాః = నిరతులై, అనిర్దేశ్యం = నిర్దేశింప రానిదియును, అవ్యక్తం = వ్యక్తము గానిదియును, సర్వత్రగం = సర్వవ్యాప్తమును, అచింత్యం = చింతింపరానిదియును, అచలం = స్థిరమైనదియును, ధ్రువం = నిత్యమైనదియును, కూటస్థం + చ = కూటస్థమును సైన, అక్షరం = పరబ్రహ్మమును, పర్యుపాసతే = ఉపాసించుచున్నారో, తే = వారు, మాం + ఏవ = నన్నే ప్రాప్నువంతి = పొందుచున్నారు.

తా. ఎవరైతే ఇంద్రియనిగ్రహమును సమత్వబుద్ధిని గలిగి, సకలభూతముల యొక్క హితమునందు నిరతులై, అవాఙ్మనసగోచరంబును, నిత్యంబును, సత్యంబును, సకలాధారంబును సైన అక్షరబ్రహ్మము నుపాసించుచున్నారో వారు నన్నే, పొందుచున్నారు.

క్లేశోఽధికతర స్తేషా మవ్యక్తాసక్తచేతసామ్,
అవ్యక్తా హి గతి ర్దుఃఖం దేహవద్భి రవాప్యతే. ౫

టీ. అవ్యక్తాసక్తచేతసాం = అక్షరపర బ్రహ్మమందు చిత్తముగల, తేషాం = వారికి, క్లేశః = శ్రమము, అధికతరః = మిగుల నధికము. అవ్యక్తా = అవ్యక్తవిషయమైన, గతిః = మార్గము, దుఃఖం = కష్టముగాను, దేహవద్భిః = దేహధారులచేత, అవాప్యతే + హి = పొందబడుచున్నదిగదా!

తా. అక్షర బ్రహ్మోపాసనము కష్టసాధ్యము. దేహధారు లవ్యక్తోపాసనమును కష్టసహిష్ణులై చేయుదురు.

యే తు సర్వాణి కర్మాణి మయి సన్న్యస్య మత్పరాః,
అనన్యేనైవ యోగేన మాం ధ్యాయంత ఉపాసతే. ౬

తేషా మహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్,
భవామి నచిరా త్పార్థ! మ య్యావేశితచేతసామ్. ౭

టీ. హే పార్థ = ఓ యర్జునా!, మత్పరాః = నాయం దాసక్తులైన, యే + తు = ఎవరు, సర్వాణి = సమస్తమైన, కర్మాణి = కర్మలను, మయి = నాయందు, సన్న్యస్య = సమర్పించి, అనన్యేన = ఏకాంతమైన, యోగేన + ఏవ = యోగము చేతనే, మాం = నన్ను, ధ్యాయంతః = ధ్యానముచేయుచు, ఉపాసతే = ఉపాసించు చుందురో, మయి = నాయందు, ఆవేశితచేతసాం = ఉంపబడినచిత్తముగల, తేషాం = వారలను, అహం = నేను, నచిరాత్ = శీఘ్రకాలమునసే, మృత్యుసంసారసాగరాత్ = మరణరూపమైన సంసారసముద్రమునుండి, సముద్ధర్తా = ఉద్ధరించువాడను, భవామి = అగుచున్నాను.

తా. ఓ పార్థా! నాయందు చిత్తము నుంచి నాయం దాసక్తులై సకలకర్మలను నా కర్పించి ఏకాంతయోగయుక్తులై నన్ను ధ్యానించుచు సేవించెడివారలను జనన మరణరూప మైన సంసారసాగరమునుండి నేను శీఘ్రముగానే ఉద్ధరించుచున్నాను.

మ య్యేవ మన ఆధత్స్వ మయి బుద్ధిం నివేశయ,
నివసిష్యసి మ య్యేవ అత ఊర్ధ్వం న సంశయః. ౮

టీ. మయి + ఏవ = నాయందే, మనః = మనస్సును, ఆధత్స్వ = సుస్థిరముగ నుంపుము; మయి = నాయందే, బుద్ధిం = నిశ్చయాత్మకమైన బుద్ధిని, నివేశయ = ప్రవేశపెట్టుము; అతః ఊర్ధ్వం = అటుపిమ్మటను, మయి + ఏవ = నాయందే, నివసిష్యసి = నివసించెదవు. సంశయః = సంశయము, న = లేదు.

తా. నీవు నీ మనస్సును నాయందే నిలిపి, నీబుద్ధిని నాయందే నియోగించి నపుడు నిస్సంశయముగను నాయందే నీవు నివసించెదవు.

అథ చిత్తం సమాధాతుం న శక్నోషి మయి స్థిరమ్,
అభ్యాసయోగేన తతో మా మిచ్ఛాప్తుం ధనంజయ! ౯

టీ. హే ధనంజయ = ఓ అర్జునా!, అథ = ఇంకను, మయి = నా యందు, స్థిరం = స్థిరముగాను, చిత్తం = చిత్తమును, సమాధాతుం = నిలుపుటకు, న + శక్నోషి = శక్తుడవు కావేని, తతః = అటుపైని, అభ్యాసయోగేన = అభ్యాసయోగముచేతను మాం = నన్ను, ఆప్తుం = పొందుటకు, ఇచ్ఛ = కోరుము.

తా. ఇంకను నీవు నీచిత్తమును నాయందు నిలుకడగా నిలుపజాలనియెడల నభ్యాసయోగముచేత నన్ను పొందుటకు కోరుము.

అభ్యాసేఽప్యసమర్థోఽసి మత్కర్మపరమో భవ,
మదర్థ మపి కర్మాణి కుర్వన్ సిద్ధి మవాప్స్యసి. ౧౦

టీ. అభ్యాసే + అపి = అభ్యాసయోగమునందును, అసమర్థః = అసమర్థుడవు, అసి = అయితివేని, మత్కర్మపరమః = నానిమిత్తమైన కర్మమునందు నిరతుడవు, భవ = కమ్ము; కర్మాణి = కర్మలను, మదర్థం = నానిమిత్తముగ, కుర్వన్ + అపి = చేయుచున్నను, సిద్ధిం = సిద్ధిని, అవాప్స్యసి = పొందగలవు.

తా. అభ్యాసయోగమున్న సాధ్యము కాదేని నానిమిత్తమయిన కర్మమందు నిరతుడవు కమ్ము. కర్మములను నాకొఱకు చేయుటవలనను సిద్ధిని పొందగలవు.

అథైతదప్యశక్తోఽసి కర్తుం మద్యోగ మాశ్రితః,
సర్వకర్మఫలత్యాగం తతః కురు యతాత్మవాన్. ౧౧

టీ. అథ = ఇకను, ఏతత్ + అపి = ఇదికూడ, కర్తుం = చేయుటకు, అశక్తః = అసమర్థుడవు, అసి = అయినచో, తతః = పిమ్మటను, మద్యోగం = నాయోగమును, ఆశ్రితః = పూనినవాడవై, యతాత్మవాన్ = నిగ్రహపరాయణుడవై, సర్వకర్మఫల త్యాగం = సకలకర్మలయొక్క ఫలత్యాగమును, కురు = చేయుము.

తా. నానిమిత్తమై కర్మనిరతుడవును కాజాలవేని ఆత్మనిగ్రహమును బూని నన్నాశ్రయించుచు ఫలాపేక్ష విడిచి కర్మలను జేయుము.

శ్రేయో హి జ్ఞాన మభ్యాసాత్ జ్ఞానాద్ధ్యానం విశిష్యతే,
ధ్యానా త్కర్మఫలత్యాగ స్త్యాగా చ్ఛాంతి రనంతరమ్. ౧౨

టీ. అభ్యాసాత్ = అభ్యాసముకంటెను, జ్ఞానం = జ్ఞానము, శ్రేయః + హి = మంచిదిగదా!, జ్ఞానాత్ = జ్ఞానముకంటెను, ధ్యానం = ధ్యానము, విశిష్యతే = విశేషమైనది. ధ్యానాత్ = ధ్యానముకంటెను, కర్మఫలత్యాగః = కర్మఫలత్యాగము, (విశిష్యతే = విశేషమైనది), త్యాగాత్ = త్యాగముకంటెను, అనంతరం = అనంతరము, శాంతిః = శాంతి, భవతి = కలుగును.)

తా. కేవల మభ్యాసముకంటెను, జ్ఞానము శ్రేయోదాయకము; కేవల జ్ఞానముకంటెను, ధ్యానము ప్రయోజనకరము; ధ్యానముకంటెను నిష్కామకర్మయోగము, విశేషము; నిష్కామకర్మాచరణమువలనను శాంతి గలుగుచున్నది.

అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవ చ,
నిర్మమో నిరహంకార స్సమదుఃఖసుఖః క్షమీ. ౧౩
సంతుష్ట స్సతతం యోగీ యతాత్మా దృఢనిశ్చయః,
మ య్యర్పితమనోబుద్ధి ర్యో మద్భక్త స్స మే ప్రియః. ౧౪

టీ. సర్వభూతానాం = సకలభూతములనును, అద్వేష్టా = ద్వేషింపనివాడును, మైత్రః = మైత్రికలవాడును, కరుణః + ఏవ + చ = దయకలవాడును, నిర్మమః = మమకారరహితుడును, సమదుఃఖసుఖః = సుఖదుఃఖములయందు సమత్వము గలవాడును, క్షమీ = క్షమగలవాడును, సతతం = ఎల్లప్పుడును, సంతుష్టః = సంతుష్టుడును, యోగీ = యోగయుక్తుడును, యతాత్మా = ఆత్మనిగ్రహము గలవాడును, దృఢనిశ్చయః = దృఢసంకల్పము గలవాడును, మయి = నాయందు, అర్పిత మనోబుద్ధిః = నిలిపిన మనస్సు, బుద్ధి గలవాడును, మద్భక్తః = నా భక్తుడును, యః = ఎవడో, సః = వాడు, మే = నాకు, ప్రియః = ఇష్టుడు.

తా. సకలభూతములనును ద్వేషింపనివాడును, మైత్రిగలవాడును, మమకారాహంకారరహితుడును, సుఖదుఃఖములయందు సమత్వముగలవాడును, ఓర్మిగలవాడును, నిత్యసంతుష్టుడును, యోగయుక్తుడును, ఆత్మనిగ్రహము గలవాడును, నాయందే మనస్సును బుద్ధిని నిలిపినవాడును, నాభక్తుడును నాకు ఇష్టుడు.

యస్మా న్నోద్విజతే లోకో లోకాన్నోద్విజతే చ యః,
హర్షామర్షభయోద్వేగైర్ముక్తో య స్స చ మే ప్రియః. ౧౫

టీ. యస్మాత్ = ఎవనివలనను, లోకః = లోకము, న + ఉద్విజతే = భయపడదో, లోకాత్ = లోకమువలననుు, యః=ఎవడు, న + ఉద్విజతే = భయపడడో, హర్షామర్షభయోద్వేగైః = సంతోషము, క్రోధము, భయము, తొందర - వీనిచేతను, ముక్తః = ముక్తుడు, యః = ఎవడో, సః = వాడు, మే = నాకు, ప్రియః = ఇష్టుడు.

తా. లోకమునకు తనవలనను, లోకమువలనను తనకును బాధలేనివాడును, సంతోషము, క్రోధము, భయము, ఉద్వేగము లేనివాడును నాకిష్టుడు.

అనపేక్ష శ్శుచి ర్దక్ష ఉదాసీనో గతవ్యథః,
సర్వారంభపరిత్యాగీ యో మద్భక్త స్సమే ప్రియః. ౧౬

టీ. అనపేక్షుః = కోరిక లేనివాడును, శుచిః = పరిశుద్ధుడును, దక్షుః = కర్మకుశలుడును, ఉదాసీనః = నిర్లిప్తుడును, గతవ్యథః = విచారరహితుడును, సర్వారంభపరిత్యాగీ = సకలకార్యములను విడిచినవాడును, మద్భక్తః = నాభక్తుడును, యః = ఎవడో, సః = వాడు, మే = నాకు, ప్రియః = ఇష్టుడు.

తా. కోరిక లేనివాడును, పరిశుద్ధుడును, నేర్పరియును, నిర్లిప్తుడును, విచారరహితుడును, కర్మపరిత్యాగియును నైన నాభక్తుడు నాకిష్టుడు.

యో న హృష్యతి న ద్వేష్టి న శోచతి న కాంక్షతి,
శుభాశుభపరిత్యాగీ భక్తిమాన్ య స్స మే ప్రియః. ౧౭

టీ. యః = ఎవడు, న + హృష్యతి = సంతసింపడో, న + ద్వేష్టి = ద్వేషింపడో, న + శోచతి = దుఃఖింపడో, న + కాంక్షతి = కోరడో, శుభాశుభపరిత్యాగీ = శుభాశుభకర్మములను విడిచినవాడైన, భక్తిమాన్ = భక్తిమంతుడు, యః = ఎవడో, సః = వాడు, మే = నాకు, ప్రియః = ఇష్టుడు.

తా. హర్షద్వేషములు, శోకమోహములు లేనివాడును, శుభాశుభఫలములను విడిచినవాడును నగు నాభక్తుడు నాకు ఇష్టుడు.

సమ శ్శత్రౌ చ మిత్రే చ తథా మానావమానయోః,
శీతోష్ణసుఖదుఃఖేషు సమ స్సంగవివర్జితః, ౧౮
తుల్యనిందాస్తుతి ర్మౌనీ సంతుష్టో యేన కేనచిత్,
అనికేతః స్థిరమతి ర్భక్తిమాన్ మే ప్రియో నరః. ౧౯

టీ. శత్రౌ + చ = శత్రువునందును, మిత్రే + చ = మిత్రునియందునుఁ తథా = అటులే, మానావమానయోఃశ = మానావమానములయందును, సమః = సముడును, శీతోష్ణసుఖదుఃఖేషు = శీతోష్ణములయందును, సుఖదుఃఖములయందును, సమః = సమబుద్ధి గలవాడును, సంగవివర్జితః = అనాసక్తుడును, తుల్యనిందాస్తుతిః = నిందాస్తోత్రములను సమముగా జూచెడివాడును, మౌనీ = మౌనము దాల్చినవాడును, యేన కేనచిత్ = దేనిచేతనైనను, సంతుష్టః = సంతుష్టుడును, అనికేతః = నివాసరహితుడును, స్థిరమతిః = నిశ్చలచిత్తుడును, భక్తిమాన్ = భక్తిమంతుడునునై న, నరః = నరుడు, మే = నాకు, ప్రియః = ఇష్టుడు.

తా. శత్రు మిత్రులయందును, మానావమానములయందును, శీతోష్ణములయందును, సుఖదుఃఖములయందును, నిందాస్తోత్రములయందును సమబుద్ధిగలవాడును, సంగము లేనివాడును, లభించినదానితో తృప్తిని బొందెడివాడును, నివాసము లేనివాడును, స్థిరచిత్తుడును నైనభక్తుడు నా కిష్టుడు.

యే తు ధర్మ్యామృత మిదం యథోక్తం పర్యుపాసతే,
శ్రద్దధానా మత్పరమా భక్తాస్తేఽతీవ మే ప్రియాఃశ. ౨౦

టీ. యే + తు = ఎవరైతే, శ్రద్దధానాఃశ = శ్రద్ధగలవారును, మత్పరమాఃశ = నాయం దాసక్తిగలవారును నై, యథా + ఉక్తం = పైని చెప్పబడిన, ఇదం = ఈ, ధర్మ్యామృతం = ధర్మస్వరూపమైన అమృతమును, పర్యుపాసతే = సేవించుచున్నారో, తే = ఆ, భక్తాఃశ = భక్తులు, మే = నాకు, అతీవ, ప్రియాఃశ = మిగుల ఇష్టులు.

తా. నేను తెలిపినవిధమునను శ్రద్ధావంతులును మత్పరులునునై ఈధర్మస్వరూప మైన అమృతమును సేవించుచున్న భక్తులు నా కత్యంతము ప్రియులు.

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీ కృష్ణార్జునసంవాదే భక్తియోగో నామ
ద్వాదశోఽధ్యాయఃశ.

ఇటులు ఉపనిషత్తులును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును,
శ్రీ కృష్ణార్జునసంవాదమును నగు భగవద్గీతలయందు భక్తియోగ మనెడి
పండ్రెండవ యధ్యాయము.

భగవద్గీత బహువిధ యోగసాధనమునను బ్రహ్మవిద్యోపదేశ మును జేయుచున్నది. పదకొండవ అధ్యాయము విశ్వరూపసందర్శన యోగమునను, పదుమూడవ అధ్యాయము క్షేత్ర క్షేత్రజ్ఞ జ్ఞాన యోగసాధనమునను బ్రహ్మజ్ఞానమును, ఆత్మజ్ఞానమును బోధించు చున్నవి. నిర్గుణు డైన పరబ్రహ్మమువలె నిర్గుణు డైన ఆత్మను గ్రహిం చుట కష్టము. సగుణమైన భక్తియోగము నిర్గుణమైన ఆత్మజ్ఞానము నకు సాధనముగ నున్నది.

ధర్మము సగుణ మైనను ధర్మ్యసాధనమునను గ్రాహ్య మగు చున్నది. ధర్మం చర సత్యం వద" అని ధర్మోపదేశములు చేయబడి నను ఆ ధర్మములు తద్ధర్మ్య పర్యుపాసనమునచే బోధపడుచున్నవి. ధర్మము విశ్వము నంతయు ధర్మస్వరూపస్వభావమునను ధరించు చున్నది. జీవయాత్రయందు అనంతమైన ధర్మ్యములు సందేహామును కలుగజేయుచుండును. ఆ ధర్మ్యములను ధర్మజ్ఞానముతో చేయుట యోగసాధనము. ఇది అనన్యమైన భక్తిమూలమునను సాధ్య మగు చున్నది. పరిత్యాగము, సమత్వము, భూతదయ, స్వధర్మనిర్వహణ ము మొదలగు ధర్మములను శ్రద్ధతో పర్యుపాసన చేసి భక్తులు పర మార్థమును బడయుచున్నారు.

శ్రీమద్భగవద్గీత

క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగము—ఎవివరణము

పండ్రెండవయధ్యాయమునందు ధర్మ్యామృతమును ధర్మనిష్ఠులు శ్రద్ధావంతులై ధర్మపరాయణులై ఉపాసించి నిరతిశయసుఖమును పొందగలవిధము వివరింపబడినది. భగవద్గీత అర్జునునకు కర్తృత్వాభిమానమువలనను గలిగిన విషాదయోగముతో నారంభ మగుచున్నది. గీతాశాస్త్రము ధర్మక్షేత్రముతో నారంభ మగుచున్నను మొదటి ఆఱధ్యాయములయందును, ధర్మజిజ్ఞాసయును, రెండవ ఆఱధ్యాయములయందును ధర్మజిజ్ఞాసయును విశేషము. మూడవ ఆఱధ్యాయములయందును కర్మజిజ్ఞాస విశేషము. పదుమూడవ అధ్యాయము క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగపరమైన ధర్మజిజ్ఞాసతో నారంభ మగుచున్నది. జ్ఞాత, జ్ఞేయము, జ్ఞానము; ధ్యాత, ధ్యేయము, ధ్యానము; కర్త, కార్యము, కర్మ; ధర్మి, ధర్మ్యము, ధర్మము — అను త్రిపుటియందు సాధకుడు, సాధ్యము, సాధనము మొదలగు త్రిపుటు లేకాంతముగ గలవైనను ప్రవృత్తియందు భిన్నవిధములను తెలియదగియున్నవి. ఆ విధమునను పరమార్థమైన బ్రహ్మవిద్య పూర్ణ యోగశాస్త్రరూపమునను గీతాశాస్త్రమునందు బోధింపబడినది.

ప్రాచీన వ్యాఖ్యాతలు, శ్రీమతస్థాపకులు, వారి శిష్య ప్రశిష్యులును మొదటి షట్కము "త్వం" పదార్థమును, ద్వితీయ షట్కము, "తత్" పదార్థమును, తృతీయషట్కము "అసి" పదార్థమును తెలుపుచున్నట్లు లీవిషయమునే వివరించిరి. అవినాభావసంబం

ధము గల జ్ఞాత, జ్ఞేయ, జ్ఞానపదార్థముల జిజ్ఞాసయందు వీటిని ప్రత్యేకించుట యసంభవము. మొదటి యాఱధ్యాయములయందును శేషించిన ౧౨ అధ్యాయములయందలి విషయములును, ద్వితీయ షట్కమునందు ప్రథమ తృతీయ షట్కములయందలి విషయములును, తృతీయషట్కమునందు ప్రథమ ద్వితీయషట్కములయందలి విషయములును సహజముగను పునఃప్రతిపాదితము లైనను పునరుక్తి దోషము లేదు. మూడవషట్కము విషయమును గ్రహించిన తరువాతను ప్రథమ ద్వితీయషట్కవిషయములు సులభగ్రాహ్యములుగ నుండును. ప్రవృత్తియందు ఆత్మపరమాత్మల పరమార్థమును దెలిసికొనుట కాత్మయోగమే పరమసాధనము. ఈ యధ్యాయమునందు జ్ఞేయవివరణము విశేషముగ గలదు. విశ్వరూప సందర్శనయోగము పరమాత్మవిషయమై చేసిన వివరణ మీ యధ్యాయమునందు క్షేత్రజ్ఞుని విషయమై చేయబడినది.

శ్రీమద్భగవద్గీత

పదుమూడవ అధ్యాయము—క్షేత్రక్షేత్రజ్ఞవిభాగయోగము

శ్లోకవివరణము :— ౧ అర్జునుడు ప్రకృతి పురుషులను, క్షేత్రక్షేత్రజ్ఞులను, జ్ఞానజ్ఞేయములను గురించి తెలుపుమని శ్రీకృష్ణుని అడుగుచున్నాడు. ౨–౪ ఈ శరీరము క్షేత్రము, దీనిని తెలిసినవాడు క్షేత్రజ్ఞుడు. సకల క్షేత్రములయందును క్షేత్రజ్ఞుడను నేనే అని శ్రీకృష్ణుడు చెప్పెను. ౫–౭ ౨౪ తత్త్వములు, వాటివల్ల బుట్టిన గుణములు మొదలగునవి క్షేత్రము. ౮–౧౨ అధ్యాత్మజ్ఞానము, అహింస, ఆచార్యోపాసనము, నిస్సంగత్వము, తత్త్వజ్ఞానదర్శనము మొదలగునవి జ్ఞానము. ౧౩–౧౮ సదసత్తులు కానట్టిదియు, సర్వవ్యాపకమయినట్టియు, సకల హృదయములయందు నున్నట్టియు పరబ్రహ్మము జ్ఞేయము. ౧౯–౨౩ పురుషుడు గుణసంగమువలన ప్రకృతియందు సుఖదుఃఖములను పొందును. ౨౪–౨౬ ప్రకృతి పురుషులను ధ్యాన, సాంఖ్య, యోగోపాసనాది సాధనములచేతను జ్ఞానులు తెలిసికొని మోక్షమును పొందుచున్నారు. ౨౭–౩౫ సమస్తమును క్షేత్రక్షేత్రజ్ఞ సంయోగమువలన కలుగుచున్నది. క్షేత్రము నశించినను క్షేత్రజ్ఞుడు నిత్యుడని తెలుసుకొనుట మోక్షసాధనము. ౩౦–౩౪ ప్రకృతిస్వభావమును, భూతపృథగ్భావమును శరీరస్థుడైన పరమాత్ముని తెలిసినవారు కర్మసంగులు కారు. సర్వగతమైన ఆకాశము నేదియు అంటనట్లును, సూర్యుడు లోకమునంతయును ప్రకాశింపజేయుచున్నటులును, క్షేత్రి సకలక్షేత్రములను ప్రకాశింపజేయుచున్నాడని జ్ఞానదృష్టివలన ఎవరు తెలిసికొనుచున్నారో వారు పరమార్థమును బొందుచున్నారు.

అర్జున ఉవాచ: అర్జునుడు ప్రశ్నించెను:—

ప్రకృతిం పురుషం చైవ క్షేత్రం క్షేత్రజ్ఞ మేవ చ,
ఏత ద్వేదితు మిచ్ఛామి జ్ఞానం జ్ఞేయం చ కేశవ ! *

---

* ఈ యధ్యాయారంభమునందు గల మొదటిశ్లోకము ప్రక్షిప్తము. శంకరాచార్యాదులభాష్యములయందు లేదు. గీతయందు ౭౦౦ శ్లోకము లున్నటులు పరంపరా ప్రతీతి. అందువలనను నీ శ్లోకమును చేర్చినను అది లెక్కయందు విడువబడినది.

టీ. హేకేశవ = ఓశ్రీకృష్ణా !, ప్రకృతిం = ప్రకృతిని, పురుషం + చ= పురుషునిన్ని, క్షేత్రం = క్షేత్రమును, క్షేత్రజ్ఞం + ఏవ + చ = క్షేత్రజ్ఞునిని, జ్ఞానం = జ్ఞానమును, జ్ఞేయం + చ = జ్ఞేయమునును, ఏతత్ = దీనిని, వేదితుం = తెలిసికొనుటకు, ఇచ్ఛామి = కోరుచున్నాను.

తా. ఓ శ్రీకృష్ణా! ప్రకృతి పురుషుడు, క్షేత్రము క్షేత్రజ్ఞుడు, జ్ఞానము జ్ఞేయము అను మున్నగువిషయములను నాకు తెలుపుము.

శ్రీభగవా నువాచ: శ్రీభగవంతుడు చెప్పుచున్నాడు:—

ఇదం శరీరం కౌంతేయ ! క్షేత్ర మి త్యభిధీయతే,
ఏత ద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతి తద్విదః. ౧

టీ. హేకౌంతేయ = ఓయర్జునా!, ఇదం = ఈ, శరీరం = శరీరము, క్షేత్రం + ఇతి = క్షేత్ర మని, అభిధీయతే = చెప్పబడుచున్నది. ఏతత్ = ఈ క్షేత్రమును, యః = ఎవ్వడు, వేత్తి = తెలిసికొనుచున్నాడో, తం = వానిని, క్షేత్రజ్ఞాః = క్షేత్రజ్ఞుడు, ఇతి = అని, తత్ + విదః = ఆ విషయమును తెలిసినవారు, ప్రాహుః = చెప్పిరి.

తా. ఈశరీరము క్షేత్ర మనియును, దీనిని తెలిసికొనువాడు క్షేత్రజ్ఞు డని యును తత్త్వజ్ఞులు చెప్పియుండిరి.

వి. ధర్మక్షేత్రము :—గీతాశాస్త్రమునందలి మొదటిశ్లోకము నియధ్యాయమునందలి క్షేత్రార్థముతో సమన్వయము చేయుటవలనను ఆత్మయోగపర మైన పూర్ణయోగగ్రహణము సర్వకాల సర్వావస్థలయందును సాధ్య మగుచున్నది.

క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు భారత !,
క్షేత్రక్షేత్రజ్ఞయోర్ జ్ఞానం యత్తద్ జ్ఞానం మతం మమ, ౨

టీ. హేభారత=ఓయర్జునా!, సర్వక్షేత్రేషు = సకలక్షేత్రములయందును, మాం + చ=నన్నే, క్షేత్రజ్ఞం + అపి=క్షేత్రజ్ఞునిగను, విద్ధి=ఎఱుగుము. క్షేత్ర క్షేత్రజ్ఞయోః = క్షేత్ర క్షేత్రజ్ఞులయొక్క, జ్ఞానం=జ్ఞానము, యత్ = ఏదో, తత్ = అది, జ్ఞానం = జ్ఞాన మని, మమ = నాయొక్క, మతం = అభిప్రాయము.

తా. ఓ అర్జునా ! సకలక్షేత్రములయందును నేనే క్షేత్రజ్ఞుడ ననియును, క్షేత్ర క్షేత్రజ్ఞులను తెలిసికొనుటయే నిజమైన జ్ఞాన మనియును నామతము.

వి. బ్రహ్మవిద్యాపరమైన యోగశాస్త్రమునకు ఆత్మజ్ఞానము ప్రయోజనము. ఆత్మానాత్మరూపమైన క్షేత్ర క్షేత్రజ్ఞ జ్ఞానము యథార్థ జ్ఞానము.

తత్ క్షేత్రం యచ్చ యాదృక్చ యద్వికారి యతశ్చ యత్,
స చ యో యత్ప్రభావశ్చ తత్సమాసేన మే శృణు. 3

టీ. తత్ = ఆ, క్షేత్రం = క్షేత్రము, యత్ + చ = ఏదియో, యాదృక్ + చ = ఏవిధ మైనదియో, యత్ + వికారి = ఎటువంటి వికారము గలదియో, యతః + చ + యత్ = ఎచ్చటనుండి ఏదియో, సః + చ = ఆక్షేత్రజ్ఞుడు, యః = ఎవడో, యత్ ప్రభావః + చ = ఎట్టిమహిమ గలవాడో, తత్ = ఆ వివరమును, సమాసేన = సంక్షేపముగాను, మే = నావలన, శృణు = వినుము.

తా. క్షేత్రముయొక్క స్వభావస్వరూపవికారములను, క్షేత్రజ్ఞునియొక్క స్వభావప్రభావములను సంక్షేపముగను చెప్పెదను వినుము.

ఋషిభి ర్బహుధా గీతం ఛందోభి ర్వివిధైఃపి పృథక్,
బ్రహ్మసూత్రపదై శ్చైవ హేతుమద్భి ర్వినిశ్చితైః. ౪

టీ. ఋషిభిః = ఋషులచేతను, బహుధా = అనేకవిధములుగాను, పృథక్ = ప్రత్యేకముగను, వివిధైః = వివిధములైన, ఛందోభిః = వేదములచేతను, హేతుమద్భిః = సహేతుకము లైనవియును, వినిశ్చితైః = సంశయరహిత మైనవియును అగు, బ్రహ్మసూత్రపదైః + చ + ఏవ = బ్రహ్మసూత్రపదములచేతను, గీతం = చెప్పబడినది.

తా. క్షేత్ర క్షేత్రజ్ఞులవిషయమున ఋషులచే వేదములయందు బహువిధములుగను, బ్రహ్మసూత్రములయందు సహేతుకముగను సంశయ రహితముగను దెలుపబడినది.

మహాభూతా న్యహంకారో బుద్ధి రవ్యక్త మేవ చ,
ఇంద్రియాణి దశైకం చ పంచ చేంద్రియగోచరాః. ౫
ఇచ్ఛా ద్వేషః సుఖం దుఃఖం సంఘాత శ్చేతనా ధృతిః,
ఏతత్ క్షేత్రం సమాసేన సవికార ముదాహృతమ్. ౬

టీ. మహాభూతాని = పంచమహాభూతములు, అహంకారః = అహంకారము, బుద్ధిః = బుద్ధి, అవ్యక్తం + ఏవ + చ = అవ్యక్తమును, దశ ఇంద్రియాణి = పది

ఇంద్రియములు, ఏకం+చ = మనస్సు, ఇంద్రియగోచరాః = ఇంద్రియవిషయములు, పంచ+చ = అయిదును, ఇచ్ఛా = కోరిక, ద్వేషః = ద్వేషము, సుఖం = సుఖము, దుఃఖం = దుఃఖము, సంఘాతః = సమూహము, చేతనా = తెలివి, ధృతిః = ధైర్యము, ఏతత్ = ఇది, క్షేత్రం = క్షేత్రము, సమాసేన = సంక్షేపముగాను, సవికారం = వికారముతో సహితముగ, ఉదాహృతం = చెప్పబడినది.

అమానిత్వ మదంభిత్వ మహింసా క్షాంతి రార్జవమ్,
ఆచార్యోపాసనం శౌచం స్థైర్య మాత్మవినిగ్రహః. ౭

ఇంద్రియార్థేషు వైరాగ్య మనహంకార ఏవ చ,
జన్మ మృత్యు జరా వ్యాధి దుఃఖదోషానుదర్శనమ్ ౮
అసక్తిరనభిష్వంగః పుత్రదారగృహాదిషు,
నిత్యం చ సమచిత్తత్వ మిష్టానిష్టోపపత్తిషు. ౯
మయి చానన్యయోగేన భక్తి రవ్యభిచారిణీ,
వివిక్తదేశసేవిత్వ మరతి ర్జనసంసది. ౧౦
అధ్యాత్మజ్ఞాననిత్యత్వం తత్త్వజ్ఞానార్థదర్శనమ్,
ఏతద్ జ్ఞాన మితి ప్రోక్త మజ్ఞానం యదతోఽన్యథా. ౧౧

టీ. అమానిత్వం = అభిమానరాహిత్యమును, అదంభిత్వం = దంభరాహిత్యమును, అహింసా = అహింసయును, క్షాంతిః = ఓర్పు, ఆర్జవం = సత్ ప్రవర్తన, ఆచార్యోపాసనం = గురుసేవ, శౌచం = శుచిత్వము, స్థైర్యం = స్థిరభావము, ఆత్మ వినిగ్రహః = ఆత్మనిగ్రహము, ఇంద్రియార్థేషు = విషయములయందు, వైరాగ్యం = విరక్తి, అనహంకారః = అహంకారరాహిత్యమును, జన్మమృత్యుజరావ్యాధి దుఃఖ దోషానుదర్శనం = జననము మరణము ముదిమి రోగములవలన గలిగెడిదుఃఖదోషములను తెలిసికొనుట, పుత్రదారగృహాదిషు = సుతుడు భార్య గృహము మొదలగువానియందు, అసక్తిః=ఆసక్తి లేకుండుట, అనభిష్వంగః = ప్రీతిలేకుండుట, ఇష్టానిష్టోపపత్తిషు = ఇష్టము అనిష్టము కలుగునప్పుడు, నిత్యం =ఎల్లపుడును, సమచిత్తత్వం+చ = సమత్వబుద్ధియును, మయి = నాయందు, అనన్యయోగేన = ఏకాంతయోగము

చేతను, అవ్యభిచారిణీ = చలింపనటువంటి, భక్తిః+చ = భక్తియును, వివిక్తదేశ సేవిత్వం = ఏకాంతస్థలనివాసము, జనసంసది = జనసమూహమునందు, అరతిః = ఇష్టములేమి, అధ్యాత్మజ్ఞాననిత్యత్వం = ఆత్మజ్ఞాననిత్యత్వము, తత్త్వజ్ఞానార్థదర్శనం = తత్త్వజ్ఞానస్వరూపానుభవము, ఏతత్ = ఇది యంతయు, జ్ఞానం = జ్ఞానము, ఇతి = అని, ప్రోక్తం = చెప్పబడినది. అతః = దీనికంటెను, అన్యథా = వేఱుగాను, యత్ = ఏదియో, (తత్ =అది), అజ్ఞానం = అజ్ఞానము.

తా. దంభాభిమానములు లేకుండుట, అహింసాస్వభావము, ఓర్పు, సరళార్తనము, గురుసేవ, శుచిత్వము, చిత్తస్థైర్యము, ఇంద్రియనిగ్రహము, విషయ వాంఛలయందు విరక్తి, అహంకారరాహిత్యము, జన్మమృత్యువులయందును జరా వ్యాధులయందును దుఃఖమును దోషమును గ్రహించుట, పుత్రకళత్రగృహాదులందు ప్రీతియును సంగమును లేకుండుట, ఇష్టానిష్టములు సంప్రాప్తమైనపుడు సమభావమును గలిగియుండుట, నాయం వనన్యమైన నిశ్చలభక్తి, ఏకాంతవాసము, జనసమూహమునం దప్రియత్వము, ఆత్మజ్ఞాననిశ్చయము, తత్త్వజ్ఞానానుభవము అను నిదియంతయును జ్ఞాన మనబడుచున్నది. దీనికి భిన్నమైనది అజ్ఞానము.

వి. బ్రహ్మవిద్యాయోగసాధనము కర్మయోగజ్ఞానయోగాది పరమైన పూర్ణయోగవిధాన మిచట వివరింపబడినది.

జ్ఞేయం యత్తత్ప్రవక్ష్యామి యద్ జ్ఞాత్వాఽమృత మశ్నుతే,
అనాదిమత్పరం బ్రహ్మ న సత్తన్నాస దుచ్యతే. 12

టీ. జ్ఞేయం = తెలియదగినది, యత్ = ఏదియో, యత్ = దేనిని, జ్ఞాత్వా = తెలిసికొని, అమృతం = మోక్షమును, అశ్నుతే = పొందుచున్నాడో, తత్ = దానిని, ప్రవక్ష్యామి = చెప్పచున్నాను. తత్ = అది, అనాదిమత్ = ఆది లేనిది, పరం బ్రహ్మ = పర బ్రహ్మము, తత్ = సత్తు, అని, న+ఉచ్యతే = చెప్పబడదు, అసత్ = అసత్తు అని, న+ఉచ్యతే=చెప్పబడదు.

తా. దేనిని తెలిసికొనుటవలనను మోక్షము గలుగునో, ఏది ఆదిలేని పర బ్రహ్మమో, ఏది సత్తనికాని అసత్తనికాని చెప్పబడదో ఆజ్ఞేయమును చెప్పెదను.

సర్వతః పాణిపాదం తత్సర్వతోఽక్షిశిరోముఖమ్,
సర్వతశ్శ్రుతిమ ల్లోకే సర్వ మావృత్య తిష్ఠతి. 13

టీ. తత్ = అది, సర్వతః = అంతటను, పాణిపాదం = కాళ్లు చేతులుగలది, సర్వతః = అంతటను, అక్షిశిరోముఖం = కన్నులు తలలు నోరులు గలది, సర్వతః = అంతటను, శ్రుతిమత్ = చెవులు గలది, లోకే = లోకమునందు, సర్వం = సమస్తమును, ఆవృత్య = ఆవరించి, తిష్ఠతి = ఉన్నది.

తా. అది ఎల్లయెడలను కాళ్లు, చేతులు, కన్నులు, తలలు, ముఖములు, చెవులు గలిగి లోకమునందు సమస్తము నావరించియున్నది.

సర్వేంద్రియగుణాభాసం సర్వేంద్రియవివర్జితమ్,
అసక్తం సర్వభృచ్చైవ నిర్గుణం గుణభోక్తృ చ. ౧౪
బహిరంత శ్చ భూతానా మచరం చర మేవ చ,
సూక్ష్మత్వా త్త దవిజ్ఞేయం దూరస్థం చాంతికే చ తత్. ౧౫
అవిభక్తం చ భూతేషు విభక్త మివ చ స్థితమ్,
భూతభర్తృ చ తద్ జ్ఞేయం గ్రసిష్ణు ప్రభవిష్ణు చ. ౧౬
జ్యోతిషా మపి త జ్జ్యోతి స్తమసః పర ముచ్యతే,
జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యం హృది సర్వస్య విష్ఠితమ్. ౧౭

టీ. తత్ = అది, సర్వేంద్రియగుణాభాసం = సకలేంద్రియములయొక్క గుణములను ప్రకాశింపజేయునదియును, సర్వేంద్రియ వివర్జితం = ఏ యింద్రియమును లేనిదియును, అసక్తం = సంగము లేనిదియును, సర్వభృత్ + చ + ఏవ = సకలమును భరించునదియును, నిర్గుణం = గుణములు లేనిదియును, గుణభోక్తృ + చ = గుణములనుభవించునదియును, భూతానాం = భూతములకు, బహిః = బాహ్యమును, అంతః + చ = అభ్యంతరమును, అచరం = చరింపనిదియును, చరం + ఏవ + చ = కదలునదియును, సూక్ష్మత్వాత్ = సూక్ష్మత్వమువలనను, అవిజ్ఞేయం = తెలియబడనిదియును, దూరస్థం + చ = దూరమునందున్నదియును, అంతికే + చ = దగ్గఱగనున్నదియును, తత్ = అది, భూతేషు = భూతములయందు, అవిభక్తం + చ = విభజింపబడనిదియును, విభక్తం + ఇవ = వేఱుచేయబడినదానివలె, స్థితం = ఉన్నదియును, తత్ = అది, భూతభర్తృ + చ = భూతములను భరించునదియును, గ్రసిష్ణు = హరించునదియును, ప్రభవిష్ణు + చ = కలిగించునదియును, జ్ఞేయం = తెలియదగినదియును, జ్యోతిషాం + అపి =

ప్రకాశములకు గూడ, జ్యోతిః = ప్రకాశకమును, తమసః = చీకటికి, పరం = పరమైనదియును, జ్ఞానం = జ్ఞానమును, జ్ఞేయం = జ్ఞేయమును, జ్ఞానగమ్యం = జ్ఞానము చేతను పొందదగిన దనియును, సర్వస్య = సమస్తభూతములయొక్క, హృది = హృదయమునందు, విష్ఠితమ్ = ఉన్నదియు ననియును, ఉచ్యతే = చెప్పబడుచున్నది.

తా. అది ఇంద్రియములు లేకుండ ఇంద్రియములను ప్రకాశింపజేయునది యును, సంగము లేనిదియును, సకలమును భరించునదియును, గుణములను భోగించుచు నైనను గుణరహిత మైన దనియును, భూతములలో బాహ్యాభ్యంతరములయం దున్నదియును, చరాచర మనియును, సూక్ష్మ మగుటవలనను తెలియ శక్యము కానిదియును, దగ్గఱను దూరమునను నున్నదియును, భూతములయం దేకమై యున్నను వివిధరూపముల నున్నటులు కనుపట్టునదియును, భూతముల సృష్టి స్థితి లయములను జేయునదియును, తెలియదగినదియును, జ్యోతులకు జ్యోతియును, చీకటికి పర మనియును, జ్ఞాన మనియును, జ్ఞానగమ్య మనియును, సమస్తభూతముల యొక్క హృదయములయందును నున్న దనియును అని చెప్పబడుచున్నది.

ఇతి క్షేత్రం తథా జ్ఞానం జ్ఞేయం చోక్తం సమాసతః,
మద్భక్త ఏత ద్విజ్ఞాయ మద్భావా యోపపద్యతే. ౧౮

టీ. ఇతి = ఇటులు, క్షేత్రం = క్షేత్రము, తథా = అటులె, జ్ఞానం = జ్ఞానము, జ్ఞేయం + చ = జ్ఞేయమును, సమాసతః = సంగ్రహముగా, ఉక్తం = చెప్పబడినది. మద్భక్తః = నాభక్తుడు, ఏతత్ = దీనిని, విజ్ఞాయ = తెలిసికొని, మద్భావాయ = నాభావమును పొందుటకు, ఉపపద్యతే = అర్హుడగుచున్నాడు.

తా. ఇట్లు క్షేత్రము, జ్ఞానము, జ్ఞేయముల విషయమై సంగ్రహముగా చెప్పబడినది. దీని నెఱిగిన నాభక్తుడు నాభావమును పొందుట కర్హుడగుచున్నాడు.

ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి,
వికారాం శ్చ గుణాం శ్చైవ విద్ధి ప్రకృతిసంభవాన్. ౧౯

టీ. ప్రకృతిం = ప్రకృతిని, పురుషం = పురుషునిని, ఉభౌ + అపి = రెంటినిని, అనాదీ = ఆది లేనివానినిగ, విద్ధి = తెలిసికొనుము. వికారాన్ + చ = వికారములను, గుణాన్ + చ + ఏవ = గుణములనును, ప్రకృతిసంభవాన్ = ప్రకృతివలన పుట్టినవానినిగను, విద్ధి = ఎఱుగుము.

తా. ప్రకృతిపురుషు లనాదు లనియును, గుణములు వికారములు ప్రకృతిసం భవము లనియును తెలిసికొనుము.

కార్యకారణకర్తృత్వే హేతుగి ప్రకృతి రుచ్యతే,
పురుష స్సుఖదుగిఖానాం భోక్తృత్వే హేతు రుచ్యతే. ౨౦

టీ. ప్రకృతిః = ప్రకృతి, కార్య కారణ కర్తృత్వే = కార్యకారణ కర్తృ త్వములకు, హేతుః = హేతువుగా, ఉచ్యతే = చెప్పబడుచున్నది. పురుషః = పురుషుడు, సుఖదుఃఖానాం = సుఖదుఃఖములను, భోక్తృత్వే = అనుభవించుట యందు, హేతుః = హేతువుగాను, ఉచ్యతే = చెప్పబడుచున్నాడు.

తా. కార్య కారణ కర్తృత్వములకు హేతువు ప్రకృతి యనియును, సుఖ దుఃఖానుభవములకు హేతువు పురుషు డనియును చెప్పబడుచున్నది.

పురుషగి ప్రకృతిస్థో హి భుంక్తే ప్రకృతిజాన్ గుణాన్,
కారణం గుణసంగోఒస్య స దసద్యోనిజన్మసు. ౨౧

టీ. ప్రకృతిస్థః = ప్రకృతియం దున్నవాడై, పురుషః = పురుషుడు, ప్రకృ తిజాన్ = ప్రకృతిసంజాతము లయిన, గుణాన్ = గుణములను, భుంక్తే + హి = అను భవించునుగదా !, అస్య = ఇతనికి, స ద సదోన్యిజన్మసు = సుకృతదుష్కృతము లయిన యోనులందు (జన్ములయందు), గుణసంగః = గుణసంగము, కారణం = కారణము.

తా. ప్రకృతియందున్న పురుషుడు గుణసంగుడై మంచిచెడ్డ జన్ముల నెత్తుచు ప్రకృతిపలన గలిగెడి గుణములఫలము ననుభవించుచున్నాడు.

ఉపద్రష్టాఒనుమంతా చ భర్తా భోక్తా మహేశ్వరః,
పరమాత్మేతి చాప్యుక్తో దేహేఒస్మిన్ పురుషగి పరః. ౨౨

టీ. అస్మిన్ = ఈ, దేహే = దేహమునందు, పరః = పరుడైన, పురుషః = పురుషుడు, ఉపద్రష్టా = తటస్థుడును, అనుమంతా + చ = అనుమతించు వాడును, భర్తా = భరించువాడును, భోక్తా = అనుభవించువాడును, మహేశ్వరః = మహేశ్వరుడును, పరమాత్మా + ఇతి + చ + అపి = పరమాత్మయనియును కూడను, ఉక్తః = చెప్పబడుచున్నాడు.

తా. ఈదేహమునందలి పరుడయిన పురుషుడు, ఉపద్రష్టయు, అనుమంత, భర్త, భోక్త, మహేశ్వరుడు, పరమాత్మ యనబడుచున్నాడు.

వి. శ్రీ శంకరాచార్యులును, అద్వైతులును ప్రత్యగాత్మకును, పరమాత్మకును ఏకత్వమును ప్రతిపాదించుటకు పరుడగు పురుషునకును, ఆత్మకును, పరమాత్మకును నీ విశేషణములను సమర్థించుచున్నారు.

విశిష్టాద్వైతసిద్ధాంతులును, శ్రీ రామానుజాచార్యులును వారి మతస్థులును విశేషణములను పరమేశ్వరునకు సమర్థించుచున్నారు.

ద్వైతసిద్ధాంతులును, శ్రీమధ్వాచార్యులును వారి మతస్థులును విశేషణములను పరమేశ్వరునకుమాత్ర మే సమర్థించుచున్నారు.

య ఏవం వేత్తి పురుషం ప్రకృతిం చ గుణైస్సహ,
సర్వథా వర్తమానోఽపి న స భూయోఽభిజాయతే. ౨౩

టీ. యః = ఎవడు, ఏవం = ఇటులు, పురుషం = పురుషుని, గుణైస్సహ = గుణములతోగూడ, ప్రకృతిం+చ = ప్రకృతినిని, వేత్తి = తెలిసికొనుచున్నాడో, సః = వాడు, సర్వథా = సకలవిధములను, వర్తమానః+అపి = కర్మప్రవృత్తిగలవాడైనను, భూయః = తిరిగి, న+అభిజాయతే = పుట్టడు.

తా. ఆత్మను, ఆత్మేతరము లైన ప్రకృతిస్వభావమును తెలిసినవాడు సకల కర్మలను చేసినను బంధములు లేక ముక్తు డగుచున్నాడు.

ధ్యానే నాత్మని పశ్యంతి కేచి దాత్మాన మాత్మనా,
అన్యే సాంఖ్యేన యోగేన కర్మయోగేన చాపరే. ౨౪

టీ. కేచిత్ = కొందఱు, ధ్యానేన = ధ్యానముచేతను, ఆత్మని = ఆత్మయందు, ఆత్మనా = ఆత్మచేతను, ఆత్మానం = ఆత్మను, పశ్యంతి = చూచుచున్నారు. అన్యే = మఱికొందఱు, సాంఖ్యేన = జ్ఞానసంబంధమైన, యోగేన = యోగముచేతను, అపరే= ఇతరులు, కర్మయోగేన = కర్మయోగముచేతను, పశ్యంతి = చూచుచున్నారు.

తా. ఆత్మయందు ఆత్మను కొందఱు ఆత్మచేతను, కొందఱు జ్ఞానయోగముచేతను, కొందఱు కర్మయోగముచేతను చూచుచున్నారు.

వి. క్షేత్రమునందు క్షేత్రజ్ఞుని, ఆత్మయోగమునచేతను కొందఱును, జ్ఞానయోగమునచేతను కొందఱును, కర్మయోగమునచేతను కొందఱును చూచుచున్నారు.

అన్యే త్వేవ మజానంతః శ్రుత్వాఽన్యేభ్య ఉపాసతే,
తేఽపి చాతితరం త్యేవ మృత్యుం శ్రుతిపరాయణాః. ౨౫

టీ. అన్యే+తు = కొందఱు, ఏవం = ఇటులు, అజానంతః = తెలిసికొనజాలనివారై, అన్యేభ్యః = తెలిసినవారివలననుండి, శ్రుత్వా = విని, ఉపాసతే = ఉపాసించుచున్నారు. శ్రుతిపరాయణాః = శ్రవణాసక్తులయిన, తే+అపి = వారునైతము, మృత్యుం = మరణమును, తరంతి+ఏవ = దాటుచున్నారు.

తా. ఈరీతిని తెలిసికొనజాలని కొంద ఇతరులవలనను విని ఉపాసన చేయుచున్నారు. శ్రవణాసక్తులయిన వారలకును మోక్షము లభించుచున్నది.

యావత్సంజాయతే కించిత్సత్త్వం స్థావరజంగమమ్.
క్షేత్రక్షేత్రజ్ఞ సంయోగాత్తద్విద్ధి భరతర్షభ!. ౨౬

టీ. హేభరతర్షభ = ఓఅర్జునా!, స్థావరజంగమం = స్థావరజంగమరూపమైన, సత్త్వం = వస్తువు, యావత్+కించిత్ = ఏకొంచెము, సంజాయతే = పుట్టుచున్నదో, తత్ = అది, క్షేత్రక్షేత్రజ్ఞ సంయోగాత్ = క్షేత్రక్షేత్రజ్ఞుల సంయోగమువలనను, జాయతే = పుట్టుచున్నది, (ఇతి = అని), విద్ధి = ఎఱుగుము.

తా. ఓ అర్జునా! చరాచరరూపమైన సకలవస్తువులును, అవి ఎట్టివైనను క్షేత్రక్షేత్రజ్ఞుల కలయికవలనను కలుగుచున్నవని గ్రహింపుము.

సమం సర్వేషు భూతేషు తిష్ఠంతం పరమేశ్వరమ్,
వినశ్యత్స్వవినశ్యంతం యఃపశ్యతి స పశ్యతి. ౨౭

టీ. సర్వేషు = సమస్తములయిన, భూతేషు = భూతములయందును, సమం = సమముగాను, తిష్ఠంతం = ఉన్నవానిని, పరమేశ్వరం = పరమేశ్వరుని, వినశ్యత్సు+అపి = అవి నశించుచున్నను గూడ, అవినశ్యంతం = నశింపనివానిని, యః = ఎవడు, పశ్యతి = చూచుచున్నాడో, సః = వాడు, పశ్యతి = చూచుచున్నాడు.

తా. ఎవడు, క్షేత్రములు నశించినను |తాను నశింపకుండ సమస్తభూతముల యందును సమముగ నున్న పరమేశ్వరుని జూచునో వాడు చూచినవాడు.

సమం పశ్యన్ హి సర్వత్ర సమవస్థిత మీశ్వరమ్,
న హినస్త్యాత్మనాత్మానం తతో యాతి పరాం గతిమ్. 29

టీ. సర్వత్ర = అంతటను, సమం = సముగాను, సమవస్థితం = ఉన్నటు వంటి, ఈశ్వరం = ఈశ్వరుని, పశ్యన్ + హి = చూచుచున్నవాడై, ఆత్మానం = తన్ను, ఆత్మనా = ఆత్మచేతను, న + హినస్తి = హింసింపడో, తతః = అనంతరము, పరాం = ఉత్తమమైన, గతిం = స్థానమును, యాతి = పొందుచున్నాడు.

తా. సర్వవ్యాపకుడైన యీశ్వరుని సర్వత్ర సముగా నున్న వానినిగ జూచుచును, ఆత్మేతరముచేతను, ఆత్మను హింసింపనివానికి పరమగతి గలుగు చున్నది.

ప్రకృత్యైవ చ కర్మాణి క్రియమాణాని సర్వశః,
యది పశ్యతి తథాత్మాన మకర్తారం స పశ్యతి. 30

టీ. సర్వశః = సర్వవిధములను, ప్రకృత్యా + ఏవ + చ = ప్రకృతిచేతనే, కర్మాణి = కర్మలు, క్రియమాణాని = చేయబడుచున్న వానినిగను, తథా = అటులే, ఆత్మానం = తన్ను, అకర్తారం = కర్తను గానివానినిగను, యః = ఏవడు, పశ్యతి = చూచుచున్నాడో, సః = వాడు, పశ్యతి = చూచుచున్నాడు.

తా. అన్ని విధములను కర్మలకు గారణము ప్రకృతి యనియును, ఆత్మ గా దనియును తెలిసికొనినవాడే నిజముగ తెలిసికొనినవాడు.

యదా భూతపృథగ్భావ మేకస్థ మనుపశ్యతి,
తత ఏవ చ విస్తారం బ్రహ్మ సంపద్యతే తదా. 30

టీ. యదా = ఎప్పుడు, భూతపృథగ్భావం = భూతముల వేర్వేఱు భావమును ఏకస్థం = ఏకస్థముగాను, తతః + ఏవ + చ = దానివలననే, విస్తారం = విస్తారమును, అనుపశ్యతి = చూచుచున్నాడో, తదా = అప్పుడు, బ్రహ్మ = బ్రహ్మము, సంపద్యతే = అగుచున్నాడు.

తా. భిన్నములైనభూతము లాత్మయందే ఏకస్థముగను, విస్తారము సైత మాత్మవలనసే యనియును గ్రహించినపుడు బ్రహ్మత్వము గలుగుచున్నది.

అనాదిత్వా న్నిర్గుణత్వా త్పరమాత్మాఽయ మవ్యయః,
శరీరస్థోఽపి కౌంతేయ! న కరోతి న లిప్యతే. 30

టీ. హేకౌంతేయ = ఓ అర్జునా!, అనాదిత్వాత్ = ఆది లేనందునను, నిర్గుణత్వాత్ = గుణములు లేనందుననను, అవ్యయః = నాశరహితుడైన, అయం = ఈ, పరమాత్మా = పరమాత్మ, శరీరస్థః + అపి = శరీరమునం దున్నను (క్షేత్రజ్ఞుడైనను), న + కరోతి = చేయడు, న + లిప్యతే = సంగమును పొందడు.

తా. ఆద్యంతములులేనిపరమాత్మకు క్షేత్రజ్ఞుడై శరీరమునందు (క్షేత్రమునందు) ఉన్నను కర్మకర్తృత్వమును, కర్మసంగమును లేవు.

యథా సర్వగతం సౌక్ష్మ్యా దాకాశం నోపలిప్యతే,
సర్వత్రాఽవస్థితో దేహే తథాఽఽత్మా నోపలిప్యతే. 31

టీ. సర్వగతం = సర్వగతమైన, ఆకాశం = ఆకాశము, సౌక్ష్మ్యాత్ = సూక్ష్మస్వభావమువలనను, యథా = ఎటులు, న + ఉపలిప్యతే = అంటబడదో, తథా = అటులు, దేహే = దేహమునందు, సర్వత్ర = అంతటను, అవస్థితః + అపి = ఉన్నటువంటిదైనను, ఆత్మా = ఆత్మ, న + ఉపలిప్యతే = అంటబడదు.

తా. సర్వగతమైన ఆకాశము సూక్ష్మస్వభావమువలన అంటబడనివిధమునను, ఆత్మ దేహమునందు సర్వత్ర యున్నను నంటబడదు.

యథా ప్రకాశయ త్యేకః కృత్స్నం లోక మిమం రవిః,
క్షేత్రం క్షేత్రీ తథా కృత్స్నం ప్రకాశయతి భారత!, 33

టీ. హేభారత = ఓ యర్జునా!, ఏకః = ఒక్కడైన, రవిః = సూర్యుడు, ఇమం = ఈ, కృత్స్నం = సమస్తమైన, లోకం = లోకమును, యథా = ఎటులు, ప్రకాశయతి = ప్రకాశింపజేయుచుద్నాడో, తథా, = అటులు, క్షేత్రీ = క్షేత్రజ్ఞుడు, కృత్స్నం = సమస్తమైన, క్షేత్రం = క్షేత్రమును, ప్రకాశయతి = ప్రకాశింపజేయుచున్నాడు.

తా. సూర్యుడు లోకము నంశయును ప్రకాశింపజేయునటులు క్షేత్రి క్షేత్రమును ప్రకాశింపజేయుచున్నాడు.

క్షేత్రక్షేత్రజ్ఞయో రేవ మంతరం జ్ఞానచక్షుషా,
భూతప్రకృతిమోక్షం చ యే విదు ర్యాంతి తే పరమ్. 3౪

టీ. జ్ఞానచక్షుషా = జ్ఞానదృష్టిచేతను, ఏవం = ఈరీతిని, క్షేత్రక్షేత్ర జ్ఞయోః = క్షేత్రక్షేత్రజ్ఞులయొక్క, అంతరం = భేదమును, భూతప్రకృతి మోక్షం+చ = భూతములప్రకృతిని మోక్షమును, యే = ఎవరు, విదుః = తెలిసి కొనుచున్నారో, తే = వారు, పరం = మోక్షమును, యాంతి = పొందుచున్నారు.

తా. జ్ఞాననేత్రముచేతను క్షేత్రక్షేత్రజ్ఞుల భేదమును, భూతప్రకృతిమోక్ష ములను తెలిసికొన్నవారు ముక్తు లగుచున్నారు.

ఇతి శ్రీ భగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీ కృష్ణార్జున సంవాదే క్షేత్రక్షేత్రజ్ఞవిభాగయోగో నామ
త్రయోదశోఽధ్యాయః.

ఇటులు ఉపనిషత్తులును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీ కృష్ణార్జున సంవాదమును నగు భగవద్గీతలయందు క్షేత్రక్షేత్రజ్ఞవిభాగయోగ మనెడి పదుమూడవ యధ్యాయము.

బ్రహ్మవిద్యకు క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగయోగజ్ఞానము పరమావసరము. బ్రహ్మము నిత్యము, క్షేత్రము లనిత్యములు. క్షేత్రజ్ఞుడు నిత్యుడు, క్షేత్రము లనిత్యములు. సాంఖ్యయోగాధ్యాయమునందు దేహి నిత్యుడనియును, దేహ మనిత్య మనియును బోధింపబడినది. బ్రహ్మసూత్రములు, తత్త్వశాస్త్రములు సహేతుకముగ క్షేత్ర క్షేత్రజ్ఞ జ్ఞానమును నిర్ణయించినవి.

ప్రకృతియందు దేహము క్షేత్రము. క్షేత్రమును తెలిసిన వాడు క్షేత్రజ్ఞుడు. సకల క్షేత్రములయందును, సర్వవ్యాపియైన పరబ్రహ్మము క్షేత్రజ్ఞుడు. క్షేత్రజ్ఞుడు; జ్ఞానము, జ్ఞేయము సకల హృదయములందును నిష్ఠితుడు; సమస్తభూతములయందును సమముగ నుండును. పురుషుడు ప్రకృతియందు గుణముల ననుభవించు చుండినను, బ్రహ్మజ్ఞాని బంధములకు లోను గాడు. సకలక్షేత్రముల యందును ఆత్మక్షేత్రజ్ఞుడు. సకలక్షేత్రములను క్షేత్రి, పరబ్రహ్మము జగత్తునువలె, ప్రకాశింపజేయుచున్నాడు. జ్ఞానులు ధ్యానము, యోగము, సాంఖ్యము, ఉపదేశము మొదలగు సాధనములచేతను, క్షేత్ర క్షేత్రజ్ఞ జ్ఞానమును పొంది, పురుషార్థమును పొందుచున్నారు.

శ్రీమద్భగవద్గీత

గుణత్రయవిభాగయోగ వివరణము

ఈ అధ్యాయమునందు నిర్గుణులైన బ్రహ్మమును, ఆత్మను సత్త్వరజస్తమోగుణములు, గుణరాగసంగులను చేయుచున్నవిధము తెలుపబడుచున్నది. సకలక్షేత్రములయందును క్షేత్రజ్ఞుడు గుణ బద్ధుడై సుఖదుఃఖములను అనుభవించుచుండును. యోగులు క్షేత్ర ములందు ప్రకృతిగుణములను అనుభవించుచున్నను గుణబద్ధులు గారు.

త్రిగుణాత్మకమైన ప్రవృత్తియందు గుణాతీతుడైన పరమేశ్వ రుడు భూతాసక్తుడు కాకుండ భూతములను భరించుచున్నాడు. క్షేత్రజ్ఞుడు త్రిగుణాత్మకమైన క్షేత్రము ననాసక్తయోగియై భరించు చున్నాడు. నిర్ద్వంద్వుడు నిత్యసత్త్వస్థుడు బ్రహ్మవిద్యాధికారి యగు చున్నాడు. అనన్యమైన భక్తియోగము బ్రహ్మవిద్యాప్రాప్తికి సాధ నము. త్రిగుణాతీత మైన ఆత్మసాక్షాత్కారమునందు బ్రహ్మత్వము సాధ్య మగుచున్నది. సకలభూతముల హృదయములయందును నాత్మ రూపమునను సమవస్థితుడైన పరమేశ్వరుని యనుభవము బ్రహ్మ విద్యకు ఫలము.

శ్రీమద్భగవద్గీత

పదునాలుగవ అధ్యాయము—గుణత్రయవిభాగయోగము

శ్లోకవివరణము :— ౧–౪ సకలభూతములకును భగవంతుడు కార
ణుడు. ౫–౧౪ సత్త్వరజస్తమోగుణములు దేహిని దేహమునందు
బంధించుచున్నవి. సత్త్వగుణము సుఖము, జ్ఞానము, ప్రకాశము, మోక్ష
మును; రజోగుణము తృష్ణ, లోభము, దుఃఖమును; తమోగుణము
అజ్ఞానము, ప్రమాదము, మూఢత్వమును కలుగజేయుచున్నవి. ౧౫–౨౦
జ్ఞాని తాను గుణాతీతుడనియు, కర్తకాదనియును తెలిసికొని మోక్ష
మును పొందుచున్నాడు. ౨౧ అర్జునుడు గుణలక్షణములను, గుణాతీత
లక్షణములను వినగోరుచున్నాడు. ౨౨–౨౫ కాంక్షారహితులు, సమ
దర్శనులు, పర్వారంభపరిత్యాగులు, భగవద్భక్తులును త్రిగుణముల నతి
క్రమించి బ్రహ్మభూతు లగుటకు అధికారు లగుచున్నారు. శాశ్వత
మగు ధర్మమునకును, అవ్యయానందమునకును, ఏకాంతసుఖమునకును
బ్రహ్మము (ఆత్మ) ప్రతిష్ఠ.

శ్రీ భగవా నువాచ : భగవంతుడు చెప్పుచున్నాడు :—

పరం భూయఃి ప్రవక్ష్యామి జ్ఞానానాం జ్ఞాన ముత్తమమ్,
యద్ జ్ఞాత్వా మునయ స్సర్వే పరాం సిద్ధి మితో గతాఃి. ౧

టీ. యత్ - దేనిని, జ్ఞాత్వా = తెలిసికొని, సర్వే=సమస్తమైన, మునయః = మునులు, ఇతః = ఈ దేహానంతరము, పరాం = పరమమైన, సిద్ధిం = సిద్ధిని, గతాఃి= పొందిరో, (తత్ =ఆ), పరం = పరమైనదియును, జ్ఞానానాం = విద్యలలో, ఉత్తమం= ఉత్తమమైనదియు నగు, జ్ఞానం = విద్యను, భూయః = తిరిగియు, ప్రవక్ష్యామి = చెప్పుచున్నాను.

తా. మునుల కందఱకును నుత్తమపదమును గలుగజేసినదియును, విద్యలలో
నుత్తమవిద్య యైనటువంటిదియు నగు పరమైన విద్యను తిరిగియు చెప్పుచున్నాను.

ఇదం జ్ఞాన ముపాశ్రిత్య మమ సాధర్మ్య మాగతాఃి,
సర్గేఽపి నోపజాయంతే ప్రళయే న వ్యథంతి చ. ౨

టీ. ఇదం = ఈ, జ్ఞానం = జ్ఞానమును, ఉపాశ్రిత్య = ఆశ్రయించి, మమ = నాయొక్క, సాధర్మ్యం = సాధర్మ్యమును, ఆగతాః = పొందినవారు, సర్గే + అపి = సృష్టియందును, న + ఉపజాయంతే = పుట్టరు, ప్రళయే = ప్రళయ కాలమునందు, న + వ్యథంతి + చ = దుఃఖమును పొందరు.

తా. ఈ జ్ఞానమును పొందినవారు నాస్వరూపమును పొందినవారై, సృష్టికాల మునందు మరల పుట్టరు, ప్రళయకాలమునందు దుఃఖింపరు.

మమ యోనిర్మహద్ బ్రహ్మ తస్మిన్ గర్భం దధామ్యహమ్,
సంభవ స్సర్వభూతానాం తతో భవతి భారత !. 3

టీ. హే భారత = ఓయర్జునా!, మహద్ బ్రహ్మ=మహత్తు (మాయ), మమ = నాకు, యోనిః=గర్భస్థానము, తస్మిన్ = దానియందు, అహం = నేను, గర్భం = గర్భ మును, దధామి=ఉంచుచున్నాను. తతః = అందువలన, సర్వభూతానాం = సమస్త భూతములయొక్కయు, సంభవః = ఉత్పత్తి, భవతి = అగుచున్నది.

తా. అర్జునా! నాకు యోనియైన మహద్ బ్రహ్మ మనబడు మహత్తునందు నేను బీజరూపమున గర్భాధానము చేయుదును. అందువలనను సకలభూతములును గలుగుచున్నవి.

వి. మహద్ బ్రహ్మ - ప్రకృతియే మహచ్ బ్రహ్మము, అన్నిటికంటె గొప్పది యును, అన్నిటిని వృద్ధిని పొందించునదియును (శం); మహదహంకారాది వికారములకు కారణ మగుటచే ప్రకృతి మహద్ బ్రహ్మము (రా); శ్రీదేవి, దుర్గాదేవి, భూదేవి యను శక్తిరూపమైన ప్రకృతి (మధ్వ).

సర్వయోనిషు కౌంతేయ ! మూర్తయ స్సంభవంతి యాః,
తాసాం బ్రహ్మ మహద్యోనిరహం బీజప్రదస్పితా. ౪

టీ. హే కౌంతేయ = ఓ అర్జునా!, సర్వయోనిషు = సమస్తయోనులందును, యాః = ఏ, మూర్తయః = మూర్తులు, సంభవంతి = పుట్టుచున్నవో, తాసాం = వానికి, మహద్ బ్రహ్మ = ప్రకృతి, యోనిః = కారణము, అహం = నేను, బీజ ప్రదః = బీజము నొసగెడి, పితా = తండ్రిని.

తా. ఓ అర్జునా! ప్రపంచమునం దున్నన్ని మయ్యెడి సకలమూర్తులకును ప్రకృతి యోనియును, నేను బీజప్రదుడనైన తండ్రిని.

సత్త్వం రజ స్తమ ఇతి గుణాః ప్రకృతిసంభవాః,
నిబధ్నంతి మహాబాహో! దేహే దేహిన మవ్యయమ్. ౫

టీ. హే మహాబాహో! ఓ అర్జునా! సత్త్వం = సత్త్వము, రజః = రజస్సు, తమః = తమస్సు, ఇతి = అనెడి, ప్రకృతిసంభవాః = ప్రకృతివలనను పుట్టిన, గుణాః = గుణములు, అవ్యయం = నాశరహితు డయిన, దేహినం = జీవుని, దేహే= దేహమునందు, నిబధ్నంతి = బంధించుచున్నవి.

తా. ఓ యర్జునా! ప్రకృతిసంభవము లయిన సత్త్వరజస్తమో గుణములు నిత్యమైన ఆత్మను దేహమునందు బంధించుచున్నవి.

తత్ర సత్త్వం నిర్మలత్వాత్ ప్రకాశక మనామయమ్,
సుఖసంగేన బధ్నాతి జ్ఞానసంగేన చానఘ!. ౬

టీ. హే అనఘ = ఓ యర్జునా!, తత్ర = ఆ గుణములయందు, ప్రకాశకం= ప్రకాశమును గలిగించునదియును, అనామయం = ఉపద్రవము లేనిదియు నైన, సత్త్వం = సత్త్వగుణము, నిర్మలత్వాత్ =నిర్మలముగుటవలనను, సుఖసంగేన = సుఖాభిలాషచేతను, జ్ఞానసంగేన +చ = జ్ఞానాభిలాషచేతను, బధ్నాతి = బంధమును గలుగ జేయుచున్నది.

తా. ఈ మూడుగుణములయందును ప్రకాశమానమును నిరుపద్రవమునునైన సత్త్వగుణము నిర్మల మగుటంజేసి సుఖాభిలాషచేతను, జ్ఞానాభిలాషచేతను ఆత్మను దేహమునందు బంధించుచున్నది.

రజో రాగాత్మకం విద్ధి తృష్ణానంగసముద్భవమ్,
త న్నిబధ్నాతి కౌంతేయ! కర్మసంగేన దేహినమ్. ౭

టీ. హే కౌంతేయ = ఓ అర్జునా!, రజః = రజోగుణము, రాగాత్మకం = రాగముతో గూడినదిగను, తృష్ణాసంగసముద్భవం = విషయాభిలాషవలనను, విషయాభిమానమువలనను పుట్టునదిగను, విద్ధి = తెలిసికొనుము. తత్ = ఆరజోగుణము, దేహినం = ఆత్మను, కర్మసంగేన = కర్మాసక్తిచేతను, నిబధ్నాతి = బంధించుచున్నది.

తా. ఓ అర్జునా! విషయాసక్తి విషయాభిలాష విషయాభిమానముగల రజోగుణము కర్మసంగముచేతను ఆత్మను బంధించుచున్నది.

అరట

తమ స్త్వజ్ఞానజం విద్ధి మోహనం సర్వదేహినామ్,
ప్రమాదాలస్యనిద్రాభి స్తన్నిబధ్నాతి భారత!. ౯

టీ. హే భారత = ఓ అర్జునా!, అజ్ఞానజం = అజ్ఞానమువలన గలిగిన, తమః + తు = తమోగుణమునో, సర్వదేహినాం = సమస్తప్రాణులకును, మోహనం = అవివేకమును గలుగజేయుదానినిగను, విద్ధి = తెలిసికొనుము. తత్ = అది, ప్రమాదాలస్య నిద్రాభిః = మఱపుచేతను అలసత్వముచేతను నిద్రచేతను, దేహినం = ఆత్మను, బధ్నాతి = బంధించుచున్నది.

తా. అవివేకమువలనను గలిగిన తమోగుణము సకలభూతములకును సమ్మోహమును గలుగజేయుచు ప్రమాదము ఆలస్యము నిద్రలతో ఆత్మను బంధించుచున్నది.

సత్త్వం సుఖే సంజయతి రజగి కర్మణి భారత!,
జ్ఞాన మావృత్య తు తమగి ప్రమాదే సంజయ త్యుత. ౯

టీ. సత్త్వం = సత్త్వగుణము, సుఖే = సుఖమునందు, సంజయతి = చేర్చుచున్నది. రజః = రజోగుణము, కర్మణి = కర్మలయందు, సంజయతి = చేర్చుచున్నది. తమః + తు = తమోగుణమో, జ్ఞానం = జ్ఞానమును, ఆవృత్య = ఆవరించి, ప్రమాదే = ప్రమాదమునందు, సంజయతి + ఉత = చేర్చుచున్నదిగదా!

తా. ఓ అర్జునా! సత్త్వగుణము సుఖమునందును, రజోగుణము కర్మలందును, తమోగుణము జ్ఞానమును నావరించి ప్రమాదమునందును చేర్చుచున్నవి.

రజ స్తమ శ్చాభిభూయ సత్త్వం భవతి భారత!,
రజ స్సత్త్వం తమశ్చైవ తమ స్సత్త్వం రజ స్తథా. ౧౦

టీ. హే భారత = ఓ అర్జునా!, సత్త్వం = సత్త్వగుణము, రజః = రజోగుణమును, తమః + చ = తమోగుణమును, అభిభూయ = తిరస్కరించి, భవతి = వర్తించుచున్నది; రజః = రజోగుణము, సత్త్వం = సత్త్వగుణమును, తమః + చ + ఏవ = తమోగుణమునును, తథా = అటులే, తమః = తమోగుణము, సత్త్వం = సత్త్వగుణమును, రజః = రజోగుణమును, అభిభూయ = తిరస్కరించి (భవతః = వర్తించుచున్నవి.)

తా. ఓ యర్జునా! సంస్కారము ననుసరించి సత్త్వగుణము రజస్తమోగుణములను, రజోగుణము సత్త్వతమోగుణములను, తమోగుణము సత్త్వరజోగుణములను పరాభవించి ఆయాగుణము ప్రధాన మగుచున్నది.

సర్వద్వారేషు దేహేఽస్మిన్ ప్రకాశ ఉపజాయతే,
జ్ఞానం యదా తదా విద్యా ద్వివృద్ధం సత్త్వ మిత్యుత. ౧౧

టీ. అస్మిన్ = ఈ, దేహే = దేహమునందు, సర్వద్వారేషు = సర్వద్వారములయందును, ప్రకాశః = ప్రకాశమను, జ్ఞానం = జ్ఞానము, యదా = ఎప్పుడు, ఉపజాయతే = పుట్టుచున్నదో, తదా = అప్పుడు, సత్త్వం = సత్త్వగుణము, వివృద్ధం + ఇతి = వృద్ధిని జెందిన దని, విద్యాత్ + ఉత = తెలిసికొనవలయునుగదా!

తా. ఈ దేహద్వారములైన సకలేంద్రియములయందును అంతఃకరణరూపమైన జ్ఞానము వృద్ధిని పొందినపుడు సత్త్వగుణము వృద్ధిని పొందినటులు తెలియవలయును.

లోభః ప్రవృత్తి రారంభః కర్మణా మశమః స్పృహా,
రజ స్యేతాని జాయంతే వివృద్ధే భరతర్షభ!. ౧౨

టీ. హే భరతర్షభ = ఓయర్జునా!, రజసి = రజోగుణము, వివృద్ధే సతి = వృద్ధిని పొందగను, లోభః = లోభము, ప్రవృత్తిః = ప్రవృత్తియు, కర్మణాం = కర్మలయొక్క, ఆరంభః = ఆరంభము, అశమః = శాంతిరాహిత్యము, స్పృహా = ఆశ, ఏతాని = ఇవి, జాయంతే = కలుగుచున్నవి.

తా. ఓ యర్జునా! రజోగుణము వృద్ధిని బొందినపుడు లోభము, వ్యాపకము, కర్మారంభము, అశాంతి, ఆశ మొదలగుగుణములు గలుగుచున్నవి.

అప్రకాశోఽప్రవృత్తి శ్చ ప్రమాదో మోహ ఏవ చ,
తమ స్యేతాని జాయంతే వివృద్ధే కురునందన!. ౧౩

టీ. హే కురునందన = ఓ యర్జునా! తమసి = తమోగుణము, వివృద్ధే సతి = వృద్ధినిపొందినపుడు, అప్రకాశః = అజ్ఞానము, అప్రవృత్తిః + చ = నిర్వ్యాపారము, ప్రమాదః = అజాగ్రత్త, మోహః + ఏవ + చ = మూఢభావము, ఏతాని = ఇవి, జాయంతే = కలుగుచున్నవి.

తా. ఓయర్జునా! తమోగుణము వృద్ధిని జెందినపుడు అజ్ఞానము, నిర్వ్యాపారము, ప్రమాదము, మూఢభావమును గలంగుచున్నవి.

యదా సత్త్వే ప్రవృద్ధే తు ప్రళయం యాతి దేహభృత్,
తదోత్తమవిదాం లోకా నమలాన్ ప్రతిపద్యతే. ౧౪

టీ. యదా = ఎప్పుడు, సత్త్వే = సత్త్వగుణము, ప్రవృద్ధే (సతి) = వృద్ధిని పొందినపుడు, దేహభృత్ = దేహధారి (జీవుడు), ప్రళయం + తు = మరణమును, యాతి = పొందుచున్నాడో, తదా = అప్పుడు, ఉత్తమవిదాం = ఉత్తమజ్ఞానుల యొక్క, అమలాన్ = నిర్మలములైన, లోకాన్ = లోకములను, ప్రతిపద్యతే = పొందుచున్నాడు.

తా. సత్త్వగుణము వృద్ధియైనపుడు జీవుడు దేహమును విడిచిన యెడలను ఉత్తమజ్ఞానులు పొందెడి పుణ్యలోకములను పొందుచున్నాడు.

రజసి ప్రళయం గత్వా కర్మసంగిషు జాయతే,
తథా ప్రలీన స్తమసి మూఢయోనిషు జాయతే. ౧౫

టీ. రజసి = రజోగుణము వృద్ధిని బొందినపుడు, ప్రళయం = మృతిని, గత్వా = పొంది, కర్మసంగిషు = కర్మానురక్తులగువారియందు, జాయతే = పుట్టుచున్నాడు; తథా = అటులే, తమసి = తమోగుణము వృద్ధిని బొందినపుడు, ప్రలీనః = మృతినొందినవాడు, మూఢయోనిషు = మూఢప్రాణులయందు, జాయతే = పుట్టుచున్నాడు.

తా. రజోగుణము వృద్ధిని జెందినపుడు మరణించినపుడు కర్మానుసంగుల యందును, తమోగుణ మభివృద్ధిని జెందినపుడు చనిపోయినపుడు మూఢప్రాణుల యందును (జీవుడు) పుట్టుచున్నాడు.

కర్మణః సుకృతస్యాహు స్సాత్త్వికం నిర్మలం ఫలమ్,
రజస స్తు ఫలం దుఃఖ మజ్ఞానం తమసః ఫలమ్. ౧౬

టీ. సుకృతస్య = సుకృతమైన, కర్మణః = కర్మమునకు, సాత్త్వికం = సాత్త్వికమైన, నిర్మలం = పరిశుద్ధత్వము, ఫలం = ఫలము, రజసః + తు = రజోగుణసంబంధమైన, (కర్మణః = కర్మలకు), దుఃఖం = దుఃఖము, ఫలం = ఫలమును, తమసః = తమోగుణ సంబంధమైన, (కర్మణః = కర్మలకు), అజ్ఞానం = అజ్ఞానమును, ఫలం = ఫలమును అని, ఆహుః = చెప్పుదురు.

తా. సుకృతము లయిన సాత్త్వికకర్మలకు పరిశుద్ధత్వమును, రాజసకర్మలకు దుఃఖమును, తామసకర్మలకు అజ్ఞానమును ఫల మని చెప్పుదురు.

సత్త్వాత్సంజాయతే జ్ఞానం రజసో లోభ ఏవ చ,
ప్రమాదమోహౌ తమసో భవతోఽజ్ఞాన మేవ చ. ౧౭

టీ. సత్త్వాత్ = సత్త్వగుణమువలనను, జ్ఞానం = జ్ఞానము, సంజాయతే = కలుగుచున్నది. రజసః = రజోగుణమువలనను, లోభః + ఏవ + చ = లోభగుణము, సంజాయతే = కలుగుచున్నది. తమసః = తమోగుణమువలనను, ప్రమాద మోహౌ = ప్రమాదమును మోహమును, భవతః = కలుగుచున్నవి, అజ్ఞానం + ఏవ + చ = అజ్ఞానమున్ను, (భవతి = కలుగుచున్నది).

తా. సత్త్వగుణమువలనను జ్ఞానము, రజోగుణమువలనను లోభము, తమోగుణమువలనను ప్రమాదము, మోహము, అజ్ఞానమున్ను గలుగుచున్నవి.

ఊర్ధ్వం గచ్ఛంతి సత్త్వస్థా మధ్యే తిష్ఠంతి రాజసాః,
జఘన్యగుణవృత్తిస్థా అధో గచ్ఛంతి తామసాః. ౧౮

టీ. సత్త్వస్థాః = సత్త్వగుణమునం దున్నవారు, ఊర్ధ్వం = ఊర్ధ్వమునకు, గచ్ఛంతి = పోవుచున్నారు; రాజసాః = రజోగుణము గలవారు, మధ్యే = మధ్యను, తిష్ఠంతి = నిలుచుచున్నారు; జఘన్య గుణవృత్తిస్థాః = నికృష్టమైన గుణప్రవృత్తిగల, తామసాః = తమోగుణము గలవారు, అధః = క్రిందికి, గచ్ఛంతి = పోవుచున్నారు.

తా. సాత్త్వికులు ఊర్ధ్వమునకును, రాజసులు నడిమికిని, తామసులు క్రిందికిని పోవుచున్నారు.

వి. ఊర్ధ్వం = ఊర్ధ్వలోకము, ఉన్నతస్థానము, బుద్ధిస్థానము.

మధ్యం = భూలోకము, మధ్యస్థానము, కర్మేంద్రియస్థానము.

అధః = పాతాళలోకము, క్రిందిభాగము, పశుప్రవృత్తి.

నాన్యం గుణేభ్యః కర్తారం యదా ద్రష్టాఽనుపశ్యతి,
గుణేభ్య శ్చ పరం వేత్తి మద్భావం సోఽధిగచ్ఛతి. ౧౯

టీ. ద్రష్టా = ఆత్మదర్శి, గుణేభ్యః = గుణములకంటెను, అన్యం = ఇతరుడైన, కర్తారం = కర్తను, యదా = ఎప్పుడు, న + అనుపశ్యతి = చూడడో, గుణేభ్యః =

గుణములకంటెను, పరం + చ = వ్యతిరిక్తునిగాను, వేత్తి = తెలిసికొనుచున్నాడో, సః = వాడు, మద్భావం = నాభావమును, అధిగచ్ఛతి = పొందుచున్నాడు.

తా. ఆత్మజ్ఞాని ఎప్పుడు త్రిగుణములనే సంసారప్రవృత్తికి కారణముగ గ్రహించుచున్నాడో, ఆత్మను వేఱుగాను తెలిసికొనుచున్నాడో అప్పుడాజ్ఞాని మోక్షమును బొందుచున్నాడు.

గుణా నేతా నతీత్య త్రీన్ దేహీ దేహసముద్భవాన్,
జన్మ మృత్యు జరాదుఃఖై ర్విముక్తోఽమృత మశ్నుతే. ౨౦

టీ. దేహీ = జీవుడు, దేహసముద్భవాన్ = దేహమువలననుండి పుట్టిన, ఏతాన్ = ఈ, త్రీన్ = మూడైన, గుణాన్ = గుణములను, అతీత్య = అతిక్రమించి, జన్మ మృత్యుజరా దుఃఖైః = జననము చావు ముదిమి అను దుఃఖములచేతను, విముక్తః = విడువబడినవాడై, అమృతం = మోక్షమును, అశ్నుతే = పొందుచున్నాడు.

తా. జీవుడు దేహమువలననుండికలిగిన సత్త్వరజస్తమోగుణముల నతిక్రమించునపుడు జననమరణజరారూపమైన సంసారదుఃఖమునుండి విముక్తుడై మోక్షమును బొందుచున్నాడు.

అర్జున ఉవాచ: అర్జును డడిగెను:—
కైర్లింగై స్త్రీన్ గుణా నేతా నతీతో భవతి ప్రభో!,
కిమాచారగి కథం చైతాం స్త్రీ న్గుణా నతివర్తతే. ౨౧

టీ. హే ప్రభో = ఓ శ్రీకృష్ణా! ఏతాన్ = ఈ, త్రీన్ = మూడైన, గుణాన్ = గుణములను, కైః = ఎటువంటి, లింగైః = లక్షణములచేతను, అతీతః = అతిక్రమించినవాడు, భవతి = అగుచున్నాడు?, కిమాచారః = ఎట్టియాచారము గలవాడు?, ఏతాన్ = ఈ, త్రీన్ = మూడైన, గుణాన్ = గుణములను, కథం + చ = ఎటులు, అతివర్తతే = అతిక్రమించుచున్నాడు?

తా. ఓ శ్రీకృష్ణా! ఈ మూడు గుణములను జయించిన పురుషుని లక్షణమేది? అతని యాచార మెట్టిది? అత డేవిధముగ నీ గుణముల నతిక్రమించును?

శ్రీభగవా నువాచ: శ్రీభగవంతుడు చెప్పుచున్నాడు:—
ప్రకాశం చ ప్రవృత్తిం చ మోహ మేవ చ పాండవ!,
న ద్వేష్టి సంప్రవృత్తాని న నివృత్తాని కాంక్షతి. ౨౨

టీ. హేపాండవ=ఓ అర్జునా!, సంప్రవృత్తాని=సంప్రాప్తములైన, ప్రకాశం +చ = ప్రకాశమును, ప్రవృత్తిం +చ = ప్రవృత్తిని, మోహం + ఏవ +చ = మోహమునును, న + ద్వేష్టి = ద్వేషింపడు, నివృత్తాని=విడిచిపోయినవానిని, న + కాంక్షతి = కోరడు.

తా. ఓఅర్జునా! త్రిగుణాతీతుడైన ఆత్మయోగి సత్త్వగుణమువలన గలిగిన ప్రకాశముగాని, రజోగుణసంజాతమైన ప్రవృత్తిగాని, తమోగుణమువలనను గలిగిన మోహముగాని తనకు సంప్రాప్తమైనపుడు విషాదమును బొందడు. అవి తన్ను విడిచి పోయినను కోరడు.

వి. ఆత్మేతర విషయములయందు సత్త్వగుణము గలవానికి ఇష్టానిష్టములు గలుగవు.

ఉదాసీనవ దాసీనో గుణై ర్యో న విచాల్యతే,
గుణా వర్తంత ఇ త్యేవ యోఽవతిష్ఠతి నేంగతే. ౨౩
సమదుఃఖసుఖ స్స్వస్థ స్సమలోష్టాశ్మ కాంచనః,
తుల్యప్రియాప్రియో ధీర స్తుల్యనిందాత్మ సంస్తుతిః. ౨౪
మానావమానయో స్తుల్య స్తుల్యో మిత్రారిపక్షయోః,
సర్వారంభ పరిత్యాగీ గుణాతీత స్స ఉచ్యతే. ౨౫

టీ. యః=ఎవ్వడు, ఉదాసీనవత్ = తటస్థునివలెను, ఆసీనః = ఉన్నవాడై, గుణైఃః = గుణములచేతను, న + విచాల్యతే=చలింపజేయబడడో, గుణాఃగుణములు, వర్తంతే + ఇతి + ఏవ = ప్రవర్తించుచున్నవి యనియే, అవతిష్ఠతి = తలంచుచున్నాడో, న + ఇంగతే=చలింపడో, సమదుఃఖసుఖః = సుఖదుఃఖములందు సమత్వము గలవాడును, స్వస్థఃఆత్మయందే సుఖించుచుండువాడును, సమలోష్టాశ్మకాంచనః = మట్టిబెడ్డను రాతిని బంగారమును సమముగా జూచువాడును, తుల్యప్రియాప్రియః = ఇష్టానిష్టములను సమానముగను జూచువాడును, ధీరఃధీరుడును, తుల్యనించాత్మసంస్తుతిః = నిందాస్తోత్రములను సమముగ జూచువాడును, మానావమానయోఃతుల్యఃగౌరవాగౌరవములను సమానముగను జూచువాడును, మిత్రారిపక్షయోఃమిత్రశత్రుపక్షములయందు తుల్యుడును, సర్వారంభపరిత్యాగీ = సకలకార్యములను విడిచినవాడును, యఃఎవ్వడో, సఃవాడు, గుణాతీతఃగుణాతీతుడని, ఉచ్యతే = చెప్పబడుచున్నాడు.

మాం చ యోఽవ్యభిచారేణ భక్తియోగేన సేవతే,
స గుణాన్ సమతీత్యైతాన్ బ్రహ్మభూయాయ కల్పతే. 26

టీ. యః = ఎవడు, అవ్యభిచారేణ=ఏకాంతమైన, భక్తియోగేన = భక్తియోగముచేతను, మాం = నన్ను, సేవతే = సేవించుచున్నాడో, సః=వాడు, ఏతాన్ = ఈ, గుణాన్ =గుణములను, సమతీత్య = అతిక్రమించి, బ్రహ్మభూయాయ = బ్రహ్మత్వమునను, కల్పతే = కల్పింపబడుచున్నాడు.

తా. ఎవ డిశరవ్యాసంగము లేకను భక్తియోగముతో నన్ను సేవించుచున్నాడో వా డీ గుణత్రయము నతిక్రమించి బ్రహ్మత్వమును పొందుట కర్హుడగుచున్నాడు.

బ్రహ్మణో హి ప్రతిష్ఠాఽహ మమృతస్యాఽవ్యయస్య చ,
శాశ్వతస్య చ ధర్మస్య సుఖ స్యైకాంతికస్య చ. 27

టీ. అహం = నేనే, అమృతస్య = వినాశరహితమును, అవ్యయస్య +చ = వికారరహితము నయిన, బ్రహ్మణః = బ్రహ్మమునకును, శాశ్వతస్య = శాశ్వతమైన, ధర్మస్య +చ = ధర్మమునకును, ఐకాంతికస్య=అచంచల మైన, సుఖస్య +చ = సుఖమునకును, ప్రతిష్ఠా +హి = ఆశ్రయుడను గదా!

తా. నిత్యమును, నిర్వికారమునైన బ్రహ్మమునకును, శాశ్వతమైన ధర్మమునకును, నిరతిశయానందమునకును నేనే ఆశ్రయుడనుగదా.

వి. అహంపదార్థము పరమేశ్వరునకు వలెనే ప్రత్యగాత్మకును వర్తించుచున్నది. ఆత్మయోగము బ్రహ్మత్వమునకును, ధర్మమునకును, ఆనందమునకును ప్రతిష్ఠ.

ఇతి శ్రీ భగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీ కృష్ణార్జునసంవాదే గుణత్రయవిభాగయోగో నామ
చతుర్దశోఽధ్యాయః.

ఇటులు ఉపనిషత్తులును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదమును నగు భగవద్గీతలయందు గుణత్రయవిభాగయోగ మనెడి పదునాలుగవయధ్యాయము.

ఏకము, అద్వితీయము, అవ్యక్తము నగు బ్రహ్మము ప్రకృతియం దనంతములైన నామరూపములను వ్యక్తమగుచున్నది. ఈశ్వరుడు సర్వక్షేత్రములయందును సమముగ నున్నాడు. నిర్గుణుడైన పరమేశ్వరుడు గుణసంగుడై ప్రపంచనాటకమును నడుపుచున్నాడు.

ప్రకృతిసంభవము లయిన సత్త్వ రజస్తమోగుణములు క్షేత్రములయందు అనంతములైన రూపగుణభేదములను కల్పించుచున్నవి. నిర్మలమైన సత్త్వగుణము సుఖమునకు, జ్ఞానమునకు, ప్రకాశమునకును సాధనము. రజోగుణము రాగమునకు, తృష్ణకు, కర్మాసక్తికిని కారణము. తమోగుణము అజ్ఞానమునకు, మోహమునకును మూలము. సత్త్వరజస్తమోగుణములు పరస్పర సంఘర్షణ వినిమయరూపమునను పురోవృద్ధిపతనములకు సాధనము లగుచున్నవి. సర్వమునందును సమత్వబుద్ధిగల ఆత్మయోగులు గుణబద్ధులు గాకను సర్వద్వారములయందును ప్రకాశము గలిగి సత్త్వసంపన్నులగుచున్నారు. సత్త్వసంపన్నులు బ్రహ్మవిద్యకధికారులు. సకలక్షేత్రములయందును సమముగ నున్న ఆత్మ ధర్మమునకు, సుఖమునకు, నిరతిశయానందమునకును ప్రతిష్ఠ.

శ్రీమద్భగవద్గీత

పురుషోత్తమ ప్రాప్తియోగ వివరణము

"ఊర్ధ్వమూల మధశ్శాఖ మశ్వత్థం ప్రాహు రవ్యయమ్,
ఛందాంసి యస్య పర్ణాని యస్తం వేద స వేదవిత్."

ఈ యధ్యాయము పైన్లోకముతో ఆరంభ మగుచున్నది. "అశ్వత్థ" శబ్దము సామాన్యముగ వాడుకయం దున్న అశ్వత్థవృక్ష మును స్మరింపజేయును. గీతయందు "అశ్వత్థస్సర్వవృక్షాణాం" అని వ్రాయుట కిదే కారణ మైయుండును. వేదవిదులను అశ్వత్థవృక్ష దృష్టాంతమునను వర్ణించుటయును సాధ్యము కాదు. పురుషోత్తముడు దిక్కాలాద్యనవచ్ఛిన్నుడు. కాలాతీతుడైన పురుషోత్తముని నిత్యునిగ వర్ణించుట సమంజసము. అందువలన అశ్వత్థమునకు అశ్వత్థవృక్షార్థ మును కల్పించుటకన్నను కాలాతీతార్థమును గ్రహించుటయే యుక్తము. "అశ్వత్థః"శే పుండనిది.

సృష్టిక్రమము - ఆకాశమునుండి వాయువు, వాయువునుండి అగ్ని, ఈవిధముగ ప్రపంచము పరిణమించినట్లు గీతయందే తెలుప బడినది. ఆకాశమునకంటెను అతీతమైన పరబ్రహ్మము పురుషోత్త ముడు. వేదవిదులు ఆకాశమునగూడ వ్యాపించి అతిక్రమించియున్న పురుషుని తెలుసుకొనవలసిన మార్గము ఈ యధ్యాయమునందు తెలుపబడినది. వెనుకటి అధ్యాయములయందు తెలిపినమార్గమే ఇందును తెలుపబడును.

మానవదేహమునందు ఊర్ధ్వమూలమునం దున్న సహస్రారము బ్రహ్మస్థానమని పరిగణింపబడుచున్నది. ఆమూలస్థానమునుండి సక లేంద్రియములును గుణప్రవృద్ధములై శాఖోపశాఖలుగను విలసిల్లు చున్నవి. ఈరహస్యమును తెలిసిన యోగులు ప్రవృత్తియందు ప్రవర్తించుచుండినను నిస్సంగులై బ్రహ్మవిద్యాధికారు లగుచున్నారు.

శ్రీమద్భగవద్గీత

పదునైదవ అధ్యాయము—పురుషోత్తమప్రాప్తియోగము

శ్లోకవివరణము :— ౧ శ్రీకృష్ణుడు వేదవిదుల లక్షణమును అశ్వత్థ దృష్టాంతమునను తెలిపెను. ౨–౨ సర్వవ్యాపకమైన అశ్వత్థమును అసంగశస్త్రముచేతను నఱికి, మోక్షమార్గమును వెదకవలెను. ౩–౬ సూర్యచంద్రాగ్నులు ప్రకాశింప జేయజాలని నా స్థానమును మోహ రహితులు, సంగరహితులు, అధ్యాత్మజ్ఞానులు, ద్వంద్వాతీతులును పొందగలరు. ౭–౧౧ జీవులు క్రొత్తశరీరమును పొందునపుడు పూర్వ శరీరమునుండి యింద్రియములను కొనిపోయి విషయములను అనుభ వించుచున్నారు. ౧౨–౧౫ జగత్తునందలి తేజస్సు, ఓజస్సు నేనే. జఠరాగ్నిరూపమునను హృదయస్థుడ నై నేనే సకల క్షేత్రములను నడుపుచున్నాను. ౧౬–౨౦ క్షరాక్షరాతీతుడైన పురుషోత్తముడు లోకత్రయమును వ్యాపించి భరించుచున్నాడు. ఓ భారతా! ఈ రహస్యమును తెలుసుకొని బుద్ధిమంతుడవై నన్ను సేవించి కృత కృత్యుడవు కమ్ము.

శ్రీభగవా నువాచ : భగవంతుడు చెప్పుచున్నాడు:—

ఊర్ధ్వమూల మధశ్శాఖ మశ్వత్థం ప్రాహు రవ్యయమ్,
ఛందాంసి యస్య పర్ణాని య స్తం వేద స వేదవిత్. ౧

టీ. ఊర్ధ్వమూలం = ఊర్ధ్వమూలము గలదియును (వేళ్లు పైని గలదియును), అధశ్శాఖం = క్రిందను శాఖలు గలదియునగు, అశ్వత్థం = అశ్వత్థమును, అవ్యయం = నాశరహిత మైనట్టిదానినిగను, ప్రాహుః = చెప్పిరి. యస్య = దేనికి, ఛందాంసి = వేదములు, పర్ణాని = ఆకులో, తం = దానిని, యః = ఎవడు, వేద = తెలిసికొను చున్నాడో, సః = వాడు, వేదవిత్ = వేదార్థమును తెలిసినవాడు.

తా. పైని మూలమును, క్రిందను కొమ్మలును గలదియును, వేదము లాకులుగ గలదియును అగు అశ్వత్థమును అవ్యయ మని చెప్పుచున్నారు. దానిని తెలిసికొనిన వాడు వేదవిదుడు.

విభూతియోగమునందు "అశ్వత్థ స్సర్వవృక్షాణామ్" అని అశ్వత్థవృక్షరూపము నను పరమేశ్వరవిభూతి నిర్దేశింపబడినది. ఆ నిర్దేశమే ఈ యధ్యాయమునందతి

'అశ్వత్థము' అవ్యయ మనియును, వేదములు పర్ణములుగ గల దనియును వర్ణింప బడుటవలన ఆ అశ్వత్థముపోలిక వైదికసంప్రదాయమునందు దీని కేమి గూఢార్థము కలదో నిర్ణయించుట సాధ్యము కాదు. శంకరరామానుజాచార్యాదులు అశ్వత్థమునకు సంసారవృక్షార్థమును కల్పించిరి; తిలకుగారు జగద్వృక్షార్థమును కల్పించిరి. ఈ యధ్యాయమునందు పురుషోత్తముడు క్షరాక్షరాతీతుడుగ నిర్దేశింపబడెను. బ్రహ్మము ఊర్ధ్వమూలముగను, అధశ్శాఖముగను గల అశ్వత్థము; ఆ బ్రహ్మ మీ యధ్యాయము నందు తెలుపబడినది. తర్వాతి శ్లోకములయందలి అశ్వత్థార్థమును ఈ భావముతోనే గ్రహించుట యుక్తము.

సృష్టిక్రమము ఆకాశమునుండి వాయువు, వాయువునుండి అగ్ని – ఈరీతిగ పరిణమించినది. ఆకాశమునుండి శబ్దము పుట్టుచున్నది. శబ్దము వేదపరిణామమును పొందుచున్నది. వేదములు సహజముగ బ్రహ్మమునకు పర్ణములు. చతుర్వింశతితత్త్వ ములను జయించి బ్రహ్మవిద్యను పొందగల విధానము ఈ యధ్యాయమునందు వివరింప బడినది.

•

దేహక్షేత్రమునందు సహస్రారము బ్రహ్మస్థానము. ఊర్ధ్వమునుండి జ్ఞానేం ద్రియ కర్మేంద్రియాదులు శాఖోపశాఖలుగ గుణప్రవృద్ధములై దేహమునందు వ్యాపించుచున్నవి. వాటిని తెలిసికొనుటయే బ్రహ్మవిద్యకు మార్గము.

అధశ్చోర్ధ్వం ప్రసృతా స్తస్య శాఖా
గుణప్రవృద్ధా విషయప్రవాళాః,
అధశ్చ మూలా న్యనుసంతతాని కర్మానుబంధీని మనుష్యలోకే. ౨

టీ. తస్య = ఆ యశ్వత్థముయొక్క, శాఖాః = కొమ్మలు, గుణప్రవృద్ధాః = గుణములచేతను ప్రవృద్ధము లైనవియు, విషయప్రవాళాః = విషయము లనెడి చిగుళ్లు గలవియునై, అధః+చ = క్రిందికిని, ఊర్ధ్వం = మీదికిని, ప్రసృతాః = వ్యాపించియున్నవి. మూలాని = వేరులు, కర్మానుబంధీని = కర్మానుబంధము గలవియై, మనుష్యలోకే = మనుష్యలోకమునందు, అధః+చ = క్రిందను, అనుసంతతాని = విస్తరించియున్నవి.

తా. ఆ యశ్వత్థముయొక్క శాఖలు సత్త్వరజస్తమోగుణముల చేతను వృద్ధిని పొందింపబడినవియును, విషయరూపమైన చిగురుటాకులు గలవియును నై మీదికిని

క్రిందికిని వ్యాపించియున్నవి. మనుష్యలోకమునందు కర్మానుబంధములైన మూలములు క్రిందివైపునకు విస్తరించియున్నవి.

న రూప మస్యేహ తథోపలభ్యతే నాంతో న చాది ర్న చ సంప్రతిష్ఠా,
అశ్వత్థ మేనం సువిరూఢమూల మసంగశస్త్రేణ దృఢేన ఛిత్త్వా. 3
తతః పదం తత్పరిమార్గితవ్యం యస్మిన్ గతా న నివర్తంతి భూయః,
త మేవ చాద్యం పురుషం ప్రపద్యే యతః ప్రవృత్తిః ప్రసృతా పురాణీ.

టీ. ఇహ = ఈలోకమునందు, అస్య = ఈ అశ్వత్థమునకు, రూపం = స్వరూపము, న + ఉపలభ్యతే = పొందశక్యముగాదు, తథా = అదేరీతి, ఆదిః + న = ఉత్పత్తియును కనబడకున్నది, అంతః + చ + న = అంతమును తెలియకున్నది, సంప్రతిష్ఠా + న + చ = స్థితియును తెలియకున్నది. సువిరూఢమూలం = పాతుకొన్నవేళ్లుగల, ఏనం = ఈ, అశ్వత్థం = అశ్వత్థమును, దృఢేన = దృఢమైన, అసంగ శస్త్రేణ = అనాసక్తి శస్త్రముచేతను, ఛిత్త్వా = ఛేదించి, తతః = అనంతరము, యస్మిన్ = ఏస్థానమునందు, గతాః = వెళ్లినవారు, భూయః = మరల, న + నివర్తంతి = మరలరో, యతః = ఎవనివలనను, పురాణీ = అనాదియైన, ప్రవృత్తిః = ప్రవృత్తి, ప్రసృతా = వ్యాప్తమైనదో, ఆద్యం = ఆద్యుడైన, తం = ఆ, పురుషం + ఏవ + చ = పురుషునినే, ప్రపద్యే = శరణు పొందుచున్నాను (అని), తత్ = ఆ, పదం = స్థానము, పరిమార్గితవ్యం = వెదకదగినది.

తా. ఈ అశ్వత్థ వృక్షముయొక్క ఈవిధమైన రూపముగాని, ఆదిమధ్యాంతములుగాని తెలియశక్యముగాదు. పాతుకొన్నవేళ్లుగల యీ సంసారరూపమైన అశ్వత్థమును నిష్కామశస్త్రముచేతను గట్టిగాను ఛేదించి, పిమ్మటను ఎచ్చటనుండి ఈఅనాదియైన ప్రవృత్తి గలిగినదో ఎక్కడికి బోయిన పునరావృత్తి గలుగదో ఆపదము నన్వేషించి ఆయాదిపురుషుని శరణు పొందవలయును.

నిర్మానమోహా జితసంగదోషా అధ్యాత్మనిత్యా వినివృత్తకామాః,
ద్వంద్వైర్విముక్తా స్సుఖదుఃఖసంజ్ఞై
ర్గచ్ఛం త్యమూఢాః పద మవ్యయం తత్. 4

టీ. నిర్మానమోహాః = అభిమానాజ్ఞాన రహితులును, జితసంగదోషాః = ఆసక్తిదోషమును జయించినవారును, అధ్యాత్మనిత్యాః = ఆత్మజ్ఞాననిరతులును, వినివృత్త

కామాః = కామములను విడిచినవారును, సుఖదుఃఖసంజ్ఞైః = సుఖదుఃఖరూపములైన, ద్వంద్వైః = ద్వంద్వములచేతను, విముక్తాః = విముక్తులు నను, అమూఢాః = జ్ఞానులు, అవ్యయం = నిత్యమైన, తత్ = ఆ, పదం = స్థానమును, గచ్ఛంతి = పొందుచున్నారు.

తా. మాన మోహములను విడిచినవారును, నిస్సంగులును, ఆత్మయోగులును, కామవర్జితులును, సుఖదుఃఖరూప ద్వంద్వాతీతులును నైనజ్ఞానులు నిత్యమైన మోక్ష పదమును పొందుచున్నారు.

న తద్భాసయతే సూర్యో న శశాంకో న పావకః,
యద్గత్వా న నివర్తంతే తద్ధామ పరమం మమ. 6

టీ. యత్ = ఏస్వరూపానుభవమును, గత్వా = పొంది, న+నివర్తంతే = మరలరో, తత్ = ఆబ్రహ్మానుభవమును, సూర్యః = సూర్యుడు, న+భాసయతే = ప్రకాశింపజేయజాలడు, శశాంకః = చంద్రుడు, న+(భాసయతే) = ప్రకాశింపజేయజాలడు, పావకః = అగ్ని, న+(భాసయతే) = ప్రకాశింపజేయజాలడు. తత్ = అది, మమ = నాయొక్క, పరమం = ఉత్తమమైన, ధామ = స్వరూపము.

తా. పునరావృత్తిరహిత మైన మోక్షపదము సూర్యచంద్రాగ్నుల ప్రకాశమున కతీత మై నాయుత్తమపదమై యున్నది.

మమైవాంశో జీవలోకే జీవభూతస్సనాతనః,
మనషష్ఠానీంద్రియాణి ప్రకృతిస్థాని కర్షతి. 7

టీ. సనాతనః = సనాతనమైన, మమ+ఏవ = నాయొక్కయే, అంశః = అంశము, జీవభూతః = జీవుడై, జీవలోకే = జీవలోకమునందు, ప్రకృతిస్థాని = ప్రకృతియందున్న, మనషష్ఠాని = మనస్సుతో జేరి యాఱైన, ఇంద్రియాణి = ఇంద్రియములను, కర్షతి = ఆకర్షించుచున్నది.

తా. నిత్యమైన నాయంశమే జీవరూపమును దాల్చి జీవలోకమునందు ప్రకృతియందున్న శ్రోత్రత్వక్ చక్షు ర్జిహ్వా ఘ్రాణేంద్రియ మనస్సుల నాకర్షించు చున్నది.

శరీరం యదవాప్నోతి యచ్చాప్యుత్క్రామతీశ్వరః,
గృహీత్వైతాని సంయాతి వాయుర్గంధా నివాశయాత్. 8

టీ. ఈశ్వరః = ఈశ్వరుడు, యత్ = ఎప్పుడు, శరీరం = శరీరమును, అవాప్నోతి = పొందుచున్నాడో, యత్ + చ + అపి = ఎప్పుడు, ఉత్క్రామతి = విడుచుచున్నాడో (అప్పుడు), వాయుః = గాలి, ఆశయాత్ = సువాసనస్థానము నుండి, గంధాన్ + ఇవ = గంధములనువలెను, ఏతాని = ఈ ఇంద్రియములను, గృహీత్వా = గ్రహించి, సంయాతి = వెలువడుచున్నాడు.

తా. ఈశ్వరుడు దేహమును దాల్చునపుడును, విడుచునపుడును గాలి సువాసనస్థలములనుండి వాసనలను వలెను నీ యింద్రియములను గ్రహించి వెడలుచున్నాడు.

శ్రోత్రం చక్షుః స్పర్శనం చ రసనం ఘ్రాణమే వ చ,
అధిష్ఠాయ మన శ్చాయం విషయా నుపసేవతే. ౯

టీ. అయం = ఈ జీవుడు, శ్రోత్రం = చెవిని, చక్షుః = కంటిని, స్పర్శనం + చ = త్వక్కును, రసనం = నాలుకను, ఘ్రాణం + ఏవ + చ = ముక్కును, మనః + చ = మనస్సునును, అధిష్ఠాయ = అధిష్ఠించి, విషయాన్ = విషయములను, ఉపసేవతే = అనుభవించుచున్నాడు.

తా. జీవుడు దేహమునందు మనస్సును శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వా ఘ్రాణేంద్రియములనధిష్ఠించి శబ్ద స్పర్శ రూప రస గంధముల ననుభవించుచుండును.

ఉత్క్రామంతం స్థితం వాపి భుంజానం వా గుణాన్వితమ్,
విమూఢా నానుపశ్యంతి పశ్యంతి జ్ఞానచక్షుషః. ౧౦

టీ. ఉత్క్రామంతం + వా = వెడలునట్టివానినిగాని, స్థితం + వా + అపి = ఉన్నవానినిగాని, భుంజానం + వా = అనుభవించుచున్న వానినిగాని, గుణాన్వితం = గుణములతో గూడినవానిని (ఆత్మను), విమూఢాః = అజ్ఞానులు, న + అనుపశ్యంతి = చూడజాలరు, జ్ఞానచక్షుషః = జ్ఞానదృష్టిగలవారు, పశ్యంతి = చూచుచున్నారు.

తా. జీవుడు గుణాన్వితుడై వెడలుట, ఉండుట, అనుభవించుట మొదలగు కార్యములను జేయుచుండుటను వివేకులు కనుగొనజాలుదురు గాని యవివేకులు కనుగొనజాలరు.

యతంతో యోగిన శ్చైనం పశ్యం త్యాత్మ న్యవస్థితమ్,
యతంతోఒప్యకృతాత్మానో నైనం పశ్యం త్యచేతసః. ౧౧

టీ. యోగినః = యోగులు, యతంతః = నిరంతరాభ్యాసయుక్తులై, ఆత్మని = తనయందు (ఆత్మయందు), అవస్థితం = ఉన్నటువంటి, ఏనం = ఈపరమేశ్వరుని, పశ్యంతి = చూచుచున్నారు. అకృతాత్మానః = ఆత్మజ్ఞానములేని, అచేతసః = అవివేకులు, యతంతః + అపి = అభ్యాసయుక్తులైనను, ఏనం = ఈపరమేశ్వరుని, న + పశ్యంతి = చూడజాలరు.

తా. ఆత్మయోగపరాయణులాత్మయందున్న యీపరమేశ్వరుని నిరంతరాభ్యాసము చేయుచు కనుగొనుచున్నారు. ఆత్మజ్ఞానము లేని అవివేకులు ప్రయత్నము చేసినను నీపరమేశ్వరుని కనుగొనజాలరు.

యదాదిత్యగతం తేజో జగద్భాసయతే ఒఖిలమ్,
యచ్చంద్రమసి యచ్చాగ్నౌ తత్తేజో విద్ధి మామకమ్. ౧౨

టీ. యత్ = ఏ, తేజః = తేజస్సు, ఆదిత్యగతం = సూర్యునియందున్నదై, అఖిలం = సమస్తమైన, జగత్ = జగత్తును, భాసయతే = ప్రకాశింపజేయుచున్నదో, యత్ = ఏతేజస్సు, చంద్రమసి = చంద్రునియందున్నదియో, యత్ = ఏ తేజస్సు, అగ్నౌ + చ = అగ్నియందున్నదియో, తత్ = ఆ, తేజః = తేజస్సును, మామకం = నాసంబంధమైనదానినిగాను, విద్ధి = తెలిసికొనుము.

తా. సూర్యచంద్రాగ్నులయందున్న యేతేజస్సు సమస్తమైన జగత్తును ప్రకాశింపజేయుచున్నదో అది నాదియే యని తెలిసికొనుము.

గామావిశ్య చ భూతాని ధారయామ్యహమోజసా,
పుష్ణామి చౌషధీస్సర్వాస్సోమో భూత్వా రసాత్మకః. ౧౩

టీ. అహం = నేను, గాం = భూమిని, ఆవిశ్య = ప్రవేశించి, భూతాని = భూతములను, ఓజసా = శక్తిచేతను, ధారయామి + చ = ధరించుచున్నాను; రసాత్మకః = రసస్వరూపుడగు, సోమః = చంద్రుడను, భూత్వా = అయి, సర్వాః = సమస్తమైన, ఓషధీః + చ = ఓషధులను, పుష్ణామి = పోషించుచున్నాను.

తా. నేను భూమియందుండి ఓజశ్శక్తిచేతను భూతములను ధరించుచున్నాను; రసస్వరూపుడయిన చంద్రుడనై సమస్తసస్యములను పోషించుచున్నాను.

అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహ మాశ్రితః
ప్రాణాపానసమాయుక్తస్పచా మ్యన్నం చతుర్విధమ్. ౧౪

టీ. అహం = నేను, వైశ్వానరః = జఠరాగ్నిగను, భూత్వా = అయి, ప్రాణినాం = ప్రాణులయొక్క, దేహం = దేహమును, ఆశ్రితః = ఆశ్రయించిన వాడ నగుచు, ప్రాణాపానసమాయుక్తః = ప్రాణాపానాదివాయువులతో గూడిన వాడనై, చతుర్విధం = భక్ష్య భోజ్య లేహ్య చోష్యరూపములైన, అన్నం = అన్నమును, పచామి = పచనము చేయుచున్నాను.

తా. నేను వైశ్వానరరూపమున ప్రాణులయం దున్నవాడనై ప్రాణాపానాది వాయువులతో గూడి నాలుగువిధము లైన యన్నములను పచనము చేయుచున్నాను.

సర్వస్య చాహం హృది సన్నివిష్టో
మత్తః స్మృతిర్ జ్ఞాన మపోహనం చ,
వేదై శ్చ సర్వై రహ మేవ వేద్యో
వేదాంతకృ ద్వేదవి దేవ చాహమ్. ౧౫

టీ. అహం = నేను, సర్వస్య + చ = సమస్త భూతముల యొక్కయును, హృది = హృదయమునందు, సన్నివిష్టః = ఉన్నవాడను. మత్తః = నావలనను, స్మృతిః = జ్ఞాపకశక్తి, జ్ఞానం = జ్ఞానము, అపోహనం + చ = మఱపును (గలుగు చున్నవి). అహం + ఏవ = నేనే, సర్వైః = సమస్తములైన, వేదైః = వేదములచేతను, వేద్యః = తెలిసికొనదగినవాడను. అహం + ఏవ = నేనే, వేదాంత కృత్ = వేదాంత కర్తను, వేదవిత్ + చ = వేదములను తెలిసినవాడనును.

తా. నేను సకలభూతముల హృదయములయందు నున్నవాడను. నావలననే జ్ఞాపకశక్తి, జ్ఞానము, మఱపు గలుగుచున్నవి. నేనే సకల వేదములచేతను తెలియ దగినవాడను. మఱియును నేనే వేదాంతకర్తను, వేదములను తెలిసినవాడను.

ద్వా విమౌ పురుషౌ లోకే క్షర శ్చాక్షర ఏవ చ,
క్షర స్సర్వాణి భూతాని కూటస్థో ఽక్షర ఉచ్యతే. ౧౬.

టీ. లోకే = లోకమునందు, క్షరః + చ = క్షరుడును, అక్షరః + ఏవ + చ = అక్షరుడును, ఇమౌ = ఈ, ద్వౌ = ఇరువురు, పురుషౌ = పురుషులు; సర్వాణి = సమస్తమైన, భూతాని = భూతములు, క్షరః = క్షర మనియును, కూటస్థః = జీవుడు, అక్షరః = అక్షర మనియును, ఉచ్యతే = చెప్పబడుచున్నాడు.

తా. లోకమునందు క్షరుడు, అక్షరుడును నని రెండువిధములైన పురుషులు గలరు. సకలభూతములును క్షర మనియును, కూటస్థు డక్షర మనియును చెప్పబడును.

ఉత్తమస్తి పురుష స్త్వన్యస్తి పరమాత్మేత్యుదాహృతః,
యో లోకత్రయ మావిశ్య బిభ ర్త్యవ్యయ ఈశ్వరః. ౧౭

టీ. యః = ఏ, అవ్యయః = నాశరహితుడును, ఈశ్వరః = ఈశ్వరుడును, లోకత్రయం = మూడులోకములను, ఆవిశ్య = ప్రవేశించి, బిభర్తి = భరించు చున్నాడో, (సః=ఆ), అన్యః = ఇతరుడైన, పురుషః = పురుషుడు, ఉత్తమః = ఉత్తముడు, పరమాత్మా + ఇతి = పరమాత్మయని, ఉదాహృతః = చెప్పబడుచున్నాడు.

తా. ఏ నిత్యుడైన ఈశ్వరు డీ ముల్లోకముల నావరించి రక్షించుచున్నాడో ఆపురుషోత్తముడు పరమాత్మ యని చెప్పబడుచున్నాడు.

యస్మా త్క్షర మతీతో2హ మక్షరా దపి చోత్తమః,
అతో2స్మి లోకే వేదే చ ప్రథితః పురుషోత్తమః. ౧౮

టీ. అహం = నేను, యస్మాత్ = ఎందువలనను, క్షరం = క్షరమును, అతీతః = అతీతుడనో, అక్షరాత్ + అపి + చ = అక్షరమునకన్నను, ఉత్తమః = శ్రేష్ఠుడనో, అతః = అందువలనను, లోకే = లోకమునందును, వేదే + చ = వేదమునందును, పురు షోత్తమః = పురుషోత్తము డని, ప్రథితః = ప్రసిద్ధుడను, అస్మి = అయితిని.

తా. నేను క్షరమును నక్షరమును నతిక్రమించినవాడను గావునను, లోకము నందును వేదమునందును నేను పురుషోత్తముడ నని ప్రసిద్ధుడ నైతిని.

యో మా మేవ మసమ్మూఢో జానాతి పురుషోత్తమమ్,
స సర్వ విద్భజతి మాం సర్వభావేన భారత !. ౧౯

టీ. హే భారత = ఓయర్జునా!, యః = ఎవ్వడు, అసమ్మూఢః = అవివేకరహితుడై, మాం = నన్ను, ఏవం = ఇట్లు, పురుషోత్తమం = పురుషోత్తమునిగను, జానాతి = తెలిసికొనుచున్నాడో, సః = వాడు, సర్వవిత్ = సర్వమును తెలిసినవాడై, సర్వ భావేన = సమస్తభావములచేతను, మాం = నన్ను, భజతి = భజించుచున్నాడు.

తా. అర్జునా! జ్ఞానవంతుడై యెవడు నన్నిట్లు పురుషోత్తమునిగాను తెలిసి కొనుచున్నాడో వాడు సకలమును తెలిసినవాడై నన్ను సకలభావములచేతను భజించుచున్నాడు.

ఇతి గుహ్యతమం శాస్త్ర మిద ముక్తం మయాఽనఘ !,
ఏత ద్బుద్ధ్వా బుద్ధిమాఁ స్యా త్కృతకృత్యశ్చ భారత !. ౨౦

టీ. హే అనఘ = ఓ యనఘా!, హే భారత = ఓయర్జునా!, మయా = నా చేతను, ఇదం = ఈ, గుహ్యతమం = అతిరహస్య మైనటువంటి, శాస్త్రం = యోగ శాస్త్రము, ఇతి = ఇటులు, ఉక్తం = చెప్పబడినది. ఏతత్ = దీనిని, బుద్ధ్వా = తెలిసికొని, బుద్ధిమాన్ = బుద్ధిమంతుడును, కృతకృత్యశ్చ = కృతకృత్యుడును, స్యాత్ = అగును.

తా. అర్జునా! మిగుల రహస్యమైన యోగశాస్త్రమును నీ కిట్లు చెప్పితిని. దీనిని తెలిసికొన్నవాడు బుద్ధిమంతుడును, కృతార్థుడు నగును.

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీ కృష్ణార్జునసంవాదే పురుషోత్తమప్రాప్తియోగో నామ
పఞ్చదశోఽధ్యాయః.

ఇటులు ఉపనిషత్తులును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదమును నగు భగవద్గీతలయందు పురుషోత్తమప్రాప్తియోగ మనెడి పదునైదవ యధ్యాయము.

పదునైదవయధ్యాయమునందు గీతాప్రయోజనమైన గుహ్యతమశాస్త్రము తెలుపబడినది. పరమేశ్వరుడు సర్వహృదయములయందు నుండి భూతజాలములకు జ్ఞానము, సమ్మోహమును గలుగజేయుచున్నాడు. నిత్యుడైన జీవుడు కర్మానుభవమును, వాయువు గంధమునువలె గొనిపోవుచున్నాడు. లోకమునందు క్షరాక్షరులు గలరు. క్షరములైన భూతములు నశించునపుడు అక్షరుడు జన్మవాసనలను గొనిపోవుచున్నాడు. సర్వవ్యాపకమైన ఆత్మను, పరమాత్మయైన పురుషోత్తముడు అధిష్ఠించి పురుషోత్తమాభిఖ్యుడగుచున్నాడు. జగత్తునందు త్రిగుణములు ఆద్యంతములు లేక, జీవుని కర్మబద్ధుని జేయుచున్నవి. వేదవిదులు అసంగశస్త్రముచేత త్రిగుణసంజాతములైన విషయవాసనలను ఛేదించి, మోక్షమార్గము నన్వేషించుచున్నారు. మోక్షమార్గాన్వేషణమునకు నిష్కామకర్మయోగము సాధనమై ఆత్మయోగమును సాధ్యముచేయుచున్నది. ఆత్మయోగమునకు దైవసంపద సాధనముగ నున్నది. దైవసంపదకధికారిలక్షణము, ౧౬-వ యధ్యాయమునందు సువ్యక్తము చేయబడినది.

శ్రీమద్భగవద్గీత

దైవాసురసంపద్విభాగయోగ వివరణము

ప్రవృత్తియందు పురుషులకు సుఖదుఃఖములు, లాభనష్టములు, జయాపజయములును వారికర్మానురూపముగ కలుగుచుండును. అభయము, సత్త్వసంశుద్ధి, జ్ఞానయోగము, దానము, స్వాధ్యాయము, అహింస, సత్యము, భూతదయ, క్షమ మొదలగు సద్గుణములు గల దైవసంపన్నులు సుఖమును, మోక్షమును పొందుచున్నారు. ఆసురసంపన్నులు దుష్పూరమైన కామము నాశ్రయించి, కామభోగపరాయణులై, దంభాహంకారములను, స్వాభిమానపరాయణత్వమును పూని, పరపీడనమును చేయుచు దుఃఖమును, అధోగతిని పొందుచున్నారు. వారు చేయు దానములు, యజ్ఞములును దంభాహంకారసంయుక్తములై నిరర్థకము లగుచున్నవి. ఆసురసంపన్నులకు కామ, క్రోధ, లోభములమీద గల యభిమానము అత్యందు గలుగదు.

పురుషులకు కార్యములను చేయుటయందును, విడుచుటయందును శాస్త్రప్రమాణము ననుసరించుట ధర్మము. ఈ యధ్యాయమునందు మానవుల సుకృత దుష్కృత స్వభావములు తెలుపబడినవి. ధీరులు, త్యాగులు, జ్ఞానులు, తత్త్వజ్ఞానులును ప్రవృత్తియందు తాము దైవసంపదల నారాధించుచు నితరులకు మార్గదర్శకులుగ నున్నారు. ధనాధికారాభిమానులు కామ క్రోధ లోభముల నారాధించుచు నితరులకు దుఃఖమును గలుగజేయుచు తాము దుఃఖము ననుభవించుచున్నారు. దైవసంపదల నారాధింపగల విధము శ్రద్ధాత్రయవిభాగయోగమునందు వివరింపబడినది.

శ్రీమద్భగవద్గీత

పదునాఱవ అధ్యాయము—దైవాసురసంపద్విభాగయోగము

శ్లోకవివరణము :— ౧–3 దైవసంపన్నుల లక్షణము తెలుపబడెను. ౪–౬–౧౬ ఆసురసంపన్నుల లక్షణము తెలుపబడినది. ౧౭ దైవ సంపద మోక్షమునకును, ఆసురసంపద బంధమునకును కారణము. ౧౮–౨౦ ఆసురసంపన్నులు కామక్రోధముల, బలదర్పముల నారాధించుచు, స్వాభిమానపరులై యధోగతిపాలగుచున్నారు. కామ, క్రోధ, లోభములు నరకద్వారములు. తమోద్వారములను విడిచినవారు ఆత్మజ్ఞానమును, మోక్షమును పొందుచున్నారు. ౨౩ శాస్త్రవిధిని విడిచి, యథేష్టముగ సంచరించెడివారు సిద్ధిని, సుఖమును, మోక్షమును పొందజాలరు. ౨౪ కార్యాకార్యములను శాస్త్ర విధిని తెలుసుకొని, కర్మను చేయుటకు నీవు తగియున్నావు.

శ్రీభగవానువాచ : శ్రీభగవంతుడు చెప్పుచున్నాడు :—

అభయం సత్త్వసంశుద్ధిర్ జ్ఞానయోగవ్యవస్థితిః,
దానం దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయ స్తప ఆర్జవమ్. ౧

అహింసా సత్య మక్రోధ స్త్యాగ శ్శాంతి రపైశునమ్,
దయా భూతేష్వలోలుప్త్వం మార్దవం హ్రీ రచాపలమ్, ౨

తేజః క్షమా ధృతి శ్శౌచ మద్రోహో నాతిమానితా,
భవంతి సంపదం దైవీ మభిజాతస్య భారత!. 3

టీ. హేభారత = ఓయర్జునా!, అభయం = భయము లేకుండుట, సత్త్వసంశుద్ధిః = త్రికరణశుద్ధియు, జ్ఞానయోగవ్యవస్థితిః = ఆత్మజ్ఞానయోగాభ్యాసము, దానం = దానము, దమః+చ = ఇంద్రియనిగ్రహము, యజ్ఞః+చ = యజ్ఞమును, స్వాధ్యాయః = వేదాధ్యయనము, తపః = తపస్సు, ఆర్జవం = సత్ ప్రవర్తనము, అహింసా = హింస చేయకుండుట, సత్యం = సత్యము, అక్రోధః = క్రోధము లేకుండుట, త్యాగః = త్యాగము, శాంతిః = శాంతస్వభావము, అపైశునం = చాడీలు చెప్పకుండుట, భూతేషు = భూతములయందు, దయా = దయ, అలోలుప్త్వం = లోలత్వము లేకుండుట, మార్దవం = మృదుత్వము, హ్రీః = సిగ్గు, అచాపలం = చపలత్వము లేకుండుట,

తేజః = ప్రతిభ, క్షమా = ఓరిమి, ధృతిః = ధైర్యము, శుచిః = శుచిత్వము, అద్రోహః = ద్రోహరాహిత్యము, న + అతిమానితా = అతిమానరాహిత్యము అనునివి, దైవీం = దేవసంబంధమైన, సంపదం = సంపదనుగుఱించి, అభిజాతస్య = పుట్టినవానికి, భవంతి = కలుగుచున్నవి.

తా. అభయము, సత్త్వసంశుద్ధి, జ్ఞానయోగనిష్ఠ, దానశీలము, నిగ్రహము, యజ్ఞములు, అధ్యయనము, తపస్సు, సత్ప్రవర్తనము, అహింస, సత్యము, క్రోధము లేకుండుట, యాగము, శాంతి, పిశునత్వము లేకుండుట, భూతదయ, విషయచాపల్యము లేకుండుట, నమ్రస్వభావము, లజ్జ, అచాపలము, ప్రతిభ, ఓర్పు, ధృతి, శుచిత్వము, అద్రోహము, స్వాతిశయము లేకుండుట—ఈ సుగుణములు దైవసంపత్తి గలవారికి గలుగుచున్నవి.

దంభో దర్పోఽతిమానశ్చ క్రోధః పారుష్య మేవ చ,
అజ్ఞానం చాభిజాతస్య పార్థ! సంపద మాసురీమ్. ౪

టీ. హేపార్థ = ఓ యర్జునా!, దంభః = కపటము, దర్పః = గర్వము, అతిమానః + చ = దురహంకారమును, క్రోధః = అవివేకమును, ఆసురీం = అసురసంబంధమైన, సంపదం = సంపదనుగూర్చి, అభిజాతస్య = పుట్టినవానికి (భవంతి = కలుగుచున్నవి.)

తా. ఓ అర్జునా! అసురసంపద గలవాడు కపటమును, గర్వమును, స్వాతిశయమును, కోపమును, కాఠిన్యమును, అజ్ఞానమును గలవాడగుచున్నాడు.

దైవీ సంపద్విమోక్షాయ నిబంధాయాఽసురీ మతా,
మా శుచ స్సంపదం దైవీ మభిజాతోఽసి పాండవ!. ౫

టీ. హే పాండవ = ఓ అర్జునా!, దైవీ = దేవసంబంధమైన, సంపత్ = సంపద, విమోక్షాయ = బంధనివృత్తికొఱకును, ఆసురీ = అసురసంబంధమైన, (సంపత్ = సంపద), నిబంధాయ = బంధహేతువుగను, మతా = చెప్పబడినవి. దైవీం = దేవసంబంధమైన, సంపదం = సంపదనుగుఱించి, అభిజాతః = పుట్టినవాడవు, అసి = అయియున్నావు, మా + శుచః = శోకింపకుము.

తా. దేవసంపద మోక్షమును, ఆసురసంపద బంధనమును గలుగజేయు నని నిర్ణయింపబడినది. ఓపార్థ! నీవు దేవసంపదను గలిగినవాడవు; అందువలనను దుఃఖింపకుము.

ద్వౌ భూతసర్గౌ లోకేఽస్మిన్ దైవ ఆసుర ఏవ చ,
దైవో విస్తరశః ప్రోక్త ఆసురం పార్థ! మే శృణు. ౬

టీ. హేపార్థ = ఓఅర్జునా!, అస్మిన్ = ఈ, లోకే = లోకమునందు, దైవః = దేవసంబంధ మనియును, ఆసురః + ఏవ + చ = అసురసంబంధ మనియును, భూత సర్గౌ = భూతముల సృష్టులు, ద్వౌ = రెండువిధములు. దైవః = దేవసంబంధ మైనది, విస్తరశః = విస్తారముగాను, ప్రోక్తః = చెప్పబడినది; ఆసురం=ఆసుర మగుదానిని, మే=నావలనను, శృణు = వినుము.

తా. ఓయర్జునా! ఈలోకమునందు భూతములు దేవస్వభావము గల వనియును, అసురస్వభావము గల వనియును రెండువిధములుగాను బుట్టుచున్నవి. దేవస్వభావము నింతవరకును విశేషముగాను చెప్పియుంటిని. ఇపు డసురస్వభావమును చెప్పుచున్నాను.

ప్రవృత్తిం చ నివృత్తిం చ జనా న విదు రాసురాః,
న శౌచం నాపి చాఽచారో న సత్యం తేషు విద్యతే. ౭

టీ. ఆసురాః = అసురస్వభావము గల, జనాః = జనులు, ప్రవృత్తిం + చ= ప్రవృత్తిమార్గమును గాని, నివృత్తిం + చ = నివృత్తిమార్గమును గాని, న + విదుః = ఎఱుగరు. తేషు = వారియందు, శౌచం = శుచిత్వము, న + విద్యతే = ఉండదు, ఆచారః + చ + న = ఆచారమును ఉండదు, సత్యం + అపి + న = సత్యమును ఉండదు.

తా. అసురస్వభావము గలజనులు కర్మమార్గమునుగాని, జ్ఞానమార్గమునుగాని ఎఱుగరు. వారియందు శుచిత్వముగాని, సదాచారముగాని, సత్యముగాని ఉండవు.

అనత్య మప్రతిష్ఠం తే జగ దాహు రనీశ్వరమ్,
అపరస్పరసంభూతం కి మన్య త్కామహైతుకమ్. ౮

టీ. తే = వారు, జగత్ = జగత్తు, అసత్యం = అసత్యము, అప్రతిష్ఠం = ప్రతిష్ఠలేనిది, అనీశ్వరం = ఈశ్వరుడు లేనిది, కామహైతుకం = కామమూలమైన, అపరస్పర సంభూతం = స్త్రీ పురుష సంయోగమువలనను గలిగినది అనియును, అన్యత్ + కిమ్ = మఱియేమి గల దనియును, ఆహుః = చెప్పుదురు.

తా. అసురస్వభావము గలవారు సత్యము, ధర్మము, దైవము అనునవి జగత్తు నందు లే వనియును, జగత్తు కామమూలకమైన స్త్రీ పురుష సంయోగమువలనను గలుగుచున్న దనియును, వేఱుకారణము లే దనియును చెప్పుదురు.

ఏతాం దృష్టి మవష్టభ్య నష్టాత్మానోఽల్పబుద్ధయః,
ప్రభవం త్యుగ్రకర్మాణః క్షయాయ జగతోఽహితాః. ౯

టీ. ఏతాం = ఈ, దృష్టిం = భావమును, అవష్టభ్య = అవలంబించి, నష్టాత్మానః = కష్టాత్ములును, అల్పబుద్ధయః = అల్పబుద్ధులును, ఉగ్రకర్మాణః = ఉగ్రకర్ములును, అహితాః = అహితులునై, జగతః = జగత్తుయొక్క, క్షయాయ = నాశనముకొఱకు, ప్రభవంతి = పుట్టుచున్నారు.

తా. ఇట్టి అసురస్వభావము గలవారు నష్టాత్ములును, అల్పబుద్ధులును, క్రూరకర్ములును, అహితులునై జగత్తుయొక్క నాశనముకొఱకు పుట్టుచున్నారు.

కామ మాశ్రిత్య దుష్పూరం దంభ మాన మదాన్వితాః,
మోహా ద్గృహీత్వాఽసద్గ్రాహాన్ ప్రవర్తంతేఽశుచివ్రతాః. ౧౦

టీ. దుష్పూరం = తనివితీరని, కామం = కామమును, ఆశ్రిత్య = ఆశ్రయించి, దంభ మాన మదాన్వితాః = కపటిత్వముతోడను, అభిమానముతోడను, మదముతోడను గూడినవారలై, అశుచివ్రతాః = అసహ్యవ్రతముల గలవారై, అసద్గ్రాహాన్ = దురాచారములను, మోహాత్ = అవివేకమువలనను, గృహీత్వా = గ్రహించి, ప్రవర్తంతే = ప్రవర్తించుచుందురు.

తా. వారు తనివితీరని కోరికలు గలవారును, కపటాభిమానగర్వములు గలవారును, దురాచారులును, అసహ్యవ్రతపరులునునై ప్రవర్తించుచుందురు.

చింతా మపరిమేయాం చ ప్రళయాంతా ముపాశ్రితాః,
కామోపభోగపరమా ఏతావ దితి నిశ్చితాః. ౧౧
ఆశాపాశశతై ర్బద్ధాః కామక్రోధపరాయణాః,
ఈహంతే కామభోగార్థ మన్యాయే నార్థసంచయాన్. ౧౨

టీ. అపరిమేయాం = పరిమితము గానటువంటిదియును, ప్రళయాంతాం = చావే అంతముగా గలదియును అగు, చింతాం = చింతను, ఉపాశ్రితాః = ఆశ్ర

యించినవారై, కామోపభోగపరమాః = విషయానుభవమే పరమార్థ మనెడివారై, ఏతావత్ + ఇతి = ఇదియే పరమార్థ మని, నిశ్చితాః = నిశ్చయించినవారై, ఆశాపాశ శతైః = వందలకొలది యగు ఆశాపాశములచేతను, బద్ధాః = బంధింపబడినవారై, కామక్రోధపరాయణాః = కామక్రోధపరాయణులై, కామభోగార్థం = విషయానుభవముకొఱకు, అన్యాయేన = అన్యాయముగాను, అర్థసంచయాన్ = ధనసంపాదనమును, ఈహంతే = కోరుచున్నారు.

తా. వారు కామముల ఉపభోగమే పరమార్థ మనియును, నంతకు మించిన దేదియును లేదనియును నమ్మి, ప్రళయాంతమును నపరిమితమును నగు చింతను బొందుచుందురు. కామక్రోధపరాయణులును, దురాశాపరులును నై కామభోగములకై ధనార్జనము నన్యాయముగను జేయగోరుచుందురు.

ఇద మద్య మయా లబ్ధ మిమం ప్రాప్స్యే మనోరథమ్,
ఇద మస్తీద మపి మే భవిష్యతి పున ర్ధనమ్. ౧౩
అసౌ మయా హతః శత్రు ర్హనిష్యే చాపరా నపి,
ఈశ్వరోఽహ మహం భోగీ సిద్ధోఽహం బలవాన్ సుఖీ. ౧౪
ఆఢ్యోఽభిజనవా నస్మి కోఽన్యోఽస్తి సదృశో మయా,
యక్ష్యే దాస్యామి మోదిష్య ఇత్యజ్ఞానవిమోహితాః. ౧౫
అనేకచిత్తవిభ్రాంతా మోహజాలసమావృతాః,
ప్రసక్తాః కామభోగేషు పతంతి నరకేఽశుచౌ. ౧౬

టీ. ఇదం = ఇది, అద్య = ఇప్పుడు, మయా = నాచేతను, లబ్ధం = పొంద బడినది; ఇమం = ఈ, మనోరథం = కోరికను, ప్రాప్స్యే = పొందగలను; మే = నాకు, ఇదం = ఇంత సంపద, అస్తి = కలదు, పునః = మరలను, ఇదం = ఈ, ధనం + అపి = ధనమున్ను, భవిష్యతి = రాగలదు; అసౌ = ఈ, శత్రుః=శత్రువు, మయా = నాచేతను, హతః = చంపబడెను; అపరాన్ + అపి + చ = ఇతరులను గూడ, హనిష్యే = చంపుదును; అహం = నేను, ఈశ్వరః = ఈశ్వరుడను; అహం= నేను, భోగీ = భోగిని; అహం = నేను, సిద్ధః = సిద్ధుడను; అహం = నేను, బలవాన్ = బలవంతుడను, సుఖీ = సుఖవంతుడను, ఆఢ్యః = ధనవంతుడను, అభిజన

వాఁడ = కులీనుడను, అస్మి = అయియున్నాను. మయా = నాతో, సదృశః=సమానుడు, అన్యః = ఇతరుడు, కః = ఎవడు, అస్తి = కలడు ?, యక్ష్యే = యజ్ఞమును చేసెదను, దాస్యామి = ఇచ్చెదను, మోదిష్యే = సంతోషించెదను, ఇతి = అని, అజ్ఞాన విమోహితాః = అజ్ఞానముచే మోహపెట్టబడినవారై, అనేక చిత్త విభ్రాంతాః= అనేకవిధములగు చిత్త భ్రమ గలవారై, మోహజాల సమావృతాః = మోహజాలము చేత నావరింపబడినవారై, కామభోగేషు = కామభోగములయందు, ప్రసక్తాః = ప్రసక్తులై, అశుచౌ = మాలిన్యముతోగూడిన, నరకే = నరకమునందు, పతంతి = పడుచున్నారు.

తా. నా కిప్పటి కిది లభించినది, ముం దీకోరిక లభించును, ఇప్పటి కింత సంపద యున్నది, మరల నా కీ ధనము నచ్చును, నే నీ శత్రువును చంపితిని, మిగిలిన శత్రువులనుగూడ చంపెదను, నేనే ఈశ్వరుడను, భోగిని, సిద్ధుడను, బలవంతుడను, సుఖవంతుడను, ధనవంతుడను, సత్కులమందు పుట్టినవాడను, నావంటివాడింక నెవ డున్నాడు? నేను యజ్ఞములు చేయుదును, ధన మిచ్చెదను, సంతోషించెదను - అని, అజ్ఞానముచేతి మోహపెట్టబడినవారై పలు విధములయిన చిత్తభ్రమలు గలవారై మోహమనెడి వలలో చిక్కినవారై, కామభోగాసక్తులై ఘోరనరకములయందు పడుచున్నారు.

ఆత్మసంభావితాఃస్తబ్ధా ధన మాన మదాన్వితాఃి,
యజంతే నామయజ్ఞైస్తే దంభేనాఽవిధిపూర్వకమ్. ౧౭

.టీ. తే = వారు, ఆత్మసంభావితాః = తమ గొప్పతనమును తామే చెప్పుకొను వారును, స్తబ్ధాః = స్తబ్ధులును, ధనమానమదాన్వితాః = ధనాభిమానమువలన మత్తులును నగుచు, దంభేన = కపటముగా, నామయజ్ఞైః = పేరునకైన యజ్ఞములచేతను, అవిధిపూర్వకం = విధిరహితముగను, యజంతే = యజ్ఞము చేయుచుందురు.

తా. వారు తమ గొప్పతనమును తామే చెప్పుకొనుచు, వివేకశూన్యులై, ధనాభిమానమువలనను మదమును గలవారై, పేరునకు శాస్త్రోక్తరీతిని గాకుండ యజ్ఞములను జేయుచుందురు.

అహంకారం బలం దర్పం కామం క్రోధం చ సంశ్రితాః,
మా మాత్మపరదేహేషు ప్రద్విషంతోఽభ్యసూయకాఃి. ౧౮

టీ. అహంకారం = అహంకారమును, బలం = బలమును, దర్పం = గర్వమును, కామం = కామమును, క్రోధం = కోపమును, సంశ్రితాః = ఆశ్రయించినవారై, ఆత్మపరదేహేషు = తమయందును నితరులయందును ఉన్న, మాం = నన్ను, అభ్యసూయకాః = అసూయతో జూచువారలై, ప్రద్విషంతః = ద్వేషించుచున్నారు.

తా. వారు అహంకారమును బలమును గర్వమును కామమును కోపమును బూనినవారై తమయందును నితరులయందును ఆత్మస్వరూపమున నున్న నన్ను నన్నసహ్యించుకొనుచు ద్వేషించుచుందురు.

తా నహం ద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్,
క్షిపా మ్యజస్ర మశుభా నాసురీ ష్వేవ యోనిషు. ౧౯

టీ. అహం = నేను, ద్విషతః = ఆట్లు ద్వేషించువారును, క్రూరాన్ = క్రూరులును, అశుభాన్ = అశుభులును అగు, తాన్ = ఆ, నరాధమాన్ = నరాధములను, అజస్రం = ఎల్లప్పుడును, ఆసురీషు = అసురసంబంధులైన, యోనిషు + ఏవ = గర్భములయందు మాత్రమె, క్షిపామి = ఉంచుచున్నాను.

తా. నన్ను ద్వేషించెడి క్రూరులైన, శుభదూరగులైన అట్టి నరాధముల నెల్లప్పుడును నాసురగర్భములయందే నేను పుట్టించుచుందును.

ఆసురీం యోని మాపన్నా మూఢా జన్మని జన్మని,
మా మప్రా ప్యైవ కౌంతేయ! తతో యాం త్యధమాం గతిమ్. ౨౦

టీ. కౌంతేయ = ఓయర్జునా!, ఆసురీం = అసురసంబంధమైన, యోనిం = జన్మమున, ఆపన్నాః = పొందిన, మూఢాః = మూఢులు, జన్మని జన్మని = ప్రతి జన్మమునందును, మాం = నన్ను, అప్రాప్య + ఏవ = పొందకనే, తతః = అంతకంటెను, అధమాం = అధమమైన, గతిం = గతిని, యాంతి = పొందుచున్నారు.

తా. ఓ అర్జునా! ఆసురజన్మమెత్తిన మూఢులు జన్మజన్మమునందును నన్ను పొందకనే క్రమముగాను అధోగతిపా లగుచున్నారు.

త్రివిధం నరక స్యేదం ద్వారం నాశన మాత్మనః,
కామః క్రోధస్తథా లోభ స్తస్మా దేత త్త్రయం త్యజేత్. ౨౧

టీ. ఆత్మనః = తనకు, నాశనం = నాశనకర మైనదియును, నరకస్య = నరకమునకు, ద్వారం = ద్వారమైనదియును అగు, ఇదం = ఈఆసురభావము, త్రివిధం = మూడువిధములు, కామః = కామము, క్రోధః = కోపము, తథా = అటులె, లోభః= లోభము. తస్మాత్ = అందువలన, ఏతత్ = ఈ, త్రయం = మూటిని, త్యజేత్ = విడువవలయును.

తా. కామక్రోధలోభములు నరకద్వారములును, ఆత్మనాశనమునకు మూలమును. అందువలన నీ మూడింటిని విడువవలయును.

ఏతై ర్విముక్తః కౌంతేయ! తమోద్వారై స్త్రిభి ర్నరః,
ఆచర త్యాత్మన శ్శ్రేయ స్తతో యాతి పరాం గతిమ్. ౨౨

టీ. హే కౌంతేయ = ఓ అర్జునా!, తమోద్వారైః = అజ్ఞాన ద్వారములయిన, ఏతైః = ఈ, త్రిభిః = మూడింటిచేతను, విముక్తః = విడువబడిన, నరః = నరుడు, ఆత్మనః = తనకు, శ్రేయః = శ్రేయస్సును, ఆచరతి = ఆచరించుకొనుచున్నాడు; తతః = తదనంతరము, పరాం = ఉత్తమమైన, గతిం = మోక్షమును, యాతి = పొందుచున్నాడు.

తా. ఓ అర్జునా! అజ్ఞానద్వారము లైన ఈమూటిని విడిచినవాడు ఆత్మశ్రేయస్సు నాచరించుకొనుచున్నవాడై తదనంతరము మోక్షమును పొందుచున్నాడు.

య శ్శాస్త్రవిధి ముత్సృజ్య వర్తతే కామకారతః,
న స సిద్ధి మవాప్నోతి న సుఖం న పరాం గతిమ్. ౨౩

టీ. యః = ఎవడు, శాస్త్రవిధిం = శాస్త్రవిధిని, ఉత్సృజ్య = విడిచి, కామకారతః = కోరిక ననుసరించి, వర్తతే = ప్రవర్తించుచున్నాడో, సః = వాడు, సిద్ధిం = సిద్ధిని, న + ఆప్నోతి = పొందడు, సుఖం = సుఖమును, న = పొందడు, పరాం = పరమైన, గతిం = మోక్షమును, = న పొందడు.

తా. ఎపుడు శాస్త్రనియమములు విడిచి యథేచ్ఛగను కామోపభోగములకై ప్రవర్తించుచున్నాడో వాడు సిద్ధిని, సుఖమును, మోక్షమును పొందజాలడు.

తస్మా చ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్య వ్యవస్థితౌ,
జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం కర్మ కర్తు మిహార్హసి. ౨౪

టీ. తస్మాత్ = ఆ కారణమువలనను, తే = నీకు, కార్యాకార్యవ్యవస్థితౌ = కార్యాకార్యనిర్ణయమునందు, శాస్త్రం = శాస్త్రము, ప్రమాణం = ప్రమాణము. శాస్త్రవిధానోక్తం = శాస్త్రవిధానము నిర్ణయించిన, కర్మ = కర్మను, జ్ఞాత్వా = తెలిసికొని, ఇహ = ఈలోకమునందు, కర్తుం = చేయుటకు, అర్హసి = తగియున్నావు.

తా. నీకు కార్యాకార్యములను నిర్ణయించుటయందు శాస్త్రము ప్రమాణము గావున నీవు శాస్త్రమునందు నిర్ణయింపబడిన కర్మను తెలిసికొని చేయుట కర్హుడవు.

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీ కృష్ణార్జునసంవాదే దైవాసురసంపద్విభాగయోగోనామ
షోడశోఽధ్యాయః.

ఇటులు ఉపనిషత్తులును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీ కృష్ణార్జున సంవాదమును నగు భగవద్గీతలయందు దైవాసురసంపద్విభాగయోగ మనెడి పదునాఱవ్యధ్యాయము.

ప్రవృత్తియందు పుణ్యపాపములు, సౌందర్యవికారములు, సౌమ్యరౌద్రములు, సత్యాసత్యములు, ధర్మాధర్మములును మానవ స్వభావములయందు సహజముగను గలుగుచున్నవి. ఈ స్వభావము లకు కారణములు సత్త్వరజస్తమోగుణములు. సత్త్వగుణముగల వారు దైవసంపన్నులై సుఖమునకు, మోక్షమునకు అధికారు లగు చున్నారు. సత్త్వసంపన్నులు దైవసంపదలను జీవయాత్రయందు ననుసరించుచు, స్వకర్మ స్వధర్మారాధనమును చేయుచుందురు.

ఆసురసంపన్నులు తమదేహమునే ప్రధానముగ జూచు కొనుచు, దేహారాధనమునకై, తమ యావచ్ఛక్తిని వినియోగించు చున్నారు. దుష్పూరమైన కామము నాశ్రయించినవీరికి, కామ క్రోధ లోభారాధనము చేయుట సహజముగ సంభవించుచున్నది. ఆద్యంతములులేని విషయోపభోగములు సుఖసాధనములుగ కనుపడి నను, దుఃఖభాజనము లగుచున్నవి. ఆసురసంపన్నులు విషయసమ్మో హితులై, ఆత్మపీడనమును, పరపీడనమును చేయుచు తమ్మును, లోక మును నధోగతిపాలు చేయుచున్నారు. ఈ అధ్యాయమునందు సుకృతులు శాస్త్రవిధానము ననుసరించి, స్వకర్మ స్వధర్మారాధనము చేయుచు కృతార్థులు కాగలవిధము తెలుపబడినది.

శ్రీమద్భగవద్గీత

శ్రద్ధాత్రయవిభాగయోగ వివరణము

క్షేత్రక్షేత్రజ్ఞ విభాగ యోగముతో నారంభింపబడిన బ్రహ్మ విద్యాప్రాప్తికి సాధన మీ యధ్యాయమునందు విపులము చేయబడినది. దేహిని తెలిసికొనుటకు దేహమే ఆద్యసాధన మైనను దేహ వాసన లాత్మజ్ఞానమునకు ప్రతిబంధకములుగ నున్న విధమును ౧౭, ౧౮, ౧౯, ౨౫, ౨౬ అధ్యాయములందు సువ్యక్తము చేయబడినది. గుణ త్రయ విభాగయోగమునందు సత్త్వ రజ స్తమోగుణములు సకల ప్రాణులకును దుఃఖనిమిత్తము లగుచున్న విధము తెలుపబడెను. దేహవాసనలకు మూలబీజములైన కామక్రోధలోభములను జయించి శాస్త్రప్రమాణము ననుసరించి కర్మలను జేయుట యోగశాస్త్ర మూలమునను బ్రహ్మవిద్యాప్రాప్తికి సాధనము.

కామక్రోధలోభములను జయించుటకు శ్రద్ధ ఏవిధముగ నుప యుక్త మగునో అర్జునుడు వినగోరుచున్నాడు. అశ్రద్ధతోను శాస్త్ర విధానము ననుసరించకను చేసెడికార్యములు దంభాహంకార సంయు క్తములై స్వప్రయోజనమునకే విఘాతము కలుగజేయుచున్నవి.

శ్రీమద్భగవద్గీత

పదునేడవయధ్యాయము — శ్రద్ధాత్రయవిభాగయోగము

శ్లోక వివరణము :—౧ శాస్త్రవిధిని విడిచి శ్రద్ధతో పూజించువారల నిష్ఠ ఎట్టి దని అర్జునుడు ప్రశ్నించుచున్నాడు. ౨–౩ సాత్త్విక, రాజస, తామస విధములైన శ్రద్ధ ప్రాణులకు స్వభావము. ప్రాణులకు సత్త్వానురూపమైన శ్రద్ధ గలుగుచున్నది. ౪ సాత్త్వికులు దేవతలను, రాజసులు యక్షరాక్షసులను, తామసులు భూతగణములను పూజించుచున్నారు. ౫–౬ ఆసురనిష్ఠులు ఘోరతపమును చేయుచు, శరీరమును, శరీరమునందున్న నన్నును కృశింపజేయుచున్నారు. ౭–౧౦ సాత్త్విక, రాజస, తామస ఆహారములు తెలుపబడినవి. ౧౧–౧౩ సాత్త్విక, రాజస, తామస యజ్ఞములు తెలుపబడినవి. ౧౪–౧౬ శారీర వాఙ్మయ మానస తపస్సులు తెలుపబడినవి. ౧౭–౧౮ సాత్త్విక, రాజస, తామస తపస్సుల విధము వర్ణింపబడినది. ౧౯–౨౨ సాత్త్విక, రాజస, తామస దానములు తెలుపబడినవి. ౨౩–౨౮ "ఓం తత్సత్" నిర్దేశము, యజ్ఞ దాన తపఃక్రియలకు వినియోగించెడి విధము, సత్ స్థితి తెలుపబడినది. ౨౮ అశ్రద్ధగా చేయబడిన యజ్ఞ, దాన, తపఃకర్మలు అసత్తులై ఇహమునకు, పరమునకు నిష్ఫలములు.

అర్జున ఉవాచ: అర్జును డడిగెను:—

యే శాస్త్రవిధి ముత్సృజ్య యజంతే శ్రద్ధయాఽన్వితాః,
తేషాం నిష్ఠా తు కా కృష్ణ! సత్త్వ మాహో రజ స్తమః. ౧

టీ. హే కృష్ణ = ఓ కృష్ణా!, యే = ఎవరు = శాస్త్రవిధిం = శాస్త్రప్రమాణమును, ఉత్సృజ్య = విడిచి, శ్రద్ధయా = శ్రద్ధతోడను, అన్వితాః = కూడినవారలై, యజంతే = పూజించుచున్నారో, తేషాం = వారలయొక్క, నిష్ఠా + తు = పరాకాష్ఠ, కా = ఎట్టిది? సత్త్వం = సత్త్వమా? ఆహో = లేక, రజః = రజస్సా? తమః = తమస్సా?

తా. ఓ కృష్ణా! శాస్త్రవిధుల ననుసరింపకయే యెవరు శ్రద్ధతో గూడినవారలై పూజించుచున్నారో వారినిష్ఠ ఎట్టిది? అది సాత్త్వికమా? లేక రాజసమా? తామసమా?

శ్రీ భగవా నువాచ : భగవంతుడు చెప్పుచున్నాడు:—

త్రివిధా భవతి శ్రద్ధా దేహినాం సా స్వభావజా,
సాత్త్వికీ రాజసీ చైవ తామసీ చేతి తాం శృణు. ౨

టీ. దేహినాం = ప్రాణులకు, స్వభావజా = స్వభావమువలనను గలుగుచున్న, సా = ఆ, శ్రద్ధా = శ్రద్ధ, సాత్త్వికీ = సాత్త్వికము, రాజసీ + చ + ఏవ = రాజసము, తామసీ + చ = తామసము, ఇతి = అని, త్రివిధా = మూడువిధము లైనది, భవతి = అగుచున్నది. తాం = దానినిగుఱించి, శృణు = వినుము.

తా. ప్రాణులకు స్వీయ స్వభావసిద్ధముగను సాత్త్వికము, రాజసము, తామసము అని మూడువిధములైన శ్రద్ధ గలుగుచున్నది. దానినిగుఱించి తెలిపెదను వినుమా.

సత్త్వానురూపా సర్వస్య శ్రద్ధా భవతి భారత!,
శ్రద్ధామయోఽయం పురుషో యో యచ్ఛ్రద్ధ స్స ఏవ సః. ౩

టీ. హే భారత = ఓ అర్జునా!, సర్వస్య = సమస్తమైన ప్రాణులకును, సత్త్వానురూపా = అంతఃకరణమున కనుగుణమైన, శ్రద్ధా = శ్రద్ధ, భవతి = కలుగు చున్నది, అయం = ఈ, పురుషః = పురుషుడు, శ్రద్ధామయః = శ్రద్ధామయుడు, యః = ఎవడు, యత్ + శ్రద్ధః = ఎటువంటి శ్రద్ధగలవాడో, సః = వాడు, సః + ఏవ = అట్టిశ్రద్ధకు దగినవాడే, (భవతి = అగుచున్నాడు.)

తా. ఓ యర్జునా! సకలప్రాణులకు నంతఃకరణమున కనురూపమైన శ్రద్ధ గలుగుచున్నది. ఈపురుషుడు శ్రద్ధయే స్వరూపముగను గలవాడు. ఎవ రెట్టిశ్రద్ధగలవా రనుదురో దాని కనురూపమైన స్వరూపస్వభావములు వారికి గలుగును.

వి. సత్త్వానురూపా:—విశిష్టసంస్కారయుక్తమైన యంతఃకరణమునకు దగినది (శం); అంతఃకరణము ననుసరించినది (రా). చిత్తమున కనురూపమైనది.

యజంతే సాత్త్వికా దేవాన్ యక్షరక్షాంసి రాజసాః,
ప్రేతాన్ భూతగణాం శ్చాన్యే యజంతే తామసా జనాః. ౪

టీ. సాత్త్వికా, = సాత్త్వికులు, దేవాన్ = దేవతలను, రాజసాః = రజో గుణముగలవారు, యక్ష రక్షాంసి = యక్షులను రాక్షసులను, యజంతే = పూజించు

చున్నారు. అన్యే = ఇతరు లైన, తామసాః = తామసు లైన, జనాః = జనులు, ప్రేతాన్ = ప్రేతములను, భూతగణాన్ + చ = భూతగణములను, యజంతే = పూజించుచున్నారు.

తా. సాత్త్వికులు దేవతలను, రాజసులు యక్షులను, రాక్షసులను, తామసులు ప్రేతములను, భూతగణములను పూజించుచున్నారు.

అశాస్త్రవిహితం ఘోరం తప్యంతే యే తపో జనాః,
దంభాహంకారసంయుక్తాగి కామరాగబలాన్వితాః, ౫
కర్శయంత శ్శరీరస్థం భూతగ్రామ మచేతసః,
మాం చై వాంతశ్శరీరస్థం తా న్వి ద్ధ్యాసురనిశ్చయాన్. ౬

టీ. అశాస్త్ర విహితం = శాస్త్ర విరుద్ధమును, ఘోరం = భయంకరము లైన, తపః = తపస్సును, యే = ఎట్టి, జనాః = జనులు, దంభాహంకార సంయుక్తాః = దంభముతోను అహంకారముతోను గూడినవారును, కామ రాగ బలాన్వితాః = కామ రాగబలములతో గూడినవారును సై, శరీరస్థం = శరీరములోపల నున్న, మాం + చ + ఏవ = నన్నును, కర్శయంతః=కృశింప జేయుచున్న వారుసై, తప్యంతే= (తపస్సు) చేయుచున్నారో, తాన్ = అట్టి, అచేతసః = అవివేకులను, ఆసురనిశ్చయాన్ = అసురస్వభావము గలవారినిగను, విద్ధి = తెలిసికొనుము.

తా: శాస్త్రవిరుద్ధమును, ఘోరమును నగు తపస్సును దంభాహంకారములును, కామరాగబలములును గలవారై ఎవరు చేయుచున్నారో, వారు దేహమునందలి యింద్రియములను, నన్నును కృశింప జేయుచున్నారు. అట్టి బుద్ధిలేనివారిని ఆసురనిష్ఠ గలవారినిగ తెలిసికొనుము.

ఆహార స్త్వపి సర్వస్య త్రివిధో భవతి ప్రియః,
యజ్ఞ స్తప స్తథా దానం తేషాం భేద మిమం శృణు. ౭

టీ. సర్వస్య = సకలజనులకును, ఆహారం + తు + అపి = ఆహారముగూడను, త్రివిధః = మూడువిధములైనది, ప్రియః = ప్రియమైనది, భవతి = అగుచున్నది. తథా = అటులే, యజ్ఞః = యజ్ఞము, తపః=తపస్సు, దానం=దానమును (త్రివిధః + ప్రియః + భవతి = మూడువిధములైనది ప్రియ మగుచున్నది.) తేషాం = వాని యొక్క, ఇమం = ఈ, భేదం = భేదమును, శృణు = వినుము.

తా. సమస్తజనులకును ఆహారము మూడువిధములైనది ప్రియ మగుచున్నది. ఆహారమువలెనే యజ్ఞము, తపస్సు, దానమును మూడువిధములుగను ప్రియ మగుచున్నది. వాని భేదములను చెప్పెదను వినుము.

వి. సర్వస్య :—సర్వభోక్తకు (శం); సమస్తప్రాణిజాతమునకు (రా).

ఆయు స్సత్త్వ బలారోగ్య సుఖ ప్రీతి వివర్ధనాః,
రస్యా స్స్నిగ్ధాః స్థిరా హృద్యా ఆహారా స్సాత్త్వికప్రియాః. ౮

టీ. ఆయు స్సత్త్వ బలా రోగ్య సుఖ ప్రీతి వివర్ధనాః - ఆయుః = ఆయువును, సత్త్వ = సత్త్వమును, బల = బలమును, ఆరోగ్య = ఆరోగ్యమును, సుఖ = సౌఖ్యమును, ప్రీతి = సంతోషమును, వివర్ధనాః = వృద్ధిని పొందించునవియును, రస్యాః = రసము గలవియును, స్నిగ్ధాః = చమురు గలవియును, స్థిరాః = చిరకాలముండునవియును, హృద్యాః = మనోహరములును నగు, ఆహారాః = ఆహారములు, సాత్త్వికప్రియాః = సత్త్వగుణము గలవారికి ప్రియములు.

తా. ఆయువును, సత్త్వగుణమును, బలమును, ఆరోగ్యమును, సుఖమును, సంతోషమును వృద్ధిని పొందించునవియు, రసవంతములు, చమురుగలని, చిరకాలముండునవి, మాచుబ కింపైనవియు నయిన ఆహారములు సాత్త్వికుల కిష్టము లగుచున్నవి.

వి. సత్త్వము = సత్త్వగుణము (శం); అంతఃకరణకార్యమగు జ్ఞానము (రా).

స్థిరాః = దేహమునందు చిరకాలము నిలుచునవి (శం); స్థిరమైనపరిణామము గలవి (రా). వెంటనే పక్వముకానివి, చిరకాలము చెడిపోకుండ నిలుచునవి.

రస్యాః = రసముతో గూడినవి, రస్యాః = మధుర రసముతో గూడినవి. హృద్యాః = హృదయమున కింపగునవి (శం); రమణీయమైన యాకారము గలవి (రా). అనుభవించినపిదపను మనోహరములైనవి.

కట్వమ్ల లవణాత్యుష్ణ తీక్ష్ణ రూక్ష విదాహినః,
ఆహారా రాజస స్యేష్టా దుఃఖశోకామయప్రదాః. ౯

టీ. కట్వమ్ల లవణాత్యుష్ణ తీక్ష్ణ రూక్ష విదాహినః - కటు = చేదుగాను, అమ్ల = పులుపుగాను, లవణ = ఉప్పగాను, అత్యుష్ణ = మిక్కిలి వేడిగాను, తీక్ష్ణ = కారముగాను, రూక్ష = రసహీనముగాను, విదాహినః = దాహమును గలుగజేయు

నవిగాను, దుఃఖశోకామయ ప్రదాః = దుఃఖమును, శోకమును, రోగమును గలుగ జేయునవిగాను (ఉండు), ఆహారాః = ఆహారములు, రాజసస్య = రజోగుణము గల వానికి, ప్రియాః = ప్రియములు.

తా. రజోగుణము గలవారికి చేదును, పులుపును, ఉప్పును, మిక్కిలి వేడి యును, కారమును గలవియును, ఎండినవియును, దాహమును గలుగజేయునవియును, దుఃఖమును శోకమును రోగమును గలుగజేయునవియు నను నాహారములు ప్రియము లగుచున్నవి.

యాతయామం గతరసం పూతి పర్యుషితం చ యత్,
ఉచ్ఛిష్ట మపి చామేధ్యం భోజనం తామసప్రియమ్. ౧౦

టీ. యాతయామం = వండిన తరువాతను జాము గడచినదియును, గతరసం = రసము పోయినదియును, పూతి = దుర్గంధము గలదియును, పర్యుషితం = ఒకరోజు నిలువ యున్నదియును, ఉచ్ఛిష్టం + అపి = తినగా మిగిలినదియును, అమేధ్యం + చ = యజ్ఞశేషము గానిదియును నను, యత్ = ఏ, భోజనం = భోజనముకలదో, తత్ = అది, తామసప్రియం = తామసులకు ప్రియము.

తా. వండినతరువాతను జాము నిలువయున్నదియును, రసములేనిదియును, పాసిపోయినదియును, ఒకరోజు నిలువ యున్నదియును, తినగా మిగిలినదియును, యజ్ఞశేషము గానిదియును నను నాహారము తామసులకు ప్రియము.

అఫలాకాంక్షిభి ర్యజ్ఞో విధిదృష్టో య ఇజ్యతే,
యష్టవ్య మేవేతి మన స్సమాధాయ స సాత్త్వికః. ౧౧

టీ. విధిదృష్టః = శాస్త్రసమ్మతమైనదియు, యష్టవ్యం + ఏవ + ఇతి = యజ్ఞము చేయుటయే విధి యని, మనః = మనస్సును, సమాధాయ = సమాధాన పఱచికొని, అఫలాకాంక్షిభిః = ఫలాపేక్ష లేనివారిచేతను, యః = ఏ, యజ్ఞః = యజ్ఞము, ఇజ్యతే = చేయబడుచున్నదో, సః = ఆ యజ్ఞము, సాత్త్వికః = సాత్త్వికమయినది.

తా. శాస్త్రసమ్మతముగాను యజ్ఞమును చేయుట విధి యని మనస్సునందు నిశ్చయించుకొని ఫలాపేక్ష లేకను చేయబడెడి యజ్ఞము సాత్త్విక మనబడుచున్నది.

అభిసంధాయ తు ఫలం దంభార్థ మపి చైవ యత్,
ఇజ్యతే భరతశ్రేష్ఠ! తం యజ్ఞం విద్ధి రాజసమ్. ౧౨

టీ. హే భరతశ్రేష్ఠ = ఓ అర్జునా!, యత్ = ఏయజ్ఞము, ఫలం = ఫలమును, అభిసంధాయ + తు=అపేక్షించికాని, దంభార్థం + అపి + చ + ఏవ=దంభముకొఱకుగాని, ఇజ్యతే=చేయబడుచున్నదో, తం = ఆ, యజ్ఞం=యజ్ఞమును, రాజసం=రాజసయజ్ఞముగను, విద్ధి = తెలిసికొనుము.

తా. ఫలాపేక్షతోగాని దంభముకొఱకుగాని చేయబడిన యజ్ఞము రాజసయజ్ఞ మని తెలిసికొనుము.

విధిహీన మసృష్టాన్నం మంత్రహీన మదక్షిణమ్,
శ్రద్ధావిరహితం యజ్ఞం తామసం పరిచక్షతే. ౧౩

టీ. విధిహీనం = శాస్త్రవిధిరహిత మైనదియును, అసృష్టాన్నం = అన్నదానము లేనిదియును, మంత్రహీనం = మంత్రయుక్తము గానిదియును, అదక్షిణం=దక్షిణ లేనిదియును, శ్రద్ధావిరహితం = శ్రద్ధలేనిదియును నగు, యజ్ఞం=యజ్ఞమును, తామసం = తామసయజ్ఞ మని, పరిచక్షతే = చెప్పుచున్నారు.

తా. శాస్త్రవిధియును, అన్నదానమును, మంత్రమును, దక్షిణయును, శ్రద్ధయును లేని యజ్ఞమును తామసయజ్ఞ మని చెప్పుచున్నారు.

దేవ ద్విజ గురు ప్రాజ్ఞ పూజనం శౌచ మార్జవమ్,
బ్రహ్మచర్య మహింసా చ శారీరం తప ఉచ్యతే. ౧౪

టీ. దేవ ద్విజ గురు ప్రాజ్ఞపూజనం – దేవ = దేవతలు, ద్విజ = ద్విజులు, గురు = గురువులు, ప్రాజ్ఞ = పండితులు నగువారియొక్క, పూజనం = పూజయును, శౌచం=శుచిత్వము, ఆర్జవం = సత్ ప్రవర్తనము, బ్రహ్మచర్యం = బ్రహ్మచర్యము, అహింసా + చ = హింసచేయకుండుటయును, శారీరం = శరీరసంబంధమైన, తపః=తపస్సుగను, ఉచ్యతే = చెప్పబడుచున్నది.

తా. దేవతలను ద్విజులను గురువులను జ్ఞానులను పూజించుటయును, శుచిత్వమును, సత్ ప్రవర్తనమును, బ్రహ్మచర్యమును, అహింసయును, శారీరక తపస్సని చెప్పబడుచున్నది.

అనుద్వేగకరం వాక్యం సత్యం ప్రియహితం చ యత్,
స్వాధ్యాయాభ్యసనం చైవ వాఙ్మయం తప ఉచ్యతే. ౧౫

టీ. అనుద్వేగకరం = ఉద్వేగకరము గానిదియును, సత్యం = సత్య మైనది యును, ప్రియ = ప్రియ మై, హితం + చ = హిత మైనదియును నగు, వాక్యం= వాక్యమును, స్వాధ్యాయాభ్యసనం + చ + ఏవ = వేధాధ్యయనమును, వాఙ్మయం= వాక్కుతో సంబంధించిన, తపః = తపస్సుగను, ఉచ్యతే = చెప్పబడుచున్నది.

తా. పరుల మనస్సును నొప్పింపనిదియును, సత్యమును ప్రియమును హిత మును నైనసంభాషణయును, వేదాధ్యయనమును వాక్కునకు సంబంధించిన తపస్సు గను చెప్పబడుచున్నది.

మనఃప్రసాద స్సౌమ్యత్వం మౌన మాత్మవినిగ్రహః,
భావసంశుద్ధి రిత్యేత త్తపో మానస ముచ్యతే. ౧౬

టీ. మనఃప్రసాదః = మనస్సు సద్వృత్తియం దుండుట, సౌమ్యత్వం = సౌమ్యస్వభావము, మౌనం = మౌనము, ఆత్మవినిగ్రహః = ఆత్మనిగ్రహము, భావసం శుద్ధిః = అంతఃకరణశుద్ధి, ఇతి + ఏతత్ = అనునది, మానసం = మనస్సునకు సంబం ధించిన, తపః = తపస్సుగను, ఉచ్యతే = చెప్పబడుచున్నది.

తా. ప్రసన్నమైన మనస్సు, సౌమ్యస్వభావము, మౌనము, ఆత్మనిగ్రహము, అంతఃకరణశుద్ధియు ననునవి మనస్సంబంధి యగు తపస్సుగను చెప్పబడుచున్నది.

శ్రద్ధయా పరయా తప్తం తప స్తత్త్రివిధం నరైః,
అఫలాకాంక్షిభి ర్యుక్తై స్సాత్త్వికం పరిచక్షతే, ౧౭

టీ. అఫలాకాంక్షిభిః = ఫలమును కోరనివారును, యుక్తైః = యోగులును నైన, నరైః = నరులచేతను, పరయా = ఉత్తమమైన, శ్రద్ధయా = శ్రద్ధతో, తప్తం = ఆచరింపబడిన, తత్ = ఆ, త్రివిధం = మూడువిధములైన, తపః = తప స్సును, సాత్త్వికం = సాత్త్వికమగను, పరిచక్షతే = చెప్పచున్నారు.

తా. ఉత్తమమైన శ్రద్ధను బూనినవారై ఫలమును గోరనివారును యోగ యుక్తులు నయిన నరులు చేసెడి శరీరవాఙ్మనస్సంబంధియైన మూడువిధములైన తపస్సులును స్వాత్త్విక తపస్సులని చెప్పబడుచున్నవి.

సత్కార మాన పూజార్థం తపో దంభేన చైవ యత్,
క్రియతే త దిహ ప్రోక్తం రాజసం చల మధ్రువమ్. ౧౮

టీ. సత్కార మాన పూజార్థం - సత్కార=సత్కారముకొఱకును, మాన = గౌరవముకొఱకును, పూజార్థం = పూజకొఱకును = డంభేన + చ + ఏవ = కేవలము డంబముచేతను, యత్ = ఏ, తపః = తపస్సు, క్రియతే = చేయబడు చున్నదో, తత్ = అది, ఇహ = ఈలోకమునందు, చలం = నిలుకడ లేనిదిగాను, అధ్రువం = స్థిరము గానిదిగాను, రాజసం = రజోగుణసంబంధి యైనదిగాను, ప్రోక్తం= చెప్పబడినది.

తా. ఇతరులు తనను సత్కరించుటకును, గౌరవించుటకును, పూజించుటకును డంబముగా చేయబడెడి తపస్సు చంచలమును అస్థిరమునునై రాజసతప స్సని చెప్ప బడుచున్నది.

మూఢగ్రాహేణాత్మనో యత్పీడయా క్రియతే తపః,
పరస్యోత్సాదనార్థం వా తత్తామసముదాహృతమ్. ౧౯

టీ. మూఢగ్రాహేణ = మూర్ఖపుపట్టుదలచేతను, ఆత్మనః = ఆత్మయొక్క, పీడయా = పీడచేతనుగాని, పరస్య = పరునియొక్క, ఉత్సాదనార్థం + వా = నాశనముకొఱకుగాని, యత్ = ఏ, తపః = తపస్సు, క్రియతే = చేయబడుచున్నదో, తత్ = ఆ తపస్సు, తామసం = తామసతప స్సని, ఉదాహృతం = చెప్పబడినది.

తా. మూర్ఖపుపట్టుపట్టి తనకు పీడను గలిగించునదిగాని, పరులకు హానిని గలుగ జేయునదిగాని అగుతపస్సు తామస మని చెప్పబడుచున్నది.

దాతవ్యమితి యద్దానం దీయతేఽనుపకారిణే,
దేశే కాలే చ పాత్రే చ తద్దానం సాత్త్వికం స్మృతమ్. ౨౦

టీ. దేశే = పుణ్యస్థలమునందును, కాలే + చ = పుణ్యకాలమునందును, పాత్రే + చ = సత్పాత్రమునందును, అనుపకారిణే = ప్రత్యుపకారము చేయలేని వానికొఱకు, దాతవ్యం + ఇతి = ఇయ్యదగినదే యని, యత్ = ఏ, దానం=దానము, దీయతే = ఇయ్యబడుచున్నదో, తత్ = ఆ, దానం = దానము, సాత్త్వికం = సాత్త్విక మని, స్మృతం = తలపబడియున్నది.

తా. ప్రత్యుపకారము చేయుటకు శక్తిలేనివానికి, దేశకాలపాత్రములకు తగినరీతిని దానము చేయవలసినదే యని చేసెడి దానము సాత్త్విక మనబడుచున్నది.

యత్తు ప్రత్యుపకారార్థం ఫల ముద్దిశ్య వా పునః,
దీయతే చపరిక్లిష్టం త ద్దానం రాజసం స్మృతమ్. ౨౧

టీ. ప్రత్యుపకారార్థం = ప్రత్యుపకారముకొఱకుగాని, పునః = తిరిగియు, ఫలం = ఫలమును, ఉద్దిశ్య + వా = ఉద్దేశించి కాని, పరిక్లిష్టం = అతికష్టముతోను, యత్ = ఏది, దీయతే + చ = ఈయబడుచున్నదో, తత్ = ఆ, దానం = దానము, రాజసం = రాజస మని, స్మృతం = తలపబడియున్నది.

తా. ప్రత్యుపకారముకొరకుగాని, ముందు ఫలమును గోరి కాని, అతికష్టముతో చేయబడెడి దానము రాజస మనబడుచున్నది.

అదేశకాలే యద్దాన మపాత్రేభ్యశ్చ దీయతే,
అసత్కృత మవజ్ఞాతం త త్తామస ముదాహృతమ్. ౨౨

టీ. అదేశకాలే = అనుచితమైన దేశకాలములందును, అపాత్రేభ్యః + చ = అపాత్రులకొఱకును, అసత్కృతం = సద్భావము లేకుండను, అవజ్ఞాతం = నిర్లక్ష్యముతోను, యత్ = ఏ, దానం = దానము, దీయతే = ఈయబడుచున్నదో, తత్ = అది, తామసం = తామసదాన మని, ఉదాహృతం = చెప్పబడినది.

తా. దేశకాలపాత్రోచితము గానిదియు, అసత్కృతమును, నిర్లక్ష్యమును అను భావముతోను నీయబడినదానము తామసదాన మని చెప్పబడినది.

ఓం తత్స దితి నిర్దేశో బ్రహ్మణ స్త్రివిధః స్మృతః,
బ్రాహ్మణా స్తేన వేదా శ్చ యజ్ఞా శ్చ విహితాః పురా. ౨౩

టీ. బ్రహ్మణః = బ్రహ్మముయొక్క, నిర్దేశః = నిర్దేశము, ఓమ్ + ఇతి = ఓమ్మనియును, తత్ + ఇతి = తత్ అనియును, సత్ + ఇతి = సత్ అనియును, త్రివిధః = మూడువిధములుగను, స్మృతః = చెప్పబడినది. తేన = ఆ నిర్దేశముచేతను, బ్రాహ్మణాః = బ్రాహ్మణులును, వేదాః + చ = వేదములును, యజ్ఞాః + చ = యజ్ఞములును, పురా = మునుపు, విహితాః = నిర్మింపబడినవి.

తా. బ్రహ్మము ఓమ్, తత్, సత్ అని మూడువిధములుగను నిర్దేశింపబడినది. ఆ నిర్దేశమునుండి బ్రాహ్మణులు, వేదములు, యజ్ఞములును పూర్వము నిర్మింపబడినటులు చెప్పబడినది.

తస్మా దో మి త్యుదాహృత్య యజ్ఞదానతపఃక్రియాః,
ప్రవర్తంతే విధానోక్తా స్సతతం బ్రహ్మవాదినామ్. ౨౪

టీ. తస్మాత్ = ఆకారణమువలనను, బ్రహ్మవాదినాం = బ్రహ్మవాదులయొక్క, విధానోక్తాః = శాస్త్రచోదితములైన, యజ్ఞ దాన తపఃక్రియాః = యజ్ఞము దానము తపస్సు అనెడి కర్మలు, ఓమ్ + ఇతి = ఓమ్ అని, ఉదాహృత్య = చెప్పి, సతతం = ఎల్లప్పుడును, ప్రవర్తంతే = ప్రవర్తించుచున్నవి.

తా. బ్రహ్మవాదులు శాస్త్రోక్తములైన యజ్ఞ దాన తపస్సులను జేయునపుడు ముందుగాను ఓమ్ అని చెప్పి ప్రారంభింతురు.

తదిత్యనభిసంధాయ ఫలం యజ్ఞ తపఃక్రియాఃగి,
దానక్రియా శ్చ వివిధాగి క్రియంతే మోక్షకాంక్షిభిః. ౨౫

టీ. మోక్షకాంక్షిభిః = ముముక్షువులచేతను, తత్ + ఇతి = తత్ అని ఉచ్చరించి, ఫలం = ఫలమును, అనభిసంధాయ = కోరక, వివిధాః = బహువిధములైన, యజ్ఞతపఃక్రియాః = యజ్ఞతపఃకర్మలు, దానక్రియాః + చ = దానక్రియలును, క్రియంతే = చేయబడుచున్నవి.

తా. ముముక్షువులు వివిధము లైన యజ్ఞములను తపస్సులను దానములను జేయునపుడు ఫలమును గోరకుండ తత్ అని ఉచ్చరించుచు వానిని చేయుదురు.

సద్భావే సాధుభావే చ సదిత్యేతత్ ప్రయుజ్యతే,
ప్రశస్తే కర్మణి తథా సచ్ఛబ్దగి పార్థ! యుజ్యతే. ౨౬

టీ. పార్థ = ఓయర్జునా!, సద్భావే = సత్తనెడి యర్థమునందును, సాధుభావే + చ = మంచిదనెడి యర్థమునందును, సత్ + ఇతి = సత్ అనెడి, ఏతత్ = ఇది, ప్రయుజ్యతే = వాడబడుచున్నది. తథా = అటులే, ప్రశస్తే = ప్రశస్తమైన, కర్మణి = కర్మమందును, (సత్ అనెడి), శబ్దః = శబ్దము, యుజ్యతే = వాడబడుచున్నది.

తా. ఓయర్జునా! "సత్" శబ్దము సద్భావమునందును, సాధుభావమునందును ప్రశస్తమైన కర్మలయందును ఉపయోగింపబడుచున్నది.

యజ్ఞే తపసి దానే చ స్థితి స్సదితి చోచ్యతే,
కర్మ చైవ తదర్థీయం సదిత్యే వాభిధీయతే. ౨౭

టీ. యజ్ఞే = యజ్ఞమునందును, తపసి = తపస్సునందును, దానే + చ = దానమునందును, స్థితిః + చ = ఉనికియును, సత్ + ఇతి = సత్ అని, ఉచ్యతే = చెప్పబడుచున్నది. తదర్థీయం = బ్రహ్మోద్దేశమైన, కర్మ + ఏవ + చ = కర్మయును, సత్ + ఇతి + ఏవ = + చ = సత్ అనియే, అభిధీయతే = చెప్పబడుచున్నది.

తా. యజ్ఞమునకు తపస్సునకు దానమునకు సంబంధించిన నిష్ఠయును, వానికి సంబంధించిన కర్మయును 'సత్' అనియే చెప్పబడుచున్నది.

అశ్రద్ధయా హుతం దత్తం తప స్తప్తం కృతం చ యత్,
అస దిత్యుచ్యతే పార్థ! న చ తత్ ప్రేత్య నో ఇహ. ౨౮

టీ. హే పార్థ = ఓ అర్జునా!, అశ్రద్ధయా = శ్రద్ధలేకుండ, హుతం = హోమము చేయబడినదియును, దత్తం = దానముచేయబడినదియును, తప్తం = చేయబడిన, తపః = తపస్సును, కృతం + చ = చేయబడినదియును, యత్ = ఏది కలదో, తత్ = అది, అసత్ + ఇతి = అసత్తు అని, ఉచ్యతే = చెప్పబడుచున్నది. (అది), ప్రేత్య = పరలోకమునందును, న = ఫలము నీయదు, ఇహ + చ = ఈలోకమునందును, నో = ఫలము నీయదు.

తా. ఓ యర్జునా! శ్రద్ధలేకుండ చేసిన యజ్ఞము, తపస్సు, దానము 'అసత్' అని చెప్పబడుచున్నది. అట్టివానివలన నీలోకమునందును, పరలోకమునందును ప్రయోజనము లేదు.

ఇతి శ్రీ భగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీ కృష్ణార్జునసంవాదే శ్రద్ధాత్రయవిభాగయోగో నామ
సప్తదశోఽధ్యాయః.

ఇటులు ఉపనిషత్తులును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీ కృష్ణార్జున సంవాదమును నగు భగవద్గీతలయందు శ్రద్ధాత్రయవిభాగయోగ మనెడి పదునేడవ యధ్యాయము.

పురుషుడు శ్రద్ధామయుడు. ఎవ రెట్టి శ్రద్ధ గలవారో వారు అట్టులే అవుచున్నారు. శ్రద్ధ సకల జనులకును సత్త్వమున కను రూపముగ గలుగుచున్నది. సకలకార్యములందును సత్స్థితి సత్త్వ మునకు సాధన మగుచున్నది. సత్త్వస్థితిని బడయుటకు సాత్త్విక ప్రవృత్తిని నభ్యాసము చేయుట అవసరము. సాత్త్వికాహారము వలనను శరీరమును సత్త్వానురూపముగ నుంచవలయును. వాక్కును, మనస్సును సాత్త్వికస్థితియం దుంచవలయును. సకలకర్మలును ఫలా పేక్ష లేక భగవదర్పణముగ చేయవలయును. సాత్త్వికు లాహార విహారాదులయందు దేహారాధనమును పరిగణింపక ఆత్మారాధనము చేయుచు కృతార్థ లగుచున్నారు.

సాత్త్వికులు గానివారలు శాస్త్రప్రమాణము విడిచి, దంభా హంకారయుక్తులై, యథేష్టముగ ప్రవర్తింతురు. కొందఱు శరీరము నకు పీడను గలుగజేయుచు, శరీరస్థుడనైన నాకును, భూతగ్రామము నకును పీడను గలుగజేయుదురు. ఇతరులకు పీడను గలుగజేయ వలయునన్న యుద్దేశముతో, చేసెడి తపస్సు ఆత్మహింసకే మూల మగుచున్నది. వీరు చేసెడి యజ్ఞ దాన తపస్సులు అశ్రద్ధతో కూడి నవై, ఇహామునకును పరమునకును నిరర్థకము లగుచున్నవి.

శ్రీమద్భగవద్గీత

మోక్షసన్న్యాసయోగ వివరణము

అర్జునుడు యుద్ధారంభమునందు గలిగిన సందేహమునే, ఇప్పుడును నివృత్తిని జేయగోరుచున్నాడు. సన్న్యాసాశ్రమ స్వీకారము లేనిదే మోక్షము లేదని పండితాభిప్రాయము. అందువలన సన్న్యాస తత్త్వము ఎంతవినినను సందేహము పోలేదు. అర్జునుడు సన్న్యాస తత్త్వమును, త్యాగతత్త్వమును శ్రీకృష్ణునివలన మరల వినగోరుచున్నాడు. కామ్యకర్మలను విడుచుట సన్న్యాస మనియును, కర్మఫలత్యాగము త్యాగ మనియును శ్రీకృష్ణుడు సమాధానము చెప్పెను. దేహధారులకు కర్మలను పూర్తిగ విడుచుట శక్యము గాదు. ఫలత్యాగమే త్యాగ మని చెప్పబడుచున్నది. ఆత్మశుద్ధి కొఱకు సంగమును విడిచి కర్మలను చేయుట జనులకును నియత ధర్మము. ప్రతిమనుజుడును స్వకర్మను భగవదర్పితముగ జేయుచు తరించుచున్నాడు. కర్మలయందు ఉచ్చ నీచభావములు లేవు. ప్రతి మనుజుడును స్వధర్మాచరణమును, మమకారాహంకారములు లేకను చేయుట పురుషార్థమునకు సాధనము. తా నేకర్మము చేసినను, ఈశ్వర కైంకర్యముగ భక్తితో చేసినచో భగవంతుడు వానిని పాపములనుండి రక్షించును.

శ్రీమద్భగవద్గీత

పదునెనిమిదవ అధ్యాయము—మోక్షసన్న్యాసయోగము

శ్లోకవివరణము :— ౧ అర్జునుడు సన్న్యాసతత్త్వమును, త్యాగతత్త్వమును శ్రీకృష్ణుని తెలుపగోరుచున్నాడు. ౨ కామ్యకర్మలను విడుచుట సన్న్యాస మనియును, కర్మఫలత్యాగము త్యాగ మనియును పండితాభిప్రాయము. ౩–౬ కర్మలను, దోషములవలె విడిచిపెట్టవలెనని కొందఱును, యజ్ఞ, దాన, తపఃకర్మలను విడువగూడ దని కొందఱును చెప్పుచున్నారు. యజ్ఞ, దాన, తపఃకర్మలను సంగమును, ఫలమును విడిచి చేయువలయును అని నానిశ్చయము. ౭–౧౧ నియతకర్మలను విడుచుట యుక్తము గాదు. దేహధారులకు కర్మలను బొత్తిగ విడుచుట సాధ్యము కాదు. ఫలత్యాగమే త్యాగము. ౧౨ త్యాగులు కాని వారికి మరణానంతరము కర్మానుసారమైన ఫలము కలుగును; సన్న్యాసులకు కలుగదు. ౧౩–౧౪ అధిష్ఠానము, కర్త, కరణము శ్రేష్ఠములు, సకలకర్మలకును కారణములు. ౧౬ తన్నే కర్తనుగా తలచువాడు అజ్ఞానుడు. ౧౭ అహంకారరహితుడును, నిర్మలాంతఃకరణుడును ఈ లోకముల నన్నింటిని చంపినను కర్మబద్ధుడు గాడు. ౧౮–౩౫ జ్ఞానము, జ్ఞేయము, పరిజ్ఞాత, కర్మచోదనము, కరణము, కర్మ, కర్త గుణభేదములవలన సాత్త్విక, రాజస, తామస రూపములు, గుణములును తెలుపబడినవి. ౩౬–౩౯ సాత్త్విక, రాజస, తామస సుఖములు తెలుపబడినవి. ౪౦ ముల్లోకమునందును త్రిగుణబద్ధములు గానివి లేవు. ౪౧–౪౪ బ్రాహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్ర కర్మలు తెలుపబడినవి. ౪౫–౪౯ స్వకర్మయందు అభిరతుడు, భగవదర్పితముగ, నిష్కామబుద్ధితో, విగుణములైనను స్వకర్మములను జేయుచు సిద్ధిని బొందుచున్నాడు. ౫౦–౫౩ బ్రహ్మనిష్ఠాపరాయణుడు రాగ, ద్వేష, మమకారాహంకారములను నిర్జించి బ్రహ్మత్వమును బొందగల విధానము తెలుపబడినది. ౫౪–౬౦ భక్తిచేతను నాప్రభావమును గ్రహించి, బుద్ధియోగము నాశ్రయించి, సకల కర్మలను నా కర్పించుచు, నా అనుగ్రహమువలనను నీవు తరింపగలవు. నీవు అహంకారము

నాశ్రయించి, నాయుపదేశమును వినవేని నశింతువు. నీవు యుద్ధము చేయ నని తలచుట నిరర్థకము. మోహమువలన నీవు యుద్ధపరాఙ్ముఖుడ వైనను, నీప్రకృతి నిన్ను యుద్ధమునకు నియోగించును. ౬౧–౬౪ ఈశ్వరుడు సర్వభూతముల హృదయములయందును ఉండి, వాటిని నడుపుచున్నాడు. ఆ ఈశ్వరుని శరణుపొంది ఉత్తమ మగు శాంతిని పొందుము. ౬౩–౬౬ ఇప్పుడు రహస్యములలో నెల్ల రహస్యమును తెలిపితిని. తిరిగియు పరమరహస్యమును తెలుపుచున్నాను, వినుము. నా భక్తుడవై నన్ను పూజింపుము. సకల ధర్మములను పరిత్యజించి నన్నే శరణుపొందుము. నిన్ను సకలపాపములనుండియు రక్షించెదను. ౬౭–౭౧ ఈ గీతాశాస్త్రము భక్తుడు గానివానికిని, అసూయాపరునకును తెలుపవలదు. భక్తులకు తెలిపినవాడు కృతార్థుడు. ఈ ధర్మ్యసంవాదమును పఠించువాడును, ఇతరులకు తెలుపువాడును నాకు ప్రియతములు. శ్రద్ధావంతులై అసూయలేక వినువారును శుభములను పొందుదురు. ౭౨ ఓ అర్జునా! నా ఉపదేశమును నీవేకాగ్రచిత్తముతో విన్నావా? నీ అజ్ఞానసమ్మోహము పోయినదా? ౭౩ ఓ శ్రీకృష్ణా! నీప్రసాదమువలన నా సమ్మోహము పోయినది. నాకు జ్ఞానము కలిగినది. సందేహనివృత్తి అయినది. నీవు చెప్పినటులు చేసెదను. ౭౪–౭౮ ఓ ధృతరాష్ట్ర! వ్యాసానుగ్రహమువలన గుహ్యతమమైన పార్థ, వాసుదేవసంవాదరూప మైన యోగమును, యోగేశ్వరుని ముఖమునుండి వినగలిగితిని; స్వయముగ విశ్వరూపసందర్శనమును చేసితిని. నాకు సంతతమును సంతోషము గలుగుచున్నది. ఎచ్చటను యోగీశ్వరుడైన శ్రీకృష్ణుడును, ధనుర్ధరుడైన అర్జునుడును గలరో, అచ్చటను లక్ష్మి, విజయము, భూతి, నీతి, స్థిరముగా నుండునని నా మతము.

అర్జున ఉవాచ: అర్జును డడిగెను:—

సన్న్యాసస్య మహాబాహో! తత్త్వమిచ్ఛామి వేదితుమ్,
త్యాగస్య చ హృషీకేశ! పృథక్కేశినిషూదన!. ౧

టీ. హేమహాబాహో, హేహృషీకేశ, హే కేశినిషూదన = ఓ శ్రీకృష్ణా!, సన్న్యాసస్య = సన్న్యాసమునొక్క, తత్త్వం = తత్త్వమును, త్యాగస్య = త్యా

గముయొక్కయును, తత్త్వం+చ=తత్త్వమును, పృథక్ =వేర్వేఱుగాను, వేదితుం = తెలిసికొనుటకు, ఇచ్ఛామి = కోరుచున్నాను.

తా. ఓ శ్రీకృష్ణా!, సన్న్యాసముయొక్క యాథార్థ్యమును, త్యాగముయొక్క యాథార్థ్యమును వేర్వేఱుగాను తెలుసుకొనగోరుచున్నాను.

శ్రీ భగవా నువాచ: శ్రీ భగవంతుడు చెప్పుచున్నాడు:—

కామ్యానాం కర్మణాం న్యాసం సన్న్యాసం కవయో విదుః,
సర్వకర్మఫలత్యాగం ప్రాహు స్త్యాగం విచక్షణాః. ౨

టీ. కవయః = జ్ఞానులు, **కామ్యానాం** = కామ్యఫలదాయకము లైన, కర్మణాం= కర్మలయొక్క, న్యాసం = విడుచుటను, సన్న్యాసం = సన్న్యాస మని, విదుః = తెలుసుకొనియున్నారు. విచక్షణాః = పండితులు, సర్వకర్మఫలత్యాగం = సకల కర్మలయొక్క ఫలమును వదలుటను, త్యాగం = త్యాగ మని, ప్రాహుః = తెలిపిరి.

తా. జ్ఞానులు కామ్యకర్మలను వదలుట సన్న్యాస మనియును, సకలకర్మలయొక్కయును ఫలత్యాగమును జేయుట త్యాగ మనియును తెలిపియుండిరి.

వి. "కామ్యానాం కర్మణాం న్యాసం":— స్వర్గాదిఫలముల నిచ్చెడి కర్మలను విడుచుట (శం); కామ్యకర్మల స్వరూపత్యాగము (రా); ఫలమునందు కోరిక లేకపోవుటగాని, లేక చేయకపోవుటగాని కామ్యకర్మల పరిత్యాగము (మధ్వ). ఫలమును గోరి చేసెడి సమస్త ప్రాపంచిక కర్మల పరిత్యాగమును.

సర్వకర్మఫలత్యాగం:—కర్మలను జేయుచును ఫలమును త్యజించుట (శం); నిత్యనైమిత్తిక కామ్యకర్మలయొక్క ఫలపరిత్యాగము (రా); కర్మఫలపరిత్యాగమే త్యాగము (మధ్వ).

త్యాజ్యం దోషవ దిత్యేకే కర్మ ప్రాహు ర్మనీషిణాః,
యజ్ఞ దాన తపఃకర్మ న త్యాజ్య మితి చాపరే. 3

టీ. ఏకే = కొందఱు, మనీషిణాః=పండితులు, కర్మ = కర్మను, దోషవత్ = దోషమువలెను, త్యాజ్యం+ఇతి = త్యజింపదగిన దనియును, అపరే = మఱికొందరు (పండితులు), యజ్ఞ దాన తపః కర్మ = యజ్ఞము దానము తపస్సు అనెడి కర్మము, న+త్యాజ్యం+ఇతి+చ = త్యజింపగూడ దనియును, ప్రాహుః = పలికిరి.

తా. పండితులలో కొందఱు కర్మమును దోషమువలెను విడువవలయునని యును, మఱికొందఱు యజ్ఞ దాన తపస్సులనెడి కర్మలను విడువగూడదనియును చెప్పిరి.

వి. దోషవత్:— దోషయుక్త మైనకర్మ (తిలకు).

నిశ్చయం శృణు మే తత్ర త్యాగే భరతసత్తమ!,
త్యాగో హి పురుషవ్యాఘ్ర! త్రివిధస్సంప్రకీర్తితః. ౪

టీ. హే భరతసత్తమ = ఓ యర్జునా!, తత్ర = ఆ విషయమునందు, మే = నాయొక్క, నిశ్చయం = నిశ్చయమును, శృణు = వినుము; హేపురుషవ్యాఘ్ర = ఓ యర్జునా!, త్యాగః = త్యాగము, త్రివిధః = మూడు విధములుగను, సంప్ర కీర్తితః+హి = చెప్పబడి యున్నదికదా!

తా. ఓ యర్జునా! నీ వడిగిన విషయమునందు త్యాగవిషయము చెప్పెదను వినుము. త్యాగము మూడువిధములుగను నిర్ణయింపబడినది.

యజ్ఞ దాన తపఃకర్మ న త్యాజ్యం కార్య మేవ తత్,
యజ్ఞో దానం తప శ్చైవ పావనాని మనీషిణామ్. ౫

టీ. యజ్ఞదానతపఃకర్మ = యజ్ఞము దానము తపస్సనెడి కర్మము, న+ త్యాజ్యం = విడువదగదు, తత్ = అది, కార్యం+ఏవ= చేయదగినదియే. యజ్ఞః = యజ్ఞము, దానం = దానము, తపః+చ+ఏవ = తపస్సును, మనీషిణాం = పండి తులకు, పావనాని = పవిత్రతను గలుగజేయునవి.

తా. యజ్ఞము, దానము, తపస్సు అను కర్మములు పండితులను పవిత్రులను జేయుచున్నవి. ఆ కర్మములను చేయవలయును గాని విడువగూడదు.

ఏతా న్యపి తు కర్మాణి సంగం త్యక్త్వా ఫలాని చ,
కర్తవ్యా నీతి మే పార్థ! నిశ్చితం మత ముత్తమమ్. ౬

టీ. హేపార్థ = ఓ యర్జునా!, ఏతాని = ఈ, కర్మాణి+అపి+తు = కర్మ లను సైతము, సంగం = కోరికను, ఫలం = ఫలమును, త్యక్త్వా = విడిచి, కర్తవ్యాని +ఇతి = చేయదగిన వని, మే = నా యొక్క, నిశ్చితం = నిశ్చయింపబడిన, ఉత్త మం = ఉత్తమమైన, మతం = అభిప్రాయము.

తా. ఓ యర్జునా! యజ్ఞము, దానము, తపస్సునెడి కర్మలనైనను కోరికను ఫలాపేక్షను విడిచి చేయవలయు నని నా నిజమైన ఉత్తమాభిప్రాయము.

నియతస్య తు సన్న్యాసః కర్మణో నోపపద్యతే,
మోహాత్తస్య పరిత్యాగస్తామసః పరికీర్తితః. ౭

టీ. నియతస్య + తు = విధ్యుక్తమైన, కర్మణః = కర్మయొక్క, సన్న్యాసః = విడుచుట, న + ఉపపద్యతే = తగదు. మోహాత్ = అజ్ఞానమువలనను, తస్య = దానియొక్క, పరిత్యాగః = విడుచుట, తామసః = తమోగుణసంబంధియైన అజ్ఞాన మని, పరికీర్తితః = చెప్పబడినది.

తా. విధ్యుక్తమైన కర్మను విడుచుటకు వీలు లేదు. అజ్ఞానమువలనను దానిని విడుచుట తామససంబంధియైన స్వభావముగ నెంచబడుచున్నది.

వి. నియతకర్మ:—శ్రుతి స్మృతి విహిత మగు సంధ్యోపాసనాగ్నిహోత్రాది కర్మములు (శం); స్వధర్మానుసారముగను ప్రాప్తమైన కర్మము (రా).

దుఃఖమిత్యేవ యత్కర్మ కాయక్లేశభయాత్త్యజేత్,
స కృత్వా రాజసం త్యాగం నైవ త్యాగఫలం లభేత్. ౮

టీ. (యః = ఎవడు), కాయక్లేశభయాత్ = శరీరాయాసభీతివలన, దుఃఖం + ఇతి + ఏవ = దుఃఖదాయక మైనదే యని, యత్ = ఏ, కర్మ = కర్మమును త్యజేత్ = విడుచుచున్నాడో, సః = వాడు, రాజసం = రజోగుణసంబంధియైన, త్యాగం = త్యాగమును, కృత్వా = చేసి, త్యాగఫలం = త్యాగఫలమును, న + లభేత్ + ఏవ = పొందనేపొందడు.

తా. శరీరాయాసభీతిచేతను దుఃఖమును కలుగజేయు నని యెంచి కర్మను విడుచువాడు రాజసత్యాగమును జేయుటవలనను త్యాగఫలమును పొందనేపొందడు.

కార్యమిత్యేవ యత్కర్మ నియతం క్రియతేఽర్జున!,
సంగం త్యక్త్వా ఫలం చైవ స త్యాగ స్సాత్త్వికో మతః. ౯

టీ. హే అర్జున = ఓ అర్జునా!, నియతం = నియమింపబడిన, యత్ = ఏ, కర్మ = కర్మము, కార్యం + ఇతి + ఏవ = చేయబడవలసినదే యని, సంగం = అభిమానమును, ఫలం + ఏవ = ఫలమునుకూడ, త్యక్త్వా = విడిచి, క్రియతే = చేయ

బడుచున్నదో, సః = అట్టి, త్యాగః = త్యాగము, సాత్త్వికః = సత్త్వగుణ సంబంధియైన దని, మతః = నిశ్చయింపబడినది.

తా. నియతమైన కర్మమును మమకారమును, ఫలాపేక్షయును లేకుండ చేయవలసిన కర్మముగను జేసినపు డాకర్మ సాత్త్వికకర్మ మనబడుచున్నది.

న ద్వేష్ట్యకుశలం కర్మ కుశలే నానుషజ్జతే,
త్యాగీ సత్త్వసమావిష్టో మేధావీ ఛిన్నసంశయః. ౧౦

టీ. సత్త్వసమావిష్టః = సత్త్వగుణసమేతుడును, మేధావీ = ప్రాజ్ఞుడును, ఛిన్న సంశయః = సంశయరహితుడునైన, త్యాగీ = త్యాగశీలుడు, అకుశలం = దుఃఖసహితమైన, కర్మ=కర్మమును, న + ద్వేష్టి = ద్వేషింపడు, కుశలే = సుఖకరమైన కర్మమునందు, న + అనుషజ్జతే = ఆసక్తుడు కాడు.

తా. సత్త్వగుణశీలుడును, ప్రజ్ఞావంతుడును, సంశయరహితుడును నైనత్యాగశీలుడు దుఃఖకరము లైనకర్మలను ద్వేషింపడు; సుఖకర మైనకర్మలయం దాసక్తుడు గాడు.

న హి దేహభృతా శక్యం త్యక్తుం కర్మా ణ్యశేషతః,
య స్తు కర్మఫలత్యాగీ స త్యాగీ త్యభిధీయతే. ౧౧

టీ. దేహభృతా = దేహధారిచేతను, అశేషతః = సమగ్రముగను, కర్మాణి= కర్మలను, త్యక్తుం = విడుచుటకు, న + శక్యం + హి = సాధ్యము గాదుగదా!, యః + తు = ఎవడు, కర్మఫలత్యాగీ = కర్మఫలమును విడుచుచున్నాడో, సః = వాడు, త్యాగీ + ఇతి = త్యాగి యని, అభిధీయతే = చెప్పబడుచున్నాడు.

తా. దేహధారులకు సంపూర్ణముగను కర్మములను విడుచుటకు శక్యముగాదు. ఎవడు కర్మలను జేయుచును ఫలమును విడుచుచున్నాడో వాడు త్యాగి యనబడుచున్నాడు.

అనిష్ట మిష్టం మిశ్రం చ త్రివిధం కర్మణ: ఫలమ్,
భవ త్యత్యాగినాం ప్రేత్య న తు సన్న్యాసినాం క్వచిత్. ౧౨

టీ. అనిష్టం = ఇష్టము కానిదియును, ఇష్టం = ఇష్ట మైనదియును, మిశ్రం + చ = ఇష్టానిష్ట మైనదియును, త్రివిధం = మూడువిధములుగను, కర్మణః =

కర్మలయొక్క, ఫలం = ఫలము, అత్యాగినాం = త్యాగులు గానివారలకు, ప్రేత్య = పరలోకమునందు, భవతి = కలుగుచున్నది. సన్న్యాసినాం + తు = కర్మఫలత్యాగుల కన్నచో, క్వచిత్ = ఎప్పుడును, న + భవతి = కలుగదు.

తా. ఫలాపేక్షను విడువక కర్మలను జేయువారలకు మరణానంతరము అనిష్టమును, ఇష్టమును, ఇష్టానిష్టమును నను మూడు విధములైన ఫలము గలుగుచున్నది. ఫలాపేక్షను విడిచినవారల కెట్టి బంధనము నెప్పుడును గలుగదు.

పంచైతాని మహాబాహో! కారణాని నిబోధ మే,
సాంఖ్యే కృతాంతే ప్రోక్తాని సిద్ధయే సర్వకర్మణామ్. ౧౩

టీ. హే మహాబాహో = ఓ యర్జునా!, సర్వకర్మాణాం = సమస్త కర్మల యొక్కయును, సిద్ధయే = సిద్ధికొఱకు, కృతాంతే = కర్మసిద్ధాంతమును తెల్పెడి, సాంఖ్యే = సాంఖ్యమునందు (జ్ఞానమునందు), ప్రోక్తాని = చెప్పబడిన, ఏతాని = ఈ, పంచ = అయిదైన, కారణాని = కారణములను, మే = నావలనను, నిబోధ = తెలిసికొనుము.

తా. ఓయర్జునా! కర్మసిద్ధాంతమును తెలిపెడి సాంఖ్యమునందు సకలకర్మల యొక్క సిద్ధికొఱకును నయిదుకారణములు గలవు.

అధిష్ఠానం తథా కర్తా కరణం చ పృథగ్విధమ్,
వివిధా చ పృథక్చేష్టా దైవం చైవాత్ర పంచమమ్. ౧౪

టీ. అధిష్ఠానం = శరీరమును, తథా = అటులె, కర్తా = భోక్తయును, పృథగ్విధం = వివిధములైన, కరణం + చ = ఇంద్రియములును, వివిధాః = నానావిధములైన, పృథక్ = వేర్వేఱైన, చేష్టాః + చ = క్రియలును, అత్ర = వీనియందు, దైవం + చ + ఏవ = ఈశ్వరుడును, పంచమం = అయిదవకారణము.

తా. సకలకర్మలయొక్క సిద్ధికొఱకును శరీరము, కర్త, ఇంద్రియములు, వేర్వేఱు క్రియలు, దైవము నను నీయైదును కారణములు.

శరీరవాఙ్మనోభిర్యత్కర్మ ప్రారభతే నరః,
న్యాయ్యం వా విపరీతం వా పంచైతే తస్య హేతవః. ౧౫

టీ. న్యాయ్యం + వా = న్యాయసమ్మతమైనదియైనను, విపరీతం + వా = అన్యాయమైనను, శరీరవాఙ్మనోభిః = శరీరము వాక్కు మనస్సులచేత, యత్ = ఏ

కర్మ = కర్మను, నరః = నరుడు, ప్రారభతే = ప్రారంభించుచున్నాడో, తస్య = ఆకర్మమునకు, ఏతే = ఈ, పంచ = ఆయిదును, హేతవః = కారణములు.

తా. మనోవాక్కాయములచేతను మనుజుడు ప్రారంభించెడి కర్మ న్యాయ సమ్మత మైనను, అన్యాయ మైనను నీయైదును కారణములు.

తత్రైవం సతి కర్తార మాత్మానం కేవలం తు యః,
పశ్య త్యకృతబుద్ధిత్వా న్న స పశ్యతి దుర్మతిః. ౧౬

టీ. తత్ర = ఈకర్మవిషయమునందు, ఏవం సతి = ఇటులు కారణము లుండగను, కేవలం = కేవలము, ఆత్మానం = ఆత్మనే, కర్తారం = కర్తనుగను, అకృతబుద్ధిత్వాత్ = సంస్కరింపబడని బుద్ధిగలవా డనుటచేతను, యః = ఎవ్వడు, పశ్యతి = చూచుచున్నాడో, సః = ఆ, దుర్మతిః = అవివేకి, న + పశ్యతి = తెలిసికొనకున్నాడు.

తా. విషయ మిటు లుండగను కేవల మాత్మ నే కర్తగా దలచువాడు అవివేకి యును, నిజము నెఱుగనివాడును (అగుచున్నాడు.)

యస్య నాహంకృతో భావో బుద్ధి ర్యస్య న లిప్యతే,
హత్వాపి స ఇమాన్ లోకా న్న హంతి న నిబధ్యతే. ౧౭

టీ. యస్య = ఎవనికి, అహంకృతః = నేనే కర్తనని, భావః = భావము, న = లేదో, యస్య = ఎవనియొక్క, బుద్ధిః = బుద్ధి, న + లిప్యతే = విషయము లందు సంగమింపదో, సః = వాడు, ఇమాన్ = ఈ, లోకాన్ = ప్రాణులను, హత్వా + అపి = చంపియును, న + హంతి = చంపినవాడు కాడు, న + నిబధ్యతే = బంధింపబడడు.

తా. ఎవడు అహంకారభావమును, సంగమును విడిచినవాడై లోకమునం దందటిని చంపినను చంపినవాడును కాడు; మఱియును బంధమును బడయడు.

జ్ఞానం జ్ఞేయం పరిజ్ఞాతా త్రివిధా కర్మచోదనా,
కరణం కర్మ కర్తేతి త్రివిధః కర్మసంగ్రహః. ౧౮

టీ. కర్మచోదనా = కర్మప్రవృత్తి, జ్ఞానం = జ్ఞానము, జ్ఞేయం = తెలియ దగినది, పరిజ్ఞాతా = తెలిసికొనువాడు, ఇతి = అని, త్రివిధా = మూడువిధములు

గలది. కర్మసంగ్రహః = కర్మసంగ్రహము, కరణం = సాధనము, కర్మ = కార్యము, కర్తా = చేయువాడును, ఇతి = అని, త్రివిధః = మూడు విధములుగలది.

తా. కర్మప్రవృత్తికి జ్ఞానకారణ మైనబుద్ధియును, బుద్ధిచేతను దెలియదగిన విషయమును, దీని నెఱుగువాడును నీమూడును కారణములు. కర్మాధారమును కరణము, కర్మ, కర్త యని మూడువిధములుగను చెప్పబడినది.

జ్ఞానం కర్మ చ కర్తా చ త్రిధైవ గుణభేదతః,
ప్రోచ్యతే గుణసంఖ్యానే యథావచ్ఛృణు తాన్యపి. ౧౯

టీ. గుణసంఖ్యానే = సాంఖ్యశాస్త్రమునందు గుణవిషయమై, జ్ఞానం = జ్ఞానమును, కర్మ + చ = కర్మమును, కర్తా + చ = కర్తయును, గుణభేదతః = గుణభేదములనుబట్టి, త్రిధా + ఏవ = మూడువిధములుగానే, ప్రోచ్యతే = చెప్పబడుచున్నది. తాని + అపి = వానినికూడ, యథావత్ = యథార్థముగను, శృణు = వినుము.

తా. సాంఖ్యమునందు గల గుణవిషయమునందు, గుణభేదమువలనను జ్ఞాన కర్మ కర్తలు మూడు విధము లని చెప్పబడినవి. వానిని నున్నరీతిని వినుము.

వి. గుణసంఖ్యానే:—కపిలకృత సాంఖ్యయోగశాస్త్రమునందు (శం); గుణకార్యగణనమునందు (రా). గుణగణ ప్రకరణమునందు.

సర్వభూతేషు యేనైకం భావ మవ్యయ మీక్షతే,
అవిభక్తం విభక్తేషు తద్ జ్ఞానం విద్ధి సాత్త్వికమ్. ౨౦

టీ. విభక్తేషు = విభక్తము లైన, సర్వభూతేషు = సర్వభూతములయందును, అవిభక్తం = విభక్తము గానట్టియును, అవ్యయం = నాశరహిత మైనట్టియును, ఏకం = ఏకమైన, భావం = భావమును, యేన = ఏజ్ఞానముచేతను, ఈక్షతే = చూచుచున్నాడో, తత్ = ఆ, జ్ఞానం = జ్ఞానము, సాత్త్వికం = సాత్త్వికజ్ఞాన మని, విద్ధి = తెలిసికొనుము.

తా. విభక్తము లైనను సకలభూతములయందును, అవిభక్త మైనట్టియును, అవ్యయ మైనట్టియును నేకమైన పరమాత్మనే చూచెడి జ్ఞానము సాత్త్వికజ్ఞాన మనబడుచున్నది.

వి. విభక్తేషు:—విభక్తము లైన దేహభేదములయందు విభక్తముగాని యాత్మను (శం); వివిధవర్ణములయందును, వివిధాశ్రమములందును, ప్రాణులయందును ఏకమైన ఆత్మభావమును గలిగియుండుట సాత్త్వికజ్ఞానము (రా); ఏకం భావం = విష్ణువును (మధ్వ).

పృథక్త్వేన తు యద్ జ్ఞానం నానాభావాన్ పృథగ్విధాన్,
వేత్తి సర్వేషు భూతేషు తద్ జ్ఞానం విద్ధి రాజసమ్. ౨౧

టీ. సర్వేషు = సమస్తమైన, భూతేషు = భూతములయందును, పృథగ్విధాన్ = వేర్వేఱువిధము లైనవానిని, నానాభావాన్ = నానాభావములు గలవానిని, యత్ = ఏ, జ్ఞానం = జ్ఞానము, పృథక్త్వేన + తు = వేర్వేఱుగ నుండువానినిగను, వేత్తి = తెలిసికొనుచున్నదో, తత్ = ఆ, జ్ఞానం = జ్ఞానమును, రాజసం = రాజసజ్ఞానముగను, విద్ధి = తెలిసికొనుము.

తా. సకలభూతములయందును రూపములతోను భావములతోను గనుపడుచున్నవానిని వేర్వేఱుగ నున్నవనెడి జ్ఞానము రాజసజ్ఞాన మనబడుచున్నది.

యత్తు కృత్స్నవదేకస్మి న్కార్యే సక్త మహైతుకమ్,
అతత్త్వార్థవ దల్పం చ తత్తామస ముదాహృతమ్. ౨౨

టీ. యత్ + తు = ఏజ్ఞానమైతే, ఏకస్మిన్ = ఒకటైన, కార్యే = కార్యమునందు, కృత్స్నవత్ = సమస్తమునందువలెను, సక్తం = ఆసక్తమైనదియును, అహైతుకం = హేతువుగానిదియును, అతత్త్వార్థవత్ = యథార్థము గానిదియును, అల్పం + చ = స్వల్పమైనదియును నై యున్నదో, తత్ = ఆ జ్ఞానము, తామసం = తామసజ్ఞానముగను, ఉదాహృతం = చెప్పబడియున్నది.

తా. హేతుయుక్తము గానిదియును, పరమార్థము గానిదియును, అల్పమైనదియును నైన ఒక విషయమునందే సకలజ్ఞానము నున్నటులు తలచెడి జ్ఞానము తామసజ్ఞానముగను తలంపబడుచున్నది.

నియతం సంగరహిత మరాగద్వేషతః కృతమ్,
అఫలప్రేప్సునా కర్మ యత్తత్ సాత్త్విక ముచ్యతే. ౨౩

టీ. యత్ = ఏ, కర్మ = కర్మము, సంగరహితం = మమత్వము లేనిదియును, నియతం = నియతమైనదియును, అరాగద్వేషతః = రాగద్వేషములు లేకుండుటవల

నను, అఫలప్రేప్సునా = ఫలాపేక్ష లేనివానిచేతను, కృతం = చేయబడినదో, తత్ = ఆకర్మ, సాత్త్వికం = సాత్త్విక మని, ఉచ్యతే = చెప్పబడుచున్నది.

తా. ఫలమును కోరకుండ, రాగద్వేషములు లేకుండ, నియతముగను మమకారము లేకుండగను చేయబడెడి కర్మ సాత్త్వికకర్మ మనబడుచున్నది.

యత్తు కామేప్సునా కర్మ సాహంకారేణ వా పునః,
క్రియతే బహులాయాసం తద్రాజస ముదాహృతమ్. ౨౪

టీ. యత్ = ఏ, కర్మ+తు = కర్మము, కామేప్సునా+వా = కోరికగల వానిచేతనుగాని, సాహంకారేణ+వా = పునః = అహంకారము గలవానిచేతనుగాని, బహులాయాసం = విశేషాయాసముతో గూడునటులుగ, క్రియతే = చేయబడు చున్నదో, తత్ = ఆకర్మము, రాజసం = రాజసకర్మముగను, ఉదాహృతం = చెప్పబడినది.

తా. కోరికగలవానిచేతనుగాని, అహంకారము గలవానిచేతనుగాని విశేషమైన శ్రమతో గూడునటులు చేయబడినకర్మము రాజసకర్మముగను చెప్పబడినది.

అనుబంధం క్షయం హింసా మనపేక్ష్య చ పౌరుషమ్,
మోహా దారభ్యతే కర్మ యత్తత్తామస ముచ్యతే. ౨౫

టీ. అనుబంధం = పర్యవసానమును, క్షయం = నాశనమును, హింసాం = హింసను, పౌరుషం+చ = సామర్థ్యమును, అనపేక్ష్య = తెలిసికొనక, మోహాత్ = అవివేకమువలనను, యత్ = ఏ, కర్మ=కర్మము, ఆరభ్యతే=ఆరంభింపబడుచున్నదో, తత్ = ఆ కర్మ, తామసం = తామసకర్మ మని, ఉచ్యతే = చెప్పబడుచున్నది.

తా. కర్మముయొక్క పర్యవసానమును, దానివలనను కలిగెడి నష్టమును, హింసను, తన సామర్థ్యమును తెలిసికొనకుండనే అవివేకమువలనను చేయబడెడి కర్మము తామసకర్మ మనబడుచున్నది.

ముక్తసంగో ఽనహంవాదీ ధృత్యుత్సాహసమన్వితః,
సిద్ధ్యసిద్ధ్యో ర్నిర్వికారః కర్తా సాత్త్విక ఉచ్యతే. ౨౬

టీ. ముక్తసంగః = సంగములేనివాడును, అనహంవాదీ = కర్తృత్వాభిమాన రహితుడును, ధృత్యుత్సాహసమన్వితః = ధైర్యముతోను ఉత్సాహముతోను గూడిన

వాడును, సిద్ధ్యసిద్ధ్యోఃనిర్వికారఃకర్తా సాత్త్వికఉచ్యతే. ౨౬

సిద్ధ్యసిద్ధ్యోః = కార్యము సిద్ధించినను సిద్ధింపకపోయినను, నిర్వికారః = వికారము చెందనివాడును నగు, కర్తా = కర్త, సాత్త్వికః = సత్త్వగుణము గలవాడు గను, ఉచ్యతే = చెప్పబడుచున్నాడు.

తా. ఫలాపేక్షారహితుడును, అభిమానరహితుడును, ధైర్యోత్సాహములు గలవాడును, ఫలాఫలములయందు చలింపనివాడును నైన కర్త సాత్త్వికు డనబడు చున్నాడు.

రాగీ కర్మఫలప్రేప్సు ర్లుబ్ధో హింసాత్మకో ఒశుచిః,
హర్షశోకాన్వితఃని కర్తా రాజసఃని పరికీర్తితః. ౨౭

టీ. రాగీ = అనురాగము గలవాడును, కర్మఫలప్రేప్సుఃకర్మఫలము నాశిం చెడివాడును, లుబ్ధఃలుబ్ధుడును, హింసాత్మకఃహింసాస్వభావము గలవాడును, అశుచిఃశుచిత్వము లేనివాడును, హర్షశోకాన్వితఃహర్షశోకములతోడను కూడిన వాడును (అగు), కర్తా = కర్త, రాజసఃరాజసుడని, పరికీర్తితఃచెప్పబడినాడు.

తా. దారపుత్రాదులయందు ప్రీతి గలవాడును, కర్మఫలమును కోరువాడును, పరధనాభిలాషియును, హింసించుటే స్వభావముగా గలవాడును, విహితమయిన శౌచము లేనివాడును, లాభనష్టములు గలిగినపుడు హర్షశోకములు గలవాడును అగు కర్త రాజసుడనబడును.

అయుక్తఃని ప్రాకృతస్తబ్ధశ్శఠో నైకృతికో ఒలసఃఃని,
విషాదీ దీర్ఘసూత్రీ చ కర్తా తామస ఉచ్యతే. ౨౮

టీ. అయుక్తఃయుక్తుడు కానివాడును, ప్రాకృతఃపామరుడును, స్తబ్ధఃజడప్రాయుడును, శఠఃమోసగాడును, నైకృతికఃవంచకుడును, అలసఃసోమరి యును, విషాదీదుఃఖస్వభావము గలవాడును, దీర్ఘసూత్రీ + చకాలయాపనము చేయువాడును (అగు) కర్తా = కర్త, తామసఃతామసుడని, ఉచ్యతేచెప్పబడు చున్నాడు.

తా. యుక్తుడు గానివాడు, పామరుడు, జడుడు, మోసగాడు, వంచకుడు, అలస్యము చేయువాడు, శోకస్వభావము గలవాడు, కాలయాపనము చేయువాడును నైన కర్త తామసుడనబడుచున్నాడు.

బుద్ధే ర్భేదం ధృతే శ్చైవ గుణత స్త్రివిధం శృణు,
ప్రోచ్యమాన మశేషేణ పృథక్త్వేన ధనంజయ!. 29

టీ. హే ధనంజయ = ఓయర్జునా!, గుణతః = గుణములనుబట్టి, బుద్ధేః = బుద్ధి యొక్కయు, ధృతేః = ధైర్యముయొక్కయు, పృథక్త్వేన = వేఱువేఱుగాను, అశేషేణ = సమగ్రముగను, ప్రోచ్యమానం = చెప్పబడుచున్న, త్రివిధం = మూడు విధములైన, భేదం = భేదమును, శృణు = వినుము.

తా. ఓ అర్జునా! గుణముల ననుసరించి బుద్ధియొక్కయు, ధైర్యముయొక్కయును భేదము మూడువిధములుగ చెప్పబడినది. సమగ్రముగను వేర్వేఱుగను చెప్పబడనున్న ఆ విషయమును వినుము.

ప్రవృత్తిం చ నివృత్తిం చ కార్యాకార్యే భయాభయే,
బంధం మోక్షం చ యా వేత్తి బుద్ధి స్సా పార్థ! సాత్త్వికీ. 30

టీ. హే పార్థ = ఓయర్జునా!, యా = ఏ, బుద్ధిః = బుద్ధి, ప్రవృత్తిం + చ = ప్రవృత్తివిషయమును, నివృత్తిం + చ = నివృత్తివిషయమును, కార్యాకార్యే = కార్యమును అకార్యమును, భయాభయే = భయమును అభయమును, బంధం = బంధమును, మోక్షం + చ = మోక్షమును, వేత్తి = తెలిసికొనుచున్నదో, సా = ఆ, బుద్ధిః = బుద్ధి, సాత్త్వికీ = సత్త్వగుణప్రధాన మైనది.

తా. ఓయర్జునా! ప్రవృత్తినివృత్తిమార్గములను, కార్యాకార్యములను, భయాభయములను, బంధ మోక్షములను దెలిసికొనునట్టి బుద్ధి సాత్త్వికబుద్ధి యనబడుచున్నది.

యయా ధర్మ మధర్మం చ కార్యం చాకార్య మేవ చ,
అయథావత్ ప్రజానాతి బుద్ధి స్సా పార్థ! రాజసీ. 31

టీ. హే పార్థ = ఓ యర్జునా!, యయా = ఏ బుద్ధిచేతను, ధర్మం = ధర్మమును, అధర్మం = అధర్మమును, కార్యం + చ = కార్యమును, అకార్యం + ఏవ + చ = అకార్యమునును, అయథావత్ = యథార్థము కానట్లుగను, ప్రజానాతి = తెలిసికొనుచున్నదో, సా = ఆ, బుద్ధిః = బుద్ధి, రాజసీ = రజోగుణప్రధానమైనది.

తా. ఓయర్జునా! ధర్మమును, అధర్మమును, కార్యమును, అకార్యమును యథార్థవిధమునను గాక భిన్నముగా గ్రహించెడి బుద్ధి రాజసబుద్ధి యనబడు చున్నది.

అధర్మం ధర్మ మితి యా మన్యతే తమసాఽఽవృతా,
సర్వార్థాన్ విపరీతాంశ్చ బుద్ధి స్సా పార్థ! తామసీ. 32

టీ. హేపార్థ = ఓయర్జునా!, యా = ఏ, బుద్ధిః = బుద్ధి, తమసా =అవివేకము చేతను, ఆవృతా = ఆవరింపబడినదై, అధర్మం = అధర్మమును, ధర్మం + ఇతి = ధర్మ మనియును, సర్వార్థాన్ = సమస్తవిషయములను, విపరీతాన్ + చ = విరుద్ధభావము గలవానినిగను, మన్యతే = తలంచుచున్నదో, సా = ఆ, బుద్ధిః = బుద్ధి, తామసీ = తమోగుణప్రధానమైనది.

తా. అర్జునా! ఏబుద్ధి, అజ్ఞానావృతమై యధర్మమును ధర్మముగను, సకలార్థ ములను విపరీతముగను గ్రహించుచున్నదో ఆబుద్ధి తమోగుణప్రధాన మైనబుద్ధి.

ధృత్యా యయా ధారయతే మనఃప్రాణేంద్రియక్రియాః,
యోగేనావ్యభిచారిణ్యా ధృతి స్సా పార్థ! సాత్త్వికీ. 33

టీ. హేపార్థ = ఓయర్జునా!, యయా = ఏ, ధృత్యా = ధృతిచేతను, మనః ప్రాణేంద్రియ క్రియాః = మనస్సు ప్రాణము ఇంద్రియములు – అనువాని చేష్ట లును, అవ్యభిచారిణ్యా = చలింపనటువంటి, యోగేన = యోగముచేతను, ధార యతే = ధరింపబడుచున్నదో, సా = ఆ, ధృతిః = ధృతి, సాత్త్వికీ = సత్త్వగుణ ప్రధాన మైనది.

తా. ఓయర్జునా! ఏధృతిచేతను మనోవ్యాపారములును, ప్రాణవ్యాపారము లును, ఇంద్రియవ్యాపారములును నిశ్చల మైన యోగముచేతను ధరింపబడుచున్నవో ఆ ధృతి సత్త్వగుణప్రధాన మైనది.

యయా తు ధర్మకామార్థాన్ ధృత్యా ధారయతేఽర్జున!,
ప్రసంగేన ఫలాకాంక్షీ ధృతి స్సా పార్థ! రాజసీ. 34

టీ. హే పార్థ = ఓయర్జునా! యయా = ఏ, ధృత్యా + తు = ధృతిచేతను, ఫలాకాంక్షీ = ఫలమును గోరువాడు, ప్రసంగేన = కోరికతోను, ధర్మకామార్థాన్ =

ధర్మమును, కామమును, అర్థమును, ధారయతే = ధరించుచున్నాడో, సా = ఆ, ధృతిః = ధృతి, రాజసీ = రజోగుణ ప్రధాన మైనది.

తా. ఓ యర్జునా! ఏధృతిచేతను ఫలము నపేక్షించెడివాడు ధర్మమును, కామమును, అర్థమును నాసక్తితోను ధరించుచున్నాడో ఆ ధృతి రజోగుణప్రధానమైనది.

యయా స్వప్నం భయం శోకం విషాదం మద మేవ చ,
న విముంచతి దుర్మేధా ధృతి స్సా పార్థ! తామసీ. 3౫

టీ. హే పార్థ = ఓయర్జునా!, దుర్మేధాః = దుర్బుద్ధి గలవాడు, యయా = ఏధృతిచేతను, స్వప్నం = స్వప్నమును, భయం = భయమును, శోకం = శోకమును, విషాదం = విషాదమును, మదం + ఏవ + చ = మదమునును, న + విముంచతి = విడువ కున్నాడో, సా = ఆ, ధృతిః=ధృతి, తామసీ = తమోగుణప్రధాన మైనది.

తా. ఓయర్జునా! దుర్బుద్ధి గలవాడు ఏధృతిచేత స్వప్నమును భయమును శోకమును విషాదమును మదమును విడువక అవలంబించు చుండునో ఆ ధృతి తమోగుణ ప్రధాన మైనది.

సుఖం త్విదానీం త్రివిధం శృణు మే భరతర్షభ!,
అభ్యాసా ద్రమతే యత్ర దుఃఖాంతం చ నిగచ్ఛతి. 3౬

టీ. హే భరతర్షభ = ఓ అర్జునా!, యత్ర = ఏస్థితియందు, అభ్యాసాత్ = అభ్యాసమువలనను, రమతే = క్రీడించుచున్నాడో, దుఃఖాంతం + చ = దుఃఖనాశన మునుగూడ, నిగచ్ఛతి = పొందుచున్నాడో, మే = నావలనను, ఇదానీం = ఇప్పుడు, త్రివిధం = మూడువిధము లయిన, సుఖం = సుఖమువిషయమును, శృణు = వినుము.

తా. ఓ అర్జునా! అభ్యాసమువలనను నే స్థితియందు దుఃఖనాశనమును, నానందానుభవమును గలుగుచున్నవో ఆ సుఖమువిషయమై మూడువిధముల భేదములను నావలనను వినుము.

యత్తదగ్రే విష మివ పరిణామే ఽమృతోపమమ్,
తత్సుఖం సాత్త్వికం ప్రోక్త మాత్మబుద్ధిప్రసాదజమ్. 3౭

టీ. యత్ + తత్ = ఏది, అగ్రే = మొదటను, విషం + ఇవ = విషమువలెను, పరిణామే = అంతమునందు, అమృతోపమం = అమృతమును బోలినదియునై, ఆత్మ

బుద్ధిప్రసాదజం = తనయొక్క బుద్ధినైర్మల్యమువలనను గలుగుచున్నదో, తత్ = ఆ, సుఖం = సుఖము, సాత్త్వికం = సాత్త్విక మని, ప్రోక్తం = చెప్పబడినది.

తా. తనయొక్క బుద్ధినైర్మల్యమువలనను గలిగినదియును, మొదటను విషము వలెను నంతమునం దమృతమును బోలినదియును నైనసుఖము సాత్త్వికసుఖ మనబడు చున్నది.

వి. అగ్రే – జ్ఞానవైరాగ్యధ్యానసాధనాభ్యాస ప్రారంభమందు (శం); యోగ ప్రారంభసమయమునందు.

ఆత్మయందు సాత్త్వికబుద్ధి గలవారు. బుద్ధిని విషయేంద్రియాదులనుండి మరల్చునపుడు విషమువలెనే తోచినను ఆత్మయోగలగ్న మైనపుడు అమృతమును బోలియుండును. బ్రహ్మవిద్యాభ్యాసము విషమువలెను, బ్రహ్మత్వము అమృతమువలెను నుండును. ఆత్మబుద్ధి ప్రసాదజం = ౧. తనబుద్ధినైర్మల్యమువలన గలిగినది. ౨. ఆత్మావలంబనప్రకర్షణమువలనను గలిగినది. శంకరాచార్యులు రెండర్థములను, రామానుజాచార్యులు, మధ్వాచార్యులును రెండవయర్థమును తెలిసిరి.

విషయేంద్రియసంయోగా ద్యత్తదగ్రేఽమృతోపమమ్,
పరిణామే విష మివ తత్సుఖం రాజసం స్మృతమ్. ౩౮

టీ. యత్ + తత్ = ఏది, విషయేంద్రియసంయోగాత్ = విషయములయొక్కయును, ఇంద్రియములయొక్కయును కూడికవలనను, అగ్రే = మొదటను, అమృతోపమం = అమృతతుల్యముగను, పరిణామే = అంతమునందు, విషం + ఇవ = విషమువంటిదియునైన, తత్ = ఆ, సుఖం = సుఖము, రాజసం = రజోగుణసంబంధి యైనదిగను, స్మృతం = తలంపబడినది.

తా. విషయేంద్రియముల సంయోగమువలనను గలిగెడి సౌఖ్యము మొదటను అమృతమువలెను, తుదకు విషపరిణామమును గలదియునై రాజససుఖ మనబడుచున్నది.

యదగ్రే చానుబంధే చ సుఖం మోహన మాత్మనః,
నిద్రాలస్యప్రమాదోత్థం తత్తామస ముదాహృతమ్. ౩౯

టీ. యత్ = ఏది, అగ్రే + చ = ఆరంభమునందును, అనుబంధే + చ = అంతమునందును, ఆత్మనః = తనకు, మోహనం = మోహమును గలుగజేయునదియును, నిద్రాలస్యప్రమాదోత్థం = నిద్ర, అలసత్వము, ప్రమాదము —వీనివలనను బుట్టినదియు

నయిన, తత్ = ఆ, సుఖం = సుఖము, తామసం = తామస మని, ఉదాహృతం = చెప్పబడినది.

తా. ఆరంభమునందును నంతమునందును ఆత్మకు మోహమును గలుగజేయునది యును, నిద్రవలనను, అలసత్వమువలనను, ప్రమాదమువలనను గలుగునదియును నైన సుఖము తామససుఖ మనబడుచున్నది.

న తదస్తి పృథివ్యాం వా దివి దేవేషు వా పునః,
సత్త్వం ప్రకృతిజైర్ముక్తం యదేభిః స్యాత్ త్రిభిర్గుణైః. ౪౦

టీ. ప్రకృతిజైః = ప్రకృతివలనను గలిగినటువంటి, ఏభిః = ఈ, త్రిభిః = మూడైన, గుణైః = గుణములచేతను, ముక్తం = విడువబడిన, సత్త్వం = సత్త్వము, యత్ = ఏది, స్యాత్ = కలదో, తత్ = అది, పృథివ్యాం + వా = భూలోకమునందుగాని, దివి = స్వర్గలోకమునందు, దేవేషు + వా = దేవతలయందుగాని, న + అస్తి = లేదు.

తా. భూలోకమునందుగాని, స్వర్గలోకమునందు దేవతలయందుగాని ప్రకృతి స్వభావములైన యీ మూడుగుణములచేతను విడువబడినసత్త్వము గనబడదు.

బ్రాహ్మణ క్షత్రియ విశాం శూద్రాణాం చ పరంతప!,
కర్మాణి ప్రవిభక్తాని స్వభావప్రభవైర్గుణైః. ౪౧

టీ. హే పరంతప = ఓయర్జునా!, బ్రాహ్మణ క్షత్రియ విశాం = బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకును, శూద్రాణాం + చ = శూద్రులకును, స్వభావప్రభవైః = స్వభావమువలనను గలిగినటువంటి, గుణైః = గుణములచేతను, కర్మాణి = కర్మములు, ప్రవిభక్తాని = వేర్వేఱుగను విభజింపబడినవి.

తా. ఓయర్జునా! బ్రాహ్మణులకు, క్షత్రియులకు, వైశ్యులకు, శూద్రులకును వారివారి స్వభావమువలనను గలిగినగుణములచేతను వారివారి కర్మములును ప్రత్యేకింపబడినవి.

శమో దమస్తపశ్శౌచం క్షాంతి రార్జవ మేవ చ,
జ్ఞానం విజ్ఞాన మాస్తిక్యం బ్రాహ్మం కర్మ స్వభావజమ్. ౪౨

టీ. శమః = అంతరింద్రియనిగ్రహము, దమః = బహిరింద్రియనిగ్రహము, తపః = తపస్సు, శౌచం = శుచిత్వము, క్షాంతిః = ఓరుపు, ఆర్జవం + ఏవ + చ =

ఋజుత్వమును, జ్ఞానం = శాస్త్రజ్ఞానము, విజ్ఞానం = స్వానుభవజ్ఞానము, ఆస్తిక్యం= వేదశాస్త్రములయందు విశ్వాసమును, స్వభావజం = స్వభావమువలనను గలిగిన, బ్రాహ్మం = బ్రాహ్మణులకు నియతమైన, కర్మ = కర్మము.

తా. బాహ్యాంతరింద్రియనిగ్రహము, శుచిత్వము, తపస్సు, ఓరిమి, ఋజుత్వము, జ్ఞానము, విజ్ఞానము, ఆస్తిక్యమును బ్రాహ్మణులకు నియతమైన కర్మము.

శౌర్యం తేజో ధృతి ర్దాక్ష్యం యుద్ధే చాప్యపలాయనమ్,
దాన మీశ్వరభావ శ్చ క్షాత్రం కర్మ స్వభావజమ్. 43

టీ. శౌర్యం = శౌర్యము, తేజః = తేజస్సు, ధృతిః = ధీరత్వము, దాక్ష్యం= దక్షత్వము, యుద్ధే = యుద్ధమునందు, అపలాయనం + అపి + చ = పాటిపోకుండుటయును, దానం = దానము, ఈశ్వరభావః + చ = సత్పరిపాలనమును, స్వభావజం = స్వభావసిద్ధమైన, క్షాత్రం = క్షత్రియులకు నియతమైన, కర్మ = కర్మము.

తా. శూరత్వము, తేజస్సు, ధీరత్వము, దక్షత్వము, నిలబడి యుద్ధము చేయుట, దానము, సత్పరిపాలనమును క్షత్రియులకు నియతమైన కర్మము.

కృషి గోరక్ష వాణిజ్యం వైశ్యం కర్మ స్వభావజమ్,
పరిచర్యాత్మకం కర్మ శూద్రస్యాపి స్వభావజమ్. 44

టీ. కృషి గోరక్ష వాణిజ్యం = వ్యవసాయము, గోపాలనము, వ్యాపారము, స్వభావజం = స్వభావసిద్ధమైన, వైశ్యం = వైశ్యోచితమైన, కర్మ = కర్మము. శూద్రస్య + అపి = శూద్రునకును, పరిచర్యాత్మకం = పరిచర్యారూపమైన, కర్మ = కర్మము, స్వభావజం = స్వభావసిద్ధమైనది.

తా. వ్యవసాయము, పశుపాలనము, వర్తకమును వైశ్యునకును, పరిచర్యను చేయుట శూద్రునకును స్వభావసిద్ధమైన కర్మము.

స్వే స్వే కర్మణ్యభిరత స్సంసిద్ధిం లభతే నరః,
స్వకర్మనిరత స్సిద్ధిం యథా విందతి తచ్ఛృణు. 45

టీ. నరః = నరుడు, స్వే + స్వే = తన తనదయిన, కర్మణి = కర్మమందు, అభిరతః = శ్రద్ధగలవాడై, సంసిద్ధిం = సిద్ధిని, లభతే = పొందుచున్నాడు, స్వకర్మ నిరతః = తనకర్మమందు నిరతుడైనవాడు, సిద్ధిం = సిద్ధిని, యథా = ఎటులు, విందతి = పొందుచున్నాడో, తత్ = దానిని, శృణు = వినుము.

తా. నరుడు తనకు సహజమైన కర్మమును శ్రద్ధతో జేయుచును సిద్ధిని పొందెడివిధమును తెలిపెదను వినుము.

యతః ప్రవృత్తి ర్భూతానాం యేన సర్వ మిదం తతమ్,
స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విందతి మానవః. ౪౬

టీ. భూతానాం = భూతములయొక్క, ప్రవృత్తిః = పుట్టుక మొదలగు వ్యాపారము, యతః = ఎవనివలనను గలుగుచున్నదో, యేన = ఎవనిచేతను, ఇదం = ఈ, సర్వం = సర్వమును, తతం = న్యాపింపబడి యున్నదో, తం = వానిని, మానవః= మానవుడు, స్వకర్మణా = తన కర్మచేతను, అభ్యర్చ్య=ఆరాధించి, సిద్ధిం = సిద్ధిని, విందతి = పొందుచున్నాడు.

తా. ఈ సమస్తభూతములకును కారణమైనవాడును, సర్వప్రపంచమునందును నిండియున్నవాడును నగు నీశ్వరుని తన కర్మములచేత నారాధించుటవలనను మానవుడు సిద్ధిని పొందుచున్నాడు.

శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మా త్స్వనుష్ఠితాత్,
స్వభావనియతం కర్మ కుర్వన్ నాప్నోతి కిల్బిషమ్. ౪౭

టీ. స్వధర్మః = స్వధర్మము, విగుణః + అపి = గుణహీనమైనను, సు + అనుష్ఠితాత్ = చక్కగా నాచరింపబడిన, పరధర్మాత్ = పరధర్మముకంటెను, శ్రేయాన్ = శ్రేయోదాయకమయినది. స్వభావనియతం =స్వభావసిద్ధమైన, కర్మ = కర్మమును, కుర్వన్ = చేయుచున్నవాడు, కిల్బిషం = పాపమును, న + ఆప్నోతి = పొందడు.

తా. బాగుగా జేయబడెడి పరధర్మముకంటెను గుణహీనమైనను స్వధర్మము శ్రేయోదాయకము. మనుజుడు స్వభావసిద్ధమైన కర్మమును జేయుచును పాపమును పొందడు.

వి. కర్మములను పరమేశ్వరారాధనమున్నకై చేయునపుడు సుగుణ విగుణభేదము లంతరించుచున్నవి. స్వధర్మాచరణమును సంస్కారాభ్యాసములు సులభమును, పరధర్మాచరణమును దుర్లభమును చేయుచున్నవి. అర్జునునకు సంస్కారాభ్యాసములవలనను స్వభావ నియతమైన సంగ్రామము సులభము గాని సన్న్యాసము

సుకరము గాదు. అర్జునుడు పరిహితమైన ప్రవృత్తితో స్వధర్మానుష్ఠానమును జేయుటవలనను కిల్బిషమును పొందడు. కర్మలకు సుగుణ విగుణభేదము ఫలానుసంధానమువలనను గలుగుచున్నది. బుద్ధియోగము విషయానుసంధానము గాకను ఆత్మానుసంధాన మగునపుడు సుగుణవిగుణములు స్వధర్మ పరధర్మములు నామరూపములు లేక నంతరించును. ఇదియే పూర్ణయోగము.

సహజం కర్మ కౌంతేయ! సదోషమపి న త్యజేత్,
సర్వారంభా హి దోషేణ ధూమేనాగ్నిరివావృతాః. ౪౮

టీ. హే కౌంతేయ = ఓయర్జునా!, సహజం = సహజమైన, కర్మ = కర్మము, సదోషం + అపి=దోషముతో గూడినదైనను, న + త్యజేత్ = విడువరాదు. అగ్నిః = అగ్ని, ధూమేన + ఇవ = పొగచేతనువలెను, సర్వారంభాః = సకలకర్మలును, దోషేణ = దోషముచేతను, ఆవృతాః + హి = ఆవరింపబడియున్నవి గదా!

తా. ఓ యర్జునా! నిష్ప పొగచేతనువలెను సకలకర్మములును దోషముచేత నావృతములై యుండుటవలనను సహజకర్మ మనునది దోషయుక్తమైనను విడువరాదు.

అసక్తబుద్ధిస్సర్వత్ర జితాత్మా విగతస్పృహః,
నైష్కర్మ్యసిద్ధిం పరమాం సన్న్యాసేనాధిగచ్ఛతి. ౪౯

టీ. సర్వత్ర = సమస్తవిషయములయందును, అసక్తబుద్ధిః = సంగరహితుడై, జితాత్మా = ఆత్మచేతనాత్మను జయించినవాడై, విగతస్పృహాః = ఆశలేనివాడై, సన్న్యాసేన = కర్మఫలత్యాగముచేతను, పరమం = ఉత్తమమైన, నైష్కర్మ్యసిద్ధిం = నిష్కామకర్మసిద్ధిని, అధిగచ్ఛతి=పొందుచున్నాడు.

తా. సకలవిషయములయందును సంగము లేనివాడును, ఆత్మనిగ్రహము గల వాడును, ఆశలేనివాడును, కర్మఫలత్యాగమును జేయుటవలనను ఉత్తమమైన నిష్కామ కర్మఫలమును పొందుచున్నాడు.

వి. సన్న్యాసేన — సమ్యగ్దర్శనపూర్వకమగు సర్వ కర్మసన్న్యాసముచేత (శం); త్యాగపూర్వకమగు నియతమైనసన్న్యాసముతో గూడినవాడై కర్మలను జేయుచును (రా); కర్మఫలత్యాగముచేత (తిలకు).

కౌమ్యకర్మములను విడుచుటచేతను, నియతకర్మలయొక్క ఫలత్యాగముచేతను, పరమాం–నైష్కర్మ్యసిద్ధిం – జీవన్ముక్తిరూపమగు నిష్కర్మ్యసిద్ధిని(శం); పరమం బగు ధ్యాననిష్ఠను (రా); జ్ఞానయోగమునకు ఫలభూతమును (రా); యోగసిద్ధిని(మధ్వ).

సిద్ధిం ప్రాప్తో యథా బ్రహ్మ తథాఽఽప్నోతి నిబోధ మే,
సమాసేనైవ కౌంతేయ! నిష్ఠా జ్ఞానస్య యా పరా. ౫౦

టీ. హే కౌంతేయ = ఓయర్జునా, సిద్ధిం = సిద్ధిని, ప్రాప్తః = పొందినవాడు, యథా = ఎటులు, బ్రహ్మ = బ్రహ్మమును, ఆప్నోతి = పొందుచున్నాడో, తథా = అటులే, జ్ఞానస్య = జ్ఞానముయొక్క, పరా = ఉత్తమమైన, నిష్ఠా = నిష్ఠ, యా = ఏదియో, సమాసేన + ఏవ = సంక్షేపముగనే, మే = నా వలనను, నిబోధ = తెలిసి కొనుము.

తా. ఓయర్జునా ! యోగసిద్ధిని పొందినవాడు బ్రహ్మమును పొందెడివిధమును, ఉత్తమమైన జ్ఞాననిష్ఠాసాధనమును సంక్షేపముగనే చెప్పెదను వినుము.

ఈక్రింది మూడుశ్లోకములయందును బ్రహ్మవిద్యాప్రాప్తికి పూర్ణయోగసాధనమును సంక్షేపముగను దెలుపబడినది.

బుద్ధ్యా విశుద్ధయా యుక్తో ధృత్యా ఽఽత్మానం నియమ్య చ,
శబ్దాదీన్ విషయాం స్త్యక్త్వా రాగద్వేషౌ వ్యుదస్య చ. ౫౧
వివిక్తసేవీ లఘ్వాశీ యత వా క్కాయ మానసః,
ధ్యానయోగపరో నిత్యం వైరాగ్యం సముపాశ్రితః. ౫౨
అహంకారం బలం దర్పం కామం క్రోధం పరిగ్రహమ్,
విముచ్య నిర్మమ శ్శాంతో బ్రహ్మభూయాయ కల్పతే. ౫3

టీ. విశుద్ధయా = శుద్ధమైన, బుద్ధ్యా = బుద్ధితో, యుక్తః = కూడినవాడును, ధృత్యా = ధైర్యముతో, ఆత్మానం = తన్ను, నియమ్య + చ = నియమించియును, శబ్దాదీన్ = శబ్దము మొదలైన, విషయాన్ = విషయములను, త్యక్త్వా = విడిచి, రాగద్వేషౌ = రాగద్వేషములను, వ్యుదస్య + చ = విడిచిపెట్టియును, వివిక్తసేవీ= ఏకాంతవాసియును, లఘ్వాశీ = మితాహారియును, యత వా క్కాయ మానసః = స్వాధీనమైన వాక్కాయమనస్సులు గలవాడును, నిత్యం = ఎల్లప్పుడును, ధ్యాన యోగపరః = సమాధ్యభ్యాసము చేయువాడును, వైరాగ్యం = వైరాగ్యమును, సము

పాశ్రితః = బాగుగ నభ్యసించినవాడును, అహంకారం = అహంకారమును, బలం= బలమును, దర్పం = దర్పమును, కామం = విషయాసక్తిని, క్రోధం = కోపమును, పరిగ్రహం = ద్రవ్యసంగ్రహమును, విముచ్య = విడిచి, నిర్మమః = మమకార రహితుడును, శాంతః = శాంతుడును, బ్రహ్మభూయాయ = బ్రహ్మత్వమును పొందుటకు, కల్పతే = కల్పింపబడుచున్నాడు.

తా. సాత్త్వికబుద్ధితో కూడినవాడై సాత్త్వికధృతిచేతను తన్ను నియమించుకొని, శబ్దాదివిషయములను రాగద్వేషములను విడిచి, పవిత్రమును నిర్జనమును నగు ప్రదేశమునం దుండువాడై, మితముగ భుజించుచు, మనోవాక్కాయములను నియమించుకొన్నవాడు వగుచు నిత్యమును ధ్యానయోగపరుడై వైరాగ్యమును నవలంబించి, అహంకారమును, బలమును, దర్పమును, కామక్రోధములను, బయటి పరిగ్రహమును విడిచి, మమకారము లేక శాంతిని పొందినవాడు బ్రహ్మసాక్షాత్కారమునిమిత్తము సమర్థుడగుచున్నాడు.

బ్రహ్మభూతఃప్రసన్నాత్మా నశోచతి నకాంక్షతి,
సమస్సర్వేషు భూతేషు మద్భక్తిం లభతే పరామ్. ౫౪

టీ. బ్రహ్మభూతః = బ్రహ్మభావమును పొందినట్టివాడు, ప్రసన్నాత్మా = ఆత్మసాక్షాత్కారము గలవాడై, న + శోచతి = దుఃఖింపడు; న + కాంక్షతి = ఆశింపడు; సర్వేషు = సమస్తమైన, భూతేషు = భూతములయందును, సమః = సమబుద్ధి గలవాడై, పరాం = ఉత్తమమైన, మద్భక్తిం = నాభక్తిని, లభతే=పొందుచున్నాడు.

తా. బ్రహ్మభూతుడు ఆత్మసాక్షాత్కారమును పొందినవాడై శోకము, ఆశయు లేకను సమస్తభూతములయందును సముడై ఉత్తమమైన నాభక్తిని పొందుచున్నాడు.

భక్త్యా మామభిజానాతి యావాన్ యశ్చాస్మి తత్త్వతః,
తతో మాం తత్త్వతో జ్ఞాత్వా విశతే తదనంతరమ్. ౫౫

టీ. భక్త్యా = భక్తిచేతను, మాం = నన్ను, తత్త్వతః = యథార్థముగాను, యావాన్ = ఎంతటివాడనో, యః + చ + అస్మి = ఎట్టివాడను అయితినో, అభిజానాతి = తెలిసికొనుచున్నాడు. తతః = పిమ్మటను, మాం = నన్ను, తత్త్వతః = యథార్థముగను, జ్ఞాత్వా = తెలిసికొని, తత్ + అనంతరం = అటుపిమ్మటను, (మాం = నన్ను), విశతే = ప్రవేశించుచున్నాడు.

తా. భక్తిచేతను నే నెటువంటివాడనో, ఎవడనో యథార్థముగను తెలిసికొను చున్నాడు. నన్ను యథార్థముగను తెలిసికొని తదనంతరము నాయందే ప్రవేశించు చున్నాడు.

సర్వకర్మా ణ్యపి సదా కుర్వాణో మద్వ్యపాశ్రయః,
మత్ప్రసాదా దవాప్నోతి శాశ్వతం పద మవ్యయమ్. ౫౬

టీ. సర్వకర్మాణి + అపి = సమస్తకర్మలను, సదా = ఎల్లప్పుడును, కుర్వాణః + అపి = చేయుచున్నవాడైనను, మద్వ్యపాశ్రయః = నన్నే శరణుపొందినవాడు, మత్ ప్రసాదాత్ = నాయనుగ్రహమువలనను, అవ్యయం = నాశరహిత మైనదియును, శాశ్వతం = శాశ్వతమైనదియును అగు, పదం = స్థానమును, అవాప్నోతి = పొందు చున్నాడు.

తా. సకలకర్మముల నెల్లప్పుడును చేయుచును నన్నే శరణుపొందినవాడు నా యనుగ్రహమువలనను నిత్యమును, నాశనము లేనిదియును నగు మోక్షమును పొందు చున్నాడు.

చేతసా సర్వకర్మాణి మయి సన్న్యస్య మత్పరః,
బుద్ధియోగ ముపాశ్రిత్య మచ్చిత్త స్సతతం భవ. ౫౭

టీ. చేతసా = సంకల్పముచేతను, సర్వకర్మాణి = సకలకర్మలను, మయి = నా యందు, సన్న్యస్య = వుంచి, మత్పరః = నాయం దాసక్తుడవై, బుద్ధియోగం = బుద్ధి యోగమును, ఉపాశ్రిత్య = అవలంబించి, సతతం = ఎల్లప్పుడును, మచ్చిత్తః = నా యందు చిత్తము గలవాడవు, భవ = కమ్ము.

తా. సంకల్పముచేతనే సకలకర్మములను నాకు సమర్పించి నాధ్యాసయే కల వాడవై ఏకాగ్రచిత్తము గలవాడవై ఎల్లప్పుడును నాయందు నీమనస్సును నిలుపుము.

మచ్చిత్త స్సర్వదుర్గాణి మత్ప్రసా దాత్తరిష్యసి,
అథ చే త్త్వ మహంకా దా న్న శ్రోష్యసి వినంక్ష్యసి. ౫౮

టీ. మచ్చిత్తః = నాయందు చిత్తముగల (నీవు), మత్ ప్రసాదాత్ = నా యనుగ్రహమువలనను, సర్వదుర్గాణి = సకలాటంకములను, తరిష్యసి = దాటగలవు.

అథ = ఒకవేళను, త్వం = నీవు, అహంకారాత్ = అహంకారమువలనను, న + శ్రోష్యసి + చేత్ = వినవైతివేని, వినంక్ష్యసి = నశించిపోయెదవు.

తా. నాయందు చిత్తముగలవాడ వైననీవు సకల ప్రతిఘటనములను నాయను గ్రహమువలనను దాటగలవు. నీ వహంకారమును బూని నామాటను వినినియెడలను చెడిపోవుదువు.

యది హ్యహంకార మాశ్రిత్య న యోత్స్య ఇతి మన్యసే,
మిథ్యైవ వ్యవసాయ స్తే ప్రకృతి స్త్వాం నియోక్ష్యతి. ౫౯

టీ. అహంకారం=అహంకారమును, ఆశ్రిత్య = ఆశ్రయించి, న + యోత్స్యే + ఇతి = యుద్ధము చేయ నని, మన్యసే + యది = తలంచెదవేని, తే = నీయొక్క, ఏషః = ఈ, వ్యవసాయః = ప్రయత్నము, మిథ్యా = వ్యర్థము. త్వాం = నిన్ను, ప్రకృతిః = స్వభావము, నియోక్ష్యతి = నియోగింపగలదు.

తా. నీవు కృథాహంకారమును బూని యుద్ధము చేయ నని తలచెదవేని నీ ప్రయత్నము వ్యర్థము. నీక్షాత్రస్వభావము ని న్నీపనియందు వినియోగించితీరును.

స్వభావజేన కౌంతేయ! నిబద్ధ స్స్వేన కర్మణా,
కర్తుం నేచ్ఛసి య న్మోహా త్కరిష్య స్యవశోఒపి తత్. ౬౦

టీ. హే కౌంతేయ = ఓ యర్జునా!, యత్ = దేనిని, కర్తుం = చేయుటకు, మోహాత్ = అవివేకమువలనను, న + ఇచ్ఛసి = ఇచ్ఛగింపవో, తత్ = దానిని, స్వభావజేన = స్వభావసిద్ధమైన, స్వేన = నీదైన, కర్మణా = కర్మచేతను, నిబద్ధః = బంధింపబడినవాడవై, అవశః + అపి = పరవశుడవైకూడ, కరిష్యసి = చేయుదువు.

తా. ఓ యర్జునా! నీ వజ్ఞానముచేతను నీపని నీవు చేయ నిచ్ఛగింపకపోయినను నీ కర్మానుసారమైన స్వభావముచేతను బద్ధుడవై పరవశుడవై చేయుదువు.

ఈశ్వర స్సర్వభూతానాం హృద్దేశేఒర్జున! తిష్ఠతి,
భ్రామయన్ సర్వభూతాని యంత్రారూఢాని మాయయా. ౬౧

టీ. హే అర్జున = ఓయర్జునా!, ఈశ్వరః = ఈశ్వరుడు, యంత్రారూఢాని = యంత్రముల నధిష్ఠించి యున్నటు లున్నటువంటి, సర్వభూతాని = సమస్తభూతము లను, మాయయా = మాయాశక్తిచేతను, భ్రామయన్ = ప్రవర్తింపజేయుచు, సర్వ

భూతానాం = సమస్తభూతములయొక్కయు, హృద్దేశే = హృదయప్రదేశమునందు, తిష్ఠతి = ఉన్నాడు.

తా. ఓయర్జునా! ఈశ్వరుడు యంత్రములవలె నున్న సమస్తభూతములను తన మాయచేతను వానిని త్రిప్పుచును సమస్తభూతముల హృద్దేశమునందును నున్నాడు.

పూర్ణయోగాభ్యాసమునకు హృద్దేశమునం దాత్మరూపమున నున్న ఆత్మ యోగము సాధనము.

త మేవ శరణం గచ్ఛ సర్వభావేన భారత!
తత్ప్రసాదా త్పరాం శాంతిం స్థానం ప్రాప్స్యసి శాశ్వతమ్. ౬౨

టీ. హే భారత = ఓ యర్జునా!, సర్వభావేన = సమస్తభావములచేతను, తం+ఏవ = హృదయదేశమునం దున్న ఆ యీశ్వరునే, శరణం = ఆశ్రయమును, గచ్ఛ = పొందుము. తత్ప్రసాదాత్ = ఆ యీశ్వరుని ప్రసాదమువలనను, పరాం= ఉత్తమ మైన, శాంతిం = శాంతిని, శాశ్వతం = శాశ్వతమైన, స్థానం = మోక్షమును, ప్రాప్స్యసి = పొందగలవు.

తా. ఓ అర్జునా! సమస్తభావములచేతను హృదయస్థుడైన ఈశ్వరుని నాశ్రయింపుము. ఆయీశ్వరుని ప్రసాదమువలనను ఉత్తమమైన శాంతిని, శాశ్వతమైన మోక్షమును పొందగలవు.

వి. తం=ఆ యీశ్వరుని (శం); సర్వశాసనకర్తను, నీకు సారథినైన ననున్న (రా).

ఆత్మస్వరూపమునను నీ హృదయమునందును, సమస్తభూతముల హృదయములందు నున్న ఈశ్వరుని, అనగా నీశ్వరస్వరూపుడవై నిన్నే శరణు పొందుము. ననున్న శరణు పొందు మని చెప్పక "తం" శరణు పొందు మని చెప్పుటవలనను "తత్" పదార్థ "త్వం" పదార్థముల సంయోగమువలనను ఆత్మయోగరూప మైన పూర్ణయోగము సిద్ధమయినది.

ఇతి తే జ్ఞాన మాఖ్యాతం గుహ్యా ద్గుహ్యతరం మయా,
విమృశ్యైత దశేషేణ య థేచ్ఛసి తథా కురు. ౬౩

టీ. ఇతి = ఇటులు, గుహ్యాత్ = పరమరహస్యములకంటెను, గుహ్యతరం = అతిరహస్యమైన, జ్ఞానం = జ్ఞానము, మయా = నాచేతను, తే = నీకొఱకు, ఆఖ్యాతం = చెప్పబడినది. ఏతత్ = దీనిని, అశేషేణ = పూర్తిగాను, విమృశ్య=యోజించి, యథా = ఏరీతిని, ఇచ్ఛసి = తలంచెదవో, తథా = ఆరీతిని, కురు = చేయుము.

తా. ఓ యర్జునా! జ్ఞానములయం దెల్ల రహస్యమైన జ్ఞానమును నీకు చెప్పితిని. దీని నంతయును బాగుగా విమర్శించి నీకు తోచినటులు చేయుము.

వి. జ్ఞానం:— గీతాశాస్త్రజ్ఞానమును (శం); కర్మజ్ఞానభక్తియోగ విషయము సర్వమును (రా).

బ్రహ్మవిద్యాపరమైన పూర్ణయోగ శాస్త్రజ్ఞానమును.

సర్వగుహ్యతమం భూయ శ్శృణు మే పరమం వచః,
ఇష్టోఽసి మే దృఢ మితి తతో వక్ష్యామి తే హితమ్. ౬౪

టీ. భూయః = మరలను, సర్వగుహ్యతమం = పరమరహస్యమైనదియును, పరమం = ఉత్తమమైనదియును నను, మే = నాయొక్క, వచః = వాక్కును, శృణు = వినుము. మే = నాకు, దృఢం = నిశ్చయముగాను, ఇష్టః = ఇష్టుడవు, అసి + ఇతి = అయి యున్నావని, తతః = అందువలనను, తే = నీకొఱకు, హితం = హితమును, వక్ష్యామి = చెప్పుచున్నాను.

తా. నీవు నాకు మిగుల ఇష్టుడ వగుటవలనను నీ క్షేమమునకై పరమరహస్యమును తిరిగియు చెప్పుచున్నాను వినుము.

మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు,
మా మే వైష్యసి సత్యం తే ప్రతిజానే ప్రియోఽసి మే. ౬౫

టీ. మన్మనాః = నాయందు మనస్సు కలవాడవును, మద్భక్తః = నాయందు భక్తిగలవాడవును, మద్యాజీ = నన్నారాధించువాడవును, భవ = కమ్ము. మాం = నన్ను, నమస్కురు = నమస్కరింపుము. మాం + ఏవ = నన్నే, ఏష్యసి = పొందగలవు. మే = నాకు, ప్రియః = ఇష్టుడవు, అసి = అయియున్నావు. తే = నీకు, సత్యం = సత్యమును, ప్రతిజానే = ప్రతిజ్ఞచేసి చెప్పుచున్నాను.

తా. ఓయర్జునా! నీవు నాయందు నీమనస్సును నిలిపి, నన్నారాధించుచు నాభక్తుడవు కమ్ము. అటులు చేయుటవలనను నీవు నన్నే పొందుదు వని నాకిష్టుడ వైననీకు ప్రతిజ్ఞను చేయుచున్నాను.

సర్వధర్మాన్ పరిత్యజ్య మా మేకం శరణం వ్రజ,
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః. ౬౬

టీ. సర్వధర్మాన్ = సమస్తధర్మములను, పరిత్యజ్య = విడిచిపెట్టి, మాం + ఏకం = న న్నొక్కనినే, శరణం = శరణమును, వ్రజ = పొందుము. అహం = నేను, త్వా = నిన్ను, సర్వపా పేభ్యః = సకల పాపములనుండియును, మోక్షయిష్యామి = విడిపించెదను, మా + శుచః = శోకింపకుము.

తా. సర్వధర్మములను విడిచి, న న్నొక్కనినే శరణు పొందుము. నేను నిన్ను సకల పాపములనుండియు విడిపించెదను. నీవు శోకింపకుము.

అర్జునుడు యుద్ధారంభమునందు ధర్మ మీమాంసను జేయుచు యుద్ధము చేయుటకు విచారమును తెలుపుచు నిరాకరించెను. ధర్మ సమ్మూఢచేతస్కు డైన విజయునకు శ్రీ కృష్ణుడు గీతాశాస్త్రమునందు ధర్మస్వరూప స్వభావములను ఉపదేశించెను. ప్రపంచమునందు వైదికధర్మములు, లౌకికధర్మములు, రాజకీయధర్మములు, సాంఘిక ధర్మములు మొదలగు ధర్మములు జిజ్ఞాసువులకు నిరంతరము సందేహమునకు హేతుభూతములు.

అర్జునునకు గీతాశాస్త్రమునందు శ్రీ కృష్ణుడు కేవల ధర్మమునుమాత్రమే బోధించియుండలేదు; సకల జనులకును వారి వారి ధర్మములను ఆచరించుచు తరింపగల విధమునూడను బోధించి యుండెను. స్త్రీలు, వైశ్యులు, శూద్రులు మొదలగువా రందరును జాతివివక్ష అక్కఱలేకుండను, భగవద్భక్తులై తరించగల విధమును గీతాశాస్త్రము తెలుపుచున్నది. ధర్మము అనంతరూపములను ప్రవృత్తియందు గోచర మగుచున్నది. యజ్ఞములు, యాగములు, దానములు, తపస్సులు, శ్రౌతస్మార్తకర్మలు మొదలగు అనంతములైన ధర్మములయందు యథార్థమయిన ధర్మమును నిర్ణయించుట దుష్కర మయి, ధర్మాచరణమునందు మానవులు సందియముల పా లగు చున్నారు. నిశ్చలబుద్ధితో స్వధర్మాచరణమును చేసెడి భక్తులవిషయ మున శ్రీ కృష్ణుడు విశేషముగ కొనియాడియున్నాడు. ఎన్నిధర్మ ములు చేసినను ఏదియో యొకటి నిలిచియుండి ముక్తికి ప్రతిబంధ కము కావచ్చును. ఇట్టి సంశయనివారణార్థము భక్తుల యుద్ధ

రణార్థము, పైశ్లోకమునందు "సకల ధర్మములను విడిచి, నన్నే శరణు పొందుము" "నేను నిన్ను సకలపాపములనుండియును రక్షింతును." ఈరీతినే వేఱొకచోటను "అంతకాలమందైనను నన్నే స్మరించి, దేహమును విడిచెదవేని, నన్నే పొందుదువు." "అనంతమయిన కర్మ, జ్ఞాన, ధర్మ యోగానుష్ఠానసాధ్యమయిన మోక్షమునకు నన్ను శరణు పొందుము." "నీవు తరింతువు." అనుట పాఠకులకు సందియమును గలుగజేయుచున్నది.

భగవద్గీత నిర్గుణ పరబ్రహ్మమునుగూర్చి తెలిపెడి యోగశాస్త్రము. ఆ యోగశాస్త్రమునందు ఈ రెండు శ్లోకములును సగుణబ్రహ్మమునకు సంబంధించిన భక్తిని గురించి తెలుపుచున్న వని లోకమాన్య తిలకుగారు మొదలగువారు వ్యాఖ్యానమును చేసిరి. "శాస్త్రములయందు, ఏ యనేకధర్మమార్గములు పరమేశ్వరప్రాప్త్యర్థము చెప్పబడినవో, ఆ ధర్మముల కోలాహలములో బడక "నన్నే భజింపుము, నిన్ను నేను తరింపజేయుదును" అని సకలధర్మములును నాచరించెడివారలకును, "వివక్ష లేకను అభయ మొసంగుచున్నాడు." అని తిలకుగారు వ్రాసిరి.

(శం) "కర్మయోగము, జ్ఞానయోగము, భక్తియోగము, సన్న్యాసయోగము మొదలగు సమస్తధర్మముల రూపమునను నన్నారాధింపుము. నీవు కర్తృత్వాభిమానమును విడిచి, నన్నే శరణుపొందిన నిన్ను రక్షింతును." ఈ భావము పండితాభిప్రాయమునకు తగియున్నది. తిలకుగారు పైశ్లోకము సర్వజన సామాన్యముగ సామాన్యులను, మోక్షకాములను చేయుటకు శ్రీ కృష్ణుడు అనుగ్రహించినటులు తలచుచున్నారు. నిర్గుణ పరబ్రహ్మమును గురించి వ్రాసిన శాస్త్రగ్రంథములయందు, సగుణ పరబ్రహ్మమును గురించి వ్రాయుట సంభవము గాదు. అనంతమయిన ప్రవృత్తియందు భక్తులు అనంతమయిన ధర్మమును వారి సంస్కారానుసారముగ

సందర్శించి, సేవించుట సహజము. సన్న్యాసధర్మము శ్రేష్ఠ మని కొందఱు తలచుచుందురు. కాని ఈ సంసారమహార్ణవమునందు పడి కొట్టుకొనుటకంటెను, భగవంతుని శరణు పొందుటవలనను సంది యము పోయి జ్ఞానోదయము కలుగును. ఈ ధర్మరహస్యము మహా ధర్మాత్ములే కాకను, సామాన్యధర్మముల నాచరించెడి సకలజనులును నాచరించి కృతార్థు లగుదురు. మానవులు తాము చేసెడి సకల కర్మలును నిష్కామబుద్ధితో, ఆత్మార్పణము చేసి, ఆత్మనే శరణు పొంది కృతార్థు లగుచున్నారు.

గీతాయోగశాస్త్రమున కీ శ్లోకము 'శక్తి'; సకల జీవజాల మునకును తరణోపాయమునకు "కీలకము"; మానవాభ్యుదయ మునకు నిరపాయ మయిన యుపాయము.

ఇదం తే నాతపస్కాయ నాభక్తాయ కదాచన,
న చాశుశ్రూషవే వాచ్యం న చ మాం యోఽభ్యసూయతి. ౬౭

టీ. తే = నీకొఱకు, ఇదం = చెప్పబడిన ఈజ్ఞానము, కదాచన = ఒకప్పుడును, అతపస్కాయ = తపశ్శీలుడు కానివానికి, న + వాచ్యం = ఉపదేశింపదగదు; అభక్తాయ = భక్తుడు కానివానికిని, అశుశ్రూషవే + చ = శుశ్రూష చేయని వానికిని, న + వాచ్యం = చెప్పజనదు. యః = ఎవడు, మాం = నన్ను, అభ్యసూయతి + చ = ద్వేషించుచున్నాడో, (తస్మై) + చ = వానికిని, న + వాచ్యం = చెప్పగూడదు.

తా. నేను నీకు చెప్పిన ఈగీతాశాస్త్రము తపశ్శీలుడు కానివానికిని, భక్తుడు కానివానికిని, శుశ్రూష చేయనివానికిని, అసూయాపరునకును చెప్పజనదు.

య ఇదం పరమం గుహ్యం మద్భక్తే ష్వభిధాస్యతి,
భక్తిం మయి పరాం కృత్వా మామే వైష్య త్యసంశయః. ౬౮

టీ. యః = ఎవడు, పరమం = పరమమైన, గుహ్యం = రహస్య మైనటు వంటి, ఇదం = ఈ గీతాశాస్త్రమును, మద్భక్తేషు = నాభక్తులయందు, అభిధాస్యతి = చెప్పునో, సః = వాడు, మయి = నాయందు, పరాం = ఉత్తమమైన, భక్తిం = భక్తిని,

కృత్వా = చేసి, అసంశయః = సంశయరహితుడై, మాం + ఏవ = నన్నే, ఏష్యతి= పొందగలడు.

తా. పరమరహస్యమైన యీగీతాశాస్త్రమును నాభక్తులకు చెప్పెడివాడు నాభక్తుడై నిస్సంశయముగను నన్నే పొందుచున్నాడు.

న చ తస్మా న్మనుష్యేషు కశ్చి న్మే ప్రియకృత్తమః,
భవితా న చ మే తస్మా దన్యో ప్రియతరో భువి. ౬౯

టీ. మనుష్యేషు = మనుష్యులయందు, తస్మాత్ = వానికంటె, మే = నాకు, ప్రియకృత్తమః = మిక్కిలి ఇష్టముచేయువాడు, కశ్చిత్ = ఒకడును, న + చ = లేడు; మే = నాకు, తస్మాత్ = వానికంటె, అన్యః = ఇతరుడు, ప్రియతరః = మిగుల ప్రియమైనవాడు, భువి = భూమియందు, న + చ + భవితా = కలుగబోడు.

తా. గీతాశాస్త్రమును నాభక్తున కుపదేశించెడివానికంటెను మానవులయందు నాకు ప్రియముచేయువాడు లేడు; వానికంటెను ప్రియమైనవాడు ముందును కలుగబోడు.

అధ్యేష్యతే చ య ఇమం ధర్మ్యం సంవాద మావయోః,
జ్ఞానయజ్ఞేన తేనాఽహ మిష్ట స్స్యా మితి మే మతిః. ౭౦

టీ. ఆవయోః = మనయొక్క, ధర్మ్యం = ధర్మ్మప్రయోజనమైన, ఇమం = ఈ, సంవాదం = సంవాదమును, యః = ఎవడు, అధ్యేష్యతే + చ = చదువబోవు చున్నాడో, తేన = వానిచేత, జ్ఞానయజ్ఞేన = జ్ఞానయజ్ఞముచేతను, అహం = నేను, ఇష్టః = పూజింపబడినవాడను, స్యాం = అగుదును, ఇతి = అని; మే = నాయొక్క, మతిః = నిశ్చయము.

తా. ధర్మమే ప్రయోజన మైన ఈ మన సంవాదమును చదివెడివాడు నన్ను జ్ఞానయజ్ఞముచేతను నారాధించుచున్నా డని నా నిశ్చయము.

శ్రద్ధావా ననసూయ శ్చ శృణుయా దపి యో నరః,
సోఽపి ముక్త శ్శుభా ల్లోకాన్ ప్రాప్నుయా త్పుణ్యకర్మణామ్. ౭౧

టీ. యః = ఏ, నరః = మనుజుడు, శ్రద్ధానాన్ = శ్రద్ధ కలవాడును, అనసూయః + చ = అసూయలేనివాడు నై, శృణుయాత్ + అపి = వినునో, సః + అపి = వాడును, ముక్తః = పాపకర్మలచేతను విడువబడినవాడై, పుణ్యకర్మణాం =

పుణ్యకర్మలను జేసినవారియొక్క, శుభాన్ = పుణ్యమైన, లోకాన్ = లోకములను, ప్రాప్నుయాత్ = పొందును.

తా. ఈ గీతాశాస్త్రసంవాదమును శ్రద్ధాళువై, అసూయ లేకను వినెడి మనుజుడును, పాపరహితుడై పుణ్యాత్ములు పొందెడి లోకములను పొందుచున్నాడు.

కచ్చి దేత చ్ఛ్రుతం పార్థ! త్వ యైకాగ్రేణ చేతసా,
కచ్చి దజ్ఞానసమ్మోహ: ప్రణష్ట స్తే ధనంజయ!. ౭౨

టీ. హే పార్థ = ఓ యర్జునా!, ఏతత్ = ఈ నాచెప్పినది, త్వయా = నీ చేతను, ఏకాగ్రేణ = నిశ్చలమైన, చేతసా = మనస్సుతో, శ్రుతం + కచ్చిత్ = వినబడినది గదా?, హే ధనంజయ = ఓయర్జునా!, తే = నీయొక్క, అజ్ఞానసమ్మోహ: = అజ్ఞానమువలనను గలిగిన సమ్మోహము, ప్రణష్టః + కచ్చిత్ – పోయినది గదా?

తా. ఓ యర్జునా! నీవు నిశ్చలచిత్తముతోను ఈ గీతాశాస్త్రమును వింటివా? అజ్ఞానమువలనను గలిగిన నీ సమ్మోహము పోయినదా?

అర్జున ఉవాచ: అర్జునుడు చెప్పుచున్నాడు :—

నష్టో మోహ స్స్మృతి ర్లబ్ధా త్వత్ప్రసాదా న్మయాఽచ్యుత!
స్థితోఽస్మి గతసందేహ: కరిష్యే వచనం తవ. ౭౩

టీ. హే అచ్యుత = ఓ శ్రీ కృష్ణా!, త్వత్ ప్రసాదాత్ = నీయనుగ్రహము వలనను, మోహః = అజ్ఞానము, నష్టః = నశించినది. మయా = నాచేతను, స్మృతిః = ఆత్మయోగజ్ఞానము, లబ్ధా = పొందబడినది; గతసందేహః = సందేహనివృత్తి గలవాడనై, స్థితః = ఉన్నవాడను, అస్మి = అగుచున్నాను; తవ = నీయొక్క, వచనం = వచనమును – ఆజ్ఞను, కరిష్యే = చేయుదును.

తా. ఓ శ్రీ కృష్ణా! నీ యనుగ్రహమువలనను నా యజ్ఞానము నశించినది, సందేహరహితుడ నైతిని. నీయాజ్ఞను నిర్వర్తించెదను.

సంజయ ఉవాచ: సంజయుడు చెప్పుచున్నాడు:—

ఇ త్యహం వాసుదేవస్య పార్థస్య చ మహాత్మన:,
సంవాద మిమ మశ్రౌష మద్భుతం రోమహర్షణమ్. ౭౪

టీ. అహం = నేను, ఇతి=ఇటులు, మహాత్మనః=మహాత్ముడగు, వాసుదేవస్య= శ్రీ కృష్ణునియొక్కయును, పార్థస్య +చ = అర్జునునియొక్కయును, అద్భుతం = ఆశ్చర్యకర మైనదియుఁను, రోమహర్షణం = పులకరింపజేయునదియుఁను నగు, ఇమం= ఈ, సంవాదం = సంభాషణమును, అశ్రౌషం = వింటిని.

తా. ఓ ధృతరాష్ట్రమహారాజా! అద్భుతమైనదియును, పులకరింతలను గలుగ జేయునదియును, మహాత్ముడైన పార్థునకును శ్రీకృష్ణునకును జరిగినదియు నగు ఈ సంవాదమును నేను వింటిని.

వ్యాసప్రసాదా చ్ఛ్రుతవా నేతద్ గుహ్యతమం పరమ్,
యోగం యోగేశ్వరా త్కృష్ణాత్సాక్షా త్కథయత స్స్వయమ్. ౭౫

టీ. వ్యాసప్రసాదాత్ = వ్యాసానుగ్రహమువలనను, గుహ్యం = రహస్య మైనదియును, పరం = శ్రేష్ఠమైనదియును అగు, ఏతత్ = ఈ, యోగం = యోగ శాస్త్రమును, స్వయం = స్వయముగను, కథయతః = చెప్పినటువంటియు, యోగేశ్వ రాత్ = యోగేశ్వరు డైనట్టియును, కృష్ణాత్ = శ్రీకృష్ణునివలనను, అహం = నేను, సాక్షాత్ = ప్రత్యక్షముగను, శ్రుతవాన్ = విన్నవాడ నైతిని.

తా. వ్యాసానుగ్రహమువలనను రహస్య మైనటువంటిదియు, ఉత్తమ మైనటు వంటిదియు నగు నీ పూర్ణయోగశాస్త్రమును యోగేశ్వరుడైన శ్రీకృష్ణుడు చెప్ప చుండగాను నేను ప్రత్యక్షముగను వినగలిగితిని.

రాజన్ ! సంస్మృత్య సంస్మృత్య సంవాద మిమ మద్భుతం,
కేశవార్జునయోర్ది వ్యం హృష్యామి చ ముహుర్ముహుః. ౭౬

టీ. హే రాజన్ = ఓ ధృతరాష్ట్రమహారాజా!, పుణ్యం = పుణ్యమైనటువంటి, ఇమం = ఈ,అద్భుతం = ఆశ్చర్యకరమైన, కేశవార్జునయోః=శ్రీ కృష్ణార్జునులయొక్క, సంవాదం = సంవాదమును, సంస్మృత్య సంస్మృత్య = తలచి తలచి, ముహుర్ముహుః = మాటిమాటికిని, హృష్యామి +చ = సంతోషించుచున్నాను.

తా. ఓ ధృతరాష్ట్రమహారాజా! శ్రీ కృష్ణార్జునులకు జరిగిన ఈ యద్భుతమైన పుణ్యసంవాదమును తలచుకొనినకొలదియును నేను సంతసమును పొందుచున్నాను.

తచ్చ సంస్మృత్య సంస్మృత్య రూప మత్యద్భుతం హరేః,
విస్మయో మే మహాన్ రాజన్! హృష్యామి చ పునఃపునః. 24

టీ. హే రాజన్ = ఓ ధృతరాష్ట్రమహారాజా!, హరేః = శ్రీ కృష్ణునియొక్క, అత్యద్భుతం = మిక్కిలి యద్భుతమైన, తత్ = ఆ, రూపం + చ = విశ్వరూపమును, సంస్మృత్య సంస్మృత్య = తలచితలచియును, మే = నాకు, మహాన్ = అత్యంతమైన, విస్మయః = ఆశ్చర్యముకలుగుచు, పునఃపునః + చ = మరలమరలను, హృష్యామి + చ = సంతసించుచున్నాను.

తా. ఓరాజా! శ్రీహరియొక్క అద్భుతమైన విశ్వరూపమును తలంచినకొలది యును నాకు విశేషమైన ఆశ్చర్యము గలుగుచు మరలమరలను సంతసము కలుగు చున్నది.

యత్ర యోగేశ్వరఃకృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః,
తత్ర శ్రీర్విజయో భూతి ర్ధ్రువా నీతి ర్మతి ర్మమ. 25

టీ. యత్ర = ఎచ్చటను, యోగేశ్వరః = యోగేశ్వరుడగు, కృష్ణః = శ్రీ కృష్ణుడు (ఉండునో), యత్ర = ఎచ్చటను, ధనుర్ధరః = ధనుస్సును ధరించిన పార్థః = అర్జునుడు (ఉండునో), తత్ర = అచ్చటను, శ్రీః = లక్ష్మియు, విజయః = విజయము, భూతిః = ఐశ్వర్యము, ధ్రువా = స్థిరమగు, నీతిః = నీతియు (ఉండును), ఇతి = అని, మమ = నాయొక్క, మతిః = అభిప్రాయము.

తా. యోగేశ్వరుడైన శ్రీకృష్ణుడును, ధనుర్ధరుడైన అర్జునుడును ఎచట నుందురో అచటను లక్ష్మియును, విజయమును, ఐశ్వర్యమును, సుస్థిరమైన ధర్మమును నుండు నని నామతము.

వి. ధృతరాష్ట్రుడు గీతారంభమునందు తనవారును, పాండవులును కురుక్షేత్రమునందు ఏమిచేసిరి? అని చేసినప్రశ్నకు సంజయుని సమా ధానము యుక్తముగ నున్నది. ఈ సమాధానము ప్రవృత్తియందు సర్వ కార్యములకును నవ్వయించుచున్నది. మనుజులు తమ కార్యములను జయప్రదముగ సాధించుటకు, కర్మేంద్రియములు ధనుర్ధరణమునందు,

శిక్షణము పొందవలయును. క్షత్రియులకు ధనుర్ధరణము వలె, భిషజులును వారివారి స్వకర్మలయందు ప్రవీణులు కావలయును. విజయదశమి యందు ప్రజలు ఆయుధపూజను చేయుట దీనికి నిదర్శనము. ప్రజలు కర్మప్రవీణులే కాకను, యోగేశ్వరులుగ కూడ కార్యసిద్ధికి కావలయును. సంకల్పసిద్ధికి క్రియాశక్తియును, జ్ఞానశక్తియును సాధనము లని సంజయుడు తెలిపెను.

ఇతి శ్రీభగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీ కృష్ణార్జునసంవాదే మోక్షసన్న్యాసయోగో నామ
అష్టాదశోఽధ్యాయః.

ఇటులు ఉపనిషత్తులను, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీ కృష్ణార్జున సంవాదమును నను భగవద్గీతలయందు మోక్షసన్న్యాసయోగ మనెడి పదునెనిమిదవ యధ్యాయము

సంపూర్ణము.

NARLA MEMORIAL LIBRARY V.R NARLA D.P.R.I. Acc. No.

మానవ పాండిషన్ పుస్తకాల పరిశీలనావిధి

పుస్తకం సంఖ్య	AOUA105B128
పుస్తకం పేరు	ఆంధ్రుల సంస్కృతి చరిత్ర
తారీఖు	31 December 2025
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	107
పెద్ద పైజా పేజీలు	NO
ఖాళీ పేజీలు	CI BCI
లేని పేజీలు	NO
తయారు చేసినది	Kethira
పేజీలు విడదీసినది	Kethira
మ్యాపీ చేసినది	Teja
పరీక్ష చేసినది	anusha
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good